# త్యాగరాజ కీర్తనలు

## ఐదవ భాగము

(స్వర సహితము)




స్వర సంకలనము :

'కళాప్రవీణ' డా॥ మంచాళ జగన్నాధరావు బి.లిట్.,

సంపాదకుడు :

డా శ్రేష్ఠ పురుషోత్తం



తిరుమల తిరుపతి దేవస్థానములవారి ప్రచురణ

# త్యాగరాజ కీర్తనలు

## ఐదవ భాగము

(స్వర సహితము)

స్వర సంకలనము :

'కళాప్రవీణ' డా॥ మంచాళ జగన్నాధరావు బి. లిట్.,

సంపాదకుడు :

వాడ్రేవు పురుషోత్తం

తిరుమల తిరుపతి దేవస్థానముల వారి ప్రచురణ

PLACED ON THE SHELF
Date 26-7-91

తిరుమల తిరుపతి దేవస్థానముల వారి
ప్రచురణ
మే 1982
ప్రతులు 1,000

NR44 L67
35 M82.5

T. T. DEVASTHANAMS,
TIRUPATI.

వెల : రు. 35-00

SRI VENKATESWARA
CENTRAL LIBRARY &
RESEARCH CENTRE.
Acc. No ........
Date ........
TIRUPATI

NR44 L67
35 M82.5

ANNAMACHARYA KALA MANDIRAM
TIRUPATI.
No. ........
LIBRARY

17/9

ప్రతులకు :
తిరుమల తిరుపతి దేవస్థానములు
తిరుపతి

ముద్రణ :
నాట్యకళ ప్రెస్
6-3-634, ఖైరతాబాద్.
హైదరాబాద్-500 004.

# ముందుమాట

సామవేద కాలంనుంచీ గాంధర్వ వేదమనే ఉపవేదం సంగీతాన్ని గురించి ప్రచారంలో వుంది. ఆకాలంనుంచీ భారతీయ సంగీతం ఒకటిగానే వుంటూ క్రీ. శ. పదమూడవ శతాబ్దం తరువాత చారిత్రక కారణాలవల్లనైతేనేమి, వీణలో రామామాత్యులు, సోమేశ్వరపండితులు తెచ్చిన మార్పులవల్లనైతేనేమి, అటు ఉత్తర భారత సంగీతం హిందుస్తానీ సంగీతపద్ధతిగాను, ఇటు దక్షిణాత్య సంగీతం కర్నాటక సంగీతపద్ధతిగాను వేర్పడి మహోన్నత శిఖరాల నందుకొన్నాయి.

కర్నాటక సంగీతంలో మొదటినుంచీ ధాతు (సంగీతం), మాతువు (సాహిత్యం) లకు సమాన ప్రాధాన్యత వుంటూ ఆధ్యాత్మిక చింతనకు, లౌకిక, అలౌకిక అనుభవాలకు సంగీతం ఒక సాధనంగా ఏర్పడింది. పదకవితాపితామహుడైన అన్నమాచార్యులవారి నుంచి ఆధునిక వాగ్గేయకారులవరకూ సంగీతరచనలలో భక్తి సంగీతంపాలు అధికమే. మధురభక్తి పూరితాలైన అన్నమాచార్యులవారి శృంగారసంకీర్తనలు, క్షేత్రయ్యవారి పదములు మినహాయిస్తే, ఇంచుమించు దాక్షిణాత్య వాగ్గేయకారులందరూ భక్తితత్వాన్నే ఆలంబన చేసుకొని తమ రచనలను సాగించారు. సాంప్రదాయిక పద్ధతులలో ధాతు మాతువులతో సుసంపన్నంగా విలసిల్లే భక్తి సంగీతానికి మనది కాణాచి, తాళ్ళపాకకవులు, నారాయణతీర్థులు, భద్రాచలరామదాసులు, మునిపల్లె సుబ్రహ్మణ్యకవి, త్యాగయ్య యింకా యెందరో వాగ్గేయకారుల రచనలు చెదురు మదురుగా ప్రచారంలోవున్నాయి.

మన సంస్కృతి వాఙ్మయము, లలితకళలు వీని పునరుద్ధరణకు, బహుళవ్యాప్తికి తిరుమల తిరుపతి దేవస్థానములవారు అనేకపథకాలను చేపట్టారు. అందులో భక్తిసంగీత ప్రచారంలో భాగంగా త్యాగరాజకీర్తనలు, నారాయణ తీర్థుల వారి తరంగాలు, అప్రచలిత వాగ్గేయకారుల రచనలు స్వరసహిత సంపుటాలుగా అచ్చువేయాలన్నది ఒక భాగమే.

నిజానికి కర్నాటక సంగీతాన్ని అత్యున్నత శిఖరాలకు చేర్చిన ఘనత త్యాగరాజ స్వామికే దక్కుతుంది. ఐతే యీనాడు దొరికిన ఏడువందల వరకు వున్న కీర్తనలైనా స్వరసహితంగా సంపుటాలుగా తెలుగులో లేవంటే ఆశ్చర్యం విచారం కలుగుతాయి. ఏదో ఒక పాఠం అచ్చులోలేని కారణంగా రాను రాను ప్రచారంలో త్యాగరాజకీర్తనల సంఖ్య తగ్గుతూ వస్తూండడమే కాక పాఠ భేదాలు యెన్నో తలయెత్తుతున్నాయి. ప్రముఖసంగీతవిద్వాంసులు సంగీతవేత్తలయిన కళాప్రవీణ శ్రీమంచాళ జగన్నాథరావుగారు తమవద్ద వేలాదిసంఖ్యలో మన వాగ్గేయకారుల రచనలు ధాతుమాతువులతో అచ్చునకు సిద్ధంగావున్నాయంటే కొంత అతిశయోక్తిగానే తోచింది. ఈ విషయాన్ని ముందుగా వూహించేనమకుంటా, మంచాళవారు

వ్రాతప్రతులనుకూడా కొన్ని తెచ్చి చూపించారు. అన్నమాచార్యులవారికీర్తనలను మంచాళవారి ధాతుకల్పనతో మూడు సంపుటాలు తిరుమల తిరుపతి దేవస్థానంవారి ఆధ్వర్యంలో నే అచ్చువేయడం జరిగింది. త్యాగరాజస్వామివారి కీర్తనలు ౬,౭ సంపుటాలుగా తేవాలని మాసంకల్పం. వీనిలో ఐదవ సంపుటం మీముందు వుంది. ఈ సంపుటికి 'త్యాగరాజకౌముది' అనే శీర్షిక క్రింద పీఠిక వ్రాసియిచ్చిన ఆంధ్ర విశ్వవిద్యాలయ ఉపాధ్యాయులు శ్రీ ఆకుల సాంబశివరావు గారికి ధన్యవాదాలు.

సహృదయలోకం యీ మాప్రయత్నాన్ని యెంతగా ఆదరిస్తే అంతగా మా కృషి ఫలించినట్లుగా భావిస్తాం. సెలవు.

పి. వి. ఆర్. కె. ప్రసాద్, ఐ. ఏ. ఎస్.
కార్యనిర్వహణాధికారి
తిరుమల తిరుపతి దేవస్థానములు; తిరుపతి.

## ఆరభి - ఆది

ప. సాధించెనే ఓ మనసా ! ॥సా॥

అ. ప. బోధించిన సన్మార్గవచనముల బొంకుచేసి తా బట్టినపట్టు ! ॥సా॥

ఉ. ప. సమయానికి తగుమాట లాడెనే ! ॥సా॥

చ. దేవకీ వసుదేవుల నేగించినటు ! ॥స॥

2. రంగేశుడు సద్గంగా జనకుడు సంగీత సంప్రదాయకుడు ! ॥స॥

3. గోపీజనమనోరథ మొసంగ లేకనే, గేలియు జేసేవాడు ! ॥స॥

4. వనితలసదా సొక్కజేయుచును మ్రొక్కజేసే పరమాత్ముడదియుగాక
యశోద తనయుడంచు ముదంబునను ముద్దు బెట్ట నవ్వుచుండు హరి ! ॥స॥

5. పరమభక్తవత్సలుడు' సుగుణపారావారుండాజన్మ మ
నఘుడీ కలి బాధల దీర్చువాడనుచునే హృదంబుజమున జూచుచుండగ ! ॥స॥

6. హరే ! రామచంద్ర రఘుకులేశ మృదుసుభాష
శేషశయన పరనారీ సోదరాజ విరాజ తురగ రాజ
రాజనుత నిరామయా పఘన సరసీరుహదళాక్ష
యనుచు వేడుకొన్నను తా బ్రోవకను ! ॥స॥

7. శ్రీవెంకటేశ స్వప్రకాశ సర్వోన్నత సజ్జనమానస
నికేతన కనకాంబరధర లసన్మకుట కుండల విరాజిత
హరే యనుచు నే పొగడగా త్యాగరాజగేయుడు
మానవేంద్రుడయిన రామచంద్రుడు ! ॥స॥

8. సమయానికి తగుమాటలాడెనె సద్భక్తుల నడతలిట్లనెనే
అమరికగా నాపూజ కొనెనే, అలుగవద్దనెనే
విముఖులతో జేరబోకుమనెనే, వెతగల్గిన తాళుకొమ్మనెనే
దమశమాది సుఖదాయకుడగు శ్రీత్యాగరాజనుతుడు చెంతరాకనే ! ॥సా॥



SRI VENKATESWARA SWAMIVARU

Copyrights with
T. T. Devasthanams.

Price : 0-25 Ps.
T.T.D. Press, Tirupati

# త్యాగరాజ కౌముది

అవునుమరి త్యాగరాజునుండి వెల్లివిరిసింది వెన్నెల వెల్లువ. పున్నమి చంద్రుడు సాగరాన్ని తరంగ విన్యాసంతో పొంగించినట్లు, త్యాగరాజు గాన, రాగ, వాగ్గేయ మాధుర్యం రసలోకాన్ని రాగరంజితం చేసింది. ఆనంద డోలికల్లో ఊగించింది. పరవశింప జేసింది. అయినప్పుడు త్యాగరాజు నుండి ప్రవహించిన రాగసుధను కౌముది అనడానికి అభ్యంతరం ఏముంటుంది? అలా అన్నప్పుడు కౌముదికే గౌరవం. కార్తీక పౌర్ణమినాటి వెన్నెలవన్నెలన్నీ, త్యాగరాజ సంగీత వైభవంలో నిండివున్నాయి కనుక.

త్యాగరాజు కాలం 1767 నుండి 1847 వరకు తలుచుకుంటే ఆశ్చర్యం కలుగుతుంది. 1750 నుండి ఒక శతాబ్దం పాటు వసుధైక సంగీతకళకే ఒక స్వర్ణయుగం. కర్నాటక సంగీత చరిత్రలో ఒక అధ్యాయాన్ని, ఔన్నత్యాన్ని సంతరించి పెట్టిన మూర్తిత్రయం-శ్యామశాస్త్రి (1761 - 1817), త్యాగరాజు (1767 – 1847). ముద్దుస్వామి దీక్షితులు (1776 – 1835) ఆ శతాబ్దంలోనివారు ముగ్గురూ తంజావూరు జిల్లాలోని తిరువారూరుకు సంబంధించినవారే! అలాగే యూరపులో రాగ విభావరిని పోషించిన బీథోవెన్, మోట్జార్ట్, మెండల్ సోన్, షోపైన్, షూబెర్ట్, వీబర్ ఆ కాలంనాటివారే! ఇది చూచినప్పుడు 'ఆ సమయంలో మానవాళి కళాహృదయం ఒక్కసారిగా పొంగిందా' అనిపిస్తుంది. వీరందరూ తమ సంగీత రచనలతో, ప్రయోగాలతో అపూర్వమైన ధాతుకల్పనా చాతుర్యాన్ని ప్రదర్శించారు. ఆనాటినుండి ఈనాటివరకూ వారి ప్రభావం ఇటు దాక్షిణాత్య సంగీతంపైనా, అటు పాశ్చాత్య సంగీతంపైనా చెరగని ముద్రవేసింది.

ఈ ముగ్గురు ప్రముఖ వాగ్గేయకారులూ, తమిళ దేశంలో పుట్టి పెరిగి, గిట్టినా వారి గానసుధను అందించింది తెలుగు, సంస్కృతాలలోనే! తద్వారా తమిళ తెలుగు కళా హృదయాలలో సాన్నిహిత్యాన్ని కలిగించడమే కాక దక్షిణభారతంలో, కర్నాటక సంగీతంలో ఐక్యతను, సారూప్యాన్ని, సామీప్యతను సృష్టించివెళ్ళారు. అంతకుముందు మధుర నాయకులు, క్షేత్రయ్యల ద్వారా ఆరంభమయిన ఈ సమ్మేళనం, ఈ వాగ్గేయకారత్రయంతో పరిపుష్టిని చెందింది. దాక్షిణాత్య సామీప్యతకు త్యాగరాజు ప్రకృతులు పట్టుకొమ్మలైనారు.

త్యాగరాజు మరణించి, మనం స్వాతంత్ర్యం సంపాదించుకున్న 1947 నాటికి నూరేళ్లు మాత్రమే అయింది. కాని అంతటి వాగ్గేయకారుని జీవితం దాని వివరాలు మనకు పూర్తిగా తెలియవు. చరిత్ర రచన, పరిశోధన విషయాలలో భారతీయులకు ఎప్పుడూ ఏమరుపాటే!

బీథోవెన్, మోట్జార్ట్ జీవితాలు పూస గ్రుచ్చినట్లు వివరించబడివున్నాయి. ఏయే ప్రభావాలు, ఏయే పరిస్థితులు, త్యాగరాజు జీవిత గమనాన్ని మలుచుకొంటూ వచ్చాయో, ఆయనసృష్టించిన సంగీత సౌరభాన్ని గుబాళింపజేశాయో స్పష్టంగా చెప్పలేకుండావున్నాం. అందుకనే, పదేపదే పండితులు ఈ విషయంలో శ్రద్ధ చూపుతున్నారు. శ్రమ తీసుకొని పరిశోధనలు జరుపుతున్నారు. ఇది సంతోషించ తగ్గ విషయం.

త్యాగరాజు సంగీతసృష్టి విశాలమైనదని అందరికీ తెలుసు. కాని మొత్తం వారి గళం నుండి ఎన్ని కీర్తనలు పుట్టుకువచ్చాయో రూఢిగా నిర్ణయంకాలేదు. వారి శిష్యులైన సుందర భాగవతార్, కృష్ణభాగవతార్ మొదలైనవారి నుండి, ప్రశిష్యుల నుండి సేకరించిన కీర్తనలు మెండు. ఇప్పటికి సుమారు 710 కీర్తనలు దొరికినట్లుగా పండితులు నిర్ధారణచేసినారు. అవి 108, 104 రాగాలను ఆశ్రయించుకొని ఉన్నట్లుగా కూడా అభిప్రాయం వ్యక్తమవుతూ వుంది.

ఈ రాగాల ప్రశక్తి వచ్చినప్పుడు ఒక సందేహం కలుగుతుంది. రాగకదలికి చెలియలి కట్టలు కట్టిన 'స్వరార్ణవ' గ్రంథం త్యాగరాజుకి లభ్యమయిందేమో అని కొంతమంది ఊహించు కుంటారు. ఎందువల్లనంటే 'స్వరార్ణవం'లోని రాగాలు కొన్ని ఆయన ఆలాపనచేశారు. వాటిని తీసుకొని కొన్ని కీర్తనలు అల్లారు. అలా జరిగివుంటే 'స్వరార్ణవం' కొంత సార్థకత చెందినట్లే.

పరిశీలన తెలిపేదేమిటంటే, త్యాగరాజు, శ్యామశాస్త్రి, ముద్దుస్వామి దీక్షితులు సంగీతరంగ ప్రవేశంచేసి ప్రతిభావ్యుత్పత్తులు సాధించి, సంగీతకళకు ప్రత్యేకమైన, విశిష్టమైన స్థానాన్ని సంతరించిపెట్టారు. అప్పటికి సంగీతం అన్యాశ్రయంగా వుండేది. ప్రత్యేక ప్రతిపత్తి లేక, నాట్యానికి ఒక భాగంగా వుంటూ వచ్చింది. నృత్త. నృత్యాలకు. అభినయానికి, అనువైన రచనలు బహుళ ప్రచారంలో వుండేవి. క్షేత్రయ్యగారి పదాల సొంపుకు ఇంపైన సహవాసిగా సంగీతం వర్ధిల్లింది. అంతకుముందే సుమారు రెండువందల సంవత్సరాల క్రిందట తాళ్ళపాక వారి సంగీత స్రవంతులు ప్రవహించాయి, సంకీర్తన ప్రధానాంశంగా తాళ్ళపాకవారి గాన మాధురి స్రవించినది. వీటిలో సాహిత్యభావం మెండుగావుండి, సంగీత భావం దానికి తోడుగా మాత్రమే వుంటూ వచ్చింది. క్షేత్రయ్యగారి పదవిలాసానికి, అభినయ విన్యాసానికి సరితూగే సంగీతస్థాయి కూడా కావలసి వచ్చింది. వారి పదాలలో సంగీత స్పృహ పెరిగింది.

అన్నమయ్యగారి తరువాత భక్తిసంగీతానికి పాదుబుకట్టినవారు భద్రాచల రామదాసు, నారాయణ తీర్థుల వారూను. వారి రచనలు సరళంగావుండి భక్తకూటాలలో అనేక మంది చేరి భజనలు చేసుకోడానికి అనువుగా వుండేవి. అందుచేత, అవి మిక్కిలిగా ప్రజాదరణ పొందాయి.

వీటికి తోడుగా యక్షగాన పరంగా గొప్ప ప్రచారం లోకి వచ్చింది. జానపదులను సైతం అలరించి ఆకర్షించే కళ యక్షగానం. అన్ని కళలకు అది కాణాచి, అభినయం, నాట్యం, నృత్యం, సంగీతం వీటిని నడుపుతూ కథాగమనం వుండటంచేత యక్షగానం అందరినీ ఆకట్టుకొంటుంది.

ఇట్టిపరిస్థితులలో త్యాగరాజు ఉద్భవించాడు. ఆ ప్రభావం ఆయనమీద కనిపిస్తూనే వుంది. వారు స్వయంగా రెండు యక్షగానాలు రచించారు. అవి (1) నౌకాచరిత్ర, (1) ప్రహ్లాద భక్తవిజయం. అలాగే రామదాసు పలుకుబడికూడా వారిమీద కనిపిస్తుంది.

అయితే త్యాగరాజు కళావేత్త మాత్రమేకాదు–భక్తుడుకూడా. గొప్పకళను సృష్టించాలంటే, కళాకారునికి గొప్పదైన ఆవేశంవుండాలి. త్యాగరాజుకు అట్టి ఆవేశాన్ని కలిగించింది భక్తి. ఆభక్తిలోనుండి వైరాగ్యం పెరిగింది. త్యాగరాజు పేరులోనే నిలబడివున్నాయి కదా త్యాగబుద్ధి, వైరాగ్యమూను. ఆధ్యాత్మికత పెరిగి త్యాగరాజు వేదాంతి అయినాడు. త్యాగరాజుకీర్తనా సాహిత్యాన్ని మథించాలంటే వేదాంతశాస్త్రాన్ని, అలంకారశాస్త్రాన్ని అధ్యయనం చెయ్యాలి. ఆసాహిత్యపు లోతులు అగాధాలుకావు కాని రసజ్ఞులకు, తాత్త్వికులకు నిరంతరానంధాన్ని ప్రసాదించే కళాఖండాలుగా నిలిచేవున్నాయి.

త్యాగరాజుకీర్తనలలో ప్రత్యేకతలు, సంగీతసౌరభంతోపాటు, సాహిత్యవైభవం, కవితాప్రాభవం, సంగీతభాగం అలావుంచి, ఆకీర్తనలు చదువుతూవుంటే గొప్ప సాహిత్యాన్ని, మహనీయమైన కవిత్వాన్ని అస్వాదిస్తూవున్నట్లు వుంటుంది. తెలుగులోని తియ్యదనాన్ని త్యాగరాజు నిరూపించాడు గానానికి తెలుగు అనువైనదని వారి కీర్తనలు ఋజువుచేస్తున్నాయి. భావగాంభీర్యప్రకటనలో తెలుగు ఏమాత్రమూ తగ్గిపోదని ఈ కృతులు స్పష్టం చేస్తున్నాయి. ప్రకృతి, అందులోని భావాన్ని ఆవేశాన్ని అందించడానికి సరిగ్గా సరిపోయే పదజాలంతో నిండి వుంటుంది. ఆభావానికి ఆపదజాలానికి తులతూగే స్వరమాధుర్యం కుదిరివుంటుంది. త్యాగరాజు గొప్ప వాగ్గేయకారుడు మాత్రమేకాదు–కవీ, సాహిత్యవేత్తకూడాను.

అట్టి మహనీయమైన వాఙ్మయాన్ని వదిలపరచవలసివుంది. దాగివున్న సాహిత్యాన్ని బహిర్గతం చెయ్యవలసివుంది. తన బృహత్తరగాన, సృష్టిలో త్యాగరాజు ఎప్పుడు ఏకృతులను రచించాడో నిర్ణయించవలసివుంది. ఆయన అనుభూతులకు, కీర్తనలకు అవినాభావసంబంధం వుంది. దాన్ని కూలంకషంగా ఆవిష్కరించవలసివుంది!

ఆప్రయత్నాన్ని గొప్పవారైన పండితులు లోగడ చాలామంది చేసి వున్నారు. ఇప్పుడు తిరుమల తిరుపతి దేవస్థానంవారు ఈ సత్కార్యానికి పూనుకోవడం ఆనందించవలసిన విషయం,

అందుకు అన్నిటా అర్హులైన మంచాళ జగన్నాధరావుగారిని ఎంచుకున్నందుకు దేవస్థానంవారిని మెచ్చుకుంటున్నాను. జగన్నాధరావుగారు సంగీతకళకు అంకితమైన అపరత్యాగరాజు సంగీతం తప్ప మరొక జీవితం ఎరుగని ఋషిపుంగవుడు. అహర్నిశాదులు ఆయనకు అదేయావ అదే తపన అదే కృషి. వారికి దృష్టి సన్నగిల్లింది. అట్టి అనుభవం అందరికీ దురదృష్టకరం. కాని మంచాళవారు ఈ అవరోధాన్ని ఒక సోపానంగా మలుచుకున్నారు. బహిరంగంగా చూడలేరు కనక, అంతర్ముఖులైనారు త్యాగరాజు అంతర్ముఖుడై తాత్విక చింతనతో, భక్తిపారవశ్యంతో తన గాన లహరిని ఎలా ఆలపించాడో, అదేమార్గాన మంచాళవారు తమ సంగీత ప్రపంచాన్ని సృష్టించుకున్నారు. అందులో లీనమైపోయారు. పండితుడు, గాయకుడు, భక్తుడు, అన్నిటినీ మించి మంచి మనిషి అయిన జగన్నాధరావుగారికి త్యాగరాజ కీర్తనల సంకలన కార్యక్రమం అప్పగించడం గొప్పవిశేషం.

ఆ సంకలనాన్ని స్వరసహితంగా సంపుటాలుగా ప్రచురిస్తున్నారు. స్వరంతో పాటు, ఆయాకీర్తనల పుట్టుపూర్వోత్తరాలు, లోతుపాతులు, వాటిలోని సాహిత్య మాధుర్యం, సంగీతవైభవం—అన్నిటినీ మంచాళవారు కమ్మని తెలుగులో వివరించారు. ఇవి చదువుతూవుంటే "త్యాగరాజే స్వయంగా తన కీర్తనలకు వ్రాసిన వివరణాయిది" అనే భ్రమ పాఠకునికి కలుగుతుంది. జగన్నాధరావుగారికృషి, పాండిత్యం, కళానైపుణ్యం ఇందులో అక్షర రూపం ధరించాయి. సార్థకతను సంతరించుకున్నాయి.

అవుల సాంబశివరావు
ఉపాధ్యక్షులు, ఆంధ్రవిశ్వవిద్యాలయం
వాల్తేరు.

15 మే 1981

# ప్రస్తావన

శ్రీమంతమైన భరతభూమిలో కొన్ని వందల సంవత్సరాలనుంచి తెలుగు వారు కళా సరస్వతిని తమ అమూల్యములైన కానుకలతో అలంకరిస్తూనే వున్నారు. దొరికినంత వరకు సంస్కృతాంధ్రములలో లక్షణగ్రంథములు అనేకములు తెనుగువారు రచించారు. వీటిలో చాలా వరకు సంస్కృత గ్రంథములు దేశం నలుమూలల ప్రచారంలో వుండి ఇప్పటికి వివిధ దేశభాషలలో టీకా తాత్పర్యములతో అచ్చై నిలిచియున్నవి. సంగీతవాద్యములలో అనేకములగు పరిశోధనలు చేసి వాటిని భారతదేశమంతటను వాడుకొనడానికి వీలు కల్పించినదివారే. నేటికికూడా దక్షిణాదిని నిలిచివున్న సంగీతసంప్రదాయములు ప్రాచీన భారతదేశపు కళావైభవములే, దీనికి కారణములు. చరిత్ర పరిశోధించిన వారికి స్పష్టముగనే తెలియవచ్చును. విదేశీయుల ఆక్రమణలు, వారి సామ్రాజ్య స్థాపనా ప్రయత్నములు కొంతవరకు దక్షిణాదికి ప్రాకక పోవుటయే యిచ్చటి సంస్కృతియందు కలగలుపులు తక్కువగుటకు కారణమని చెప్పవచ్చును.

ఒకరితరువాత ఒకరుగా గడిచిన శతాబ్దములలో మహానుభావులైన సంగీత తపస్వులు పుట్టుచు వారి రచనా స్రవంతులను శిష్యప్రశిష్యుల ద్వారా ప్రచారమునందుంచుచు నేటికీ మన వరకు ప్రవహించునట్లు పోషించుచునే యున్నారు.

తాళ్ళపాక వారు, వారి తరువాత క్షేత్రజ్ఞులు, అటుపిమ్మట భద్రాచల రామదాసు, వారికి కొంచెమించుమించుకాలము వారనుకొనదగు నారాయణ తీర్థులు, తరువాత మునిపల్లె సుబ్రహ్మణ్యకవి, మొదలగు వాగ్గేయకారులు తమ సంగీత సాహిత్యవైభవముల ఛాయలను నేటికిని మనపై ప్రసరించుచునే యున్నారు. ఇట్టి వాగ్గేయకారుల ప్రభావములు ప్రసరించియే, శ్యామశాస్త్రి, ముద్దుస్వామి దీక్షితులు, త్యాగరాజస్వామివంటి మహానుభావులు అవతరించి నేడు మనము విని ఆనందించుచున్న సంగీత సృష్టిని చేయగలిగినారో యేమో!

నేడు మనము సంగీత త్రిమూర్తులని చెప్పుకొనుచున్న మువ్వురిలో, త్యాగరాజస్వామి వారి రచనలు, రచనారీతులు కొంతవరకు తక్కిన యిద్దరికంటె చాల అధికములనియే చెప్పుకొనవలెను. నిజమునకు అయ్యవారి సాహిత్యములను పరిశీలించెడి భాగ్యము కలిగినవారికి, అయ్యవారు నాదవిద్యారహస్యములను కూలంకషముగ నెరిగిన నాదోపాసకులనియు భక్తిజ్ఞాన వైరాగ్యము అను త్రివేణీసంగమమును ప్రవహింపజేసిన రససిద్ధులనియు, భూతభవిత్యద్వర్తమానములను దర్శించిన ద్రష్టలనియు తోచక తప్పదు.

త్యాగరాజస్వామివారు సృష్టించిన సంగీత రస జగత్తు అలౌకికము. అయ్యవారి కాలము నాటికి కర్ణాటక సంగీతము నాట్యమునకు ఒక అంగముగా రూపుదిద్దుకొని యున్నది. నాట్యమునందు తిరిగి నృత్యము, నృత్తము, అభినయము అను విభాగములకు అనువగు సంగీత సాహిత్యములు అనంతముగా వెలసి ప్రచారమునందు వేళ్ళుపాతుకొని నిలచియున్నవి.

సంగీతమనునది ఆముష్మిక, ఐహిక సంపాదనకు మూలమైనదేయైనను అందుగల రస ప్రవాహము ఐహికానందము వైపునకే ఎక్కువగా ప్రవహించుచుండుట ఆనాడు అధికముగనే యున్నదనుకొనవచ్చును. నృత్తనృత్యములకు కావలసిన గీత వర్ణ ప్రబంధ, దరు, తిల్లానలవంటి రచనలు కొంత ఎక్కువగానే వినబడుచుండేవి. అభినయమునకు అనువగు పదరచన కూడ నాటికి శిఖరస్థాయి నందుకొన్నది. అప్పటికే క్షేత్రజ్ఞులవారి పదములున్నత శ్రేణికి చెందినవై నిలద్రొక్కుకొని యున్నవి. రాజాస్థానములయందు విదుషీమణులైన నర్తకురాండ్రు నాట్య ప్రదర్శనములను యిచ్చునప్పుడు ప్రక్కవాద్యములు వాయించుటయందును, ఇట్టి నర్తకురాండ్రకు విద్యగరపుట యందును, అభినయాదులు ప్రదర్శించుటకు కావలసిన భావ సంపద పెంపొందింప జేయు సాహిత్యమర్మములు చెప్పుటకును, విద్వాంసులగు పండితులు కృషి చేయుచుండెడివారు. ఇట్లు చేయుటయందు వారికి ఐహికములగు సుఖభోగములకు వలసినన్ని మార్గములు ఆనాడు యేర్పడి యుండెడివి. ఇట్లు ఆముష్మిక ఫలప్రదమైన సంగీతము, తన ప్రథమ ధ్యేయమును క్రమముగా పోగొట్టుకొనవలసిన దశకు రాదొడగినది.

మధురభక్తియను నొక సాంప్రదాయమును మహానుభావులైన జయదేవాదులు కొంత రూపునిచ్చి తీర్చిదిద్దినారు. వైష్ణవాచార్యులు అనేకులు తమరచనా వైదుష్యమును మధుర భక్తిసాంప్రదాయములతో నింపివైచిరి ఇందొకింత హద్దులు తప్పిన శృంగారము కనబడుచున్నను లౌకికమగు విషయ వాసనాలంపటములకు దూరములుగా వారి రచనలు గౌరవింపబడుచుండెడివి. ఇట్టి రచనలు ముఖ్యముగా అభినయమునకు ఎంతగానో ఉపయోగపడుచుండెడివి. వీనియందు నాయికానాయక భావములను, విప్రలంభశృంగారాదులను ప్రదర్శించుటకు అనువులు ఏర్పడి యుండుటకు, ముఖ్యముగా సౌందర్యవతులగు యువతులు ప్రదర్శించెడి యవకాశముండుటయు, ఇట్టి రచనలను మనోజ్ఞముగా పాడగల గాయనీగాయకులానాడు కోకొల్లలుగా తయారగు చుండుటయు వీటి ప్రచారమునకు ప్రధానకారణము అనుకొనవచ్చును.

మధురభక్తి సంప్రదాయములు కొంతవరకు వీరశైవుల పరమ మాహేశ్వరారాధన పద్ధతులతో కొంత కప్పబడి మరుగునకు పోవుచున్న కాలములో తిరుపతి యందు తాళ్ళపాక వారి వంశము ప్రారంభమైనది. శ్రీ వేంకటేశ్వరుని నాయకునిగా నెంచి యీ వంశస్థులు సుమారు ఏబది వేలకు పైగా శృంగార, అధ్యాత్మ, వైరాగ్య కీర్తనములను తాముపాడి యితరులచే పాడించి ముఖ్యములగు అహోబిలము, శ్రీరంగము, సింహాచలము, శ్రీకూర్మము మొదలగు వైష్ణవ దేవాలయములయందు ఈ సంకీర్తనములను పాడెడివారిని, వీనిని అభినయించగల వారిని నిలిపెడి యాచారమును ప్రోత్సహించి తిరిగి యట్టివి నెలకొల్పి తాళ్ళపాకవారి రచనలు ఆయా దేవళము లకు రాగిపట్టములపై వ్రాయించి విద్వాంసులను పంపి ప్రచారమునకు తెచ్చుటకు కావలసిన వన్నియు సమకూర్చుచుండెడివారు.

జయదేవుని గీత గోవిందము నాటినుండియు తాళ్ళపాక అన్నమాచార్యులవారి కాలమువరకు దొరకిన రచనలను కొంత పరిశీలించి చూచినచో సంగీతమనునది సాహిత్యమునందు

గల భావములను ప్రకటించెడి అభినయమునకు తోడుగానున్నదేగాని వేరుగా లేదని తోచుచున్నది. అప్పటిరచనలు అంతర్గర్భితమగు భక్తిగల శృంగారమునే ఎక్కువగా కలిగియుండెడివి. సంగీత సాహిత్యములొకదానితోనొకటి పోటీలుపడక సాహిత్యమను రాజునకు సంగీతమనునది మంత్రిగా నుండి రాజాజ్ఞకు బద్ధుడగు మంత్రివలె ఒదిగి ఒదిగి యుండెడిది, కనుకనే మాత్రాఛందస్సుల యందు గల వీరి రచనలు బలమగు తాళపు కట్టుబాట్లతో నుండి యేరాగమునందైనను సాహిత్యభావమును తెలిసి పాడగలిగినవారు పాడినచో రక్తికట్టగలిగినవిగా నుండెడివి. ఇందుగల సంగీతము గనుక వరికాదుల బరువులు, కాల, పైకాలపు సంగతి సందర్భముల బరువులు లేక సాహిత్యము ననుసరించెడి స్వరసందర్భములు కలిగి యుండెడివి.

ఇట్టి సాహిత్యపు బరువులను కొంతవరకు దించి, సంగీతపు సౌందర్యములను కొంతవరకు పెంచి నాటికాలమాన పరిస్థితులను గమనించి క్షేత్రజ్ఞులు వీటికి జతగా అభినయమును కూడ జోడించి కర్నాటక సంగీత సరస్వతిని తీర్చిదిద్దినారు. క్షేత్రజ్ఞులవారి పదములు చదివి యానందించెడి వారు. ఇది యొక అలౌకిక ఆనంద సాగరమని యందురు. పదములు పాడి ఆనందించెడివారు, ఒక్కొక్క రాగమునందు గల పదము ఆ రాగదేవతా స్వరూపమునకు సంపూర్ణ వివరణమందురు. అభినయము తెలిసినవారు యివి యొక రసజగత్తునకు సోపానముల వంటివని యందురు. ఎంకిపాటలు వ్రాసి పన్నెకెక్కిన మహాకవి కీ. శే. నండూరి వెంకట సుబ్బారావుగారు "పద పదము చిత్తరువు" అని ఊహా చిత్రములను కూడ చూడగలమని ఆనందించినారు.

ఇట్టి పదరచనా శిల్పమునకు తొలుదొల్త అన్నమాచార్యులవారు కొంతవరకు పునాదులను వేసినారని ఇటీవలనే బయల్పడిన తాళ్ళపాకవారి సంకీర్తన భండారము వలన మనకు తెలియవచ్చుచున్నది. ఏలననగా అన్నమాచార్యులవారికి పూర్వము ఎట్టి సంగీత యోగ్యములగు రచనలుండెడివో తెలిసికొనుటకు ఆధారములు అంతగా దొరకుట లేదు. ఇచట నొక విషయము కొంత స్పష్టముగా చెప్పుకొనక తప్పదు. పదమూడవ, పదునాల్గవ శతాబ్దములకు పూర్వము రచింపబడిన సంగీత గ్రంథములయందంతటను శ్రుతుల నిర్ణయములు, తాళదశప్రాణములు మొదలగు శాస్త్రవిషయములపై "వారిట్లు చెప్పిరి, అది తప్పు, వీరిట్లు చెప్పిరి, అదితప్పు. ఇట్లుండుట సరియైన నిర్ణయము" అనుచు వాదోపవాదములు తప్ప ఆయా గ్రంథకర్తల కాలము నాటికి వాడుకయందున్న గీతకీర్తనాదుల లక్షణములుగాని, ఆయా కాలములనాటి వాగ్గేయకారుల రచనలుగాని, చరిత్రలుగాని, అప్పటివారు పాడుకొనెడి రచనల స్వరములు మొదలైన ఉపయుక్తములగు విషయములను వివరముగా ఎవ్వరును చెప్పియుండలేదు. కారణము బహుశః యది శ్రవ్యవిద్య గనుక దీనిని వ్రాయుట అసాధ్యమనియో లేక వ్రాసినను ఉపయోగముండదని యెంచియో అప్పటివారు భావించి యుండవచ్చును. కనుకనే అన్నమాచార్యులవారు సంకీర్తన లక్షణములను ఏర్పరచి అందు వివిధ విధములగు గేయఫణితులను వాటి పేర్లను అందు గమనించవలసిన యితర విషయములను సోదాహరణగా చెప్పియున్నారు.

అదృష్టవశమున తాళ్ళపాక వారి రచనలు తామ్రఫలకములపై మనకు నేడు లభ్యములగు చుండుటచే ఏల, జోల, శృంగార సంకీర్తనములు, అధ్యాత్మ సంకీర్తనములు, వైరాగ్యసంకీర్తనలు, తుమ్మెదపదములు, చందమామ పదములు, ఒకటియననేల. అనేకరకములగు గేయరచనా శిల్పములకు ఆధారములు కనబడుచున్నవి. దురదృష్టవశమున వీనికి సమకూర్చబడిన సంగీతము మాత్రము అంతరించి పోయినది. 'ఇట్లుండి యుండవచ్చును' అని యూహించుట తప్ప వేరు మార్గము లేదు.

ఈ శతాబ్దపు తొలిరోజులలో స్వరములను చదువుకొని పాడకొనెడి విధమును కొంత వరకైనను తెలియజేయుటకు అనువగు పద్ధతిని ఆచరణలోకి తెచ్చి మహానుభావులగు వాగ్గేయకారుల రచనలను గ్రంథ రూపమున ముద్రించి నిలిపెడి ప్రయత్నములు జరిగినవి అప్పటికే ఎందరో మహానుభావుల రచనలకు సంగీతరూపములు నశించి పోయినవి. సాహిత్యములను మాత్రము టీకా తాత్పర్యములతో వ్రాసియుంచుకొనెడి వారైనను యుండుటవలన కొందరి గీత కీర్తనాదుల స్వరూపములు కొంతవరకైనను మనకు లభ్యములగుచున్నవి. మనముందు తరముల వారికి కొంతవరకైనను నేటికి గల, మహానుభావుల రచనలను స్వరసహితములుగా అందించెడి ప్రయత్నము చేయుట న్యాయమని తోచుచున్నది. ఇట్లు జరిగిన ప్రయత్నములలోనివే 1) 1840–59 ప్రాంతములలో ప్రారంభించబడి 1904 నాటికి వెలువడిన 'సంగీత సంప్రదాయ ప్రదర్శిని', దీనియందు ముద్దుస్వామి దీక్షితుల తండ్రి తాతల పరంపరలలో గల వారి సంగీతరచనలన్నియు దీక్షితులవారి మనుమడగు సుబ్బరామ దీక్షితులవారు వారి స్వంతరచనలతో చేర్చి కూలంకషముగా ముద్రించుకొన్నారు. 2) 1880–90 ప్రాంతములలో తచ్చూరు సింగరాచార్య సోదరులు వారికి కొంత పూర్వులవియు, వారి సమకాలీనులవియు, వారివియు రచనలను నాటికి గల సంప్రదాయములు, పద్ధతులు మొదలగునవియును పుస్తకరూపముల ముద్రించినారు. ఈ శతాబ్దపు తొలిరోజులలో విద్వాంసు లనేకులు తమ పాఠాంతరములను గ్రంథ రూపమున వెలువరించి సంగీత విద్యాపిపాసులకు మహోపకారమును చేసినారు. ఇప్పుడు యిట్టి స్వరరచనా విధానము కొంత స్థాయీభావమునకు వచ్చి ముద్రణాది సౌకర్యములు ఇతోధికముగా పెరిగి గ్రంథములను ఉపయోగించెడి వారి సంఖ్యయు పెరిగి ప్రోత్సాహము ఎక్కువగా కనబడుచున్నది.

సంగీతమునందు గల ఆకర్షణ ప్రభావమునకు వశులు కాని వారుండరు. కనుక తాము ఉపదేశింపదలచిన విషయములను పాటలుగా చెప్పి, తాము పాడి, తమ శిష్య ప్రశిష్యులచే పాడించి, చదువను వ్రాయను నేర్వని వారికైనను కొన్ని మంచి విషయములను మనసునందు నాటునట్లు చేయుటకు మహానుభావులైన వాగ్గేయకారులు తమ రచనల మూలమున ప్రయత్నించిరనుటలో సందేహము లేదు. ఒక విషయమును చదివినప్పుడు కలిగెడి యానందముకన్న గేయరూపమున దానిని శ్రావ్యమైన కంఠస్వరముగలవారు పాడినప్పుడు వినెడి వారికి కలిగెడి ఆనందము అధికము అనుభవైకవేద్యము! దీనిని గుర్తించిన ప్రాచీనులు సంగీతమును ఆపాతమధురమనియు, సాహిత్యమును ఆలోచనామృతమనియు చెప్పియున్నారు. మత ప్రచారము

నకును, మానసికౌన్నత్యమును పెంపొందించుటకును, మానవునియందు గల దుష్ట ప్రవృత్తులను కొంత అదుపులో నుంచుటకును, క్షణికమగు మానవ జీవితమును అలౌకికమగు సంతోష సంపదలతో నింపుటకును సంగీతమును ఒక విశిష్ట సాధనముగా గుర్తించిన మన పెద్దలు ఆయా సందర్భములకు తగిన రీతిని గీత కీర్తనాది రచనలను సృష్టించుకొని యున్నారు.

భాష అక్షరముల కలయిక. ఇట్టి భాషను తీర్చిదిద్ది, సంస్కరించి, చందస్సులను నిర్మించి గద్య పద్యాత్మకములైన కావ్యములు, శాస్త్రములు సృష్టించుకొని ఆచంద్రార్కమగు కీర్తిని పొందినవారు మన పూర్వులు. భాషయందు వేరు వేరు భావములను వ్యక్తీకరించుటకెట్లు అనంతములగు పద వాక్యము లేర్పడినవో అట్లే సంగీత శాస్త్రమునందు ఓంకార రూపమగు నాదమునకు సప్తస్వరములతో కూడిన స్థాయిలు, గమకములు మొదలగు కట్టుబాట్లను సృష్టించుకొని ఆనందించినవారు మన పూర్వులు. ఏబది రెండక్షరములతో అనంతమగు వాఙ్మయము ఎట్లు సృష్టించబడుచున్నదో, అట్లే సప్తస్వరములు, స్థూలములగు పన్నెండు ధ్వనులుగలస్థాయి, వీటితో సంగీతమునందు రాగములను సృష్టించుకొని వానియందు గీతకీర్తనాదులను పాడుకొని ఆనందించిన వారు మన ప్రాచీనులు. వారు తీర్చిదిద్దిన యిట్టి మహత్తరమగు సంపదను క్షణ క్షణ పరివర్తనాత్మకమగు కాల ప్రవాహమున కరిగి నశింపకుండునట్లు కొంతవరకైనను ప్రయత్నించి నిలుపుటకు మార్గముల నన్వేషించుట మన కర్తవ్యము.

త్యాగయ్యవారు "కోలాహల సప్తస్వరముల గృహముల గురుతే మోక్షమురా" అని తమ శంకరాభరణ రాగమునందలి "స్వర రాగ సుధారస" అను రచనయందు చెప్పుకున్నారు. అట్లే యింకను కొన్ని రచనలయందు తాము ముక్తిమార్గమని నమ్మిన యీ విద్యయందుగల రహస్యములను వారు చెప్పుటయు గమనార్హము.

సంగీత విద్యయందుగల ఆముష్మిక మార్గమును అన్వేషించెడివారు అప్పుడును, యిప్పుడును, ఎప్పుడును మన మధ్య ప్రభవించుచునే యున్నారు. ఇట్టి వారిలో కొందరు ఆత్మార్థము తమ ఉపాసనను వినియోగపరచుకొందురు కొందరు యిట్టి మహదానందకరమగు ముక్తి మార్గములు ఇతరులకు పంచి యిచ్చుటకు ప్రయత్నింతురు. మరి కొందరు యీ విద్యను ఐహికములగు యితర విషయములకును జీవనోపాధికిని వినియోగింతురు అట్టి వారిలో అయ్యవారు ఏ కోవకు చెందుదురో వారి ముఖారి రాగమునందుగల "సంగీతశాస్త్రజ్ఞానము సారూప్య సౌఖ్యదమే మనసా" అను రచనము చెప్పుచున్నది. అందు పల్లవియందు "శృంగార రసాద్యఖిల సార పూరిత రామకథానందాదియుత సంగీత శాస్త్రజ్ఞానము" అనుకొన్నారు.

ఇట్లనుటలో నొక పరమ సత్యము అలవోకగా ఉటంకించుకొన్నారు. సృష్టి, స్థితి లయములనుమూడు శక్తులును అవినాభావ సంబంధములగుటచే రామకథ యందుగల శృంగారము, భక్తి, ముక్తి మొదలగునవన్నియు మనసునందు నింపుకొని గానమునందు పాడి వినెడు వారిని తమతోపాటు తరింపచేయుటయే సంగీత శాస్త్రజ్ఞాన ఫలముగా లభించెడి సారూప్య

సౌఖ్యమని అయ్యవారి తాత్పర్యమై యుండవచ్చును. ఇట్టి జ్ఞానమును పొందిన వారికి కలుగ బోయెడి శుభములను గూర్చి చరణమునందు ఇట్లు వివరించియున్నారు. 'ప్రేమ' అనగా సర్వ జీవులయందు సమాన దృష్టిగల ప్రేమ, 'భక్తి' తమకన్న అతీతమగు దివ్యశక్తిగల పరమాత్మని గుర్తించి వానికి వినమ్రులగుటయే భక్తి. "సుజన వాత్సల్యము"—మానవాళికి మేలు చేకూర్చెడి నడవడిగల వారును, ఆదర్శప్రాయులను అగువారు సుజనులు. ఇట్టి వారి యెడ కలిగెడి వినమ్ర ప్రేమ దృష్టియే సుజన వాత్సల్యము. ఇవి కలిగిన పిమ్మట అట్టివారికి శ్రీమద్రమావర కటాక్షము కలుగును. ఇట్టి గుణములను పొందినవారు నియమబద్ధులై సద్బుద్ధి సత్కార్యముల యందును నిష్ఠ గలిగి యుందురు. అట్టి వారికి యశస్సు, ధనము కోరవలసిన యవసరము లేకుండగనే లభ్యములు కాగలవు. మానవుడు యశోధనములకై ఆదినుండి పాటుపడినచో వానికి జ్ఞానము నశించునని కాబోలు ముందుగా 'ప్రేమ, భక్తి, సుజన వాత్సల్యము, శ్రీమద్రమావర కటాక్షము, నేను, నిష్ఠ' అనునవి ముందు సంపాదించుకొని యశోధనములయందు గల తబ్బిబ్బు లను తప్పించుకొనుడని కాబోలు అయ్యవారి హెచ్చరిక. తాము ఇట్టి సంగీతమును ఆరాధించి నారు. ఇట్లారాధించుటయందు నేర్పు అయ్యవారు కనబరచినారు. కనుకనే "నేర్పుగల్గు త్యాగరాజు నేర్చినట్టి సంగీతశాస్త్రజ్ఞానము సారూప్యసౌఖ్యదమే" అని యన్నారు. ఆము ష్మిక సాధనకు సంగీతమును వినియోగించిన నాదయోగి గనుక ఆ మహానుభావు డట్లనగలిగి నాడు.

అయ్యవారి కాలమునాటికి రాజ సభలయందు గాన విద్యకు కొంత గౌరవము లభించుచున్నను అది పాడి తరించెడి వారికి అంతగా అందుబాటులోనుండక కొంత క్లిష్టములగు మర్మములతో నిండి గురువుల కృప కల్గిననే వచ్చెడిదై, ఆ గురువుల కృపను సంపాదించుటకు ఎట్టి పనులకైనను సిద్ధపడిన వారకే తప్ప అన్యులకు వశముగానిదై యున్నది. అప్పటికి గాన విద్య, శృంగార రస పూరితములగు నాయికా నాయక భావములను వివరించెడి రచనలతో నుండెడిది. సాధారణముగా గోపికా కృష్ణుల ప్రణయ గాథలను వర్ణించెడివిగా రచన లసంఖ్యా కములుగా నాటి వాఙ్మయమున మనకు కనబడుచున్నవి. వైష్ణవ సంప్రదాయమున యిట్టి రచన లకు గల ఆకర్షణను గమనించి కొందరు శైవులు తమ శివదేవునికి కూడ యిట్టి లీలలను సృష్టించుకొని రచనలను చేసుకొన్నారు. అట్టి వాని యందలివే పంచరత్న కవి విరచితమగు "గీత శంకరము" మొదలగునవి ఇంకను శివ తాండవమును వర్ణించెడి రచన లెన్నియో నాడు వెలసినవి. కొంత సంస్కారముగల వారలకు గాన విద్యను భక్తి మార్గమునకు తరలించి దీనిని, అభినయించెడి వారికి ఉప విద్యామాత్రము నిలిచి పోకుండ కాపాడవలెనను ఉద్దేశము కలిగి అట్టి ప్రయత్నములు నాడు కొంత సాగినట్లు తోచుచున్నది.

అగ్ని యనునది పూజించినచో పుణ్య ఫల ప్రదమగును. తెలియని వారి చేతులయందు పడినచో వారిని, వారి పరిసరములను భస్మీపటలము చేయును. అట్లే శృంగారమనునది సృష్టికి మూలము. దానిని అలౌకికములగు తెరల మధ్యదాచి యుంచిననే ఐహిక సుఖప్రదమైనను, ఆముష్మిక చింతనమునకు దారి చూపెడిదయై మానవుల కుపయోగపడును. అట్లు కానిచో

మానవుని యందలి నీచ ప్రవృత్తులను ప్రకోపింపజేసి వాని యధః పతనమునకు దారి తీయును. అధ్యాత్మిక శృంగార మనునది యూహించిన మహానుభావుల దృష్టి అతి విచిత్రము. స్త్రీ, పురుషుని యందు వాంఛించెడి సుఖము క్షణికమైనదే యైనను అది సర్వోన్నతము. దీనిని శాశ్వతముగా పొందుటకు జీవుడు తాను స్త్రీయై పరమాత్మని పురుషునిగా భావించి ఆ పరమ పురుషునికి దాసిగా, పత్నిగా, ప్రియురాలిగా తనను సమర్పించుకొని శాశ్వతమగు ఆ సుఖమును పొందుటయే అధ్యాత్మిక శృంగారతత్త్వము జీవులు యిట్టి ప్రయత్నము అను సాధనను చేయుటయే మధుర భక్తి సంప్రదాయము. ఇది పరిణతి పొందని వారిని కొంత తప్పు త్రోవలను తొక్కించునదిగానే కనబడుచున్నది. ఐనను, జ్ఞానులు, తపస్వులు, ద్రష్టలు అయిన వాగ్గేయకారులనేకులు తమ అలౌకిక శృంగార సాహిత్యములతో పరమ పురుషునారాధించుకొని తరించినారు, అట్టి వారిలో జయదేవుడు, తాళ్ళపాక అన్నమయ్య, పెద తిరుమలాచార్యులు, చిన తిరుమలాచార్యులు, క్షేత్రజ్ఞులు, లీలాశుకుల యవతారమని చెప్పుకొనదగిన నారాయణ తీర్థులు మొదలగువారు. వారి రచనా వైభవములతో ఇంకను మనకు సన్నిహితులుగానే యున్నారు. జీవాత్మ పరమాత్మల ఏకత్వమును సాధించుటకు ఇదియొక విశిష్ట మార్గము.

వైష్ణవ సంప్రదాయసంబంధిదగు అధ్యాత్మ శృంగారము దైవభక్తి శూన్యులును సుజ్ఞాన హీనులు నగు వారికి సాధారణమగు కాముక క్రీడలవలెనే తోచును. అట్టి వారి సంఖ్య అనాడు అధికముగా నుండుట వలనను సంపన్నులు, ధనవంతులు. రాజులు మొదలగు వారు కళా పోషణ మను పేర కొంత యిట్టి వారిని ప్రోత్సహించుట వలనను, అయ్యవారివంటి మహానుభావులైన వాగ్గేయకారుల యావిర్భావమునకును, అట్టి వారు చేసిన అముష్మిక ఫలప్రదమగు సంగీత సృష్టికిని కారణములలో నొకటి కావచ్చును.

అప్పటికే భక్త కూటములు, భజన మందిరములు, దేవాలయ ప్రాంగణములయందు భక్తజన గోష్ఠులు కొంత కొంత ప్రచారమునకు వచ్చుచుండుటయు, జరిగి యుండవలెను. నాడు భద్రాచల రామదాసు, నారాయణతీర్థ యతీంద్రులు మున్నగు వారి రచనలనేగాక, కొంత కొంత తాళ్ళపాక వారి రచనలు కూడా యీ భక్త బృందములలో పాడుకొనుచుండెడివారు. వారికి ఏక ధాతుకములు, ద్విధాతుకములునగు భక్తిరస పూరితములగు రచనలు పాడుకొనుటకు సులభ సాధ్యములుగా నుండెడివి. ఏలనగా, ఒకరు ఒక పంక్తిని పాడి విడువగా తక్కినవారు స్వర లయబద్ధముగా దానిని తిరిగి యనవలసి యుండుట వలన సంగీతపు బరువు అంతగా ఇందు ఒదుగుటకు వీలును పడదు గదా! ఏమైనను నేటికిని తీర్థుల వారి తరంగములు రామదాసుల వారి రచనలు. మనకు కొన్నియైనను లభ్యములగుచున్నవనగా అది యిట్టి భక్త బృందముల కారణముననే యనుకొనుటకు సందేహము లేదు.

అయ్యవారి చిన్నతనమునందు వారి మాతృశ్రీ రామదాసులు, పురందరదాసులు మొదలగు వారి రచనలు శ్రావ్యముగా గానము చేయుచుండెడి వారట. కనుకనే అయ్యవారికి అప్పటికే మహాప్రసిద్ధుడై రామ సాక్షాత్కారమును పొందిన భక్తులలో నొకరని కీర్తిగలిగిన భద్రాచల రామదాసులు, ప్రహ్లాద పరాశర నారద పుండరీకులతోపాటు ఆరాధనీయులైనారు.

వారు తమ కీర్తనములు కొన్నిటియందు "రామదాసుని రక్షించిన విధముగా నన్నేల రక్షింపవ"ని రామభద్రుని ప్రశ్నించుకొన్నారు. రామదాసులవారి ఏకధాతుక, ద్విధాతుక రచనలును అయ్యవారి దివ్యనామ సంకీర్తనములయందలి యట్టి రచనలను గమనించినచో చాలవరకు భాష, శైలి, సంగీతము రామదాసులవారి యడుగుజాడలలో నడుచుకొన్నట్లు తోచుచుండును.

అయ్యవారి కీర్తనములలో సంగీతపు బరువులను కొంత పెంచినవియు అనేకములు గలవు. సుమారు వంద సంవత్సరములకులోపున, వెలసిన మహా విద్వాంసులు కొందరు అయ్యవారి రచనలకు ఈ సంగీతపు బరువులు యింకను అధికముగా పెంచిరని పెద్దలు చెప్పుదురు. ఏది యెట్లున్నను కృతి కీర్తనాదులకు సంగతులను చేర్చుకొనెడి పద్ధతి అయ్యవారి కాలమునుండియే ప్రారంభమైనదని అనుకొనవచ్చును.

అప్పటికి వాడుకయందు ఎక్కువగానున్న అభినయ విద్యకు అనుబంధముగా నుండెడి సంగీతమునందును వివిధ విధములగు భావములను అభినయమందు ప్రదర్శించుటకు అనువుగా సంగతులను వేయుటయనునది జరుగుచునేయుండి యుండవచ్చును. అది భక్తిసంగీతమునందును చోటు చేసుకొనుట అయ్యవారి కాలమునుండి ప్రారంభమైనదేమో !

నేటికినీ పదము, శ్లోకము మొదలగువానిని అభినయించునప్పుడు వేరు వేరు భావములను ప్రకటించుటకు ఒకే వాక్యమును పలుమార్లు పాడుచుండుట మనము గమనించుచునేయున్నాము. నేడు నాట్యము సంగీత సంపర్కమును పూర్తిగా పోగొట్టుకొనినట్లు కనబడుచున్నది. కనుకనే కర్ణ కఠోరములగు గొంతులతో ఒక వాక్యమును ఒకే స్వరములయందు భావ హీనములుగా ఉప విద్యా నిర్వాహకులు పాడుచుండ బంగారు బొమ్మల వంటి సౌందర్యము గలిగి మనోజ్ఞమగు అభినయ విద్య నభ్యసించిన వారైన నర్తకులు నర్తకురాండ్రు నాట్యమును ప్రదర్శించుచున్నారు. ఇది చూచుటకు ఎంత బాగున్నను వినుటకు అతి పేలవముగా నుండుననుటలో సందేహము లేదు.

నిజమునకు ముక్తిసాధనములగు యీ విద్యలను వాటివాటికి కావలసిన హంగులను సమకూర్చుకొనిగాని ప్రదర్శించుట న్యాయముగాదు. ఇట్లే కంఠస్వరమునందు మార్దవము ఆకర్షణ విద్యయందు అధికారము లేనివారగు గాయకులు మహానుభావుల రచనలను అపభ్రంశములగు ఉచ్చారణలతో అర్థహీనమగు రణగొణధ్వనియా యనునట్లుండ ప్రదర్శించుచున్నారు. ఇట్టివి విని చూచి ఆనందించెడి రసికలోకమునకును యిప్పుడు కొదువ కనబడదు.

అయ్యవారి రచనలయందు మాటలు, వానికి తగిన స్వర సందర్భములు కలిగి కాల ప్రమాణములను తెలిసినవారు పాడి వినిపించదగిన రచనలెన్నియో గలవు. తిరిగి ఈ కాలప్రమాణమును సరిహద్దులు తప్పిపోవుటయు జరిగి కొంత కాలమగుచున్నది. సుమారు ఏబదియేండ్ల క్రిందట వినిన కొన్ని రచనలు నేడును వినుచున్నాము, అవి నానాటికి విమానవేగమువలె తమ గమ

నమునందక్షి వేగమును పెంచుకొనుచు వెనుకటి కాలమున విన్నవారికి 'యిదియేనా ఆ రచన' అనిపించెడి విధముగా రూపుమారివినబడుచున్నది. 'వెనుకటివారివలె పాడినచో నేడెవరువిందురు' అని కొందరు బుద్ధిమంతులు ప్రశ్నించుచుందురు. వెనుకటివారి రచనలట్లేయుంచి తమకు తోచినవి తామే రచించుకొని పాడుకొనవచ్చునుగదా. ఇట్లు చేయక వెనుకటివారి రచనలోని సౌందర్య శిల్పమును చెరిపి పాడుచేయుటకు మనకేమి అధికారముగలదని వీరికి తోచకుండుట శోచనీయము. ఉదాహరణకు పూర్వనిర్మిత మహా మందిరములవంటివి నేడు మనము నిర్మించుకొనుటలేదు. అయ్యవారు చెప్పినట్లు 'వానగుడిసెలయందే' మనము నివసించుచున్నాము. వీనిని మన యవసరములకు, మన యంతస్థులకు తగిన రీతిని ఏర్పరచుకొనుచున్నాము. తాజ్ మహాలును ఒక మధ్య తరగతి కుటుంబపుటావాస యోగ్యముగాను, మధురమీనాక్షిదేవాలయమును సామూహిక విపణి స్థలముగాను మార్చుకొనుచున్నామా? ఇకముందు అట్లుచేసెడి ప్రబుద్ధులును అవతరింతురేమో! భక్తిరస దృష్టిలేనివారికి కాళిదాసు కవిత్వమునందును, శంకర భగవత్పాదులవంటివారి దేవీస్తోత్రములయందును అమ్మవారి వర్ణనలలో అపభ్రంశములగు అవయముల స్వరూపములే కనబడవచ్చును. అట్లే వస్తుగౌరవము తెలియనివారికి రాళ్ళు, రత్నములు, ఒకే విధముగా నుండవచ్చును. ప్రాచీనమైనదంతయు మూఢాచారముగనే తోచెడివారిని యేమనుకొనవలసినది? ప్రాచీనుల సంప్రదాయములను గౌరవించి పాటించదలచినవారు పాటించవచ్చును, లేనివారు వానిని వదలి యూరకుండవచ్చును. కాని వంకరటింకరలుగా చేయుటమాత్రము న్యాయముకాదు. అనేక విషయములయందు ప్రాచీనులు నేటివారగు మనకన్న తెలిసినవారు, గొప్పవారు అనుకొనుటలో దోషము లేదు.

ఒకప్పుడు గానసభలయందు సుమారు మూడు నాలుగుగంటల వ్యవధిలో అయ్యవారి రచనలు పది పన్నెండయినను వినబడుచుండెడివి. ఇందుకొన్ని మధ్యమకాలమున, కొన్ని విలంబకాలమున నుండెడివి. కొన్నిటియందుగల రసవత్తరమగు వాక్యములను గైకొని నెరవులుచేసి విస్తరించుట జరుగుచుండెడివి. గంభీరములును శ్రోతలయందధికులకు అర్థమగునవియును ఘన, నయ, దేశీయ రాగములను కొన్నిటిని ఆలపించుచుండెడివారు. ఇట్టి సభలలో శ్యామశాస్త్రిలవారివియు, దీక్షితులవారివియు, పట్నంసుబ్రహ్మణ్యయ్యగారివియు రచనలు అచ్చటచ్చట ఒకటి రెండు వినవచ్చుచుండెడివి సభాంతమున చిన్న చిన్న రచనలగు జావళి, తిల్లాన మొదలగునవిపాడి ముగించుచుండెడివారు. నేడు గాన సభలయందు ఆ విద్యలో కృషిచేసిన వారికే చెప్పుటకు వీలుకానంత క్రొత్తవియు, శ్రోతలకు అద్భుతాశ్చర్యములను మాత్రము కలిగించెడివియు నగు రాగములు వినవచ్చుచున్నవి మహానైవేద్యమునకు ఒక కల కండముక్కను పెట్టుకొన్నట్లు అయ్యవారి కీర్తనలు ఒకటి రెండు మధ్యమకాల రచనలు దురితముగా పాడి ముగించి తక్కిన వాగ్గేయకారుల రచనలు ఇష్టమైనచో పాడి మిగిలిన సమయమంతయు నేటి విద్వాంసులు స్వీయ రచనలకు వినియోగించుచున్నారు.

భాషయందు గాని, భావములయందుగాని, రాగసంచారములయందు గాని పరిపక్వత కనబడని యిట్టిరచనలను పాడి శ్రోతలయందు, కర్ణాటక సంగీతముపై విముఖతను కొంతవరకు

పెంచుచున్నామేమో యనుభావము వీరియందు కలుగకుండుట శోచనీయము. అట్లని నేడు మనము వినుచున్న క్రొత్తరచనలన్నియు యిట్టివేయని అనుకొనరాదు. నూతనరచనలను, రాగ సృష్టిని చేయగలవారు, చేసినవారు ఎందరో వాగ్గేయకారులు గడచిన వందయేండ్లలోను మన మధ్య మసలినవారు, యింకను మసలుచున్నవారు వున్నారు. ఎవరి ప్రతిభ యెట్టిదని నిర్ణయించెడి యధికారము వారు ఆత్మవిమర్శనతో సంతరించుకొని నిర్ణయించుకొందురుగాక, లేకున్నచో తరతరములుగా మనకు సంక్రమించిన మహోన్నత విద్యయగు శాస్త్రీయసంగీతమే తన నామ రూపములను మార్చుకొనవలసివచ్చును.

కీర్తన లేకకృతి యనునవి చెప్పునప్పుడు అవి చెప్పెడి యధికారము మనకు కలదా యనునది విమర్శించుకొననిచో హాస్యాస్పదము కాదా! 'నిధిచాలా సుఖమా రాముని సన్నిధి సేవ సుఖమా నిజముగ తెల్పవే మనసా' అను వాక్యములను చెప్పిన అయ్యవారు ఉంఛవృత్తితో జీవితాంతము రాముని సన్నిధియందే గడపినారు. తంజావూరు ప్రభువులు పంపిన ధనకనక వస్తు వాహనాదులను తృణముగానెంచిన ఆ మహానుభావులు వారు చెప్పిన యిట్టి సూక్తులు నేటికిని నిలచియున్నవనగా వారి త్రికరణశుద్ధి తెలియుచునే యున్నది కదా! అట్టి త్రికరణ శుద్ధి యున్నచో చెప్పెడివారు చెప్పనూ వచ్చును. వినెడివారు విననూవచ్చును. అట్లే ఇరువదియొనిమిది పదములు కాంభోజిరాగమునందు చెప్పిన క్షేత్రజ్ఞులను, ముప్పది రెండు కీర్తనములు తోడి రాగమున చెప్పిన అయ్యవారిని ఆనందభైరవి రాగమునందు సుమారు పది రచనలను చెప్పిన రామదాసులను, ఒక్కొక్కరాగమునందు కొన్నివందల రచనలను చెప్పిన తాళ్ళపాకవారిని, తానే సుమారు నూరు నూట యేబదిరాగములను సృష్టించుకొన్న అయ్యవారిని దృష్టియందుంచు కొని సంగీతరచనలను చేయగల సామర్థ్యమున్నచో ఎవరు కాదనగలరు. ఇచ్చట కర్ణాకర్ణిగ విన వచ్చు, మహానుభావులగు శ్యామశాస్త్రిలవారి వాక్యమునొకదానిని ఉదహరించుచున్నాను.

'కాంభోజిరాగమున తమరు కీర్తనేల చెప్పలే'దని ఎవరో వారిని అడిగినారట. దానికి వారు 'క్షేత్రజ్ఞులు కాంభోజియందు ఎవరికిమాత్రము చెప్పుటకేమి మిగిల్చినారు' అని నారట. అట్టి మహానుభావులే యిట్లనగా యితరులసంగతి చెప్పవలెనా!

సంప్రదాయసిద్ధముగా వినవచ్చుచున్న రాగములను వినిపించుటయందు ఒక విధమైన చిన్నచూపు కనబడుచున్నది. ఇది యెంతవరకు సరియైనది అనునది వాడువారు తెలిసికొన వలసిన విషయము.

సంగీతము నవరసభరితమై యుండక అద్భుతరసమును మాత్రము అందించెడిదిగా నున్నచో రసములన్నిటికిని పరమావధియగు ఆనందము కలుగదుగదా! ప్రారంభించినతోడనే గాయకుడు కాంభోజి పాడుచున్నాడని శ్రోతలు గుర్తించినచో 'ఆహా! ఈ సంగతి తరువాత యీసంగతి వచ్చును. ఇచ్చట గమకములిట్లు పలికి మనకు ఆనందమునిచ్చును' అని వారు గాయకునివెంట అతడు కొనిపోవు ఆనందసీమలకు చేరజాలెదరుగాని 'ఇది ఏమిరాగము!' ధ్వని

వచ్చెనున్నది. దీనివలెనున్నది.. వ్యాసము నోకడ తెలియకున్నదే!' అను భావములు కలుగుటవలన గాయకుడు చూపదలచిన ఆనందసీమలను చూడకయే పోవుదురు. అట్టి సందర్భములలో గాయకుని ప్రతిభ శ్రోతలహృదయములయందు నిలువ నేరక వృథాయగును. ఇప్పటికిని వయసు మళ్ళిన పెద్దలు తాము తమ అనుభవములను చెప్పుకొనునపుడు కొందరు గాయకులు పాడిన రాగములు చెప్పుకొనుచు 'కాంభోజి వీనిసొమ్ము. శంకరాభరణము వాని సొమ్ము. తోడి వినవలెనన్న వారే పాడవలెను' అని చెప్పుకొనుట మనము వినుచుందుము. నేటి సభలకు పోయివచ్చిన వారిని 'ఏమిపాడిరి, ఎట్లుపాడిరి' యనియడిగినచో వారు విన్న రాగముల పేర్లైనను చెప్పలేక పోవుచున్నారు. కారణము, వారింతవరకది వినలేదుగనుక. ఇట్లు నూతనమనుకొను మార్గమున నడచుటకు ప్రయత్నించినచో కర్నాటక సంగీతపు పరమాపధము గతి ఏమగునో తలచుకొనుటకు కొంత విచారముతో కూడిన భయము కలుగుచున్నది.

'పాతక్రొత్తల కలయిక వలన కొంతవరకు సంప్రదాయములను రక్షించుకొనుచు నూతన సృష్టిని చేసికొనవచ్చునేమో! సమర్థులైనవారు సృష్టించిన వానియందలి మంచి తప్పక నిలచును. ప్రతిభావంతమైన ప్రాచీన కళయు మాసిపోకుండ కాపాడుకొనవచ్చునని తోచుచున్నది.

అయ్యవారి కీర్తనలలో కొన్ని దివ్యనామ సంకీర్తనములు కనబడుచున్నవి. ఇందు అనేక చరణములుండి వానియందు మనోజ్ఞములగు భావములను వ్యక్తీకరించుచు వారు చెప్పియున్నారు. నేటియలవాటు ప్రకారము పల్లవి అనుపల్లవి, ముద్రాచరణము మాత్రము పాడుకొని మనము ముగించుచున్నాము. ఇట్లు చేయుటవలన ద్రష్టలును, మహోన్నతభావులును నగు వాగ్గేయకారులు మనకు ప్రసాదించిన భావసంపదను మనము పోగొట్టుకొనుచున్నాము. నిజమునకు భగవద్భక్తిని మనయందు పెంపొందించి మానవత్వమును, ఆర్ద్రతను, ఉచితానుచిత జ్ఞానమును మంచి చెడ్డల వివక్షతయు మనయందు సుబోధకములగు నట్లు చేయుటకే వాగ్గేయకారులు కృతి రత్నములను వెలయించినారను విషయము క్రమముగా మనము మరచిపోవుచున్నామేమో! కొన్ని కీర్తనములయందు పల్లవి, అనుపల్లవి. ఒకే చరణము కలవియు కనబడుచున్నవి. వీటికి కొన్ని సంగతులు కలిసి ఒక్కొక్కప్పుడు సాహిత్యపు వివరములే తెలియనంతటి సంగీతముతో నివి నిండియుండును. భావుకులగు గాయకులు ఈ సంగతులను కల్పించి ప్రచారమునకు తెచ్చియుందురని తోచుచున్నది. ఏమైనను మహావిద్వాంసులచే కల్పింపబడిన యీసంగతులు కొన్ని రచనలయందు అతి మనోజ్ఞములుగా నున్నవి.

అయ్యవారికిపూర్వులగు వాగ్గేయకారులు జటిలములగుసాహిత్యములతోతగుమాత్రపు సంగీతముతో రచనలు చెప్పుకొన్నట్లు పరిశీలించినవారికి తెలిసియేయుండును. ఇట్టి రచనలను కూడ అయ్యవారెన్నిటినో చెప్పియున్నారు. వీనియందు పల్లవి, అనుపల్లవియునుండి చరణములు మిశ్రితమును ప్రక్రియందు నిబద్ధములై యుండును. వేరు వేరు మాతువులకు, వేరు వేరు ధాతు

వులు కలిగియుండుటయు కద్దు. అట్టివే అయ్యవారి పంచరత్నకీర్తనలు. ఒక చరణమునకే ధాతువును కల్పించి అట్లే తక్కిన చరణములు పాడుకొనునట్లేర్పరచినవియు కొన్నియున్నవి 'బాల కనకమయచేల' వంటివి యీ కోవకు చెందిన కీర్తనలు.

సాధారణముగా వాగ్గేయకారులు తమ రచనలయందు నమ్మిన దేవీదేవతలను వర్ణించుట, వారి ప్రభావములను చెప్పుట, వారు భక్తులను ఎవరెవరిని ఎప్పుడెప్పుడు ఎట్లు కాపాడిరో కీర్తించుట మొదలగునవి చేయుచుందురు. అయ్యవారి కీర్తనములయందును యిట్టివి కలవు. పురాణ ప్రసిద్ధములును అతి ప్రాచీనములును అగు ఇతిహాసములను దృష్టియందుంచుకొని వర్ణించిన సన్నివేశములును అనేకములుగలవు. నిందాస్తుతియను నొక ప్రక్రియ ఇతరులరచనలయందు వలెనే అయ్యవారి రచనలయందును కనబడుచున్నది. ఇది యెక్కువగా భద్రాచల రామదాసులవారి రచనలయందును కనబడును. బహుశః వారివరవడియే అయ్యవారు అందిపుచ్చుకొన్నారేమోననుకొనవచ్చును. మహాభక్తులగు అయ్యవారు మధురభక్తిజోలికి కొంత తక్కువగానే పోయినారనుకొనవచ్చును. కాని అసలే లేదనుటకు వలనుపడదు. కొన్ని రచనలయందు కొంత కొంత మధురభక్తి భావగర్భితములగు మాటలు సొంపుమీర కనబడుచున్నవి. 'లావణ్యరామ' అనుపూర్ణ షడ్జమ రాగమునందలి కీర్తన, 'ఎందు కౌగిలింతు' అను శుద్ధదేశియందలికీర్తన వంటివి గమనించినచో యీ విషయము స్పష్టమగును.

అయ్యవారికి పూర్వులైన క్షేత్రజ్ఞులు, వారికి పూర్వులైన అన్నమాచార్యులవారు మధురభక్తినిఆలంబనముగాగైకొని చెప్పిన వేలాదిరచనలు ప్రసిద్ధములేకదా! అందు ప్రత్యేకముగా క్షేత్రజ్ఞులు వేరొకరసము జోలికే పోలేదను కొనవచ్చును. అన్నమయ్యవారు కొన్ని వైరాగ్య సంకీర్తనములను చెప్పియున్నారు. కాని అన్నమయ్యవారి ముప్పది రెండువేల రచనలయందును వైరాగ్య సంకీర్తనలు మూడు నాలుగు వేలు మాత్రమే. అనగా శృంగార సంకీర్తనల సంఖ్యను బట్టి చూచినచో వారును తమ పదకవితా పితామహులిరుదును శృంగార సంకీర్తనలయందే నిలుపుకొన్నారేమోనని తోచుచున్నదీ.

ఇట్లు శృంగార రసమును ఆలంబనముగా చేసికొని చెప్పిన వారేయైనను తాళ్ళపాకవారికి శ్రీవేంకటేశ్వరుడు ఇష్టదైవము. వారు చెప్పిన వన్నియు ఆదేవుని లీలా విలాసములే. అట్లే క్షేత్రజ్ఞులకు మువ్వగోపాలుడు ఇష్టదైవము ఏ దేవాలయమునందు ఏ దేవుని వారు దర్శించినను ఆ స్వామియందు వారు తమ మువ్వగోపాలునే చూచుకొన్నారు. ఇదియొక విచిత్రమగు భావ ప్రకటనము.

ధన్యాసిరాగమునందలి ఒక పదమునందు 'చక్కని దయగలదా ? యిది నీ జాగా ! చెవ్వందిలింగా ! ఇక్కడికి వచ్చినది హెచ్చుకంచివరదా!' అని చెప్పి చివరి చరణమునందు ఎవ్వరో యీ పడకింటిలో నవ్వేది చెవ్వందిలింగా! మువ్వగోపాలుడుగాక మరెవ్వరు కంచివరద" అని తన్న

"తొలినే జేసిన పూజాఫలము తెలిసెను నా పాలి దైవమా"



తారాధ్యదైవమగు మువ్వగోపాలుని చెవ్వంది లింగడగు నటరాజస్వామియందును కంచివరదరాజ స్వామియందును మువ్వగోపాలుని మూర్తినే చూచుకొన్నారు. అట్లే అన్నమయ్యవారు తమ సంకీర్తనములలో శ్రీవేంకటేశ్వరునియందు అహోబిల నారసింహుని, శ్రీరామచంద్రుని, గోపాలబాలుడగు శ్రీకృష్ణపరమాత్ముని దర్శించుకొనుట సువిదితమే. అయ్యవారు ఎందరు దేవతలను దర్శించి వారిపై కృతిరత్నములను పాడుకొన్నను వానిని, తమ ఆరాధ్యదైవమగు శ్రీరామచంద్రునికి గల పురాణ ప్రసిద్ధములగు బాంధవ్యములను చెప్పుకొనక విడువలేదు.

అయ్యవారి కాలమునాటికి తంజావూరు ప్రభువులు, మధుర ప్రభువులు, యక్షగానములను ప్రోత్సహించుచు తాము కూడ కొన్ని యక్షగానములను రచించుచు, ఇతరుల రచనలను తమ ఆస్థానములయందు ప్రదర్శింపజేయుచు నాట్య విద్యయందు కొంత భిన్నత్వముగల నాటకరూపమును తెచ్చి వినోదించుచుండెడివారు. యక్షగానమునయందు తక్కువపాత్రలుండి, కథాగమనమును చెప్పెడి సందర్భమునకు తగిన రీతిని సంగీత నృత్యాభినయములు కలిగి, వచన రూపమున పరస్పర సంభాషణలు తక్కువ కనబడుచుండెడివి. ఇట్టి యక్షగానములయందు సౌందర్యవతులును, అభినయమునందును, సంగీతమునందును, ఉన్నతశ్రేణికి చెందిన స్త్రీ పురుషులు, మంచి విద్యాగంధము, అనగా, సంస్కృత కావ్యాలంకార నాటకాదులను బాగుగ నెరిగినవారును యుండెడివారు. రాజుల యాస్థానములయందు యిట్టివి ప్రదర్శింపబడు చుండెడివి గనుక ఇందు కొంత శృంగారపు పాలు ఎక్కువగానే యుండెడిది ఈ ప్రక్రియ జనాదరణమును పొందుచుండుటచే నాటి విద్వాంసులు ఒకటి రెండు యక్షగానములనైనను రచించి పేరు ప్రఖ్యాతులు గడించవలెనను తాపత్రయపడుచుండెడివారు.

ఆనాటి యక్షగానములను కొన్నిటిని పరిశీలించినచో వానియందు మత ప్రచారమునకునై ప్రత్యేకముగ వ్రాసినవియు, ఆధ్యాత్మిక విద్యను సామాన్యులకు సులభసాధ్యములుగా బోధించుటకు వ్రాసినవియు, హాస్యరసమును మాత్రము ఒప్పించెడివియు ఎన్నియో విధములగు కథావస్తువులతో మనకు నేటికిని కనబడుచున్నవి. ఇట్టియక్షగాన ప్రక్రియయొక్క ఆకర్షణ అయ్యవారిపైనను కొంత ప్రసరించినట్లు తోచుచున్నది. అదిగాక త్యాగయ్యగారి తాతగారైన గిరిరాజకవి యక్షగానకర్త. అయ్యవారు ప్రహ్లాదభక్తవిజయము, నౌకాచరిత్రము అను రెండు యక్షగానములను చెప్పియున్నారు. ఇందు ప్రహ్లాదభక్తవిజయమనునది సంపూర్ణముగా భక్తిరసప్రధానమై మంచి కృతిరత్నములతో వలరారుచున్నది. రెండవదియగు నౌకా చరిత్రము గోపికాకృష్ణుల లీలా వినోదములను చెప్పునదియై మధురభక్తి భావపూరితములును శృంగార రసగుళికలును నగు కీర్తనలతో నొప్పుచున్నది.

సీతాకల్యాణమను మరియొక యక్షగానము వీరు రచించినట్లు తెలియుచున్నది. కాని లభ్యమగుటలేదు. ఇందలి గీతకీర్తనాదులు వారి ఇతర రచనలయందు కలిసిపోయి వేరు చేయుటకు వలనుపడుటలేదో యేమో! అట్టి యక్షగానమే అయ్యవారు రచించియున్నచో కాంభోజి రాగమునందు 'మాజానకి చెట్టబట్టగా' మధ్యమావతియందలి 'అలకల్లలలాడగగని' శంకరాభరణమునందలి 'సీతాకల్యాణమే' వంటి కొన్ని రచనలయందలి సందర్భములు ఆ యక్షగానమునందలివే యైనను కావచ్చునని తోచుచున్నది. పరిశీలించినచో ఇంకను యిట్టివి యెన్నియో కీర్తనలు కనబడి వానిని వరుసక్రమముగా అమర్చినచో సీతాకల్యాణమును యక్షగానముగా రూపొందవచ్చుననుటలో ఆశ్చర్యములేదు.

సంగీతసాహిత్యములయందు అసామాన్యమగు ప్రజ్ఞగల వారగుటచే అయ్యవారు అయా సందర్భములకు తగిన! రాగములను నృత్యాభినయములకు తగినవియునగు రచనలను యీ యక్షగానములందు యిముడ్చుకున్నారు. సామాన్యులకు వీధిభాగవతములు. యక్షగానములు, హరికథలు పురాణకాలక్షేపములు వంటివి మాత్రమే ఆనాడు అందుబాటు నందుగల వినోద కాలక్షేపములు.

ఇట్టివి సాధారణముగా దేవాలయ మంటపములయందును, గ్రామములయందలి రచ్చబండలవద్దను, ధనవంతులగు వారి యిండ్లలో జరిగెడి శుభ కార్యములయందును, దేవీనవరాత్రులు, శ్రీరామనవమి, విఘ్నేశ్వర చతుర్థి మున్నగు పండుగల సందర్భముల యందును విద్యావంతులు ప్రదర్శించుచుండెడివారు. ఇట్టివి చూచుటకు నేడు మనము చెల్లించుచున్నట్లు ప్రవేశ రుసుము చెల్లించవలసిన యవుసరము లేకుండుటవలన సామాన్య ప్రజానీకము పోయి చూచి విని యానందించుటకు యవకాశము కలుగుచుండెడిది. కనుకనే నాడు మంచి, చెడు, న్యాయము, అన్యాయము, ధర్మము, అధర్మము, పెద్ద, చిన్నవంటి గుణములు, విషయములు· వివక్షతలు, సామాన్యప్రజలకు కూడ తెలియుచుండెడివి. నత్ప్రవరులుగా వారు ఎట్లు మసులుకొనవలె ననునది ప్రత్యేకముగా వారికి ఒకరు చెప్పవలసిన యవుసరముండెడిది కాదు.

అధ్యాత్మిక విద్యారహస్యములను వెల్లడిపరచెడి కృతిరత్నములు కోకొల్లలుగా అయ్యవారు చెప్పియున్నారు. నిజమునకు అయ్యవారు చెప్పినన్ని చిత్ర విచిత్రములగు విషయములను ఇతర వాగ్గేయకారులెవ్వరును చెప్పలేదనియే భావించవచ్చును. అయ్యవారు శివ కేశవ భేదమును పాటించని వారు గనుక శివలీలలను తెలియచెప్పెడి రచనలను ఎన్నిటినో చెప్పియున్నారు. రామాయణము, రామాయణమునందలి రామకథలు చెప్పుచున్నప్పుడు కథా సన్నివేశమునందలి పాత్రలతో తాము నొకరై వారు మనకు రచనలయందు కనబడుచుందురు·

ఇతర దేవీ దేవతలను వర్ణించుచు వారు చెప్పిన రచనల యందును శ్రీరామచంద్రునికిని ఆ దేవీ దేవతలకునుగల బాంధవ్యములను చెప్పుకుని 'మీ రాముని నమ్మినవాడను నేను సుమా' అని విన్నవించుకొందురు. ఉదాహరణకు "రామ సహోదరి" అని అమ్మవారిని పలుకరింతురు. కుమారస్వామిని పొగడుచు, "నీవు మారామునికి భాగినేయుడవు సుమా" అని యందురు. శంకరుని కీర్తించుచు "సతత రామనామ స్మరణానందుడవగు నీకు తప్ప తారకమంత్ర మహిమ ఎవరికిని తెలియదయ్యా!" అని అందురు. సీతా, లక్ష్మణ భరత శత్రుఘ్నులను, ఆంజనేయుని, విభీషణాదులను "మీరు మీతోబాటు రామునికి సేవ చేయుటకు నాకును అనుజ్ఞ నీయరాదా! ఏమయ్యా రామచంద్రా, వారితోబాటు నన్నును నీవానిగ చేసికొనరాదా!" అని రాముని కడ తమ సన్నిహితత్వమును ఊహించుకొని చెప్పుకొందురు.

వైష్ణవ మత సంప్రదాయములను అన్నమయ్యవారు బాహాటముగా కొనియాడినారు. రామదాసులు వైష్ణవ మతము పేరెత్తక పోయినను రామకృష్ణులను మాత్రము కొనియాడినారు. అయ్యవారు రాముని త్రిమూర్తులకును అతీతుడగు పరబ్రహ్మస్వరూపముగా భావించినారు. తొంబదియారు కోట్ల తారక మంత్ర పునశ్చరణ జరిగిన తరువాత వారికి రామ సాక్షాత్కారము కలిగినదని కదా వినుచున్నాను. రాముని వారు దర్శించిన విధము వారి రచనల యందు పరిశీలించినచో రూపలావణ్యములు, ధైర్య పరాక్రమములు, దుష్ట శిక్షణ శిష్ట రక్షణా క్రమములు, భక్త వాత్సల్యములు చెప్పెడి రచనలు కొన్ని మనకు కనబడుచున్నవి. కొన్నిటి యందు రాముని రూపమున కనబడుచున్న "యిది" పరబ్రహ్మస్వరూపమని వర్ణించిన కీర్తనలు కూడ కలవు.

సామవేదము నుండి పుట్టినదియును ఓంకార రూపమును నగు సంగీతమును, అందలి సప్తస్వర, మూర్ఛన గమక తాళ, యతి విన్యాసాదులను గూర్చియు, అయ్యవారు ఎన్నియో కీర్తనలయందు ప్రత్యేకముగా చెప్పియున్నారు. మహత్తరమగు సంగీత విద్యయందు భక్తిని మేళవించి అధ్యయనము చేసినవారే నాదోపాసకులని, అట్టి యుపాసవలన జీవన్ముక్తులగుట సులభ మార్గమనియు, ఇట్టి ఓంకారనాద ముద్భవించెడి విధమిది యనియు చెప్పిన రచనలును ఎన్నియో కలవు.

ఆర్భాటములతో భావశూన్యమై గారడి విద్యవలె సంగీతము పాడెడివారిని గురించి అయ్యవారు ఎన్నియో కీర్తనములయందు పరితపించుటయు మనము గమనించవచ్చును. భక్తుల వలె వేషము వేసుకొని ఇతరుల ధనములు, కాంతలు మొదలగు వాటికి ఆశపడుచు మోసగాండ్రై తిరిగెడి వారిని చూచి అయ్యవారు చింతించుటయు కొన్ని కీర్తనములలో మనకు కనబడుచున్నది.

తనచుట్టు తిరిగెడి వారు తన్ను హేళనచేయుట, కించెపరచుట, దుర్భాషలాడుట తన పూజా విధానమును గర్హించుట మొదలగునవియు అయ్యవారు శ్రీరామ చంద్రునికి విన్నవించుకొన్న సందర్భములును అనేకరచనలయందు కనబడుచున్నవి. వీని వలన నాటి నాగరక జీవనము లెట్లుం డెడివో అనునది తెలిసికొనుటకు మనకు అవకాశము కలుగు చున్నది.

కొన్ని కొన్ని కీర్తనములయందు అయ్యవారిచ్చిన యుపమానములు హాస్యరసపూరిత ములుగా కనబడుచున్నను హృదయాంతరాళములయందు తగులవలసినచోట గాయమును తగి లించెడివిగా నేయున్నవి. 'తన తలుపొకరింటికి తీసిపెట్టి తాకుక్కల గాయురీతి' 'మనసు విషయ నట విటుల కొసగితే' 'సొమ్మిదమ్మ సొగసుగాండ్ర గోరితే సోమయాజి స్వర్గార్హుడగునా', 'వేగ లేచినీట మునిగి బూది పూసి వ్రేళ్ళ నెంచి వెలికి వేషధారులై' వంటివి కోకొల్లలుగా కనబడి మనము నిత్యజీవితమున చేసెడి పనులను చూచి వెక్కిరించి అయ్యవారు నవ్వుచున్నారా యను నట్లుండును. కాంతాకనకములకును, భోగభాగ్యములకును ఆశపడి ధనికులను, ప్రభువులను ఆశ్ర యించి యూళ్ళవెంబడి తిరిగి పొట్టకై తాపత్రయ పడెడి వారిని చూచి మోసపోకుమని మనసు నుద్దేశించి అయ్యవారు చెప్పుకొన్న ఎన్నియో రచనలను మనము గమనించవచ్చును. ఒకటి యననేల, జీవితానుభవముల నెన్నిటినో అయ్యవారు తమ ఆరాధ్యదైవమగు శ్రీరామచంద్రుని కడ విన్నవించు కున్నారని వారి రచనలను ఆమూలాగ్రము పరిశీలించినవారికి బోధకమానదు.

అయ్యవారి కాలము నాటికి గల రచనలయందు ప్రధానముగా తిశ్ర త్రిపుట తాళము కనబడుచున్నది. ఇదియు ఆవర్తనమునకు పదక్షరముల కాలముగాక పదునాలుగు, అచ్చటచ్చట ఇరువది ఎనిమిది అక్షరముల కాలప్రమాణము కలిగినవిగా వాడుచుండెడివారు. ఇట్లు విలంబ కాల మున త్రిపుట తాళము వాడుటయందు అభినయమునకు పనికి వచ్చు పదములు, సొగసుగల రాగ భావములతో నడపుటకు అనువుగా నుండెడిదని భావించి యుండవచ్చును. ఈ తిశ్రజాతి త్రిపుటయందు లఘువునందలి రెండుక్రియలను త్రోసి ఎత్తుగడయుండి రెండవయావర్తనమునకు సమమునుండి ఎత్తుగడ కలిగి లఘువునందలి మూడు క్రియలకు ఆరు అక్షరముల కాలము, పంన్నెండక్షరముల కాలము సుళువుగా వచ్చుటకు గలిగినంతటి విలంబమగు కాలప్రమాణమును పాటించు చుండెడివారు. విలంబకాలమున క్రియకు నాలుగక్షరముల వంతున లెక్కించు నప్పుడు ఇరువది ఎనిమిది అక్షరములు ఆవర్తనమునకు వచ్చుచున్నవి. ఇట్లు వచ్చునప్పుడు ఐదుజాతుల నడకలును యిందు యిముడుచున్నవి, ఎట్లనగా మూడు, నాలుగు, ఏడు, ఐదు, తొమ్మిది సంఖ్యలుగల ఐదు జాతులను కూడినచో యిరువది యెనిమిది యగుచున్నది. ఇందు తీర్మానములు, ముక్తాయిలు, అందముగా నప్పించుకొనుటకు వీలుకలుగుచున్నది. త్రిపుట తాళమున ఆవర్తనము పెద్దదిగాక మరయునంత చిన్నదిగాక పదమునందలి వాక్య భావమును ప్రదర్శించుటకు సౌలభ్యమును కలుగుచున్నది.

మధ్యమకాలము, దురితకాలములయందు ఏడక్షరములు లేక క్రియలు గల యిదియే చాపు తాళమగుచున్నది. సంకీర్తనములను పాడుకొనునపుడు, అదియును ఒకరు గాక హెచ్చు మంది కలిసి పాడుకొనునపుడు చాపు తాళపు నడక సులభముగా నుండి మాటలు దూరదూరముగా జరుగక యుండుటకు వీలున్నది గనుక అయ్యవారు చాపుతాళమునందు కొన్ని రచనలు చెప్పియున్నారు.

నిజమునకు అయ్యవారి రచనలు దొరికినంతవరకు పరిశీలించి చూచినచో ఆదితాళము, రూపకతాళము చాపుతాళము, ఝంపెతాళములను నాలుగు తాళములయందును క్రమముగా సంఖ్యలు తగ్గుచు కనబడుచున్నవి. ఆదితాళమునందలి రచనలు విలంబకాలమున క్రియకు నాలుగక్షరముల వంతున నడిచెడివి కొంత తక్కువగనే యున్నవని అనుకొనవచ్చును. మధ్యమ కాలమునందు నడుచునవి సంఖ్యయందు హెచ్చుగనే యున్నవి. ఇట్టిరచనలలో క్రియకు రెండక్షరముల వంతున సాగెడి తాళమునందు మూడక్షరములు త్రోసి యెత్తుగడలు కలిగిన కీర్తనల సంఖ్య ఎక్కువ. విలంబకాలమునందలివి కొన్నియు, మధ్యమకాలమునందలివి కొన్నియు రచనలు సమయమునుండి లేక రెండక్షరములు త్రోసి ప్రారంభించునవియు కొంత యధికముగనే యున్నవి. చతురశ్రరూపకమునందు గల రచనలు పరిశీలించినచో ఆవర్తనమునకు సరిగా విరిగెడి వాక్యములు కలిగి పదవిభాగములను చేయుటయందు పాడెడివారికి శ్రమకలిగించని సొగసైన రచన లెన్నియో కలవు. అట్లే చాపు తాళమునందును రచనలు కనబడుచున్నవి. ఇట్టి వాని యందు కొన్నిటికి కాలప్రమాణము దించి త్రిపుటతాళమునందు పదములవలె పాడెడి పద్ధతియు కొంత ప్రచారమునకు వచ్చినది. అట్టి రచనలలో ఖరహరప్రియ యందుగల 'పక్కలనిలబడి' మోహన యందుగల 'ఎవరురా నినువిన' కల్యాణియందుగల 'నిధిచాల సుఖమా' అఠాణయందలి 'చల్లరే' వకుళాభరణమునందలి 'ఏరామునినమ్మితినో' తోడిరాగమునందలి 'ఎందుదాగినాడో' వంటివి ఎన్నియోకలవు. వీటికి యీ మార్పును యెవరైన తెచ్చిరో లేక విలంబకాలప్రమాణము యొక్క ప్రభావము కొంత అయ్యవారిపైనను ప్రసరించినదో చెప్పుట కష్టము.

ఝంపె లేక కురు ఝంపె అను తాళము నందుగల రచనలు ఐదక్షరములు గల మాటలతో అందముగా సాగిపోయెడివి అయ్యవారు కొన్నిటిని చెప్పియున్నారు. మధ్యమావతి యందలి 'నాదుపై పలికేరు' యదుకులకాంభోజి యందలి 'హెచ్చరికగా రారా', 'శ్రీరామ జయరామ', బిలహరి యందలి 'తొలిజన్మమున చేయుదుకుకు' వంటివి కురు ఝంపె యందు కన బడెడు మణిపూసల వంటి రచనలు. ఉదాహరణలిచ్చుచు పోయినచో యిచట మరియొక సూచీ పట్టిక తయారగును. గనుక స్థాలీ పులాక న్యాయముగా కొన్నిటిని మాత్రమే చెప్పుట జరుగు చున్నది.

కురు ఝంపె త్రిపుట, చాపు తాళములలో అనాది నుండియు ఒక చక్కని ఏర్పాటు కనబడుచున్నది. రెండావర్తములు కలిపి వాక్యములను ఒదిగించుకొని అందుగల మొదటి ఆవర్తము ఝంపె తాళము ఐనచో ఒక అక్షరము. త్రిపుట, చాపు తాళములలోనైనచో రెండక్షరముల కాలమును త్రోసి యెత్తుగడ యుండి రెండవయావర్తము సమము నుండి యెత్తుచు రచన సాగును. ఇట్లు నడచుచుండుట వలన గతియందు ఒక చిన్న విన్యాసము గలిగి వాక్యముల పొందిక అందముగా నడచుచుండును. అట్లే ఆదితాళము, రూపక తాళము వచ్చునప్పుడు ఆవర్తముల సంఖ్య మూడు, నాలుగు, ఎనిమిది చొప్పున నుండవలెననునదియు ఒక పద్ధతియే. కాని మహానుభావులైన ప్రాచీన వాగ్గేయకారుల రచనలు లభ్యమైనంత వరకు పరిశీలించినచో సరి సంఖ్యా సూత్రమును అంతగా పాటించినట్లు తోచుటలేదు. అయ్యవారి సమ కాలీనులగు దీక్షితుల వారి రచనలు కొన్నిటికి మూడావర్తముల పల్లవియు, మూడావర్తముల మిత్రమును వెరసి ఆరు ఆవర్తములకు వచ్చెడి రచనలు అనేకములు కనబడుచున్నవి.

అట్లే అయ్యవారి కీర్తనముల యందు మూడావర్తములకు వచ్చెడి మధ్యమ కాలపు కీర్తనములును, కొన్నిటిని సమ సంఖ్యకు మార్చుటకు ఒక యావర్తమును ఆకార ఇకారములతో పెంచి స్వర సందర్భములను కూర్చుకుని పాడుచున్నారు. ఇట్లు పాఠాంతరముగా స్థిర పడి పోయిన కీర్తనములును కొన్ని కనబడుచున్నవి. అట్టి వానిలో 'రాగసుధారస' అను ఆందోళిక రాగ కీర్తనమొకటి.

ఇట్లు చేయుట 'తప్పా', 'ఒప్పా' అనునది చెప్పజాలము కాని, సంప్రదాయములను పరిరక్షించి నిలుపుకొంద మనుకొను వారికి యిట్టివి సమ్మతములు కావనుటలో సందేహము లేదు.

కొన్ని కీర్తనలకు రాగములను సృష్టించుట యందును, వానికి నామకరణములు చేయుట యందును అయ్యవారు కొంత చమత్కారమును చేసియున్నారు. అట్టివి ఆయా కీర్తనములకు వ్రాసిన యవతారికల యందు ఉదహరించియే యున్నాను. ఇచ్చట ఒకటి రెండట్టి వానిని చూపుచున్నాను. చంద్రవంశము నందు పుట్టిన వాడగు శ్రీకృష్ణపరమాత్ముడు అర్జునునకు గీతాసారము నుపదేశించిన సందర్భమును చిన్న చిన్న మాటలతో చెప్పుచూ 'బాగా యెనయ్యా నీ మాయలెంతో' అను కీర్తనమును చంద్రజ్యోతి రాగమున చెప్పియున్నారు. 'ఎవరైన లేరా' అను కీర్తనమును సిద్ధసేన రాగము నందు చెప్పుటను గమనించగా తపస్సిద్ధులు, యోగ సిద్ధులు మంత్ర సిద్ధులు మొదలగు వారందరు దీనుల బాధలను శ్రీరామునితో విన్నవించెడివారు ఒకరైనను లేరా అను భావము గోచరించుచున్నది. అట్లే చిత్తమును రంజింప జేయుడిదగు నాద విద్యకు మూలాధారుడగు పరమశివుని 'నాదతనుమనిశం' అని కీర్తించుచు

చెప్పిన రచన చిత్తరంజని రాగమునందు కనబడుచున్నది. ఇట్లే కొన్ని రాగములింకను కనబడుచున్నవి ఇట్టి రాగములందు అయ్యవారి రచనలు ఒకటి రెండు మాత్రముండుట వలనను, అవి ప్రాచీనములు గాకుండుట వలనను యిట్లూహించుటకు తావు కనబడుచున్నది.

కొన్ని రాగములయందుగల రచనలయందలి సంగతులు సందర్భములు అయ్యవారు చెప్పెడి విషయమును మన మనోవీధిని స్పష్టీకరించగలవిగా తోచుటయు గమనార్హము. అట్టి రచనలయందు దేవగాంధారి రాగమునందలి 'క్షీరసాగర', అభేరి రాగమునందలి 'నగుమోము ఖరహరప్రియ రాగమునందలి 'ప్రక్కల నిలబడి' కాంభోజిరాగము నందలి 'ఎవరిమాట' మొదలగునవి ఎన్నియో కలవు. ఇట్లు అయ్యవారికీర్తనముల యందలి రాగ తాళములను, రచనా సౌందర్యములను పరిశీలించి పరిశోధించి చిత్రవిచిత్రములగు విషయములను తెలిసికొని రస పిపాసవులగు వారికి తెలియ జెప్పి ఆనందింప జేయగల సద్విమర్శకులు చేయుదురుగాక.

ఇప్పటికిని దక్షిణ దేశమునందు త్యాగరాజస్వామిని త్యాగ బ్రహ్మమని అత్యంత గౌరవముతో వారి రచనలను పాడి, విని ఆనందించెడి వారు తలచుకొను చుందురు. ఇట్లే మహానుభావులైన ప్రాచీన వాగ్గేయకారులను గూర్చి దక్షిణాపథమునందు చెప్పుకొనుట తెనుగు వారికి ఆనందమును కలిగించెడి విషయము. భాషరాని వారైనను, నేటికిని అనేకులగు వాగ్గేయకారుల రచనల నెన్నిటినో కులధనముగా భద్రపరచుకొని పాడి, పాడించి తరించు చున్న మన పొరుగు రాష్ట్రము వారికి తెనుగు వారెంతయో ఋణపడియున్నారు. సంస్కృతి మనది, దానిని పరిరక్షించినది వారు. ఇది గుర్తింపక ఒత్తులు లేవు. తప్పులు పాడుచున్నారు అని వారిని దూషించెడి వారునూ మనలో యెందరో కలరు. భాషనెరిగి ఉచ్చారణ తెలిసి, అర్థ భావములను గుర్తెరిగి పోషించి పాడి వినిపించి ఆనందింప జేసినచో కాదనెడి వారెవరైనా గలరా ? ఆంధ్రదేశమునందు వెలసిన మహా విద్వాంసుల రచనలు నామ మాత్రముగనైనను మిగుల్చుకొనలేక పోతిమి గదా ! ఇప్పుడు వినబడుచున్న యీ కొద్ది రచనలనైన మనము సంపాదించుకొనుట జరిగినదనగా నిది యితరులకు ఆ రచనలయందును, రచయితలయందును గల భక్తి ప్రపత్తులే కారణమని యనుకొనుటలో అతిశయోక్తి లేదనుకొందును.

అయ్యవారిముద్రను గూర్చి కొన్ని తర్క వితర్కములు వినబడుచుండుట కద్దు. వారి కీర్తనములను దొరికినంతవరకు పరిశీలించగా అందు కొన్ని చిత్రములు కనబడుచున్నవి. 'త్యాగరాజనుత' అనునప్పుడు కొన్నిటియందు త్యాగరాజస్వామి యగు 'పరమశివునిచే కీర్తింపబడెడివాడా ! అను అర్థము సుబోధకముగా నున్నది. పరమశివుని కీర్తించెడి రచనల యందు 'త్యాగరాజనుత' అని యున్నను అది అన్వయమునందు తన నుద్దేశించి చెప్పుకొన్నదిగా

కనపడుచున్నది. ఇట్లే ఆయా సందర్భముల యందు సాహిత్యమును పరిశీలించి తెలుసుకొనుట న్యాయము. కొన్నిటియందు 'శ్రీత్యాగరాజనుత' అనియు గనబడుచున్నది. ఇట్టివి చాల వరకు సాంబశివుడగు త్యాగరాజస్వామిని అన్వయింపజేయునవియే యగును. జగదంబపై అయ్యవారెన్నియో రచనలను చెప్పుకొన్నారు. ఇట్టి రచనలయందును 'త్యాగరాజనుత' యను ముద్ర కనబడుచున్నది. వానికిని అర్థము నన్వయించుకొనగా 'స-అంబ', అంబాసహితుడగు సాంబుడే మనకు అన్వయమునకు వచ్చుచున్నాడు. అదియునుగాక సుమారు ఒక శతాబ్దము పాటు తెనుగువారు అయ్యవారి కృతుల జోలికి పోయినవారు కాదు. ఇవి మహాభక్తిశ్రద్ధలతో అయ్యవారి యందలి ప్రేమాభిమానములతో భాష తెలియనివారు పాడుకొనుచు ఉండుట వలన అవసరమైనను లేకున్నను అందులోనున్ననూ లేకున్నను త్యాగరాజస్వామివారి నామధేయమునకు ముందు శ్రీని చేర్చుకొని వారు పాడుకొన్నారేమోనని అనుకొనుటలో అనుచితము కనబడదు.

అర్థమునెరిగి అన్వయము తెలిసి అక్షరముల పొందికలో దిద్దుబాట్లు చేసికొని త్యాగరాజస్వామివారి కీర్తనలు పాడుకొనెడివారు లేరా? లేనివి చేర్చి యున్నవి విడిచియు అర్థమునవర్థము చేసి పాడుకొనుచున్న వారునులేరా? కనుకనే త్యాగబ్రహ్మము వారి సంగీత సాహిత్యములకు యిన్ని పాఠాంతరములు పుట్టినవి.

అయ్యవారు అంబను కీర్తించుచు ఎన్నియో కీర్తనలు చెప్పుకొన్నను ఇందు బహు కొద్ది రచనలు మాత్రమే మనకు వినబడుచున్నవి, శ్యామశాస్త్రిలవారు, దీక్షితులవారు దేవీస్తుతులనేకములు చెప్పుకున్నారు. సంగీత త్రిమూర్తులు కొంచెమించుమించుగ ఒకే కాలమున ప్రభవించి తమ కృతిరత్నములను చెప్పియుండుటచే అయ్యవారి రచనలయందలి అంబపరముగా చెప్పిన రచనలు కొంత తక్కువ ప్రచారమునకు జరిగిపోయినవేమోనని తోచుచున్నది. అట్లే దీక్షితులవారు రామకృష్ణాది దైవములపై చెప్పిన కీర్తనలు కొంత తక్కువగానే ప్రచారమునకు వచ్చినవి. శ్యామశాస్త్రిలవారు వారి కీర్తనలన్నియు అంబాపరముగా చెప్పినవే యిప్పుడు కనబడుచున్నవి, వారును ఇతరదైవములపై రచనలు చెప్పియున్నారో లేదో తెలుసుకొనుట కొంత కష్టసాధ్యము, ఏది యెట్లైనను అత్యంత మధురమైన అంబపరమగు అయ్యవారి కీర్తనలు ప్రచారమునందు తక్కువగా నున్నవనుటలో సందేహములేదు.

అయ్యవారి కీర్తనలు సుమారు ఏడు వందలకు పైగా లభ్యమగుచున్నవి. ఇందువారు ఉపయోగించుకొనిన రాగముల వివరములు కొంత పరిశీలింతము. అయ్యవారు వాడిన రాగములు సుమారు రెండు వందలు. వీనియందు మేళకర్తలుగా వారి కాలమునాటికే స్థిరపడియున్న

తొంబదిరెండు మేళములలో నలుబది రెండు మేళములయందు వారి రచనలు కనబడుచున్నవి. ఇరువది రెండవ మేళమగు శ్రీరాగమునకు బదులుగా ఖరహరప్రియను, యిరువది యెనిమిదవదగు హరికేదార గౌళకు బదులుగా హరికాంభోజిని అయ్యవారు సృష్టించి ఆ మేళములకు జన్యము లుగా అనేక రాగములను చెప్పియున్నారు. అయ్యవారి కాలము నాటికి సర్వాంగ సుందరము లుగా రూపొందిన ప్రాచీన రాగములయందు సుమారు అరువదికి పైగా రాగములలో వారి రచనలు కనబడుచున్నవి. కొన్ని కీర్తనల యందు శత రాగరత్నమాలికచే శ్రీరాముని కీర్తించితినని అయ్యవారు చెప్పుకొన్నారు. అట్టి వాటిని గుర్తించుటకు ప్రయత్నించగా సుమారు నూరు రాగములకు పైగా కనబడుచున్నవి. వీనిలో కొన్ని ప్రాచీన వాగ్గేయకారులగు తాళ్ళ పాక వారి రచనలు గల రాగిరేకుల యందు యిప్పుడు దొరకుట వలన మనకు యీ రాగములు తాళ్ళపాకవారి కాలమున వాడుకలో నున్నట్లు తెలియుచున్నది. కాని అయ్యవారి కాలము నాటికే తాళ్ళపాక వారి రచనలు మరుగునపడి సుమారు రెండు మూడు శతాబ్దములై యుండును కదా! అయ్యవారి కాలమునాటికి ప్రాచీన వాగ్గేయకారులు అని మనము గుర్తించుచున్నవారు మహానుభావులు క్షేత్రజ్ఞులు, భద్రాచల రామదాసులు, నారాయణ తీర్థులు. వలననగా వీరి రచనలు ఒక్కొక్కరివి నూరు నూటయేబదియైననూ దొరకుచుండుటచే వీరి రచనల యందు గల రాగములలోను, అయ్యవారి రచనల యందు గల రాగములలోను, దొరకినంత వరకు తాళ్ళపాకవారి తామ్రఫలకముల యందలి రచనలలోని రాగములలోను గల సామ్యాసామ్యములను పరిశీలించి చూచి, తాళ్ళపాకవారి కాలమున యిన్ని రాగములు వాడుక యందుండి క్షేత్రజ్ఞుల కాలము నాటికి యిన్ని మాత్రమే మిగిలి తక్కినవి అంతరించిన వనియు క్షేత్రజ్ఞులవారి కాలమున నుండిన రాగములలో రామదాసులవారు, నారాయణ తీర్థులవారు రచనలు చెప్పెడి కాలమునాటికి మిగిలినవెన్ని, పోయినవెన్ని అనియు చూడవలెను. ఇట్లు చూడగా మిగిలిన రాగములను అయ్యవారు ఉపయోగించిన రాగములతో పట్టికలను పర్చరచు కొనినచో అయ్యవారి కాలమునాటికి మిగిలిన ప్రాచీన రాగములెన్ని, అప్పటికే ఏర్పడుచున్న మేళకర్తలలో జనరంజకముగా వాడుకయందున్న వెన్ని అను సంఖ్యలు నిర్ధారణకాగలవు. మిగిలినవి అయ్యవారు సృష్టించిన రాగములని అనకొనవక తప్పదు. ఇందుకొన్ని రాగ నామ ములు తాళ్ళపాకవారి రచనలయందున్నను అవి యంతరించి అయ్యవారిచే తిరిగి రూపు నిర్ధారింపబడి యుండుట వలన వాటిని కూడ అయ్యవారే పునఃసృష్టిచేసిరని యనుకొనవక తప్పదు.

జరిగినది, జరుగుచున్నది అర్థము చేసుకొని జరుగ బోవునది కొంత ఊహించుటకు ప్రయత్నించుట మానవస్వభావము కదా! అయ్యవారి కాలమునాటికే అంతరించిన రాగము

లలో కొంత రుచి, మాధుర్యము మొదలగు లోపములు వుండి యుండవచ్చును. అట్లు కానిచో 'రుచి మాధుర్యము గల రక్తి రాగములగు కాంభోజి, శంకరాభరణము, అఠాణా, నీలాంబరి, ఆహిరి, ఆనందభైరవి, మొదలగునవియు అంతరించిన రాగములలోనికి చేరకుండుటకు కారణము వేరేమియు నుండకూడదు కదా! ఇప్పటికిని అయ్యవారిచే సృషింపబడినవి, ఉద్ధరింప బడినవి, అనుకొన దగిన అనేక రాగములలో అయ్యవారి రచనలు ఒకటి రెండు తప్ప యితరుల వాగ్గేయ కారుల రచనలైనను మనకు కనబడుచుండుట లేదు. కారణమేమై యుండువని పరిశీలించగా యీ రాగములకు సంచార పరిధులు తక్కువ, సౌందర్య పూర్ణములగు సందర్భములు మరియును తక్కువ, వున్నవాటిని అయ్యవారు వాడుకొనవే వాడుకున్నారు. కనుక అట్టి రాగముల యందు రచనలు చెప్పుటకు నిజమునకు ఎవరికిని ఏమియు మిగిలియుండక పోవచ్చునని తోచుచున్నది.

ఒక ముఖ్యమగు విషయము యిచ్చట చెప్పకొనక తప్పదు. ఏదైన ఒక రాగమును నాలుగైదు స్వరములు గల సంగతిగా ఆరంభించిన వెంటనే యిది యీ రాగము అని శ్రోతలకు తెలియవలెను. అట్లు తెలియని రాగములు కూడ కలవు. వాని యందలి రచనల ద్వారా అవి గుర్తింపబడును. అట్టి సందర్భములలో ఆ రాగమునకు స్వతంత్ర ప్రతిపత్తి లేదు. అది రచనాశ్రయము అనుకొనక తప్పదు, నీలాంబరి, కాంభోజి, కల్యాణి, భైరవి మొదలగు ప్రాచీన రాగములను ఏ స్వరముల నుండి ఎట్లారంభించి ప్రస్తరించినను శ్రోతలకు యిది యీ రాగము అని ఆరంభించుట తోడనే స్పష్టముగా తెలియును. ఇట్టివి రచనాధారములు కావు గనుకనే యిన్ని వందల యేండ్ల నుండియు మహత్తరములు, సౌందర్యపూర్ణములు నగు వాని రూపములను నిలుపుకొని నిత్య నూతనమగు రచనలతో నలంకరింపబడి మనకు, వీనుల విందొనరించుచున్నవి.

అయ్యవారి సృష్టి యందుగల కొన్ని అందమైన రాగముల యందు వారికి తరువాతి వారైన పట్నం సుబ్రహ్మణ్యయ్యగారు కొన్ని రచనలు చెప్పియున్నారు. గనుక నేటికిని కొన్నియైనను నిలిచియున్నవి. స్వరపరచి భద్రపరచుకొనక పోయినచో నేటికి నిలచినవియూ రేపటికి లుప్తమై పోవచ్చును. ఎవరికి దొరికినన్ని రచనలు వారు సంపాదించుకొని కులధనము వలె దాచుకొనెడి యలవాటు సంగీత విద్వాంసులకు అనాది నుండియు గల గుణమే. ఇట్లువారు దాచుకొనిన వాటిలో కొన్నిటిని మహాప్రసాదముగా కొందరు శిష్యులకు చెప్పుటయు, మిగిలినవి 'అయ్యో ఎవరికినీ చెప్పక పోతిమే' అని చింతించుచు తమతో పాటే అంతరింప జేయుటయు యిట్టి విద్వాంసులకుండెడి సుగుణములలో నొకటియే కదా! ఇట్లు లుప్తమై పోయినవి పోగా మిగిలిన కొన్నిటినైనను నిలుపు కొనుటకు ప్రయత్నించుటయే బుద్ధిమంతుల లక్షణమని తోచు

చున్నది. పరిశోధనయను దానికి అవధులు లేవు. మన దేశమునందు అనేక విషయములను పరిశోధించి ఎన్నియో సమస్యలకు సమాధానములు చెప్పి కాల గర్భమున మరుగుపడి యంతరించుచున్న మహత్తరవిషయములను మిగిలినంతవరకు భద్రపరచి లోకమునకు వెల్లడి చేసి మన తరువాతి తరముల వారికి అందించవలెననెడి తపన జిజ్ఞాస మనము నేర్చుకొని చేయుట కారంభించి యింకనూ ఒకటి రెండు శతాబ్దము కాలేదు. ఇట్లెవరైనను చెప్పినచో యీ నిజము కొంత కట్టువుగనే యుండును. పాశ్చాత్యులు మన దేశమునకు వచ్చి సంగీతాది కళలను అభ్యసించుటకు కష్టపడి అవుసరమగు భాషలను సహితము అధ్యయనము చేసి మనము గమనించుటకు ప్రయత్నించని విషయములనేకములు చెప్పగలుగుచున్నారు. ఇట్టివనులు మన సంగీతాభిమానులగు యువ కళాకారులకు చేయు ప్రోత్సాహము కలుగుగాక.

ఒకప్పుడు సంస్కారవంతులు కాని వారి చేతులలో సంగీత విద్య కొన్ని అటు పోటులకు గురియైనది ఇప్పుడు విద్యావంతులు, వివేక జ్ఞానము గలవారు ఈ విద్యను జీవనోపాధిగా గైకొని గౌరవముగా భృతి సంపాదించుకొనుటకు అవకాశములు మెండుగా నేర్పడి యున్నవి. కనుక ప్రత్యేకముగా దీక్షబూని అవసరమైన స్థలములకు పోయి ఆయా వ్యక్తుల నుండి విషయములను సేకరించినచో ఇతర విద్యలమాట యెట్లున్నను సంగీతవిద్యకు మాత్రము మహోపకారము కలుగును. కాని వాద్యములను వాయించువారు గానమునందు కృషిచేసిన వారును వారి వారి సంసారములను పోషించుకొనెడి తాపత్రయములయందే తీరిక లేని వారై యున్నారు. ప్రభుత్వసంస్థలు, విశ్వవిద్యాలయములు, మొదలగునవి పూనుకొని ఇట్టి కృషి చేసెడి వారికి కావలసిన సౌకర్యముల నిచ్చి పని చేయించినచో సుమారు వెయ్యి రచనలకుపైగా చెప్పిన చెయ్యూరు వెంకటరామశాస్త్రి, అసంఖ్యాకములగు రచనలను చెప్పిన ఇనుప గుగ్గిళ్ళ వెంకటరామశాస్త్రి, యింకను పల్లవి గోపాలయ్య, కూవనస్వామి, దొరస్వామి, ఆకుమళ్ళ వెంకట సుబ్బయ్య, వీణకుప్పయ్య, ముత్యాలపేట త్యాగయ్య, సుబ్బరాయశాస్త్రి. ఒకరననేల ఇట్లు శతాధికులైన వాగ్గేయకారుల రచనలతో పాటు అయ్యవారివి, క్షేత్రజ్ఞుల వారివి రామదాసులవి, నారాయణ తీర్థుల వారివి ఎన్ని సంపాదించగలమో ఊహింపజాలము. సుమారు నలుబది సంవత్సరముల పాటు ఇదియొక మానసికానందకరమగు విషయముగా మాత్రము భావించి, అనేకములగు యితర ఇబ్బందులను, ఆటంకములను ప్రక్కకు జరుపుకొనుచు నా వంటి ఒక సామాన్యుడుపైన పేర్కొన్న వాగ్గేయకారుల రచనలు సుమారు పదిహేను వందలకు పైబడి సంపాదించి భద్రపరచ గలిగితినే. ఇదియే పనిగ పెట్టుకొని ప్రయత్నించెడి అవకాశములు గల వారికి యింకను యెన్ని లభ్యములై యుండెడివో కదా యనిపించును.

అయ్యవారు ఘనరాగ పూర్వపంచకమువందును, ఘనరాగ ఉత్తరపంచకమునందును గల పదింటిలో సాళంగనాట తప్ప తక్కిన తొమ్మిది రాగములయందును రచనలను చెప్పి

యున్నారు. ఇందు గౌళ, బౌళియను రాగములయందు మాత్రము ఒక్కొక్క రచనయే కనబడు చున్నవి. నాట, శ్రీ, నారాయణగౌళ, రీతిగౌళ, కేదార యను రాగములందు మూడు నాలుగు రచనలు చొప్పున కనబడుచున్నవి ఆరభి, వరాళి రాగములయందు కొంచె మధికముగనే రచనలు కనబడుచున్నవి. శంకరాభరణము, తోడి మొదలగు ప్రసిద్ధ రాగములయందునూ రచనలెక్కువ గనే యున్నవి. ఏ రాగమునందెన్ని రచనలు చెప్పియున్నారను విషయమును సూచించుపట్టిక యీ గ్రంధములయందు పొందుపరడమైనది. అట్లే అయ్యవారు సృష్టించినవి, లేక పునరుద్ధరించినవి, అనుకొనవలసిన రాగములను అనుబంధమునగల రాగముల పట్టికలోగాని, ఆయా కీర్తనల రాగాలక్షణములలోగాని పేర్కొనబడినది. అదియే విధముగ వారు వాడిన మేళ కర్తలు. ప్రాచీనరాగములు కూడ గుర్తింపబడినవి.

అయ్యవారు వాడిన తాళములలో ఆదితాళమునందుగల రచనలు నాలుగువందలకు పైగా కనబడుచున్నవి వారి కాలమునాటికి బహుళ ప్రచారమునందుండిన త్రిపుట తాళప్రభావము అయ్యవారిపై కొంత హెచ్చుగనే ప్రసరించియుండవలెను. గనుకనే త్రిపుట, లేక చాపు అను తాళమునందు సుమారు నూటయిరువది రచనలు, రూపకతాళమునందు సుమారు నూటపది రచనలు, ఝంపెతాళమునందు సుమారు ముప్పది రచనలు, తిశ్రఏక, చతురశ్రఏక, ఏకవంటి తాళములలో బహుతక్కువ రచనలు కనబడుచున్నవి.

మహానుభావులైన అయ్యవారి రచనలయందలి యేకొద్దిరచనలకో తప్ప ధాతు స్వరూతములు నిర్దుష్టముగా పరిష్కృతములై లిపిబద్ధముగా నుంచబడకుండుట కొంత విచారమునే కలిగించుచున్నది. ముద్దుస్వామి దీక్షితులవారి మనుమలగు సుబ్బరామ దీక్షితులవారు వారి వంశమునందల వాగ్గేయకారుల రచలన్నియు కొంచెమించుమించుగా ఎట్టయపురసంస్థానాధిపతుల సహాయముతో సంగీత సంప్రదాయ ప్రదర్శినియను గ్రంధరూపమున వెలువరించి యుండుటవలన వారి రచనలయందలి ధాతుమాతువులు కొంతవరకైనను పరిక్షిప్తములుగాకుండ నిలిచియున్నవి. కాని మహానుభావులగు అయ్యవారికి ఎందరో శిష్యప్రశిష్యులుండియు వారి రచనలను ఇట్లు స్వర బద్ధము చేసి పరిరక్షించుటకు పూనుకొనిన వారు లేనట్లు తోచుచున్నది.

ఇందు నేను పొందుపరచిన పాఠములను వేరు వేరు రూపముల్లను యితరులగు మహావిద్వాంసులకడ నుండిననూ యుండవచ్చును. ఏదైనను ఒక రూపమున సమగ్రముగా అయ్యవారి సంగీత సాహిత్యములను గ్రంధరూపమున ముద్రించి యుంచినచో ముందుతరములలో బుద్ధిమంతులగువారు పరిశోధించి వానియందలి కొదువలను పూర్తిచేయగలరని భావించి చేసినదియే యీ ప్రయత్నము.

సంగీత సాహిత్యములలో సంగీతమును శ్రవ్య విద్యయని పెద్దలు చెప్పుదురు. వేదము నెట్లు పాఠము చెప్పుకొందురో అట్లే సంగీతమును గురుముఖత అభ్యసింపవలెననుటలో సందేహము లేదు. నేటి కాలమున స్వరలిపిలోనికి యీ సంగీతమును బంధించుటకు చక్కటి ప్రయత్నములు జరుగుచున్నవి. ఇది ముదావహము. కొలది వినికియున్న పెద్దవారు ముఖారిరాగమునందు గల స్వరములను చూచి వాని యందలి గమకవరిశాదులను అన్వయించి తెలుసుకొని తాళబద్ధముగా రచన రూపు చెడకుండ ధాతువును తెలిసికొని తాము పాడి శిష్యులకు పాఠము చెప్పెడి యలవాటు యిటీవలి వందసంవత్సరములలో బాగుగనే ప్రచారములోనికి వచ్చినది. ఇది యెంత నిర్దుష్టముగా నున్నను అహిరి, అఠాణ, తోడి, దేవగాంధారి, సౌరాష్ట్రిలవంటి కొన్ని రాగములుసంప్రదాయముల నెరిగిన గురువులవలననే, తెలిసికొనక తప్పదు. ముఖ్యముగా భాషాంగరాగములు చాల వరకు యీ కోవకు చెందినవియే యనునది నిర్వివాదాంశము ఇట్లు స్వరబద్ధము చేయబడిన రచనల ధాతు రూపములు స్థిరముగా నుండి వానికి అచ్చటచ్చట శక్తిగలవారు కొన్ని సంగతులను, సందర్భములను, సమకూర్చుకొని పాడినను, రచన స్వరూపము ను కోల్పోవక నిలచియుండుటకు వీలగుచున్నది. కర్ణాకర్ణి పాఠాంతరములు ఎక్కువై అయ్యవారి రచనలలో అనేకములగు మార్పులు చేర్పులు యిప్పటికే ఏర్పడిపోయినవి. రానున్న తరములవారికైనను స్థిరమగు ఒక పాఠమును కల్పించి మన మేర్పరుపనిచో అయ్యవారి రచనలకు ధాతు స్వరూపములు మాసిపోయి, యింతవరకు సంగీత రూపములను పోగొట్టుకొని ప్రతిపదార్థ టీకా తాత్పర్యములతో సాహిత్యములు మాత్రము మనము నిలుపుకొన్న యెందరో వాగ్గేయకారుల రచనల వలెనే ప్రాణములేని బొమ్మలవలె నిలిచిపోగలవను భావముతో కొంత సాహసమేయైనను. యీ పనికి పూనుకొంటిని.

నాలుగువేల రెండువందల రచనలను చెప్పిన క్షేత్రజ్ఞులవారి పదములలో సుమారు మూడువందల సాహిత్యములు మాత్రము అక్కడక్కడ దొరకుచున్నవి. సుమారు నూట ఏబది పదములకు అచ్చటచ్చట ధాతు స్వరూపములు మిగిలియున్నవి. భద్రాచల రామదాసులు ఆంధ్రదేశపు పొలిమేరలు దాటినట్లు కనబడదు కాని దక్షిణదేశపు మూలమూలలలో యీ మహానుభావుని రచనల ధాతువులు, వివిధ క్షేత్రములలో ఆయా దేవతలపై క్షేత్రజ్ఞులు చెప్పిన పదములు, గోలకొండ తానిషా వుంచిన బందిఖానాలో రామదాసులవారు పాడిన కీర్తనలు, మూలమూలల మనకందుబాటులో లేకుండ దక్షిణాదిన మరుగుననున్న ఎన్నియో అయ్యవారి కీర్తనలు, వీటన్నిటిని మనము యిప్పటికే పోగొట్టుకొని యున్నామోయేమోనని తోచినప్పుడు నయనములశ్రుపూరితములై హృదయము ద్రవించిపోవును.

స్వర లిపిని వ్రాయుటయందు జరిగిన కొన్ని పరిశోధనలు మనము గమనించవలసి యున్నది, సుబ్బరామ దీక్షితులవారి సంగీత సంప్రదాయ ప్రదర్శిని యందు దశవిధ గమకములు పంచాదశవిధ గమకములు వీటికి గుర్తులనేర్పరచి ప్రచురించియున్నారు. ఇది చాలవరకు వైణికు లకు మాత్రము సులభగ్రాహ్యము గాని యితరులకు అతికష్ట సాధ్యమై యుండి పోయినది. వారి తరువాత తచ్చూరి వారు ప్రచురించిన సంగీతగ్రంథములలో వేరొక పద్ధతి నవలంబించినారు. గుర్తులు వేయకయే ధాతుమాతువులకు వచనగ్రంథములవలె ముద్రించినారు. ఇందుగలరచనలకు కాలము, పై కాలము, నిలుపులు, మొదలగునవి తెలుసుకొనుటకే ప్రత్యేకమగు పరిశ్రమకావలసి యుండును. కృష్ణస్వామయ్యవారు పట్నం సుబ్రహ్మణ్యయ్యగారి శిష్యులు. 'శతకీర్తనస్వరవరాళి' యని అయ్యవారి రచనలు నూరింటిని గ్రంథరూపమున ప్రకటించియున్నారు. నిజమునకు యిన్ని రచనలు అయ్యవారివి సమగ్రముగా గ్రంథరూపమున స్వరసహితముగా తెనుగులో ముద్రింపబడిది, యీ గ్రంథమొకటియేనేమో. ఇందు కాలప్రమాణములను చూపుటయందును మాతువునందలి యక్షరములయందుగల అకార ఇకారములను సూచించుటకును, వీరు ఉపయోగించిన పద్ధతి మరియు విచిత్రముగా నున్నది. ఇందు కొన్ని పుటలయందు +, × గుర్తులు మాత్రముండి ఎచటనో 'గమ' అనియు, లేక 'రిగ' అనియు మార్పు సూచింపబడియున్నవి. ఇదియు అత్యంత చతురులైన వారికి గాని సాధింపనలవికానిదిగనే యున్నది. ఇట్లే యింకను కొన్ని గ్రంథముల యందు స్వరమంతయు ఒక పంక్తి క్రింద యింకొక పంక్తిగా వ్రాసి హ్రస్వదీర్ఘాక్షరములు మాత్రము చూపి, కాలము పై కాలములు, సూత్ర, కాలపు నిలువులు చూపక, సాహిత్యమును విడిగా వచనమువలె చూపబడినది. వీటిని అప్పటివారు ఎట్లుపయోగించుకొనినారో తెలియదు గాని నేడివి నిరుపయోగములు, ఇరువదవ శతాబ్దపు మొదటి ఇరువదియైదు సంవత్సరము లలో మహానుభావులగు కె. వి. శ్రీనివాస అయ్యంగారు మహోదాతలగు ఆది అండ్ కో వారి సహాయమున కొంతవరకు అయ్యవారి కీర్తనలు మేళకర్తక్రమమున జన్యజనకముల పద్ధతిలో ముద్రించుటకు ప్రయత్నించిరి. కాని కారణాంతరములవలన యీ ప్రయత్నము హరి కాంభోజి జన్యమగు సురటిరాగము వరకు మాత్రము అచ్చయి నిలిచిపోయినది. వీరి గ్రంథములయందు చూపిన పద్ధతి కొంతవరకు ప్రౌఢముగా నుండి విద్వాంసులగు వారికి విశదము కాగల రీతిని యున్నది. వారి ప్రతి పదార్థము, టీకా తాత్పర్యము, అవతారిక వంటివియు పొందు పరచి మనోజ్ఞముగా వారికి దొరికినంతవరకు రచనలను అచ్చొత్తించియున్నారు.

ప్రస్తుత గ్రంథముల యందు కాల ప్రమాణములను లెక్కించుకొనుటకు సులువుగా నుండవలెనని చుక్కలను మాత్రముపయోగించుట జరిగినది. అట్లే క్రియకు నాలుగక్షరముల కాలమున పాడుకొన వలసిన రచనల క్రియకును రెండక్షరముల వంతున లెక్కించు కొనుటకు

వీలుగా వ్రాయుట జరిగినది. గమకములను సూచించు ప్రయత్నము ఇందు జరుగలేదు. ఒక రాగమున కీర్తన, కృతి, అభ్యసించిన వారికి అందలి గమకములను ఎత్తిచూపుట అనవసరమని భావించుట జరిగినది. అయ్యవారి కీర్తనములలో అనేకములు మధ్యమ కాల పరిధి యందే నడచునవి యున్నవి. విలంబకాలమున తాళమును లెక్కించుకొనుచు పాడుకొన వలసిన రచనలకును మధ్యమ కాలపు తాళ గణితముననే సూచించినను పాఠమైన వెనుక వారికిష్టమగు కాలప్రమాణమ్మున తాళమును లెక్కించు కొనవచ్చును గదా! ముఖ్యముగా యీ పద్ధతి విద్యార్థులకు సులభముగా నుండునని భావించి యిట్లు వ్రాయుట జరిగినది.

సుమారు నాలుగైదు దశాబ్దముల వెనుక ఊహించిన నా పథకములకు స్థిరమగు రూపమున నేటికి అవతరింప జేయుటకు నాకు తోడ్పడిన తిరుమల తిరుపతి దేవస్థానముల వారికి తి-తి-దే.ల నిర్వహణాధికారి శ్రీ పి. వి. ఆర్. కె. ప్రసాద్ I. A. S. గారికిని యింకను యిట్టి మహాత్కార్యములను కొనసాగించునపుడు సందర్భోచితములగు సూచనలిచ్చి తోడ్పడిన మిత్రులనేకులకును, నాకు పాఠము లేని కీర్తనలను చెప్పి వాటిని సేకరంచు కొనుటకవకాశముల నిచ్చిన అనేకులగు విద్వాంసులకును, నా విద్యా గురువులై, తమిళ తెనుగు భేదములేక, కన్న తల్లి వలె నన్నాదరించి ప్రేమతో తన వద్దనున్న రచనలనన్నిటిని నాకు చెప్పి, ఎప్పటికైనను వీటిని భద్రముగా నుంచి పదిమందికి పనికివచ్చెడి విధముగా చేయగలపని యేదైన చేయుమని ఆశీర్వదించి నన్ను తీర్చిదిద్దిన కీ. శే. సీతామహాలక్ష్మి అమ్మాళ్ గారికి, వారి భర్త శ్రీ పద్మనాభ అయ్యరు గారికి, నా ప్రథమ గురువులగు కీ. శే. బ్రహ్మశ్రీ ఆదిరాజు నరసింహ మూర్తిగారికి, యింకను అనేకులగు పెద్దలకును కృతజ్ఞతలు చెప్పుకొను చున్నాను.

కొన్నికొన్ని పనులు చేయునప్పుడు ఆ పనులకు భవిష్యత్తు నందు కలుగబోవు విలువలను, అవుసరములను మనమూహింపజాలము. నేను రచనలను సేకరించు చుండు నపుడు నాలుగైదు దశాబ్దముల తరువాత వీనిని గ్రంథ రూపమున వెలువరించ గలిగెడి భాగ్యమును పొందుదునని ఊహించిన వాడను, కాను గనుక, ఎవరి వద్దనుండి ఏయే రచనలు సంపాదించితిని, వారి గురువు లెవరెవరు. వారి సంప్రదాయములేవి యను విషయములను సేకరించుట యందు శ్రద్ధ చూపించ కుండ నుంటిని.

నిజమునకు నేను స్వహస్తముతో వ్రాయుట, నాకు గలపాటి దృష్టితో చదువుట జరుగుచున్న కాలములో దీనిని ముద్రించుటకు నేడు వచ్చిన యవకాశములు రాలేదు. పూర్తిగా నాకు గల వ్రాయుట, చదువుట అను యీ శక్తులు పోయిన వెనుక యిట్టి పనులు చేయ వలసిన యవుసరము లేర్పడినవి. శాశధ గల గ్రంధమును ఎట్లులైనను పరిష్కృతమగు వ్రాత

ప్రతులుగా నిలుపుదమను సదుద్దేశ్యముతో మా తమ్ముని కుమార్తెలు చి॥సౌ॥ భోగులాంబ చి॥సౌ॥ భరణి, నా కుమార్తె చి॥సౌ॥ సుబ్బలక్ష్మి, నాకడ విద్యనభ్యసించుటకు వచ్చిన చి.సౌ॥ శాంత, కుమారి చి.సౌ. కౌశికశిరేఖ మొదట నన్ను ఒప్పించి వ్రాసెడి, చదివెడి పనులు వారుచేయుచు, క్షేత్రజ్ఞులవారి పదములు, రామదాసులవారి కీర్తనములు, త్యాగరాజస్వామివారి కీర్తనలు నారాయణ తీర్థులవారి తరంగములు కొంతవరకు అన్నమాచార్యులవారి కీర్తనలు మొదలగునవి వ్రాతప్రతులు సిద్ధపరచిరి. క్షేత్రజ్ఞులవారి పదములు, రామదాసు కీర్తనలు ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమీవారు శ్రీ కె. ఆర్. పరమహంస ప్రత్యేకాధికారిగా వున్నకాలమున ముద్రించిరి.

తిరిగి తిరుపతి దేవస్థానముల వారితో పరిచయము ప్రారంభమై వారికి తెలిపి, నాకడ గల అన్నమాచార్యులవారి రచనలను సంపుటములుగా ప్రచురించుటకు అనుజ్ఞ దొరకినది. మొదటి రెండు సంపుటములు వెలువడిన తదుపరి మన సంస్కృతికి ప్రతీకలై, భక్తిరస పూరితము లగు త్యాగరాజస్వామివారి కీర్తనలు, నారాయణ తీర్థులవారి తరంగములు, మరుగునపడిన ఇతర వాగ్గేయకారుల రచనలు కూడ అచ్చువేయుటకు తి. తి. దే. ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీ పి. వి. ఆర్. కె. ప్రసాద్ I. A. S. గారు దయతో అనుమతించిరి. అంతవరకు అరకొరగా పడియున్న సంగీత సరస్వతిని తిరిగి యలంకరించి వెలికి తెచ్చుటకు నా శిష్యురాండ్రు కొందరు పూనుకొన్నారు. చి.సౌ. బి కె. మల్లేశ్వరి అయ్యవారి కీర్తనములకు అవతారికను తీర్చిదిద్దుట యందు నాకు తోడ్పడినది అట్లే స్వరపరచునపుడు, అయ్యవారి కీర్తనలకు స్వరలిపి వ్రాయుటలో ఓర్పు, నేర్పులతో సహకరించినది చి.సౌ. హైమవతి.

చెప్పినవి చెప్పినట్లు వ్రాయుచు తమకు తోచిన సందేహములను తీర్చుకొనుచు గ్రంథములను నిర్దుష్టముగా వ్రాయుట యొక యెత్తు. ఇట్లు వ్రాసిన ప్రతులలో తుడుపులు, మార్పులు, చేర్పులు గమనించుచు తిరిగి ముద్రణకు సరియగు ప్రతిని సిద్ధము చేయుట మరియొక యెత్తు, వందలు వేలు పుటలు గల నా గ్రంథములను సర్వాంగ సుందరముగా తీర్చిదిద్ది వెలికి తెచ్చుట యందు చిన్నతనము నుండియు నాకు తోడునీడగా నుండి నా కన్నులను చేతులును తానేయై నిస్వార్థములగు భక్తి శ్రద్ధలతో నీడవలె నన్నంటి చేయుచున్న నా సోదరుడు చిరంజీవి వాడ్రేవు పురుషోత్తమునకు భగవంతుడగు శ్రీ వేంకటేశ్వరుడు సమస్త సౌభాగ్యములను ప్రసాదించుగాక యని ప్రార్థించుచున్నాను.

నా గ్రంథముల యందలి సాహిత్య భాగములను పరిచూచి నన్ను తన యాప్త మిత్రునిగా భావించుచు సహాయపడుచున్న కళాప్రపూర్ణ కళాధిక గ్రంథకర్త, విఖ్యాత రచయిత

యగు చిరంజీవి రావూరి భరద్వాజను శ్రీ వేంకటేశ్వరుడే యగు రామభద్రుడు ఆశీర్వదించి ఇతోధికములగు ఖ్యాతి, గౌరవ సంపదల నిచ్చుగాక యని ప్రార్థించుచున్నాను.

నేడు సంగీతమునందు ఎన్నియో పరిణామములను మనము గమనించుచున్నాము. అట్లే మహావిద్వాంసులు, గాయకులు, వాదకులు వీరియందును సహృదయత పెరుగుచున్నది. ఈ గ్రంథములను రూపొందించునపుడు కొన్ని దశాబ్దములపాటు నిలిచి యుండెడి యీ గ్రంథములను గురించి వాటి విద్వాంసులు ఎట్లు భావించిరని ఎవరికైన ప్రశ్న ఉదయించినచో దానికి సమాధానమిచ్చుటకు మార్గమెద్దియని యోచించి, నేటి వర్ధిష్ణు కళాకారులు, వయసులో నా కన్న చిన్నవారైనను దేశ విదేశముల యందు పేరు ప్రఖ్యాతులను సంపాదించుకొనిన వారును ఐన చిరంజీవులకు యీ గ్రంథములను పంపి వారివారి యభిప్రాయములను లిఖిత పూర్వకముగా గైకొని ఈ గ్రంథముల యందు పొందుపరచితిని అందు ఒకరిద్దరు నాకు గురుతుల్యులు. అట్టి వారును ఆశీర్వచన పూర్వకముగా తమ అభిప్రాయములను అందించిరి.

ఈ గ్రంథములయందు తమ పరిశీలనాత్మకములగు భావములను వ్యాస రూపమున అందించిన ఆంధ్ర విశ్వవిద్యాలయ ఉపాధ్యాయులు శ్రీ అవుల సాంబశివరావు గారికి కోరినంతనే ప్రథమ సంపుటమును ఆమూలాగ్రము పరిశీలించి తమ అమూల్యములైన అభిప్రాయములను అందించిన కళాప్రపూర్ణ ఉమని శంకరశాస్త్రి గారికి, తి. తి. ఆస్థాన విద్వాంసులు శ్రీ నూకల చిన సత్యనారాయణ, చి. సౌ శ్రీరంగం గోపాలరత్నం, శ్రీ డోక్కా శ్రీరామమూర్తి, శ్రీ నేదునూరి కృష్ణమూర్తి, డా॥ మంగళంపల్లి బాలమురళీకృష్ణగార్లకు పండిత పక్షపాతము, సద్భావ సంపద, న్యాయవిమర్శనా దృష్టి మొదలగు సద్గుణములను ఇతోధికముగా శ్రీ వేంకటేశుడగు రామభద్రుడు ప్రసాదించి మన సంస్కృతిని చిరస్థాయిగా నుంచుటకై వారు చేసెడి మంచి పనులను నిర్విఘ్నముగా సాగునట్లు చేయుగాక అని ప్రార్థించుచున్నాను.

కీర్తనములను సేకరించుటయందు నాకు తోడ్పడిన అనేకమంది విద్వాంసులలో చిరంజీవి ఆకెళ్ళ మల్లికార్జున శర్మ (వాయులీన విద్వాంసులు,) చిరంజీవి చల్లా కృష్ణమూర్తి శాస్త్రి (గాత్ర, వాయులీన విద్వాంసులు) శ్రీ పి. కుప్పుస్వామి అయ్యర్ (వాయులీన విద్వాంసులు) ముఖ్యులు, వీరియందు అయ్యవారి కృపా కటాక్షము. రామభద్రుని దయ ఇతోధికముగా ప్రసరించి యింకను వారు కళాసేవ చేయుటకు ఆయురారోగ్యైశ్వర్యములను ప్రసాదింతురు గాక. గ్రంథములను అత్యంత సుందరముగాను అతిశీఘ్రముగతిని ముద్రించి అందించిన నాట్యకళ ముద్రణాలయము వారికి, తి తి. దేవస్థానముల సంపాదకులు శ్రీ కె. సుబ్బారావు గారికి, పి. ఆర్. ఓ శ్రీ రావుల సూర్యనారాయణమూర్తిగారికి, తదితర అధికారులకు, ఇటువంటి మహాత్కార్యములను శతాధికముగా జరిపించగల శక్తిని పద్మావతీ పమేతుడగు శ్రీ వేంకటేశ్వరుడు ప్రసాదించుగాక.

కొన్ని కొన్ని మహత్తరములైన పనులు చేయునప్పుడు ఎంత శ్రద్ధాశక్తులతో పర్యవేక్షించు కొన్నను అక్కడక్కడ చిన్న చిన్న లోపములు, తప్పులు. పొరపాట్లు దొరలుట అనివార్యము ఇట్టివి ఒక చేతిపై జరుగుట మరియు కష్టము. సుమారు పది పన్నెండు సంపుటములకు పైగా ఒక్కొక్కటి సుమారు ఐదువందల పుటల గ్రంథములను ముద్రించవలెనన్న, వ్రాత ప్రతులు ఎన్నిపుటలు వ్రాయవలసి యుండునో సాధారణులకు ఊహించుటయే కష్టము. ఒకరు వ్రాసినది మరియొకరు చదివి, ఇవి క్రొత్తవారు చదివినను సరిగా అవగాహన యగుటకు వీలుగా నున్నదా యనునది చూచుకొనవలెను. అప్పుడు ఆ ప్రతికొక శుద్ధప్రతి ముద్రణశాఖకు అందించుటకు వీలుగా మరియొక ప్రతిని సిద్ధపరుచవలసియున్నది. ఇట్లు ముద్రణశాలకు వెళ్ళిన ప్రతినుండి పదహారు పేజీలు కల ఫారములు ఒక్కొక్కటే సరిచూచుటకు పంపగా వాటిని సవరించి సరిచూచు చుండవలెను సరిచూచి పంపిన వెనుక అచ్చైన శుద్ధ ఫారములు ఒక్కొక్క ప్రతిగా వచ్చుచుండును ఇది తిరిగి సరిచూచి తప్పొప్పుల పట్టికను తయారు చేయవలసి యుండును. ఒక గ్రంథమును వెలికి తెచ్చుటయందు, యింతటి సాంకేతిక తతంగముండును. ఇంకను యిట్టి కార్యములు కొన్ని సంవత్సరముల నుండి సంపాదించిన విషయములను క్రోడీకరించి వెలువరించవలసినవిగా నున్నచో ఇందు మనకు సహాయము చేసిన వ్యక్తులను పేరు పేరు వరుసలతో జ్ఞప్తి యందుంచుకొని కృతజ్ఞతలు చెప్పుకొనుట కొంత కష్టసాధ్యమే. అందునను చెప్పుట. చదివి వినిపించుకొని వినుట తప్ప వేరు విధముగా చెయ్యజాలని నావంటి వారికి ఇట్టి తప్పులు దొరలుట మరియును సహజము, సహృదయులు గ్రంథముల యందలి ఉపయోగములను గమనించి ఆనందింతురుగాక. కృతి కీర్తనములను పాడుకొనెడి యంతస్తుకు పెరిగిన విద్యార్థులకు స్థాయి గుర్తులు, కాలపు గుర్తులు, హ్రస్వ దీర్ఘాక్షరములు అచ్చుపడుటయందు పొరపాట్లు దొరలినను వానిని దిద్దుకొని సరిచేసుకొను సామర్థ్యము గలిగియుందురు కదాయని తప్పొప్పుల పట్టికను ప్రత్యేకముగా తయారుచేసి ఇందు చేర్చలేదు.

చెదురుమదురుగా పడివున్న కీర్తనల పాఠాంతరములు సరిచూచుకొనుటకు, సాహిత్యముల యందలి స్ఖాలిత్యములను, అసవ్యస్తములను పరిష్కరించుకొనుటకును నాకు తోడ్పడిన గ్రంథముల పట్టికను ఈ గ్రంథము చివర చేర్చియున్నాను. మహానుభావులగు ఆయా గ్రంథ కర్తలకు నా కృతజ్ఞతాపూర్వక వందనములు.

విద్యార్థులు, విద్వాంసులు, సహృదయులు, రసికజనులు యీ గ్రంథములనుపయోగించుకొని అయ్యవారి కృపకు పాత్రులగుదురుగాక.

—మంచాళ జగన్నాథరావు
కర్నాటక సంగీత ప్రయోక్త
ఆకాశవాణి, హైదరాబాద్

# గ మ ని క

**1. స్థాయి గుర్తు :**

మంద్ర తారస్థాయిలను సూచించుటకు స్వరములకు పైన, క్రింద చుక్కలను పెట్టుట జరిగినది.

ఉదా॥ స ని ధ ప - - - మంద్రస్థాయి
స రి గ మ - - - తారస్థాయి

ఇట్లు చుక్కలతో చూపని స్వరములు మధ్యస్థాయి యందలివని గుర్తించవలెను.

**2. కాల ప్రమాణము :**

దీర్ఘాక్షరమునకు ప్రక్కగా ఎన్ని చుక్కలున్న అన్ని అక్షరముల కాలము ఆదీర్ఘాక్షరము నిలుప వలెనని గుర్తించవలెను.

ఉదా॥ సా ; - ఇది మూడక్షరముల దీర్ఘము.

ఇట్లే ఆవర్తనమునకు ముందు చూపిన చుక్కల సంఖ్యను గుర్తుంచుకొని అన్ని అక్షరములను వదలి ఎత్తుగడ యనునది గమనించవలెను.

ఉదా॥ - - - గ స గా రి | సా - -

అనగా మూడక్షరములు వదలి ఎత్తవలెననియు, పద గర్భమునందు దీర్ఘాక్షరము కాక రెండక్షరములు నిలుపుమనియు యర్థము.

**3. ఆది తాళము**

క్రియకు రెండక్షరముల వంతున నడిచెడి మధ్యమకాల ప్రమాణముగల తాళమునందే యిందలి రచనలన్నియు వ్రాయబడి యున్నవి. అట్లు చేయుటవలన విలంబకాల కీర్తనములకు సహితము కాల ప్రమాణమును మనసునందు నిలుపుకొని లెక్కలు కట్టుకొను శ్రమము కొంత తగ్గి సులభముగా పాఠము చేసుకొనుటకు వీలుండునని తలంచి అట్లు చేసితిని. ఆయా రచనలను గమనించినచో యిది తెలియవచ్చును.

సాధారణముగా యిప్పుడు వచ్చుచున్న సంగీత గ్రంథములలో కనబడుచున్నట్లు స్వరములకు క్రిందుగా గాని పైన ఒక గీత యుంచినచో పాడెడి వేగమునకు రెట్టింపనియు రెండు గీతలుంచినచో ఆ రెట్టించిన కాలమునకు రెట్టింపనియు గుర్తించవలెను,

ఉదా॥ గ మ గ మ ప ద ని స ని ద పా - ।

యిట్లు చూపినచో ఎనిమిదక్షరములు గల ఆదితాళమందలి లఘువునందలి నాలుగు క్రియలగుచున్నవి

4. రూపక తాళము :

ఇందుగల ఆరు క్రియలను ఆరక్షరముల కాలముగనే పరిగణించుట జరిగినది.

ఉదా॥ స స రి గా - ॥ మ ప ద ప ప మ గ గ రి ॥

5. చాపు లేక త్రిపుట తాళము :

ఏడు క్రియలను ఏ క్షరములుగా చూపుట జరిగినది.

ఉదా॥ - - గ మ । సా మా ॥ గ రి । స ని ని ప నీ - । సా - - ॥

ఇట్లు వచ్చునప్పుడు రెట్టింపు కాలము రావలసి వచ్చినచో క్రియకు రెండక్షరముల వంతున పై కాలపు గీతలతో చూపుట జరిగినది.

6. ఝంపె తాళము :

ఇందుగల క్రియలైదింటికిని ఐదక్షరముల వంతుననే వ్రాయుట జరిగినది. చాపు, త్రిపుట, రూపకములకు వలెనే కాల ప్రమాణమును రెట్టించవలసిన సందర్భములను పై కాలపు గీతలతో సూచించుట జరిగినది.

కీర్తనములు వ్రాయునపుడు పల్లవులకు, అనుపల్లవులకు, గల సంగతులను కొంత విస్తృతముగనే వ్రాయుట జరిగినది. అయ్యవారి కీర్తనముల యందు చాలవరకు చరణము నందలి రెండవ ఖండము అనుపల్లవి వలెనుండుట అందరికిని తెలిసిన విషయమే, కాని సాహిత్యా క్షరములను అవర్తపు క్రియలయందెట్లు సర్దుబాటు చేయవలెనో సూచించుటకు గాను అను పల్లవియందు గల వీలైనన్ని సంగతులకు స్వరములు వ్రాసి సాహిత్యము నమరించి చూపుట జరిగినది. తక్కిన సంగతులయందు సాహిత్యము యిట్లే వంపకము చేసుకొని పాడుకొనవచ్చును.

పల్లవి, అనుపల్లవి, చరణముల యంత్యములందు విలుపు సూచించబడినది. ఇది సూచన మాత్రమే. వారి వారి మనోభావములకు తోచిన విధముగా విలుపులు చేసుకొన వచ్చును, కొన్ని రచనలయందు, ముఖ్యముగా దివ్యనామ సంకీర్తనల యందు చరణము లెక్కువగా నున్నవి. ఒక్కొక్క చరణమునకున్నూ సాహిత్యాక్షరములను క్రియల యందు వంచు కొనుచు స్వరములు వ్రాయుటకు ప్రయత్నించినచో గ్రంథములయందు పుటల సంఖ్య వందల నుండి వేల సంఖ్యకు పెరుగవచ్చుననె భయముతో ఒక్క చరణమునకే స్వరమును చూపుట జరిగినది. తక్కిన చరణముల భావమెరిగి మొదటి చరణము వలెనే పాడుకొనవచ్చును.

—సంగీత పరిశీలనకర్త

# త్యాగరాజ స్వామి

'గిరిరాజసుత తనయ', 'సీతమ్మ మాయమ్మ శ్రీరాముడు మాకు తండ్రి', 'దొరకునా యిటువంటి సేవ' అను కీర్తన మూడవ చరణములో 'రామ బ్రహ్మతనయుడౌ త్యాగరాజు', అని "నౌకా చరిత్ర'లో "కాకర్లాంబుధి చంద్రు, శ్రీకరుడగు త్యాగరాజు చిత్తనివేశ (పద్యం)" యీ విధంగా తన వంశం గురించి, తాతగారిని గురించి, తల్లిదండ్రులను గురించి, త్యాగరాజ స్వామివారే చెప్పుకున్నారు. క్రీ. శ. 1600 ప్రాంతంలో త్యాగరాజు ముత్తాతగారైన కాకర్ల పంచనద బ్రహ్మంగారు కంభం తాలూకాలోని కాకర్ల అనే గ్రామం నుండి తంజావూరి దగ్గర నున్న తిరువాలూరు అను పుణ్యక్షేత్రమునకు వెళ్ళి యుండిరి. ములకనాటి వారు, భారద్వాజస గోత్రులు, వేదశాస్త్ర పురాణాదులయందు నిపుణులు ఐన పంచనద బ్రహ్మముగారి ఐదుగురు పుత్రులలో కనిష్ఠుడగు గిరిరాజ బ్రహ్మముగారు కవి వాగ్గేయకారుడు. తంజావూరును పాలించిన షాహాజీ మహారాజు (క్రీ. శ, 1684–1711) ఆస్థానము నలంకరించిన వాడే గిరిరాజ కవి. గిరిరాజకవి పెక్కు యక్షగానములను రచించెను. వీరికి కూడ ఐదుగురు కుమారులు. వారిలో రామబ్రహ్మము గొప్ప విద్వాంసుడు, సుప్రసిద్ధుడు. తంజావూరు సంస్థాన ఆస్థాన వైణికులు వీణ కాళహస్తయ్య కుమార్తె సీతమ్మ, రామబ్రహ్మము గారి పత్ని. సీతమ్మ చక్కని గాయని, పురందరదాసు కీర్తనలు, రామదాసు కీర్తనలు ఎన్నో ఆమెకు కంఠస్థములు. రామబ్రహ్మము గారు గొప్ప పౌరాణికులు కూడ వారి రామాయణ ప్రవచనమును విని ఆనందించి తంజావూరు ప్రభువులు అయనకు పశుపతి కోవిల గ్రామమున కొంత భూ వసతిని, తిరువాలూరు గ్రామమున నందొక గృహమును బహుమానమిచ్చి సత్కరించెను.

రామబ్రహ్మముగారికి ముగ్గురు కుమారులు, మొదటి యిద్దరు పుత్రులు. చిన్నతనము నుండి చెడు సహవాసములకు లోనై అల్లరి చిల్లరి పనులు చేయుచు తల్లిదండ్రులకు మనస్తాప కారకులై యుండిరి. అట్టి సమయములో తిరువాలూరిలో వెలసియున్న త్యాగరాజ స్వామి దంపతులకు స్వప్నమున కనపడి తమకు కలుగబోవు మూడవ కుమారుడు తమ వంశమును పావనము చేయు మహాభక్తుడు, గొప్ప వాగ్గేయ కారుడు, నారద వాల్మీకి, సరస్వతుల అంశమున జన్మించునని, అతనికి తన పేరు పెట్ట వలసినదని చెప్పి అంతర్ధానమయ్యెనట. అట్లే తమకు జనించిన మూడవ కుమారునికి త్యాగరాజస్వామి అని పేరు పెట్టిరి. క్రీ. శ. 1767 మే 4వ తేదీ సర్వజిత్ సంవత్సర చైత్ర బహుళ దశమినాడు త్యాగయ్య జన్మించినట్లుగా పండితులు నిర్ణయించారు.

చిన్నతనం నుంచి త్యాగరాజు భక్తి, దయాపరత్వం, వినయ విధేయతలు, విద్యా భ్యాసము నందాసక్తి కలవారై తల్లితండ్రులకు అమితానందము కల్గించెను. కాని పెద్ద

కుమారుల అగడాలకు తిరువాలూరులో వుండలేక, దగ్గరలోనే వున్న పంచనద క్షేత్రమయిన తిరువయ్యారు చేరినారు. ఇచ్చట కూడ తంజావూరు నేలుచున్న తులసింగ మహారాజుగారు రామ బ్రహ్మం గారిని ఆదరించి తిరుమంజన వీధియందొక గృహమునిచ్చిరి. బాల్యము నుండి తల్లి, త్యాగయ్యకు పూజా సమయములలో జయదేవుని అష్టపదులు, పురందరదాసు, రామదాసు కీర్తనలు, తాళ్లపాక అన్నమాచార్యుల వారి సంకీర్తనలు నేర్పి, పాడిస్తూ వుండేవారట. సంస్కృతాంధ్రములను తండ్రి గారి వద్ద నేర్చుకొని పాండిత్యము సంపాదించి కొంతకాలానికి ఆయనే స్వయంగా కీర్తనలు వ్రాయడం ప్రారంభించాడట. ప్రతిరోజూ పూజా సమయంలో యింటిలోని గోడలమీద దివ్యనామ సంకీర్తనలు వ్రాస్తూ పాడు తూండడం రామబ్రహ్మంగారు చూచి, వాటిని జాగ్రత్తగా వ్రాసుకొని విద్వాంసులకు చూపగా, వారు త్యాగయ్య భక్తికి, కవితాశక్తికి మెచ్చుకొని ఆ కీర్తనలను గ్రంథంగా వ్రాసి వుంచమని సలహా యిచ్చారట. త్యాగయ్య పాడేతీరు, కంఠము మనోహరంగా వుండటం చూచి తులజాజీ మహారాజు ఆస్థాన విద్వాంసులు శొంఠి వెంకట రమణయ్యగారి వద్ద శిష్యునిగా ప్రవేశ పెట్టిరట. ఏకసంత గ్రాహియైన త్యాగయ్య గురువుగారి దగ్గర ఒక్క సంవత్సరంలో నేర్చుకొన వలసినదంతా నేర్చుకున్నాడట. వీణ కాళ హస్తయ్య త్యాగయ్యకు తాతగారు. వీరివద్ద చాలా సంగీత గ్రంథాలుండేవి. త్యాగయ్య ఆ గ్రంథాలన్నీ చదివి మననం చేసుకొన్నాడు. ఇలా వుండగా రామకృష్ణానందస్వామి అనే మరుద నల్లూరు మత సన్యాసివచ్చి త్యాగయ్యకు నారదోపాస్తి మంత్రం ఉపదేసించారట. తిరువయ్యూరు లోని పంచనదీశ్వరాలయం వద్ద ఆ మంత్రాన్ని త్యాగయ్య పునశ్చరణ చేయగా ఒకనాడు నారదుడే యతి వేషంలో త్యాగయ్యకు దర్శనమిచ్చి 'స్వరార్ణవ'మనే సంగీత గ్రంథాన్ని, 'నారదీయము'నే మరో సంగీత గ్రంథాన్ని యిచ్చి అంతర్థానమయ్యారట.

త్యాగయ్యకు 18వ యేట పార్వతమ్మ అనుకన్యతో వివాహము జరిగింది. ఆ తర్వాత రెండేళ్లకే త్యాగయ్య తండ్రి గారైన రామబ్రహ్మంగారు పరమపదించారు. ఆటు పిమ్మట ఐదేండ్లకు భార్య పార్వతి మరణించగా ఆమె చెల్లెలు కమలాంబను త్యాగయ్యకిచ్చి ద్వితీయ వివాహం జరిపించారు.

త్యాగయ్య రెండవ అన్నగారైన రామనాథము చిన్న తనముననే మరణించెను. పెద్దన్నగారైన పంచాప కేశునికి జపేశుడని నామాంతరము. తండ్రి మరణాంతరం జపేశుడు, త్యాగయ్య వేరుపడి, పిత్రార్జితమైన యింటిలోనే చెరిసగం భాగములోనూ వుంటూండేవారు. పూజామందిరమునందున్న శ్రీరామ పంచాయతన విగ్రహమును త్యాగరాజు అత్యంత భక్తితో నిత్యము పూజచేయుచు వచ్చిరి.

పరమ భక్తశిరోమణులైన త్యాగయ్య జీవనోపాధికి పరుల కొలువున చేరి పనిచేయుట కిచ్ఛగించక తంబుర పట్టి, ఒకరిద్దరు శిష్యులు తాళం వేస్తూ వెంటరాగా, రామనామ సంకీర్తనం చేస్తూ గ్రామంలోని గృహస్థులు హృదయ పూర్వకంగా యిచ్చిన బియ్యం, పప్పులు మొదలైన వస్తువులను ఉంఛ వృత్తి చేసి సంపాదించుకొని దేవతార్చనా సంకీర్తనాదుల తరువాత శిష్యులతో కలిసి భుజించిచేవారట. అన్నగారైన జపేశునకు యిది నచ్చదు. రాజాస్థానములో అందరినీ మెప్పించేలా పాడి ధనము సంపాదించక యీ తిరిపెపు బ్రతుకు వరించడం చూసి జపేశుడు మండి పడుతూ వుండేవాడు. త్యాగయ్యను నానా అగచాట్ల పాలూ చేస్తూ వుండేవాడు. అయితే త్యాగయ్య గారి కీర్తి ప్రాకిన తరువాత వారుచేయు ఉంఛవృత్తి సమయములు గొప్ప దేవోత్సవముల వలె తిరువారూరి వీధుల అలరారుతూ ఊరిలోని గృహస్థులందరూ భక్తి గౌరవాలతో వారి శక్త్యానుసారము సమర్పణలు చేయుచుండిరి. వారింట జరుగు రామారాధన మహోత్సవమును చూచుటకు పొరుగూళ్లనుండి వచ్చుచుండెడి భక్త జనులకు కూడ భోజనముల నిడుచుండిరి. ఈ విధంగా ఉంఛవృత్తితో నిత్యరామ సంకీర్తనలతో నలభై యేండ్లు గడిచాయి.

త్యాగరాజు సంగీత సాహిత్య, వేద పురాణేతిహాస, జ్యోతిష, గణిత శాస్త్రము లందు మంచి పాండిత్యము సంపాదించిరి. సంగీతంలో వీణ, కిన్నెర మొదలగు వాద్యములలో భూలోక నారదులనెడి కీర్తిని పొందిరి. సంగీతమునందే కాక వీరికి జ్యోతిష గణిత శాస్త్రాదులలో కూడా అనేకమంది శిష్యులుండెడివారు.

త్యాగయ్యగారి కీర్తి దేశం నలుమూలలా వ్యాపించింది. ఆనాడు విద్వాంసులు, గాయకులూ త్యాగయ్యగానం విని తరించాలని తహతహలాడేవారు. రాజాస్థానములవారు వీరిని ఆహ్వానించి, ఆశ్రయమిచ్చి అపూర్వ సన్మానాలు చెయ్యాలని అభిలాష చూపేవారు. తాతగారి కాలంనుండీ మిత్రులైన ప్రభువులు తంజావూరు మహారాజు, రెండవ శరభోజీమహారాజు అమూల్యములైన కానుకలు పంపుతూ తమకొలువు పావనం చేయవలసిందిగా కబురుపంపినారు. ఈ మంచి అవకాశాన్నైనా తమ్ముడు జారవిడువకుండా స్వీకరిస్తాడని ఆశపడ్డాడు, అన్న జపేశుడు. కాని నిరాడంబరజీవి, మహాయోగి, జ్ఞాని అయిన త్యాగయ్యగారు యీ ప్రలోభాలకు లోను గాక రాజాహ్వానాన్ని తిరస్కరించారు.

తన ఆహ్వానాన్ని మన్నించనందుకు కోపగించి శరభోజి మహారాజు ఇద్దరు దండనాథులను తిరువయ్యారు పంపించారు. వారు వెళ్ళగానే రాజుగారికి విపరీతమైన కడుపునొప్పి కలిగి చికిత్సకు లొంగలేదు. తిరిగి ఆ దండనాథులను వెనుకకు తిరిగి రావలసినదని ఆజ్ఞ యివ్వగానే కడుపునొప్పి మటుమాయమయిందట. అప్పుడు శరభోజీమహారాజు తన తప్పును గ్రహించి అట్టి మహానుభావులను అవమానించదలచిన తనకు మంచి గుణపాఠము జరిగినదని యెంచి, తానే స్వయముగా

తిరువయ్యారుకు పోయి త్యాగయ్యగారి గానమాధుర్యాన్ని విని తరించేరట. ఇటువంటివే ఎన్నో మహిమాన్విత సంఘటనలవల్ల త్యాగరాజు మహాపురుషుడైన భక్తుడని ఆయనకీర్తి లోకమంతటా వ్యాపించింది.

కూటికి, గుడ్డకు అక్కరకురాని తమ్ముని రామపూజపై విసుగు చెంది అన్న జపేశుడు త్యాగయ్య పూజించుకొనే రామపంచాయతన విగ్రహాలను రహస్యంగా తీసుకుపోయి కావేరిలో పారవేసెనట. త్యాగయ్య తెల్లవారిలేచి తెలిసికొనెను. ఆ సంఘటన త్యాగయ్యగారి రామభక్తిని మరింత అధికం చేసిందిగాని తగ్గించలేదట. నిశ్చలభక్తితో దీనుడై రాముని అనేక రీతుల ప్రార్థించి, బతిమాలి వేడుకున్నారట. కొన్నాళ్ళకు రాముడే కలలో కనపడి విగ్రహాలు కావేరినదిలో ఫలానా ఘట్టంలో దొరుకుతాయని చెప్పినట్లు త్యాగయ్య ఘట్టానికి పోయి వెదుకగా ఆ విగ్రహాలక్కడ లభించినట్లు చెబుతారు. అన్నగారు తనను ఎట్టి ఇబ్బందులకు గురిచేసినా, వారిపై త్యాగయ్యకు మాత్రం భక్తిగౌరవాలు వుంటూనే వచ్చాయి. ఒకసారి అన్న అస్వస్థుడై ఆపదలో వుంటే త్యాగయ్య తన ఆరాధ్యదైవమైన శ్రీరామచంద్రుని అనేకవిధముల ప్రార్థించినాడనియు, ఆ వెంటనే జపేశునికి స్వస్థత చేకూరి, మనసు మారి క్రమముగా రామభక్తుడైనాడనియు చెప్పుదురు.

త్యాగయ్యగారికి రెండవ భార్యయైన కమలాంబవలన సీతాలక్ష్మి యను కుమార్తె కలిగినది. తరువాత త్యాగయ్య శిష్యులను వెంటపెట్టుకొని క్షేత్రదర్శనానికి బయలుదేరి కాంచీపురము. తిరువొత్తియూరు, కోవూరు, నాగులాపురం, తిరుపతి, పుత్తూరు, కంచి, వాలాజీపేట, శ్రీరంగం, నాగపట్టణం, తపస్తీర్థం, ఘటికాచలం మొదలైన అనేక క్షేత్రాలను దర్శించి అక్కడి వేల్పులను సేవించుకొని. కొన్నిచోట్ల కొన్నినాళ్ళు అగుతూ అనేక ఆశ్చర్యకరమైన అనుభవాలకు లోనైనారు.

చరమకాలంలో త్యాగయ్యగారి కీర్తి మహావాగ్గేయకారునిగా, పరమభక్తాగ్రేసరునిగా ఉన్నతశిఖరాలను చేరింది, క్రీ.శ. 1847 సంవత్సరం పుష్యశుద్ధ దశమినాటిరాత్రి ఆయనకు ఒక స్వప్నం వచ్చింది. ఇంక పదిరోజులలో భౌతికదేహం చాలించి, పరమాత్మ సాయుజ్యం కలుగుతుందని ఆయనకు ఆ కలలో ప్రబోధం కలిగింది. ఆ మరునాడు పుష్యశుద్ధ ఏకాదశి త్యాగయ్యగారు కీర్తనవేళ సమావేశమైన శిష్యబృందాన్ని, పురజనులను 'పుష్యబహుళ చతుర్థినాడు ఒక అద్భుతం జరుగగలదు. మీరందరును తప్పక రండని' ఆహ్వానించారట. పుష్యబహుళ చతుర్థినాడు పరమహంస బ్రహ్మానందేంద్రస్వామి అధ్వర్యమున సన్యాసాశ్రమం స్వీకరించారు. వారి సన్యాసాశ్రమనామం నాదబ్రహ్మానందస్వామి. అక్కడ సమావేశమయిన వారందరితో రేపటి ఉదయం 11

గంటలకు శ్రీరామచంద్రమూర్తి నన్ను తన కడకు తీసుకొనిపోవుచురని చెప్పి 'ఈ క్షణంనుంచీ భజనగోష్టి ప్రారంభించ'మని ఆజ్ఞాపించారు. తిరువయ్యారు అంతటా యీవార్త వ్యాపించింది. మర్నాడు ఉదయం 11గంటలకు యోగసమాధిలో కూర్చున్న నాదబ్రహ్మానందస్వామి కపాలము నుండి దివ్యతేజస్సు పైకిపోయి పరమాత్మలో లీనమయింది

శ్రీత్యాగరాజస్వామివారిని వారి శిష్యులు. తిరువాయూరు పౌరులు అతి భక్తిశ్రద్ధలతో కావేరి ఒడ్డున సమాధిచేసి వారికోరిక ననుసరించి బృందావనము నేర్పరచిరి.

త్యాగరాజస్వామివారి శిష్యులు :

సంగీతవిద్యలో అయ్యా భాగవతులు, వాలాజీపేట వెంకటరమణ భాగవతులు, మానాంబు చావడి వెంకటసుబ్బయ్యర్, తిల్లస్థానం రామయ్యంగార్, తంజావూరిరామారావు, లాల్ గుడి రామయ్య, నైకారపట్టి సుబ్బయ్య, ఉమయాల్పురం కృష్ణభాగవతులు, సుందర భాగవతార్, సోజిరిసీతారామయ్య, వంగవరం నీలకంఠయ్య, తిరువత్తియూర్ వీణకుప్పయ్య గణేశయ్య, వెంకటాచలపతి భాగవతార్, సుబ్బరాయశాస్త్రి మొదలగువారు శిష్యులు.

వీరిలో వాగ్గేయకారులైనవారు. వీణకుప్పయ్య కృతులను వర్ణాలను రచించారు. శ్యామశాస్త్రిగారి కుమారుడు సుబ్బరామశాస్త్రి కృతులను వర్ణాలను రచించారు. మానాంబు చావడి వెంకటసుబ్బయ్య కృతులను, రాగమాలికలను రచించారు. వాలాజీపేట వెంకటరమణ భాగవతులు, వాలాజీపేట కృష్ణస్వామిభాగవతులు యిద్దరూ కృతులను, వర్ణాలను, స్వరజతులను రచించారు.

త్యాగయ్యగారి శిష్యులలో ప్రసిద్ధ సభాగాయకులైనవారు ఉమయాల్పురం కృష్ణ భాగవతులు, సుందరభాగవతులు, గోవిందశివన్. సభాపతిశివన్, తంజావూరు రామారావు తిల్ల స్థానం రామయ్యంగార్, కన్నయ్యభాగవతులు, అయ్యాభాగవతులు, నెయికరప్పాటిసుబ్బయ్య, నేమంసుబ్రహ్మణ్యయ్య, గణేశయ్య, వంగవరం నీలకంఠయ్య, సుబ్బరాయ భాగవతులు, గణేశయ్య, సోజిరిసీతారామయ్య, లాల్గుడిరామయ్య, మొదలైనవారు.

త్యాగయ్యగారి శిష్యులలో మానాంబుచావడి వేంకటసుబ్బయ్యగారి శిష్యులు సుసర్ల దక్షిణామూర్తిశాస్త్రిలుగారు. వీరిది కృష్ణామండలం, వీరిశిష్యులలో ప్రముఖులు శ్రీపారుపల్లి రామకృష్ణయ్యపంతులుగారు. వీరికి ప్రసిద్ధులగు శిష్యులనేకులు గలరు.

త్యాగయ్యగారికి మంత్ర, జ్యోతిషములలో శిష్యను వాలాజీపేట పాట్టిజోస్యర్, కుంభకోణం అరాముదయ్యంగార్.

## కొన్ని కీర్తనరచనా సందర్భములు :

చిన్నప్పుడే పూజామందిరంలో తల్లిగారు పాడేకీర్తనలు వింటూ, భాగవతాన్ని శ్రద్ధగా చదువుకుంటూ, రామపంచాయతన పూజచేస్తూ ఉండడంవల్ల స్వయంగానే కీర్తనలు వ్రాసే అదృష్టంకలిగింది. ఒకనాడు దేశీతోడిలో 'నమోనమో రాఘవాయ' అనే దివ్యనామ కీర్తన వ్రాశారు. ప్రతిరోజూ అవిధంగా దివ్యనామసంకీర్తలను వ్రాస్తూ పాడుతూవుండేవారు.

నారదమహర్షి యతివేషంలో వచ్చి స్వరార్ణవము, నారదీయము అనేగ్రంథాలను యిచ్చి అంతర్ధానమైన వెనుక గురువర్యుని గురించి భైరవిరాగంలో 'రాజిల్లువీణకల్గు గురురాయ,' అని, కానడరాగంలో 'శ్రీనారద నాదసరసీరుహ భృంగ' అని విజయశ్రీ రాగంలో 'వరనారద నారాయణ' అని స్తుతిస్తూ కొన్ని కీర్తనలను రచించారు. ఈ విషయమునే శంకరాభరణ లోని 'స్వరరాగసుధారస' అన్న కీర్తన నాల్గవచరణంలో వివరంగా చెప్పారు.

రామతారకమంత్రాన్ని తిరువయ్యూరులోని పంచనదీశ్వరాలయంలోనిష్ఠగాజపిస్తూ 38 ఏండ్లయ్యేసరికి 96 కోట్లు పునశ్చరణ పూర్తిచేశారు. అప్పుడు శ్రీరామచంద్రుడు లక్ష్మణ సమేతంగా విశ్వామిత్రయాగ సంరక్షణచేస్తున్ననాటి రూపంలో ప్రత్యక్షమై ఒకక్షణకాలం దర్శనమిచ్చి అంతర్థానమయ్యారు. అప్పుడు ఆనందపారవశ్యులై అఠాణారాగంలో 'ఏలనీదయరాదు', అన్నకీర్తన వారు చూచిన రూపమును చిత్రీకరించినరీతిని వర్ణించారు. మధ్యమావతి రాగంలో అలకల్లలాడగ 'గని' అనే కీర్తన, యదుకుల కాంభోజిరాగంలో 'శ్రీరామజయరామ' అనే కీర్తనలలో యిదే దివ్యమంగళ విగ్రహాన్ని ప్రప్రథమ దర్శనంలో చెరగని ముద్రవేసిన ఆ రూపాన్ని పదే పదే వర్ణించారని అనిపిస్తుంది. తదాదిగా వాల్మీకి 24 000 శ్లోకాలుగా రామాయణాన్ని రచించిన విధంగా త్యాగరాజ స్వామికూడా 24వేల కీర్తనలను చెప్పారని వాడుక కలదు.

అన్నగారైన జపేశుడు పిత్రార్జితమైన యింటిని రెండుభాగములుగా విభజించి ఉత్తరపువాటా తాను తీసుకొని దక్షిణపువాటా తమ్మునికిప్పించాడని అప్పుడే మధ్యమావతి రాగంలో 'నాదుపై బలికేరు నరులు' అనేకీర్తనతో తన మనోవేదన నంతా ఆ శ్రీరామ చంద్రునికి విన్నవించుకున్నారు. ఇట్లే తమ మనస్తాపమును సౌరాష్ట్రరాగంలోని 'రామరామ గోవింద రక్షించు ముకుంద' అనేదివ్యనామములోకూడా చెప్పుకొని రక్షింపుమని వేడుకున్నారు

'తానెప్పుడూ రాముడు, రాముడు అనే భజనచేస్తూంటాడుగాని తిరువయ్యూరులో వెలసిన ధర్మసంవర్ధని దేవిని తలవనేతలవడు' అని కొందరు త్యాగయ్యపైన చాడీలు చెప్పుకుంటూ

విందులు వేస్తూంటే అవి త్యాగయ్యచెవినిపడి 'కరుణజూడవమ్మా' అనే తోడికీర్తనలో యీ అప వాదును తాను తగనని ఆమెకు విన్నవించుకుంటూ వేడుకున్నారు.

తంజావూరు ప్రభువులు అమూల్యవస్త్రాభరణాది కానుకలను పంపి తమ కొలువుకు ఆహ్వానిస్తే వాటన్నిటినీ తిరస్కరించి 'నిధిచాలా సుఖమా-రాముని సన్నిధిసేవ సుఖమా' అనే కల్యాణిరాగకీర్తనపాడి రాజాహ్వానాన్ని కానుకలను నిరాకరించారు. ఆ నిరాడంబరజీవి, మహాయోగి.

అలాగే త్యాగయ్యగారి శిష్యులైన కన్నయ్య భాగవతులు మొదలైన వారిద్వారా త్యాగయ్యగారి కృతులను వినిముగ్ధులై తమ ఆస్థానగాయకులైన వడివేలుద్వారా తిరువాంకూర్ మహారాజు, ఆహ్వానాన్ని పంపినప్పుడు సాళగభైరవిరాగంలో 'పదవి నీసద్భక్తియు గల్గుటే' అనేకృతి చెప్పినారట.

త్యాగయ్యగారి జీవితంలో తొలిరోజుల్లో ఒకనాడు యింట్లో తినుబండారలన్నీ నిండు కున్నాయి. ఇంటినిండా శిష్యులు, భక్తులు యెంతోమంది వున్నారు. రాత్రి 11 గంటల వేళ ఒక ముసలిదంపతులు సేవకుని నెత్తిమీద పెద్దమూటతో సహావెగారు. వారికి తలుపుతెరచి త్యాగయ్య విచారపూరిత వదనంతో అతిథులకు పెట్టడానికి యింట్లో అన్నీ నిండుకున్నాయని చెప్పారట, అందుకావృద్ధుడు విచారం వలదనీ, అన్నీవున్నాయని చెప్పి నౌకరును వంటచేయమని ఆజ్ఞాపించి, దంపతులిద్దరూ త్యాగయ్యగారితో మాట్లాడుతూ కూర్చున్నారట. వంటకాగానే దైవనైవేద్యంచేసి అంతా అరగించారు. వృద్ధునిభార్యే అందరికీ వడ్డించింది. భోజనాలయ్యాక కూడా రాత్రి చాలాసేపు ముచ్చటించుకొని త్యాగయ్యగారిని గొప్పవాడవౌతావని దీవించి ఆదంపతులు, సేవకుడు కూడా కనబడకుండా అదృశ్యులైనారట అప్పుడు వారు సీతారామాంజనేయులేనని గ్రహించి త్యాగయ్య మోహనరాగంలో 'భవనుత' అనే కీర్తన రచించి స్తుతించినారట.

గంగాతీరమునందున్న రామదాసులను ఒక భక్తునికి శ్రీరామచంద్రుడు దర్శనమిచ్చి త్యాగరాజు దర్శనార్థము వారిని తిరువైయూరుకు పొమ్మని యానతిచ్చెనట. రామదాసులును భగవంతుని యానతిప్రకారము తిరువైయారుకు వచ్చి అయ్యావారిని దర్శించి, రామసన్నిధిలో నౌకముపై రాత్రికాలము గానముచేసి తమస్వప్నవృత్తాంతమును, అయ్యగారికిని, సభికులకును దెలిపి వెడలిపోయెనట ఇట్లు తమ గృహమునకు రామభక్తులు. శ్రీరామునిచేతనే ప్రేరేపితులై పలుమారులురాగా జూచి సంతోషముతో 'ఎందరో మహానుభావులు' అనే శ్రీరాగకీర్తన 'విడులకు మ్రొక్కెద' అనే మాయామాళవగౌళ కీర్తనములతో రామభక్తులను కొనియాడి తరువాత శ్రీరామభద్రుని ధ్యానించితోడిరాగంలో 'దాశరథీ నీఋణము దీర్పనాతరమా' అను కీర్తనమును

పాడిరట అన్నగారైన జపేశుడు పూజావిగ్రహములను పారవేసినప్పుడు తమ ప్రాణముకంటే ప్రియమగు విగ్రహములు గానరాకయుండుటజూచి పరితపించి కీర్తన పరంపరలుగా తమ ఆవేదనను, ఆర్తిని, మనస్తాపాన్ని వ్యక్తంచేస్తూ వేడుకున్నారు. అఠాణా రాగంలో 'ఏపాపము చేసితిరా రామా.' దేవగాంధారి రాగంలో 'నామొఱాలకింప', కాపి రాగంలో 'అన్యాయము సేయకురా', నభోమణిరాగంలో'నాయెడవంచన', శంకరాభరణరాగంలో 'మఱియాదగాదురా', భైరవం రాగంలో 'మరియాదగాదురా', మణిరంగు రాగంలో 'రానిదిరాదు', తోడి రాగంలో ఎందుదాగినాడో', హరికాంభోజిరాగంలో 'ఎంతరాని', రీతిగౌళ రాగంలో 'చేరరావదేమిరా', మార్గ హిందోళ రాగంలో 'చలమేలరా', కాంభోజిరాగంలో 'మరి మరినిన్నే', కోకిలధ్వని రాగంలో 'కొనియాడే' శ్రీరంజని రాగంలో 'మారుబల్కకున్నావేమిరా', సారంగ రాగంలో 'ఏమిదోవ', ఆంధాళి రాగంలో 'అభిమానము' హరికాంభోజిరాగంలో 'రామానన్ను', దేవమనోహరి రాగంలో 'కులబిరుదును', శంకరాభరణ రాగంలో'ఏమినేరము', అభోగిరాగంలో 'నన్నుబ్రోవ', హరికాంభోజి రాగంలో 'ఎందుకునిర్దయ' యదుకులకాంభోజిరాగంలో 'పాహి రామచంద్ర' సురటిరాగంలో 'వేరెవ్వరేగతి' 'రామచంద్రనీదయ' రాగపంజరంలో 'సార్వభౌమ', సరస్వతీ మనోహరి రాగంలో 'ఎంత వేడుకొందు'. బేగడరాగంలో 'తనవారి తనము', నీలాంబరి రాగంలో 'మాటాడవేమినాతో', ఖమాచ్ రాగంలో 'సీతాపతీ', బంగాళ రాగంలో 'సాటిలేదనుచు', శుద్ధసావేరి రాగంలో 'కాలహరణ మేలరా' కోలాహలం రాగంలో 'మదిలోయోచన' ఆహిరి రాగంలో 'దయశ్రీ', సావేరిరాగంలో 'దరిదాపులేక', సుపోషిణి రాగంలో 'రమించువారెవ్వరే', దర్బారురాగంలో 'రామాభిరామ' జనరంజని రాగంలో 'నాడాడినమాట' షణ్ముఖప్రియ రాగంలో 'వద్దనేవారు', నవనీతం రాగంలో 'లేమిదెల్ప', చంద్రజ్యోతి రాగంలో 'బాగాయెనయ్య', భూషావళిరాగంలో 'తనమీదనే', భవప్రియరాగంలో 'శ్రీకాంతనీ', ధన్యాసి రాగంలో 'నీచిత్తము', దేవక్రియ రాగంలో 'నాటిమాట' అనేకీర్తనలు పాడుతూ మనోవేదన చెందుతూండగా ఒకనాటిరాత్రి స్వప్నమునందు స్వామి ప్రత్యక్షమై కావేరి నదిలో ఒక ఘట్టంలో దొరుకుతాయి అని చెప్పి అంతర్ధానం అయ్యారు. త్యాగరాజస్వామి అక్కడికిపోయి యెచ్చట వెదుకటయో తెలియక కర్నాటక బెహాగ్ రాగమున 'నేనెందు వెదకురా' అనే కీర్తన పాడగా విగ్రహములు కనబడినవని, ఆనందపరవశుడై బిలహరిలో 'కనుగొంటిని' యను కీర్తన, అసావేరి రాగంలో 'రార మా యింటిదాక', ఖరహరప్రియ రాగంలో 'రఘువీర', సూర్యకాంతం రాగంలో 'ముద్దుమోము', మధ్యమావతి రాగంలో 'అలకలల్లలాడగ', యదుకులకాంభోజి రాగంలో 'శ్రీరామ జయరామ' కీరవాణి రాగంలో 'కలిగియుంటే గదా', అసావేరి రాగంలో ఏపనికో జన్మించితి మొదలైన కీర్తనలు పాడి, యా విగ్రహములను తిరుమంజనముగావించి కొలువుకూటమున చేర్చి యలంకరించి వసంత

రాగంలో 'ఎట్లు దొరికితివో', సారంగ రాగంలో 'ఎంత భాగ్యము', నట భైరవి రాగంలో 'కొలువై యున్నాడే' తోడిరాగంలో 'కొలువ మరెగదా' బిలహరి రాగంలో 'దొరకునా యిటు వంటి' మొదలగునేక కీర్తనములను పాడి శ్రీరామ చంద్రుని ఆరాధించెను.

తమ కుమార్తె వివాహ సందర్భమున త్యాగయ్య గారి శిష్యులైన వాలాజా పేట వెంకట రమణ భాగవతార్ గారి శిష్యులును, చిత్రకారుడునునైన రాయవేలూరు పల్లవి యల్లయ్యగారు తాను వ్రాసిన సీతాలక్ష్మణ హనుమత్సమేత కోదండ రామస్వామి వారి పెద్ద చిత్రమును, శాలువ, వస్త్రములు త్యాగయ్య గారికి కానుకగా సమర్పించెను. త్యాగయ్యగారు అందలి కోదండరామ చిత్రమును ఆత్రముతో పూజా గృహమునకు తీసుకొనివెళ్ళి పూజించి మోహన రాగంలో 'ననుపాలింప నడచి వచ్చితివో నా ప్రాణనాథ' అని ఆ చిత్రమును వర్ణించుచు అతి మనోహరముగ తన్మయులై పాడగా అందరు ఆనంద పరవశులై ఆశ్చర్యపడిరి. ఇప్పుడు కూడ ఈ పటము పంచనద బ్రహ్మముగారి ప్రపౌత్రులైన రాముడు భాగవతార్ వద్ద తిరువాదిలో పూజలోనున్నది.

క్షేత్రయాత్ర :

తండ్రిగారైన రామబ్రహ్మంగారి స్నేహితులు కాంచీపుర మఠాధిపతులు అయిన ఉపనిషత్ బ్రహ్మస్వాములవారు త్యాగయ్యగారి సంగీత సాహిత్య, జ్యోతిష, మంత్ర శాస్త్రములందలి అపార పాండిత్యమును గురించి, అఖండ రామభక్తి పారవశ్యమును గురించి విని తాము మిక్కిలి వృద్ధులై యుండుట చేత రాజాలమని, త్యాగయ్య గారిని కాంచీ పురము రమ్మని కోరినారు. ఆ కారణము చేత త్యాగయ్య వారు క్షేత్రయాత్ర సంకల్పించుకొని అనేక మంది శిష్యులతో బయలు దేరినారు.

తమ ప్రియ శిష్యులు వీణ కుప్పయ్యగారి ప్రార్థనచే చెన్న పట్టణమునకు సమీపమున నున్న తిరువత్తియూరు చేరి అచట వారము రోజులుండి నిత్యము సాయంత్రము భగవదారాధన చేయునపుడు అద్భుతముగా ఒక్కొక్క కొత్త కీర్తన కల్పించి పాడుతూ వుండేవారు. ఆ ఆరాధన సభలకు విచ్చేసిన కోవూరి సుందర మొదలియారు వారింటికి త్యాగరాజ స్వామిని భక్తి పూర్వకముగా తీసికొని వెళ్ళినారట తిరువత్తియూరు (ఆదిపురం) లోని త్రిపురసుందరి మీద ఐదు కృతులు చెప్పారు. సావేరిరాగంలో 'కన్నతల్లి', ఆరభి రాగంలో 'సుందరి నిను' బేగడ రాగంలో 'సుందరి నన్నందరిలో', కల్యాణి రాగంలో 'సుందరి నీ దివ్య రూపము,' శుద్ధసావేరి రాగంలో 'దరిని తెలుసుకొంటిని' అమనవి యీ ఐదు కీర్తనలు. చెన్నపట్నంలో ఉన్న రోజులలో తిరువళిక్కేణి పార్థసారధి స్వామివారి దర్శనము చేసినప్పుడు అసావేరి రాగంలో 'సారివెడలిన' అనే కీర్తన పాడి ఆ స్వామిని సేవించారు.

సుందర మొదలియారు కోరికపై కోవూరి వెళ్ళినప్పుడు అప్పట సుందరేశ్వరుని దర్శించినప్పుడల్లా కృతులను పాడినారు. శహానరాగంలో 'ఈ వసుధ నీ వంటి దైవము' ఖరహర ప్రియ రాగంలో 'కోరి సేవింపరారే'. పంతువరాళి రాగంలో 'శంభో మహాదేవ' కల్యాణి రాగంలో 'నమ్మివచ్చి నన్నునయముగ', శంకరాభరణ రాగంలో 'సుందరేశ్వరుని', వీని సామాన్యముగ కోవూరి పంచరత్నములు అందురు.

త్యాగయ్య గారికి ధనమిచ్చిన నిరాకరింతురని తెలిసి సుందేశ మొదలియారు శ్రీరామకైంకర్యమునకు తన ధనము వెచ్చించ వలెనని అయనకు తెలియకుండ శిష్యులతో చెప్పి త్యాగయ్య గారి పల్లకిలో ఒక మూల వెయ్యి బంగారు నాణెముల నుంచి త్యాగయ్య గారిని ఊరి చివర సగౌరవముగా సాగనంపిరి.

అడవులు దట్టముగానున్న మార్గము నందు పోవుచుండగా దొంగలు కొందరు ఆ పల్లకిని చుట్టుకొని విండ్లయందు చిన్న చిన్న రాలను బెట్టి వారిని గురిచూసి కొట్టసాగిరి. శిష్యులకు భయమువేసి 'స్వామీ! దొంగలు వచ్చి యున్నారు భయముగా నున్నది. యేమి చేయుదము' అనిరి. అందులకు త్యాగరాజస్వామి 'మనకేల భయము? మనవద్ద నేమున్నది?' అనిరి. అందులకా శిష్యులు 'స్వామీ! కోవూరు సుందరేశ మొదలియారు వేయి బంగారు నాణెముల నంచి నొకదానిని పల్లకిలో నుంచినారు' అనిరి. ఆ సొమ్ము దొంగల కిచ్చి వెయ్యం'డని అయ్యవారనగా, వారి శిష్యులలో తంజావూరు రామారావు 'ఇది రామకైంకర్యము నకై యిచ్చిన సొమ్ము. రాముల వారిది, మన సొంతము కాదు' అనగా 'అయితే రాముడే తన సొమ్ము, తాను కాపాడుకుంటాడు. మీరు నిశ్చింతగా నుండు'డని చెప్పి అయ్యవారు దర్బారు రాగంలో 'ముందువెనుక', ఖరహరప్రియ రాగంలో 'రఘువీర' అనే కీర్తనలు పాడి ప్రార్థించగా, అప్పుడు శ్రీరామ లక్ష్మణులు మంచి యౌవనముతో గూడిన యుద్ధ వీరుల వలె వేషము వేసుకొని పల్లకికి ఇరు ప్రక్కల నిలిచి, బాణముల వేయ దొడగిరి. ఆ బాణములు దొంగలను గాయపరచు చుండినను ప్రాణాపాయకరములు కాలేదు. దొంగలును పల్లకి కిరు ప్రక్కల నిలుచుండిన బంటుల యొక్క సౌందర్యాతిశయమును, పరాక్రమము చూపి నిశ్చేష్టులై గమనించు చుండిరి. ఇంతలో తెల్లవార వచ్చెను. రామలక్ష్మణులు అంతర్ధానమైరి. ఇదంతయు త్యాగరాజస్వామికి గాని, వారి శిష్యులకు గాని తెలియదు పిమ్మట దొంగలు స్వామివారి వద్దకు చేరి తాము దొంగలమనియు, మార్గమంతటను తమ పల్లకి కిరుప్రక్కల నిలుచుండి తమను కాపాడిన ఆ భటుల దర్శనమునకై వచ్చి యున్నామనియు తెల్పగా, తన్ను రక్షించి యంతర్ధానమైనది, శ్రీరామలక్ష్మణులేనని నిశ్చయించి, ఆనంద బాష్పము లొలుక మధ్యమావతి రాగంలో 'ఎవరిచ్చిరిరా' అనే కీర్తన, కైకవశి రాగంలో 'వాచామ గోచరమే'

అనే కీర్తనపాడి శ్రీరామచంద్రుని కొనియాడిరి. వాటినుండి దొంగలును శ్రీరామభక్తులై త్యాగరాజస్వామివారి పల్లకీ మోసికొని పోవుచుండిరి.

మార్గమధ్యమున నాగులాపురం సమీపమునందు యాత్రార్థము తిరుపతి పోవుచున్న ఒక బ్రాహ్మణదంపతులు వారి బిడ్డ, ఆగ్రామము చేరిరనియు, ప్రమాదవశాత్తు ఆ బ్రాహ్మణుడు మరణించగా అతని భార్య విలపించుచున్న దనియు శిష్యులు చెప్పగా అదివిని అయ్యవారు జాలి నొంది ఆ బ్రాహ్మణుని మృత దేహము దగ్గరకుపోయి వాని మెడలో తులసి మణుల హారము చూచి హరిదాసునిగా గుర్తించి బిలహరి రాగంలో 'నాజీవాధార' అనే కీర్తన పాడి శ్రీరామ చంద్రుని ప్రార్థించగా నిదుర మేల్కాంచిన వానివలె అతడు లేచి కూర్చుండెనట. అంతవారు త్యాగరాజస్వామికి నమస్కరించుకొని వారి యుత్తరవు పొంది తిరుపతి చేరిరి.

అటు తర్వాత త్యాగయ్యవారు తిరుపతికి చేరి కొండమీద తిరుమలకు పోయి ఏడు కొండలవాని దర్శనము కోరకై ఆలయములోనికిపోగా స్వామి ముందు ఒక తెర అడ్డముగా నుండి అక్కడ కొంతసేపు వేచియుండినగాని దర్శనముకాదని విని చింతించి, అది తన దుర దృష్టమని నిశ్చయించుకొని గౌళిపంతు రాగంలో 'తెరతీయగరాదా, లోని, తిరుపతి వేంకట రమణ మచ్చరమను' అని దీనంగా వేడుకున్నారు. అంతట ఎవరో మహాభక్తులు వచ్చిరని తెలిసి కొనియో, ప్రబోధింపబడియో అర్చకులు వచ్చి తెర తొలగించిరి. అంత పరమానంద భరితులై త్యాగయ్య మధ్యమావతి రాగంలో 'వెంకటేశనిను సేవింపను పదివేల కన్నులు కావలెనయ్యా' అని పాడి పరవశులైనారు.

తరువాతశిష్య బృందముతో కంచి చేరుకొని శ్రీ ఉపనిషత్ స్వాములవారిని దర్శించి వారి యాశీర్వచనమును పొందిరి. అచ్చట ఏకాంబ్రనాథస్వామి, వరదరాజ స్వాములను దర్శించిరి. సర్వభూషణి రాగంలో 'వరదరాజ నినుకోరి వచ్చితి,' రాగపంజర రాగంలో 'వరదా నవనీతాశపాహి' మధ్యమావది రాగంలో కామాక్షి మీద 'వినాయకునివలెను' అన్న కీర్తనలు పాడారు.

కంచి నుండి వాలాజాపేట చేరి అచ్చట తమ ప్రియ శిష్యులు వాలాజాపేట వెంకట రమణ భాగవతుల ఇంట కొన్ని దినములుండిరి. అచటి నుండి తిరువయ్యారు తిరిగి వెళ్ళిరి. కొన్నాళ్ళుండి క్షేత్రయాత్ర తిరిగి ప్రారంభించిరి.

'రాజువెడలె జూతామురారె కస్తూరిరంగ రాజువెడలె' అను దేశిక తోడి కీర్తన పాడి శ్రీరంగపురమునకు బయలుదేరి వచ్చి శ్రీరంగధాముని సేవించి కాంభోజి రాగంలో

'ఓరంగశాయీ', ఆరభి రాగంలో 'జూతాము రారే' సారంగలో 'కరుణ జూడుమయ్య' దేవగాంధారి రాగంలో 'వినరాద నా మనవి' కీర్తనలు పాడిరి.

శ్రీరంగపురము నుండి నాగపురము చేరి అచ్చటి కాయజారోహణస్వామి జాయయగు నీలాయతాక్షిని సేవించి సావేరి రాగంలో 'కర్మమే బలవంతమాయె తల్లి కాయజారోహణజాయ' అని పాడిరి. లాల్‌గుడి (తపస్తీర్థము)లో దేవి శ్రీమతి మీద తోడి రాగంలో 'గతినీవని', భైరవి రాగంలో 'లలితే శ్రీ', మధ్యమావతి రాగంలో 'దేవి శ్రీ తపస్తీర్థ' కాంభోజి రాగంలో "మహిత ప్రవృద్ధ" అనే కీర్తనలను గానం చేశారు.

షోలంగపురంలో యోగలక్ష్మీనరసింహస్వామి మీద బిలహరి రాగంలో "నరసింహ నను బ్రోవవే", యోగాంజనేయస్వామి మీద వసంత వరాళిలో "పాహి రామదూత" పూర్ణలలితలో "కలుగునా పదనీరజసేవ" అను కీర్తనలు పాడియున్నారు.

"మనసు నిల్ప శక్తి లేకపోతే" అను అభోగి రాగములోని కీర్తనలో "మధుర" అనునది మధుర క్షేత్రమున కన్వయించి అయ్యవారు మధుర కూడ వెంచేసిరని కొందరు చెప్పుచున్నారు. ఇట్లే "కోటి నదులు ధనుష్కోటిలో నుండగా" అను తోడిరాగ కీర్తనలోని ధనుష్కోటి నాధారముగా చేసుకొని ధనుష్కోటి యాత్ర చేసినారనియు వ్రాయుచున్నారు.

చివరి రోజులలో వృద్ధాప్యము బాగా ప్రవేశించిన తరువాత త్యాగయ్యగారి ద్వితీయ కళత్రమగు కమలాంబగారు సుమంగళిగా మోక్షపదవిని పొందిరి. ఆమె బాగా జబ్బుపడినప్పుడు విచారవదనులై త్యాగయ్యవారు అఠాణా రాగంలో "ఏ పాపము చేసితిరా" అని వేడుకున్నారని, ఆమె చనిపోయిన తరువాత బిలహరిలో "తొలి జన్మమున జేయు దుడుకు తెలిసెను రామ" అను కీర్తన పాడి మనస్సుకు సమాధానము తెచ్చుకొనిరి. 1845లో యిది జరిగిననాటి నుండి విరాగియై కేవలము సన్యాసి వలెనే ఉండిన, ఒక దినము అయ్యవారి ఎదట శ్రీరామచంద్రుడు ప్రత్యక్షమై "తండ్రీ! త్యాగరాజా! నేటికి పది నెలలు గడచిన వెంటనే నీవు ప్రాణవియోగమును చెందుదువు. ఇంకను నీకొక జన్మ గల"దని పలికి యంతర్ధానుడాయెనట. ఈ వార్త విన్న అయ్యవారు చింతాక్రాంతులై ముఖారి రాగంలో 'క్షీణమై తిరుగ జన్మించు', సారమతి రాగంలో 'మోక్షము గలదా', తోడిలో 'నీదయ రావలెగాక', పున్నాగ వరాళిలో 'పట్టివిడువరాదు', ఆరభిలో "సాధించెనె" మొదలగు కీర్తనలను పాడి రామపాదారవిందములపై ప్రీతి సదా వేడుకొనుచుండెను. కాలము రామభజనతో గడుపుచు వచ్చెను. తరువాత రెండేండ్లకు పరాభవ సంవత్సర పుష్యశుద్ధ ఏకాదశి రాత్రి భజన సమయమందు శ్రవాన

రాగంలో "గిరిపై నెలకొన్న రాముని గురి తప్పక గంటి" అను కృతినిపాడి తనకు పునర్జన్మలేని భగవత్ సాయుజ్యము ప్రాప్తికానున్నదని తెలిసికొనిరి. బహుళపంచమినాడు ఉషఃసమయమున అనేకులు భక్తులు, శిష్యులు వచ్చియుండగా శ్రీరామచంద్రమూర్తి ఆరాధనచేసి అందరూ భజన చేయుచుండగా, రామనామఘోష జరుగుచుండగా నాగధ్వని రాగంలో 'పరమాత్ముడు' మనోహరి రాగంలో 'పరితాపముగని యాడిన పలుకులు మరచితివో' అని ప్రార్థించిరి. తరువాత దినముగా ధన్యాసి రాగంలో 'శ్యామసుందరాంగ' అని ప్రార్థించిరి.

ఉపనిషత్తుల విజ్ఞానాన్ని, సూత్రాలు వ్యాఖ్యా వివరణములతో మానవుని ఆధ్యాత్మి కౌన్నత్యాన్ని వెయివిధముల చాటిన ప్రవక్తలెందరో వున్నారు. అందు జ్ఞాన, కర్మ, ఉపాసన, భక్తి, అర్చన అనే విభాగాలతో ప్రత్యేక సిద్ధాంతములు గోచరించును. వీటి వేరు వేరు తత్త్వాలను తెలుసుకొని వాటి పరస్పర సామరస్యాన్ని గుర్తించి ఏక లక్ష్యాన్మభానికి వేత్తలైన వారు చేరగలుగుతారు. కాని సామాన్యులకు ఇవి పరస్పర భేద వాదాలుగా మాత్రమే అర్థమయి దేని యందూ నిలకడలేక కొట్టుమిట్టాడుతారు త్యాగరాజస్వామి యీ సమస్యలనర్థం చేసుకొని పై వివరించిన ప్రత్యేక సిద్ధాంతాలను అన్నిటినీ ఆత్మానుభూతితో భక్తి అనే సూత్రం ద్వారా ముడిపెట్టి మానవుని జన్మ మొదలు ముక్తివరకూ కొలువుతీర్చి తుదకు భగద్రూపునిగా నొనర్చి అంతా రామమయమే అన్న ఏక లక్ష్యమునకు సమన్వయ పరచారు.

ఈ భక్తియోగము తనకు అనాది నుంచీ సద్గురువుల ఉపదేశమేనని, సంప్రదాయ సిద్ధమేననియు వివరిస్తూ

కాంతా మణి రాగంలో 'పాలింతువయ్య పాలించవో' అన్న కీర్తనలో పేర్కొన్నారు. భక్తిమార్గ ఔన్నత్యాన్ని చాటుతూ ఎన్నో కీర్తనలు చెప్పారు జయమనోహరి రాగంలో "నీభక్తిభాగ్య సుధానిధి", సరస్వతీ రాగంలో "అనురాగములేని", సాళగభైరవి రాగంలో "పదవిని పద్భక్తియు గల్గుటే" శుద్ధ బంగాళ రాగంలో "రామభక్తిసామ్రాజ్య", మధ్యమావతి రాగంలో 'రామ కథాసుధారసం', శంకరాభరణ రాగంలో 'స్వర రాగసుధారసయుతభక్తి', ఆందోళిక రాగంలో 'రాగసుధారస' అని వర్ణిస్తూ విశేషించి తన దేవతామూర్తియగు శ్రీరాముని నాదరూపునిగా వర్ణించి దేవతాంతరములను ఆ రామ రూపముగా అరభిరాగకీర్తన "నాద సుధారసంబిలను"లో భావించారు.

తానుపాసించునదంతయు తన ఆత్మగా అను సంధానించుటయే భక్తియొక్క పూర్ణ లక్షణము, దీనినే జ్ఞానమందురు. ఇట్టి పరిపూర్ణమైన ఆత్మపరామర్శతో గూడిన జ్ఞానయోగమే

త్యాగరాజుని భక్తియోగము యొక్క స్వరూపమని అనేక కీర్తనలలో స్పష్టమవుతుంది పూర్వీ కల్యాణి రాగంలో 'జ్ఞాన మొసగరాదా', యోగసంప్రదాయము ననుసరించి తోడి రాగంలో 'కోటి నదులు ధనుష్కోటిలో' అనే కీర్తనలో యోగదర్శన పద్ధతిని సూచించారు. శుష్కతర్కము, ఆచరణ శూన్య వేదాంతము ఆయనకు నచ్చే విషయాలు కావు. అందుకే కల్యాణిరాగంలో 'భజనసేయవే మనసా' అనే కీర్తనలో 'వాదతర్కమేల' అంటారు త్యాగరాజస్వామి.

ఈ విధంగా రామభక్తి సామ్రాజ్య పట్టాభిషిక్తులైన శ్రీ త్యాగరాజస్వామి యొక్క విశుద్ధ హృదయ దర్పణమునందు ప్రతిబింబాలైన భావచిత్రాలు అనంతములు. వారి సంగీత సాహిత్యరత్నాకర మందలి సూక్తి రత్నములు రాగరంజితములై ఆచంద్రార్కము నిత్యనూతన కాంతులతో వెలుగొందుచూ సహృదయలోకానికి ఆనంద పారవశ్యాలనిచ్చి శ్రీరామానుగ్రహ పాత్రులను చేయగలవియై యున్నవి త్యాగరాజకీర్తనలు ఆంధ్రభాషకు, తెలుగుజాతికి గర్వకారణాలు మాత్రమే గాక దాక్షిణాత్యపు ప్రాంతాలన్నిటికి చెలియలికట్టగా అలరారుతూ కర్నాటక సంగీత సాంప్రదాయమునకు మనకు మూల పురుషులలో ఒకరై నిలిచారు నాదయోగి త్యాగరాజస్వామి.

— వాడ్రేవు పురుషోత్తం
సంపాదకుడు

# సంగీత ప్రశస్తి

మానవాళి సంస్కృతికి తోడ్పడే అమూల్యమైన సేవచేసిన దేశం ధన్యమైనది. తమ తమ పరిస్థితి ప్రభావాలకు అనుగుణంగా ప్రతి దేశమూ మానవాళి ప్రగతికి దోహదం చేయడానికి తమవంతు సేవచేస్తూనే వచ్చాయి. ఈ సాంస్కృతిక రంగంలో భారతదేశం వహించిన పాత్ర విస్తృతమైనది. వైవిధ్యంతో నిండినది, అమూల్యమైనది.

మన దేశంలో అధ్యాత్మిక చింతన, సంగీతకళ ద్వారా అధ్యాత్మిక తత్త్వాన్ని తెలుసుకోవడం ప్రాచీనకాలం నుండీ వస్తూన్న మార్గాలలో ప్రధానమైనది. అట్టి మార్గాన్ని అలంబనగా సంగీతయోగియై తరించిన శ్రీ త్యాగరాజస్వామి సిద్ధిపొంది నూటముప్పై సంవత్సరాలు పైబడ్డాయి. త్యాగరాజస్వామి నిశ్చలత్వము, విశ్వాసము, త్రికరణశుద్ధి గలిగిన గాఢ భక్తి వీరిని మహాపురుషునిగాను, సాటిలేని మేటి వాగ్గేయ కారునిగాను మనకు ఆ చదువుల తల్లి సరస్వతి కటాక్షము ఇచ్చిన కానుక.

ఉత్కృష్టమైన సాహిత్యాన్ని దివ్యమైన సంగీతంతో చేర్చి నిరుపమానమైన పంచ రత్నాలు అనే గొప్ప సంగీత శిల్పాలతోపాటు, ప్రాచీన ఉత్సవ సంప్రదాయ కీర్తనలు, సెలయేటి ప్రవాహం లాగ పద యమకములు కలిగి భక్తి పూరితాలై మధ్యమకాలంలో భజన పద్ధతికి తగిన దివ్యనామ సంకీర్తనలు సంస్కృతాంధ్రములలో మనకు అందించారు త్యాగరాజస్వామి. ఇవి సాహిత్య ప్రధానాలు. సాహిత్యమనే పంజరంలో చిక్కుకొని వున్న సంగీత మనే రామ చిలుకను సాహిత్య బంధాల నుండి విముక్తి చేసి, సాహిత్య ప్రాధాన్యతను తగ్గించి, సంగీతంలో స్వేచ్ఛా విహారం చేయడానికి వీలైన కీర్తనలనూ రచించి, సంగీత ప్రపంచంలో నూతనము, సుందరము అయిన దివ్య భవనాలను నిర్మించి, సంగీత కళను సర్వాంగ సుందర మొనర్చారు త్యాగరాజస్వామి.

ఈ నూతన శిల్పంలో ముఖ్యాంశం మనం వింటూన్న 'సంగతులు' అనేది. ఏదేనా ఒక భావాన్ని ఎన్ని విధాల సహజంగా వ్యక్తంచేయవచ్చునో దాని కనుగుణంగా రాగ విన్యాసాలతో పాడడం యీసంగతులలో ఒక భాగం. కీర్తనలోని భావానికి, రసమునకు సరిపోవునట్లు రాగాన్ని వృద్ధిచేసి సంచారాలను చూపుతూ పాడడం రెండవ భాగం. ఈ కీర్తనలకు సంగతులే జీవం. సంగతులతో నాట్యమాడే సంగీతాన్ని మనకు భిక్ష పెట్టిన మహానుభావులు త్యాగరాజస్వామి.

ఖరహరప్రియ, హరికాంభోజి, చక్రవాకం, మాయా మాళవగౌళ మొదలైన మేళకర్త రాగాలను ప్రచారంలోనికి తెచ్చిన ఘనత త్యాగరాజస్వామిదే. ఈ రాగాలలోను, వాటి జన్య రాగాలలోను ఎన్నో రచనలను చేశారు అయ్యవారు. భక్తి పూరితుడై, అంత రాత్మచే ఉద్బోధితుడై ఆవేశంతో నిండి పొంగే హృదయంతో అనేక భావాలు వెల్లడించడంలో క్రొత్త రాగాలను త్యాగరాజస్వామి సృష్టించారు.

సంగీత శాస్త్రంలోని రహస్యాలను, సంగీతాన్ని చరిత్రానుచితంగా మేళవించి చేసిన చిత్ర కల్పనలను త్యాగరాజ స్వామి తమ రచనలలో నిగూఢంగా ఇమిడ్చారు. 'స్వరజాతి మూర్ఛనా భేదం' సంగీత విద్వాంసులు తెలుసుకొనవలయునని 'వీణావాదన తత్త్వజ్ఞులై' యుండాలని త్యాగరాజ స్వామి చెప్పారు.

పురాణపురుషుడగు నారదముని వలెనే ఆయన శిష్యుడు త్యాగరాజస్వామి సర్వకాల సర్వావస్థల యందూ సంగీతంలో పరతత్త్వాన్ని, శ్రీరాముని రూపాన్ని కీర్తించి సాధించారు.

ఇటువంటి మహా వాగ్గేయకారుడు 24 వేల కీర్తనలు రచించారని వినడం తప్ప యిప్పుడు లభ్యమైనవి ఒక వెయ్యికి లోపునే వుంటాయి. వీటికైనా ఒక శాశ్వత రూపం కల్పించే విధంగా ధాతు మాతువులను కలిపి అచ్చువేసే ప్రయత్నం యిప్పటివరకూ తెలుగులో, అంటే సమగ్రమైన గ్రంథాలుగా రూపొందించే ప్రయత్నం జరుగలేదనే చెప్పాలి. ఇది ఆంధ్రులు నిజంగా విచారించవలసిన విషయమే. ఇప్పటికైనా తిరుమల తిరుపతి దేవస్థానంవారు యీ మహాత్కార్యాన్ని చేపట్టి సాధిస్తున్నారూ అంటే ఆ ఏడుకొండల వేంకటేశ్వరస్వామి కృపా కటాక్షాలు యీనాటికి ఆ మహా వాగ్గేయకారుని సంగీతాన్ని అక్షర బద్ధం చేసి మనకు సంపుటాలుగా ప్రసాదిస్తున్నాయి.

సంగీత విద్వాంసులలో విద్యా నైపుణ్యాన్ని ప్రదర్శిస్తూ పేరెన్నిక గన్న కళా కారులు ఒక కోవకు చెందినవారైతే, సంగీత శాస్త్రాధ్యయనాన్ని సాధించి ప్రచారంలోకి తెస్తూన్న విద్వాంసులు మరొక కోవకు చెందుతారు. అయితే విద్యా ప్రదర్శనా పాటవాన్ని, శాస్త్రాధ్యయన ప్రచారాన్ని సమన్వయ పరచి భావితరాలవారికి మన సంగీత కళా రహస్యాలను అందించే తపన వున్న విద్వాంసులు బహు కొద్దిమంది. అందులో కళాప్రవీణ శ్రీ మంచాళ జగన్నాథరావు ముఖ్యులు. తమ నలభై యేళ్ళ కృషి, సాధన ఫలితంగా యిలాటి ఉద్గ్రంథాలను మనకు అందించే అనుభవం, శక్తి, అధికారం, ఓపిక సంపాదించి, సాధించారు. అన్నమాచార్యుల వారి అధ్యాత్మ శృంగార సంకీర్తనలు, క్షేత్రజ్ఞుల వారి పదాలు, భద్రగిరి రామదాసుల వారి

కీర్తనలు, అధ్యాత్మ రామాయణ కీర్తనలు, యిలాంటి అనేక ఉద్గ్రంథాలను లోగడ వీరు వెలువరించారు. ఇప్పుడు త్యాగరాజస్వామి వారి కీర్తనలు సంపుటాలుగా వెలువరిస్తున్నారు. ఇది ముదావహం.

ప్రతి కీర్తనకు అవతారిక ద్వారా ఆ కీర్తనలోని ప్రధానాంశాన్ని అంతరార్థాన్ని చక్కగా వివరించటం, పాడుకొనే వారికి యెంతో సహకరించే విధంగా వుంది. రాగలక్షణాలను విపులంగా, నిష్కర్షగా చర్చించి సంగీత విద్యార్థులకు యెంతో మేలు చేకూర్చి యీ గ్రంథాలకు ఒక విశిష్ట స్థానాన్ని ఆపాదించారు మంచాళవారు.

ఇదే విధంగా సంగీత ప్రచారం చేయడానికి, ఇటువంటి గ్రంథాలను సంగీతప్రపంచానికి అందించడానికి, శ్రీ మంచాళవారికి అవకాశమును, ఆయురారోగ్యములను ప్రసాదించమని ఆ వేంకటేశ్వర స్వామిని ప్రార్థిస్తున్నాను.

'కళాప్రపూర్ణ' ఈమని శంకరశాస్త్రి
ఆంధ్రప్రదేశ్ ఆస్థాన వైణిక విద్వాంసులు
ఆం. ప్ర. సంగీత అకాడమీ సలహాదారులు.

న్యూఢిల్లీ
8-8-81

Sangeeta Vidyasagara, Sangeeta Sudhakara
Nadasudharnava,
Asthana Vidwan, Tirumala Tirupati Devasthanams
**NOOKALA CHINNA SATYANARAYANA** B. A.,
Principal
Govt. College of Music & Dance, Hyderabad.

సికింద్రాబాద్
11.8-81

కళాప్రవీణ శ్రీ మంచాళ జగన్నాధరావుగారిచే స్వరసంకలనము చేయబడిన శ్రీ త్యాగరాజస్వామివారి కీర్తనల పుస్తకము ప్రథమ సంపుటము నేను బాగా పరిశీలించినాను.

చాలా విషయములలో చాలా విధములుగా ఈ పుస్తకము చాలా బాగుంది చాలా ఉపయోగకరంగా ఉంటుందని నాకు తోచింది.

ఇందు సులభమైన శైలిలో స్వరరచన ఉంది విద్యార్థులకు సైతం సులభంగా స్వరం చూసి పాడుకోవడానికి వీలుగావుంది.

విద్వాంసులకు కొత్త కీర్తనలు నేర్చుకోవడానికి కూడా చాలా వీలుగావుంది. ఈ పుస్తకంలో రాగ లక్షణాలు కూడా సంక్షిప్తంగా ఆయా కీర్తనలకు ముందుకు ఉండటం చాలా ఉపయోగకరం,

కీర్తనల యొక్క సాహిత్య భావార్థం కూడా ఈ పుస్తకంలో వ్రాయడం చాలా విశేషం.

త్యాగరాజస్వామివారి కీర్తనలు అన్నీ ఈ మొత్తం సంపుటాలలో పూర్తిగా వ్రాయటానికి పూనుకొనిన శ్రీ జగన్నాధరావుగారు ధన్యులు, అభినందనీయులు. నిజజీవితంలోనూ, అడుగడుగునా ఈ గ్రంథరచనా కృషిలోనూ అన్నగారైన రావుగారికి తోడు, నీడ అయి సౌమిత్రిని మరపించే శ్రీ పురుషోత్తం కడుంగడు శ్లాఘనీయులు.

సూచన :- ఆదితాళ విలంబకాల కీర్తనలను తరువాత సంపుటాలలో గుర్తిస్తే స్వరాన్ని చూసి పాడుకొనేవారికి సులభతరం అవుతుందని నామనవి. భాషాంగ రాగకీర్తనల స్వరాలకు అన్యస్వరాలు కూడా గుర్తిస్తే బాగుంటుంది.

తెలుగునాట శ్రీ త్యాగరాజస్వామివారి రచనలను స్వర, సాహిత్య, రాగ వివరణలతో విపులంగా సులభంగా కూలంకషంగా సంకలనం చేయడం ఒక మహాత్కార్యం. ఒక మహాయజ్ఞం.

ఈ సంపుటాలన్నిటినీ సంగీత ప్రపంచం, విద్వాంసులు, రసికులు, విద్యార్థులు, కళా సంస్థలు, వర్తమానంలోనూ, భవిష్యత్తులోనూ కూడా ఆదరిస్తూ, అభిమానిస్తూ ప్రోత్సహిస్తూ ఉపయోగాన్ని సత్ఫలితాలను పొందుతుందని భావిస్తున్నాను.

"సుందర కృప" నూకల చిన్న సత్యనారాయణ
9-1-349/1. పద్మారావునగర్
సికింద్రాబాద్ -500 025

'Sangeeta Samragni' 'Gandharva Kalanidhi'
'Madhuragayni'
**KUMARI SRIRANGAM GOPALARATNAM**
Astanavidwan
Tirumala-Tirupati Devasthanams
Principal
Govt. College of Music & Dance
Secundrabad-500 026

Office Phone : 77798
Date :

# అభిప్రాయం

సంగీతం సామవేదకాలంనుంచీ పుట్టి అన్నివిధాలా అభివృద్ధిచెందుతున్నప్పటికీ, నిజానికి కర్నాటక సంగీతానికి అత్యున్నతస్థాయి లభింపజేసిన కీర్తి శ్రీ త్యాగరాజస్వామివారిదేనని చెప్పక తప్పదు. ఆ భగవంతుడు. శ్రీ త్యాగరాజస్వామిని ఒక వరప్రసాదిగా సంగీతాన్ని యీ లోకంలో ఉద్ధరింపజెయ్యమని పుట్టించాడనడానికి ఎట్టి సందేహమూ లేదు. కనుకనే ఎన్ని శతాబ్దాలు గడిచినా శ్రీ అయ్యవారి రచనలు ఎందరో మహాపండితుల పరీక్షలకు నిలిచి అటు సంగీతంలోను. ఇటు సాహిత్యంలోను కూడా ఒక స్థానాన్ని సంపాదించుకున్నాయి. వీరి రచనలకు గాని వాటిలో ఇమిడివున్న సంగీతానికి గాని భవిష్యత్తులో కూడా ఎట్టి చలనమూ కలుగబోదని నిర్ధారణ గావింపబడింది.

శ్రీ త్యాగరాజస్వామి కొన్ని వేలవరకూ రచనలు రచించినా వాటిల్లో ఏ కొద్దిమాత్రమో మనకు అందుబాటులోవుండి వాటిల్లో కొన్ని మాత్రమే ప్రచారంలో వున్నాయన్న విషయం తలుచుకుంటే యెంతో బాధ కలుగుతుంది. ప్రచారంలో వున్న ఆ కొద్ది రచనలైనా సరియైన పుస్తకరూపంలో అందరికీ అందుబాటులో లేకపోవడం శోచనీయమైన విషయమే మరి. పూర్వకాలంనుంచీ కొంతమంది పెద్దలు చాలా కీర్తనలను పుస్తకరూపంలో ప్రచురించి కొంత మహోపకారం చేసినమాట వాస్తవమే కాని అవి కూడా ప్రచురణప్రతులు దొరకడం లేదు. అక్కడక్కడ యేవో చిన్న చిన్న పుస్తకాలలో యేకొద్ది కీర్తనలో అందించిన మహామహులూ వున్నారు. కాని సంగీతలోకం ఏదో పెద్ద కొరతగానే ఈ సమస్యను మనస్సులోనే వుంచుకొని బాధపడుతున్న యీతరుణంలో అంధకారంలో ఆశాకిరణం మెరిసినట్లు శ్రీ మండా జగన్నాధరావుగారు ఈ మహాకార్యాన్ని చేపట్టి దేశానికి, సంగీత ప్రపంచానికి మహోపకారం చేశారని చెప్పక తప్పదు.

సంగీతాభివృద్ధికి వెనుకటి రోజుల్లోలాగ కాక యీనాడు రేడియో, టెలివిజన్, టేపు రికార్డరు, సినిమాలు, ఇంకా ప్రభుత్వంవారు స్థాపించిన సంగీత కళాశాలలు, ఇతర సాంస్కృతిక

సంస్థలు యింకా యెన్నో మార్గాలద్వారా అభివృద్ధికి అవకాశాలున్నాయి. ఈలాంటి తరుణంలో మనకు సరియైన, అందరికీ అందుబాటులో వున్న, చక్కని చిట్ట (స్వరలిపి లేదా notation) కలిగిన కీర్తనలు మనకు దొరకడం లేదంటే అది చాలా విచారించవలసిన విషయమే. మరి అనుకూలమైన చిట్టతో కూడిన కీర్తనలకోసం నా విద్యార్థి దశనుండి నిరీక్షిస్తూ వచ్చానంటే అతిశయోక్తి కాదు. ఐతే ఈనాటికి నేను అనుకున్న, కోరుకున్న విధంగా శ్రీ జగన్నాధరావుగారు చక్కటి స్వరలిపితో కూడిన శ్రీ త్యాగరాజస్వామివారి కీర్తనలను ఏడువందలకు పైగా సంపాదించి సంపుటాలుగా తీర్చిదిద్దుతూ సంగీత లోకానికి మహోపకారం చేస్తున్నారు. నిజంగా వారు అభినందనీయులు.

ఇక పుస్తక సంకలన విషయం పరిశీలిస్తే—సులభంగా అందరికీ అర్థమయ్యే రీతిలో స్వరలిపి పండువొలిచి చేతిలో పెట్టినట్లుగా వుంది. దానికి తోడు స్వరలిపిలో వినియోగించిన గుర్తులు అందరికీ అర్థమయ్యే విధంగా అందించారు శ్రీ జగన్నాధరావుగారు. తేలికగా అందరూ చూసి చదువుకొని పాడుకోగల్గిన రీతిలోవుండి విద్యార్థులకూ, విద్వాంసులకు కూడా ఉపయోగపడే విధంగా వున్నాయి. ఈ మొదటి సంపుటి శ్రీ త్యాగరాజస్వామివారి 142 కీర్తనలతో శోభాయమానంగా విరాజిల్లుతోంది.

ఈ గ్రంథంలో యింకో విశేషమేమిటంటే శ్రీ రావుగారు మేళకర్తల వరుసలో మొదటి మేళకర్తతో ప్రారంభించి, ఆ మేళకర్త తాలూకు జన్యరాగాలలోని కీర్తనలను వరుస క్రమంలో అచ్చువేయడం ద్వారా ఒకే రాగంలోని అన్ని కీర్తనలూ ఒకేచోట పొందుపరచడం జరిగింది. అది నిజంగా విద్యార్థులకుగాని, విద్వాంసులకుగాని చాలా వుపయోగంగావుంటుంది. ఉదాహరణకు తోడిరాగమే తీసుకుంటే యీ రాగంలోవున్న 28 కీర్తనలు మనకు ఒకే పుస్తకంలో ఒకదాని తరువాత ఒకటి దొరకడం అనేది చాలా విశేషం. అదే విధంగా మిగిలిన రాగాలలో కీర్తనలు కూడా మనకు వరుసగా పొందుపరచి అందించారు శ్రీ రావుగారు. ఈ పద్ధతి అవలంబించడం వల్ల అసలు దొరకని కీర్తన అంటూ వుండదు. ఇది నిజంగా సంగీత పిపాసువులకు మహోపకారంగా భావించవచ్చు.

రాగలక్షణం క్లుప్తంగా యిస్తూ భిన్నాభిప్రాయాలు, వివాదాంశాలు వున్నచోట అవి నిష్కర్షగా పేర్కొంటూ, సూక్ష్మంగా అందరికీ అర్థం అయ్యేటట్లు ఆయా కీర్తనలయొక్క అర్థభావాన్ని వివరిస్తూ, దానిక్రింద కీర్తనయొక్క పూర్తి సాహిత్యాన్ని యిచ్చి అటుతరువాత కీర్తనయొక్క స్వరలిపిని అనువైన గుర్తులతో వ్రాశారు. ఇది చాలా సంప్రదాయ సిద్ధంగా ఉండి చదువరులకు, నేర్చువారులకు ఎంతో సహాయకారిగావున్నది.

ఇన్ని విశేషాలతో కూడిన పుస్తకాలు ఇదివరకెన్నడూ వెలువడలేదు. ఈ పుస్తకాలు ముఖ్యంగా విద్యార్థులకు అన్ని విధాలా ఉపయోగంగా వుంటాయి. ప్రతి విద్యార్థీ ఈ పుస్తకా లన్నిటినీ సంపాదించుకొని సంగీతాభ్యాసం చేసినచో వారికి యెంతైనా తోడ్పడగలవు. ముఖ్యంగా స్వరలిపి (natation) అంటే యేమిటి? అది తేలికగా ఎలా వ్రాయాలి? ఎలా చదవాలి అని తహ తహ లాడుతూన్న విద్యార్థి లోకానికి ఈ పుస్తకాలు ఎంతో మహోప కారులుగా నిలిచి పనిచేస్తాయని చెప్పడానికి ఎలాంటి సందేహమూ లేదు.

శ్రీ జగన్నాథరావుగారు తలపెట్టిన ఈ మహాకార్యానికి తిరుమల తిరుపతి దేవ స్థానంవారు, కళాహృదయులు, కళాపోషకులు తిరుమల తిరుపతి దేవస్థానముల కార్య నిర్వహణాధికారి శ్రీ పి.వి. ఆర్. కె. ప్రసాద్, I.A.S. గారు చేయూతనిచ్చి ఈ సత్కార్యాన్ని నిర్విఘ్నంగా జరిపిస్తూన్నందుకు వారెంతైనా అభినందనీయులు.

శ్రీ శ్రీనివాసుడు, ఆ సరస్వతీమతల్లి వారి హృదయాన్ని అలరింపజేసి ఈ మహా కార్యాన్ని పూర్తి చేయిస్తారని ఆశిస్తున్నాను.

ఈ పుస్తకాలు సంగీతలోకం యొక్క ఆదరణ పొంది, బహుళ ప్రచారంలోనికి రాగలవడానికి ఎట్టి సందేహమూ లేదు.

ఎస్. గోపాలరత్నం
ప్రిన్సిపాల్
శ్రీ త్యాగరాజ... 

సికింద్రాబాద్
13–8–81

ఎస్. గోపాలరత్నం
ప్రిన్సిపాల్
శ్రీ భక్తరామదాసు, గవర్నమెంటు సంగీత కళాశాల
తిరుమల తిరుపతి దేవస్థాన ఆస్థాన విద్వాంసురాలు.

# పరిచయము

శ్రీరాజా అణ్ణామలై సంగీత కళాశాల (చిదంబరం) లో సంగీతం నేర్చుకొని సం॥ 1935-42 ల మధ్యకాలంలో విశాఖపట్టణమున నివాసమేర్పరచుకొని యున్న తరుణములో, చిరంజీవి మంచాళ జగన్నాధ రావు ఒకనాటి శుభ ముహూర్తాన మా యింటికివచ్చి పదములంటి నమస్కరించి "గురువు గారూ! నాకు సంగీతం నేర్పించండి" అని అడిగినతీరుచూచి, తాను నేర్చుకున్న సంగీతాన్ని యింకనూ అభివృద్ధి పరచుకొనవలెననెడి అతని ఆవేదన పసిగట్టి "రా బాబూ, అలాగే నేర్పుతానని" చేరబిలిచి కూర్చుండబెట్టి యీ చిరంజీవి ఆశ నిర్విఘ్నముగ ఫలింపజేయ అది పూజ్యుడౌ శ్రీ గిరిరాజసుతుని మనసా స్మరించి శ్రీ త్యాగరాజ స్వామివారి బంగాళ రాగములోని "గిరిరాజసుతా తనయా సదయా "అనే కీర్తనతో ప్రారంభించి కొంతకాలం చెపుతూ యుండగా శ్రీ జగన్నాధరావు విశాఖ వదిలి వేరే స్థలమునకు వెళ్ళవలసి వచ్చినను "వెదుకబోయిన తీగె కాళ్ళకు చుట్టుకున్నదన్నట్లు అచటనే ఒక దాక్షిణాత్య సంగీత విదుషీమణి గురుత్వమున దీక్షితులవారి కీర్తనలు, వివిధ ప్రాచీన వాగ్గేయకారుల రచనలనెన్నిటినో పాడవిని, పాడనేర్చుకొని ఆ పుణ్య దంపతుల ఆశీస్సులనంది క్రమముగా భుక్తి ముక్తి సాధనమగు సంగీతమునే వృత్తిగా స్వీకరించి, మద్రాసులో కొంతకాలము స్వంతవాద్య బృందం నెలకొల్పి వివిధ సంగీత రీతులలో ప్రయోగాలుచేస్తూ ఆకాశవాణి కార్యక్రమాలలో పాల్గొంటూ ప్రప్రథమంగా ఉత్తరాదిన పాట్నా కేంద్రంలో ఆకాశవాణి నిలయ విద్వాంసుసిగా చేరి ఒక దశాబ్దంపాటు పాట్నా, అలాహాబాద్ కేంద్రాలలో పనిచేసి అచట ఉత్తరదేశ (హిందూస్తాన్) సంగీతశాస్త్ర లక్ష్యలక్షణ సాంప్రదాయాలను కూడా స్వయంకృషి వలననే అభ్యసించి వీణమీద వాయించి శృతిలయమగు కమ్మటి కంఠస్వరము గూడా పాడ నేర్చి ఉత్తర దక్షిణ సంగీత సాంప్రదాయాల సామ్యాస్వామ్యముల నవగత మొనర్చుకొనియూ, యుండగా, యింతలో అటనుండి హైదరాబాదు ఆకాశవాణి కేంద్రమునకు బదిలీకాబడి క్రమంగా సంగీతప్రయోక్తగా యుంటూ, యీ మధ్యకాలమున నేర్చి అభ్యసించిన వాటికితోడుగా, వివిధ కేంద్రములయందు పాడిన చిన్న, పెద్ద తరహా విద్వాంసుల సంగీత కార్యక్రమములను శ్రద్ధగావింటూ అలా వారుపాడిన పలు విధములైన రచనలు వినుట ద్వారానే ఏక సంతగ్రాహియై పాడి వాయించడమే కాక వాటిని స్వరపరచి గ్రంధస్థమొనర్చుకుంటూ ఏలాగైతేనేమి మొత్తంమీద వందలాది రచనలు స్వరపరచి పదిలపరచుకునే సదవకాశం లభించిన గురుదేవతా భక్తి ప్రపత్తులు గల విద్వాంసుడు మన యీనాటి చిరంజీవి మంచాళ. ఇంకను, ఆకాశవాణి కేంద్రములందు సంగీత విభాగమందు పనిచేయు సమయమున భిన్నాభిరుచులుగల ఆకాశవాణి శ్రోతలకు వారి వారి యభిరుచులకు తగినట్లు వివిధ తరహాల సంగీత ప్రయోగముల కూర్పు మార్పులద్వారా వారలకు మఱపురాని సన్మిత్రుడే కాకుండా సద్గురువు కూడా అయినారు. ప్రాక్తన కర్మవశాత్ బాహ్యదృష్టి మందగించి అంతః దృష్టిగలవాడైన యీనాటి సంగీత నిగమార్థవేత్తయై తన చిరకాల పరిశ్రమానుభవముల సంగీతలోకాని కందించే ప్రయత్నమున సఫలుడై క్షేత్రయ్య పదములు, రామదాసులవారి కీర్తనలు నాటి ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమీవారి సౌజన్యమున ముద్రింపించి సంగీతలోకాని కందిచ్చారు. ఇంకా తాము పలుమార్గముల సేకరించి స్వరపఱచిపెట్టిన సద్గురు శ్రీ త్యాగయ్యవారి సాటిలేని సంగీత సాహిత్యసంపద, "త్యాగరాజ కీర్తనల"ను పేర ఏడువందలపై చిలుకు కీర్తనలు సాహిత్యార్థభావాది వివరములతో, రాగతాళాది లక్ష్యలక్షణ వివరములతో తనకు తెలిసినంతలో ఆఱు సంపుటములుగా తమ ఆప్త అనుచర వర్గముల సహకారముతో, కళాహృదయులు లోకకల్యాణమునకైన సత్కార్యచరణయందు తగువిధమున సహాయ సంపత్తుల నందిస్తూయున్న నేటి తిరుమల తిరుపతి దేవస్థాన కార్య నిర్వహణాధికారి శ్రీ పి. వి. ఆర్. కె ప్రసాద్, ఐ. ఎ. ఎస్ గారి కృషి ఫలితముగ ముద్రిస్తున్నారు. మొదటి మూడు సంపుటముల ఆ సంద్గ్రంధము, ఏనాడూ యూహించని విధముగ సంగీత నాట్యాదికళా విద్యలకు తమకు తోచినరీతి గౌరవమర్యాద సహకారముల నిస్తూయున్న నేటి మన రాష్ట్ర ముఖ్యమంత్రులు గౌ॥ శ్రీ అంజయ్యగారివే, అలాగుననే సంగీత నాట్యాదుల పరమార్థముల నెరిగి తగురీతి ప్రోత్సహిస్తూయున్న మన సాంస్కృతిక శాఖామాత్యులు గౌ॥ శ్రీ భాట్టం శ్రీరామమూర్తి గారి అధ్యక్షతను తిరుమల తిరుపతి

దేవస్థానంవారి ఆధ్వర్యమున ఆవిష్కరింపబడే శుభ దినాన హైదరాబాదులో నేనుండుట సంభవించి, పై కార్యక్రమమునకు రవీంద్ర భారతికి వెళ్ళగా ఆ సమయమునకే వచ్చిన శ్రీ మంచాళ జగన్నాధరావు నా రాక గమనించి ముందుగ వెనుకటివలెనే నా యెడగల గురుభక్తితోనే పరామర్శించి లోనికి గొనిపోయి తన గ్రంధగత విషయములను ముచ్చటిస్తూ "గురువుగారూ! మీకు నా రచించిన త్యాగరాజ కీర్తనలు మూడు సంపుటాలూ తమకు పంపుతాను. వాటిని పరిశీలించి తమ అభిప్రాయము పంపించండి" అని కోరి మరునాడే నేనుండే బసకు పంపినారు. నేవాటిని మొదలుపెట్టి పరిశీలించుటలో నాకో సందేహము కలిగి శ్రీ రావుకు "మీ గ్రంధములకు యీనాడు ప్రముఖులుగా పరిగణింపబడే వారిచే వారల యభిప్రాయములు వ్రాయబడి యున్నవి. యిక నావంటి అనామకుడైన నా అభిప్రాయము గూడ అవసరమైతే వ్రాసి పంపుతానని జాబు వ్రాయగా దానికి సమాధానము నేను విజయనగరం చేరిన తరువాత శ్రీ రావు నుండి "తప్పక మీ అభిప్రాయము నా గ్రంధము నాల్గవ సంపుటిలో ప్రచురించుకుంటాను, మీ అభిప్రాయ మెన్ని పేజీలున్నా పరవాలేదు నా నాల్గవ సంపుటి డిశంబరు నెలాఖరు లోపున అచ్చుపని పూర్తయి జనవరి 8, 1982 నాడు ఆవిష్కరింపబడుతుంది. ఈ లోగానే మీ అభిప్రాయము నాకు అందేలాగున పంపించండి" అని వ్రాసిన జాబు చూసుకొని నాకు తెలిసినంతలో వెంటనే నా అభిప్రాయాన్ని యీ క్రింది విధంగా వ్రాసి పంపుకున్నాను.

# అభిప్రాయము

శ్రీమంచాళ తమ గ్రంథముల ప్రస్తావన యను శీర్షికచే వ్రాసినది ఆయన మొత్తము రచనలకే గీటురాయి వంటిది. తెనుగు భక్తవాగ్గేయకారులు శ్రీ అన్నమయ్య మొదలు శ్రీ త్యాగయ్యవారేకాక యిటీవల పైవారి తరువాత వాగ్గేయకారుల వరకు, వారి వారి సంగీత సాహిత్య ప్రత్యేకతలు, వాటి వివరాలు, వినియోగాలు, ఆయా కాలములందు వాటికున్న ఆదరణ, ప్రచారము మొదలగువాటితోబాటు వారి వారి సంగీత సాహిత్యాల సాంకేతిక ఛందోపరమైన విశిష్టతలను, ప్రత్యేకతలను వారు వాడిన కవితా రీతులు, రాగతాళ రసభావాది విన్యాసములు. వాటి సామ్యా స్వామ్యములు యింకను ఎన్నో శ్రీ మంచాళవారి చిరకాల పరిశ్రమ, అనుభవము, బహుళలక్ష్యలక్షణ గ్రంధ పరిచయముల ప్రతిబింబమే.

మంచైనా చెడ్డైనా యేవాడూ 'వృత్తిగత' వ్యక్తిగత అసూయాభేద భావములకును విచరముెరుగని స్వార్థపరులైనవారిచేనైన ప్రచార ప్రాబల్యములచే లభించిన న్యూనాధిక్యతా భేదము మొదలైన వాటిచేతనే విమర్శలకును, మెప్పులకును కారణమౌతూంటుంది. శ్రీ జగన్నాధరావు తమ కీర్తనల స్వరపరచే విధానమును గూర్చి తెలిసియు, తెలియని, యిరుతెగల విమర్శకులు, విమర్శించి యాక్షేపింతురనే, ఏ కారణమున తమ రచనా విధానము విమర్శకు లోనయే యవకాశముండగలదో ముందుగనే యూహించి ఆ విధముగ చేయబడే విమర్శలకు యాక్షేపణలకు తగురీతి సమాధానము తమ ప్రస్తావనలో సూచనప్రాయముగ తెలియజేసియున్న సదసద్వివేకి, సామాన్యముగ సంగీతజ్ఞుల మధ్య, కొందరికి వలెనే పరస్పర సహన భావము, సహృదయత, తక్కువ, అందున విశేషించి మన తెనుగు నాట కొన్ని పాళ్ళెక్కువే. వాటినన్నిటిని శ్రీ రావు తన వృత్తిగత జీవితానుభవములో గుర్తించే మంచిని చెడ్డను గూడ నిర్భయముగ తన ప్రస్తావనలో సూచనప్రాయముగ ఎత్తిచూపించి అట్టి తన అభిప్రాయముచే వారి వారల మనసునొవ్వచేయకుండా సమదృష్టితోనే కొన్ని సందర్భముల తెలియజేసిన లౌకికాలౌకికమునెరింగిన దిట్ట శ్రీ రావు. తన కీర్తనల స్వరరచన తాళ విభాగముల గూర్చి రాబోయే విమర్శలకు, ఆక్షేపణలకు గూడ విజ్ఞతతో సమాధాన మిచ్చియున్నారు.

తమ రచనలు వారి వారి యోగ్యతలు, పరిశ్రమానుభవముల కొలది రాగ రస భావముల కనువగు గమక వరికాదులతో, లక్షణ సాంప్రదాయ విరుద్ధముకాకుండ పాడుకోవచ్చును. ఆ విధముగనే పాడ నేర్పించవచ్చు

నంటూ, తన పరిశ్రమ నిరాడంబరంగను తెలుపుతూ, యిప్పటికే ముఖ్యముగ తెనుగు నాట అయ్యవారి అపూర్వ సంగీత సాహిత్య సంపద లుప్తము కానున్నది యింకను యీ లుప్తముకాకుండ తనకు లభించినంతలో; తెలిసినంతలో, సంగీత విద్యార్థి విద్వజ్జనలోకమునకు ఉపకరించగలదనే ఆశతోనే, యీ పనికి, యిందుకద్దేశింపబడిన సంస్థలు, అధికారుల సహాయ సంపత్తుంచే, దైవప్రేరేపణచే ప్రారంభించాను, యింకను చేయవలసినది తాను చేయగలిగినది ఎంతైనా యున్నది. ఆ మిగిలిన పని కూడా పూర్తిచేయుంచే లాగున సహకరించమనికోరి తెలియజేసిన సంగీత లోకోపకారి.

ఇంకను జ్ఞానమునకు పరిమితులు లేవు. తమ రచనా మందిరెద్దలను విజ్ఞతతో నిష్పాక్షికముగ గుర్తించి, తనకు గూడ తెలియనివి, తెలిసి వచ్చేలా ఎవరైన పెద్దలు చెప్పడంగాని, చేయుటగాని సంభవమైతే వాటిని శిరసావహించి అంగీకరిస్తానన్న నిరహంకారియైన శిష్యవరమాణువు మన జగన్నాథరావు

శ్రీ చిదంబరం అన్నామలై సంగీత కళాశాలలో సంగీతం నేర్చుకొనే కాలంలో ప్రసిద్ధులైన మా గురువులును, ఆటు తరువాత నా దక్షిణ దేశసంచార మందు అచట చటనే దర్శించిన, నిజ సంగీత పరమార్థజిజ్ఞాసతో అజ్ఞాతముగనుంటూ కాలము వెళ్ల బుచ్చుతూ యున్న విద్యావయోవృద్ధులైన సంగీత వేత్తలు మొత్తం శ్రీ త్యాగయ్య వారి రచనలు సుమారు పదినైదు వందల వరకు ఉన్నవన్నారు. అదేగాక ఈనాడు కూడ కొందరి విద్వాంసుల పాఠములో పలురకములున్నవి. వాటినన్నిటిని తగు రీతిని సేకరించి గ్రంథరూపమున, స్వరసహితముగ వెలువరించుటకు తత్సంబంధమైన బాధ్యతలు స్వీకరించిన సంస్థలు ప్రభుత్వము గూడ తగిన సహకార సంపత్తులనీయ వలసియున్నదనే సంగతి యీ సందర్భమున గుర్తు చేశాను. శ్రీ రావు తమ ప్రస్తావనలో తెలియజేసినట్లు యింకను తను పలు కష్టనష్టములకోర్చి సేకరించి స్వరపరచియున్న వందలాది వివిధ భక్త వాగ్గేయకారుల రచనలు కూడ ముద్రింపించి సంగీత లోకమున కందిచ్చే సత్ప్రయత్నములో నిర్విఘ్నముగ కొనసాగించుటకు శ్రీ త్యాగరాజ సద్గురు మూర్తి, ఓం కార నాద రూపుడు శ్రీ రామచంద్రమూర్తి శ్రీ రావుకు చిరాయురారోగ్య భాగ్యముల ప్రసాదించును గాక !

22-12-81

డొక్కా శ్రీరామమూర్తి

విజయనగరం-581202

Sangeetha Choodamani
**NEDUNURI KRISHNA MURTHY**
Principal
Govt. College of Music & Dance
Vijayawada-520002

Phone : 75775
Station : Vijayawada.
Date : 3-11-81

# అభిప్రాయము

వాగ్గేయ కార పితామహుడయిన అన్నమాచార్యుల వద్ద పదవిన్యాసం చేసుకుంటూ గేయ కళాసరస్వతి త్యాగరాజ స్వామి చేతిలో కీర్తనా కృతితో సర్వాంగ సౌందర్యముతో సంగీత సౌరభాలను వెదజల్లుతూ అవతరించినది. దక్షిణాది సంగీత విద్వాంసులా సరస్వతిని రూపు చెడకుండా సంప్రదాయమనే స్వర్ణప్రాకారంతో రక్షించి కళాప్రియులకు రసాను భూతితోపాటు కళకు వన్నె చేకూర్చారు. అంతేగాక ఆ దేశంలోనే ద్రుతగమనంతో అక్షరస్వరూపం కూడా దాల్చింది సంగీత భారతి.

కీ శే. R. రంగరామానుజ అయ్యంగార్ ఎంతో కాలం క్రితమే త్యాగరాజ కీర్తనలు ద్రావిడ లిపిలో ప్రకటించారు. అటువంటి పని మన దేశంలో ఏనాడో జరుగవలసినది కాని నేటికి, మందగమనంతో శ్రీ వేంకటేశ్వరుని కటాక్ష వీక్షణంతో తెరతొలగించుకుంటూ త్యాగరాజ గేయ కళా సరస్వతి తెలుగునాట ప్రవేశిస్తున్నది స్వరాంకములతో సంగీత గ్రంధములు ఇంతకు ముందులేక పోలేదు. కాని త్యాగరాజ కీర్తనలు మాత్రమే రాగానుక్రమణికలో ఇదియే తొలి ప్రచురణమని నా యెరుక.

ఎవరో ఒకరిద్దరు మినహాయించి ఎంత విద్వాంసులకైనా మనకు నేడు కానవచ్చు అయ్యవారి కృతులు ఏడు వందలునూ పాఠము కలవారు లేరు. అట్టి విద్వాంసులు ఎవరినో అడిగి వ్రాసుకోవలెననే పొరదలేకుండా ఈ గ్రంధ సహాయముతో పాఠము చేసుకోవచ్చును. ఇంత మాత్రం మూలాధారం వుంటే ఈనాటి మనకున్న వినికిడి సదుపాయాలను బట్టి ఎంతైన పాడుకోవచ్చును.

దూర దృష్టి గలిగిన శ్రీయుతులు మండాళ జగన్నాధరావు గారు సేకరించిన ప్రతిపచనా స్వరాంకములతో పదిల పరచి ఈనాడు ఈ గ్రంథమును వెలయించి లోకోపకారం చేస్తున్నారనటం అతిశయోక్తి కాదు. వేంకటేశ్వరునికి ఇదియొక అణువు. అయినా ఇది భావి సంగీత విద్వాంసులకు మహా మేరువు కాగలదనుకుంటాను.

శ్రీ జగన్నాధ రావు గారికి ఏడు కొండల వాడు త్యాగరాజ స్వామి వారి ఏడు వందల పది కృతులు వెలయించునను. యింకా నిక్షిప్తములై యున్న వివిధ వాగ్గేయకారుల రచనలను గ్రంధ రూపమున వెలువరించుటకు ఇతోధిక శక్తి, ఆయురారోగ్య భాగ్యాలు ప్రసాదించవలెనని నా ప్రార్థనము.

ఇట్లు
నేదునూరి కృష్ణమూర్తి

Kala Prapoorna
**Dr. M. BALAMURALIKRISHNA, D. LITT,**
State Musician Govt-of Tamil Nadu,
Andhra Pradesh Govt. Asthana Gayaka Sarvabhouma
Asthana Vidwan T. T. Devasthanams,
President : Andhra Pradesh Sangeet Akadamy

3, Kanaka Srinagar
Madras-600086
Phone : 88192

# అభిప్రాయము

కళాప్రవీణ, విద్వాన్ శ్రీ మంచాళ జగన్నాధరావుగారు తన జీవితాన్ని సంగీత కళకు అంకితం చేసుకుంటూన్న మహనీయ వ్యక్తి, తన వ్యక్తిత్వం ఆయన నిర్వహించే ప్రతి కార్యములోనూ గోచరిస్తుంది. మహతి వాదనలో నారదమారుతీ శైలి విశేషాలను ఆకళింపు చేసుకొని ఆచరణలో కృతకృత్యులైనారు మన మంచాళ.

సంగీత స్రష్ట శ్రీ త్యాగ బ్రహ్మము యొక్క సంగీత రచనలు స్వర యుక్తముగా వ్రాసి ప్రచురింప బూనుట ప్రస్తుత సంగీత ప్రపంచమునకు వరప్రసాదము. అది కార్య రూపమున దాల్పించి ప్రచురించే మహదవకాశము తిరుమల తిరుపతి దేవస్థాన కార్య నిర్వాహకాధికారైన శ్రీ ప్రసాద్‌గారికి లభించడం ఆయన సుకృతవిశేషం.

పాఠాంతర భేదములు, అభిప్రాయభేదములు ఎన్నో వుంటూనే వుంటాయి. ఉంచేనే తప్ప ఏది తప్పో ఏది ఒప్పో తెలుసుకొనేందుకు అవకాశమే వుండదు. ఏదైనా ఒక పాఠాంతరమును స్వరపరచి యుంచినచో భవిష్యత్తులో ఒక స్వరూపమును తెలుసుకొనుటకు వుపకరించును. శ్రీ స్వామివారి రచనలు మాత్రకాల పద్ధతిలో స్వరపరచి వ్రాయుట, సాధ్యమైనంత వరకు తప్పులు లేకుండా అచ్చొత్తించుట ఎంతయు శ్రద్ధాశక్తులతో చెయవలసిన పని. దీనిని నెరవేర్చుటలో శ్రీ మంచాళవారితో సమముగా, కాదు ఎక్కువగానే వారి సోదరుడు శ్రీ పురుషోత్తముని అభినందిస్తున్నాను. పురుషోత్తముడు అపురూపమైన వ్యక్తి. ఒక అన్నగారికి ఇటువంటి తమ్ముడు ఉండడం పురాణాల్లో చదవడమే గాని ప్రత్యక్షంగా చూడడం అరుదు. ఇటువంటి సోదరుడు మంచాళ వారికే కాదు అందరి అన్నలకూ మార్గదర్శి. శ్రీ మంచాళవారికి సహకరిస్తున్న వారి శిష్యులు మొదలైన వారందరికీ నా ఆశీస్సులు అందజేస్తున్నాను. ప్రచురించబడిన పుస్తకములను చూచినాను. మూడుభాగములలో 892 కృతులు గలవు. చూచి గ్రహింప వీలుగా చక్కగా స్వీకరింప బడినవి. సంగీతమునకు సాహిత్యము అంత ప్రధానము కాదనే ఒక వింత సంప్రదాయాన్ని ఒక సంప్రదాయంగా కొంత మంది అనుకుంటున్న తరుణంలో సత్సంప్రదాయాన్ని

తెలిసికొనుటకు గాను శ్రీస్వామివారి కృతులు తాత్పర్యమును క్లుప్తముగా వ్రాసియుంచుట అత్యంత ప్రధానము.

ఇంకనూ మిగిలియున్న శ్రీస్వామివారి రచనలు స్వరయుక్తముగా ప్రచురించుటకు గాను వలయు సౌకర్యములన్నియూ కలుగుగాక.

శ్రీమంచాళజగన్నాధరావుగారికి, వారికుటుంబమునకు, శ్రీప్రసాద్‌గారికి దీర్ఘాయువు, ఆరోగ్యములను శ్రీత్యాగరాజస్వామి ప్రసాదించ ప్రార్థిస్తున్నాను.

ఇట్లు
బాలమురళీ కృష్ణ

# విషయసూచిక


| సంఖ్య | కీర్తన | రాగం | తాళం | పుట |
|---|---|---|---|---|
| 1. | సాధించెనే ఓ మనసా | ఆరభి | ఆది | 1 |
| 2. | ఓ రామ ఓ రామ ఓంకారధామ (ది) | ఆరభి | ఆది | 12 |
| 3. | ఇపుడైన నను దలచినారా స్వామి | ఆరభి | చాపు | 14 |
| 4. | చూతాము రారే సుదతులార | ఆరభి | రూపకం | 18 |
| 5. | నాదసుధారసంబిలను | ఆరభి | రూపకం | 21 |
| 6. | అంబనిన్ను నమ్మితి నంటే | ఆరభి | ఆది | 26 |
| 7. | పలుకవేమి పతితపావన (ది) | ఆరభి | తిశ్రక | 30 |
| 8. | నిన్నే నెరనమ్మినాను నీరజాక్ష | ఆరభి | మిశ్రచాపు | 32 |
| 9. | చాలకల్లలాడుకొన్న సౌఖ్యమేమిరా | ఆరభి | ఆది | 37 |
| 10. | సుందరి నిన్ను వర్ణింప | ఆరభి | త్రిపుట | 42 |
| 11. | నా మొరలను విని ఏమనవలెనా | ఆరభి | ఆది | 46 |
| 12. | ఓ రాజీవాక్ష ఓరజూపులు జూచేవేరా | ఆరభి | మిశ్రచాపు | 49 |
| 13. | పతికి మంగళ హారతీరే (ఉ) | ఆరభి | ఆది | 52 |
| 14. | శ్రీ ప్రియ సంగీతోపాసన సేయవే | అఠాణా | ఆది | 55 |
| 15. | ఏల నీదయరాదు పరాకు జేసేవేల | „ | ఆది | 59 |
| 16. | నారదగానలోల నతజన పరిపాల | „ | రూపకం | 63 |
| 17. | భజన సేయరాదా | „ | రూపకం | 67 |
| 18. | ముమ్మూర్తులు గుమిగూడి | „ | ఆది | 71 |
| 19. | ఇలలో ప్రణతార్తి హరుడనుచు | „ | „ | 76 |
| 20. | రారా రఘువీర వెంటరారా (ది) | „ | „ | 79 |
| 21. | అట్ట బలుకుదు విట్ట బలుకుదు | „ | „ | 81 |
| 22. | అనుపమ గుణాంబుధియని | „ | ఝంపె | 84 |
| 23. | అమ్మాధర్మ సంవర్ధని అదుకోవమ్మా | „ | ఆది | 87 |
| 24 | ఏ పాపము చేసితిరా | „ | త్రిపుట | 91 |
| 25. | కట్టుజేసినావో రామబందు | „ | ఆది | 97 |
| 26. | చెడెబుద్ధి మానురా | „ | „ | 100 |
| 27. | రామనామము జన్మ రక్షక మంత్రము | „ | „ | 104 |
| 28. | మునుపే తెలియక పోయెనా | బంగాళ | „ | 107 |

| సంఖ్య | కీర్తన | రాగం | తాళం | పుట |
|---|---|---|---|---|
| 29. | గిరిరాజ సుతా తనయ సదయ | బంగాళ | ఆది | 110 |
| 30 | సాక్షి లేదనుచు సాధింపకే సత్యసంధ | బంగాళ | ,, | 113 |
| 31. | వినవే ఓమనసా వివరంబుగనే | వివర్ధని | రూపకం | 116 |
| 32. | క్షీరసాగర శయన నను | దేవగాంధ | ఆది | 119 |
| 33. | తులశమ్మ మాయింట నెలకొనవమ్మ | ,, | ,, | 127 |
| 34. | ఎవరు మనకు సమానమిలలో (నౌ) | ,, | ,, | 131 |
| 35. | శ్రీరఘువర కరుణాకర | ,, | ,, | 136 |
| 36. | తనలోనే ధ్యానించి తన్మయమే (ది) | ,, | ,, | 139 |
| 37. | నామొరాలకింప వేమి శ్రీరామా | ,, | రూపకం | 141 |
| 38. | పాలయ శ్రీరఘువీర (ది) | ,, | ఆది | 145 |
| 39. | మఱవకరా నవ మన్మథరూపుని (ది) | ,, | ,, | 147 |
| 40. | వినరాద నామనవి | ,, | ,, | 149 |
| 41. | సీతావరసంగీత జ్ఞానము | ,, | ,, | 153 |
| 42. | కొలువైయున్నాడే కోదండపాణి | ,, | ,, | 157 |
| 43. | కరుణాసముద్ర రామ కావలె | ,, | ,, | 161 |
| 44. | ఇంతకన్నా నందమేమి ఓరామరామ | బిలహరి | రూపకం | 165 |
| 45. | కనుగొంటిని శ్రీరాముని నేడు | ,, | ఆది | 169 |
| 46. | సరసీరుహానయన నీకటాక్షమే (ది) | ,, | చాపు | 173 |
| 47. | వాసుదేవ వరగుణ మామవ (ది) | ,, | ఆది | 175 |
| 48. | తొలిజన్మమున జేయు దుడుకు | ,, | ఝంపె | 178 |
| 49. | దొరకునా యిటువంటి సేవ | ,, | ఆది | 182 |
| 50. | నరసింహా నను బ్రోవవే శ్రీలక్ష్మి (ప్ర. క) | ,, | త్రిపుట | 190 |
| 51. | నాజీవాధార నానోము ఫలమా | ,, | ఆది | 194 |
| 52. | కోరివచ్చితినయ్యా కోదండపాణి నిన్ను | ,, | ఆది | 200 |
| 53. | నీవేగాని నన్నెవరు గాతురురా | ,, | చాపు | 202 |
| 54. | క్షేత్రపాలక క్షేమ మొసంగ | ,, | ఆది | 206 |
| 55. | దరిని తెలుసుకొంటి త్రిపురసుందరి | శుద్ధసావేరి | ఆది | 209 |
| 56. | కాలహరణమేలరా హరే సీతారామ | ,, | రూపకం | 219 |

| సంఖ్య | కీర్తన | రాగం | తాళం | పుట |
|---|---|---|---|---|
| 57. | లక్షణములుగల శ్రీరామునికి | శుద్ధసావేరి | ఆది | 222 |
| 58 | ఒరుల నాడుకొనవలసిన దేమి | ,, | ఆది | 226 |
| 59. | నీకెవరి బోధన సాకేతరామ సన్మునిస్తోమ | ,, | ఆది | 229 |
| 60. | లోకావన చతుర పాహిమాం | బేగడ | ఆది | 232 |
| 61. | తనవారి తనము లేదా | ,, | ,, | 236 |
| 62. | నాదోపాసనచే శంకర నారాయణ | ,, | ,, | 241 |
| 63. | నీవేరా కులధనము సంతతము నీవేరా | ,, | త్రిపుట | 246 |
| 64. | సామికి సరి జెప్పజాల వేల్పులరామ | ,, | రూపకం | 251 |
| 65. | నీకు దనకు ఋణ ఋణీభావము | ,, | త్రిపుట | 254 |
| 66. | నీపద పంకజములను నేనెఱనమ్మినాను | ,, | ఆది | 257 |
| 67. | సుందరి నన్నిందరిలో జూచి | ,, | రూపకం | 260 |
| 68. | భక్తుని చారిత్రము వినవే మనసా | ,, | ఆది | 264 |
| 69. | గట్టిగాను నను చెయిబట్టే దెన్నటికో | ,, | త్రిపుట | 268 |
| 70. | చంద్రశేఖరా హరా శరణాగత వత్సల | ,, | మిశ్రచాపు | 272 |
| 71. | తెలిసి రామ చింతనతో నామము | పూర్ణచంద్రిక | ఆది | 276 |
| 72. | శ్రీరామ రామ జగదాత్మ రామ | పూర్ణచంద్రిక | ఝంపె | 281 |
| 73. | పలుకవేమి నా దైవమా | పూర్ణచంద్రిక | ఆది | 283 |
| 74. | మదిలోన యోచన బుట్టలేదా | కోలాహలము | ,, | 285 |
| 75. | మరచే వాడనా రామ నిను మదన జనక | కేదారము | ,, | 288 |
| 76. | రామా నీపై తనకు ప్రేమబోదు | కేదారము | ,, | 292 |
| 77. | ఓ రమా రమణ రామ రామనే (ది) | కేదారము | ,, | 296 |
| 78. | రఘు నాయకా నీపాదయుగ | హంసధ్వని | ,, | 299 |
| 79. | శ్రీ రఘుకులమందు పుట్టి నీవు | హంసధ్వని | ,, | 303 |
| 80. | అభీష్ట వరద శ్రీ మహాగణపతే | హంసధ్వని | ,, | 307 |
| 81. | వాడాడిన మాట నేడు తప్పవలదు | జనరంజని | త్రిపుట | 310 |
| 82. | విడజాలదురా నా మనసు వినరా | జనరంజని | ఆది | 314 |
| 83. | స్మరణే సుఖం శ్రీరామనామ | జనరంజని | ,, | 318 |
| 84. | సత్తలేని దినములు వచ్చెనా | నాగానందిని | ,, | 322 |

| సంఖ్య | కీర్తన | రాగం | తాళం | పుట |
|---|---|---|---|---|
| 85. | సదామదిని తలతు గదరా | గంభీరవాణి | ఆది | 325 |
| 86. | ఎవ్వరే రామయ్యా నీసరి | గాంగేయభూషణి | ,, | 328 |
| 87. | పరమాత్ముడు వెలిగే ముచ్చట | వాగధీశ్వరి | ,, | 331 |
| 88. | ఇది సమయమురా ఇనకులతిలక | ఛాయానట | ,, | 335 |
| 89. | ప్రాణనాథ బిరాన బ్రోవవే | శూలిని | ,, | 338 |
| 90. | దయజూచుటకిది వేళరా దాశరథీ | గానవారిధి | ,, | 342 |
| 91. | జగదానందకారకా | నాట | ,, | 345 |
| 92. | నిన్నే భజన సేయువాడను | నాట | ,, | 355 |
| 93. | కనకన రుచిరా కనకవసన నిన్ను | వరాళి | ,, | 358 |
| 94. | కరుణ ఏలాగంటే ఈవిధమే | వరాళి | ,, | 367 |
| 95. | ధరను నీసరిదైవముగానరా (ది) | ,, | ,, | 370 |
| 96. | పాహిరమారమణమాంపాహి (ది) | ,, | ,, | 373 |
| 97. | పాహిపరమాత్మ సతతం మాం (ది) | ,, | ,, | 375 |
| 98. | మరకతమమవర్ణ రామ నన్ను మరవక | ,, | ,, | 377 |
| 99. | రామ శ్రీరామ పయరామ (ది) | ,, | ,, | 381 |
| 100. | వద్దయుండేదే బహుమేలు | ,, | చాపు | 383 |
| 101. | శ్రీరామ జయరామ శ్రితజన (ది) | ,, | చాపు | 386 |
| 102. | ఇందుకేమి సేతుమమ్మ (నౌ) | ,, | త్రిపుట | 389 |
| 103. | ఏటిజన్మమిది హేరామ (ది) | ,, | త్రిపుట | 391 |
| 104. | నోరేమి శ్రీరామనిన్నాడ | ,, | ఆది | 394 |
| | అనుబంధం 1 | కృతజ్ఞతలు | | 397 |
| | అనుబంధం 2 | అకారాదిపట్టిక | | 393 |
| | అనుబంధం 3 | రాగవివరణపట్టిక | | 420 |

అవతారిక :

ఇది అయ్యవారి పంచరత్న కీర్తనముల యందలిది. ఇందుగల సాహిత్యమును పరిశీలించినచో కృష్ణావతార మహిమాతిశయమును కొంత వర్ణించినట్లుగా కనబడుచున్నది. ఇచ్చట పెద్దలు చెప్పుకొనెడి ఒక వాక్యమును మనము దృష్టి యందుంచుకొని అర్థమును సమన్వయించుకొనవలయునని తోచుచున్నది. అది యేమనగా 'రాముడు చేసినట్లు జనులు చేయవలెను. కృష్ణుడు చెప్పినట్లు జనులు చేయవలెను' అనునది సారాంశము. ఆదర్శమూర్తియగు శ్రీరామచంద్రుడు సత్యవాక్య పరిపాలకుడు ఏక పత్నీవ్రతుడు. తండ్రిమాటకు ఎదురాడక అడవులకు పోయి నిర్ణీతమైన కాలమును గడిపి రాక్షస సంహారాదులను గావించి తిరిగి అయోధ్యకు వచ్చి పట్టము గట్టుకొని ప్రజా వాక్యమునకు బద్ధుడై అగ్నిసాక్షిగ తన పాతివ్రత్యమును ఋజువు చేసిన సీతమ్మను సహితము అడవులకు పంపినాడనునవి, రామావతారమునందలి ముఖ్యములగు విశేషములు. మరియాదా పురుషోత్తముడైన శ్రీరామచంద్రుడు ఆదర్శమానవుడుగా మన మధ్య సంచరించి సన్మార్గ వర్తనమునకు ఒక నిరూపణముగా ఆ చంద్రతారార్కము నిలిచినాడు. శ్రీకృష్ణపరమాత్ముడు శ్రీరామచంద్రునికి తరువాతి యుగమువాడు. రాముడు త్రేతాయుగమునందలివాడు. శ్రీకృష్ణుడు ద్వాపర యుగాంతమున వెలసినాడు. మానవుల యందలి మంచి చెడ్డల విమర్శనా జ్ఞానము పెరిగి అతీతశక్తులు ప్రదర్శించినగాని భగవంతుని యునికినే శంకించెడి వారి సంఖ్య అధికమగు చున్న రోజులవి. శ్రీకృష్ణపరమాత్ముడు తాను భగవంతుడనని యవతరించిన నాటినుండియు లోకులకు తెలియజేయుచునే యున్నాడు. జనను దుర్యోధనుని కొలువునందు అతనిని బంధించుటకు, చంపుటకు యత్నములు జరిగినవి. తనకన్న యెంతో బలవంతులగు పూత నాదులను బాలకృష్ణుడు చంపినట్లు తెలిసియు కంసునకు ఆతడు అవతరించిన భగవంతుడను విశ్వాసము కలుగలేదు. తాను సాధారణమగు మానవుడను కాననుటకు పరమాత్ముడనేకములగు అద్భుతములను అతనికి తప్ప ఇతరులకు వశముగానివి ప్రదర్శించి లోకులకు మంచిని చెప్పుటకును, తనయందు విశ్వాసమును కల్గించుటకును, యత్నించక తప్పలేదు. అట్లు చేయుటలో వేద పురాణాగమముల యందుగల తాను సృష్టించిన అనేక సూత్రములకు తానే భిన్నముగా నడచుచున్నట్లు భ్రమను కలిగించుచు ధర్మమునకు గ్లాని కలుగకుండునట్లు అధర్మమును అణచునట్లును తన యవతారమును కొనసాగించినాడు. ఈ విషయమును అయ్యవారు దృష్టియందుంచు కొనినారో యేమో, 'బోధించిన సన్మార్గ వచనములను బొంకుచేసి తాపట్టిన పట్టును' అని అనుపల్లవి యందు చెప్పుకున్నారు. సామాన్యులగు జీవులనడతలను సరిదిద్దుటకు బోధించినవే వేద పురాణాగమముల యందలి సన్మార్గవచనములు. కర్మపరతంత్రులకే యతీతుడగు పరమాత్ముడు ధర్మమును రక్షించుటకు పట్టిన పట్టును సాధించుటకు తన మార్గములను తానే ఘూర్ణకొన్నాడనుటను దృష్టియందుంచుకొని అయ్యవారు పల్లవి అనుపల్లవులను సమన్వయించు

కొని యుందురని అనఁ కొనవచ్చును. ద్రష్టయగు ఆ మహానుభావుడు తక్కఁ యిట్లని ఊహించుట యెవరికి సాధ్యము !

ఇంకొక చిత్ర మేమనగా సాధారణముగా నుండెడి కీర్తనయందు పల్లవి, అనుపల్లవి, చరణములను విభాగము లుండును. ఆరభిరాగము నందలి యీ పంచరత్న కృతియందు పల్లవి అనుపల్లవులు వేరుగా నుండి వర్ణమునందు వలె ఉప పల్లవి వంటిదొకటి కనబడుచున్నది. చరణాంత్యమునందు ఉప పల్లవినే యెత్తుకొనుట జరుగుచున్నది. ఆఖరి చరణమునందు మాత్రము పల్లవికి సమన్వయము కనబడుచున్నది ఇదియునొక విచిత్రమగు ప్రక్రియ యనియే చెప్పకొన వలసి యున్నది.

పరమాత్ముడగు శ్రీకృష్ణదేవుడు ఆయాసమయములకు, సందర్భములకు తగురీతిని మాట లాడు చున్నాడు. అష్టమ గర్భమందు పుట్టి కంసుని సంహారింతునను వాక్యమును అశరీరవాణిచే దేవకీ వసుదేవులకు కల్యాణమైన వెంటనే వినిపింప జేసినాడు. అది విన్న కంసుడు ఆ పుణ్య దంపతులను చెరయందుంచి వారికి పుట్టిన ఏడుగురు సంతానమును వారికనుల ముందే సంహరించి దుఃఖమును కలిగించినాడు. తానవతరించనున్న పుణ్యదంపతులకు యిట్టికష్టములు కలిగించుట న్యాయమా యనగా, అదివారి కర్మఫలమని చెప్పినాడో యేమో ! పరమాత్ముడగు శ్రీకృష్ణుడు తొల్లి రంగేశుడైనాడు. స్వర్గంగకు జనకుడును యీతడే, భూమియందవతరించి సంగీత సంప్రదాయములను నిలబెట్టినవాడును యీతడే. సమయానికి తగుమాటలాడెనే, మనసా ! గోపికలకు తాను నాథుడైనట్లు నటించుచు వారి మనోరథములను తీర్చుచున్నట్లు కనబడుచు మాయ జేయుచు వారిని గేలిచేసెడి వాడును యితడే. గోప స్త్రీలకు తన దర్శనమాత్రముననే ఆనంద పారవశ్యమును కలిగించుచు తాను పరమాత్ముడనను విషయమును వారికి తెలియునట్లు సంచరించుచు వారిచే మ్రొక్కులను గైకొనుచూ తిరిగి యశోదబిడ్డడని గోపికలు తనను ముద్దిడుకొనునట్లు చేయుచున్నవాడును యితడే. ఈతడు పరమ భక్త వత్సలుడు సుగుణాపారావారుడు. తాను దేవకీ గర్భమునుండి యవతరించిన క్షణమునందే యనఘుడగు పరమాత్ముడని తెలియ జేసినవాడు. ఇతడే యీ కలిబాధలను తీర్చెడివాడని నమ్మి నేను అనునిత్యము నా హృదయ కమలమునందు దర్శించుకొనుచుంటినిసుమా ! ఈ హరి రామచంద్రుడై రఘుకులమునందు పుట్టి సత్యవాక్పరి పాలకుడై యుండియు, ఇతరులకు సంతోషము కలుగునట్లు మృదుభాషుడైనవాడు. శేషశయనుడగు యీ హరి వరనారీ సోదరుడు. గరుడ వాహనుడగు నీతడు జననమరణములు లేనివాడై రాజరాజగు చంద్రధరునిచే నుతింపబడువాడు. అవాఙ్మానస గోచరుడు. శ్రీరాముడైన సరసీరుహ నేత్రుడు అని వేడుకొనుచున్న నన్నుజూచి సమయమునకి తగుమాట లాడెనే ఈతడు కలియుగమునందలి వారికి కొంగు బంగారమై వెలసిన శ్రీ వేంకటేశ్వరుడు. స్వప్రకాశుడు.

సర్వోన్నతుడు. సజ్జనుల మానసములే నివాసములుగాగలవాడు. కనకపటలమును గట్టి మకుట కుండల కేయూరాదులగు ఆభరణములను ధరించినవాడు. ఇతడే హరి. త్యాగరాజగు సాంబశివునిచే నుతింప బడెడివాడు. మానవేంద్రుడగు రామచంద్రుడు నా గేయములచే ఈతనిని నుతించుచున్నను 'సమయానికి తగుమాటలాడెనే' సద్భక్తుల నడత లిట్లని చెప్పుచూ, అమరికగా నా పూజలను గైకొనుచూ, విముఖులగు వారితో చేరవద్దని చెప్పుచూ, వెతగల్గిన తాళు కొమ్మనియూ, అలుగవద్దనియూ, చెంతరాకనే నా కెరిగించుచూ తానుపట్టిన పట్టును సాధించు కొనుచున్నాడీ పరమాత్ముడు, మనసా! అని విరాట్స్వరూపుడగు పరమాత్ముని, రామకృష్ణా ద్యవతారములను, కలియుగ దైవమగు తిరువేంకటేశ్వరుని యందు దర్శించి అయ్యవారు కీర్తించుచున్నారు.

సంగీత సంప్రదాయములను శ్రీకృష్ణపరమాత్ముడు నిలిపినాడని అయ్యవారు చెప్పుటను బట్టి నాకు జ్ఞప్తికి వచ్చిన ఇతిహాసమును యిచట పొందుపరచుచున్నాను ఒకప్పుడు తుంబుర నారదులని పిలుచుచుండిరట. ఒకనాడు వైకుంఠపతియగు శ్రీహరి సన్నిధిని నారదుడు గానము చేయుచుండగా అమ్మవారి సఖి యొకతె వడివడిగా వచ్చి స్వామివారి కర్ణమున మెల్లగా నేదియో చెప్పినదట. అది విని లక్ష్మీపతి వేగముగ లేచి, ఒక మాటైనను నారదునితో నాడక పరుగు పరుగున అమ్మవారి యంతఃపురమునకు పోయెనట నారదుడునూ విషయము తెలియక వెంబడించబోగా అభ్యంతర మందిర దౌవారికులు 'ఇప్పుడు అమ్మవారు తుంబురుని గానమును వినుచున్నారు. మీరు పోవుటకు సమయము గాదని' నారదుని నిలిపివేసినారట. నారదుడు మనమునందు కష్టపడి కొంతకాలము తరువాత తుంబురుని గొప్పదనమేమిటో తెలిసి కొందమని, యాతని నివాసమునకు పోయెనట. చప్పరమునందు వీణయు నుంచి తుంబురుడు అభ్యంతర మందిరమునకు జనినాడట ఆ యదను గైకొని నారదుడు తుంబురుని వీణను పరీక్షించి యట్టి వీణ వాయించగలవాని సంగీతమును తప్ప తన సంగీతము నెవరు విందురని యెంచుకొని వనములకు జని పదివేల యేండ్లు తపస్సు చేసినాడట. నిత్య సన్నిహితులైననూ, పరమాత్ముని కడ చనవున్న వారైననూ, వరమడుగ దలచినచో తపస్సు చేతనే ఆ దేవుని మెప్పించి తమకు కావలసినది పొందవలసి యుండును. కనుక పదివేల యేండ్లు గడచినంతనే స్వామి ప్రత్యక్షమై నారదుని వరమడుగమనగా తుంబురుని మించిన సంగీత విద్య కావలెనని యడిగెనట. అంత 'సద్గురువుల కృపాకటాక్షమునగాని వరముల వలన సంగీతమును పొందుటకు వీలవ'దని చెప్పి హరి యంతర్హితుడైనాడట. తిరిగి నారదుడు తపస్సుచేసి పదివేల యేండ్ల కొకొక్కసారి పరమాత్ముని రప్పించుకొని యభీష్టమును చెప్పుకొనుచునే యున్నాడట ఆ హరియు నారదునికి వెనుకటివలెనే సమాధానము నిచ్చుచూ అంతర్హితుడగుచున్నాడట. నాల్గవసారి, నారదుని యందుగల వాత్సల్యముచే హరి 'నారదా, నీవు కోరదగని కోరికకై నలుబదివేల యేండ్ల కాలమును

గడపితివి. సద్గురుని యాశ్రయించి ఇంత కాలము సేవించి యుండినచో నీకీ విద్య యెప్పుడో కరతలామలకమై యుండి యుండవలసినది. జరిగినది జరిగిపోయినది. నేను ద్వాపరమున కృష్ణావతారుడనై భూమిపై యవతరింప బోవుచున్నాను. నీకు సంగీత మర్మములను సంప్రదాయమును వివరించి నీ యభీష్టమును నెరవేర్చెదను' అని చెప్పి తిరోహితుడైనాడట. అట్లే ద్వాపరమున నారదుడు కంస సంహారాదులు జరిపి కృష్ణపరమాత్ముడు మధురానగరము నందుండునప్పుడు అతని కడకు వచ్చి తన వృత్తాంతమును జ్ఞాపకము చేయగా మంచిదని నాలుగు సంవత్సరముల కాలము తన రాణులగు మిత్రవింద, జాంబవతి, సత్యభామ, రుక్మిణిల వద్ద సంగీతమును అభ్యసింపజేసి ఒక సంవత్సరము తానును నారదుని తీర్చిదిద్ది అతనితో ఇకనుండి 'నారద తుంబురులందురు పోయిరమ్మని' యానతిచ్చెనట ఈ కథ యింకనూ అనేకము లగు అద్భుత విషయములతో కళాపూర్ణోదయమను కావ్యమునందు వర్ణించబడియున్నది. ఈ యితిహాసము అయ్యవారు మనసు నందుంచుకొని కృష్ణపరమాత్మను సంగీత సంప్రదాయకుడని అనినారోయేమో.

కళాపూర్ణోదయము అయ్యవారికి కొన్ని శతాబ్దముల ముందు రచింపబడిన అత్యద్భుతమగు కావ్యము.

మరియొక చరణమునందు దేవకి గర్భమున యవతరించినప్పుడే తాను పరమాత్ముడనని తెలియ జేయుటకు హారకిరీటకుండల కేయూర పీతాంబరాది అలంకారములతో శ్రీహరిగానే వారికి దర్శన మీయగా వారు 'స్వామీ ! నీవు మాకు పసిబిడ్డనిగా కనబడనిచో మాకానందము కలుగదు గదా !' అనగా వారికి తదనంతరపు కార్యములను ఉపదేశించి తాను బాలకుడైనాడని భాగవతమునందలి గాథను దృష్టియందుంచుకొని 'అజన్మమునఘుడ'ని అయ్యవారు చెప్పుకొన్నట్లు తోచుచున్నది.

తనకు కర్మ పరిపక్వమగు వరకూ స్వామిదర్శన మీయరని తెలిసిన అయ్యవారు ఆయానసమయములయందు తన్ను సన్మార్గమునందు నడచునట్లు బోధించుచున్న అపరాత్పరుని గురించి "నాకు బోధించిన సన్మార్గవచనములన్నియు బొంకు చేసి తాను పట్టిన పట్టును సాధించుకొనుచున్నాడే, మనసా ! ఎప్పటికప్పుడు సమయానుకూలమగు మాటలనాడెడి వాడగు నీతడు నన్నునూ తొల్లిటి సద్భక్తులవలె పరీక్షలకు గురిజేసి ఆనందించుచున్నాడు సుమా !" అనియు ఈ కీర్తన అంతర్యము కావచ్చును.

అయ్యవారి పంచరత్న కీర్తనలన్నియు పల్లవితో ఆరంభించి, చరణము లొక్కొక్కటి పాడి పిదప పల్లవి యెత్తుకొనునట్లుగా చెప్పబడి యున్ననూ, యీ ఆరభిరాగ కీర్తనలో

'సమయానికి తగు మాటలాడి' అను ఉప పల్లవి నొకటి యేర్పరచి చరణము పాడిన పిదప యీ ఉప పల్లవి పాడునట్లుగా అయ్యవారు రచించిరి. చరణము తరువాత పల్లవి యెత్తి పాడినచో చరణముదందలి అర్థభావమునకు, పల్లవికి అన్వయముకుదరదు ; అను భావముతో యీ విధముగా పాడు పద్ధతి నవలంబించుట జరిగినదో యేమో !

కొందరు విద్వాంసులు చరణము పాడిన పిదప పల్లవినే పాడవలెనని అదియే శాస్త్ర సమ్మతము, సంప్రదాయము అని వాదించుచుండిరి కాని అయ్యవారి రచనా చమత్కృతికి తార్కాణములైన, అను పల్లవితో ఎత్తుగడయున్న అఠాణారాగ కీర్తన 'బాలకనకమయచేల', విలంబకాలమున పల్లవి, మిశ్రములతో చరణములు ఉండియున్న కొన్ని యితర కీర్తనలు చూచినచో ఇదియునూ ఒక రచనా విశేషముగా భావించవచ్చును. ఏది యెట్లున్ననూ చరణాంత్యమున పల్లవికి మారుగా ఉప పల్లవిని పాడుటవలననే సమన్వయము కుదురుచున్నది గనుక, పై వాదము నిరర్థకము.

## రాగ లక్షణము :

ఆరభి ప్రాచీనము. ఘనరాగ పూర్వపంచకమునందొకటిగా దీనిని పూర్వాచార్యులు చెప్పియున్నారు. ఇది ౨౯ వ మేళమగు శంకరాభరణజన్యము.

ఆరోహణ : స రి మ ప ద స

అవరోహణ : స ని ద ప మ గ రి స

గంభీరప్రకృతిగల యీ రాగమునందు చిట్ట తానములు, కీర్తనములు, మొదలైన వెన్నియో పూర్వాచార్యులు చెప్పియున్నారు. దీనిని 'స ద ప మ గ రి స' అను అవరోహణముతో కొందరు పాడుచున్నారు. కాని అల్పముగా నిషాద గాంధారములను పలికించుటయే సంప్రదాయముగా వచ్చుచున్నది. వైణికులు ఒడుపుగా షడ్జమమునకు అంటియుండునట్లు నిషాదమును, మధ్యమమునకు అంటియుండునట్లు అంతర గాంధారమును పలికించుచుందురు. ఇట్లే యీ రెండు స్వరములను ఉపయోగించవలెనని పూర్వాచార్యుల మతము.

### ఆరభి - ఆది

ప. సాధించెనే ఓ మనసా ! ॥సా॥

అ ప. బోధించిన సన్మార్గవచనముల బొంకు జేసి తాబట్టిన పట్టు ! ॥సా॥

ఉ. ప. సామయానికి తగుమాటలాడెనే

చ. దేవకీవసుదేవుల నేగించినటు ! ॥స॥

2. రంగేశుడు సద్గంగాజనకుడు, సంగీత సంప్రదాయకుడు ! ॥స॥

3. గోపీజన మనోరథ మొసంగ లేకనే, గేలియు చేసేవాడు ! ॥స॥

4. వనితల సదా సౌఖ్యకేయుచును మ్రొక్కజేసే పరమాత్ముడదియు గాక
యశోద తనయుడంచు ముదంబునను ముద్దుబెట్ట నవ్వుచుండు హరి ! ॥సమ॥

5. పరమ భక్త వత్సలుండు, సుగుణ పారావారుండాజన్మ మ,
నఘుడీ కలిబాధల దీర్చువాడనుచునే హృదంబుజమున జూచుచుండ ! ॥సమ॥

6. హరే ! రామ చంద్ర రఘుకులేశ మృదు సుభాష
శేష శయన పరనారీ సోద రాజ విరాజ తురగ రాజ
రాజనుత నిరామయాపఘన సరసీ రుహ దళాక్ష
యనుచు వేడుకొన్నను తాబ్రోవకను ! ॥సమ॥

7. శ్రీ వెంకటేశ సుప్రకాశ సర్వోన్నత సజ్జన మానస
నికేతన కనకాంబరధర లసన్మకుట కుండల విరాజిత
హరే యనుచు నే పొగడగా త్యాగరాజ గేయుడు
మానవేంద్రుడయిన రామచంద్రుడు ! ॥సమ॥

8. సమయానికి తగుమాట లాడెనె సద్భక్తులనడత లిట్లనెనే
అమరికగా నాపూజకొనెనే అలుగ వద్దననే
విముఖులతో జేరబోకు మనెనే, వెతగల్గిన తాళుకొమ్మనెనే
దమశమాది సుఖదాయకుడగు శ్రీ త్యాగరాజ నుతుడు చెంతరాకనే ! ॥సా॥

ప. పా - - మ ప మ గ రి స రి స ధ రి | సా - - - - స ధ |
సా - - - - - - - ధిం - - - - - చె | నే - - - - - ఓ - |

రి స మ గ రి స రి మ ||
- - మ - న - స - ||

2. పా - - మా ప మ మ గ రి సా రి స స ధ రి | సా - - - - - స ధ |
సా - - - - - - - - ధిం - - - - చె | నే - - - - - ఓ - |

రి స మ గ రి స రి మ ||
- - మ - న - స - ||

3 పా - - మా ప మ మ గ రి సా రి స స ధ రి | సా - - - - - ద ద |
సా - - - - - - - - ధిం - - - - చె | నే - - - - - ఓ - |

పా మ ప మ గ రి మ ||
- మ - న - స - ||

4. పా - - మా ప మ మ గ రి సా రి స స ధ రి | సా - - - - - స స |
సా - - - - - - - - ధిం - - - - చె | నే - - - - - ఓ - |

రి రి మ గ రి స రి మ ||
- - మ - న - స - ||

5 పా - - మా ప మ మ గ రి సా రి స స ధ రి | సా - - - - - ద ద |
సా - - - - - - - - ధిం - - - - చె | నే - - - - - ఓ - |

ప మ ప ద ద స ద స రి ||
- - మ - న - స - - ||

6. స సా స ద ప మ ప ద ప మా - గ రి సా రి స స ద సా |
సా - - - - - - - - - - - - - ధిం - - - - చె - నే |

- - - - - - స ని ధా | సా - - - - - - - ||
- - - - - - - - - | - - - - - - - - ||

అ. ప. ద ద పా మ ప మ గ రీ రీ స రి సా | మ గ రీ ద ద ప మ | పా దా సా రీ ||
బో - - ధిం - - - చి న స - - | న్మా - - ర్గ - వ - | చ న ము లు ||

స రి మ గ రీ స రి సా సా ద ద పా | మ ప మ గ రీ రీ |
బోం - - - కు తే - - సి తా - - | ప - - - ట్టి న |

మ ప దా ప ప మ ప ద రి ||
ప - - - - ట్టు - - - || ||సా||

ఉ. ప. పా పా పా - - పా పా మ రి మా | పా దా ని ద పా పా |
స మ యా - - ని కి త - గు | - మా - - - ట |

మ ప మ గ రి స రి మ ||
లా - - - డె - నే - ||

2. పా ద స పా దా పా పా మ ప ద రి | స ని ద ద పా పా |
స మ - యా - ని కి త - గు - | - - మా - - ట |

మ ప మ గ రి స రి మ ||
లా - - - డె - నే - ||

చ. పా - - - - మ ప మ గ రి రి మ గ రి రి | స సా స ని ధ ధా |
దే - - - - వ - కి - - - వ - సు - | దే - వు - లి వే |

ధ ధ ధ సా స రి మ ||
గిం - - - చి న టు || ||సమ||

2. పా పా మ గ రీ రీ మ గ రి రి స స | ధా - ధా స సా |
రం గే శు డు స ద్గం గా - జ న కు డు | సం - గీ త నం |

- రి రీ - స రి మ ||
- ప్ర దా - య కు డు || ||సమ||

3. దా దా ప ద ప పా ద ప మ మ మ ప మ । గ రి రీ రి స రి మ ।
గో పి జ న ము నో ర ద ము సం - గ లే । - క నే గే - లి యు ।

పా పా పా రి మ ॥
చే సే వా - డు ॥ ॥సమ ।

4. ద ప మ స ద సా ద ద ప పా మ గ రి రి । - స సా సా ద ద ।
వ ని త ల స దా నా - క్క జే యు చు చు ౦్రము । - క్క జే సే వ ర ।

పా మ గ రి రి సా ॥
మా త్మ్మ డ ది యు గా ॥

సా స దా ప మ ప ద సా స ద రీ రి । స స దా స పా ద ।
క య శో ద త న యు డం చు ము దం బు । న ను ము ద్దు బె ట్ట ।

మా ప మ గ రి రి మ ॥
న వ్వు చుం - డు హ రి ॥ ॥సమ॥

5. రి మ ప దా ప మా ప ద ప మ ప ద పా । పా మ గ రీ దా । దా ప మ గ రి రీ ॥
ప ర మ భ క్త వ త్స లు డు సు గు ణ పా । రా వా - రుం డా । జ న్మ ము న ఘ డీ ॥

ద ద పా స ని దా రి సా స మ గ రీ । రి సా స దా ద ప ;
క లి బా ధ ల దీ ర్చు వా డ ను చు నే । హృ దం బు జం బు న ।

ప మ మ ప మ గ రి మ ॥
జూ - - చు చుం - డ గ ॥ ॥సమ॥

6. రి పా మా ప మ గ రీ మ గ రి రీ రి । స రి స సా స పా ।
హా రే రా మ చం - ద్రా ర ఘు కు లే శ । మృ దు సు భా ష శే ।

ప మ గ రి ద ద పా ॥
ష శ య న ప ర వా ॥

ద ద పా ద సా స ద రి రి స రి మ గ | రి రి పా మ గ రి ద |
రి - నో ద రా జ వి రా జ తు ర గ రా | - జ రా జ ను త ని |

సా స దా రి రి స ||
రా మ యా వ ఘ న ||

మ గ రి స రి ని సా స ద ద ప పా ప | మ గ రి రి రి సా |
స ర సి రు హ ద ళా తు య ను చు వే డు | కొ - న్న న న్న కా |

పా మ గ రి స రి మ ||
బ్రో వ - క - నే - ||                                                  ||సమ||

7. పా ద ద ప పా ప మ గ రి రి రి ప మ | పా రి స రి రి ధ | సా స స ధ రి రి ||
శ్రీ వేం - క టే శ స్వ - ప్ర కా శ స - | ర్వో న్న త స జ్జ న | మా న స ని కే త ||

రి స రి మ గ రి రి మ ప ద పా ప స స ద | - రి రి స దా మ గ |
న క న కాం - బ ర ధ ర ల స న్మ కు ట కుం | - డ ల వి రా జి త |

రి రి స రి ని సా ||
హా రే య ను చు నే ||

ద ద ప పా మ గ రి రి రి సా స స స | - ధ రి స మ గ రి |
పొ గ డ గా త్యా - గ రా జ గే యు డు మా | - న వేం ద్రు డై - న |

పా - ప మ గ రి మ ||
రా - మ చం - ద్రు డు ||                                                  ||స||

8. ద ద పా మ ప మ గ రి రి స రి సా | స ని ధా ధా రి స | రి - - సా - - ||
స - - ద్భ - - - క్తు ల న - డ | త - లి ట్ల నే - | నే - - - - - ||

- - రి మా ప దా స ని దా ద ద పా | మ ప మ ప దా దా పా ద ప |
- - అ మ రి క గా - - న - - | పూ - - - - జ గై - - |

మ గ రి రి స రి ||
- - కొ నె - నే ||

- - స ధ సా రి - రి ప రి ప మ గ రి | రి - - - - - - | సా - - - - - - - ||
- - అ లు వ వ - - - ద్ద - నె - - | నే - - - - - - - | - - - - - - - - ||

ద ద పా మ ప మ గ రి స రి - - రి మ | పా మ ప దా మ ప | దా సా - - - - ||
వి - ము ఖు - ల - తో - - - - - చే - | ర లో - - క - | నె నే - - - - ||

- - స ధ సా - - రి రి స రి ప మ గ | రి రి రి రి స రి | సా - - - - - - - ||
- - వె త క - - ల్గి న శా - - - - - | శు కో - మ్మ - నె | నే - - - - - - ||

ద ద పా మ ప మ గ రి రి రి మ పా | మ ప దా మ ప దా | సా రీ రీ - - ||
ద మ శ - మా - - - ది సు - ఖ | దా - - య - కు | డ గు శ్రీ - - ||

రీ మ గ రీ స రీ సా సా ద ద పా | పా మ ప మ గ రి | మ ప దా మ ప ద రీ ||
త్యా - - గ రా - - జ ను - తు | తు చెం - - - త | రా - - క - నే - ||
||సా||

**అవతారిక :**

ఈ కీర్తనమునందు మధురభక్తి భావముతో ఓంకారధాముడగు శ్రీరామచంద్రుని ప్రార్థించుచు "నీకరుణరాని నా మేను అందమా నవ్వుటకా ? నన్నేచుటయందు నీకేమేని యానందముగలదా ? ఈ జన్మమునకు నీ దయరాకున్న నాకేమి కలదు ? ధరలోన రక్షించువారు నీకన్ననెవరు ? నా ఆత్మానందమునకైన సేవియు నిన్ను కోరలేదు. పరమాత్ముడవైన నీదయ మాత్రమే చాలు." అని త్యాగరాజస్వామి శ్రీరామ చంద్రుని వేడుకొనుచున్నారు. ఇది దివ్యనామ సంకీర్తనములయందలి ఒక రచన.

ఆరభి - ఆది

ప  ఓ రామా ఓ రామా ఓంకార ధామ - ఓ రామ ఓ రామ ఒనరింతు ప్రేమ ! ॥ఓ॥

చ. నా మేలు నందలు నవ్వుటకాయా
ఏమని తాళుదు నిక దేవరాయా ! ॥ఓ॥

2. నన్నేచినందుకు నయమేమి గలిగె
నిన్నే నెరనమ్మితి నీవే వాసిలిగె ! ॥ఓ॥

3. నీకే తగియున్నాను నిజము నామాట
సాకేత రామా రక్షణ సేయీ పూట ! ॥ఓ॥

4. ధరలోన రక్షకులు లేరు దేవ
మఱచితె వెఱచితె మాకేమి దోవ ! ॥ఓ॥

5. ఈ జన్మమెందుకు ఎవరు తనకేలా
రాజీవనేత్ర దయరానిది మేలా ! ॥ఓ॥

6 హృదయము చలువైతే ముదము నీ పాలు
సుదయాళుడవైతే సుఖము నీ వేలు ! ॥ఓ॥

7. ఆత్మకై యొకటైన ఆశించలేదు పర
మాత్మ నీకని బల్క మనసేలరాదు ! ॥ఓ॥

8. నీరైన పాలైన నీకే యనుకొంటి !
తీరైన చక్కనిదేవ కనుగొంటి ! ॥ఓ॥

9. నీకాశించితి గాని నిమిషమునూన
ఏకమై నన్నేలు కోకుంటె యాన ! ॥ఓ॥

10. నీ కంటె దొరకునా నిరుపమగాత్ర
రాకేల శ్రీత్యాగరాజుని మిత్ర ! ॥ఓ॥

ప. రీ - దా - ప పా మ పా - ప । ద స ని దా - ప । ద ప మ గ రీ ॥
శ్రీ - రా - మ శ్రీ - రా - ము । ఓం - - కా - ర । ధా - - - మ ॥

రి సా రీ - రి రి మ గ రీ - రి । రి సా రీ - మ । స రి సా ॥
శ్రీ - రా - మ శ్రీ - - రా - మ । ఒ న రిం - తు । ప్రే - మ ॥

చ. రీ - దా - ప పా మ పా - ప । ద స ని దా - ప । ద ప మ గ రి రి ॥
నీ - శరం - ఔ దొ ర కు - న । ని రు - ప - మ । గా - - - త్రా ప ॥

రి సా రీ - రీ రి మ గ రీ - రి । రి సా రీ - మ । స రి సా ॥
రా - కే - ల (శ్రీ) - క్యా - - గ । రా - జు - ని । మి - త్ర ॥

రీ - దా - ప పా - మ పా । పా - - । - - - - ॥
శ్రీ - రా - మ శ్రీ - - రా । మ - - । - - - - ॥

అవతారిక :

ఈ కీర్తనమునందు "ఓ శ్రీరామచంద్రా! ఇకనైనను నన్ను తలచి మీ దయకు పాత్రుడని యనుకొనుచున్నారా! మీరు మా తల్లియగు జానకమ్మతో నన్ను గురించి చెప్పినదెల్ల విని యానందించితిని నీదయ సర్వోన్నతము. దానిని పొందుటకు నేను ఆరాటము చెందితిని. నేటికి నాపై కృపగలిగి దర్శనమిచ్చి చల్లని పలుకులతో నా యుల్లమునందలి వేదనను తొలగించితిరి. ఓ రామచంద్రా! భూమియందు తిరిగి తిరిగి జన్మములను ఎత్తజాలను. తామసించక నన్ను దయజూడుమయ్యా!" అని త్యాగరాజస్వామి శ్రీరామచంద్రుని సాక్షాత్కారమును సీతమ్మతో ఆ స్వామి తనపైన దయతో పలికిన పలుకులను విని ధన్యుడై స్వామిని కీర్తించుచున్నారు.

## ఆరభి - చాపు

ప. ఇపుడైనను దలచినారా స్వామి! ॥ఇ॥

అ. ప. కృపకు పాత్రుడనని కీర్తించినారా! ॥ఇ॥

చ. దయచేసి నా మాటలెల్ల నా
తల్లితో బలికిన కొల్ల
నయముగ వింటి నీవల్ల నేడు
నామనసున నెంతో చల్లనాయె ॥ఇ॥

2. ఉన్నతదయ కానకొంటి నేను
జన్మములకు బాలై యుంటి
కన్నులార మిము గంటినేడు
కర్ణామృతపు మాటవింటి స్వామి! ॥ఇ॥

3. పలురూపములు తాను బూని నన్ను
బాధించి వేడ్కజూచిన
పలుమారు నన్ను నేచిన పుణ్య
పాపము హరిచెంతగాని యేమందు! ॥ఇ॥

4. భూమిని బుట్టగ లేను భూయో
భూయో హరిని నమ్మినాను
తామసమును దాళలేను వర
త్యాగరాజాప్తుడు మదిలోను! ॥ఇ॥

ప. - - రి ప | మా - గ రీ || సా ప ని ధ | రి స రీ ||
- - ఇ పు | దై - - న || న ను - - | ద ల చి ||

మ గ రీ | పా - మ పా || ప ద సీ ని ద ప | ద ప మ గ రీ ||
నా - - | రా - - - || స్వా - - - - - | - - - - మి ||

2. పా రి ప | మా - గ రీ || పా ప ని ధ | రి స రీ ||
- ఇ పు | దై - - న || న ను - - | ద ల చి ||

మ గ రి స రి మ | ప ద సీ ని దా || ప ద సీ ని ద ప | ద ప మ గ రీ ||
నా - - - - - | రా - - - - || స్వా - - - - - | - - - - మి ||

3. పా రి ప | మా - గ రీ || పా ప ని ధ | రి స రీ ||
- ఇ పు | దై - - న || న ను - - | ద ల చి ||

మ గ రి స రి మ | ప ద సీ ని దా || సీ రీ మ గ రీ | సీ ని ద ప మ గ రీ ||
నా - - - - - | రా - - - - || స్వా - - - - | - - - - - మి - - ||

పా రి ప | మా - గ రీ || పా ప ని ధ | రి స రీ || మ గ రీ రి మ | పా - - ||
- ఇ పు | దై - - న || న ను - - | ద ల చి || నా - - - - | రా - - ||ఇ||

అ. ప. - - స ని | దా పా || ద ప మ గ రి మ | ప ద సా ||
- - కృ ప | కు పా || త్రు - డ - - - | న - ని ||

రీ స రి | మ గ రీ సా || సీ ని ద ద | ద ప మ గ రి స ||
- కీ - | తిం - - చి || నా - - - | రా - - - - - ||

2 రి మ ప ద స ని | ద రి స ని ద ద ప ప | మ గ రి ప మ గ |
- - - - కృ ప | కు - - - పా - - - || త్రు - డ - - - |

రి స రి మ ప దా ప ||
న - - - ని - - ||

దా స రి | మ గ రి సా || స ని ద ద | ద ప మ గ రి స || సా
- కి - | రిం - - చి || నా - - - | రా - - - - - - || - ||ఆ||

చ. - - రి రి | రి రి || స రి మ గ రి | సా సా ||
- - భూ - | మి ని || బు - - - - | ట్ట గ ||

సా స | స ని ధా రి స || రి మ పా ద ప మ గ | రి స రి ||
- లే | - - - ను - || భూ - - - - - - - | యో - - ||

రి మ గ | రి రి ప మ || పా ప ద | స ని ద పా ||
- భూ - | యో హ రి - || వి న - | మ్మి - - నా ||

పా రి మ | ప ద ద ప || మ గ రి మ | ప ద సా ||
ను తా - | మ స ము - || తా - శ - | లే - ను ||

ప స స ని | దా పా || ద ప మ గ రి మ | ప ద సా ||
వ ర త్యా - | గ రా || జా - - - - - | పు - డు ||

రి స రి | మ గ రి సా || స ని ద ద | ద ప మ గ రి స ||
- మ - | ది - - - || లో - - - | ను - - - - - ||

2. రి మ ప ద స రి | ద రి స ని ద ద ప ప || మ గ రి ప మ గ |
- - - - త్యా - | గ - - - రా - - - || జా - - - - - - |

రి స రి మ ప దా ప ||
పు - - - డు - - ||

2) 

దా స రి | మ గ రి సా || స ని ద ద | ద ప మ గ రి స ||
- మ - | ది - - - || లో - - - | ను - - - - - - ||

సా రి ప | మా - గ రి || సా స ని ద | రి స రి ||
- ఇ పు | డై - - న || న ను - - | ద ల చి ||

మ గ రి | పా - మ పా ||
నా - - | రా - - - ||

**అవతారిక :**

ఈ కీర్తనము నందు శ్రీరంగ శాయియైన పరమాత్ముని కొనియాడుచూ ఆయన చేసుకొన్న అలంకారములను వర్ణించుచూ ఆ రంగపతిని కన్నులార దర్శించి ఆనందింతుము రండని గోపికా భావముతో అయ్యవారు చెప్పుకొనుచున్నారు.

### ఆరభి - రూపకం

ప. చూతాము రారే సుదతులార రంగపతిని ! ॥చూ॥

అ. ప. సీతాపతి పూజ్యుడట శృంగారాకారుడట ! ॥చూ॥

చ. పరిగంచు శాలువట చేగట్ల పోగులట
పరువంపు ప్రాయమట పరమాత్ముడట రంగని ! ॥చూ॥

2. ముఖనిర్జిత చంద్రుడట ముద్దుమాట లాడునట
సుఖ మొసంగి బ్రోచునట సుందరాంగుడట రంగని ! ॥చూ॥

3. ఆగమ సంచారుడట అఖిల జగత్పావనుడట
త్యాగరాజ సన్నుతుడట పరమాత్ముడట రంగని ! ॥చూ॥

ప. 1. - ప | పా - ప || మ ప ద ప | ప మ మా గ రీ ||
- చూ | తా - ము || రా - - - | - - - - - ||

రి ప మా | మ గ రి రి స || రీ | మ ప ప ప ||
సు - ద | తు - లా - ర || రం | గ ప తి ని ||

2. - ప | ప ద స ని ద ప || మ ప ద ప | ప మ మా గ రీ ||
- చూ | తా - - - ము - || రా - - - | - - - - రే ||

ద ప | ద ప మ గ రి స || రీ | మ ప ప ప ||
సు ద | తు - లా - - ర || రం | గ ప తి ని ||

3. - రి మ | ప ద స ని ద ప || మ ప ద ప | ప మ మా గ రీ ||
- చూ - | తా - - - ము - || రా - - - | - - - - రే ||

స ని ధా | మ గ రీ ద ద పా || స ని దా | రి రి స ని ద ప మ గ ||
సు - ద | తు - లా - - ర || రం - - | గ - ప - తి - ని - ||

4. రి మ ప ద | స రి మ గ రీ స స || ద రి స ని | ద ప మ గ రీ ||
- - చూ - | తా - - - - - ము - || రా - - - | - - - - రే ||

స ని ధా | మ గ రీ ద ద పా || స ని దా | రి రి స ని ద ప మ గ || రి మ
సు - ద | తు - లా - - ర || రం - - | గ - ప - తి - ని - || - - ||చూ||

అ. ప. - ద | పా ప ప || ద ప ప మ | ద ద సా ||
- సీ | తా ప తి || పూ - - - | జ్యు డ ట ||

2. - ద | పా ప ప || ద ప మ గ | రి మ ప ద సా ||
- సీ | తా ప తి || పూ - - - | జ్యు - డ - ట ||

1. రీ । మ గ రీ స ని దా ॥ పా । ద ప మ గ రి స రి మ ॥
శృం । గా - - రా - - ॥ కా । రు - డ - ట - - - ॥

2. రీ । మ గ రీ స ని దా ॥ మ ప ద స । ద ప మ గ రి స రి మ ॥ ప
శృం । గా - - రా - - ॥ కా - - - । రు - డ - ట - - - ॥ - ॥చూ॥

చ. - ప । ప ప పా ॥ మ ప ద స । ద ప మ గ రీ ॥
- ఆ । గ మ సం ॥ చా - - - । రు - డ - ట ॥

ద ప । ప మ గ రీ స ॥ రి మ ప ద । స ని దా ద ప ॥
అ ఖి । ల జ - గ - ॥ త్ప్రా - - - । వ - ను డ ట ॥

- ద । దా ద ప ॥ ద ప మ గ । రి మ ప ద స స ॥
- త్యా । గ రా జ ॥ స - - - । న్ను - తు - డ ట ॥

- రి । మ గ రీ స ని దా ॥ మ ప ద స । ద ప మ గ రి స రి మ ॥
- ప । ర - మా - - త్మ ॥ డ - ట - । రం - - - గ - ని - ॥

ప ప । పా - ప ॥ మ ప ద ప । ప మ మా గ రీ ॥
- చూ । తా - ము ॥ రా - - - । - - - - రే ॥

TIRUPATI

అవతారిక :

ఈ కీర్తనమునందు నాదరూపుడైన పరమాత్ముని శ్రీరాముని యత్రా దర్శించి బ్రహ్మానందభరితుడై "వేదపురాణాగమ శాస్త్రాదులైన సమస్త వాఙ్మయ ప్రపంచమునకు నీవే మూలాధారుడవు. నీ చేతగల విల్లునకు సప్తస్వరములును చిరుగంటలు. ధురనయదేశ్యములను మూడు గొప్ప గుణములు, ఆవింటికి గల మూడు పేటల అల్లె త్రాడు. అదియే వింటినారి. అవిచ్ఛిన్నమగు కదలికయే శరము, అనగా బాణము. రసవంతములైన సంగతి సందర్భములే మంత్రములు. ఇట్టినాద సుధారసము యిలలో నరాకృతిగా కోదండరాముడవైన నీయందు కన బడుచున్నది సుమా ! అదియే ప్రణవస్వరూపము." అని అయ్యవారు శ్రీరామచంద్రునియందు దర్శించి మనస్సాక్షికి బోధించుచున్నారు.

ఇందు 'ఘననయ దేశ్యము' లను వానికి ప్రత్యామ్నాయముగా 'ధురనయదేశ్యము' లని ప్రయోగించియున్నారు. తెలియనివారు కొందరు 'దురనయదేశ్యము' లని పాడుచున్నారు' అట్లు పాడునప్పుడు విలంబ, మధ్య, దురిత కాలములను వాటియందలి 'దురను 'అర్థమగుచున్నది నయము దేశ్యము అనునవి గానమునందలి భావోద్దీపనమును సూచించెడి పదములు. ఈ రెండింటికి 'ఘనము' అనునది మూడవది. కాలప్రమాణమును సూచించునది. ఒకటి 'దుర', భావోద్దీపన మును సూచించెడి పదములు, రెండు-'నయ దేశ్య' కలిపి చెప్పుట అయ్యవారి మతము కాదు కదా ! కనుక ధుర, నయ దేశ్యములనియే పాడుకొనవలసియుండును. 'నిరతిగతి శరమురా' అని అయ్యవారు వాడిన విధమును ఊహింపగా రామబాణము తనకు నిర్దేశించిన కార్యమును ముగించు కొని తిరిగి రాముని సన్నిధికే వచ్చి చేరునను భావమును సూచింపదలచినారని తోచుచున్నది. ఇట్టి పదములతో సమస్తసంగీత శాస్త్ర విషయములను కోదండరామునికి అన్వయించుచు తన ఆరాధ్యదైవమే సంగీతస్వరూపుడు, నాదమయుడును అగు ఓంకార రూపుడని అయ్యవారు చెప్పుకొన్నారని అనుకొనవలసియున్నది.

ఆరభి - రూపకం

ప. నాదసుధారసం బిలను నరాకృతాయెరా ప్రణవ ! ॥నా॥

అ. ప. వేదపురాణాగమ శాస్త్రాదుల కాధారమౌ ! ॥నా॥

చ. స్వరములారు నొక్క గంటలు వరరాగము కోదండము
ధురనయ దేశ్యము త్రిగుణము నిరతగతి శరమురా
సరస సంగతి సందర్భము గల గిరములురా
ధర భజనే భాగ్యమురా త్యాగరాజు సేవించు ! ॥నా॥

NR44 '667
25 MR9.5
ANNAMACHARYA KALA MANDIRAM TIRUPATI. No.22.12.84. 3177

౧. సా | స నిదదప || పమపద | - పదపమగరి ||
నా | ద - సు ధా - || ర - సం - | - - బి - ల - ను ||

రి స | - స ని ధా || రి స రి | - మ ప ద ||
న రా | - కృ - ణా || యె - రా | - ప్ర ణ వ ||

2. సా | స ని ద ద ప || ప మ ప ద | స ని ద ప మ గ రి ||
నా | ద - సు ధా - || ర - సం - | - - బి - ల - ను ||

రి స | - స ని ధా || రి స రి | - మ ప ద ||
న రా | - కృ - ణా || యె - రా | - ప్ర ణ వ ||

3. స రి మ గ | రి స ని ద ప || మ ప ద రి | స ని ద ప మ గ రి ||
నా - - - | ద సు - ధా - || ర - సం - | - - బి - ల - ను ||

రి స | - స ని ధా || రి స రి | - మ ప ద ||
న రా | - కృ - ణా || యె - రా | - ప్ర ణ వ ||

4. స రి మ గ | రి స ని ద ప || మ ప ద రి | స ని ద ప మ గ రి ||
నా - - - | ద సు - ధా - || ర - సం - | - - బి - ల - ను ||

స ని ధ మ | గ రి ద ద ప స ని ద || రి స రి | - స రి మ ప ద రి ||
న - రా - | - - కృ - - ణా - - || యె - రా | - ప్ర - ణ - వ - ||

సా | స ని ద ద ప || ప మ ప ద | - ప ద ప మ గ రి ||
నా | ద - సు ధా - || ర - సం - | - - బి - ల - ను ||

రి స | - స ని ధా || రి స రి | సా - - ||
న రా | - కృ - ణా || యె - రా | - - - ||

అ.ప. స ని దా । ఠి స రీ ॥ రి రి మ గ రీ ॥ సా । స ని దా ద ప ॥
వే - - । ద పు రా ॥ ణా గ మ - శా ॥ స్త్రా । దు - ల కా - ॥

ద ప మ గ । రి మ ప ద ప ద ఠి ॥
ధా - - - । ర మౌ - - - - - - ॥

2. స ని దా । ఠి స రీ ॥ రీ । ఠి ప మ గ రీ ॥ సా । స ని దా ద ప ॥
వే - - । ద పు రా ॥ ణా । గ - మ - శా ॥ స్త్రా । దు - ల కా - ॥

ద ప మ గ । రి మ ప ద ప ద ఠి ॥
ధా - - - । ర మౌ - - - - - ॥

3. సా ఠి స ని ద । ఠి స రీ ॥ ఠి మ పా । మ గ ఠి స రీ ॥
వే - - - - । ద పు రా ॥ ణా - - । గ - మ - శా ॥

స ఠి స ని । ద ప ద ప మ గ రీ ॥ స రి మ గ । రీ మ ప ద ప ద ఠి ॥
స్త్రా - - - । దు - ల - కా - - ॥ ధా - - - । ర మౌ - - - - - - ॥

సా । స ని దా ద ప ॥ ప మ ప ద । - ప ద ప మ గ రి ॥
నా । ద - సు ధా - ॥ ర - సం - । - - బి - ల - ను ॥

రి స । - స ని ధా ॥ రి స రీ । సా - - ॥
న రా । - కృ - శా ॥ యె - రా । - - - ॥

చ. ప ప । ప పా ప ॥ ప మ పా । ద ప మ గ రి రి ॥ స రి । సా స ని ధా ॥
స్వ ర । ము లా రు ॥ నొ్క - క । గం - - - టలు ॥ వ ర । రా గ - ము ॥

స రి మ గ । రి స రి రి ॥ స ని ధా । మ గ రీ ద ద పా ॥ మ ప ద రి ।
కో - - - । దం - డ ము ॥ ధు - ర । న - య దే - - ॥ శ్య - ము - ।

స ని ద ద ప ॥
త్రి - గు ణ ము ॥

మ ప ద రి । స ని ద ప మ గ రి స ॥ రి మ । పా - - ॥
ని - ర - । త - గ - తి - శ - ॥ ర ము । రా - - ॥

2. ప ప । ప పా ప ॥ ప మ ప ద । స ని ద ప మ గ రీ ॥ స రి । సా స ని ధా ॥
స్వ ర । ము లా రు ॥ నో్న - క - । గం - - - టు - లు ॥ వ ర । రా గ - ము ॥

స రి మ గ । రి ప రి రి ॥ స ని ధా । మ గ రీ ద ద పా ॥ మ ప ద రి ।
కో - - - । దం - డ ము ॥ ధు - ర । న - య దే - - ॥ శ్య - ము - ।

స ని ద ద ప ॥
త్రి - గు ణ ము ॥

మ ప ద రి । స ని ద ప మ గ రి స ॥ రి మ । పా - - ॥
ని - ర - । త - గ - తి - శ - ॥ ర ము । రా - - ॥

స రి । రి రీ - ॥ రి స । రి ప మ గ రీ ॥ రి స । రి మ ప ద స ॥
స ర । స పం - ॥ గ తి । సం - - - ద ॥ ర్భ ము । గ ల గి ర - ॥

1. ప ద । పా - - ॥ స ని దా । రి స రీ ॥ రీ । రి మ గ రీ ॥
ము లు । రా - - ॥ ధ - ర । భ జ నే ॥ భా । గ్య ము - రా ॥

సా । స ని ద ద ప ॥ ద ప మ గ । రి మ ప ద ప ద రి ॥
త్యా । గ - రా - జు ॥ సే - - - । - విం - - చు - - ॥

2. స ని దా । రి స రీ ॥ రీ । రి ప మ గ రీ ॥
ధ - ర । భ జ నే ॥ భా । గ్య - ము - రా ॥

సా । స ని దా ద ప ॥ ద ప మ గ । రి మ ప ద ప ద రి ॥
త్యా । గ - రా - జు ॥ సే - - - । విం - - - చు - - ॥

8. సా రి స స ద | రి స రీ || రి మ పా | మ గ రి స రీ ||
ధ - - ర - | భ జ నే || భా - - | గ్య - ము - రా ||

స రి స ని | ద ప ద ప మ గ రీ || స రి మ గ | రీ మ ప ద ప ద రి ||
శ్యా - - - | గ - రా - - - జ || పే - - - | - విం - - చు - - ||

సా | స ని దా ద ప || ప మ ప ద | - ప ద ప మ గ రీ ||
వా | ద - సు ధా - || ర - సం - | - - బి - అ - ను ||

రి స | - స ని ధా || రి స రీ | సా - - ||
న రా | - కృ - తా || యో - రా | - - - ||

అవతారిక :

ఈ కీర్తనమునందు "శంబరివైరియగు మన్మథుని తండ్రికి నీవు సోదరివి. పర్వత రాజకుమారివి. దేవతలకు నీవే ఆధారమవు. రాక్షస సంహారము చేయునపుడు నీ శౌర్య మద్వితీయము. నీవు చరాచర ప్రపంచమునందు నిండియున్న సమస్త శక్తి స్వరూపిణివి. ఓ ధర్మ సంవర్ధనీ! గౌరీ! పాపములను వనములకు కుఠారివి అయిన నిన్ను నమ్మితినంటే అనుమానమా తల్లీ!" అని త్యాగరాజస్వామి అమ్మవారిని ప్రార్థించుచున్నారు. ఇదియు దివ్యనామ సంకీర్తనములలోని రచనయే.

ఆరభి - ఆది

ప. అంబ నిన్ను నమ్మితి నంటే నీ కనుమానమే మమ్మా
శంబరివైరి జనకసోదరి శరణు జొచ్చి మనసార శ్రీ జగ! ॥దంబ॥

చ. గీర్వాణ గణ్య గణాధారి యంబ శర్వాణి యఖండాకారి
పర్వతరాజ మనోజ్ఞకుమారి నిర్వాహము లేక మదినికోరి! ॥అంబ॥

2. సురవైరి కదన శౌర్యే వరుణాలయ గాంభీర్యే
స్వరజిత కోకిలరవ మాధుర్యే పరితాపము తాళకను సచర్యే! ॥అంబ॥

3. శర్మదాయకి గౌరి దుష్కర్మ కలుష వన కుఠారి
నిర్మల త్యాగరాజ హృచ్చారి ధర్మ సంవర్ధని యోంకారి! ॥అంబ॥

ప. - - - ద రి స స ని ద ద | పా - మ | మ గ రి రి స ||
- - - అం - బ ని - - న్ను | న - మ్మి | తి - - నం - ||

రి - స స స ని ధ ధ | రి స రి మ గ | రి మ ప ||
చే - అను మా - - న | మే - - మ - | - - మ్మ ||

2. మ గ రి మ ప ధ ద రి స స ని ద ద | పా - మ ప | ద రి స ని ద ప మ గ ||
జ - గ - - - దం - బ ని - న్ను - | న - మ్మి - | తి - - - నం - - - ||

రి రి స స స స ని దా | రి స రి మ గ | రి మ ప ||
చే - - అను మా - న | మే - - మ - | - - మ్మ ||

3. మ గ రి మ ప ద స రి మ గ రి రి స ని ద ప |
జ - గ - - - దం - బ - ని - - - న్ను - |

మ ప ద రి స ని ద ప | మ గ రి స రి మ ||
న - - - - - మ్మి - | తి - - - నం - ||

పా - మ గ రి రి స స ని | ధా రి - ద - - | రి - స ని ద ద ప ||
చే - - - - అను మా - | న మే - - - - | మ - - - - మ్మ - ||

మ గ రి మ ప ద
జ - గ - - - ||దంజ||

అ. ప. - - - ప మ ప ద సా | స స ని ద ప | పా - ప ||
- - - శం - బ ర వై | రి జ - న క | సో - ద ||

మ గ రి మ పా
రి - - - -

2. - - - ప మ ప ద సా | స స ని ద ప | ద ప మ గ రి రి ||
- - - శం - బ ర వై | రి జ - న క | సో - - - - ద ||

౩. మ గ రి మ పా రి మ ప ద సా | స సా స ని దా | రి స రి రి ||
రి - - - - శం - బ ర వై | రి జ - న క | సో - - ద ||

4. స ని ద ప మ గ రి మ ప ద సా | స సా స ని దా | రి స రి రి ||
రి - - - - - శం - బ ర వై | రి జ - న క | సో - - ద ||

రి ప మ గ రీ స రి మ గ రీ | స స ని ద ప | - మ పా ||
రి - - - - శ ర ణు - జొ | చ్చి మ - న సా | - ర ||

5. మ గ రి మ ప ద స రి మ గ రీ స ని ద రి |
- - - - - - - శ - ర - ణు జొ - - - |

స ని ద ప మ ప ద రి | స ని ద ప మ గ రీ ||
చ్చి - మ - - - సా - | - - ర - - - ||

స రి మ ప ద రి ద రి స రి స ని దా ద | పా - మ | - పా ద ప మ గ రి స ||
- - - - - - అం - బ - ని - - న్ను | న - మ్మి | - తి - - నం - - - ||

రీ - - సా - - | - - - - | - - - - ||
చే - - - - - | - - - - | - - - - ||

చ. - - - ప ప పా ద ప | మ గ రి ప రి | మ గ రీ - ||
- - - శ ర్మ దా య - | కి - - గౌ - | - - రి - ||

సా - స ని ద స రి స | రి ప మ గ రి స రి | మ పా - ||
దు - ష్క - ర్మ క లు ష | వ - న - కు - ఠా | - రి - ||

1. మ గ రి స రి మ ప మ ప ద సా | స ప ని ద ప | పా - ప ||
అం - బ - - - ని - ర్మ ల శ్యా | గ రా - - జ | హ్రు - చ్ఛా ||

2. మ గ రి మ పా ప మ ప ద సా | స స ని ద ప | రి స రీ ||
రి - - - - ని - ర్మ ల శ్యా | గ రా - - జ | హ్రు - - ||

3. స ని ద ప మ గ రి మ ప ద సా | స స ని ద ద | రి స రి రి ||
చ్ఛా - రి - - - ని - ర్మ ల శ్యా | గ రా - - - | హ్రు - చ్ఛా - ||

రి ప మ గ రీ స రి మ గ రీ | స స ని ద ప | - మ పా ||
రి - - - - ధ - ర్మ - సం | వ - - ర్ధ ని | - ఓం - ||

- - - ప మ ప ద సా | స స ని ద ప | ద ప మ గ రి ||
- - - ని - ర్మ ల శ్యా | గ రా - - జు | హ్రు - - - చ్ఛా ||

మ గ రి మ పా స రి మ గ రీ స ని ద రి | స ని ద ప మ ప ద రి |
రి - - - - ధ - - - ర్మ సం - - - | వ - - - ర్ధ - ని - |

స ని ద ప మ గ రి ||
- - ఓం - - - - ||

స రి మ ప ద రి ద రి స రి స ని దా ద | పా - మ | - పా ద ప మ గ రి స ||
శా - - - రి - అం - బ - ని - - న్ను | న - మ్మి | - తి - - నం - - - ||

రి - - సా - - | - - - - | - - - - ||
చే - - - - - | - - - - | - - - - ||

అవతారిక :

ఈ కీర్తనమునందు నాగరాజశయనుడగు పరమాత్మునియందు లగ్నమనస్కులై 'నీకొరకై యంగలార్చు చుంటిని. నాకు కలుగుచున్న బాధలను ఓర్చుకొనుచుంటిని. నిన్ను వలచి, తలచి ఎంతో ఆర్తితో పిలుచుకొనుచున్నారు. నీయందే మనసునిలిపి, మతము కలిపి పూజించుచున్నాను. నీపదములను బట్టి కొలుచుచుంటిని. నిన్ను కొనియాడుచు వేడుకొనుచు పాడుకొనుచుంటిని. నీ మఱుగు చేరి నిన్ను కోరియుంటిని. నీపేరును తలచి, దాని మహిమను తెలిసి, బుద్ధిని నీయందే నిలిపి యున్నాను. నీకు దక్కి మ్రొక్కి నీచేజిక్కితిని." అని అయ్యవారు మధురభక్తిభావపూరితులై '(శ్రీ)రామచంద్రుని' పలుకవేమి పతిత పావనా' యని ప్రార్థించు చున్నారు. ఇది దివ్యనామ సంకీర్తనములలోని రచన.

ఆరభి - తిశ్రఏక

ప. పలుకవేమి పతిత పావన కరుణ జిల్కవేమి సుజన జీవన ! ప॥

చ. ఓర్చిన తాప మార్చిన అంగ లార్చిన ఎంతనేర్చిన ! ॥ప॥

2. దలచిన నిన్ను గొలిచిన యెంత వలచిన బాగ పిలచిన ! ॥ప॥

3. తెలిపిన మనసు నిలిపిన పూజ సలిపిన మతము కలిపిన ! ॥ప॥

4. గాంచిన నిను భజించిన మదము వంచిన యురము నుంచిన ! ॥ప॥

5. పట్టినయెంత తిట్టిన నిన్ను జుట్టిన పదము బట్టిన ! ॥ప॥

6. ఆడిన నిన్ను పాడిన యెంత వేడిన గొనియాడిన ! ॥ప॥

7. కోరిన మఱుగు జేరిన నిన్ను దూరిన యెంత పోరిన ! ॥ప॥

8. తెలిసిన బుద్ధి గలిసిన జూచి సొలసిన పేరు దెలిసిన ! ॥ప॥

9. మ్రొక్కిన నీ చేజిక్కినయెంతో సొక్కిన నీకే దక్కిన ! ॥ప॥

10. నాగరాజ శయన వేగరా (శ్రీ) త్యాగరాజనుత ఘృణా సాగర ! ॥ప॥

ప. మ ప ద | సా స ని || ద ద ప | పా ప || మా మ గ | రి రి స ||
పలుక | వేమి - || ప తిత | పా వ || నా - - | కరుణ ||

సా ని | ధా ధ || స రి స | రి మ గ || రీ - | సా - ||
జలధ | వేమి || సుజన | జీవ - || నా - | - - || ||ప||

చ. మ ప ద | సా స ని || ద ద ప | పా ప ||
నా - గ | రా జ - || శయన | వేగ ||

మా మ గ | రి రి స || సా ని | ధా ధ ||
రా (బ్రో) - | ద్యా - గ || రా జ | ను త ||

స రి స | రి మ గ || రీ - | సా - ||
ఘృ ణ - | సా గ - || రా - | - - ||

మ ప ద | సా స ని || ద ద ప | పా ప ||
పలుక | వేమి - || ప తిత | పా వ ||

మా మ గ | రి రి స || రీ - | సా - ||
నా - - | - - - || - - | - - ||

అవతారిక :

శ్రీకీర్తనమునందు "దార సుతాదులను పోషించుకొనుటకు తిరుగరాని చోట్లెల్ల తిరిగి, అడుగరాని వారిని అడిగి యలయుట నావల్లగాదు. ధనమపహరించు పాతకులను వేడుకొన జాలను. సంచిత కర్మములను తొలగించెడి వాడవు నీవని సంతతము నిన్నే శరణు కొన్నాను. ఓ రఘునందనా ! అంతటనూ నిండియున్నవాడవు నీవేనని నాహృదయమునందు తలచుకొని నంతనే యానందము పొంగులువారు చున్నది. నీరజాక్షా ! నిన్నే నెరనమ్మి యున్నానుసుమా!" అని అయ్యవారు శ్రీరామచంద్రుని సర్వాంతర్యామిత్వమును తనచుట్టు నుండెడి సామాన్య మానవుల దుష్టబుద్ధులను తలచుకొని విచారించుచు తరుణోపాయమునకై ఆస్వామిని ప్రార్థించు చున్నారు.

## ఆరభి - మిశ్రచాపు

ప. నిన్నే నెరనమ్మినాను నీరజాక్ష నను బ్రోవుము ! ॥ని॥

అ. ప. కన్న కన్నవారిని వేడుకొన్నాను ఫలము లేదని నే ! ॥ని॥

చ. దారతనయుల ఉదర పూరణముసేయు కొరకు
దూరదేశములను సంచారముజేసి
సారమింతైన లేక వేసారి యీ సంసార పారా
వార మందు గలుగు ఫలమీదారి యని తెలిసి రామ ! ॥ని॥

2. సంచితకర్మము తొలగించి నిన్నే వేళ గరు
ణించి బ్రోచే దైవము నీవంచు యాశించి
కొంచెపు నరుల నుతియించను నావల్లనుగా
దంచును దుస్సంగతి చాలించి సంతతమురామ ! ॥ని॥

3. భూతలమున నొకరి చేతి ధనమపహరించు
ఘాతకుల పరలోక భీతియులేని
పాతకుల బట్టి యమ దూతలు గొట్టెడి వేళ
బ్రోతువని బల్కనెవరి చేత గాదని శ్రీరామ ! ॥ని॥

4. ఎందునిండి యుండే రఘునందన వేగ నామనసు
నందు దలచిన యంతానందమై తోచె
సుందర వదన యోగి బృంద వందిత పదార
విందయుగ త్యాగరాజ వందనీయ సంతతము ! ॥ని॥

8)

ప. - - సా | స ని దా పా || ద ప మ గ రీ | రి స పా - ని || 
- - ని | న్నే - - - || నె - ర - - | న - మ్మి - - ||

స ని ధా | రి స రి మ గ || రీ - | - - రి మ ||
నా - - | - - - - - || ను - | - - - - ||

2. ప ద స రి | స ని ద పా || మ ప ద రి స ని | ద ప మ గ రీ ||
- - ని - | న్నే - - - || నె - ర - - - | న - - - మ్మి ||

స రి స ని ధా | రి స రి మ గ || రీ - | - - రి స రి మ ||
నా - - - - | - - - - - || ను - | - - - - -

3. ప ద స రి | స ని దా పా || మ ప ద స రీ | స ని దా పా ||
- - ని - | న్నే - - - || నె - ర - - | న - - మ్మి ||

ద ప మ గ రీ | రి స రి మ గ || రీ - | - - స ని ధ స ||
నా - - - - | - - - - - || ను - | - - - - - - ||

4. రి మ ప ద స రి | స ని దా ద ప || మ ప ద స రీ | స రి మ గ రి స ని ద ||
- - - - ని - | న్నే - - - - || నె - ర - - | న - - - మ్మి - - - ||

ప ద స ని ద ప | మ గ రి స రి మ గ || రీ - | - - మ గ రీ ||
నా - - - - - | - - - - - - - || ను - | - - ని - - ||

రి సా | రి మ పా || - - ప | మ ప ద ప దా ||
ర - | జా - త || - - న | - - - - న్ను ||

మ ప ద స రీ | స ని దా ప ప || ద ప మ గ రీ | స ని ధా స రి మ గ ||
బ్రో - - - - | - - - - వు || ము - - - - | - - - - - - - ||

- - సీ । స ని దా పా ॥ ద ప మ గ రి । రి స సా - ధి ॥
- - ని । న్నే - - - ॥ నె - అ - - । న - మ్మి - - ॥

స ని ధా । రి స రి మ గ ॥ రి - । సా - - ॥
నా - - । - - - - - - ॥ ను - । - - - ॥

అ.ప. - - ద । పా మ ప ॥ ద పా । ద ప మ గ రి స ॥
- - క । న్న క - ॥ న్న - । వా - - - - - ॥

రి । రి మ పా ॥ మ ప దా । సా సా ॥
రి । ని - - ॥ వే - - । - డు ॥

2. - - ద । పా మ ప ॥ ద పా । మ ప ద ప మ గ రి స ॥
- - క । న్న క - ॥ - న్న । వా - - - - - - - ॥

రి - । రి మ పా ॥ మ ప ద రి స ని । ద ద సా ॥
రి - । ని - - ॥ వే - - - - - - । - - డు ॥

3. ద ప ద । పా మ ప ద రి ॥ స ని ద ప । మ ప ద ప మ గ రి స ॥
- - క । న్న క - - - ॥ న్న - - - । వా - - - - - - - ॥

రి - । రి మ పా ॥ మ ప దా । సా రి ॥
రి - । ని - - ॥ వే - - । - డు ॥

- - స రి । మ గ రి రి ॥ స రి స ని దా । ద ప మ ప ॥
- - కొ - । న్న - - ను ॥ ఫ - ల - - । ము - - - ॥

ద సా - రి । స ని ద పా ॥ ద ప మ గ రి । రి స రి మ ॥
లే - - - । - - - ధ ॥ ని - - - - । - - - - ॥

ప ద సీ । సీ ని దా పా ॥ ద ప మ గ రి । రి స సా - ని ॥
- - ని । న్నే - - - ॥ నె - ఱ - - । న - మ్మి - - ॥

స ని ధా । రి స రి మ గ ॥ రి - । సా - - ॥
నా - - । - - - - - ॥ ను - । - - - ॥

చ. దా ప । మ ప ద ప ॥ మ ద ప । మా - గ రి స ॥
దా ర । త న యు ల ॥ ఉ ద ర । పూ - - ర ణ ॥

రి స రి । మ గ రి స ॥ రి రి మ । పా - - ॥
ము సే - । - - - యు ॥ కొ ర - । కు - - ॥

రి మ । పా మ ప ॥ ద రి సీ । సీ ని దా పా ॥
దూ ర । దే - శ ॥ ము ల ను । సం - - - ॥

మ ప ద । పా మ గ రి ॥ స రి । మ ప ద ప దా ॥
చా - ర । ము జే - - ॥ సి - । - - - - - ॥

మ గ రి । రి దా ॥ ప మ ప । దా సా ॥
సా - ర । మిం తై ॥ న లే - । క వే ॥

సా రి । ద సీ ప ద ॥ సా రి । ప ద రీ ॥
సా రి । ఈ - సం - ॥ సా ర । పా - రా ॥

సా రి । మ గ రీ రీ ॥ సీ ని ద రి । సీ ని దా ప ద ॥
వా ర । మం - - దు ॥ క - లు గు । బ - ల మీ - ॥

దా రి । సీ ని ద ప ప ॥ ద ప మ గ రి । రి స రి మ ॥
ధా రి । య - ని తెలి ॥ సి - రా - - । మా - - - ॥

ప ద ని । స ని దా పా ॥ ద ప మ గ రి । రి ప పా - ధ ॥
- - ని । న్నే - - - ॥ నె - ఱ - - । వ - మ్మి - - ॥

స ని ధా । రి స రి మ గ ॥ రి - । సా - - ॥
నా - - । - - - - - ॥ ను - । - - - ॥

**అవతారిక:**

ఈ కీర్తనము నందు సత్యవాక్య పరిపాలనాధురీణుడగు శ్రీరామచంద్రుడు ఆయా సమయముల యందు సాక్షాత్కరించి తనకు అభయమిచ్చి కాపాడుచున్న విధములను తలచుకొనుచు "ఇలలో పరివారలలో చౌక చేయకుమయ్యా! పెద్దలైన వారికడ నా మర్యాదను కాపాడి ఇంతవరకు నన్ను రక్షించు చుంటివి కదా! ఇక్ష్వాకు వంశజులైన మీకు సత్యవాక్య పరిపాలన యన్నది మేటియాభరణముగాదా! అటువంటి నీవు నాతో చాలకల్లలాడుకొన్న సౌఖ్యమేమిరా! నీవు దీన జనులను రక్షింతువని, భక్తులకు పరమార్థమువు నీవేయని వేద వేదాంగ ముల యందును, శ్రుతి స్మృతి పురాణేతిహాసము ల యందును నీ వాక్యములుగా ప్రతిపాదింపబడి యున్నవి కదా! భక్తుడ నగునన్ను బ్రోచుటకు ఏల ఆలోచించుచున్నావు? ఆయా కాలముల యందు నీవు పలికిన పలుకులు లోకమునందు నిలుచునని నీకు తెలియనిదా" అని అయ్యవారు కాలస్వరూపుడగు పరమాత్మని 'కాలము బోను మాట నిలుచును' అని హెచ్చరించుచున్నారు.

ఆరభి - ఆది

ప. చాల కల్లలాడు కొన్న సౌఖ్యమేమిరా! ॥చా॥

అ. ప. కాలము బోను మాట నిలుచును కల్యాణరామ నాతో! ॥చా॥

చ. తల్లి దండ్రి నేనై యుండ తక్కిన భయమేలరా యని
పలుమారు నీ వెన్నో బాసలుచేసి
ఇలలో పరి వారలలో ఎంతో బ్రోచు చుండి పెద్ద
లలో మెప్పించు, త్యాగరాజునితో! ॥చా॥

ఎ. పా - ప మ మా మ గ రి రి | సా - స ని | ధా స రి మ ||
చా - ల - - క - - ల్లి | లా - డు - | - కో - న్న ||

2. పా రి మ పా ప మ మా మ గ రి రి | సా - స ని | ధా స రి మ ||
చా - - - ల - - క - - ల్లి | లా - డు - | - కో - న్న ||

3. పా రి మ ప ద ప ప మ మ గ రి రి | స రి స ని ధా ధ | స స రి మ ||
చా - - - - - ల - - క - - ల్లి | లా - - - - డు | - కో - న్న ||

4. రీ - స రి మ గ రీ రి | స రి స ని ధా ధ | స స రి మ గ ||
చా - ల - - - క ల్లి | లా - - - - డు | - కో - న్న - ||

5. రీ - ద ప ద ప మ గ రి | స రి మ గ రి స ని | ధా స రి మ గ ||
చా - ల - క - - - ల్లి | లా - - - - డు - | - కో - న్న - ||

6 రి రి మ మ ప ప ద ద ప ప మ గ రి రి | స రి మ గ రి స ని | ధా స రి మ గ ||
చా - - - - - ల - - - క - - ల్లి | లా - - - - డు - | - కో - న్న - ||

7 రి రి మ మ ప ప ద రి స ని ద ప మ గ రి | స రి మ గ రి స ని |
చా - - - - - ల - - - క - - - ల్లి | లా - - - - డు - |

ధా స రి మ గ ||
- కో - న్న - ||

8. రి రి మ మ ప ప ద ద స స రి రి మ గ రి | రి సా స దా ద ప |
చా - - - - - ల - - - క - - - ల్లి | లా - - - డు - |

- ప మ గ రి మ ప ద ||
- కో - - న్న - - - ||

పా - ప మ మ మ గ రి రి | ద పా మ గ రి రి స | - స రి మ రి మ ప ద ||
సౌ - ఖ్య - - మే - - మి | రా - - - - - - - | - - - - - ము - - - ||

9. సా - స ని ద ప మ గ రి రి | స రి మ గ రి స ని | ధ ధ స రి ||
చా - ల - - - - క - - ల్లి | లా - - - - డు - | - కొ - న్న ||

పా - ప మ మ మ గ రి రి స | రి - - | సా - - ||
సౌ - ఖ్య - - మే - - - మి | రా - - | - - - ||

అ. ప. దా - దా ప ద ద ప మ | ప ద ద ప ద | స ని ద స స ||
కా - ల ము బో - - - | ను మా - - ట | ని - లు చు ను ||

2. ద ప మ ప ద ప ప ద స ని ద ద ద ప మ | ప ప ద ప ద | స ని ద స స ||
కా - - - - - ల - - - ము బో - - - | ను మా - - ట | ని - లు చు ను ||

3. రి ద ద పా ద ప మ గ రి స రి మ ప | ప ప ద ప ద | స ని ద స స ||
కా - - - ల - - - ము - బో - - | ను మా - - ట | ని - లు చు ను ||

4. ద ద ప ప మ మ ప ప మ గ రి రి రి రి సా | మ గ రి ద ద పా |
కా - - - - - - ల - - - ము - బో - - | ను - మా - - ట |

స ని దా స స ||
ని - లు చు ను ||

5. ద ద ప ప మ మ ప ప మ గ రి రి రి రి సా | మ గ రి ద ద పా |
కా - - - - - ల - - - ము - బో - - | ను - మా - - ట |

స ని దా రి రి ||
ని - లు చు ను ||

1. స రీ రీ స ని ద ని దా పా మ ప మ గ । రి స రి మ రి మ పా ।
క - - - - - ల్యా - - ణ రా - - - । - - మ - - - - ।

రి మ పా మ ప దా ॥
నా - - తో - - ॥

2. రీ మ గ రీ స రీ సీ ని ద ప ద ప మ గ । రి స రి మ రి మ పా ।
క - - - ల్యా - - - ణ - రా - - - । - - మా - - - - ।

రి మ పా మ ప ద రీ ॥
నా - - తో - - - ॥

చిట్టస్వరము :

సా - సీ ద ప పా । మ గ రి మ । గ రి స రి ॥

స ధా స రి మ ప । ధ స రి మ । ప ద సీ ద ॥

రీ మ గ రీ స సీ రీ । ద ద సీ మ । ప ద సీ రీ ॥

ద సీ ప ద సీ మ ప ద । రి మ ప సీ । రి మ ప ద ॥ ॥చాల॥

చ. పా ప పా - మ ప ద స । సీ ని ద సీ ద ప మ ప । మా - గ రి స రి మ ॥
త ల్లి దం - డ్రి - - - । నే - - - నై - యుం - । - - - - - డ - ॥

పా - ప ప మ గ రి స రి మ గ । రి స రి స ని ధ । ధ స రి స రి రి ॥
త - క్కి - - - న త - య - । - మే - - - ల । రా - - - య ని ॥

2. ప ద ప ని ద పా మ గ రి మ ప ద । సీ ని ద సీ ద ప మ ప ।
త - - - - ల్లి దం - - - డ్రి - । నే - - నై - - యుం - ।

మ మా గ రి స రి మ ॥
- - - - - డ - ॥

పా - ప పమగరిసరిమగ | రిస ం సన్ఢి ధ | ధ సరిసరి రి |
త - క్కి - - - వర - య - | - మే - - - ల | రా - - - యని ||

రిమరిమపామప ధా మపదసి | సనిదని దపమప | మ మా గరీ ||
వ - లు - - మా - - రు - - - | నీ - - - - - వె - | - - - నో౯ ||

సరిసఢి ఢా ధపరిసరీ | మపదప మా - గ | రీ సా ||
జా - - - - న - - - లు | చే - - - - - - | సి - ||

పదసీని దా దదపా మపదరి సని | దదపా పపమగ |
యి - ల - - లో - - స - రి - - - | వా - - ర - ల - |

రీసరిమగరీ ||
లో - - - - - ||

సరిమగరిరి మరిమప రి మప | మపదా మపదా | సనిదా సా ||
ఎం - తో - - త్రో - - - చుచుం - - | - - - - - - | డి - - పె ||

సనిదా సా రీ సరిమగ | రీ స రిమగరి | సరిసనిదా స ||
ద్దు - ల తో - మె - - - | ప్పిం - - - - - | - - - - - చి ||

స రీ రీ సనిదసిదపమపమగ | రిసరిమరిమపా |
త్యా - - - - - - - - గ రా - - - | - - జా - - - - |

రిమపా మపదా ||
ని - - తో - - ||

సా - సనిదపమగరిరి | సరిమగరిసఢి | ధ ధ సరి ||
దా - ల - - - క - - ల్ల | లా - - - - దు - ౯ - గో - వ్న ||

పా - ప మమ మగరిరిప | రి - - | సా - - ||
సౌ - ఖ్య - - మే - - మి - | గా - - | - - - ||

అవతారిక :

ఈ కీర్తనమునందు త్రిపురసుందరి యగు అమ్మవారిని అతి మనోజ్ఞముగా వర్ణించుచు "నీ మహిమలను బ్రహ్మాది దేవతలైనను వర్ణింపజాలరు. కలకలలాడు నీ ముఖ కళలను చూచి సిగ్గుపడి అదృశ్య రూపుడైనాడు. గంభీరమూర్తివగు నిన్నుగాంచి సముద్రుడు నీరవుడై ఉన్న తావుననే యుండిపోయినాడు. ధీరమూర్తివగు నిన్నుజూచి స్వర్ణగిరిరాజు శిలారూపుడై నిలిచి పోయినాడు. విశాలములగు నీ నేత్రములను, గండుమీనములను జూచి సిగ్గుపడి మత్స్యజాతి జలములను విడచి వచ్చుట మానుకొన్నది. నీవు అలవరించుకొనిన బంగరు టంచుల చీర, తళుకు సొమ్ముల కాంతులు చూచువారి కనులను తెరచిన వెంటనే మూయించుచున్నవి. సకలమంత్రాక్షర రూపమవగు ఓ తల్లీ! నీ కంఠ మాధుర్యమునకు సిగ్గుపడినదై మా తల్లి సరస్వతి తన నాథుని జిహ్వాయందే నివాసమును చేయుచున్నది. భక్తుల పాపములను పావనము చేయు దానవగు నీ సన్నిధికి వారు వచ్చినంతనే వారిపాపములు పరుగిడిపోవుచున్నవి. గీర్వాణ మాతృకవగు నీదయవల్లనే సత్కవులు కావ్యములను వ్రాయుటకు సమర్థులగు చున్నారు. నీవు మా రమావరునికి సోదరివి. ఓకుందరదనా! సనకసనందనాది మునులచే నారాధింపబడు తల్లీ! నాయందు కృపజూపవమ్మా!" అని త్యాగరాజస్వామి భావుకులై అమ్మవారిని ప్రార్థించు చున్నారు.

ఆరభి - త్రిపుట

ప. సుందరి నిను వర్ణింప బ్రహ్మాది
సురలకైన తరమా! ॥సుం॥

అ. ప. కుంద రదన సనందనాది
వందిత నే నెంత త్రిపుర! ॥సుం॥

చ. కల కల మను ముఖ కళలను గని కలు
వల రాజు భువికి రాడాయె
చెలగు నీ లావణ్యమును గని
యలనాడె వలరాజు గానకపోయె
నిలువరమగు నీ గంభీరమును గని
జలరాజు జడశేషుడాయె
బలమైన ధీరత్వమును గని కనకా
చలుడు కాశిల రూపుడాయె త్రిపుర! ॥సుం॥

2. కనులను గని సిగ్గుబడి గండుమీనులు
వనధి వాసము సేయ నాయె
జనని నీ చిరునవ్వు కాంతిసోకి శివు
డనుపమా శుభ్రుడాయె
మినుకు సొమ్ముల చేల కాంతుల మెరపులు
గని నిముషము నిలువదాయె
కనకాంగి నీ స్వరమును విని వాణి మ
గని జిహ్వాను కాయునికాయె త్రిపుర! ॥సుం॥

3. పావనము సేయు బిరుదును గని భక్త
పాపము పారి పోనాయె
ఏ వేళ నీ దయచేత సత్కవులెల్ల
కావ్యములు సేయనాయె
మా వరునికి చెల్లెలని సంతోసమున
దేవి పెద్దలు బల్క నాయె
భావించి నీ పాదమున త్యాగరాజు
భావుక మనుకోనాయె త్రిపుర! ॥సుం॥

ప. పా మ ప మ గ । రి స రి స ని ధా ॥ ధ స స । రి మ ప ద ॥
సుం - - ద - । రి ని - ను - వ ॥ ణ్ణిం - ప । బ్ర హ్మా - ది ॥

ద ద ప । మా - గ రి స రి ॥ రి ప మా - గ । రి సా ॥
సు ర ల । కై - - - - న ॥ త - ర - - । మా - ॥

2. ప ద స ని ద ప । మ గ రి స రి స ని ॥ ధ స స । స రి మ గ, రి మ ప ద ॥
సుం - - - ద - । రి - ని ను - వ - ॥ ణ్ణిం - ప । బ్ర - హ్మా - - - ది - ॥

ద రి స ని ద ప । పా ద ప మ గ రి రి ॥ రి ప మ గ రి । రి సా ॥
సు - ర - ల - । కై - - - - - న ॥ త - ర - - । మా - ॥

అ. ప. ద ద పా మ ప । మా మ గ రి స రి ॥ రి మ ప ద । సా - రి ॥
కుం - - ద - । ర ద - న స - ॥ నం - - ద । నా - ది ॥

రీ మ గ రీ | రి సా స స ని దా || పా మ ప మ గ | రి రి మ ప ద ||
వం - - ది | త - - నే - - || సొం - - త - | త్రిపు - ర - ||

పా మ ప మ గ | రి సా ||
సుం - - ద - | రీ - ||

చ. ద ద ప ప | మా మ గ రి రి || స రి స సా | స ని ధా ధ ధ ||
క ల క ల | మ - ను ము ఖ || క ళ ల ను | గ - ని క లు ||

ధ ధ సా | - స రి రి || స సా | రి మ గ రి ||
వ ల రా | - జు ఛు వి || కి రా | డా - - యె ||

రి రి మ | పా ద ప || దా ద | ప ప మ ప మ గ ||
చె ల గు | నీ లా - || వ ణ్య | ము ను గ - ని - ||

రి రి స రి స స | ద ద సా స || రి రి | పా మ గ రి స ||
య ల నా - - డె | వ ల రా జు || గా న | క పో - - యె ||

ద దా ప పా | మా మ గ రి స రి || రి మ ప ద | స స స స ||
ని లు వ ర | మ గు - నీ గం - || ధీ - - ర | ము ను గ ని ||

స రి స | - స స ని దా || సా స | రి రి ||
జ ల రా | - జు జ - డ || నే ను | డా యె ||

రి రి రి రి | రి మ గ రి రి || రి రి స సా | స ని దా సా ||
ల ల మైన | ధీ - - ర త్వ || ము ను గ ని | క - న కా ||

దా ద రి సా | సా - ని ద ప || మ ప ద స ద ప | మ గ రి స రి మ ప ద ||
చ లు డు - | కా - - శి ల || యా - పు - దా - | సొం - త్రి - పు - ర - ||

పా మ ప మ గ | రి సా ||
సుం - - ద - | రి - ||

అవతారిక :

ఈ కీర్తనమునందు "ఎంతో భాగధేయుడవైన దైవమువని నిన్ను నమ్మికున్నాను. నాపలుకు వినుటకు తోమర నారాచములవలెనున్నవా ? అలనాడు నీవేతప్ప నితఃపరంబెరుగనని మొరలనిడుకొన్న గజరాజు ఏమిచ్చినాడయ్యా ? సభలో మానముపోవువేళ ఆ ద్రౌపది నీకేమని మొరలనిడినదయ్యా ? నా మొరలను కూడ అట్లే విని కాపాడరాదా ! రాగస్వరయుక్తమగు సంగీతముతో అర్చించుచుంటిని. భాగవతాగ్రేసరులను రక్షించెడి బిరుదుగల ఓ రామచంద్రా ! నన్ను కాపాడరాదా !" అని అయ్యవారు ప్రార్థించుచున్నారు.

ఆరభి - ఆది

ప. నా మొఱలను విని ఏమఱవలెనా
పామర మనుజులలో ఓరామ ! ॥నా॥

అ. ప. తోమర నారాచములై మనసుకు
దోచెనా భక్తపాప విమోచన ! ॥నా॥

చ. ఇభరాజేంద్రుడు ఒక్కటైన లంచమిచ్చిన దేమిరా
సభలో మానము పోనే సమయంబున
సతియే మిచ్చెనురా ఓరామ ! ॥నా॥

2. భాగవతాగ్రేసర రసికావన భాగధేయుడని పేరే
రాగ స్వరయుత ప్రేమ భక్తజన రక్షక
త్యాగరాజ వందిత ! ॥నా॥

ప. - - దా - ప పా | దా సా - ని | ద రి సా ||
- - నా - మొ అ | ల ను - - | - వి ని ||

2. స ని దా - ప పా | దా సా - ని | దా స రి మ గ రీ ||
- - నా - మొ అ | ల ను - - | - వి - ని - - ||

సా స రి స రి | రి ప మ గ | రీ - - ||
- ఏ - మ అ | వ - లె - | నా - - ||

1. సా పా - మ పా | రి మ ప ద | ప ప మ గ ||
- పా - మ ర | మ - ను - | జు - ల - ||

- - రి మ పా - - | మా ప ద పా ద ప మ గ | రీ మ గ ||
- - లో - - - - | ఓ - - - - - - - - | - రా - ||

2. రీ పా - మ మ గ రీ | రి మ ప ద | ద రి సా ||
మా పా - మ ర - - | మ - ను - | జు - ల ||

- - సా - ని ద ప మ ప | ద స ద ద | ప ప మ గ ||
- - లో - - - - - - - | - - - - | - - రా - ||

3. రీ పా - మ మ గ రీ | రి మ ప ద | సా రీ ||
మా పా - మ ర - - | మ - ను - | జు ల ||

- - మ గ రీ స ని దా ద ప | మ గ రీ - మ ప | ద స ద ప మ గ రీ ||
- - లో - - - - - - - | - - - - - - | - - - - రా - - ||

సా దా - ప పా | దా సా - ని | ద రి సా ||
మా నా - మొ ర | ల ను - - | - వి ని ||

1. - - దా - ప పా | మ ప ద ప మ ప | మా - గ రి ||
- - తో - మ ర | నా - - - - - - | రా - - - - ||

రి మా పా - - | మ ప ద స | సా సా ||
చ ము లై - - | మ - న - | సు ఖు ||

2. - - దా - ప పా | ప ద స ని ద ప మ గ | రి సా ||
- - తో - మ ర | నా - - - - - - రా - | - - ||

రి మా పా - - | మ ప ద ని | సా రీ ||
చ ము లై - - | మ - న - | సు ఖు ||

- - రీ రీ మ గ రీ | సా స ని ద రి | స ని దా ద ప ||
- - తో - - - చె | నా - - - - - | శ - - క్ర - ||

ప మ పా ద రి సా స ని దా | పా మ ప ద ప | మ గ రి రి ||
పా - - - - - - - ప | వి మో - - - | - - చ న ||

సా దా - ప పా | దా సా - ని | ద రి సా ||
- నా - మొ ఱ | ల ను - - | - వి ని ||

చ. - - రి సా రి రి | స రి రి మ గా | రి - - ||
- - ఇ శ రా - | జేం - - - ద్రు | డు - - ||

- - దా సా సా - ని | దా రి స | రి రి మ గా ||
- - ఎ క్కు వై - - | - న - | లం - - - ||

రి పా - - మ గ | రి స రి | మ గ రి మ ||
ఛ ఖి - - చ్చి - | న దే - | - - మి - ||

పా ద ద పా - - | మ ప ద ప మ ప | - ప పా ||
రా స భ లో - - | మా - - - - - | - న ము ||

- - మ గ రి మ పా | మ ప దా | సా రి ||
- - బో - - స మ | యం - బు | - న ||

- - రి రి మ గ రి | సా రి స సా ని | ద ద పా ||
- - స భి ప - - | మి - - - - | చ్చె - ను ||

మ ప ద స స రి మ గ రి స | స ని దా ద ప | ద ప మ గ రి ||
రా - - - - - - - - - | ఓ - - - - | రా - - - - ||

సా దా - ప పా | దా సా - ని | ద రి సా ||
మా నా - మొ ర | ల ను - - | - వి ని ||

అవతారిక :

ఈ కీర్తనమునందు "తామర రేకులవంటి కన్నులు గల ఓ శ్రీరామచంద్రా! నీవు నన్ను ఓరచూపులు జూచుట న్యాయమా? నేరనివాడ నగు నాపై నేరము లెంచినచో న్యాయము కాదని చెప్పెడివారు లేరు కదాయని నీ విట్లుంటివా? నిన్ను మక్కువతో పూజించెడి వారిని గ్రక్కున బ్రోచెదవని నీ భక్తులైనవారి మాటలు విని నీకు సర్వస్వమర్పించుకున్నాను కదా! అంతు దరిలేని ప్రకృతియను మహా ప్రవాహమున పడి కొట్టుకొనిపోవుచు నిన్ను మరువలేదే! దేవరా! నీవు ఉమావర సన్నుతుడవు. నన్ను కాపాడుటయందు ఉపేక్ష చేయకుమయ్యా!" అని అయ్యవారు శ్రీరామచంద్రుని ప్రార్థించుచున్నారు.

ఆరభి - మిశ్రచాపు

ప. ఓ రాజీవాక్ష ఓరజూపులు జూచేవేరా నే నీకు వేరా! ॥ఓ॥

అ ప. నేరని నాపై నేరము లెంచితే కారాదని బల్కేవారులేని నన్ను! ॥ఓ॥

చ. మక్కువతో నిన్ను మ్రొక్కిన జనులకు
దిక్కు నీవై యతి గ్రక్కున బ్రోతువ
నెక్కువ సుజనుల యొక్క మాటలు విని
చక్కని శ్రీరామ దక్కితి గదరా! ॥ఓ॥

2. మితి మేరలేని ప్రకృతిలోన దగిలి నే
మతిహీనుడై సన్నుతి సేయనేరక
బతిమాలి నీవే గతి యని నెర న
మ్మితి గాన నిను మరచితినా సంతతము! ॥ఓ॥

3. మా వరసుగుణ ఉమావర సన్నుత
దేవర దయచేసి బ్రోవగ రాదా
పావన భక్త జనావన మహాను
భావ త్యాగరాజ భావిత ఇంక నన్ను! ॥ఓ॥

ప. దరిం సరిం సని | దా పమ పా || స స ద ద ప వ | మ ప మ గ రి సరీ ||
ఓ - రా - - - | జీ వా - తు || ఓ - ర - జూ - | పు - లు - జూ - చే ||

పా స ని ధా | పా రి మ ప ద || ప మ మా మ గ | రి సా ||
వే రా - - | నే నీ - కు - || వే - - - - | రా - ||

అ. ప. ద ద ప | ప మా గ రి స రి || మ ప మ | పా - - ||
నే ర ని | నా - - పై - - || నే - ర | ము - - ||

2. ద ద ప | మ ప ద ప మ గ రి రి || మ ప ద | స రిం సా రిం స స ||
నే ర ని | నా - - - పై - - - || నే ర ము | లెం చి తే - - - ||

3. ద ద స ని | ద ప మ గ రి || మ ప ద | సా రిం రిం ||
నే ర ని - | నా - - - పై || నే ర ము | లెం చి తే ||

రిం రీం మ గ | రిం రిం స రిం స స || ద ద ప | ప మ గ రి మ ప ||
కా రా - - | ద ని బ - ల్కి - || వా - రు | లే - ని - వ న్ను ||

దరిం సరిం సని | దా పమ పా ||
ఓ - రా - - - | జీ వా - తు ||

చ. ప ప ప | ప ద ప ద || స ని ద ప | మా - గ రి స రి ||
మా వ ర | సు గు ణ ఉ || మా - వ ర | స - - న్ను - త ||

ద ద ప | మా మ గ రి స రి || రి మ ప ద | ద ప మా పా ||
దే వ ర | ద య - చే - సి || బ్రో - వ గ | రా - - దా ||

మ ప ద | స స రిం రిం || రిం మ గ రిం | స రిం స ని ద ద పా ||
పా వ న | భ - క్త జ || నా వ - న | మ - హో - - - ను ||

ద రి ని రి స ని | ధ ద ప మ ప ద సా || ద ప మ | మ గ రి మ ప ||
భా - - - వే - | భ్యా - గ - రా - జ || భావి త | యుం - క న న్ను ||

ద రి స రి స ని | దా ప మ పా ||
ఓ - రా - - - | జీ వా - ను ||

SRI VENKATESWARA CENTRAL LIBRARY & RESEARCH CENTRE
27205
TIRUPATI.

NR44 'Nb7
35 M82.5

అవతారిక :

ఈ కీర్తనము నందు సామాది నిగమములచే నుతింపబడువాడును, సోమ, సూర్య నయనుడును, సుగుణరాశియు, సీతాపతియునగు, శ్రీరామ చంద్రునికి నిత్య కల్యాణములను కాంక్షించుచు త్యాగరాజస్వామివారు మంగళములను పాడుకొనుచున్నారు.

ఇది అయ్యవారి కీర్తనములను సేకరించి సాహిత్యములను పరిష్కరించి ముద్రించిన వారి గ్రంథముల యందు కానవచ్చుటలేదు. ఇదియునొక ఉత్సవ సాంప్రదాయ కీర్తన కావచ్చును.

అరభి - ఆది

ప. పతికి మంగళ హారతీరే భామలార నేడు సాకేత ! ॥ప॥

అ. ప. మతికి సొంపు కలుగజేయు సద్గుణ తతికి మానవతి శ్రీ సీతా ! ॥ప॥

చ. కామాది రిపు విదారికి హారికీ సామాది నిగమ సంచారికి సూర్య
సోమాక్షునికి త్యాగరాజ - ప్రేమావతారునికి కోసల ! ॥ప॥

ప. - స ధా రి సా సి ని దా ద ప | - మ పా ద పా | పా ద ప మ గ రి స రీ ||
- ప లి కి - మం - - గ ళ | - హా - ర - | తి - - - - - - - రే ||

- స ని ధా ధ రి స రీ | మ గ రీ ద ద పా | మ గ రి స రి మ ప ద ||
- భా - మ లా - ర నే | డు - - సా - - | కే - - - త - - - ||

2. స రి స ధా రి సా స ని దా ద ప | మ ప ద రి స ని ద ద | ప ప మ గ రి స రీ ||
- - ప లి కి - మం - - గ ళ | హా - - - ర - - - | తి - - - రే - - ||

- స ని ధా ధ రి స రీ | మ గ రీ ద ద పా | మ గ రి స రి మ ప ద ||
- భా - మ లా - ర నే | డు - - సా - - | కే - - - త - - - ||

౩. స రి స దా రి సా సా రి స స ని దా ప | పా ద ప మ ప ద ప |
- - ప లి కి - మం - - - - గ ళ | హా - - - - ర - |

పా ద ప మ గ రి స రీ ||
తి - - - - రే - - ||

- స ని ధా ధ రి స రీ | రి ప మ గ రీ | సా - - ||
- భా - మ లా - ర నే | డు - - - - | - - - ||

అ. ప - స ని దా సా స రీ | రి స రి మ గ రీ | స ని దా రి స ||
- మ ది కి సొం పు క | ల్గ జే - - - యు | స - - ద్గు ణ ||

- ద రి సా స ని దా ద ప | మ ప ద రి స ని ద ద | ప ప మ గ రి స రి మ ||
- త తి కి మా - - న వ | తి - - - శ్రీ - - - | సీ - - - తా - - - ||

ప ద స దా రి సా స ని దా ద ప | - మ పా ద పా | పా ద ప మ గ రి స రీ ||
- - ప లి కి - మం - - గ ళ | - హా - ర - | తి - - - - - రే - ||

- స ని ధా ధ రి స రి | రి ప మ గ రి | సా - - ||
- శ్యా - మ లా - ర నే | డు - - - - | - - - ||

చ. - ద పా ప ప ప ప | ప మ పా ద ప | ద ప మ గ రి ప రి ||
- కా మా ది రి పు వి | దా - - రి కి | హ - రి - కి - - ||

- రి పా మా గ రి రి స స | - రి మా ప దా | స ని దా ద ప ||
- సా - మా - ది ని గ మ | - సం - చా - | రి - కి సూ ర్య ||

- దా - పా - రి రి రి | - స రి మ గ రి | స ని దా రి స ||
- సో - మా - తు ని కి | - శ్యా - - - గ | రా - - - ||

- ద రి సా - స ని దా ద ప | మ ప ద రి స ని ద ద | ప ప మ గ రి స రి మ ||
- | పే - మా - వ - - శా - | రు - ని - కి - - - | కో - స - ల - - - ||

ప ద స దా రి సా స ని దా ద ప | - మ పా ద పా | పా ద ప మ గ రి స రి ||
- - వ రి కి - మం - - గ ళ | - హో - ర - | తి - - - - - - రే ||

- స ని ధా ధ రి స రి | రి ప మ గ రి | సా - - ||
- శ్యా - మ లా - ర నే | డు - - - - | - - - ||

**అవతారిక :**

స్వరముల యందు సంచరించుచూ రాగములై యవతరించుచూ మంజీర ధ్వనుల వలె ఉత్తేజింపజేయుచు భగవంతుడగు శ్రీపతికి అత్యంత ప్రియమై యొప్పుచుండెడి సంగీతమును ఆరాధించి తరించమని మనస్సునుద్దేశించి త్యాగరాజ స్వామి చెప్పుకొనుచున్నారు. అయ్యవారు ప్రత్యేకముగా, నాదరూపుడగు పరమాత్ముని అఠాణారాగమునందు కీర్తించుట వింతగనేయున్నది. ఏలననగా యిందలి స్వరములు, గమకములు పరమాత్ముని లీలలవలె ఉత్తీర్ణులైన గానవిశారదుల కూడ తెలిసికొనుటకు కష్టసాధ్యముగానే యున్నవి.

**రాగ లక్షణము :**

అఠాణా ప్రాచీనము. రక్తిరాగము.

**ఆరోహణ** : స రి మ ప ని స

**అవరోహణ** : స ని ద ని పా మ గా మ రి స

ఇది 29వ మేళమగు శంకరాభరణ జన్యము. 'ప ద ని' 'మ రి స', 'రి గ రి', 'ని స గా మ రి స' - 'ప ద ని ప మ రి మ పా' మొదలగు ప్రయోగములు తరుచుగా నిందు వచ్చుచున్నవి. ప్రాచీనములగు ఇట్టి రాగముల యందు అనుశృతముగా వచ్చు స్వర సందర్భములు ముఖ్యములు. 'ప ద ని ప' - 'స దా ని ప' మొదలగు ప్రయోగములలో వచ్చెడి నిషాదము కైశికి. అదియే భాషాంగ స్వరము. మహానుభావులైన క్షేత్రజ్ఞులు ఇందు కొన్ని పదములు చెప్పియున్నారు. ఇంకను పూర్వ వాగ్గేయకారులనేకులు యిందు గీతకీర్తన తానవర్ణాదులను ఎన్నింటినో రచించియున్నారు. గురుముఖమున అభ్యసించవలసిన శుద్ధ కర్ణాటక రాగములలో నిదియొకటి. ఏలననగా స్వరమును చూచి పాడునప్పుడు గమక పుష్టితో రాగమును ఒప్పించుట కష్టసాధ్యము.

అయ్యవారి రచనలు స్వరపరచునప్పుడు అనేక సందర్భములయందు 'మ గ మ' అను ప్రయోగమును 'మ రి మ' అనియే వ్రాయుట జరిగినది. ఏలననగా 'ని స గా మ రి' అను సందర్భమున తప్ప యితర సందర్భములలో వచ్చెడి అంతర గాంధారములకు రిషభ మధ్యమముల కలయికయందే ఆధారమును తెలిసికొనవలసి యుండును. కనుక అట్టి స్థలములయందు 'మరిమ' అనియే చూపుట జరిగినది.

## అఠాణా - ఆది

ప శ్రీప్రప్రియ సంగీతోపాసన
సేయవే ఓ మనసా ! ॥శ్రీ॥

అ ప. తాపస జన మానస ధనము శ్రీ
తాప రహిత సప్తస్వర చారి ! ॥శ్రీ॥

చ రంజింప చేసెడు రాగంబులు
మంజుళమగు నవతారములెత్తి
మంజీరము ఘల్లని నటియించు
మహిమ తెలియు త్యాగరాజనుతుడగు ! ॥శ్రీ॥

ప. - మ పా సా - స స̇ సా | - ని ని రీ̇ సా - | స̇ ని సా స̇ ని దా ||
- శ్రీ - ప - ప్రియ సం | - - గీ - తో - | పా - - స - న ||

౨. ద ని మ పా రి̇ సా స̇ స̇ సా | ని స̇ రి̇ మ̇ రి̇ స̇ | స̇ ని రి̇ స̇ ని స̇ దా ||
- - శ్రీ - ప - ప్రియ సం | గీ - - - తో - | పా - - - స - న ||

- ద నీ ప పా ప ప మ రి మ ప | మ ప ని స̇ రి̇ మ̇ రి̇ స̇ | ని స̇ ని ద ద ని ని ప ||
- సే - య వే ఓ - - - మ న | సా - - - - - - - | - - - - - - - - ||

౩. - మ పా ని సా రి మ రి̇ మ స̇ రీ̇ స̇ | స̇ ని స̇ రి̇ స̇ ని స̇ రి̇ |
- శ్రీ - ప - ప్రి - య - సం - - | గీ - - - తో - - - |

స̇ ని సా ద ద ||
పా - - స న ||

- ని సా ని దా ద ని ప ప | మ రి మ ప ని ప ని స̇ | రి̇ మ̇ రి̇ స̇ ని స̇ దా ||
- సే - య వే ఓ - మ న | సా - - - - - - - | - - - - - - - - ||

ని మ పా సా - స స సా | - - - - | - - - - ||
- (శ్రీ) - ప - ప్రియ - | - - - - | - - - - ||

అ. ప. - మ పా ని సా స స సా | - రి మా రి సా | స ని రి స ని స దా ||
- శా - ప స జ న మా | - న స ధ న | ము - - - - - - త్రి ||

ద ప రి స సా సా స ని రి స ని ప | ప ద ని ద ద ని సా |
- శా - ప ర హి - త స - ప్త - | స్వ - - - ర - - |

స ని రి స ని ప ని ని || ప మ
దా - - - రి - - - || - - ||(శ్రీ)||

2. ప మ మ పా ని పా స స సా | ని స రి మ రి స | స ని రి స ని స దా ||
- - శా - ప స జ న మా | న - స - ధ న | ము - - - - - త్రి ||

ద గ మా రి సా స ని రి స ని ప | ప ద ప ద నీ ద ని ద ని సా |
- శా - ప ర హి - త - స ప్త | స్వ - - - - ర - - - - |

స ని రి స ని ప ని ని || ప మ
దా - - - రి - - - || - - ||(శ్రీ)||

చ. - దా - ద దా దా ద ద | ప ద ప ద నీ ద ని ద ని సా | స ని రి స ని ప ని ని ||
- రం - జి ప జే సెదు | రా - - - - - - - - - | గం - - - బు - లు - ||

ప మ ప దా ని పా మ రి రి మ ప రి సా | - ని సా రి మా | ప స స ని దా ||
- - మం - జు శ మ - గు - న - వ | - శా - ర ము | లె - త్తి - - ||

1. - మ పా ని పా స స సా | - రి మా రి సా | స ని రి స ని స దా ||
- మం - జీ - ర ము ఘు | - ల్ల ని న టీ | యిం - - - చ - - ||

- ప రీ స సా స ని రి స ని ప | ప ద ని ద ద ని సా | స ని రి స ని ప ని ని ||
- మ హి మ తె లి - యు - త్యా గ | రా - - - జ - - | ను - తు - డ - గు - ||

2. ప మ ప పా ని పా స స సా | ని స రి మ రి స | స ని రి స ని స దా ||
- - మం - జీ - ర ము ఘ || ల్లు - ని - న టి | యిం - - - మ - - ||

ద గ మా రి సా స ని రి స ని ప | ప ద ప ద నీ ద ని సా |
- మ హి మ తె లి - యు - త్యా గ | రా - - - - జ - - |

స ని రి స ని ప ని ని ||
ను - తు - డ - గు - ||

ప మ మ పా సా - స స సా | - - - - | - - - - ||
- - (శ్రీ) - వ - ప్రియ - | - - - - | - - - - ||

**అవతారిక :**

ఈ కీర్తనమునందు ఒక విశేషము కలదు. అయ్యవారు తొంబదిఆరు కోట్ల రామనామమును జపించి తారకమంత్ర పునశ్చరణ పూర్తి చేసికొనిన పిదప వారికి పరమాత్ముడగు శ్రీరామచంద్రుని దర్శనభాగ్యము కలిగిన దనియు, ఆదియును వారి మనోభీష్టమునకు అనువగు రీతిని యాగరక్షణార్థమై కౌశికుని వెంట పోవు సమయమున రామలక్ష్మణులు ఎట్లుండిరో యట్లే దర్శనమైనదనియు, పరంపరాగతమగు ఇతిహాసము. అట్లు అయ్యవారు దర్శించిన రామభద్రుని కీర్తించుచూ వారు తొలుత అఠాణారాగము నందలి యీ రచన పాడిరనియు వినికిడి.

ఈ రచనయందు మరియొక విశేషము కనబడుచున్నది. అను పల్లవి నుండి ప్రారంభమై జటిలములగు సమాసములతో మిశ్రమువంటి సందర్భములను కలుపుకొనుచూ పల్లవి వచ్చుచున్నది. చరణములయందునూ మిశ్రములవంటి సందర్భములు కనబడుచున్నవి. అయ్యవారి కాలమునాటికి భక్తిరస పూరితములగు యిట్టి సంకీర్తనములు ముఖ్యముగా శైవ సంప్రదాయమున కోకొల్లలుగా వినబడుచుండెడివనియు, వైష్ణవ సంప్రదాయమునందును యిట్టి రచనలు ఆవిర్భవించుట ప్రారంభమైనదనియు, నాటికి శృంగారమధురభక్తిభావ పూరితములగు విలంబకాల రచనా పరంపర కొంత తగ్గుముఖము పట్టినదనియు పరిశీలనాత్మక దృష్టితో గమనించిన వారికియవగాహన యగుచున్నది.

ఇందు కనకమయ చేలాంచలుడును, ధనుర్బాణ సహితుడును, వనమాలికాధరుడును, జలధిగంభీరుడును, నీలఘనశ్యాముడును, దేవాది దేవుడును, మహానుభావుడును ఆకర్ణాంతములగు తామరరేకులవంటి నేత్రములు గలవాడును, రఘువంశమునుద్ధరించిన వాడును, బుధజన విహారుడును, వేదవేదాంగములకే సారమైనవాడును, దేవతలను రక్షించువాడును, దుష్టులగు రాక్షసులను శిక్షించువాడును అగు శ్రీరామచంద్రుని యవతార వైభవమును అత్యంత గంభీరములును, మధురములును నగు వాక్కులతో అయ్యవారు స్తుతించుచున్నారు.

అఠాణా - ఆది

ప. ఏల నీదయరాదు పరాకు జేసేవేల సమయముగాదు ! ॥ఏ॥

అ. ప. బాల కనకమయచేల సుజన పరి
పాల శ్రీరమాలోల విధృతశర
జాల శుభద కరుణాలవాల ఘన
నీల నవ్య వనమాలికాభరణ ! ॥ఏ॥

చ. రారా దేవాదిదేవ రారా మహానుభావ
రారా రాజీవనేత్ర రఘువరపుత్రా
సారతర సుధాపూర హృదయ పరి
వార జలధి గంభీర దనుజ సం
హార మదన సుకుమార బుధ జన వి
హార సకల శృతిసార నాదు పై ! ॥ప॥

2. రాజాధిరాజ మునిపూజిత పద రవి
రాజలోచన శరణ్యా అతిలావణ్య
రాజధర నుత విరాజతురగ సుర
రాజవందిత పదాజ జనక దిన
రాజకోటి సమతేజ దనుజ గజ
రాజనిచయ మృగరాజ జలజ ముఖ ! ॥ప॥

3. యాగరక్షణ పరమభాగవతార్చిత
యోగీంద్ర సుహృద్భావిత ఆద్యంత రహిత
నాగశయన వరనాగ వరద పు
న్నాగ సుమధర సదాఘమోచన స
దా గతిజ ధృత పదాగమాంత చర
రాగరహిత శ్రీత్యాగరాజనుత ! ॥ప॥

అ. ప. - ప మ పా ప ప ని ని ప మ పా । ప మ పా స స । స స స స ॥
- శా - ల క న క - మ - య । చే - - ల సు । జ న ప రి ॥

సా రి స ని స రి స రి సా । స ని స రి స రి స ని । ద ద ని ప ॥
పా - - - ల శ్రీ - ర మా । లో - - - ల - వి - । ధృ త శ ర ॥

- ప ని స రి స రి రి మ రి । సా స ని రి స । ని ద ద ని స ॥
- జా - ల శు భ ద క - రు । ణా ల - వా - । - - ల ఘు న ॥

సా సా స ని ద ద ని ప । ని ని ప మ పా మ రి । మ ప ప రి ॥
నీ ల న - - వ్య వ న । మా - - - ది శా - । - భ ర ణ ॥

ప. స మ రి స ని రి స ని ప ద ని పా | - మ పా ప మ రి | రి మ పా మ ప ని ప ||
ఏ - - - - - - - - లా - - నీ | - ద - య - - | రా - - - - - - ||

ద ని ప పా - - - - ప రి | సా - స | స ని దా ద ని ప ||
దు - - - - - - - - వ - | రా - కు | జే - - సే - - ||

- ప స ని సా ని ని ప మ ప | మా ప ని ప ని ప మ రి మ | స రి స సా ||
- వే - ల - - స మ య - | ము - - - - గా - - - | - - - దు ||

చ. - ద దా దా దా | దా ప ప ద | ద ని ప పా ||
- యా గ ర క్ష | ణ - వ - | ర - - మ ||

- రి సా సా సా | స ని పా ప ద | ద ని ప పా ||
- ఖా - గ వ | తా - - ర్చి - | త - - - ||

- ప స ని సా ని ని ప మ ప | మా ప ని ప ని ప మ రి మ | స రి స సా ||
- యో - గేం - - - ద్ర ను - | హృ - - - - ద్భా - - - | వి - - త ||

- - - - - - - ప రి | సా స ని దా | - ని సా ||
- - - - - - - ఆ - | ద్యం త - ర | - హి త ||

- ప ప ప ప ని ని ప మ పా | స స స స | స స సా |
- నా గ ళ య న - వ - ర | వా - గ వ | ర ద పు |

- స ని సా రి స రి సా | స ని స రి స రి స ని | ద ద ని ప ||
- ణ్యా - గ సు మ ధు ర | స - దా - ఘ - మో - | చ న స - ||

- ప ని సా రి స రి మ మ రి | సా స స ని | ద ద ని స ||
- ధా - గ తి - ధృ త - ప | దా గ మాం - | - త చ ర ||

పా స స ని ద ద ని ప | ని ప మ ప ప మ | రి మ ప రి ||
రా గ ర - హి త శ్రీ - | త్యా - - గ రా - | - జ ను త ||

స మ రి స ని రి స ని ప ద నీ పా | - మ పా ప మ రీ | రి మ పా మ ప ని ప ||
ఏ - - - - - - - - ల - - నీ | - ద - య - - | రా - - - - - - ||

ద నీ ప పా - - - - | - - - - | - - - - ||
దు - - - - - - - | - - - - | - - - - ||

అవతారిక :

ఈ కీర్తనమునందు "సర్వాంతర్యామియగు భగవంతుని లేడని యనెడు వారిని జూచి విచారించుచు, ఉపమానము లేనటువంటి గుణములు కల్గిన నీలవర్ణుడవగు ఓ పరమాత్మా! నీవునారదగాన లోలుడవు. నీయందు భక్తి గల వారలను సులభుడవై రక్షించెడి వాడవు. నీవు లేకున్నచో ఏ తనువులైన నిరతముగా నడుచునా? అల్లే నీ కృపయుండనిచో వానలు కురియునా? వృక్షజాతులు మొలకలెత్తునా? నీవు లేకున్నచో నీ గుణములు నేనెట్లు పాడుదును?" అని అయ్యవారు తన ఆరాధ్య దైవమగు శ్రీరామునికి విన్నవించుచున్నారు.

నిరీశ్వరవాదులు అనాది నుండియు కనబడుచునే యున్నారు. ఈశ్వర తత్త్వమును తెలిసికొని, తమకు తెలిసినది చెప్పెడి వారిని వీరెప్పుడును హేళన చేయుట, నిందించుట జరుగుచునే యున్నది. అది మట్టు మీరినప్పుడు పరమాత్ముడు తన భక్తుల మాటలను, నమ్మకములను నిజము చేయుటకు అవతరించుటయో, లేక ఇతర విధములగు నిదర్శనముతో తన మహిమను వెల్లడి పరచుటయో జరుగుచునే యున్నట్లు అన్ని మతముల వారి మత విశ్వాసముల యందును మనకు కనబడుచునే యున్నది. అట్లే అయ్యవారి విశ్వాసమును శంకించి కుతర్కములను చేసెడి వారునూ ఆ కాలమున వుండి యుందురు. వారికి సమాధానముగా అయ్యవారు ఈ కీర్తనమును చెప్పి యుందురని తోచుచున్నది.

అఠాణా - రూపకం

ప. నారద గాన లోల నతజన పరిపాల ॥నా॥

అ. ప. నీరద సమలీల నిరుపమ గుణశీల ! ॥నా॥

చ. నీవు లేక యే తనువులు నిరతముగా నడచును
నీవు లేక యే తరువులు నిక్కముగా మొలుచును
నీవు లేక యే వానలు నిత్యముగా కురియును
నీవు లేక త్యాగరాజు నీ గుణముల నెటు పాడును ? ॥నా॥

ప. స ని పా | ద ని పా పా మ ప ని ప || మ ప | మ రి మా పా ||
నా - - | ర - ద గా - - - - - || - వ | లో - - ల ||

స ని పా | ద ని పా ప మ రి మ || రి స | ని స రి మ రి మ ప రి ||
న - త | జ - న ప - రి - || పా - | ల - - - - - - - - ||

2. స రి స ని | ప ద నీ దా ని ద పా ద ప || మ ప | మా ప మ రి మ పా ||
నా - - - | ర - ద గా - - - - - - || - న | లో - - - - - ల ||

స రి స ని | ప ద ని ప మ రి మ || రి స ని స | రి మ రి మ ప ని స రి ||
న - త - | జ - న ప - రి - || పా - - - | ల - - - - - - - - ||

స రి స ని | ప ద నీ పా || మా పా ని ప | మ ప మ రి మా ||
నా - - - | ర - ద గా || - - - - | - న లో - - ||

పా | ద నీ ప పా ||
ల | - - - - ||

అ. ప. ని ప మ ప | ప స స స || రి స నీ | సా - - ||
నీ - - - | ర ద స మ || నీ - - | ల - - ||

2. ని ని ప మ | ప స స స || రి స ని స | రి స ని స దా ||
నీ - - - | ర ద స మ || నీ - - - | - - - - ల ||

ప ని సా | రి రి మ రి మ స రి || స ని స రి | స ని సా దా ||
ని - రు | ప మ - - - - - - || గు - ణ - | శీ - - ల ||

3. ని ని ప మ | ప రి స స || మ మ రి స | ని స రి స ని స దా ||
నీ - - - | ర ద స మ || ని - - - | - - - - ల - - ||

ప ని సా । రి రి మ రి మ స రి ॥ స ని ద ప । నీ ప మ ప ని ప రి ॥
ని - రు । ప మ - - - - - ॥ గు - ణ - । - శీ - - - ల - ॥

స రి స ని । ప ద నీ పా ॥ మా పా ని ప । మ ప మ రి మా ॥
నా - - - । ర - ద గా ॥ - - - - । - న లో - - ॥

పా । ద నీ ప పా ॥
ల । - - - - ॥

చ. - మ రి । మా పా ప ॥ ని ప । ని ప ని ప ని ని ॥
- నీ - । వు లే క ॥ యే - । త - ను - వు లు ॥

- మ ప । - స సా సా ॥ స ని దా । ద ద నీ ప పా ॥
- ని ర । - త ము గా ॥ న - డు । చు ను - - - ॥

- ప మ । పా సా స రి ॥ స ని పా । ద నీ ప ప ప ॥
- నీ - । వు లే క - ॥ యే - - । త - రు వు లు ॥

- మ । ప ప ని ప మ రి మ ॥ రి స ని స । రి మ ప ని ద నీ ప ॥
- ని । క్క ము - గా - - - ॥ మొ - లు - । చు - ను - - - - ॥

- రి మ । పా సా స ॥ స ని దా । ని స రీ స స ॥
- నీ - । వు లే క ॥ యే - - । వా - - న లు ॥

- రి । స స స ని దా ॥ ద ని । ప ని ప మ ప ॥
- ని । త్య ము గా - - ॥ కు రి । యు ను - - - ॥

- ప ని । సా గ మ రి ॥ సా । స రి స ని ద ద ॥
- నీ - । వు లే - క ॥ ల్యా । గ - రా - - జు ॥

ప ద నీ | ద ని సా ని సి రి̇ మ || రి̇ స ని ప | ద నీ ప ప మ ప రి̇ ||
నీ - - | గు - ణ ము - ల - || నె - టు - | పా - - డు - ను - ||

స రి̇ స ని | ప ద నీ పా || మా పా ని ద | మ ప మ రి మా ||
నా - - - | ర - ద గా || - - - - | - న తో - - ||

పా | ద నీ ప పా ||
ల | - - - - ||

**అవతారిక :**

ఈ కీర్తనము నందు కరుణా రస పూరితుడగు శ్రీరామ చంద్రుని సౌందర్యమును భక్త పరాయణత్వమునూ తలచుకొనుచూ "చిరు నవ్వులతో అరుణా ధరములతో కలుకు బంగరు వల్వగట్టి భక్తులకు భవసాగరమును తరింపజేతునని అభయమిచ్చు తారకనాముడగు శ్రీరామచంద్రుని భజన సేయరాదా మనసా? అజ రుద్రాదులు కూడ తారకనాముడగు రామ చంద్రుని తలచి భజించి తరించిరట" అని అయ్యవారు గానము చేయుచున్నారు.

అఠాణా - రూపకం

ప. భజన సేయ రాదా ! ॥భ॥

అ ప. అజ రుద్రాదులకు పరతమాత్మ మంత్రమైన రామ ! ॥భ॥

చ. కలుకు బంగారు వల్వ కటి సెంతో మెఱయగ
చిఱునవ్వులు గల మొగమును చింతించి చింతించి ! ॥భ॥

2. అరుణాభా ధమును సురుచిర దంతావలిని
మెఱయు కపోల యుగమును నిరతమునను దలచి దలచి ! ॥భ॥

3. బాగుగ మానస భవ సాగరమునను దరింప
త్యాగరాజు మనవిని విని తారకమగు రామనామ ! ॥భ॥

1. ప మ | ప గ మ ప ప || ని ని పా | ని ని పా ద ని ప ||
భ జ | న సే - - య || రా - - | - - - - దా - - ||

2. ప మ | ప గ మ ప ప || మ ప ని ప | ని స రి స దా - ని ||
భ జ | న సే - - య || రా - - - | - - - - - దా - - ||

3. ప మ | ప గ మ ప ప || మ రి మ ప | ని స రి స దా - ని ||
భ జ | న సే - - య || రా - - - | - - - - - దా - - ||

4. ప మ | ప గ మ ప ప || ని స రి మ | రి స ని స దా - ని ||
భ జ | న సే - - య || రా - - - | - - - - - దా - - ||

5. ప మ | ప మ మ రి స || రి మ ప ని | స రి స ని దా - ని ||
భ జ | న సే - - య || రా - - - | - - - - దా - - ||

6. ప మ | ప రి మ పా ప రి || సా - మ | రి స ని స దా - ని ||
భ జ | న సే - - య - || రా - - | - - - - - దా - - ||

7. ప మ | ప సా స || ని స రి స | ని స రి స ని దా ని ||
భ జ | న సే య || రా - - - | - - - - దా - - ||

8. ప మ | ప సా స || ని రి స ని | రి స ని రి స ని ద ని ||
భ జ | న సే య || రా - - - | - - దా - - - - - ||

9. ద ద | దా ని ప సా స ని || మ మ రి స | ని స రి స దా ||
భ జ | న సే - - య - || రా - - - | - - - - - దా ||

10. ద ద | ద దా ద || మ ప ని స | రి స ని స దా ||
భ జ | న సే య || రా - - - | - - - - దా ||

11\. ద ద | ద ప ద ని ని || ద ని సా | స స ని ఠి స ని స ||
భ జ | న సే - - య || రా - - | - దా - - - - - - ||

12\. ప మ | ప మ మ రి స ని స || రి మ ప ని | స ఠి మ ఠి స ని ద ని ||
భ జ | న సే - - - య - || రా - - - | - - - - దా - - - ||

13\. ని ని పా | ప ఠి సా స మ || గా - మ | ఠి సా ఠి స ని స దా ||
భ - జ | న - సే య - || రా - - | - దా - - - - - ||

14\. ప మ | ప గ మ ప ప || ద ని ప | పా - - ||
భ జ | న సే - - య || రా - - | దా - - ||

అ. ప. - ని స | గా - మ ఠి స || స ని సా | స ఠి స ని ద ద ||
- అ జ | రు - - ద్రా - || దు - ల | కు - స - త త ||

ని స ఠి | స స ని ద ద || ద ని ప | ప ని ప మ ప ||
మా - - | త్మ మం - - త్ర || మై - - | న రా - - మ ||

2\. - ని స | గా - మ ఠి స || స ని సా | స ఠి స ని ద ద ||
- అ జ | రు - - ద్రా - || దు - ల | కు - స - త త ||

ని స ఠి మ | ఠి స ని రి స ని దా || ద ని ప | ప ని ప మ ప ||
మా - - - | త్మ - మం - - - త్ర || మై - - | న రా - - మ ||

చిట్ట స్వరము :

ప ద ని స | ఠి స ని స దా || ప ద ప స | ని ఠి స ని సా ||

మ ప మ ద | ప ద ప మ రి || ని స రి మ | రి మ ప దా ప మ ప ||

దా - ని | - స ద ని స ఠి స || ని - ని | స ఠి ప ని ప ఠి ఠి ||

ప ద ప స | - స గ గా మ రి స || ని స రి | ని స మా ప ద మ ప ||

స్ని స రి | ని స రి మ ప ని సా || గా రి స | రి స ని దా ప మ ||

ప మ | ప గ మ ప ప || - ద ని ప | పా - - ||
భ జ | న సే - - య || రా - - | దా - - ||

చ. - మ రి | మ పా ప || ని ని పా | ని ని పా మ ప ||
- ఖ - | గు గ మా || - - - | న - స భ వ ||

- మ ప | - స సా స ని దా || - ద | ద ని పా ||
- సా - | - గ ర ము - ను || - త | రిం - ప ||

- ని | స గ మ రి || స ని సా | స రి స ని ద ద ||
- త్యా | గ రా - జు || మ - న | వి - ని - వి ని ||

ని స రి | స స ని ద ద || ద ని ప | ప ని ప మ ప ||
తా - - | ర క - మ గు || రా - - | మ నా - - మ ||

ప మ | ప గ మ ప ప || ద ని ప | పా - - ||
భ జ | న సే - - య || రా - - | దా - - ||

**అవతారిక :**

ఈ కీర్తనమునందు శ్రీరామ చంద్రుని యవతారమును త్రిమూర్తులకు నతీతమగు ఒక యవాఙ్మానస గోచరమగు శక్తిస్వరూపమని కొనియాడుచు, సత్వ రజస్తమో గుణములకు రూపములైన త్రిమూర్తులు శ్రీరామ చంద్రుని చూడవచ్చి తమ తమ గుణములను, శ్రీరామ చంద్రుని గుణములను త్రాసునందిడి చూచుకొనగా రాముని గుణములే మిన్నయని తేలినదట. ఇట్టి శ్రీరామ చంద్రుడే త్యాగరాజ నుతుడట యని అయ్యవారు బ్రహ్మ విష్ణు మహేశ్వరులకు అతీతముగా రామచంద్రుని కొనియాడుచున్నారు.

అఠాణా - ఆది

ప. ముమ్మూర్తులు గుమిగూడి పొగడే ముచ్చట వినుకోరె ! ॥ము॥

అ. ప. సమ్మతిగా రాజుకొడు కనగ విని సంశయము దీరక శ్రీరాముని ॥ము॥

చ. రోసముతో రఘురాముని గుణముల<br>
రూఢిగ దమగుణముల నటుత్రాసి<br>
త్రాసున నిడ సరి నిల్వలేదని<br>
త్యాగరాజ నుతు డెవడో యనుచును ! ॥ము॥

ప. - - ప మ పా - - | మ ప ప మ గా | - మ పా ||
- - ము - మ్మూ - - | ర్తు - లు - - | - గు మి ||

- - మ ప స ని సా | - - - - | - - - - ||
- - గూ - - - డి | - - - - | - - - - ||

2. - - ప మ పా - - | మ ప ని ప ప మ గా | - మ పా ||
ద ప ప ద ప మ మా మ గ గ రి రీ | రీ - - | పా - - ||
- - తు ల శ - - - - - - - | మ్మా - - | - - - ||

అ. ప. - ద ప ప మ మ మ దా - ని సా - ని | ద రి సా స ని | దా ని ద పా ||
- ఈ - మ - హి - ని - - నీ - - | స - మా న - | మె - వ రో ||

2. - ద ప ప మ ప మ దా - ని సా | స రి గ స రి స | స ని దా ద ని ద ప
- ఈ - మ - హి - ని - - నీ | స - మా - - న | మె - వ రో - - -

- ద ప ప మ మ గ రి మ ప దా | స రి గ స రి స | స ని దా ని స రీ ||
- ఈ - మ - హి - ని సీ - - | స - మా - - న | మె - వ రో - - ||

రీ గ మ గ రి రీ సా | స ని ద ని ద ప ప | ద ప ప మ దా ని స ||
య - - - - మ్మ బం | - - గా - - - రు | బో - - - మ్మ ఎ వ ||

రీ గ మ గ రి రీ స రి గ స | రి స స ని | ద ని ద ప ద ప మ గ ||
ర మ్మ - - - బం - - - - | గా - రు - | బో - - - మ్మ - - - ||

రి మ ప ద ప మ మా మ గ గ రి రీ | రి - - | సా - - ||
(ఔ) - తు లి శ - - - - - - - - | మ్మా - - | - - - ||

చ. - ప పా ప పా ప ప పా | ప ప పా - ద | ప మ మా గ గ రి ||
- మ రు వ క పా రి జా | త స రో - - | జ - - - - - ||

రి స రి గ స రి స సా సా | స ని ధ ధ ని స | రి రి గ మ రి ||
- కు ర వ క వ కు ళ సు | గం - - ధ రా - | - - జ - - ||

2. రి మ పా ద ని స ని ద ని ద ప పా | ప ద ని ద మా ప ద ప ద |
- మ రు వ - క - పా - రి - జా | త - స - రో - - - - |

ప మ మా గ గ రి ||
జ - - - - - ||

రి స రి గ స రి స సా సా । స ని ధ ధ ని స । రి రి గ మ గ రి ॥
- కు ర వ క వ కు ళ ము । గం - - ధ రా - । - - జ - - - ॥

3. రి స మా గ రి మ ప ద ప దా । ద రి స ని ద ని ద ప । పా ద ప మ గ రి ॥
- మ రు వ క పా - రి - జా । త - స - రో - - - । జ - - - - - - ॥

రి స రి గ స రి స సా । సా స ని ధ ధ । ని స రి గ మ గ రి ॥
- కు ర వ క వ కు ళ । సు గం - - ధ । రా - - జ - - - ॥

1. రి ప మా ద దా ద ని సా । సా - స ని । ద ని ద ప పా ॥
- వ ర సు మ ము ల చే । క్యా - గ - । రా - - - జ ॥

2. రి ప మా ద దా ద ని సా । స రి గా స రి । స ని దా ని స రి ॥
- వ ర సు మ ము ల చే । క్యా - - గ - । రా - - జ - - ॥

1. రి రి గ మ గ రి స రి గా । స రి సా - ని । ద ని ద ప ద ప మ గ ॥
వ ర ద ను ని ను పూ - - । జ - సే - - । - - - - తు - - - ॥

2. రి రి గ మ గ రి స రి గా । స రి సా - ని । ద ని ద ప ద ప మ గ ॥
వ ర ద ను ని ను పూ - - । - జ సే - - । - - - - - తు - - - ॥

రి మ ప ద ప మ మా మ గ గ రి రి । రి - - । సా - - ॥
(శ్రీ) - తు ల ళ - - - - - - - - । మ్మా - - । - - - ॥

అవతారిక :

నౌకాచరిత్రము నందలిది యగు ఈ కీర్తనము నందు గోప భామినులు మున్ను బ్రహ్మ తానే సృష్టించిన దివ్యమంగళ విగ్రహయగు సరస్వతిని మోహించి ఆమెను తన సతిగా జేసుకొనెను. శ్రీ మహావిష్ణువు జలంధరుడను రాక్షసుని సంహరించెడి నెపమున బృందాలోలుడై యామెను తనతో సమానముగా పూజార్హురాలునిగా చేసుకొనెను. దారుకా వనమునందు గల రాక్షసులను సంహరించుటకునై వెండికొండ దొర యగు పరమశివుడు వారి భామలను భంగపరచి క్రీడించెను. ఇట్లు ముమ్మూర్తులును వనితల సౌందర్యమునకు మోహితులై యుండిరనగా, వ్రజ భూమిలో పుణ్య వనమున వెలసిన యీ గోపాలుడు మనకు దక్కుటలో యాశ్చర్యమేమి? ఎవరు మనకు సమాన మీ యిలలో!" అని తమలో తాము ముచ్చటలాడుకొనుచున్నారని అయ్యవారు చెప్పుకొనుచున్నారు.

### దేవగాంధారి - ఆది

ప. ఎవరు మనకు సమాన మిలలో నింతులార నేడు ! ॥ఎ॥

అ. ప. అతని హరి హర బ్రహ్మాది సురలానచే మోసపోయిరి గనుకను ! ॥ఎ॥

చ. నలువ తనయపై మోహము జెంది నాడే తగిలిపోయె ముద్దు
లొలుకు శ్రీహరి వలచుచు బృందాలోలుడై పోయె
చిలువ భూషణుడు దారుకా వనపు చెలుల పాలాయె గో
కులమున త్యాగరాజ నుతుడు మన వలల దగిలి పోయె గనుకను ! ॥ఎ॥

ప. - - సా స ని దా గ రి సా | స ని దా ద నీ ద | పా పా ||
- - ఎ వ - రు - - - మ | న - - కు - - | - స ||

- - పా - మ పా ద స పా | మా - గ రి | - - మ వ ||
- - మా - - - - - న | మి - - ల | - - లో - ||

2. దా స ని దా ద గ రి సా | ని సా ని ద నీ ద | పా పా ||
- ఎ - వ రు - - మ | న - - కు - - | - స ||

- - పా - మ పా ద స పా | ద పా మ మా - గ | గ రి రీ ||
- - మా - - - - - న | మి - - ల - - | లో - - ||

- - సా స ని ధా ధా | ని స రి స | రీ - - ||
- - ఇం తు - - లా | - - ర - | నే - - ||

రి రి నీ ద పా - - | మా - గ రి | మ వ ద వ ||
డు - - - - - - | ఇ - - - | లో - - - ||

3. దా స ని దా ద గ రి సా | ని సా ని ద నీ ద | పా పా ||
- ఎ - వ రు - - ము | న - - కు - - | - స ||

- - పా - మ పా ద స పా | ద వ మా మా - గ | గ రి రీ ||
- - మా - - - - - న | మి - - ల - - | లో - - ||

- - స రి సా ని సా ని | ధా ని స | రి స రీ ||
- - ఇం - తు లా - - | - ర - | నే - - ||

గ మ గ రి రీ - - | స రి గా స రి | సా - - ||
ఢు - - - - - - | - - - - - | - - - ||

అ. ప. - - ప ద పా పా | మా - గ గ రి | రీ - - ||
- - అ వ ని హ | రి - - హా - | ర - - ||

రీ - మా ప దా | ని సా ని ద నీ ద | పా - - ||
బ్ర - హ్మా ది సు | ర - - - - - | లు - - ||

- - మ ప ద ని స ని ద నీ ద పా | మా - గ గ రి | రీ - - ||
- - అ - వ - - - ని - - హ | రి - - హా - | ర - - ||

రీ - మా ప దా | ని సా ని ద నీ ద | పా - - ||
బ్ర - హ్మా ది సు | ర - - - - - | లు - - ||

- - స ని దా గ రి సా | స ని సా రి స ని సా ని | ద నీ ద పా ||
- - అ - - శ - చే | మో - - - - - - - | - - - స ||

- - ప ద ని ద మ ప ద ప మా - గ | రి రి ప మ | పా మ ప ద ప ||
- - పో - - - - - - - - యి - - | రి గ - - | ను క - - - ||

దా స ని దా దా గ రి సా | సా - - | - - - - ||
ను ఎ - వ - - - రు | - - - | - - - - ||

చ. - - ప ద పా పా | పా పా | పా పా ||
- - న లు వ త | న య | పై - ||

- - మ పా ద పా | మ గ గ రి | రీ - - ||
- - మో - హా ము | చెం - - - | ది - - ||

- - రి రి గ మ గ రి | రీ - - | స రి సా ||
- - నా - - దే - - | - - - | - - త ||

పా - ని ధా ని స రి స రీ । గ మ గ రి । రి రి పా ॥
గి - - రి పో - - - - । యె - - - । - ము ద్దు ॥

- - ప ద పా పా । పా - - । - ప పా ॥
- - లో లు కు - । (శ్రీ) - - । - హ రి ॥.

మ ప ద రి స ని దా ని ద పా । ద ప మా - గ । గ రి రీ ॥
వ - ల - చు - - చు - - । బ్రిం - - - - । దా - - ॥

- - రి గ మ గ రి । రి స రీ । పా - ని ధా ॥
- - లో - - లు - । డై - - । - - - - ॥

ని స రి స రీ - - । స రి గా స రి । సా - - ॥
పో - - - - - - । యె - - - - । - - - ॥

- - ప ద పా పా । ద ప మ గ । గ రి రీ ॥
- - చి లు వ భూ । ష - ణు - । డు - - ॥

- - రి మా ప దా । ద ని ద ప । పా - - ॥
- - దా - రు కా । వ - న - । పు - - ॥

- - పా ద ప ప మ దా । ని స రీ । రి స రీ ॥
- - చె - - - - లు । ల - - । పొ - - ॥

స రి గా స రి సా - - । ని సా ని దా గ రి । సా - - ॥
లా - - - - యె - - । గో - - - - - । - - - ॥

- - సా స ని ద ని స రి స । రీ గ మ । గ రి రీ ॥
- - కు ల - - ము - - న । ణ్యా - - । గ - - ॥

- - స రి గా స రి సా | స ని దా | - గ రి సా ||
- - శా - - జ - ము | తు - డు | - మ - న ||

- - ద రి సా - - | - - సి ని | దా ద నీ ద ||
- - వ ల లో - - | - - త - | గి వి - - ||

- - ప ద ని ద మ ప ద ప మా - గ | రి రి ప మ | పా మ ప ద ప ||
- - పో - - - - - - - - యె - - | - గ - - | ను క - - - ||

దా స ని దా దా గ రి సా | సా - - | - - - - ||
ను ఎ - వ - - - రు | - - - | - - - - ||

**అవతారిక :**

ఈ కీర్తనమునందు "ఎవరెవరు చేసుకున్న మంచిపనులకు వారి వారికి ఫలముల నిచ్చెడి ఓదేవా ! నా యందు దయయుంచి కాపాడుము. ఓదేవా ! నీవు సూర్యుని వంశమునందు జనించిన వాడవైనను మన్మథునికి కన్నతండ్రివైనను నీ సౌందర్యము శతకోటి మన్మథులను మించి యున్నది. నీవు సూర్యచంద్రులను నేత్రములుగా కలిగి యున్నవాడవు భక్తజనుల పాపములను పోగొట్టెడి వాడవు. మునుపు గజేంద్రుని యార్తినిని గ్రక్కున బ్రోచిన దయానిధివి. మృదుభాషణుడవు." అని అయ్యవారు శ్రీరామచంద్రుని కీర్తించుచూ వేడుకొనుచున్నారు. ఎంతో అందమైన సంగీత సాహిత్యములతో నిండియుండెడి యిట్టి కీర్తనములు నేడు విని యానందించుటకును పాడి తరించుటకును కరువై పోవుచున్నది.

దేవగాంధారి - ఆది

ప. శ్రీరఘువర కరుణాకర నీ పదచింతనమే జీవనము ! ॥శ్రీ॥

అ. ప. వారణ రక్షక భక్తజనాఘ ని
వారణ న్మృదు భాషణ సద్గుణ ! ॥శ్రీ॥

చ. మార మారనుత నామనవిని విను
మా రమారమణ మఱవకురా సుకు
మార మా రసనమున నీ నామము
మాఱు మాఱు బల్కను దయసేయుము ! ॥శ్రీ॥

2. వారి వారి మంచికి దగినట్టు
వారి వారి భాగ్యము లివా దే
వారి వారిదా నీల శంబర జి
వారి వారిజాసన జనక హరే ! ॥శ్రీ॥

3. రాజ రాజవందిత పదయుగ దిన
రాజ రాజ నయన పాలితామర
రాజరాజ పూజిత శ్రీ త్యాగ
రాజ రాజ రాఘవననుబ్రోవుము ! ॥శ్రీ॥

ప. సా - - - స ని ద నీ ద | పా - మ | గ రి రీ ||<br>
శ్రీ - - - ర - ఘు - - | - - వ | ర - - ||

రి స రి గ రి స సా | స ని ధా ని స | రి స రీ ||<br>
క - రు - ణా - - | - - - క - | ర - - ||

రి రి నీ ద పా పా | మ గ గ రి | రి స రి ||<br>
నీ - - - ప ద | చిం - - - | త - న ||

సా - - - స ని స ని ధా | ని స రి స రి | మ ప ద ప దా ||<br>
మే - - - - - జీ - - | వ - - - న | ము - - - - ||

2. ని స రి మ రి స రి గ రి స సా | స ని ద ని ద ప ద ప | మా - గ రి ||<br>
శ్రీ - - - - ర - - ఘు - - | - - - - - - - వ - | ర - - - ||

రి స రి గ రి స సా | స ని ధా ని స | రి స రి ||<br>
క - రు - ణా - - | - - - - క - | ర - - ||

రి రి నీ ద పా పా | మ గ గ రి | రి ప రి ||<br>
నీ - - - ప ద | చిం - - - | త - న ||

స ని ధా ని ప రి మ ప ద | - ని స రి స ని | ద ప మ గ రి మ ప ద ||<br>
మే - - జీ - - వ - - | - న - - - - | ము - - - - - - - - ||

సా - - - స ని ద నీ ద | పా - మ | గ రి రీ ||<br>
శ్రీ - - - ర - ఘు - - | - - వ | ర - - ||

సా - - - - - - | - - - - | - - - - ||<br>
\- - - - - - - | - - - - | - - - - ||

అ. ప. పా - - - ప మ దా | ద ని పా స ని ద | - ఠి సా ||
వా - - - ర - ణ | ర - - - - - | - శ ర ||

రి - - - రి గ మ | గ రి రి | రి స రి ||
ఖ - - - క్ర జ - | నా - - | ఘ - ని ||

సా రి స ని సా ని ద ద ద ని ద ప | పా - - | - ప పా ||
వా - - - - - - - ర ణ - - - | - - - | - మృ దు ||

మ గ గ రి రి - - | స రి సా | మ గ రి మ ప దా ||
భా - - ష ణ - - | స - - | ద్గు - - ణ - - ||

చ. పా ప మా గ గ రి | రి స రి గ | ప రి స ప ||
రా జ రా జ వం - | ది త ప ద | యు గ ది న ||

సా స ని ధ ని స రి స రి రి | మ గ రి రి స | రి మ ప ప ||
రా - - జ రా - - న వ య | న పా - లి - | శా - మ ర ||

పా ప మ దా ని సా | రి రి గ మ | గ రి రి రి ||
రా జ - రా జ పూ | జి త శ్రీ - | త్యా - - గ ||

సా ని ని ద ని ద ప పా | మ గ రి రి రి | మ ప ద ప ద ద ||
రా జ - రా - - జ రా | ఘ - వ న ను | బ్రో - - - వు ము ||

సా - - - స ని ద ని ద | పా - మ | గ రి రి ||
శ్రీ - - - ర - ఘు - - | - - వ | ర - - ||

సా - - - - - - | - - - - | - - - - ||
- - - - - - - | - - - - | - - - - ||

**అవతారిక :**

ఈ కీర్తనమునందు 'తాను' అను జీవుడు, మాయామయమును, పంచభూతాత్మకమును అగు శరీరమను గుహయందునించి, ఆ శరీరమను గుహయందు నిలిచి, ఆ శరీరపు లక్షణములైన కామక్రోధాది గుణములకు దాసులై కొట్టుమిట్టాడుచూ, అనంతములగు కర్మలనెడి వలలు, వలయములు తనకుతానే తగిలించుకొనుచూ తిరుగుచున్నాడు. అట్టివాని ఉద్దేశించి" తన గుహలో తానుండే తావు తెలిసికొనగలిగినచో నా మర్మము, అనగా పరమాత్ముడవగు నిన్ను తెలిసికొనుటకు జ్ఞానము కలుగును. అది తెలియక 'నేను' అనుకొనినచో దిక్కు, దారి తెలియదు గదా! కర్మములు అతి బలవంతములు. వానిని తప్పించుకొనుటకు విధికైనను వశముగాదు. నిన్ను తెలిసికొనుటకు యత్నించినచో బలవత్తరములగు కర్మలను తప్పించుకొనవచ్చునేమో! ప్రకృతి స్వభావములైన గుణత్రయములు విజృంభించెడి వేళ యట్టి జ్ఞానమును తెలిసికొనుటకు గాని, సంపాదించుటకుగాని, మానవులు యత్నించరు. పంచభూతములను పొరలను నీవే పంచేంద్రియములుగా నిర్మించి వాని రుచులచే మానవులను త్రిప్పుచున్నావు. నీవు మాత్రము నిరవధికమగు యోగశయ్యపై స్థిరముగనున్నావు. ఓ నిత్యానందరూపా! నా వంటివారిని రక్షించెడివాడవు నీవేకదా" అని అయ్యవారు ఆత్మజ్ఞానమును, పరమాత్ముని లీలావినోదములను సృష్టి రహస్యములను ద్రష్టలు గనుక, తెలిసి చెప్పుచున్నారు.

ఇది దివ్యనామ సంకీర్తనములలోనిదగు ఒక రచన.

దేవగాంధారి - ఆది

ప. తనలోనే ధ్యానించి తన్మయమే గావలెరా! ॥త॥

చ. తన గుహలో దానుండెడు తావును తెలియగ వలెరా! ॥త॥

2. నీ మర్మ మా క్షణమే నిశ్చయమై తెలుసునురా! ॥త॥

3. ఏ నను మాయావేళ నే వంకో తెలియదురా! ॥త॥

4 తొలికర్మమే బలము త్రోయకూడదు విధికి! ॥త॥

5. ప్రకృతి స్వభావములు ప్రజ్వలించుచు నుండ! ॥త॥

6. లక్ష్యము జేయరు మదిలో లక్షాంతరములకైనా! ॥త॥

7. మ్రింగిన కళ్లకు రుచుల మేలుగనే వారెవరు! ॥త॥

8 భూతములైదును నీవు పొరల జేయుచున్నావు! ॥త॥

9. నిరవధి శయ్యపై నీవు నిత్యానందము నున్నావు! ॥త॥

10. శ్రీత్యాగరాజుని చేబట్టి రక్షించెదవు! ॥త॥

ప. రి రి గ మ గ రి రీ | స రి గ రి గ రి స స | సా – ని ధా ||
త న లో – నే – – | ధ్యా – – – – – నిం – – | చి – – – – ||

ప ని ధ రి స స రి రి స | రి మ గ రి | రీ రి స ||
త – – న్మ య మే – – – | గా – వ లె | రా – – ||

చ. మ ప ద ని సా సి ని | దా ద ని ద | పా – – ||
త న గు హా లో – – | తా నుం – – | డే – – ||

ప ద ని ద మ ప ద ప మ గ గ రి | రి స రీ | స ని ధా సా ||
తా – – – వు – ను – తె లి య గ | వ లె రా | రా – – మా ||

రి రి గ మ గ రి రీ | రీ – – | సా – – ||
త న లో – నే – – | – – – | – – – ||

2. మ ప ద ని సా సి ని | దా ద ని ద | పా – – ||
శ్రీ – త్యా – గ – – | రా జు – – | ని – – ||

ప ద ని ద మ ప ద ప మ గ గ రి | రి స రీ | స ని ధా సా ||
చే – – – బ – ట్టి – ర – ఉం – | చె ద వు | రా – – మ ||

రి రి గ మ గ రి రీ | రీ – – | సా – – ||
త న లో – నే – – | – – – | – – – ||

**అవతారిక :**

ఈ కీర్తనమునందు చంచల స్వభావుడగు వానరుడైన సుగ్రీవుడు నిన్ను నమ్మి కొలువగా హితవచనములతో వానిని ఊరడించి వానరరాజ్య పట్టమును గట్టితివిగదా! అట్లే రాక్షసుడై యుండియు, తన యన్న మాటల కోర్వక నిన్ను శరణనగా విభీషణునకు లంకా పట్టమును గట్టితివి కాదా! ఇట్లే భక్తులగువారిని ఎందరినో కాపాడి వారి వారి కష్టములను తీర్చి ఆదుకొన్న నీకు నేను బరువైతినా! నీ మహిమలు పెద్దలవలన విని విన్నే శరణుకొన్న నా మొరాలకింపరాదా'' అని అయ్యవారు శ్రీరామచంద్రుని వేడుకొనుచున్నారు.

### దేవగాంధారి - రూపకం

ప. నా మొరాలకింపవేమి శ్రీరామ ! ॥నా॥

అ. ప. నీ మహిమలు విని విని నే నెంతో నెరనమ్మితి ! ॥నా॥

చ. ఒక వనచరు డలనాడు సహోదరు బాధల తా
ళక మొరలిడ బ్రోచితివి తనకు సుగ్రీవము కాదా ! ॥నా॥

2. ఒక నిశిచరు డన్నమాట లోర్వక శరణనగా
శుక వచనములో నాడు పలుకులన్ని విభీషణమా ! ॥నా॥

3. పూసలు కూర్చిన యటువలె పూని శఠించగ
అసలుగల త్యాగరాజు దాసుడనుమ తెలిసి ! ॥నా॥

ప. సా । సః పః సదప ॥ పదాప । పసా ॥
వా । మొరా - - ల ॥ కిం - - । - - వ ॥

2. - దరి । స రిస నిదప ॥ పదాప । పగరి సా ॥
- నా - । మొ - రా - - ల ॥ కిం - - । - - - వ ॥

3. - దరి । స రిస నిదప ॥ మపదప । నిసరి సా ॥
- నా - । మొ - రా - - ల ॥ కిం - - - । - - - వ ॥

సనిదా । నిదపా దపమగ ॥ రి । - - - - ॥
వే - - । - - - - - - - - ॥ మి । - - - - ॥

స నిధా । ధనిసా రిరి ॥ మపదా । దానిస రిమరి ॥
(కి) - - । రా - - - - ॥ - - - । - - - - - - మ ॥

- రిస । స సః నిదప ॥ దప । పగరి సా ॥
- నా - । మొరా - - - ॥ కిం - । - - - వ ॥

సనిదా । నిదపా దపమగ ॥ రి । - - రిసరి ॥
వే - - । - - - - - - - - ॥ మి । - - - - ల ॥

రిమ । గరిరి ॥ సరిగా । సారిగరిగపా ॥
కిం - । - - వ ॥ వే - - । - - - - - మి ॥

అ. ప. - నిద । పప దపమగ ॥ రిరి । మపదపదా ॥
- నీ - । మహిమ - లు - ॥ విని । వి - ని - వే ॥

ని స రి స | రి రి రి మ || గ రి | రి రి సా ||
నెం - - - | తో నె ర - || న · | మ్మి - తి ||

2. - స ని | ద ప మ గ రి రి || మ గ రి రి | మ ప దా స ని దా ||
- నీ - | మ - హి - మ లు || వి - ని - | వి - ని నే - - ||

ని స రి స | రి మ గ రి || స రి గా | సా రి గ రి గ సా స ని ||
నెం - - - | తో - - - || న - - | - - - - - - మ్మి - తి ||

- రి స | స స ని ద ప || ద ప | ప గ రి సా ||
- నా - | మొ రా - - ల || కిం - | - - - వ ||

స ని దా | ని ద పా ద ప మ గ || రి | - - రి స రి ||
వే - - | - - - - - - - - || మి | - - అ - ల ||

రి మ | గ రి రి || ప రి గా | సా రి గ రి గ సా ||
కిం - | - - వ || వే - - | - - - - - - మి ||

చ. - రి ని | ద ప పా || ప మ పా | ద స ని ద ప ||
- పూ - | ప లు కూ || రి - న | య టు - వ లె ||

ద ప మ గ | రి రి ప రి గా || ప రి | సా ప స ||
పూ - - - | ని ళ జిం - || - - | - చ గ ||

- స ని | ద ప మ గ రి రి || మ గ గ రి | మ ప దా స ని దా ||
- అ - | స - లు - గ ల || త్యా - గ - | రా - - జు - - ||

ని స రి స | రి మ గ రి || స రి గా | సా రి గ రి గ సా స ని ||
ధా - - - | ను ధ మ చు || తె - - | లి - - - - సి - - ||

- రి స | స స ని ద ప || ద ప | ప గ రి పా ||
- నా - | మొ రా - - ల || కిం - | - - - వ ||

స ని దా | ని ద పా ద ప మ గ || రి | - - రి స రి ||
వే - - | - - - - - - - || మి | - - అ - ల ||

రి మ | గ రి రి || స రి గా | సా రి గ రి గ సా ||
కిం - | - - వ || వే - - | - - - - - మి ||

**అవతారిక :**

ఈ కీర్తనమునందు "నీవు తారాధీశుడగు చంద్రునివంటి చల్లని సౌందర్యవంతమగు ముఖము గలవాడవు. తారాధీశుడైన వాలి మదము నణచినవాడవు. నిస్సంగుడవైన ఓ హిమకర కోటి నిభాంగా! నీవు గజేంద్రునికై మహాబలశాలియగు మకరమును హరించినవాడవు. రాజస జనులగువారికి నీవు దూరముగా నుండెడివాడవు. దుర్మతులగు వారికి నీ భీమ బలముచే మదమణచెడివాడవు. త్యాగరాజునిచే నుతియింపబడెడి వాడవగు ఓ రామచంద్రా! నీకు శరణు. పాలయ శ్రీరఘువీరా" అని అయ్యవారు శ్రీరామచంద్రునికి శరణాగతి చెప్పుకొనుచున్నారు. ఇది దివ్యనామ సంకీర్తనముల యందలిదగు రచన.

దేవగాంధారి - రూపకం

ప. పాలయ శ్రీరఘువీర సుకృపాలయ రాజకుమార మాం! ॥పా॥

చ. తారాధీశ వదన తారాధీశ దమన మాం! ॥పా॥

2. హిమకరకోటి నిభాంగ ఏ-హిమకర హరణ నిస్సంగమాం ॥పా॥

3. రాజస జనగణ దూర మక-రాజస మదహర శూరమాం। ॥పా॥

4. శ్రీ దశరథకుల శరణరామ- శ్రీ దాశరథి మదహరణ మాం! ॥పా॥

5. కుమనో జనగణ భీమరామా-సుమనో వారధి సోమమాం! ॥పా॥

6. జయ విజయాఘ విరామ రవి-జయమలాలిత నామమాం! ॥పా॥

7. త్యాగరాజనుత చరణని-త్యాగరాజ ధరసుగుణ మాం! ॥పా॥

ప. మ ప ద ని సా స ని | ద ద ద నీ ద | ప ప ప ప ||
పా - లయ శ్రీ - - | ర ఘు వీ - - | - ర ను కృ ||

మ గ రి రి గ మ గ రి | రి స రి గ | స రి సా ||
పా - ల య రా - - - | జ కు మా - | ర - మాం || ||పా||

చ. మ ప ద ని సా స ని | ద ద ద ని | పా పా ||
త్యా - - గ రా - జ | ను త చ ర | ణ ని ||

మ గ రి రి గ మ గ రి | రి స రి గ | స రి సా ||
త్యాగ రా - - - - జ | ధ ర సు గు | ణా - - మాం ||

మ ప ద రి సా - - | - - - - | - - - - ||
పా - ల య శ్రీ - - | - - - - | - - - - ||

**అవతారిక :**

ఈ కీర్తనమునందు పరమాత్ముడగు శ్రీరామచంద్రుని దివ్యమంగళ స్వరూపమును, అలంకార విభూతిని, వర్ణించుచూ "ఓ మనసా! ఆ స్వామి కన్నులతేజో, సౌందర్యపు నీటో, వేసిన వల్లెవాటో, అభయమిచ్చెడి కేలో, వ్రేళ్లకుగల వుంగరములో, గల్లు గల్లు మను ధ్వనుల నొలికించెడి యాతని పాదుకలో, జాతి కుసుమములచే నలంకరింపబడిన యాతని కేశబంధమో, దుష్టుల దునుమాడే విల్లో, అందలి శరమో, భక్తులను బ్రోచుటకు, ఆర్తులను రక్షించుటకు, ఆ దేవుడు చూపెడి దురమో, ఏదైననూ, ఏ ఒక్కటైననూ జ్ఞాపకముంచుకొనినచో తరింతువు సుమా"యని అయ్యవారు బోధించుచున్నారు. ఇది దివ్యనామ సంకీర్తనలలోనిదగు ఒక రచన.

దేవగాంధారి - ఆది

ప. మఱవకురా నవ మన్మథ రూపుని ! ॥మ॥

చ. నీటో మెల్లని మాటో కన్నుల
తేటో మణి వలె వాటో మనసా ! ॥మ॥

2. కులుకో పావల గిలుకో కపురపు
బలుకో చెక్కుల తళుకో మనసా ! ॥మ॥

3. విల్లో ఘంటల ఘల్లో సుమముల
ఇల్లో సేవపు కొల్లో మనసా ! ॥మ॥

4. కేలో వ్రేలుంగరాలో బంగరు
య్యాలో చెంత నిల్లాలో మనసా ! ॥మ॥

5. శరమో కనకాంబరమో శ్రీకర
యురమో బ్రోచే దురమో మనసా ! ॥మ॥

6. ఆ జన్మము హృద్రాజీవముతో
పూజింతుర త్యాగరాజనుతుని ! ॥మ॥

ప. మ ప ద ర్ స - ని | ద ద ద ని ద | పా ప ప ||
మ ఱ వకు రా - - | న వమ - - | - న్మ ధ ||

ద ప మ గ రి స రి - - | రి ప రి గ | స రి సా ||
యా - - - - పు ని - - | మ రు వ కు | రా - - ||

మ ప ద ర్ సా - - | - - - - | - - - - ||
మ ఱ వ కు రా - - | - - - - | - - - - ||

చ. రి రి గ మ గ రి | రి స రి | గ స రి స ||
నీ టో మె - ల్ల ని | మా - టో | క - న్నుల ||

స ని ధా ని స రి స | రి మ గ రి | రి స రి ||
తే - టో మ రి వ లె | వా - టో - | మ న సా ||

మ ప ద ర్ సా - - | - - - - | - - - - ||
మ ఱ వ కు రా - - | - - - - | - - - - ||

2. రి రి గ మ గ రి | రి స రి | గ స రి స ||
అ జ న్మ ము హ్యా - | ద్రా - జీ | వ ము - తో ||

స ని ధ ని ని స రి స | రి మ గ రి | రి స రి ||
పూ జిం తు ర త్యా గ రా జ | ను తు ని - | మ న సా ||

మ ప ద ర్ సా - - | - - - - | - - - - ||
మ ఱ వ కు రా - - | - - - - | - - - - ||

**అవతారిక :**

ఈ కీర్తనమునందు శ్రీరంగపట్టణమున నెలకొని భక్తులను పరిపాలించెడి రంగనాథుని ఊరేగింపు ఉత్సవమును దర్శించి ఆనందించుచూ "నీవు సౌందర్యమూర్తివై యలంకరించుకొని అశ్వారూఢుడవై యూరేగుచున్నప్పుడు నిన్ను జూచి పురకాంతలు, అంతఃపుర కాంతలు మోహపడి పిలుచుచున్నారయ్యా! నా మనవిని విని రాకూడదటయ్యా, ఓ రంగయ్యా!" అని అయ్యవారు వైభోగ రంగడగు స్వామిని కీర్తించుచున్నారు.

### దేవగాంధారి - ఆది

ప. వినరాద నా మనవి! ॥వి॥

అ. ప. కనకాంగ కావేటిరంగ శ్రీకాంత
కాంతలెల్ల కామించి పిలచితే! ॥వి॥

చ. తేజినెక్కి బాగ తెరువున రాగ
రాజ సతులు చూచి రమ్మని పిలచితే
భాగధేయ వైభోగ రంగశ్రీ
త్యాగరాజనుత తరుణులు పిలచితే! ॥వి॥

ప  - - - నిదపామ | గరిరీ - రి | మాపా ||
- - - వినరాద | నా -ము - - | నవి ||

2. దపమపామనిదపామ | గరీమప | దానిసాని ||
- - - - - వినరాద | నా - ము - | నవి - - ||

3. దనిదపానిదపామ | గరీరిస | రీగమగరి ||
- - - - వినరాద | నా - ము - | నవి - - - ||

4. మపదనిసరిసనిదపామ | గరీరిస | రీగమగరి ||
- - - - - - - వి - నరాద | నా - ము - | నవి - - - ||

5. మపదనిసరిసనిదపామ | గరీసని | ధానిసరీ ||
- - - - - - - వి - నరాద | నా - ము - | నవి - - ||

6. మపదనిసరిసనిదపామ | గరీమప | దానిసరిమ ||
- - - - - - - వి - నరాద | నా - ము - | నవి - - - ||

రీ - సనిదపామ | గరిరీ - రి | మాపా ||
- - వి - నరాద | నా - - - ము | నవి ||

అ. ప. - - - పమపదాస | సనిదాదని | సరిమగ ||
- - - శ - నశాంగ | కా - - వే - | టిరం - గ ||

రీ - సరిసాని | దా - పా - ప | దపామగ ||
శ్రీ - కాంతకాంత | లె - ల్ల - కా | మించిపిల ||

- రి రి మ పా స ని ద పా మ | గ రి రీ - రి || మా పా ||
- చి తే - - వి - న రా ద | నా - - - మ | న వి ||

2. - - - దా ని ద ప మ దా స | స ని దా ద ని | స రీ మ గ ||
- - - శ్రీ - - న - కాం గ | కా - - వే - | టిరం - గ ||

రీ - స రి సా ని | దా - పా - ప | ద పా మ గ ||
శ్రీ - కాం త కాం త | లె - ల్ల - కా | మిం చి పి ల ||

- రి రి మ పా స ని ద పా మ | గ రి రీ - రి | మా పా ||
- చి తే - - వి - న రా ద | నా - - - మ | న వి ||

3. - - - దా ని ద ప మ దా స | స ని ద ప మ గ రి మ | పా ద ని సా రి స ||
- - - శ్రీ - - న - కాం గ | కా - - - - - - వే - | టి రం - - గ - ||

రీ - స రి గా సా రి గ రి గ స | స ని ద ని ద ప మ ప |
శ్రీ - కాం - త కాం - - - - - త | లె - - ల్ల - - కా - |

ద స ద ప మ గ రి స ||
మిం - చి - - - పి ల ||

- రి మా పా ని ద పా మ | గ రీ రి | మా పా ||
- చి తే - వి న రా ద | నా - మ | న వి ||

చ. - - - ప ప పా ప | పా మ పా - ప ద | ని ద మ ప ద ప మ ||
- - - తేజి నెక్కి | కా - గా - తె - | రు - వు - - - న ||

గా రి రీ - రి స రి రి మ గ | గ రి స | రి గ రి స ని ధ ని స ||
రా - గా - రా - జ స తు లు | గూ డి న | - - మ్మ - ని - పి ల ||

రి సా రి - ప మ ప దా ని | స ని దా ద ని | స రి మ గ ||
చి - తే - ఖా - గ ధే య | వై - - భో - | గ రం - గ ||

రి - స రి సా స ని | దా - పా - ప ప | ద పా మ గ ||
శ్రీ - త్యా గ రా జ - | ను - త - త ర | చు గా పి ల ||

- రి రి మ పా స ని ద పా మ | గ రి రీ - రి | మా పా ||
- చి తే - - వి - న రా ద | నా - - - మ | న వి ||

అవతారిక :

ఈ కీర్తనమునందు స్వర గమక వరిక తాళగతులతో విలసిల్లెడి సంగీతమును ఆ సంగీతపు పరమార్థమును తెలిసికొనుటకు అందరికినీ వశమా ? ఇది ధాత వ్రాయవలెను సుమా! ఆకాశము వంటిదగు నీ శరీరమునందుగల ఆత్మారాముని పరబ్రహ్మ స్వరూపము తెలిసికొనుటకును లోకములన్నియు చిన్మయములను జ్ఞానమును పొందుటకును, సుస్వరయుతమైనదియు, గీత, ఉపనిషత్తులు మొదలగు వేద వేదాంగములకు సారమైనదియునగు సంగీతమే మార్గము కదా ! ఎవడు యిట్టి విజ్ఞానముతో సంగీతమును ఆరాధించుచున్నాడో వాడు కదా ధన్యుడు. ఇట్టి భాగ్యము బ్రహ్మ వ్రాసిననే కలుగుచున్నది. అనగా పూర్వజన్మ సుకృతముననే సంగీతమను యోగసాధన యలవడుచున్నది సుమా" అని సీతావరుడగు శ్రీరామచంద్రునికి అయ్యవారు చెప్పుకొనుచున్నారు.

ఇందు జ్ఞాన విషయములగు వాని నెన్నిటినో అయ్యవారు చిన్న చిన్న మాటలలో చెప్పియున్నారు. నిజమునకు సంగీతమను మహా విద్యను ఆరాధించుటకు సామాన్యులకు వశము కాదుగదా ! పూర్వజన్మ సుకృతమున నలవడుచున్న యీ విద్యను క్షుద్రములగు ఫలముల కాశించి జనులు దుర్వినియోగము చేయుచున్నారని అయ్యవారి భావమో యేమోనని తోచుచున్నది.

### దేవ గాంధారి - ఆది

ప. సీతావర సంగీత జ్ఞానము ధాత వ్రాయవలెరా రామ ! ॥సీ॥

అ. ప. గీతాద్యఖిలోపనిషత్సార భూత జీవన్ముక్తుడౌటకు ! ॥సీ॥

చ. ఆకాశ శరీరము బ్రహ్మమనే ఆత్మారాముని తా నెరి జూచుచు
లోకాదులు చిన్మయమనే సుస్వర లోలుడౌ త్యాగరాజ సన్నుత ! ॥సీ॥

ప. - - మ గ రి మ ప దా | ని స రి గ రి స ని ద | - గ రి సా ||
- - సీ - - తా - - | వ - - - ర - - - | - సం - - ||

- - ద ని సా రి స ని సా ని దా | ద ని ద పా | - మ ప మ గ రి ||
- - గీ - - - - - - - త | జ్ఞా - - - | - న - ము - - ||

రి స స రి గ సా సా - ని | ధా ని స రి | స రి గ మా గ ||
- - ధా - - త వ్రా - - | - య - - | - వ లె - - ||

రి - - రి - ప మ పా - | ద ని ద పా | గ మా గ రి ||
రా - - రా - - - - - | - - - - | మా - - - ||

2. సా మ గ రి మ ప దా | ని స రి గ మ | గ రి - స రి గా ||
- సీ - - తా - - | వ - - ర - | - - - సం - - ||

స రి గ రి గ సా - - స ని దా | ద ని ద పా | - మ ప మ గ రి ||
- - - - - గీ - - త - - | జ్ఞా - - - | - న - ము - - ||

రి స స రి గ సా సా - ని | దా ని స రి | స రి గ మా గ ||
- - ధా - - త వ్రా - - | - య - - | - వ లె - - ||

రి - - మ ప దా ని స | రి సా - రి | స ని ద మ మా గ రి ||
రా - - రా - - - - | - - - - | మ - - - - - - ||

- - రి ని దా ప పా | మ గ రి | సా - - ||
- - సీ - తా - - | వ - - | ర - - ||

అప. - - ద ని ద పా - - | మా - గ రి - ప | మ పా - ||
- - గీ - - తా - - | ద్భు - - త - - | లో - - ||

పా పా ద ప ప మ ద దా | ని సి సి ని ద | - గ రి సా ||
ప ని - - - - షు - | శ్వా - - - - | - - - ర ||

2 - - ని ద పా ద ప మ గ రి | గ మ గ రి రి - ప | మ పా - ||
- - గీ - - తా - - - - - | ద్య - - - ఖ - - | లో - - ||

పా పా ద ప ప మ ద దా | ద ని సా స ని దా | ని స రి స రి ||
ప ని - - - - షు - | శ్వా - - - - - | ర - - - - ||

8. గ మ గ రి సా - రి స ని ద ప మ గ రి | గ మ గ రి రి - ప | మ పా - ||
- - - - గీ - - - - తా - - - - | ద్య - - - ఖ - - | లో - - ||

పా పా ద ప ప మ ద దా | ద ని సా స ని దా | ని స రి స రి ||
ప ని - - - - ష - | శ్వా - - - - - | - - - - ర ||

రీ సా - ని దా - - | ద ని సా రి స | రీ - - ||
- భూ - - త - - | జీ - - - - | వ - - ||

రీ గ మ గ రి రి స | స రి గా స రి గ రి స | సా స ని దా ||
న్మ - క్తు - డౌ - - | ట - - - - - - - - | కు - - - ||

ని ద పా మ గ రి - ని ద ని ద పా | మ గ గ రి | రి సా ||
- - - సీ - - - తా - - - | వ - - - | ర - ||

చ. - - - ప పా - - | మా - గ రి | ని ప రి రి ||
- - - అ శా - - | శ - - శ | రీ - - ర ||

గ మా గ రి రి - మ పా | ద ని ద పా | మా - గ రి ||
ము - - - బ్రి - - - | హ్మ - - మ | నే - - - ||

రి గ మ గ రి రి | రి పా రి గ ప | స రి గ రి గ పా ||
- అ - న్మా - - | రా - - - - | ము - - - - ని ||

పా - ని ధ రి ప రి రి - ని | ద నీ ద పా | మా - గ రి ||
తో - - - స - రి జా - - | - - - - | చు - - చు ||

- - ద నీ ద పా - - | మా - గ రీ - ప | మ పా - ||
- - లో - - కా - - | దు - - లు - - | చి - - ||

పా పా ద ప ప మ ద దా | రి స స ని ద | - గ రి సా ||
- న్మ య - - - మ నే | సు - - - - | - స్వ - ర ||

2. - - ని ద పా ద ప మ గ రి | గ మ గ రి రీ - ప | మ పా - ||
- - లో - - కా - - - - | దు - - - లు - - | చి - - ||

పా పా ద ప ప మ ద దా | ద ని సా స ని దా | ని స రి స రీ ||
- న్మ య - - - మ నే | సు - - - - - | స్వ - - - ర ||

3. గ మ గ రి సా - ని ద ప మ గ రి | గ మ గ రి రీ - ప | మ పా - ||
- - - - లో - - - కా - - - | దు - - - లు - - | చి - - ||

పా పా ద ప ప మ ద దా | ద ని సా స ని దా | ని స రి స రీ ||
- న్మ య - - - మ నే | సు - - - - - | స్వ - - - ర ||

- - సా - ని దా - - | ద ని సా రి స | రీ - - ||
- - లో - - లు - - | డా - - - - | త్యా - - ||

రీ గ మ గ రి రి స | స రి గా స రి గ రి గ | సా స ని దా ||
గ రా - - - జ - | స - - - - - - - | - న్నా - - ||

ని ద పా మ గ రి - ని ద నీ ద పా | మ గ గ రి | రీ సా ||
క - - సీ - - - - శా - - - | వ - - - | ర - ||

**అవతారిక :**

ఈ కీర్తనమునందు "నిత్య పూజా కైంకర్యములు ముగిసిన వెనుక కొలువుకూటము నందు శ్రీరామచంద్రుడు పద తీర్చి యున్నాడు. ఈతనిని భరతలక్ష్మణ శత్రుఘ్నులు కొలుచుచున్నారు. మెరుపు బంగరు పటముగట్టి మంచి యలంకారములను భక్తులచే చేయించుకొని సీతామహాదేవితో సింహాసనమున విరాజిల్లుచున్న శ్రీరామచంద్రుని గుణములను నారదాదులు గానము చేయుచున్నారు. రంభాద్యప్సరసలు నాట్యములను ప్రదర్శించుచుండగా దేవరాజగు ఇంద్రుడు, బ్రహ్మ మొదలగువారు వినయముతో కొలుచుచుండగా పుడమి కుమారియగు సీతామహాదేవి గంధము పూయుచుండగా చూచెడి వారికి మేనులు పులకింప దివ్యవైభవమున శేషశాయియగు శ్రీహరి రామ చంద్రుడై కొలువుదీర్చి యున్నాడు. సుశీలురై భక్తితో ఈ స్వామిని సేవించుదము రండ"ని అయ్యవారు పరమభక్తి తాత్పర్యముతో రామచంద్రునియందు శ్రీమహావిష్ణు స్వరూపమును దర్శించుచూ కీర్తించుచున్నారు.

### దేవగాంధారి - ఆది

ప. కొలువై యున్నాడే కోదండపాణి ! ||కొ||

అ. ప. సలలిత మతులై సారెకు శీలురై
వలచుచు కోరి వచ్చి సేవింపరే ! ||కొ||

చ. జనకజ భరతాదులతో మంచి నైవేద్యంబుల
చనువుగ వేడుక నారగించి మెరుపుకోట్ల గేరు
కనక పటము సొమ్ములను ధరించి వేదోక్తమైన
సనకవచనములచే తోషించి శ్రితుల పోషించి ! ||కొ||

2. వరమగు వాసనలు పరిమళింప సన్నిధిలో వెలుగుచు
సురవారసతులు బాగ నటింప ఆదిగాక పరా
శర నారదమును లెల్ల నుతింప ఎంతెంతో వెనరున
సురపతి వాగీశులు సేవింప మేను పులకింప ! ||కొ||

3. ఉడురాజముఖుడు శేష శయ్యపైని చెలంగగని
పుడమికుమారి సుగంధము పూయ నమ్మినవారలకే
కడగంటిని కోరిన వరమీయ త్యాగరాజు వెనరుచ
అడుగడుగుకు మడుపుల నందీయ శ్రీరామయ్య ! ||కొ||

ప. - - సని దా నిదపా | పాదపమగ | రిసరిమ ||
- - కొలువై - - - | యు - - - - | న్నా - - - ||

పా - - - - రిద | - దపప | మపదని ||
దే - - - కో - | - దం - ద | పా - - - ||

2. సరిసని దా నిదపదనిద | మపదపమా - గ | రిసరిమ ||
- ణికొలువై - - - - - - - | యు - - - - - - | న్నా - - - ||

గమగరిరిమగరి | - మపదా | నిసరిమా రిసనినిద ||
దే - - - - కో - - | - దం - ద | పా - - - - - - - - ||

3. దరిసని దా నిదపదనిద | మపదపమా - గ | రిసరిమ ||
- ణికొలువై - - - - - - - | యు - - - - - - | న్నా - - - ||

గమరిగరిసనిధ | - నిసరిరి | మపదనిసారిసనిద ||
దే - - - - కో - - | - దం - - ద | పా - - - - - - - - - - ||

దరిసని దా నిదపా | పా దపమగ | రిసరిమ ||
- ణికొలువై - - - | యు - - - - | న్నా - - - ||

గమగరిరి - - | సా - - | - - - - ||
దే - - - - - - | - - - | - - - - ||

అ. ప. - - పపమగరి | రిసరిమ | పా - - ||
- - నలిని - త | మ - తు - | లై - - ||

- - పాపమదదా | పా సనిదా | - - గరిసా ||
- - సా - - రెకు | శి - - - | - లు - లై ||

2. - - సి ని దా ని ద పా | ద ప మ గ రి మ | పా - - ||
- - వ ల వి - - త | మ - - - తు - | లై - - ||

- - పా ద ప ప మ ద దా | ని స రీ మ రీ సి ని ద | - గ రీ సా ||
- - సా - - - - రెకు | శి - - - - - - - - | - లు - లై ||

- - రీ రీ గ మా గ రీ | సా రీ గ రీ - గ | సా స ని దా ||
- - వ ల చు - - చు | కో - - - - - - | రి - - - ||

- - ద ద పా మ గ | రీ మ మ | దా మ ప ||
- - వ - చ్చి నే - | - విం - | - వ - ||

ద రీ సి ని దా ని ద పా | పా ద ప మ గ | రి స రి మ ||
రే - కొ లు వై - - - | యు - - - - - | న్నా - - - ||

గ మ గ రి రీ - - | సా - - | - - - - ||
డే - - - - - - | - - - | - - - - ||

చ. ద ద స ని ద ద పా | పా ద ప మ గ | రి స రి మ ||
జ న క జ ల ర కా | దు ల - తో - | మం - చి - ||

పా - - - - ప మ | దా - - | సా స స ||
- - - - - నై - | వే - - | ద్యం బు ల ||

ద రి సి ని ద ద ప ప | పా ద ప మ గ | రి ప రి మ ||
చ ను వు న వే - డు క | నా - - - ర | గిం - - - ||

పా - - - ద ద ద | సా - స | సా - స ||
చి - - - మెరుపు | కో - ట్ల | గే - రు ||

ద రీ స ని ద ద ప ప | పా ద ప మ గ | రి స రి మ ||
క న క ప ట్ట ము ధో - | మ్ము లు - ధ రి | యిం - - - ||

పా - - - - దద । సా - సా । సా - సా ॥
చి - - - - వే - । రో - క్ష । మై - న ॥

దరిసనిదదప ప । పాదపమగ । రిసరి ॥
సనక వచనములు । చే - - తో - । షిం - - ॥

గమగరిరిరిద । - దపా । మపదని ॥
చి - - - - శ్రితు । - అపో । షిం - - - ॥

సరిసని దానిదపా । పాదపమగ । రి సరిమ ॥
- వకోలువై - - - । యు - - - - । నా - - - ॥

గమగరిరి - - । సా - - । - - - - ॥
డే - - - - - - । - - - । - - - - ॥

**అవతారిక :**

ఈ కీర్తనము నందు కరుణా సముద్రుడగు శ్రీరామభద్రుని కీర్తించుచూ "నా పాపములు నాతో నుంటే నీ బిరుదులకేమి బ్రతుకు? భక్తుల పాపములు పోగొట్టి రక్షించెడి వాడవను బిరుదు గల వాడవు గదా! నన్ను కాపాడవలదని ఏ పాపులైనా చెప్పియున్నారా!" అని అయ్యవారు శ్రీరామచంద్రుని వేడుకొనుచున్నారు.

క్షీర సాగరము జ్ఞాపకమునకు వచ్చినప్పుడును, ఫణి తల్ప శయనుఁడగు పరమాత్ముని మూర్తిమనస్సునందు పొడగట్టినప్పుడును, అయ్యవారికి దేవగాంధారి మనస్సునందు తళుక్కుమని మెరయునో యేమో! క్షీరసాగరశయన, కరుణా సముద్ర వంటి కొన్ని రచనలు నిజమునకు క్షీరసాగరము నందలి వయ్యారములగు అలల వంటి సంగతులతో సృష్టించినారు. కర్ణాటక సంగీతమునందలి గమక పరికాదులు, యింపు సొంపులు యీ రాగమునందు చూపెడి యుదాహరణములగు రచనలు అప్పటికి, యిప్పటికి, బహుశః ఎప్పటికినీ యివియేనేమో, అనుకొన్నను అతిశయోక్తి కాదు.

## దేవగాంధారి - ఆది

ప. కరుణా సముద్ర రామ కావలె శ్రీరామ భద్ర! ॥క॥

అ. ప. శరణాగత హృచ్ఛిద్రశమన నిర్జిత నిద్ర! ॥క॥

చ. నా పాపము నాతో నుంటే శ్రీప నీ బిరుదు కేమి బ్రతుకు
ఏ పాపుల కాపమో ఎందుకీ చలము త్యాగరాజ నుత! ॥క॥

ప. పా మా పా - - | - - - - - | - - మ ప ||
క రు ణా - - | - - - - - | - - న - ||

ద ప ప మ మ గ గ రి | రీ - - | రి స రి ||
ము - - - ద్రా - - - | - - - | రా - మ ||

2. పా మా పా - - | - - - - - | - - మ ప ||
క రు ణా - - | - - - - - | - - న - ||

ద ప మ ప ద ప ద మ మా గ రి | రీ - - | రి స రి ||
ము - - - - - - ద్రా - - - - | - - - | రా - మ ||

3. పా మా పా - - | ప మ దా | - - ద ని ||
క రు ణా - - | - - - | - - న - ||

సా - స ని ద ని ద పా | మ గ గ రి | రి స రీ ||
ము - - - ద్రా - - - | - - - - - | రా - మ ||

4. పా మా పా - - | ప మ దా | - - ద ని ||
క రు ణా - - | - - - | - - న - ||

సా రి స స ని స ని దా ని ద పా | ద ప మ గ రి | రి స రీ ||
ము - - - - - - - ద్రా - - - | - - - - - | రా - మ ||

5. పా మా పా - - | ప మ దా | - - ని స ||
క రు ణా - - | - - - | - - న - ||

రి గ మా గ రి స ని దా | ని ద పా ద ప మ గ | రి స రి ||
ము - - - ద్రా - - - | - - - - - - - - | రా - మ ||

6. పా మా పా - - | ప మ దా | - - ని స ||
క రు ణా - - | - - - | - - న - ||

సి ని దా ని ద పా ద ప మా మ గ రి | రి స రి | సా - - ||
ము - - - - - ద్రా - - - - - | శా - - | ము - - ||

రి ప మా మ గ గ రి | రి ప రి గ | స రి పా ||
శా - వ వే - - - | [illegible] - - - | - - - ||

ప ని ధా ని స రి | గ మ గ రి | రి - - ||
రా - - వ - - | భ - - - | ద్రా - - ||

పా మా పా - - | - - - - | - - - - ||
క రు ణా - - | - - - - | - - - - ||

అ. ప. దా ద ని సా - - | సా - - | సా సా ||
శ ర - ణా - - | - - - | గ త ||

ని సా ని దా - - ద ని సా | రి - - | గ మా గ రి ||
హృ - - - - చ్ఛి - - | - - - | ద్ర - - - ||

2. సా - ని దా ద ని ద పా | ని ద ప మ దా | - ని సా ||
శ - - ర ణా - - - | - - - - - - | - గ త ||

ని సి రి మ గ రి రి | స రి గ సి | రి సి సా ||
హృ - - - చ్ఛి - - | - - - - | ద్రా - - ||

స ని ద రి సా - - ని సా ని | దా - గ రి | సా - - ||
శ - మ - న - - ని - - | - - - క్షి | త - - ||

పా రి సి సి ని సి ని దా ని ద పా | పా ద ప ప మ ప మ | మ గ మ గ రి ||
ని - - - - - - - - - - - | ద్రా - - - - - - - | - - - - - ||

పా మా పా - - | - - - - | - - - - ||
క రు ణా - - | - - - - | - - - - ||

చ. దా - - పా - - | - - మ ప | దా ని ద పా ||
నా - - పా - - | - - ప - | ము - - - ||

మ ప దా ని ద పా - - | ద ప మ గ | రి స రి ||
నా - తో - - - - - | నుం - - - | చే - - ||

రి ప మా మ గ గ రి | రి స రి | స రి గ స ||
శ్రీ - వ సి - - - | వి - రు | దు - - - ||

స ని ధా ని స రి | గ మ గ రి మ | పా - - ||
కే - మి బ్ర - తు | కు - - - - | - - - ||

ద నీ ద పా - - ప మ | దా - - | - ని సా ||
ఏ - - - - - పా - | - - - | - పు ల ||

ని సా ని దా - - ద ని సా | రీ - - | గ మా గ రీ ||
శా - - - - - వ - - | - - - | మో - - - ||

స ని ద రి సా - - ని సా ని | దా - గ రి సా సా ||
ఎం - - - దు - - కీ - - | - - చ - ల ము ||

సా రి స స ని స ని దా ని ద పా | పా ద ప ప మ ప మ | మ గ మ గ రి ||
త్యా - - గ - - - రా - - జ | ను - - - - - - | - - - - - త ||

పా మా పా - - | - - - - | - - - - ||
క రు ణా - - | - - - - | - - - - ||

**అవతారిక :**

ఈ కీర్తనము నందు భక్తతత్పరతతో తాను జరుపుకొను రామ తారక మంత్రోపాసనయు, పూజాదికములును, సేవా కైంకర్యములును అన్నియు తనచుట్టు నుండెడి మహాత్ములగు సంతజనులకు సమ్మతియై యున్నదే అనెడు ఆనందమును పొందుచూ "నీ జపముల వేళ ఈ జగముల నన్నిటనూ తలచిన వారికి నీవే కనబడుచుందువు. నిన్ను నుతించుచూ నీ గుణములను పాడుచూ నీ కొరకై వేడుచు ఆనందముతో నర్తనము చేయుచు నిన్ను రమ్మని వేడుచు దేహాది పంచేంద్రియములనూ మరచి యుండుట కన్న యానందమేమియున్నది. ఇది భక్తి గల జనులందరికీ ఆనందము కలిగించుచున్నప్పుడు దాని కన్న బ్రహ్మానందకరమైన విషయమేమున్నది" అని అయ్యవారు ఆనంద పారవశ్యమున పాడుకొనుచున్నారు.

**రాగ లక్షణము :**

బిలహరి ప్రాచీనము. రక్తిరాగము. భాషాంగము. ఇప్పటి వాడుక ప్రకారము 29వ మేళమగు శంకరాభరణ జన్యము.

ఆరోహణ : స రి గ ప ద సా

అవరోహణ : సా ని ద ని ద ప మ గ రి స

'ద ని ద ప' అనునప్పుడు కైశికి నిషాదము పలుకుచున్నది. అదియే భాషాంగ స్వరము. ఇందు ప్రాచీన వాగ్గేయకారుల రచనలనేకములు కనబడుచున్నవి. వేంకటమఖి సంప్రదాయము నందునూ ఈ రాగస్వరూపమును యిట్లే చెప్పియున్నారు. కలగలుపులు లేక కొన్ని శతాబ్దముల నుండి స్వస్వరూపమును కాపాడుకొనుచూ నిలిచియున్న భాషాంగ రాగములలో నిది యొకటి. ఇందు ఆరోహణావరోహణము లెట్లున్నను 'స ని రీ స', 'సా ని ని ద' అనియు, 'మ గ రి మ గ రి స' అనియు 'గ ప ద నీ' అనునప్పుడు కాకలి నిషాదము నందు కంపి గమకముతో దిగుటయు మొదలగు కొన్ని విశేష ప్రయోగములు ప్రాచీనుల రచనల యందు కనబడుచున్నవి. వీటిని 'మ గ రి తు' అనుటకు బదులు 'మ గ రి గ', 'స ని రి సా' అనుటకు బదులు 'స ద రీ సా' వంటి సర్దుబాటులు చేసినచో మనము వినుచున్న రచనల యందలి సౌందర్యములు కొరవడుచున్నవి గనుక అట్టి ప్రయోగములు వచ్చినచోట్ల వాని యందు పలుకుచున్న విధముగనే స్వరములు వ్రాయుట జరిగినది. సహృదయులు గమనించి అవసరమనుకొనినచో దిద్దుకొని పాడుకొందురు గాక !

## బిలహరి - రూపకం

ప. ఇంతకన్నానందమేమి? ఓ రామ రామ! ॥ఇం॥

అ. ప. సంత జనుల కొల్ల సమ్మతియైయుండ! ॥ఇం॥

చ. ఆడుచు నాదమున పాడుచు ఎదుట రా
వేడుచు మనసున గూడి యుండేది చాలు! ॥ఇం॥

౨. శ్రీహరి కీర్తనదే దేహాది ఇంద్రియ స
మూహములు మఱచి సోహమైనదె చాలు! ॥ఇం॥

౩. నీ జపముల వేళ నీ జగములు నీపై
రాజిల్లు నయ్య త్యాగరాజ నుత చరిత్ర! ॥ఇం॥

ప. పా | స̇ ని ద ని పా || దా - ప | - మ గ రి మ గ రి ||
ఇం | త - - - క || న్నా - నం | - ద - మే - - - ||

పా | స రి గా రి గ || ప ద | స̇ ని ద ప మ గ మ ద ||
మి | ఓ - - - రా || - మ | రా - - - మ - - - ||

౨. స̇ రి̇ గ̇ రి̇ | స̇ ని ద ని పా || దా - ప | - మ గ రి మ గ రి ||
ఇం - - - | త - - - క || న్నా - నం | - ద - మే - - - ||

పా | స రి గా రి గ || ప ద | స̇ ని ద ప మ గ ప ద ||
మి | ఓ - - - రా || - మ | రా - - - మ - - - ||

౩. స̇ రి̇ గ̇ రి̇ | స̇ ని ద ని పా || ప ద స̇ ప | ద ప మ గ రి మ గ రి ||
ఇం - - - | త - - - - || న్నా - - నం | - - ద - మే - - - ||

పా | స రి గా రి గ || ప ద | స̇ ని ద ప మ గ ప ద ||
మి | ఓ - - - రా || - మ | రా - - - మ - - - ||

4. స రి గ రి । స ని ద ని పా ॥ ప ద స ప । ద ప మ గ రి మ గ రి ॥
ఇం - - - । త - - - క ॥ నా - - నం । - - ద - మే - - - ॥

పా । స ని ద ప మ గ రి గ ॥ ప ద రి । స ని ద ప మ గ రి ద ॥
మి । ఓ - - - రా - - - ॥ మ రా - । - - - - మ - - - ॥

5. స రి గ రి । స ని ద ని పా ॥ ప ద స ప । ద ప మ గ రి మ గ రి ॥
ఇం - - - । త - - - క ॥ న్నా - - నం । - - ద - మే - - - ॥

పా । రి గ ప ద స రి గ మ ॥ గ రి స ని । ద ప మ గ రి గ మ ద ॥
మి । ఓ - - - రా - - - ॥ మ - రా - । - - - - మ - - - ॥

6. స రి గ మ । గ రి స ని ద ప ॥ ప ద స ప । ద ప మ గ రి మ గ రి ॥
ఇం - - - । త - - - క - ॥ న్నా - - నం । - - ద - మే - - - ॥

పా । గ రి స ని ద రి స ని ॥ ద ప ద ప । మ గ రి స రి గ ప ద ॥
మి । ఓ - - - - రా - - ॥ - మ రా - । - - - మ - - - - ॥

పా । స ని ద ని పా ॥ ద ని ద ప । - - మ గ రి మ గ రి ॥
ఇం । త - - - క ॥ న్నా - - నం । - - ద - మే - - - ॥

పా । - - - - ॥
మీ । - - - - ॥

అ. ప. - ప మ । గ ప ప ద ॥ పా । స ని దా ప ద ॥
- సం - । త జ ను ల ॥ కొ । - - - - ల్లి ॥

2. - ప మ । గ ప ప ద ॥ స రి గ మ । గ రి స ని ద ప ॥
- సం - । త జ ను ల ॥ కొ - - - । - - - - - ల్లి ॥

ధా । గ రి సా ॥ గ రి స ని । ద ప మ గ రి గ ప ద ॥
న । మ్మ - తి ॥ దై - - - । యుం - - - డ - - - ॥

సా । స ని ద ని పా ॥ ద ని ద ప । - - మ గ రి మ గ రి ॥
ఇం । త - - - క ॥ న్నా - - నం । - - ద - మే - - - ॥

సా । - - - - ॥
మి । - - - - ॥

చ. - ద స । ద పా - మ గ రి మ ॥ గ ప ప రి । గ పా ప ॥
- నీ - । జ - - వ - - - ॥ - - ము - । ల వే ళ ॥

గ రి గ । ప ద స స ని ॥ ద ని ద ప । - - మ గ గ రి సా ॥
ఈ - - । జ గ తి లో - ॥ నీ - - వై । - - యుం - - - డ ॥

- ద । రి స రి గ ప ॥ మ గ గ రి । స స ని ద ప ద ॥
- రా । జి ల్లు - - - ॥ న - - - । య్యా శ్యా- - - గ ॥

ద రి । స రి స ని ద ప ॥ ప ద స ని । ద ప మ గ రి గ ప ద ॥
రా - । జ - వి - సు త ॥ చ - రి - । - - త - - - - - ॥

సా । స ని ద ని పా ॥ ద ని ద ప । - - మ గ రి మ గ రి ॥
ఇం । త - - - క ॥ న్నా - - నం । - - ద - మే - - - ॥

సా । - - - - ॥
మి । - - - - ॥

**అవతారిక :**

ఈ కీర్తనము నందు అయ్యవారికి సంబంధించిన ఒక చిన్న ఇతిహాసమును పెద్దల వలన వినుచున్నాము. అయ్యవారి సోదరుడు తమ్మునిపై కోపముతో నిత్య కైంకర్యములతో కొలుసిల్లుచున్న రామ పంచాయతన విగ్రములను తమ్మునియింటి నుండి దొంగతనముగా ఎత్తుకొనిపోయి కావేరి యందు పడవైచెనట. అయ్యవారు అలవాటు ప్రకారము మరుదినమున చూచుకొనగా విగ్రహములు కనబడక అత్యంత చింతాక్రాంతులై కొన్ని దినములు గడిపి తీర్థయాత్రలకు పోయి అనేకములగు దేవాలయములందు తన గానకైంకర్యమును దేవీదేవతామూర్తులకు జరిపించుకొని బహువేదనతో నుండగా శ్రీరామచంద్రుని స్వప్న దర్శనమై స్వామి తాను కావేరీ జలముల యందున్నానని సెలవిచ్చినారట. అప్పుడు అయ్యవారు పరుగు పరుగున పోయి కావేరీ జలముల యందు వెదకుకొనగా వారికి తిరిగి పంచాయతన విగ్రహములు దొరికినవట. అప్పుడు బ్రహ్మానందముతో వారు బిలహరి రాగమునందలి యీ కీర్తనయు, అసావేరి రాగమునందుగల 'రార మాయింటిదాక' అను కీర్తనమును పాడుకొనుచూ అతి వైభవముగా ఆ విగ్రహములను గొనివచ్చి శాస్త్రోక్తముగా సంప్రోక్షణాదులను జరిపించుకొని తనియింట పునః ప్రతిష్ఠించుకొని తిరిగి నిత్య పూజాకైంకర్యాదులను జరుపుచూ కాలము గడిపినారట. ఇట్టి యితిహాసములు మహాత్ములకు సంబంధించినవి తెలిసినవారు లిఖిత పూర్వకముగానుంచుట ధర్మమని యిచ్చట పొందుపరచడమైనది.

ఈ కీర్తనమునందు "ఇనకులమునందు పుట్టిన ఈ శ్రీరామచంద్రుడు, సీతానాయకుడు సింహాసనము నందుండగా, భరత లక్ష్మణ శత్రుఘ్నులు ఛత్ర చామరములను పట్టుచుండగా పవమాన సుతుడగు ఆంజనేయుడు పాదము లొత్తుచుండగా సుగ్రీవ విభీషణాదులు వినుతి చేయుచు కొలుచుచుండగా కన్నుల పండువుగా నేడు నాకు కనబడినా"డని అయ్యవారు బ్రహ్మానంద భరితులై రామ పంచాయతన సాక్షాత్కారమును వర్ణించుచున్నారు.

బిలహరి

ప. కనుగొంటిని శ్రీరాముని నేడు ! ॥౧॥

అ. ప ఇనకుల మందు ఇంపుగాను బుట్టి
ఇలలోన సీతా నాయకుని నేడు ! ॥౧॥

చ. భరత లక్ష్మణ శత్రుఘ్నులు కొలువ
పవమాన సుతుడు పాదముల బట్ట
ధీరులైన సుగ్రీవ ప్రముఖులు
వినుతి సేయ త్యాగరాజ నుతుని నేడు ! ॥౧॥

ప. - - - గ పా - దా - రి | పా - స ని | ద పా - ప ద ని ||
- - - క ను - గొం - టి | ని - శ్రీ - | రా - - - ము - ||

2 ద పా మ గ రి గ పా - దా - రి | స ని ద ప ద రి స ని | ద పా - ప ద ని ||
ని - నే - డు క ను - గొం - టి | ని - - - - - శ్రీ - | రా - - - ము - ||

3 ద పా మ గ రి గ పా - దా - రి | స రి గ మ గ రి స ని |
ని - నే - డు క ను - గొం - టి | ని - - - - - శ్రీ - |

ద ద గ రి స ని ద ని ||
రా - - - ము - - - ||

4. ద పా మ గ రి గ పా - దా - రి | స ని ద ప మ గ ప | ద గ రి స ని ద ని ||
ని - నే - డు క ను - గొం - టి | ని - - - - - శ్రీ | - రా - - - ము - ||

5. ద పా మ గ రి గ పా - దా - రి | స ని ద ప మ గ ప |
ని - నే - డు క ను - గొం - టి | ని - - - - - శ్రీ |

స రి గ మ గ రి స ని ||
- - రా - - - ము - ||

ద పా మ గ రి గ పా - దా - రి | సా - - | - - - - ||
ని - నే - డు క ను - గొం - టి | ని - - | - - - - ||

అ. ప. - - - ప మ గ పా ద | సా - సా - స ని | ద ద రి స రి ||
- - - ఇ - న వం శ | ము - న - యిం - | పు గా - - ను ||

2. స ని ద పా - ప మ గ పా ద | సా - సా - స రి | గ మ గ రి స ని ద రి ||
పు - - ట్టి - ఇ - న వం శ | ము - న - యిం - | పు - గా - - - ను - ||

3. సనిదపా - పమగపాద | సా - సా - సరి | గమగరిసనిదరి ||
పు - - ట్టి - ఇ - నవం శ | ము - న - యిం - | పు - గా - - - ను - ||

4. సనిదపదపమగరిగపదసని | దరిసరిస రి |
పు - ట్టి - ఇ - న - వం - - - శ - | ము - - నయి - |

గమగరిసనిదరి ||
పు - గా - - - ను - ||

సనిదపద దగరిరి | సా - సా - దరి | సనినిదప ||
పు - ట్టి - యి లలో - వె | ల - యు - సీ - | - తా - - ప ||

పదపమగరిగపా - దా - గరి | సా - - | - - - - ||
తి - - ని - - కను - గొం - టి - | ని - - | - - - - ||

చ. - - - పనిదపాప | పదపమగరిమగ | ప దా సని ||
- - - భ - ర త ల | త్మ - - ణ - - శ - | తృ ఘ్ను లు - ||

2. దపాపా - పదనిదదపమగరిగ | పా - పా - మగ | ప దా సని ||
కొలు వ - భ - ర - త - - - ల - | త్మ - ణ - శ - | తృ ఘ్ను లు - ||

3. దపాపా - పదసనిదపమగరిగ | పా - పా - మగ | ప దా సని ||
కొలు వ - భ - ర - త - - - ల - | త్మ - ణ - శ - | తృ ఘ్ను లు - ||

4. దపాపా - దరిసనిదపమగరిగ | పా - పా - మగ | ప దా సని ||
కొలు వ - భ - ర - త - - - ల - | త్మ - ణ - శ - | తృ ఘ్ను లు - ||

దపాపా - పనిదద పమగగరి | సనీ ధా - సరి | గరి గపమగ ||
కొలు వ - వ - వమా - - - న - | సుతు డు - పా - | దము - - లు - ||

ANNAMACHARYA KALA MANDIRAM
TIRUPATI.
No........R............
LIBRARY

1. పా - పా - ప మ గ పా ద | సా - సా - స ని | ద ద రి స రి ||
ఐ - ట్టి - ధీ - రు లై న | సు - గ్రీ - వ - | - ప్ర - ము ఖు ||

2. స ని ద ప ప మ గ పా ద | సా - సా - స రి | గ మ గ రి స ని ద రి ||
లు - - - ధీ - రు లై న | సు - గ్రీ - వ - | - - ప్ర - ము - ఖు - ||

3. స ని ద ప ద ప మ గ రి గ ప ద స ని | ద రి స రీ స ని | ద ద రి స రి ||
లు - - - ధీ - రు - లై - - - న - | సు గ్రీ - - వ - | - ప్ర - ము ఖు ||

4. స ని ద ప ద ప మ గ రి గ ప ద స ని | ద రి స రీ స రి |
లు - - - ధీ - రు - లై - - - న - | సు గ్రీ - - వ - |

గ మ గ రి స ని ద రి ||
- - ప్ర - ము - ఖు - ||

స ని ద ప ద ద ద గ రి రి | సా - సా - ద రి | స స ని ద ప ||
లు - - - వి ను త సే - య | త్యా - గ - రా - | జ ను - తు ని ||

ప ద ప మ గ రి గ పా - దా - గ రి | సా - - | - - - - ||
నే - - డు - - క ను - గొం - టి - | ని - - | - - - - ||

**అవతారిక:**

ఈ కీర్తనమునందు "శ్రీరామచంద్రా! భక్తులపై నీ కటాక్ష వీక్షణములు జరపినచో వారికి యెట్టి యానందము కలుగునో చెప్పుచున్నాను. తల్లి తన పిల్లలను ప్రేమ దృష్టితో చూచినంతనే వారికి కలిగిన అసంతృప్తులన్నియు తొలగి సుఖము కలుగును. భక్తజనులు సాధు సంగతులయందు తమ కాలమును గడిపినప్పుడు నీ సన్నిధిని యున్నట్లు సంతోషము కలుగును. ఆకలిగొనియున్నపుడు మృష్టాన్న భోజనమును తినిపించినచో అయన్నదాతల యందు నిన్ను చూచిన సంతోషము కలుగును. దుర్భర దారిద్ర్యమున పడి అపలచే కొట్టుమిట్టాడు చున్నపుడు ధన కనకము లభ్భినవానికి ఆ ధనముల యందు నీకృపాదృష్టులే కనిపించును. ఎవని యందు నీ దయాదృష్టి కలుగునో వానికి సింహాసనాధ్యక్షత, బ్రహ్మాది దేవ పదవులును మొదలగునవి కలిగి ఆనందము నిచ్చుచున్నవి. ఇట్టిదగు నీ కడకంటి చూపు నాయందు ప్రసరింపరాదా! ఓ సరసీరుహనయనా! శ్రీరామచంద్రా" అని అయ్యవారు రామప్రభువును ప్రార్థించుచున్నారు. ఇదియును దివ్యనామ సంకీర్తనముల యందలిదగు ఒక రచన.

బిలహరి - చాపు

ప. సరసీరుహ నయన నీ కటాక్షమే చాలు సజ్జన జీవన ! ॥స॥

చ. మీన మర్భకుల కామించి కన్నట్లు
దాన మీ లంకను దయజూచినట్లు ! ॥స॥

2. సాధు సంగతి నేను సల్పిన యట్ల
మాధుర్య భోజనముటు జేసినట్లు ! ॥స॥

3. ధన కనకము లెల్ల దగిలిన యట్లు
దినము దురాసల దీరినయట్ల ! ॥స॥

4. సింహాసనమున జెలగిన యట్ల
బ్రహ్మేంద్ర పట్టాను భవమంది నట్ల ! ॥స॥

5. వాలుగొక్క పది భువన మేలినట్ల
కలుగు కులము లెల్ల కడతేరినట్ల ! ॥స॥

6. రాజీవ భవనుత రమణీయ చరిత
కలుగు కులము లెల్ల కడ తేరినట్ల ! ॥స॥

ప. స సా । స ని రి స స ని ని ద ।। దా - పా - । ద ప మ గ గ రి గ రి ।।

ప ర । సీ - - - - - - - - ।। రు - హా - । న - - - య - - - ।।

సా - । స ని రి స స ని ని ధ ।। సా - । రి గా ।।

న - । నీ - - - - - కే - ।। టా - । కుయు ।।

పా - । ద ప మ గ రి గా రి ।। మ గ ప । ప ద సా ।।

శా - । లు - - - - - - - ।। స - - । జ్జ - న ।।

స రి గ మ గ రి । సా - ని ద ప ।। ద ప మ గ రి స । రి గ ప ద సా ।।

శ్రీ - - - - - । వ - - న - ।। రా - - - - - । మా - - - - ।।

స సా । స ని రి స స ని ని ద ।। ప ద సా । - - - - ।।

ప ర । సీ - - - - - - - - ।। రు - హా । - - - - ।।

చ. దా - । దా ద ప మ గ ।। గ రి గా । గ రి గ పా ।।

మీ - । న మ - - - ।। ర్భ - కు । అ - - శా ।।

పా - ద స । స ని ని ద ద ప ।। మ గ పా ద । సా - - ।।

మిం - - - । చి - - - కే - ।। న్న - - - । ట్లు - - ।।

స రి గ మ గ రి । సా - ని ద ప ।। ప ద రి స ని ద । పా మ గ గ రి ।।

దా - - - - - । న - - మీ - ।। లం - - - - - । కే ను - - - ।।

గ ప ద ప । మ గ గ రి సా ।। స ని ధా సా । రి గ ప ద సా ।।

ద - య - । జా - - - చి ।। న - - - । ట్లు - - - - ।।

స సా । స ని రి స స ని ని ద ।। ప ద సా । - - - - ।।

ప ర । సీ - - - - - - - - ।। రు - హా । - - - - ।।

అవతారిక :

ఈ కీర్తనము నందు 'వాసు దేవుడవగు నీవు సాగరశయనుడవై యుండియు నీ భక్తులను భవ సాగరము నుండి దాటించు చున్నావు. నీ చిద్విలాసములను తెలిసికొనుటకు యత్నించెడి వారగు ఇంద్రాదులు తమ హృదయ కమలముల యందు నిన్ను నిలుపుకొని పూజింతురు. సుజనులను పాలించెడి వాడవగు నీవు ఆకాశ శరీరుడవు. భాగవతులైన వారిని రక్షించెడి ఓ నీరజనయనా! నాయందు కృప జూపవయ్యా!'' అని అయ్యవారు శ్రీరామ చంద్రుని విరాట్ స్వరూపమును కొనియాడు చున్నారు.

సంగీత పరముగా యీ కీర్తనమునందొక విశేషము కనబడుచున్నది. బిలహరి రాగము నందు అవరోహణ క్రమముగా 'స, ని, ద, ప, గ' యను స్వరములతో ఒక్కొక్క పంక్తిని ప్రారంభించుట యందు అయ్యవారు రాగమునందలి రక్తివంతములైన ప్రయోగములను ఎత్తి చూపినారా యని తోచుచున్నది. ఇందు నిజమునకు మధ్యమము నుండియు, రిషభము నుండియు ప్రారంభముకాగల చరణములు లుప్తములై పోయినవేమో ననియు తోచుచున్నది.

ఇది దివ్యనామ సంకీర్తనములలోని దగు ఒక రచన.

బిలహరి — ఆది

ప. వాసుదేవ వరగుణ మామవ ! ॥వా॥

చ. వాసవ హృదయ నివాస చిద్విలాస ! ॥వా॥

2. సాగర శయన భవ సాగర తారక ! ॥వా॥

3. నీరజ నయన ఘననీల సుజన పాల ! ॥వా॥

4. భాగవత ప్రియ త్యాగరాజార్చిత ! ॥వా॥

ప. సా స స ని దా ప ప ద ద ప | ప మ గా గ రి సా | స రి గా ప ద ||
వా సు దే - - వ వ - ర - | గు - ణ మా - - | - - - మ వ ||

2 సా స స ని దా ప ప ద స ని | ద ప మ గ గ రి సా | స రి గా ప ద ||
వా సు దే - - వ వ - ర - | గు - ణ - మా - మ | - - - మ వ ||

3. స రి గ మ గ రి స ని ద ప ప ద స ని | ద ప ద ప మ గ |
వా - - - సు - దే - - వ వ - ర - | గు ణ మా - - - |

రి స రి గ ప ద ||
- - - - మ వ ||

4. స రి గ మ గ రి స ని ద రి స ని ద ప ద ని | ద ప మ గ ప మ గ రి |
వా - - - సు - దే - - - వ - వ - ర - | గు - ణ - మా - - - |

స రి గా ప ద ||
- - - మ వ ||

చ. నీ ద ప ప ద ద ప ప మ గా | గ రి సా రి గ | ప ద ప ద ||
వా స వ హృ - ద - య - ని | వా - - స చి | ద్వి లా - స ||

చ 2. దా ప మ గ రి గ ప | ద సా నీ | స ని ద పా ద రీ ||
సా గ ర శ య న శ | వ సా గ | ర - ణా - ర క ||

సం. 2. దా ప మ గ రి గ ప | ద సా - ని దా | పా ద రి ||
సా గ ర శ య న శ | వ సా - గ ర | ణా ర క ||

చ. 3. పా ప మ గా గ రి సా రి గ | ప ద సి సి | స రి గ పా - ద ||
నీ ర - జ న - య న ఘ | న నీ - ల | సు జ న పా - ల ||

చ. 4. గ ప ద ని ద ప మ గ | ప ద సా | సి ని ద ప మ గ ప ద ||
భా - గ వ త - ప్రి య | త్యా గ రా | జా - - - ర్చి - త - ||

సా సి సి ని ని ద ప ద సా | - - - - | - - - - ||
వా సు దే - - - - - వ | - - - - | - - - - ||

**అవతారిక :**

ఈ కీర్తనము నందు "అరచేతి యందలి వుండు అద్దము అక్కర లేకయే యెట్లు కనబడుచుండునో, అట్లే నేను తొలి జన్మముల యందు చేసిన దుడుకులు తెలియుచున్నవి సుమా. నామ పుణ్యమును ఎంత చేసిననేమి, నా పాపములు రాగిపైరుల ముందు రమ్యములౌ వరిమొలకలవలె నున్నవి. ఓ నాగశయనా!" అని అయ్యవారు తనపై స్వామికి కృపకలుగని కారణము తన తొలి జన్మముల దుష్కృతములేనని వాపోవుచున్నారు. బహుశః తొంబదియారు కోట్ల రామతారక మంత్రము పునశ్చరణ చేయుచు శ్రీరాముని దర్శనమునకు ఆరాటపడు చున్న కాలమున అయ్యవారు యీ కీర్తనమును పాడుకొన్నారేమోనని తోచుచున్నది.

బిలహరి - ఝంపె

ప. తొలి జన్మమున సేయు దుడుకు తెలిసెను రామ! ॥తొ॥

అ. ప. నీ మహిమ ఫలమేమొ అరచేతి పుంటి కద్దము రీతి! ॥తొ॥

చ. రాగిపైరుల చెంత రమ్యమౌ వరి మొలక రాజిల్ల నేర్చునటరా
నాగశయన త్యాగరాజు పాపముతోను పుణ్యము చెలగునా నేను! ॥తొ॥

ప. స సా | స ని ద ప || ప ద ద ప | మ గ గ రి స ||
తొ లి | జ - - న్మ || ము - న - | జే - - - యు ||

స రి గా | పా - || - - | మ గ ప ద ||
దు - డు | కు - || - - | రా - - మ ||

2. స స రి | స ని ద ప || ద రి స ని | ద ప మ గ గ రి ||
తొ లి - | జ - - న్మ || ము - న - | జే - - - యు - ||

స రి గా | పా - || - - | మ గ ప ద ||
దు - డు | కు - || - - | రా - - - ||

3. స స రి | స ని ద ప || ద రి స ని | ద ప మ గ గ రి ||
తొ లి - | జ - - న్మ || ము - న - | జే - - - యు - ||

స రి గ | రి గ ప మ గ || గ రి గ | ప ద ద ||
దు - డు | కు - తె లి - || నె - ను | రా - మ ||

4. స స రి | స ని ద ప || ద రి స ని | ద ప మ గ గ రి ||
తొ లి - | జ - - న్మ || ము - న - | జే - - - యు - ||

స రి గ ప | మ గ రి గ ప ద || స రి గ రి | స ని ద ప ద ||
దు - డు - | కు - తె - లి - || నె - ను - | రా - - - మ ||

5. స స రి | స ని ద ప || ద రి స ని | ద ప మ గ గ రి ||
తొ లి - | జ - - న్మ || ము - న - | జే - - - యు - ||

రి రి | గ స గ రి స || స ని ద ప | మ గ రి గ ప ద ||
దు డు | కు - తె - లి || నె - ను - | రా - - - మ - ||

స స | సనిదప || ప దదప | మగగరిస || రి గ | పా - ||
తొ లి | జ - - న్మ || ము - న - | జే - - - యు || దు డు | కు - ||

అ. ప. సనినిద | స స స || సనిద | రి స రి ||
నీ - - - | మం - త్ర || ఫ - ల | మే - మొ ||

2. సనిదప | మగరిగపద || సనిద | రి స రి ||
నీ - - - | మం - - - త్ర - || ఫ - ల | మే - మొ ||

సరిగప | మగగరిస || స నినిద | ప దా ||
అ - ర - | చే - - - తి || పుం - - - | టి క ||

దప | మగరిగపద ||
ద్దము | రి - - - తి - ||

3. సనిదప | మగరిగపద || సనిద | రి స రి ||
నీ - - - | మం - - - త్ర - || ఫ - ల | మే - మొ ||

సరిగప | మగగరిస || స నినిద | ప దా ||
అ - ర - | చే - - - తి || పుం - - - | టి క ||

గరిసని | దపమగపద ||
ద్ద - ము - | రి - - - తి - ||

స స | సనిదప || ప దదప | మగగరిస || రి గ | పా - ||
తొ లి | జ - - న్మ || ము - న - | జే - - - యు || దు డు | కు - ||

చ. పా | ప పా || దానిదపాదప | మగగరిస ||
రా | గి పై || ఋ - - లు - - | కెం - - - క ||

ప రి గ ప । మ గ గ రి స ॥ ప ని̣ ధ̣ ధ̣ । స స స ॥

ర - - - । మ్య - మౌ - - ॥ వ - రి - । మొ ల క ॥

స రి గ । రి గ ప మ గ ॥ గ రి గ । ప ద స ని ॥ దా । పా - ॥

రా - - । జి - - ల్లి - ॥ చే - - । ర్చు న ట - ॥ రా । - - ॥

దా । ద ద ప మ గ ॥ గ రి గ । ప ద ద ॥ పా । స ని ద ప ॥

వా । గ ళ - యి - ॥ న - - । ల్యా - గ ॥ రా । జు - పా - ॥

ద ద । రి̇ స̇ రి̇ ॥ స̇ రి̇ గ̇ ప̇ । మ̇ గ̇ గ̇ రి̇ స̇ ॥ స̇ ని ద । ద ప ద ॥

వ ము । తో - ను ॥ నా - - - । మ - పు - - ॥ ణ్య - ము । చె ల గు ॥

గ రి̇ స̇ ని । ద ప మ గ ప ద ॥ స̇ స̇ । స̇ ని ద ప ॥ ప ద ద ప ।

నా - - - । - - - - - - ॥ తొ లి । జ - - న్మ ॥ ము - న - ।

మ గ గ రి స ॥ రి గ । పా - ॥

జే - - - యు ॥ దు డు । కు - ॥

**అవతారిక :**

శ్రీరామ చంద్రునికి నిత్యసేవా కైంకర్యములను చేయుచున్నప్పుడు అయ్యవారికి అలనాటి శ్రీరామ చంద్రుని కొలువు కూటము నందలి వైభవములు మనోనేత్రము నందు మెదలు చుండినవని తోచుచున్నది. అప్పుడు ఎవరెవరు ఏ యే సేవలు ఎట్లు చేయుచుండిరో ద్రష్టయగు ఆ మహాత్ముడు తన కీర్తనముల యందు, ఆ వైభవమును యథాతథముగ వర్ణించి, అట్టిది ఊహించుటకును అలవి గాని మనకు ఆ రచనల ద్వారా అందించినారేమో ననియు ననుకొనవచ్చును.

శ్రీరామ చంద్రుడు సభ తీర్చియున్నాడు. తుంబురు నారదాదులు ఆ మహాత్ముని గుణగానమును చేయుచున్నారు. అంబరీషాది భక్తులు తారకమంత్ర జపమును చేయుచు జాజులు మొదలగు పుష్పములతో పూజలొనర్చుచున్నారు. సౌందర్యవతులగు అప్సరసలు నాట్య కైంకర్యమును చేయుచున్నారు బ్రహ్మేంద్రాదులు వందిమాగధులై యిరుగడల నిలిచి ఇక్ష్వాకుకుల తిలకుని బిరుదావళిని చెప్పుచూ పొగడుచున్నారు. అంబర వాసినులగు కాంతలు తమ కంకణ రవములు ఘలుఘల్లన విరిసురటులచే విసరుచున్నారు. ఫణి తల్పమునందు నెలకొని యున్న హరివక్షస్థలమునందలి హారములు కదలుచున్నవి. అతడు ఇంద్రనీలమణి కాంతివంటిదగు తన శరీరమున బంగారు వల్వలను అలంకరించుకొని యున్నారంట. ఆ మహాత్ముని పాదాంగుళులపై గల నఖములు అర్ధ చంద్రికల శోభతో మెరయుచున్నవి. కాలియందు గండపెండేరము, కరముల యందు కంకణములు, నవరత్న శోభితములై స్వామి సౌందర్యమును ఇనుమడింప జేయుచున్నవి. సార్వభౌములకు యురమునందు ముత్యాల హారములు మొదలగునవియు, కర్ణభూషణములగు మకరకుండలములును, కాంతులు వెదజల్లుచు కనబడుచున్నవి. మోమున చిరునవ్వును, అద్దములవంటి కపోలములపై ముంగురులు కదలాడుచున్నవి. విశాలమగు ఫాలమునందు కస్తూరి తిలకము శోభిల్లుచున్నది. ఈ సౌందర్యమును పొగడుటకు తరముగాక తామసగుణరహితులగు మునులు అవాఙ్మానస గోచరమగు ఆనందముతో తన్మయులై నిలిచి యున్నారు. ఇట్టి యద్భుతమగు సభయందు కనకపు తొట్లపై ఆసీనుడై యున్న తన నాథుని దివ్యమంగళ విగ్రహమును జనక చక్రవర్తి కూతురగు జానకమ్మ చూచి ఆనందించుచున్నది. జగదుద్ధారుడు, చిన్మయరూపుడు, త్రిగుణాతీతుడు అగు ఈ పరంధాముని వైభవమును చూచి ఆనందించెడి భాగ్యము అల్ప ప్రయోజనముల నాశించి తపము లొనరించువారికి 'దొరకునా"యని రామబ్రహ్మతనయుడగు త్యాగరాజస్వామి ఆనంద సంకీర్తనమును చేయుచున్నారు.

## బిలహరి - ఆది

ప. దొరకునా ఇటువంటి సేవ ! ॥దొ॥

అ. ప. దొరకు నాల్వ తపమొనరించిన భూ
సుర వరులకునైన సురలకైన ! ॥దొ॥

చ. తుంబురు నారదులు సుగుణ కీర్త
నంబుల నాలాపము సేయగా
అంబరీష ముఖ్యులు నామము సే
యగ జాజులుపై చల్లగా
బింబాధరలగు సుర వార యువ
వేణులు నాట్యము లాడగా
అంబుజ భవ పాకారు లిరుగడల
నన్వయ బిరుదావళిని బాడగా
అంబరవాస సతులు కర కంక
ణంబులు ఘల్లని విసరగ మణి హా
రంబులు గదలగ నూచే ఫణి త
ల్పంబున నెలకొన్న హరిని గనుగొన ! ॥దొ॥

2. మరకతమణి సన్నిభ దేహంబున
మెరుగు కనక చేలము శోభిల్ల
చరణ యుగ నఖావళి కాంతులు
చందురు పిల్లలను గేర
వర నూపురము వెలుగ కరయుగమున
వజ్ర భూషణములు మెరయ
నురమున ముక్తాహారములు మఱియు
ఉచితమైన మకర కుండలంబులు
చిరునవ్వులు గల వదనంబున ముం
గురు లద్దంపు కపోలము ముద్దు
గురియు దివ్య ఫాలంబున తిలకము
మెఱసే భువి లావణ్య నిధిని గన ! ॥దొ॥

బిలహరి - ఆది

ప. దొరకునా ఇటువంటి సేవ! ॥దొ॥

అ. ప. దొరకు నాల్వ తపమొనరించిన భూ
సుర వరులకునైన సురలకైన! ॥దొ॥

చ. తుంబురు నారదులు సుగుణ కీర్త
నంబుల నాలాపము సేయగా
అంబరీష ముఖ్యులు నామము సే
యగ జాజులపై చల్లగా
బింబాధరలగు సుర వార యువ
వేణులు నాట్యము లాడగా
అంబుజ భవ పాకారు లిరుగడల
నన్వయ బిరుదావళిని బాడగా
అంబరవాస సతులు కర కంక
ణంబులు ఘల్లని విసరగ మణి హా
రంబులు గదలగ నూచే ఫణి త
ల్పంబున నెలకొన్న హరిని గనుగొన! ॥దొ॥

2. మరకతమణి సన్నిభ దేహంబున
మెరుగు కనక చేలము రోభిల్ల
చరణ యుగ నఖావళి కాంతులు
చందురు పిల్లలను గేర
వర నూపురము వెలుగ కరయుగమున
వజ్ర భూషణములు మెరయ
నురమున ముక్తాహారములు మఱియు
ఉచితమైన మకర కుండలంబులు
చిరునవ్వులు గల వదనంబున ముం
గురు లద్దంపు కపోలము ముద్దు
గురియు దివ్య ఫాలంబున తిలకము
మెఱసే భువి లావణ్య నిధిని గన! ॥దొ॥

## బిలహరి - ఆది

ప. దొరకునా ఇటువంటి సేవ ! ॥దొ॥

అ. ప. దొరకు నాల్వ తపమొనరించిన భూ
సుర వరులకునైన సురలకైన ! ॥దొ॥

చ. తుంబురు నారదులు సుగుణ కీర్త
నంబుల నాలాపము సేయగా
అంబరీష ముఖ్యులు నామము సే
యగ జాజులపై చల్లగా
బింబాధరలగు సుర వార యువ
తీణులు నాట్యము లాడగా
అంబుజ భవ పాకారి విరుగడల
నన్వయ బిరుదావళిని బాడగా
అంబరవాస సతులు కర కంక
ణంబులు ఘల్లని విసరగ మణి హా
రంబులు గదలగ నూచే ఫణి త
ల్పంబున నెలకొన్న హరిని గనుగొన ! ॥దొ॥

2. మరకతమణి సన్నిభ దేహంబున
మెరుగు కనక చేలము శోభిల్ల
చరణ యుగ నఖావళి కాంతులు
చందురు పిల్లలను గేర
వర నూపురము వెలుగ కరయుగమున
వజ్ర భూషణములు మెరయ
నురమున ముక్తాహారములు మరియు
ఉచితమైన మకర కుండలంబులు
చిరునవ్వులు గల వదనంబున ముం
గురు లద్దంపు కపోలము ముద్దు
గురియు దివ్య ఫాలంబున తిలకము
మెఱసే ఛవి లావణ్య నిధిని గన ! ॥దొ॥

౪. తామస గుణ రహిత మునులకు పొగడ
తరము గాక వే శ్రమసి విల్వగ
శ్రీమత్కనకపు తొట్లపైని చెలు
వందగ కొలువుండగ
కామిత ఫల దాయకి యా సీత
కాంతుని గని యుప్పొంగగ
రామబ్రహ్మ తనయుడౌ త్యాగ
రాజు తా పాడుచు నూచగ
రాముని జగదుద్ధారుని సుర రిపు
భీముని త్రిగుణాతీతుని పూర్ణ
కాముని చిన్మయ రూపుని సద్గుణ
ధాముని కనులార మదిని కనుగొన ! ॥దొ॥

౧. సా రి గా పా | - - - - | దా రి ||
దొ ర కు నా | - - - - | ఇ టు ||

సా - - స ని ద ని | పా - - | మ గ రి గ ||
వం - - - - టి - | సే - - | వ - - - ||

2. సా రి గా పా | - - - - | దా రి ||
దొ ర కు నా | - - - - | ఇ టు ||

సా రి స స ని ద ని పా | పా ద ప పా | మ గ రి గ ||
వం - - - - - - టి | సే - - - | - - వ - ||

3. సా రి గా పా | - - - - | దా రి ||
దొ ర కు నా | - - - - | ఇ టు ||

సా - రి స ని ద ని ద ప | పా ప ద ని ద | ద ప మా గ రి ||
వం - - - - - - టి - | సే - - - - | - - - వ - ||

4. సా రి గా పా | - - - - | దా రి ||
దొ ర కు నా | - - - - | ఇ టు ||

సా రి గ రి స ని ద పా | పా ద ని ద ప | మ గ రి గ ||
వం - - - - - - టి | సే - - - - | - - వ - ||

5. సా రి గా పా | - - - - | దా రి ||
దొ ర కు నా | - - - - | ఇ టు ||

సా రి గ రి స ని ద పా | ప ద పా ని ద రి స | ని ద పా మ గ రి గ ||
వం - - - - - - టి | సే - - - - - - | - - - వ - - - ||

6. సా రి గా ప ద | పా స ని దా | ద ప ద రి ||
దొ ర కు నా - | - - - - | ఇ - టు - ||

సా రి గ రి స ని ద రి స స ని ని ద | ప ద ని ద పా మ గ | ద ప మ గ రి గ ||
వం - - - - - - - - - - టి - - - | సే - - - - - - - | - - వ - - - ||

7. పా రి గా ప ద స ప | ద ప మ గ గ రి సా | మ గ ప ద పా ||
దొ ర కు నా - - - | - - - - - - - - | ఇ - టు - - ||

స ని ని ద రి స రి గా రి స ని ద | ప ద ని ద ద ప మ గ | రి గ ద పా మ గ రి ||
వం - - - - - - - - - టి - - - | సే - - - - - - - - | - - - - వ - - ||

8. సా రి గా ప ద స రి | గ ప మ గ గ రి సా | గ రి రి స స ని ని ద ||
దొ ర కు నా - - - | - - - - - - - - | ఇ - - - టు - - - ||

ప ద గ రి - స ని ద పా - ద ని ద ప | రి గ ప ద స ని ని ద |
వం - - - - - - - - - - - టి - - - | సే - - - - - - - - |

ద ప ప మ మ గ గ రి ||
- - - - వ - - - ||

సా రి గా పా | - - - - | - - - - ||
దొ ర కు నా | - - - - | - - - - ||

అ. ప. దా దా పా ద ప | మ గ రి గ | రి గ పా ||
దొ ర కు నా - | - - ల్చ - | - త వ ||

దా సా స ని ని ద | సా - - | సా - - ||
మొ న రిం - - - | చి - - | వ - - ||

2. దా ని ద పా ప ద ని ద | పా మ గ రి గ | - రి గ పా ||
దొ ర - కు నా - - - | - ల్చ - - - | - - త వ ||

దా సా స ని ని ద | సా - - | సా - - ||
మొ న రిం - - - | చి - - | వ - - ||

3. దా దా ప ద సా స ని దా । ని ద పా ద ప మ గ । గ రి గ పా ॥
దొ ర కు - - నా - - । - - - ల్ప - - - । - - త ప ॥

దా సా స ని ని ద । సా - - । సా - - ॥
మొ న రిం - - - । చి - - । న - - ॥

4. స ని ద ని పా ద రి । స ని ద ప మ గ । గ రి గ పా ॥
దొ - ర - కు నా - । - - - - - ల్ప - । - త ప ॥

దా సా స ని ని ద । సా - - । సా - - ॥
మొ న రిం - - - । చి - - । న - - ॥

5. దా రి స ని దా దా రి స । ని ద ప ద ప మ గ రి । స రి గ పా ॥
దొ ర కు - - నా - - । - - - - - ల్ప - - - । - - త ప ॥

దా సా స ని ని ద । సా - - । సా - - ॥
మొ న రిం - - - । చి - - । న - - ॥

6. గ రి స ని రి స ని ద స ని ద ప ద రి స ని ।
దొ - - - ర - - - కు - - - నా - - - ।

ద స ని ద ప ద ప మ । గ రి గ పా ॥
- - - - ల్ప - - - । - - త ప ॥

దా సా స ని దా । సా - - । సా - - ॥
మొ న రిం - - । చి - - । న - - ॥

స రి గా మ గ గ రి సా । స ని ని ద । ద ప దా ॥
భూ - సు - - - - ర । వ - రు - । ల - కు ॥

రి స ని ద సా స ని । ని ద ద ప । ప మ గ రి ॥
నై - - - వ ఘు ర । ల - కై - । - - న - ॥

సా రీ గా పా | - - - - | - - - - ||
దొ ర కు నా | - - - - | - - - - ||

చ. సా - - రీ గా | పా - - | గా దా ||
తుం - - బు రు | నా - - | ర దు ||

పా ప ద పా మ గ | రీ గ మ | గ రి రీ ||
లు ను - గు ణ - | కీ - - | ర్త - - ||

సా గ రి సా సా | ప ని ని ధ | సా - - ||
నం - - బు లు | నా - - - | లా - - ||

రీ గా రి గ పా | - - పా | పా - - ||
ప ము సే - - | - - య | గ - - ||

గా - - పా దా | సా పా | స ని దా ||
అం - - బ రీ | - ష | ము - - ||

ప ద స ని ని ద ప ద | ద ప మ గ | రి గా రి ||
ఖ్యు - లు - నా - - - | మ - ఘు - | సే - - ||

స రి గ రి ప ని ధా | రీ రీ | మ గ రి గ ||
యు - చు - జా - - | జా లు | పై - - - ||

పా ద ద పా మ గ | రి గ రీ | - - - - ||
- చ - - ల్లి - | - - గ | - - - - ||

దా - - పా - - | ని ద ద ప | మ గ గ రి ||
విం - - జా - - | ధ - ర - | ం - గు - ||

గా పా దా సా | స ని ని ద | ద ప దా ||
ము ర న్నా - | ర - - - | య - ణి ||

రీ - - సా సా | స ని ని ద | పా దా ||
వే - - డు లు | నా - - - | - ట్ల ||

దా పా స ని ని ద | పా - - | - - - - ||
మా - - - ఢ - | గ - - | - - - - ||

దా దా గా రి | గా గా | గ రి గ మ ||
అం - బు జ | శ వ | పా - - - ||

గ రీ - రీ గ రి | సా స ని | ద ప దా ||
కా - - రు లి - | రు గ - | డ - లు ||

రి - - సా సా | స ని ని ద | ప ద సా ||
వ - - న్వ య | వి - రు - | దా - - ||

స ని ద ని పా ప ద | పా మ గ | రి గ రి ||
వ - శీ - వి భో - | గ డ - | గ - - ||

దా ప ప మ గ రి గ | ప ప రి గ | మ గ గ రి ||
అం బ ర వా - ప ప | తు లు క ర | కం - - క ||

సా గ రి పా ప ధ | ప రి గ ప | మ గ దా ||
ణాం బు లు ఘ ల్లి ని | మ్రో - య గ | మ ణి హో ||

గ ప ద స స ద రి రి | స గ రి స | ని ద ప ద ||
రం - బు లు క ద లి గ | నూ - - చు | ఫ ణి త - ||

ద రి స ని ని ద ప ద | ద ని ద ప | మ గ గ రి ||
ల్పం - బు న నె ల కొ - | న్న హ రి ని | క ను గొ న ||

పా రి గా పా | - - - - | - - - - ||
దొ ర కు వా | - - - - | - - - - ||

**అవతారిక :**

హిరణ్యకశిపుడు లోకకంటకుడై, హరి భక్తులను హింసించుచూ అంతటితో ఆగక వారదగురుని యుపదేశమున హరిభక్తుడై జన్మించిన తనకుమారుని నిహితము హింసించి "నీవు పూజించెడి యా హరి ఎచట కలడు ! తెలుపగలవా?" అని తనయుని ప్రశ్నించగా ప్రహ్లాదుడు "ఇందుగలడందు లేడను సందేహము వలదు, చక్రి సర్వోపగతుండెందెందు వెదకి చూచిన నందందే గలడు దానవాగ్రణివింటే" అని చెప్పగా సభాస్థలమునందలి స్తంభమును పిడికిలితో మోది "ఇందు గలడా నీహరి" యని దానవ చక్రవర్తి అడిగినదే తడవుగా, నరసింహావతారుడై శ్రీహరి పొడచూపి హిరణ్యకశిపుని సంహరించి ప్రహ్లాదునికి హరి భక్తాగ్రేసరుడను గౌరవమును కలిగించినాడు. ఆకథను అయ్యవారు తమనిత్యపారాయణ గ్రంథమగు పోతన భాగవతమునందు పదే పదే చదువుకొని యుందురని తోచుచున్నది. కనుకనే వారు- "నరసింహా ! కొలుమాలిన నరులను కొనియాడను నేను. నీదు భక్తుడగు ప్రహ్లాదుడు వేడుకొనగా అతనిని కనకకశిపుని బారినుండి రక్షించి హరిభక్తాగ్రేసరుడను గౌరవమును కలిగించ లేదా ? సర్వాంతర్యామివగు నీకు నామనసునందుగల భక్తిభావము తెలియదా ? క్షుద్రులగు వారు కలిగించెడి బాధలను ఎంతని సైరింతును? నీయందు భక్తి, నీపూజచేసికొనుటకు చిత్తవృత్తి నాకిచ్చి, నన్ను కరుణించవే" అని నరసింహదేవుని ప్రార్థించుచూ ప్రహ్లాదునియందు వలె తనయందును కరుణ జూపుమని అయ్యవారు వేడుకొనుచున్నారు.

బిలహరి - త్రిపుట

ప. నరసింహా నను బ్రోవవే శ్రీలక్ష్మీ ! ॥న॥

అ.ప. కొలుమాలిన నరుల కొనియాడను నేను
పరమపావన నాపాలి శ్రీలక్ష్మీ ! ॥న॥

చ. నీదు భక్తాగ్రేసరుడు ప్రహ్లాదుడపుడొక కనకకశ్యపు
వాదుకోర్వక నిన్ను శరణని యాదుకోమన కాచినావు ! ॥న॥

2. ఎందుకని సైరింతు నీమనసందు తెలియనిదేది లోకుల
నిందకోర్వక నిన్ను గోరినందు కెంతని కరుణజూతువో ! ॥న॥

3. నీ జపము నీ స్మరణ నీ పదపూజ నీవారి చెలిమి నొసగి
రాజిగా దయజేయు త్యాగరాజ సన్నుత తరముగాదు ! ॥న॥

ప. - స రి | గా పా || దా ని ద పా | పా ద ప మా గ రి ||
- న ర | సిం హా || న - ను - | బ్రో - - - వ - ||

స రి స | స రి స రి స ని ధా || స రీ | గ ప ప ప మ గ ||
వే - - | శ్రీ - - - - - - || ల - | క్ష్మి - - - - - ||

2. గ రి స రి | గా పా || దా ని ద పా | పా ద ప మా గ రి ||
- - న ర | సిం హా || న - ను - | బ్రో - - - వ - ||

స రి స | స రి గ రి || రి గ పా ప ప మ గ ||
వే - - | ల - - - || క్ష్మి - - - - - - ||

3. గ రి స రి | గా పా || దా ని ద పా | ప ద పా స ని దా ||
- - న ర | సిం హా || న - ను - | బ్రో - - వ - - ||

సా స రీ | స ని దా పా || ప ద స ని ద ప | ద ప మ గ రి గ మ గ ||
వే - - | శ్రీ - - - || ల - - - - - - | క్ష్మి - - - - - - - ||

4. రి గ స రి | గా పా || దా ని ద పా | ప ద సా స ని దా ||
- - న ర | సిం హా || న - ను - | బ్రో - - వ - - ||

రీ - | గ రీ స ని ద రీ స ని || ద స ని ద పా | ద ప మ గ రి గ మ గ ||
వే - | శ్రీ - - - - - - - - || ల - - - - | క్ష్మి - - - - - - - ||

గ రి స రి | గా ప రి || రి గ రి | గా ద ప మ గ రి || సా - | - - - - ||
- - న ర | సిం హా - || న ను - | బ్రో - - - వ - || వే - | - - - - ||

అ. ప. - గ ప | దా స స || స స ని | ద ప దా ||
- గౌ ర | మా లి న || వ రు - | ల - - ||

- ద రీ | స రి సా || స ని ని ద ప ద | సా సా ||
- కొ ని | యా - డ || ను - - - - - | నే ను ||

2. - గ ప | దా స స || గ రి స ని ద ప | ద ప మ గ రి స రి గ ||
- కొ ర | మా లి న || వ - రు - - - | లె - - - - - - - ||

ప ద దా గ రి | సా రి స స ని దా || సా రి స స ని ని ద | సా సా ||
- - కో ని - | యా - - - - డ || ను - - - - - - | నే ను ||

- ద గ | గ రి రి స || సా రి గ రి స | స ని ద ప దా ||
- వ ర | మ - పా - || - - - వ - | వ - - - - ||

పా ప ద సా | స ని ద ని పా || ప ని ద ప మ గ | ద ప మ గ రి గ మ గ ||
వా - - - | పా - - - లి || ర - - - - - | ల - - - - - త్రి - ||

రి గ స రి || గా ప రి | రి గ రి | గా ద ప మ గ రి || సా - | - - - - ||
- - వ - || నిం హో - | వ ము - | త్రో - - - వ - || వే - | - - - - ||

చ. - పా | పా పా || ప ద ప | ప ప మ గ రి గ మ గ ||
- ని | జ వ || ము - - | ని - - - న్త్రి - - - ||

రి గ సా రి గ | సా స ని ధా || స రి గ రి | గ ప పా ||
- - ర - - | - జ - - || ని - - - | పా - డ ||

- గ ప | దా సా - రి || స ని ద ప | ప ద ద ప మ గ రి గ ||
- పూ - | జ నీ - - || వా - - - | లి - - - - - - - ||

గ రి రి గ | గ ద ద ప మ గ గ రి || స ని ని ధ ధా | పా పా ||
- - థె - | లి - - - ఖి - - - || యి - - - - | వ గ ||

- గ ప | దా పా || సా స ని | ద ప దా ||
- రా - | ణి గ || త - - | - - యు ||

- ద రి | ప రి సా || స ని ని ద ప ద | పా సా ||
- చే - | - - యు || ణ్యా - - - - - | - గ ||

- ద గ | గ రి రి స | సా రి గ రి స | ప ని ద ప దా ||
- రా - | జ - - - | స - - - - | మ్ము - - - తే ||

పా ప ద పా | స ని ద ని పా || స ని ద ప మ గ | ద ప మ గ రి గ మ గ ||
త - - - | ర - - - ము || గా - - - - - | - - దు - - - - - ||

రి గ స రి | గా పా ||
- - వర | సిం హా ||

అవతారిక :

ఈ కీర్తనమునందు తన పూజాఫలమగు శ్రీరామచంద్రుని సర్వకాలసర్వావస్థల యందును తలచుకొనుచూ "నీవే నా జీవాధారమవు. నీవే నా నోముఫలము. నా పంచేంద్రియముల యనుభవమునూ నీవే" అని తారకమంత్ర స్వరూపుడగు శ్రీరామచంద్రుని తలచుకొనుచూ అయ్యవారు కీర్తించుచున్నారు.

బిలహరి రాగమునందలి యీ కీర్తనమునందు రాగస్వరూపము భావయుక్తముగా విస్తరించి ఎంతో మనోజ్ఞముగా పెద్దలు పాడుచుండెడివారు. ఇప్పుడట్టి కీర్తనలు పాడుట యందు గాయకులు అంతగా శ్రద్ధ చూపకున్నారు. నిజమునకు కర్నాటక సంగీతము నందలి పూర్ణత్వమును తెలియజేయు యిటువంటి రచనల నభ్యసించి ప్రదర్శించుట ఎంతయో అవశ్యకము.

బిలహరి - ఆది

ప. నా జీవాధార నా నోము ఫలమా ! ॥నా॥

అ. ప. రాజీవలోచన రాజ రాజ శిరోమణి ! ॥నా॥

చ. నా చూపు ప్రకాశమా నా నాసికా పరిమళమా
నా జప వర్ణ రూపమా నాదు పూజాసుమమా త్యాగరాజనుత ! ॥నా॥

1. పా - - పా - - | దా ద ప మ గ | గ రి పా రి గ మ గ ||
వా - - - - - | ణీ - - - - | - - - - - - - - ||

గ రి రి స సా రి స స ని ని ధ | సా - - | గ రి రీ మ గ గా ||
- - - - వా - - - - - - - | ధా - - | రా - - - - - - ||

2. పా - - గ రి గా ద ద పా | దా ద ప మ గ | గ రి పా రి గ మ గ ||
వా - - - - - - - - - - | ణీ - - - - | - - - - - - - - - ||

గ రి రి స సా రి స ద ని ని ద | సా - - | గ రి రీ మ గ గా ||
- - - - వా - - - - - - - | ధా - - | రా - - - - - - ||

3. పా - - ప ద ని ద ని ద పా | దా ద ప మ గ | గ రి పా రి గ మ గ ||
వా - - - - - - - - - - | ణీ - - - - | - - - - - - - - ||

గ రి రి స సా రి స స ని ని ద | సా - - | గ రి రీ మ గ గా ||
- - - - వా - - - - - - - | ధా - - | రా - - - - - - ||

4. పా - ప దా ని ని ని ద | పా మ గ రి గ | ద ప ప మ మ గ గ రి ||
వా - - - - - - - - | ణీ - - - - - | - - - - - - - - ||

గ రి రి స సా రి స స ని ని ధ | సా - - | గ రి రీ మ గ గా ||
- - - - వా - - - - - - - | ధా - - | రా - - - - - - ||

5. పా - దా - రీ | ని ని ని ద ద ప | ద మ మ గ గ రి ||
వా - - - - | ణీ - - - - - | - - - - - - - ||

గ రి రి స సా రి స స ని ని ధ | సా - - | గ రి గా ప ద ||
- - - - వా - - - - - - - | ధా - - | రా - - - - ||

6. రి రి స స ని సా స ని ని ద ని ని ద | ద ప పా ద ప మ గ | గ ప రి గ మ గ ||

వా - - - - - - - - - - - - | జీ - - - - - - | - - - - - - ||

గ రి రి స సా రి స ప ని ని ధ | సా - - | గ రి గా ప ద ||

- - - - వా - - - - - - | ధా - - | రా - - - - ||

7. సా రి గ రి స ని ని రి స ని ని ని ద | పా ద ని ద ప | ద ప ప మ మ గ గ రి ||

వా - - - - - - - - - - - - | జీ - - - - | - - - - - - - - ||

గ రి రి స సా రి స ప ని ని ధ | సా - - | గ రి గా ప ద ||

- - - - వా - - - - - - | ధా - - | రా - - - - ||

8. స రి గ మ గ రి స రి గ స రి స ని ద ప ద | రి స స ని ని ద ద ప |

వా - - - - - - - - - - - - - - - | జీ - - - - - - - |

ద ప ప మ మ గ గ రి ||

- - - - - - - - ||

గ రి రి స సా రి స ప ని ని ద | సా - - | ప రి గ ప మ గ ప ద ||

- - - - వా - - - - - - - | ధా - - | రా - - - - - - - ||

స రి గ ప మ గ గ రి గ రి రి స స ని ని ద | ప ద రి స స ని ని ద |

వా - - - - - - - - - - - - - - - | జీ - - - - - - - |

ద ప ద ప మ గ గ రి ||

- - - - - - - - ||

గ ప మ గ గ రి గ రి సా స ని ని ధ | సా - - | ప రి గ ప మ గ ప ద ||

- - వా - - - - - - - - - - | ధా - - | రా - - - - - - - ||

అ.ప. పా - ద సా సని ద సా ని ద ప | ద ప ప మ గా | గ రి గా గ రి గా ||
వా - - - నో - - - - - - - | ము - - - - | ఫ - - ల - - ||

మ గ గ రి రీ - ద పా | - మ గ రి | గ స ం గ ||
మా - - - - - - - | - రా - - | - - - మ ||

2. పా - ద సా స ని ద రి స ని ద ప | ద ని ద ప మ గ గ రి | ప రి గా గ రి గా ||
వా - - - నో - - - - - - - | ము - - - - - - - | ఫ - - - - - ||

మ గ గ రి రీ - ద పా | - మ గ రి | గ ప రి గ ||
మా - - - - - - - | - రా - - | - - - మ ||

దా - - ప ద ని ద ద ప మా | గ రి గ ప | రి గ మ గ గ రి ||
రా - - జీ - - - - - - | - - - - | - - వ - - - ||

గ రీ సా - స రి గా | రి గ పా మ గ రి గ | పా ప ప ||
లో - - - - - - | - - - - - - - | - చ న ||

2. దా - - ప ద ని ద ద ప మా | గ రి గ ప | రి గ మ గ గ రి ||
రా - - జీ - - - - - - | - - - - | - - - - - - ||

గ రీ సా - స రి గ ప | ద సా ని ప దా ప | మ గ గ రి ప రి గ ప ||
లో - - - - - - - | - - - - - - | - - - - చ - న - ||

3. దా - - ప ద ని ద ద ప మా | గ రి గ ప | రి గ మ గ గ రి ||
రా - - జీ - - - - - - | - - - - | - - వ - - - ||

రి గా పా - దా ప ప ని దా | రి ప ని దా | రి గ రి ||
లో - - - - - - - - - | - - - - - | - చ న ||

4. స రి స ని ద స ని ప ద ని ద ద ప మ గ | గ రి గ స | రి గ మ గ గ రి ||
రా - - - - - - తీ - - - - - - - - | - - - - | - - వ - - - ||

రి గా పా - దా స స ని దా | రి స ని దా | రి గ రి ||
లో - - - - - - - - - | - - - - | - చన ||

రి సా ని ని దా ద ప | - మ గ రి | స రి గ రి సా ||
రా ఱ - ఱ - - రా | - - - - | గ - - - - ||

గ రి గా ప ద స ని ని ద | గ రి సా | స ని ని ద ||
శ - - - - - - - - - | రో - ము | తి - - - ||

ప ద సా స ని ని ద రి ని స ని ని ద ద ప | ప దా ప మ గ |
నా - - - - - - - - - - - - - - | తీ - - - - |

రి గ ద ప మ గ గ రి ||
- - - - - - - - ||

స రి గ ప మ గ గ రి గ రి రి ప స ని ని ధ | పా - - | స రి గ ప మ గ ప ద ||
- - - - నా - - - - - - - - - - - | ధా - - | రా - - - - - - - ||

చ. పా - - - - పా ని ద | ప దా ప ప ద | - ప మ గ ||
నా - - - - చూ - - | పు - - - - | - - - - ||

రి రి గ మ గ రి గా రి సా | రి గ ద ప మ గ రి గ | పా రి గ ||
ప్ర - - - - శా - - - | శ - - - - - - - | మా - - ||

పా రి గ పా ప ద పా | స ని ప ద సా | ని ద ప ద స ని దా ||
నా - - - నా - - | - - - - - | వి - - - - - - ||

పా ద పా మ గ రి స రి గ రి స ని ధా । స రి గ మ గ రి గ మ । రి సా ॥
శా - - - - వ - - - - రి - - । ము - - - శ - - - । మా - ॥

దా - - ప ద ని ద ద ప మా । గ రి రి గ మ గ । గ రి సా స రి గా ॥
వా - - జ - - - - - - - । వ - వ - - - । - - - ర్ణ - - ॥

రి గ పా గ ప దా పా ద స ని ద సా । స ని దా రి స । రి - - ॥
- - - - - - రూ - - - - - - । వ - - - - । మో - - ॥

గా గ రి గ మ గ రి స రి గ రి సా । రి సా ని ద ప మ గ । రి గ ప ద సా ॥
వా - - - - దు - పూ - - - - । జా - - - - సు - । - - - - మ ॥

స ని దా గ రి స ని ద రి సా ని ద ప । ద పా మ గ రి మ గ ।
మా - - ణ్యా - - - - గ - - - - । రా - - - - జ - ।

- రి స ని ధ స రి గ ॥
- - - - ను - శ - ॥

స రి గ ప మ గ గ రి గ రి రి ప ప ని ని ద । ప ద రి స ప ని ని ద ।
నా - - - - - - - - - - - - - - - । జీ - - - - - - - ।

ద ప ద ప మ గ గ రి ॥
- - - - - - - - ॥

గ ప మ గ గ రి గ రి పా స ని ని ధ । పా - - । ప రి గ ప మ గ ప ద ॥
- - వా - - - - - - - - - - । ధా - - । రా - - - - - - - ॥

**అవతారిక :**

ఈ కీర్తనమునందు కోదండపాణియైన శ్రీరామచంద్రుని కొనియాడుచు "కోరి వచ్చితినయ్యా నిన్ను చూచుటకు, నీవు సుందరమూర్తివనియు, నీ కృప కల్గుటయే మనసునకు విత్తమనియు, నీ యందు గొప్పగుణములు నిండి యున్నవనియు, నీవు రాజాధిరాజు వనియు," అయ్యవారు స్వామిని కీర్తించు చున్నారు.

బిలహరి - ఆది

ప. కోరి వచ్చితినయ్యా కోదండపాణి నిన్ను ! ॥కో॥

అ. ప. చూచుటకై తో నీవు సుందరమూర్తి వనుచు ! ॥కో॥

చ. చిత్తానికి నీ కృప విత్తమనుచు చాలా ! ॥కో॥

౨. మెండు గుణములచే నిండుకుండ యనుచు ! ॥కో॥

౩. రాజాధిరాజ త్యాగరాజ నుత చరిత ! ॥కో॥

ప. పా - సనిదనిదపదపమగ | గరిగా పద | సా - - ||
కో - రి - - - - - - వ - - - | చ్చి - తి న - | య్యా - - ||

పదసరిగమగరి సా సనిదప | దా సనిదప | దపమగరి గపద ||
కో - - - - - దం - - ద - పా - | - తి - - - | ని - - - న్ను - - - ||

అ. ప. పా సరిగగగ రిగా పా | నిదదపమగ | గరిగా రి ||
చూ - - చుట కెం - - తో | నీ - - - - - - | వు - - - ||

మగపా దస సనినిదదపదా | సా సనిదప | దపమగరిగపద ||
సుం - - దరమూ - - - - - - - | త్రి వ - - - | గు - - - చు - - - ||

చ. పా పా నిదదపపమగా | గరిసా సరిగ | రిగపా ||
చి త్రా - - - - - - - - | ని - కి నీ - - | - కృ ప ||

దా గరి సససనిదప | దా సనిదప | దపమగరి గపద ||
వి త్ర - మను - - చు - | - దా - - - | - - - - - లా - - - ||

2 రి గపా దపమగరిమగరిస సనినిధ | పా - - | సరిగా రిగపా ||
మెం - - - - - డు - గు - ణ - ము ల - - - | - - - - | చే - - - - - ||

పమగా ప దసా సనిదప | దా సనిదప | దపమగరిగపద ||
విం - - డు కుం - డ - - - | - య - - - | ను - - - చు - - - ||

3. దానిదపపాదపమగగరిగా సరి | స రిగా గరిగా | పా - - ||
రా - - - జా - - - - - ధి - రా - జ | త్యా - - - - - - | గ - - ||

పదసరిగమగరిసా - నిదప | దా సనిదప | దపమగరిగపద ||
రా - - - జ - ను తి - - - - - | - చ్చ - - - | రి - - - తే - - - ||

||కోరి||

అవతారిక :

ఈ కీర్తనము నందు "తారక నాముడవగు ఓ శ్రీరామచంద్రా ! మా వంశజులు మున్ను చేసిన తపఃఫలమునీవే. నేను బహు జన్మముల నుండి పూజించెడి గొప్ప వేల్పుల పూజా ఫలము నీవేసుమా ! నీవు శరణాగతుల పాపములను బోగొట్టి వారితాపమును చల్లార్చెడి జలనిధి వంటివాడవు. సురముని గణముల హృదయములు నీవుండెడి సచ్చిదానంద ఘనుడవు. సాగరశయనుడవు. చిన్నతనము నుండియు నీకు కోరికలనిచ్చి కాపాడుచున్న కరుణామూర్తివి నీవు. స్వర్ణదీతోయములలో స్నానమాడిన నరులకు దొరకెడి మహాపుణ్య ఫలము నాకు నీవే ! ఓ త్యాగరాజనుతుడ ! నీవుగాక నన్నెవరు కాపాడెదరురా !" అని అయ్య వారు పారంపర్యముగా వచ్చెడి కులధనము, జన్మజన్మముల నుండి సంపాదించు కొనిన పుణ్య ఫలము, ఈ జన్మమున తాము చేసెడి గంగాస్నాన పూజాదికముల పుణ్యఫలములు అన్నియు ఆ శ్రీరామచంద్రుడేనని అతని కరుణను అర్థించుచున్నారు.

బిలహరి - చాపు

ప. నీవేగాని నన్నెవరు గాతురురా నీరజదళ నయన ! ॥నీ॥

అ. ప. కావలసిన కోర్కెలిచ్చి విన్న గరుణించి బ్రోచే తల్లి తండ్రివి ! ॥నీ॥

చ. మును మా వంశమున గలుగు పెద్దలు తప
ములను జేసి యార్జించిన ధనము
వినవయ్యా బహు జన్మములను నీ చారు
విరుల వేల్పులను యాజించిన ఫలము ! ॥నీ॥

2. శరణాగత జనపాప జ్వలనమును
శమన జేయు జల పూరిత ఘనము
సురముని జనయోగి గుణముల హృదయము
సుగృహమౌ సచ్చిదానంద ఘన ! ॥నీ॥

3. సాగరశయన నదులలో మేలైన
స్వర్ణదీ స్నానానికి గల్గు ఫలము
త్యాగరాజ వరమని బ్రహ్మాదులకు స
త్యము జేసి పల్కిన తారకము ! ॥నీ॥

౧. - - గ రి । గా పా ॥ ప ప మ గా - । గ రి మ గ గ రి పా ॥

- - నీ - । వే గా ॥ ని - - - - । న - - - న్నె - వ ॥

పా ప । స ని ని ధ ధ ధ ధా ॥ పా - । - - - - ॥

రు గా । తు - - - రు - - ॥ రా - । - - - - ॥

- - ప రి । గ రి గ ప ॥ ని ద ద ప మ గ । గ రి రి సా ॥

- - నీ - । ర - జ - ॥ ద - ళ - - - । న - య న ॥

౨. రి గ రి । గా ప ద స ని ॥ ప ద ప । ప ప మ గ గ రి రి ॥

నీ - - । వే గా - - ని ॥ ని - - । న - - - న్నె - వ ॥

సా ప । స ని ని ధ ధ ధ ధా ॥ సా - । - - - - ॥

రు గా । తు - - - రు - - ॥ రా - । - - - - ॥

- - స రి । గ ప మ గ రి గ పా ॥ ప ద స ని ద ప । ని ద ద ప మ గ గ రి ॥

- - నీ - । ర - - - జ - - ॥ ద - ళ - - - । న - య - న - - - ॥

౩. ప రి గ ప । దా - రి సా ॥ ద రి స ని ద ప । ద ప మ గ గ రి రి ॥

- - నీ - । వే - - గా ॥ ని - - - - - । న - - - న్నె - త ॥

సా ప । ప ని ని ధ ధ ధ ధా ॥ ప రి గా రి । గ ప ద ప ॥

రు గా । తు - - - రు - - ॥ రా - - - । రా - మ - ॥

దా స రి । గ మ గ రి స ని దా ॥ ప ద రి స ని ద । ప ద ద ప మ గ గ రి ॥

- నీ - । ర - - - జ - - ॥ ద - ళ - - - । న - య - న - - - ॥

ప రి గ ప । ద ప ప ద గ రి ॥ సా - । - - - - ॥

- - నీ - । వే - గా - - - ॥ ని - । - - - - ॥

అ.ప. - - స | స ని ని ద ద ప దా || ప దా | గ రి రి స ||
- - కా | వ - - - అ - - || సి న | కో - రి - ||

సా - | స ని ద ని పా || ద ప మ గ ప ద | సా - - ||
క - | లి - - - చ్చి || న - - - - - | మ్మ - - ||

2. - - ద | దా ని ద పా పా ద ప మ గ | రి గ ప ద సా | స ని ని ద ద ప దా ||
- - కా | వ - - - అ - - - - - | సి న - - | కో - - - రి - - ||

ద దా | గ రి రి స || స స స రి | గ మ గ రి స ని దా ||
క లి | - - చ్చి - || న మ్మ క రు | ణిం - - - చి - - ||

స ని ద రి స ని | ద ప పా || ప ద స ని ద ప | ద ప మ గ గ రి సా ||
బ్రో - చే - - - | త - ల్లి || తం - - - - - | డ్రి - - - వి - - ||

రి గ ప | ద స ప ద గ రి || సా - | - - - - ||
- నీ - | వే - గా - - - || వి - | - - - - ||

చ. - - ద | ని ద పా ద ప మ గ || రి గ పా | పా ద ప మ గ గ రి సా ||
- - సా | గ - - ర - - - || క - య | వ - - - - న - - ||

స ని ని ద ద ప | దా సా || స రి గా మ గ రి గ | పా పా ||
దు - అ - - - | లో - || మే - - - - - - | సై న ||

- - రి గ | పా దా || సా - | స ని ని ద ద ప ||
- - స్వ - | ర్ణ దీ || పా్న - | వా - - - వి కి ||

ప ద ద పా - | ప ప మ గ గ రి || స రి గా రి గ | సా - - ||
క - - - - | ల్గు - - - - ష - || అ - - - - | మ్ము - - ||

- - స | స ని ని ద ద ప దా || ప దా | గ ర̇ ర̇ స ||
- - శ్యా | గ - రా - - - జా || వ శ | మై - న - ||

పా స ని | ని ద ద ప ద ద || సా స రి | గ మ గ ర̇ స ని దా ||
బ్రహ్మా - | - - దు - ల క || స త్య - | ము - - - చే - వి ||

స ని ద ర̇ స ని | ద ద పా || ప ద స ని ద ప | ద ప మ గ గ రి పా ||
బ - - - - - | ల్కు - న || శా - ర - - - | క - - - ము - - ||

ర̇ గ ప | ద స ప ద గ ర̇ || సా - | - - - - ||
- నీ - | వే - గా - - - || ని - | - - - - ||

**అవతారిక :**

ఈ శ్రీ క్షేత్రమునందు పశుపతిని ప్రార్థించుచూ "సర్వభూతాత్మకుడవగు నీవు శరీరమను క్షేత్రమును పాలించెడి వాడవు నాయందు దయయుంచి పాలింపుమయ్యా! శివా! మార్కండేయుని రక్షించుటకై, ధర్మరాజగు యముని నిగ్రహించి అనుగ్రహించితివి. నీదయాగుణము అపారము. కనుకనే నీభక్తులు నిన్ను ప్రణతార్తి హరాయని పిలుచుకొందురు. శుభకరుడవు. సత్యవ్రతుడవు. సాధు స్వరూపుడవు, సౌందర్యమూర్తివియునగు నిన్ను శుక, సనకాది మునులు, దేవతలు పొగడుచున్నారు. నా ఆర్తిని పోగొట్టి రక్షింపుమయ్యా" అని అయ్యవారు చంద్రశేఖరుని ప్రార్థించుచున్నారు.

**బిలహరి - ఆది**

ప. క్షేత్రపాలక క్షేమ మొసంగ
ఇంత తామసమేలరా శివా ! ॥క్షే॥

అ ప. క్షాత్రముగ ధర్మరాజు మదమణచి
శ్రీప్రణతార్తి హరా పాలించితివి ! ॥క్షే॥

చ. సాధుసత్యవ్రత సుచరిత శుభకర
సుందరమూర్తి శుకసన్నుత పద
వాదుసేయక శ్రీవర సుర
వందిత త్యాగరాజ వినుత పద ! ॥క్షే॥

ప. - సని సని దా ద పా | మ గ రి గ పా మ గ | రి మ గ రి పా ||
- తే త్ర పా - - ల కా | తే - - - మ మొ - | సం - - - గ ||

- ప పసి ని ని ధ ధ ధ పా | ప రి గా గ రి గా | పా మ గ రి గ ||
- ఇం త కా - - - మ - ప | మే - - - - ల | రా శి - వ - ||

2. ప ద ప స స ని ని ద ద గ రి | స ని ద రి స ని ద ప | ద ప మ గ రి గా రి ||
- - తే త్ర పా - - - ల క - | తే - - - మ - మొ - | సం - - - గ - - ||

- గ రి పా ప ని ని ధ ధ ధ పా | ప రి గా గ రి గా | పా మ గ రి గ ||
- ఇం - త కా - - - మ - ప | మే - - - - ల | రా శి - వ - ||

3. - స రి గ రి స ని ద ప ద గ రి | స ని ద రి స ని ద ప |
- తే - త్ర - పా - - - ల క - | తే - - - మ - మొ - |

ద ప మ గ రి గా రి ||
సం - - - గ - - ||

- గ ప దా ని ద ప మ గ రి పా ప ని ధా | ధ ధ స రి గ ప మ గ |
- ఇం - త - - - - - కా - మ ప - - | మే - - - - - ల - |

రి స రి గ ప ద స ని ||
రా - - - శి - వ - ||

- స స స ని ని ద ప ద పా | - - - - | - - - - ||
- తే త్ర పా - - - ల - క | - - - - | - - - - ||

అ. ప. - మ గా ప దా స పా స | స ని ద రి పా స ని | ద ప ద ప ||
- కా - త్ర ము గ ద ర్శ | రా - - - జ ము - | ద మ జ చి ||

- దా - గ రి సా స ని ద ప | దా ప ద ని ప | ద ప మ గ రి స రి గ ||
- శ్రీ - ప్ర ణ తా ర్తి - హ - | రా పా - - లిం | - - చి - రా - వే - ||

2 - మ గా ప దా స సా స | స ని ద రి సా స ని | ద ప ద ప ||
- జా - త్ర ము గ ద గ్గ | రా - - - జా మ - | ద మ ణ చి ||

ప ద స ని ద గ రి స రి గ ప మ గ రి స | రి స ని ద స ని ద ప |
- - శ్రీ - - ప్ర ణ తా - - - ర్తి - హ - | రా - - - పా - - - |

ద ప మ గ రి స రి గ ||
లిం - - - చి - రా - ||

ప ద స స స ని ని ద ద సా | - - - - | - - - - ||
వి - శే ష్ర పా - - - ల క | - - - - | - - - - ||

చ. - ప ప పా ప మ గ రి గ | పా దా ని ద ద ప మ గ | గ రి గా ప ప ||
- సా ధు స త్య వ్ర - త - | సు చ - - రి - త - | శు - భ క ర ||

- గ పా మ గా గ రి పా ప ని ధా | - స రి గా - | గ రి గా ప ప ||
- సుం - ద ర మూ - - ర్తి - - | - శు క స - | న్ను - త ప ద ||

- మ గా ప దా స సా | స ని ద రి సా స ని | ద ప ద ప ||
- వా - దు సే య క | శ్రీ - - - వ ర - | - - సు ర ||

- దా - గ రి సా స ని ద ప | దా ప ద ని ప | ద ప మ గ రి స రి గ ||
- వం - ది త త్యా గ - రా - | జ వి - - ను | - - త - వే - ధ - ||

ప ద స స స ని ని ద ద సా | - - - - | - - - - ||
- - శే ష్ర పా - - - ల క | - - - - | - - - - ||

**అవతారిక :**

ఈ కీర్తనమునందు త్రిపురసుందరిని కొనియాడుచు "అమ్మా ! నీవు మా దశరథ కుమారుడైన రామభద్రునికి సోదరివి. ఆదిపురమున నెలకొన్న నీవు మూడు లోకములకును ఈశ్వరివి. చంద్రుని చల్లదనమును, సౌందర్యమును మించిన అందమగు ముఖము కలదానవు. గుహ, గజముఖులకు జననివి. నగరాజగు హిమవంతునికి ముద్దుబిడ్డవు. పరమేశ్వరుడగు శంకరునికి రాణివై త్రిపురసుందరివైనావు. నిన్ను నారదతుంబురులు కీర్తించుచున్నారు. భక్తులకు కోరిన కోర్కెలను యిచ్చి ఆదరించెడి దయామతివి నీవు. ఆజన్మము దుర్విషయములయందు దగులక నిన్నెవరు శరణని యారాధించుచున్నారో వారికి ముక్తిమార్గము సులభమగుచున్నది. నీభక్తుల యందు కరుణగల్గి నీవు మహదైశ్వర్యములను యిచ్చుచుందువు. నీ శుక్రవారపు పూజాలంకరణము మొదలగు వైభవములను చూచి తరించుటకు పూర్వజన్మ సుకృతము కావలెను గదా !" అని అమ్మవారిని త్యాగరాజస్వామి కీర్తించుచున్నారు.

**రాగ లక్షణము :**

శుద్ధసావేరి యిప్పటి వాడుక ప్రకారము 29వ మేళమగు శంకరాభరణ జన్యము.

ఆరోహణ : స రి మ ప ద ని స

అవరోహణ : స ద ప మ రి స

ఈ రాగమునందు గాంధార నిషాదములు లేకుండుటచే దీనిని మరికొన్ని మేళకర్తలకు జన్యముగా కూడ చెప్పుకొనుట కవకాశమున్నది. అనుశృతముగా దీనిని శంకరాభరణ జన్యమని చెప్పుటయే పరిపాటి. శుద్ధసావేరియను పేరుతో ఇవియే ఆరోహణావరోహణములు గలిగిన వేరొక రాగము వెంకటమఖి సంప్రదాయమున చెప్పబడియున్నది. అందు శుద్ధ ఋషభ, శుద్ధ దైవతములను చూపి యున్నారు. కాని యిప్పుడు ఆరాగము వినబడుటలేదు. అందు రచనలును కనబడుటలేదు. ఇప్పుడు మనము వినుచున్న శుద్ధ సావేరియను రాగమును దేవక్రియ అని వెంకటమఖి సంప్రదాయమున చెప్పియున్నారు. దేవక్రియ అను పేరుగల రాగమును అయ్యవారు యిరువది రెండవ మేళముగా చెప్పుకొన్నారు. దాని స్వరూపమే వేరు. కనుక అయ్యవారిచే శుద్ధ సావేరియను యీ రాగమును, దేవక్రియ యను మరియొక రాగమును వేరువేరు స్వరూపములతో సృష్టింపబడినట్లు మనము భావింపవచ్చును. ఇట్లు నామ మొకటియే యుండి స్వరములు మారుటయు, స్వరములు ఒకటిగనే యుండి వేరువేరు నామములతో పిలువబడుచుండుటయు, కర్ణాటక సంగీతమునందలి కొన్ని రాగములకు సంభవించినది. ఇవి యెప్పుడు, ఎవరివల్ల చేయబడిన మార్పులో తెలిసికొనుటకు ఆధారములు దొరకుటలేదు.

## శుద్ధసావేరి - ఆది

ప. దరిని తెలుసుకొంటి త్రిపురసుందరి నిన్నే శరణంటి ! ॥ద॥

అ. ప. మరుని జనకుడైన మా దశరథ కు
మారుని సోదరి దయాపరి మోహ ! ॥ద॥

చ. అంబ త్రిజగదీశ్వరి ముఖజిత విధు
బింబయాధిపురమున నెలకొన్న శక
కాంబరి నమ్మినవారి కభీష్ట వ
రంబు లొసగు దీనలోకరక్షకి
అంబుజ భవ పురుహూత సనందన
తుంబుర నారదులందరు నీదు ప
దంబులను గోరి సదా నిత్యానందాంబుధిలో నోలలాడుచుందే ! ॥ద॥

2. మహదైశ్వర్యమొసగి తొలి కర్మ
గ్రహమును గొట్టి బ్రోచు తల్లి
గుహ గజముఖ జనని యరుణ పంకే
రుహ నయన యోగి హృత్సదన
తుహినాచలతనయ నీచక్కని
మహిమాతిశయముల చేతను యీ
మహిలో మునిగుణములు ప్రకృతి వి
రహితులై నిత్యానందులైన ! ॥ద॥

3. రాజిత మణి గణ భూషణి మదగజ
రాజ గమన లోకశంకరి దనుజ
రాజ గురుని వాసర సేవ తన
కే జన్మఫలమో కనుగొంటిని
అజన్మము పెద్దలు సదామదిలో
నీ జపమే ముక్తిమార్గ మనుకొన
రాజశేఖరుండగు శ్రీత్యాగ
రాజ మనోహరి గౌరి పరాత్పరి ! ॥ద॥

1. సా ధా పా ప మ ప | ప మ రి రీ | స రి రి స స ధ ||
ద రి ని తె - - | లు - - సు | కొం - - - - - ||

సా - - - - - రి | రి పా మ పా | ద సీ ద సీ రీ ||
టి - - - - - త్రి | పు - - ర | సుం - - - - ||

2. సా ధా పా ప మ ప ద | ప మ రి రీ | స రి మ రి రి స స ధ ||
ద రి ని తె - - - | లు - - సు | కొం - - - - - - - ||

పా - - - - - రి | రి పా మ పా | ద సీ ద సీ రీ ||
టి - - - - - త్రి | పు - - ర | సుం - - - - ||

3. సా ధా పా మ ప ద సీ | ద ప మ రి రి స | స రి మ రి రి స స ధ ||
ద రి ని తె - - - | లు - - - సు - | కొం - - - - - - - ||

పా - - - - - రి | రి పా మ పా | ద సీ ద సీ రీ ||
టి - - - - - త్రి | పు - - ర | సుం - - - - ||

4. సీ ద సా ద ప ధా ప మ పా ప ద సీ ద | మ ప ద ప ప మ రీ |
ద - - రి - - ని - - తె - - - | లు - - - సు - - |

స రి మ రి రి స స ధ ||
కొం - - - - - - - ||

పా - - - - - రి | రి పా మ పా | ద సీ ద సీ రీ ||
టి - - - - - త్రి | పు - - ర | సుం - - - - ||

5. సీ ద రీ సీ ద ప సీ ద ప మ ద ప మ మ ద సీ | ద ద పా ప మ రీ |
ద - - - రి - - - ని - - - తె - - - | లు - - సు - - |

స రి మ రి రి స స ధ ||
కొం - - - - - - - ||

సా - - - - - - ద | ద ప ద ప మ ప | ద స ప స రి మ ||
టి - - - - - - త్రి | పు - ర - - - | సుం - - - - - - ||

6. రీ స స ద స ద ద ప ద ప ప మ ప ద స ద | ద ద ప ప మ మ రి రి |
ద - - - రి - - - ని - - - తె - - - | లు - - - సు - - - |

ప రి మ రి రి ప ప ద ||
కొం - - - - - - - - ||

సా - - - - - - ద | ద ప ద ప మ ప | ద ద స స రీ రీ మ మ ||
టి - - - - - - త్రి | పు - ర - - - | సుం - - - - - - - - ||

7. రీ స ద స ద ప ద ప మ ప మ రి మ ప ద స | ద ద ప ప మ మ రి రి |
ద - - రి - - ని - - - - - తె - - - | లు - - - సు - - - |

ప రి మ రి రి ప ప ద ||
కొం - - - - - - - - ||

సా - - - - - - ద | ద ప ద ప మ ప | ద ద స స రీ రీ మ రీ ||
టి - - - - - - త్రి | పు - ర - - - | సుం - - - - - - - - ||

8. స రీ రీ స ద ద సా స ద ప మ ప ద స | స ద ప మ ద ప మ రి |
ద - - - - రి - ని - - తె - - - | లు - - - సు - - - |

ప మ రి ప మ రి ప ద ||
కొం - - - - - - - - ||

సా - - - - - - ద | ద ప ద ప మ ప | ద ద స స రీ రీ మ రీ ||
టి - - - - - - త్రి | పు - ర - - - | సుం - - - - - - - - ||

౬. పా దా సా ప మ ద ప | ప మ రి రి స | ని స రి మ ప ద ప మ ||
ద రి ని తె - - - - | లు - - సు - | కొం - - - - - - - - ||

రి - - - - - ద | ద ప ద ప మ ప | ద ద స స రి రి మ రి ||
టి - - - - - త్రి | పు - ర - - - | సుం - - - - - - - - ||

౭. స రి మ రి ద స రి స ప ద స ద ప ద రి స | ద ప మ ప ద ప మ రి |
ద - - - రి - - - ని - - - తె - - - | - - లు - - సు - - |

ప రి మ రి రి స స ధ ||
కొం - - - - - - - ||

సా - - - - - రి | రి పా మ పా | ప ద సా ద స ||
టి - - - - - త్రి | పు - - ర | సుం - - - - ||

పా దా సా ప మ ద ప | ప మ రి రి స | ధ స రి మ ప ద ప మ ||
ద రి ని తె - - - | లు - - సు - | కొం - - - - - - - - ||

రి - - - - - - - | సా - - | - - - - ||
టి - - - - - - - | - - - | - - - - ||

అ. ప. దా ద ప ద ద ప ప మ మ ద | ప మ రి రి మ | ప ద ద ప ప మ ||
మ రు - - ని - జ - - - - | న - - కు - | దై - - - - - - ||

పా - - - - రి | మా పా | ప ద ద ప ప మ ||
వ - - - - - | - - | - - - - - - - ||

2. దా ద ప ధ ద ప మ ప ద ని | ప ద ప మ రి మ | ప ద ద ప ప మ ||
మ రు - - ని - జ - - - | న - - - కు - | దై - - - - - - ||

పా - - - - రీ | మా పా | ప ద ద ప ప మ ||
న - - - - - | - - | - - - - - - - ||

3 ప ద సా స ద ద ద ప మ ప ద స | స ద ప మ రి మ | ప ద ద ప ప మ ||
మ - - రు - - ని - జ - - - | న - - - కు - | దై - - - - - ||

పా - - - - రీ | మా పా | ప ద ద ప ప మ ||
న - - - - - | - - | - - - - - - - ||

4. ప ద సా స ద ద ద ప మ ప ద స | స ద ప మ రి మ | ప ద ద ప ప మ ||
మ - - రు - - ని - జ - - - | న - - - కు - | దై - - - - - ||

పా - - - - రి మ | రి మ పా మ ప దా | ప ద ద ప ప మ ||
న - - - - - - | - - - - - - | - - - - - - - ||

5. ప ద సా స ద ద ద ప మ ప ద స | స ద ప మ రి మ | ప ద ద ప ప మ ||
మ - - రు - - ని - జ - - - | న - - - కు - | దై - - - - - ||

పా - - - - రి ప రి మ | మ రి మ ప ప మ ప ద | ప ద సా స ద ప మ ||
న - - - - - - - - - | - - - - - - - - - | - - - - - - - ||

6. ప ద సా స ధ ద ద ప మ ప ద స | స ద ప మ రి మ | ప ద ద ప ప మ ||
మ - - రు - - ని - జ - - - | న - - - కు - | దై - - - - - ||

పా - - - - ద ప మ రి | స రి మ రి మ ప మ ప | ద ధ ద స స ద ప మ ||
న - - - - - - - - - | - - - - - - - - - | - - - - - - - - - ||

7. పా రి రి పా మ పా || ప స దా సా | స మ రి రీ ||
- మా - - త - || శ - ర - | ధ - - ళు ||

1. రి రి మ రి సా ద స ద । ద పా మ పా - మ । రి మా ॥
మా రు - - ని గో - - । - - - ద - - । రి ద ॥

పా - ద స ద ద ప ప మ । రి మ రి రి ప మ । మ ద ప ప స ద ॥
యా - - - - వ - రి - । మో - - - - - । - - - తు - - ॥

2. ప ద పా స ద ద ద ప మ ప ద స । స ద ప మ రి మ । ప ద ద ప ప మ ॥
మా - - రు - - ని - జ - - - । న - - - కు - । దై - - - - - ॥

పా - - - - ద ప మ రి । స రి మ రి మ ప మ ప । ద ప ద స స ద ప మ ॥
న - - - - - - - - । - - - - - - - - । - - - - - - - - ॥

పా రి రి పా మ పా । ప స దా సా । స మ రి రి ॥
- మా - - - ద । శ - - - । థ - - కు ॥

స రి మా రి మ రి రి సా ప ద సా । ద స ద ద పా । ద ప మ రి మ ప ॥
మా - - రు - - - ని గో - - । - - - - ద । రి - - - ద - ॥

ప ద స ద స ద ద ప ప మ । రి మ రి మ ప మ । రి మ ప ద ॥
యా - - - - - వ - రి - । మో - - - - - - । - - తు - ॥

3. ప ద పా స ద ద ద ప మ ప ద స । స ద ప మ రి మ । ప ద ద ప ప మ ॥
మా - - రు - - ని - జ - - - । న - - - కు - । దై - - - - - ॥

పా - - - - ద ప మ రి । స రి మ రి మ ప మ ప । ద ప ద స స ద ప మ ॥
న - - - - - - - - । - - - - - - - - । - - - - - - - - ॥

పా రి రి పా మ పా । ప స దా సా । స మ రి రి ॥
- మా - - - ద । శ - - ర । థ - - కు ॥

స రి మ రి మ రి స ద ద స రి స రి స ద ప | ప ద స ద స ద ప మ |
మా - - - రు - - - ని - - - పో - - - | ద - - - - - - - |

ద ద గ మ ప ద ప ద ||
రి - - - ద - - - ||

సా ద స ద స రి స ద స ద ద ప మ | ప ద ప ప మ రి రి మ |
యా - - - - - వ రి - - - - - | మో - - - - - - - - |

రి మ ప మ ప ద ప ద ||
- - - - త - - - ||

పా దా సా ప మ ద ప | ప మ రి రి స | ని స రి మ ప ద ప మ ||
ద రి ని తె - - - | లు - - - ను | కొం - - - - - - - ||

రి - - - - - - | సా - - | - - - - ||
టి - - - - - - | - - - | - - - - ||

చ. దా దా దా దా | ద ప ప ద స ద | సా సా - ద ||
రా జి త మ | ణి - గ - - - | ణ భూ - - ||

ద సా ద ద ప ప మ మా | పా - మ రి | రి - మ పా - మ ||
- - - ష - ణి - మ | ద - - గ | ణ - - - - - ||

2. దా దా దా దా | ద ప ప ద స ద | సా సా - ద ||
రా జి త మ | ణి - గ - - - | ణ భూ - - ||

ద సా ద ద ప ప మ మా | పా - మ రి | రి మ ప ద ప ద ప మ ||
- - - ష - ణి - మ | ద - - గ | ణ - - - - - - - ||

3. ప ద దా దా దా | ద ప ప ద స ద | సా సా - ద ||
రా - జి త మ | ణి - గ - - - | ణ భూ - - ||

ద సా ద ద ప ప మ మా | పా - మ రి మ ప ద | సా - ద ద పా మ ||
- - - ష - ణి - మ | ద - - గ - - - | జ - - - - - ||

4 ప ద దా దా దా | ద ప ప ద స ద | సా స రి మ రి ||
రా - జి త మ | ణి - గ - - - | ణ భూ - - - ||

రి మ ప మ మ ప ద ప ప ద స ద పా | మ రి స రి మ ప ద | స స ద పా మ ||
- - - - ష - - - ణి - - - మ | ద - - గ - - - | జ - - - - ||

5. ప ద దా ప ద సా స ద ద స | రి స స ద పా | ద ప మ రి స రి మ రి ||
రా - జి త - - మ - - - | ణి - గ - - | ణ - - - భూ - - - ||

రి మ ప మ మ ప ద ప ప ద స ద పా | మ రి స రి మ ప ద | స స ద పా మ ||
- - - - ష - - - ణి - - - మ | ద - - గ - - - | జ - - - - ||

6. పా - ద ప ప మ మ రి స ద ద ప స స ద | రి రి సా ద ద పా |
రా - - జి - - త - - మ - - - - - | ణి - - గ - - |

మ మ రి ప స రి మ రి ||
ణ - - - భూ - - - ||

రి ప మ ప మ ప ద ప స ద స ద పా | మ రి స రి మ ప ద | స స ద పా మ ||
- - - - ష - - - ణ - - - మ | ద - - గ - - - | జ - - - - ||

మా ప మ రి రి స ప రి మ రి | రి రి సా ధా | సా రి ||
రా - - - జ - గ - - - | మ - - ని | లో క ||

మా - - పా దా | దనీ దా దప | పా దప మ పా మ ||
శం - - క రి | ద - - ను - | జ - - - - - ||

పా ప మ దా దా | దా సా | - - రీ ||
రా జ - గు రు | ని వా | - - స ||

రీ రీ ఠి మ రీ సా | ద నీ దా పా | మ ప ద ఠి ||
ర సే - - - వ | త - - - | - - - వ ||

సా - - సీ ద సీ ద | పా - - | మ ప ద నీ ||
కే - - జ - - - | న్మ - - | ఫ - ల - ||

ద పా - - - ధ సీ దా ద ప | మ రి మా | పా దా ||
మొ - - - - క - - ను - | గొం - - | టి ని ||

దా దా ద ప దా | ద ప ప మ | రి స రి ||
ఆ జ న్మ ము పె | ద్ద లు త మ | మ ది లో ||

పా మ రి మా రి | స రి మ | ప ద ద స ద ప ||
నీ జ వ మే ము | త్రి మా ర్గ | ము - ను - కొ ని ||

మా ప దా ప రీ | ఠి మ ఠి స | ద సీ ప ద ||
రా జ శే ఖ రుం | డ గు శ్రీ - | త్యా - - గ ||

ద ఠి సీ ద పా సీ ద | పా మ రి | మా ప ద ||
రా - జ మ నో హ రి | గౌ రి వ | రా త్ప రి ||

సా దా పా ప మ ప | ప మ రి రి | స ఠి ఠి స ప ధ ||
ద రి ని జె - - | లు - - మ | కొం - - - - - ||

పా - - - - - - | - - - - | - - - - ||
టి - - - - - - - | - - - - | - - - - ||

అవతారిక :

భూమిని వదలి ఆకాశమునందెంత దూరము సంచరించినను తిరిగి భూమి మీదికే రావలెనుగదా. అట్లే పక్షులు తిరిగి తిరిగి దినమంతయు సంచారము చేసినను తన చెట్టు కడకు వచ్చి తీరవలసినదే కదా. అనేకములగు పుట్టుకలు పుట్టియు జీవులు ముక్తిమార్గమును సాధించు కొనుటకు ప్రయత్నించవలసినదే కదా నీ పద సేవయందు మగ్నుడనైన నన్ను కాపాడుటకు ఈ కాలహరణమేలనయ్యా ఓ సుగుణాలవాలా" అని అయ్యవారు శ్రీరామచంద్రుని ప్రార్థించు చున్నారు.

## శుద్ధసావేరి - రూపకం

ప. కాలహరణ మేలరా హరే సీతారామ ! ॥కా॥

అ ప. కాలహరణమేల సుగుణజాల కరుణాలవాల ! ॥కా॥

చ. చుట్టి చుట్టి పక్షులెల్ల చెట్టు వెదకు రీతి భువిని
పుట్టగానె నీపదములు పట్టుకొన్న నన్ను బ్రోవ ! ॥కా॥

2. పొడవున ఎండాడుకొన్న భూమిని త్యాగ జరీతి
కడువేల్పుల మున్న నీవు గాక యెవరు నన్నుబ్రోవ ! ॥కా॥

3. దిన దినమ్ము తిరిగి తిరిగి దిక్కులేక శరణుజొచ్చి
తనువు ధనము నీదె యంటి త్యాగరాజవినుత రామ ! ॥కా॥

(ముద్రా చరణమునకు యీ విధమగు వేరొక పాఠాంతరము కూడ కనబడుచున్నది)

4. ఇష్టదైవమా మనోభీష్ట మీయలేక ఇంక
కష్టమా త్యాగరాజ కామితార్థ ఫలమొసంగ ! ॥కా॥

ప. సా | సి ద ద ప || ప మ మ ద | ప మ రి ప మ ||
కా | అ హా ర ణ || మే - - - | అ - రా హా - ||

రి | సా - - || స మ మ | రి స రి మ ప మ ప ద ||
రే | - - - || సీ తా - | - - రా - - మ - - ||

2. సి రి మ రి | సి ద ధ సి రి సి ద ప || ప ద సి ధ | ప మ రి ప మ ||
కా - - - | అ - హా - ర - ణ - || మే - - - | అ - రా హా - ||

రి | సా - - || స మ మ | రి స రి మ ప మ ప ద ||
రే | - - - || సీ తా - | - - రా - - మ - - ||

3. సి రి మ రి | సి ద ద స రి సి ద ప || ప ధ సి ద | ప మ రి మ ప ధ సి ద ||
కా - - - | అ - హా - ర - ణ - || మే - - - | అ - రా - - - హా - ||

ప మ రి | పా - - || స మ మ | రి స రి మ ప మ ప ధ ||
రే - - | - - - || సీ తా - | - - రా - - మ - - ||

సా | సి స ద దా ప || ప మ మ ధ | ప మ రి ప మ ||
కా | అహా - ర ణ || మే - - - | అ - రా హా - ||

రి | సా - - ||
రే | - - - ||

అ.ప. - ప మ | ప ద ప ద || సా | సి సి ద రి సి రి ||
- కా - | అహారణ || మే | అసు - గు - ణ ||

రి మ రి | రి సి సా రి స స ద || దా సి ధ | ద ప రి మ ప మ ప ధ ||
జా - - | అ - క - - రు - || ణా - - | అ - వా - - అ - - ||

సా | సీ సీ ద దా ప || ప మ మ ద | ప మ రీ ప మ ||
శా | ర హా - ర ణ || మే - - - | ల - రా హా - ||

రీ | పా - - ||
రే | - - - ||

చ. - ప | ప పా ప || ప మ మ ద | ప మ రీ స ||
- చు | ట్టి చు ట్టి || ప - ను - | - - లె ల్లి ||

- స | రి ప మ రి రి మ || స రి | స స స స ||
- చె | ట్టు వె - ద కు - || రీ - | తి ఖు వి లో ||

౨. - ప | ప పా ప || రి మ పా ద సీ | ద ప మ రి రి ప ||
- చు | ట్టి చు ట్టి || ప - ను - - | - - లె - - ల్లి ||

- స | రి ప మ ద ప ప మ || రీ | రి మ స రి స ||
- చె | ట్టు వె - ద - కు - || రీ | తి - ఖు వి లో ||

౩. - పా | ద సీ సీ సీ దా ప || రి మ ప ద | సీ ద ప మ రి ప ||
- చు | ట్టి - చు - - ట్టి || ప - ను - | - - లె - - ల్లి ||

- స | రి ప మ ద ప ప మ || రీ | రి మ స రి స ||
- చె | ట్టు వె - ద - కు - || రీ | తి - ఖు వి లో ||

- ప మ | ప ద ప ద || సా | సీ సీ ద రీ సీ రీ ||
- పు - | ట్ట గా - వె || నీ | ప ద - ము - లు ||

రీ మ రీ | రీ సీ సా రీ సీ సీ ద || దా సీ ద | ద ప రి మ ప మ ప ద ||
వ - - | ట్టు - గొ - - న్న - || వ - - | న్ను - ద్రో - - వ - - ||

సా | సీ సీ ద దా ప | ప మ మ ద | ప మ రీ ప మ ||
శా | ర హా - ర ణ | మే - - - | ల - రా హా - ||

రీ | పా - - - ||
రే | - - - - ||

ANNAMACHARYA KALA MANDIRAM
TIRUPATI
No. [illegible]
2197

**అవతారిక :**

ఈ కీర్తనమునందు పరమాత్ముని యవతారమగు శ్రీరామచంద్రుని యందుగల లక్షణములను కొనియాడుచు "ఇతడు జగములన్నిటిని కుక్షియందుంచుకొన్న ఆదిదేవుడు. ముప్పది రెండు మహాపురుషలక్షణములనూ కలిగినవాడు. శివులకందరికిని దీక్షాగురుడు ఇతదేనట. వేద వేదాంగములను వానికి లక్ష్యలక్షణములును నితదేనట. ఇతనికి ప్రదక్షిణము చేసి మానవులమగు మనయందరి యావరణలు తొలగించుకొని తరింతుము గాక రండి"ని భక్తులైన వారినందరిని పిలిచి అయ్యవారు చెప్పుచున్నారు.

### శుద్ధసావేరి - ఆది

ప. లక్షణములుగల శ్రీరామునికి ప్ర
దక్షిణ మొనరింతాము రారే ! ॥ల॥

అ. కుక్షిని బ్రహ్మాండము లున్నవట వి
చక్షణుడట దీక్షాగురుండట శుభ ! ॥ల॥

చ. లక్ష్యలక్షణముగల శృతులకు ప్రత్యక్షుండౌనట
శిక్షించి సభను మెప్పించు భక్తరక్షకుండౌనట
అక్షరస్థులైన భజనపరులకే అంతరంగుడౌనట
సాక్షియై వెలయుత్యాగరాజ పక్షుండౌనట ముప్పదిరెండు ! ॥ల॥

ప. రి మా ప దా ద నీ | ద సీ ద ప | మ పా మ ||
ల - క్ష ణ ము - | లు - గ - | ల - - ||

దా పా ద నీ దా | పా ద ప మా ప మ | రీ రీ ||
శ్రీ - రా - - | ము - - ని - - | శ్రీ ప్ర ||

ప మ ప రి మ రి సా | రి స ధ ప | రి మ రి మ ||
ద - క్షి ణ మొ - న | రిం - - - | గా - - - ||

ప మ పా ప సీ ద సా | ద ద ప మ | రీ సా ||
ము - - రా - - - | - - - - | రే - || ||౧||

అ. ప. సీ దా సీ దా ప ద | సీ ద ప మ | రి మ రీ ||
కు - - క్షి ని - | బ్ర - - - | హ్మాం - - ||

మ పా మ ప దా ప | ద సా ద | సా రీ ||
డ - ము లు - న్న | వ - - | ట వి ||

మ రీ మ రీ సీ రీ మా | రీ సా | రీ సీ సా ||
చ - క్ష - ణు - డ | ట - | దీ - - ||

ద సీ రీ సీ ద సీ దా | ప ద సీ ద | ప మ ప మ రి స ||
జా - - - గు - రుం | డ - - ట | - - శు - క - ||

రి మా ప దా ద నీ | ద సీ ప ద | మ పా మ ||
ల - క్ష ణ ము - | లు - గ - | ల - - ||

చ. పా ప ప ద ప మా | ప ద సా దా | పా - - ||
ల క్ష ణ ల - - | - - - క్ష్య | ము - - ||

ద ప మా ప ద పా | మ ప ద ప | ప మ రీ ||
గ - ల క్ష్మ - తు | ల - ఖి - | ప్ర - - ||

పా మా పా రి | మా రి | ప ధ ప రి ||
త్య - తుం - | జౌ - | - - - - ||

పా మా రి - - | పా రి ప | పా - - ||
న - - - - | ట - - | - - - ||

రి మా రి మ ప రి | మా రి మ | పా దా ||
శి - - తు - బ | డి వ - | భ ను ||

ప ద సి ద ప మ రి మ | పా మా | రి మ రి ||
మె - - - ప్పిం - - - | చు భ | - - క్త ||

సా ధా సా రి | రి మా | ప ద ప మ ||
ర - తు - | కుం - | డౌ - - - ||

ప మ రి - - - - | రి స రి | సా - - ||
న - - - - - - | ట - - | - - - ||

ప మ పా ద ప పా | మా రి మ ప మ | రి మ రి ||
అ - తు ర - స్థు | - లై - - - | - న - ||

సా రి మా పా | దా దా | దా - - ||
భ జ న ప | రు లు | కే - - ||

దా దా పా ద పి | దా సి ద | పా ద ప ||
అం త రం - - | గు - - | డౌ - - ||

పా మా ప ద పి సి | దా రీ | సా - - ||
న - - - - - | ట - | - - - ||

రీ రీ సి రి మ రి | మా రీ | సా - - ||
సా ఓ త్రై - - - | వె ల | యు - - ||

ద సి రి మ రీ సా | ద ద ప మ | పా దా ||
ర్యా - - - - గ | రా - - - | [illegible] - ||

ని దా ని దా ప ద | ప మ ప ద | ద సా ద ||
వ - రుం - డౌ - | - - న - | ట - - ||

ప ద ని ద పా మా | రి మ ప మ | రి పా ||
ము - - - వ్వ ది | లెం - - - | డు - ||

రి మా ప దా ద ని | ద ని ప ద | మ పా మ ||
అ - టు ల ము - | లు - గ - | అ - - ||

అవతారిక :

ఈ కీర్తనమునందు "అత్యంత భక్తితో నిన్ను కొనియాడుచూ, నీయందే చిత్తము నుంచి వేడుకొనుచున్న నాపై నీకు దయ కలిగిన్నచో ఇతరుల నాడుకొనిన ఫలమేమున్నది ? కొంచెపు నరులను వేడుకొంటినా ! మంచివారి సహవాసము చేయకుంటినా, సనక సనందనాదులచే పూజింప బడెడి ఓ రఘునాథా ! నా శక్తియుక్తులుడుగక మునుపే నన్ను కాపాడవలెను సుమా !" అని అయ్యవారు స్వామికి నివేదించుకొనుచున్నారు.

శుద్ధసావేరి - ఆది

ప. ఒరుల నాడుకోవలసిన దేమి
పరమపావన శ్రీరామ ! ॥ఒ॥

అ. ప. పరితాపము కాళక మొరలిడగా
కరుణ లేక నీవే నను జూడగ ! ॥ఒ॥

చ. మంచివారి సహవాసము బాసి
కొంచెపు నరులకొరకు నుతి జేసి
యొంచిన కార్యము గూడని గాసి స
హించకుండెడిది నా పేరు వాసి ! ॥ఒ॥

2. రాశి యనుచు నరులచే బూని
వాసి యుండెడిది భవాని
ఆశ ప్రియమునే ముందు రాని
జేసిన కర్మమను కోవలె గాని ! ॥ఒ॥

3. దేవత్యాగరాజ వినుత సనక
భావనీయ రఘుకుల తిలక
ఈ వరకును నాదు తనువలయక
నీవే తెలిసికోవలె గాక ! ॥ఒ॥

ప. - - రి రి మా పా | - - పా | మ ప దా ||
- - ఒ రు ల వా | - - ను | కో - - ||

- - ప ప మ ప ప మ | రి మ ప మ | రీ పా ||
- - వ ల - సి న - | దే - - - | - మి ||

2. - - రి రీ మ పా | - - పా | మ ప దా ||
- - ఒ రు ల నా | - - డు | కో - - ||

సా ప ధ సా రీ స ద పా | మ ప ద స ద ప మా | ప మ రీ పా ||
- వ - ల - - సి న | దే - - - - - - | - - - మి ||

3. - - రి మ రీ సా రి మ పా | మ ప దా ద ప | ప మ రి స రి మ ప ద ||
- - ఒ - రు ల నా - - | - - - డు - | కో - - - - - - - - ||

సా ప ద సా రీ స ద పా | ద ప దా ప ద పా | మ ప ద స ద ప మ రి ||
- వ - ల - - సి న | దే - - - - - | - - - - - మి - - - ||

పా రి సా ధ పా | ధ స రి స | రి మ ప ద ||
- ప ర మ పా | వ - - - | న - - - ||

మ ప ద ద సా - - | ద ప మ ద | ప మ రీ ||
(శ్రీ) - - - - - - | రా - - - | - - - ||

సా రి రి మా పా | - - - - | - - - - ||
మా ఒ రు ల వా | - - - - | - - - - ||

అ. ప. - - దా పా పా ద ప | మ రి మా | పా ద ప ||
- - ప రి కా - - | - - ప | ము కా - ||

మ ప ద సా రీ సా | రీ మ రీ | స ద సా ||
- - క క మొ ర | వి - డ | గా - - ||

- - ద పా రీ మా | రీ పా | రీ స దా ||
- - క రు ణ తే | - క | ని - - ||

సా సి ద రి సి దా | ప మ రి మ | పా ద ప ద ప మ రి ||
- వే - - వ ను | జూ - - - - | డ - - గ - - - ||

సా రి రి మా పా | - - - - - | - - - - - ||
- ఒరు ల నా | - - - - - | - - - - - ||

చ. - - మా - మా - | మా ప మ రి స | రి ధ సా ||
- - దే - వ - | వ్యా - - - - - | గ - రా ||

సా రి మా ప దా | సి ద ప మ | రి స రి మ ||
- జ - వి - | ను - త - | వ - న - ||

పా మ పా ద పా | ప మ రి మ | రి సా ||
క ళా - వ - | నీ - - - | యా ర ||

పా ద సా రి మా | ప ద ద ప మా | పా - - ||
ఘు కు ల తి ల | క - - - - | - - - ||

పా దా పా పా ద ప | మ రి సా | పా ద ప ||
- శు - వ - - | ర - కు | ను - - ||

మ ప ద సా రి సా | రి మ రీ | సి ద సా ||
నా - దు తను - | వ - ల | య - క ||

- - ద సా రి మా | రీ సా | రి స దా ||
- - నీ - వే - | తె - | లి - సి ||

సా సి ద రి సి దా | ప మ రి మ | పా ద సి ధ ప మ రి ||
కో వ - తె - గా | - - - - | క - - - - - - ||

సా రి మ మా పా | - - - - | - - - - ||
- ఒరు ల నా | - - - - | - - - - ||

## ౨౨౬

**అవతారిక:**

ఈ కీర్తనము నందు నేనెంత వేడుకొనుచున్నను నీకు నాయందు కృపరాకున్నది. నీకెవరు బోధించిరయ్యా ? నాతో కలకలమని పలుకరాదా ! నాయందు నీతలపు వేరై యున్నదా ? నమ్మిని ప్రేముడవగు ఓ సాకేతరామా ! నాయెడ నిట్లుండమని యెవరు చెప్పిరయ్యా ?" అని అయ్యవారు ఆర్తితో శ్రీరామచంద్రుని ప్రశ్నించుచున్నారు.

శుద్ధసావేరి - ఆది

ప. నీకెవరి బోధన ! ॥నీ॥

అ ప. సాకేతరామ నమ్మని ప్రేమ ! ॥నీ॥

చ. కలకలమని నాతో బలుక కున్నావు
తలపు వేరైనది త్యాగరాజనుత ! ॥నీ॥

ANNAMACHARYA KALA MANDIRAM
TIRUPATI.
No.........Dt............
★ LIBRARY ★

ప. - - పా - ప మ రి స | రి రి మ రి మ | పా - - ||
- - నీ - కె - వ రి | తో - - - ధ | న - - ||

1. పా రి మ ప ద స ద ప మ రి రి స | రి రి మ రి మ | పా ప మ రి స ||
రా మ - నీ - - - - - - కె వ రి | తో - - - ధ | న - - - - ||

2. రి మ ప ద స రి మ రి స ద ప మ రి స | రి మ రి మ పా ప మ |
రా మ నీ - - - - - - కె - వ - రి - | తో - - - - ధ - |

ప ద పా - మ ||
న - - - - ||

3. రి మ ప ద స రి మ రి స ద ప మ రి స | రి మ రి మ ప మ ప ద |
రా మ నీ - - - - - - కె - వ - రి - | తో - - - - - ధ - |

ప ద స ద సా ||
న - - - - ||

స ద ప మ పా - ప మ రి స | రి రి మ రి మ | పా - - ||
రా - మ - నీ - కె - వ రి | తో - - - ధ | న - - ||

అ. ప. - - సా - ద స ద ప | ద ప మా ప ద స ద | సా - - ||
- - సా - కే - - త | రా - - - - - - | మా - - ||

2. - - స ద రి స మ రి స ద ప మ రి మ | ప మ ప ద ప ద స ద | సా - - ||
- - సా - - - - - కే - - - త - | రా - - - - - - - | మా - - ||

- - స రి మ రి మా రి సా | ద ప ప మ ప ద | పా ద స ద ప ||
- - స - - - - న్నుతి | స్తో - - - - - | ము - - - - ||

మ రి మా పా - ప మ రి స | రీ రి మ రి మ | పా - - ||
రా - మ నీ - కె - వ రి | తో - - - ధ | న - - ||

చ. - - - మ పా ద పా ప మ రి మ | రి సా | రీ రి మ పా ప మ ||
- - - క ల క ల మ - - - | ని - | వా - - తో - - ||

పా - ప మా రి పా సా - ధ | స రి రీ | రి మ ప ద నీ ద ప మ ||
- - వ లు క లు గ్గా - - | - - వు | రా - - - - - - - ||

పా - ప దా ద ప మ ప ద | సా - ద సా | రీ రి మ ప మ ||
మా - త ల పు - - వే - | రై - - - | న ది - - - ||

రి సా రి మ రీ సా స ద | ప మ ప ద సా | ద నీ ధ ప మ ప మ రి ||
- - త్యా - గ రా - - | జ - - - - | ను - - - త - - - ||

మ రి మా పా - ప మ రి స | రీ రి మ రి మ | పా - - ||
రా - మ నీ - కె - వ రి | తో - - - ధ | న - - ||

**అవతారిక :**

ఈ కీర్తనమునందు లోకావన చతురుడగు శ్రీరామచంద్రుని లావణ్యమును, భక్త వాత్సల్యాది గుణములను కొనియాడుచూ "దశావతారములను ధరించితివి...ఓ కోదండపాణీ! నీ పాదమెగతి" అని శ్రీరామచంద్రుని కీర్తించుచు త్యాగరాజస్వామి విన్నవించుకొనుచున్నారు.

**రాగ లక్షణము :**

బేగడ ప్రాచీనము. భాషాంగము. 29 వ మేళమగు శంకరాభరణము జన్యము. ఇందు గల కైశికి నిషాదము భాషాంగస్వరమగును.

ఆరోహణ : స గ రి గ మ ప ద నీ ద ప స

అవరోహణ : సీ ని ద ప మ గ రి స

ఇందుగల గమక పరికాదులను గురుముఖమున తెలుసుకొనక పాడుట కష్టము. ప్రాచీనవాగ్గేయకారులనేకులిందు గీత కీర్తనాదులను చెప్పియున్నారు. అఠాణ, అహిరి, హుసేని, ఆనందభైరవి వంటి కొన్ని ప్రసిద్ధములగు భాషాంగ రాగములవలెనే బేగడయు తన వ్యక్తిత్వమును కాపాడుకొనుచూ కొన్నివందల యేండ్ల నుండి ప్రచారమునందున్నది. ఇట్టిరాగములకు రాగ స్వరూపమును తెలిపెడి కొన్నిస్వరసందర్భములు తప్ప ఆరోహణావరోహణ నియమములు అంతగా నిర్దిష్టములుకావు. జన్యజనకములును, అట్లే అనుకొనవచ్చును. కాని 72 మేళముల యావిర్భావము జరిగిన వెనుక యిట్టిరాగములను దాని జన్యము, దీనిజన్యము అని వారి వారికి తోచిన విధముగా నిర్ణయించుట జరిగినది. సంప్రదాయజ్ఞులైన గురువులవద్ద వల్లెసింపక యిట్టి రాగస్వరూపములను తెలిసికొనుటకు వలనుపడదు కనుక వీనికి రాగలక్షణములు సూచనలు మాత్రమే. 'స నీ ద ప', 'ప ద నీ ద ప' వంటి సందర్భములలో కైశికి నిషాదముపలుకుచున్నది.

### బేగడ - ఆది

ప. లోకావన చతుర పాహిమాం! ॥లో॥

అ ప. సాకేతాధిత సరస గుణాప్రమేయ
సరసి జావన సనందన వందితాంఘ్రి
యుగ పద నిర్జితముని శాప! ॥లో॥

చ. రాకాబ్జ ముఖవరాకా చెంతకు
రాక తనకోర్వ తరవా
పాకారి వినుత నీ కాసించితి
గాకనే నన్యమెంచను నీదువాడనయ్య రామయ్య ! ॥లో॥

౨. నీలాకృతిగల నీలావణ్యము
నీలాగని కనుపింపవే
శాలార్క్యాంకిత సుచేలావృత న
న్నేలుకో మనసురాదిక శాకజాల న్యాయమా రామ ! ॥లో॥

౩. చేపాదిగ పది రూపాలను గొను
చాపాలంకృత సుందర అవ
నీ పాద్భుతమగు నీపాదమెగతి
శ్రీపతే వరదపాలిత త్యాగరాజ సార్వభౌమాఖిల ! ॥లో॥

ప. ధా ధ సా - మ గ రీ | గా మా | ద ప మా పా ||
లో - కా - వ - - | న - | చ - - తు ||

గ రి సా - - ప ని | ద ప మ ప | గ రి స ని ||
ర - - - - పా - | - - హి - | మాం - - - ||

౨. ప రి స ని ధ ధ పా మ గ రీ | గా మా | ద ప మా పా ||
లో - - - - కా - వ - - | న - | చ - - తు ||

గ రి సా - - గ మ ప ద | ని ద ప మ ప | గ రి స ని ||
ర - - - - పా - - - | - హి - - - | మాం - - - ||

౩. ప రి ప ని ధ ప ప గ రి గా | మా ద ప మా | పా ద ప ||
లో - - - - - కా - - వ | న - - - | చ తు - ||

పా - - - - గ మ ప ద । నీ ద ప మ ప । గ రి స ని ॥
ర - - - - పా - - - । - హి - - - । మాం - - - ॥

ప రి స ని ధ ధ పా - గ రి । గ మ ద ప పా గ మ । ప గ రి సా ॥
లో - - - - - - కా - వ - । న - - - - చ - । - తు - రా ॥

అ ప. మ ద పా ప మ ప ద పా - షు । గా మ ప గ రి । పా పా ॥
సా - - కే - - - - - - - । శా - - - - । ధి ప ॥

సా గ రి గా మా । ప ద నీ దా । పా - - ॥
స ర - వ - । గు - - - । ణ - - ॥

2. దా నీ ద పా ప మ ప ద పా - తు । గ మ ద ప ప మ । గ రి సా ॥
పా - - - కే - - - - - - - । శా - - - - - । ధి - ప ॥

సా గ రి గా మా । పా ద ప । సా - - ॥
పా ర - వ - । గు - - । ణ - - ॥

స గ గ రి రి స మా గ రి స । సా రి స నీ ద ప । ద ప స స ॥
ప ర సి - జా - - న న స । వం - - - ద న । మం - ది రాం ॥

ద ప రి సి రి స ని ద ప స । - ప ద ని ద ప । మ ప గ రి సా ప ని ॥
- - ప్రి యు - గ - వ ద ని । - క్షి - త ము - । ని - శా - - వ - ॥

ప రి స ని ధ ధ సా - గ రి । గ మ ద ప పా గ మ । ప గ రి సా ॥
లో - - - - - - కా - వ - । న - - - చ - - । - తు - రా ॥

చ. దా పా ప మ పా । గ మ ప గ । రి సా ॥
రా - శా - - । క్షి - ము - । ఖ ప ॥

గ రి రి ప మా గ రి సా । సా - రి సా - ని । ధ ధ ధా ॥
రా - - - - తా - - । చెం - - - - - । త - కు ॥

ప ప ని సా - - - - । గ రి గా । మ ప ద ప ॥
రా - - - - - - - । త - - । కో - ర్వ - ॥

సా - - పా - ద నీ । ద ప మా పా । - - - - ॥
త - - ర - - - । మా - - - । - - - - ॥

పా ద ప మ ప గ రి సా । గ రి గా । మ ప ద ప ॥
పా - - - - కా - రి । ను - - । త - - - ॥

ద ప సి ని ద రి సి ని ద ప । ద ప సి ని । రీ సా ॥
నీ - - - కా - - - - - । సిం - - - । చి తి ॥

సి గ గ రి రి సి మా గ రి సి । సా రి స నీ ద ప । ద ప సి సి ॥
గా - శ - వే - - వ - న్య । మొం - - - చ ను । నీ - దు వా ॥

ద ప రి సి రి సి ని ద ప సి । - ప ధ ని ద ప । మ ప గ రి సా ప ని ॥
- త నై - - - - - - య్య రా । - మ - - - - । - - య్య - - - - ॥

ప రి ప ని ధ ధ సా - గ రి । గ మ ద ప పా గ మ । ప గ రి సా ॥
లో - - - - - కా - వ - । న - - - - చ - । - తు - రా ॥

అవతారిక :

ఈ కీర్తనమునందు నీకు భక్తులైన వారు రాక్షసులైననూ, ఎట్టి వివక్షణయు చూపకయే వారిని నీవారనకొని కాపాడితివే. అట్లు నిన్నే నమ్మి కొలుచుచున్న నన్ను చూడ రాదా, అలనాడు నీపంక్తిభోజనమును మహోద్భృష్టమును వానరులకు ప్రసాదించితివే. పట్టాభిషేక సమయమున పేరు పేరు వరుసలను పిలిచి వారి వారి యర్హతల ననుసరించి వారికి బహుమానము లిచ్చితివే ! రామ రామ! నన్ను రక్షించుటకు తామసమేల ? రక్షసేయకువే" అని శ్రీరామ చంద్రుని సమదృష్టి భావమును కొనియాడుచూ అయ్యవారు ప్రార్థించుచున్నారు.

వానరులకు పంక్తిభోజనము పెట్టిన సందర్భమును అయ్యవారు యీ కీర్తనమున చెప్పుకొన్నారు. ఇచ్చట అను శృతముగా వినవచ్చుచున్న ఒక చిన్న కథను యిదుపొందు పరచు చున్నాను. జనకమహారాజు శ్రీరామచంద్రుని పట్టాభిషేకానంతరము రామచంద్రుని పరివారము నందుగల వారందరికిని పంక్తిభోజనము నేర్పాటుచేయవలెనని ఉత్సాహపడినారు. శ్రీరాముడు, లక్ష్మణుడు, సీతమ్మవారితో "మీరు వీరిని ఆనందపరుపవలెనన్నచో వారికి ఫల వృక్షములతోను, తేనెపట్టులతోను నిండియున్న వనములను చూపి మీకిష్టము వచ్చినన్ని ఫలములు మొదలగునవి తినుడని చెప్పుట సమంజసముగాని వారికి పంక్తిభోజనము వంటివి తెలియ వేమో!" అనినారట జనకమహారాజు "వానరులు కూడ మనతోపాటు కలిసిమెలసియేయున్నారు గదా ! మన వద్దకు వచ్చినప్పుడు వారిని మనవలెనే గౌరవించవలెను గదా ! కనుక పంక్తి భోజనమునే యేర్పాటు చేసెద"ననినారట ఎట్లయిననేమి, పంక్తిభోజనమేర్పాటైనది. కొన్నివందలు, వేలు, లక్షలు వానరులు వారి వారి అర్హతలకు తగినట్లు పంక్తులుదీర్చి కూర్చుండిరి. వడ్డనలు జరిగినవి. రకరకముల పిండివంటలు, ప్రత్యేకములగు కూరలు, వంటకములు వడ్డించిరి. అంత కడ పంక్తిని గల ఒక పిల్ల వానరము చింతపండు తొట్టె నొకదానిని ప్రేమతో నొక్కగా అందలిగింజ యెత్తుగా యెగిరి క్రిందపడినది అదిచూచి యావానరము నీకన్న యెత్తు నేమనూ యెగురగలను అని కొంత ఎత్తెగిరి కూర్చున్నది అది చూచి ప్రక్కవానరము, దానిని చూచి తరువాతి వానరము, యిట్లు ఒక్కటొక్కటిగా నెగురుచూ తిరిగి కూర్చుండుట ఆరంభమై హనుమంతుని వరకు వచ్చునరికి కోలాహలము మిన్నుముట్టినది. ఇదిచూచి వడ్డనలు చేయువారు వెరగు, భయము, తడబాటులతో పరుగుపరుగునపోయి లక్ష్మణస్వామికి చెప్పినారట లక్ష్మణుడు, రామచంద్రుడు సీతమ్మ. జనకమహారాజు తొందర తొందరగా అస్థలమునకు వచ్చి హనుమంతిని జూచి ఆయార్భా టమునకు కారణమేమని యడుగగా హనుమంతుని మొదలు కడపంక్తి పిల్లవానరము వరకు ఎవరునూ కారణము చెప్పలేక 'వాడెగిరెను, వానికంటె ఎత్తు నేనెగురలేనా అని నాశక్తిని రిపీక్షించుకొంటిని' అని చెప్పుటజరిగినది. కడపంక్తి పిల్లవానరము "ఇదియేదో ప్రేమతో

నొక్కగా యిందుండి ఒకగింజ అంతయెత్తి గిరినది. దానిపాటి నేనెగురలేనాయని నాయనుమానమును తీర్చుకొనుటకు నేనెగిరితిని. నన్ను చూచి వాడు, వానిని చూచి ఇంకొకడు ఇవాళ యిల్లే అందరుమా యెగిరియుందు"రని చెప్పగా అందరూ నవ్వుకొని పంక్తి భోజనము పూర్తిచేసిరట. ఇది కథ. అయ్యవారు యిట్టిదేదో మనసునందుంచుకొని ఈకీర్తన చరణమునందు 'అలనాడు అన్నమారగించువేళ వలువానరులు పంక్తి నుంచలేదా" అని చెప్పుకొన్నారేమోనని తోచుచున్నది.

### బేగడ - ఆది

ప. తనవారి తనములేదా
తారకాధిపానన వాదా ! ॥త॥

అ.ప. ఇనవంశ రాజులకి గుణము
ఎన్నడైన కలదా నాదుపై ! ॥త॥

చ. అలనాడు అన్నమారగించువేళ
బలు వానరుల పంక్తినుంచలేదా ! ॥త॥

2. పేర పేర పిలిచి హారములు ప్రేమ
మీఱ నొసంగలేదా నాదుపై ! ॥త॥

8. రామ రామ రామ రక్షసేయక వే
తామసంబు యేల త్యాగరాజనుత ! ॥త॥

ప. - - - గ మ పా ద | పా - ద | పా - మ ద ||
- - త న వా రి | త - న | ము - శే - ||

2 పా - మ గ రి గ మ పా ప | ద ప మ ప దా | పా - మ ద ||
దా - - - - త న వా రి | త - - - న | ము - శే - ||

3. పా - మ గ రి గ మ పా ప | ద ప మ ప దా ప ద | నీ - దా - ప మ ||
దా - - - - త న వా రి | త - - - - న - | ము - శే - - - ||

4. ద పా మ గ రి గ మ ప ద ప | సా - ప ద | నీ - దా - ప మ ||
దా - - - - త న వా - రి | త - న - | ము - శే - - - ||

ద పా మ గ రి స రి స రి స ని ధా ధ | పా - గ రి | గా - మ ద ||
దా - - - - శా - ర - థా - - ధి | పా - న - | న - వా - ||

5. పా - మ గ రి గ మ ప ద ప | ద ప స ని రి స గ మ | గ రి సా రి స ని ద ప ||
దా - - - - త న వా - రి | త - - - - - న - | ము - శే - - - - - - ||

ద పా మ గ రి స రి స రి స ని ధా ధ | పా - గ రి | గా మ ప ద ప ని ని ||
దా - - - - శా - ర - థా - - ధి | పా - న - | న - - - - వా - ||

6. ద ప ప మ గ రి గ మ ప ద ప | ద ప స ని రి స గ మ |
దా - - - - - త న వా - రి | త - - - - - న - |

గ రి స ని ద ప ప ని ||
ము - శే - - - - - ||

ద ప ప మ గ రి స రి స రి స ని ధా ధ | ని ప గ రి మ ప | ద ప రి స ని ||
దా - - - - - శా - ర - థా - - ధి | పా - - - న - | న - వా - - ||

ద ప ప మ గ రి గ మ పా ద | ద ప మ ప దా | పా పా ||
దా - - - - - త న వా రి | త - - - న | ము - ||

అ. ప. - - - ద ప పా స ని | సా - స | గ రి గ రి ప మ గ రి ||
- - - ఇ న వం శ - | రా - జు | ల - కీ - - - గు - ||

2. సా - సా - ద ప సా స ని | ద ప స ని రి స స | గ రి గ రి ప మ గ రి ||
ణ - ము - ఇ న వం శ - | రా - - - - - జు | ల కీ - - - - గు - ||

3. సా - సా - స ని ద ప సా స | మ ప ద ప స ని స | గ రి గ రి ప మ గ రి ||
ణ - ము - ఇ - న - వం శ | రా - - - - - జు | ల - కీ - - - గు - ||

1. సా - సా - ద రి స రి స ని ద | ద పా సా - ప ద | ని ద ప మ ||
ణ - ము - ఎ - న్న - దై - న | క ల దా - నా - | - పై - - ||

2. ద ప ప మ గ రి స ని ద ప సా స | మ ప ద ప స ని స |
ని - - - - - ఇ - న - వం శ | రా - - - - - జు |

గ రి గ రి ప మ గ రి ||
ల - కీ - - - గు - ||

సా - సా - ద రి స రి స ని ద | ద పా సా - రి స | ని స ద ప మ ప గ రి ||
ణ - ము - ఎ - న్న - దై - న | క ల దా - నా - | - - పై - - - - - ||

స గ రి గా - గ మ పా ద | ద ప మ ప దా | పా పా ||
ని - - - - శ న వా రి | శ - - - న | ము - ||

చ - - - ద ప సా స ని | సా - సా - స | గ రి గ రి ప మ గ రి ||
- - - రా మ రా మ - | రా - మ - ర | చ్ఛ - సే - - - య - ||

2. సా - సా - ద ప సా స ని | సా - సా - స | గ రి గ రి ప మ గ రి ||
క - వే - రా మ రా మ - | రా - మ - ర | చ్ఛ - సే - - - య - ||

సా - సా - ద రి స రి స ని ద | ద పా సా - ప ద | ని ద ప మ ||
క - వే - శా - మ - సం - బు | ఏ - ల - త్యా - | గ రా - జ ||

3. ద ప ప మ గ రి ద ప సా స ని | ద ప స ని రి స స |
ను - త - - - రా మ రా మ - | రా - మ - - - ర |

గ రి గ రి ప మ గ రి ||
చ్ఛ - సే - - - సే య ||

సా - సా - ద రి స రి స ని ద | ద పా సా - ప ద | ని ద ప మ ||
క - వే - శా - మ - సం - బు | ఏ - ల - త్యా - | గ రా - జ ||

ద ప ప మ గ రి స ని ద ప సా స | మ ప ద ప స ని స |
ను - త - - - రా - మ - రా మ | రా - మ - - - ర |

గ రి గ రి ప మ గ రి ||
చ్ఛ - సే - - - య - ||

సా - సా - ద రి స రి స ని ద | ద పా సా - రి స | ని స ద ప మ ప గ రి ||
క - వే - శా - మ - సం - బు | ఏ - ల - త్యా - | గ - రా - - - జ - ||

స గ రి గా - గ మ పా ద | ద ప మ ప దా | పా పా ||
ను - - త - త న తా రి | త - - - న | ము - ||

**అవతారిక :**

ఓంకార రూపమైన నాద బ్రహ్మముతో నేర్పడిన సంగీత విద్యను గురించి, దానిని ఉపాసించి తరించిన మహాత్ములను గురించి, తలచు కొనుచూ, ఈ నాదము నుపాసించి బ్రహ్మ విష్ణు మహేశ్వరులు తరించినారు. నాదోపాసనచే వారు వేదోద్ధారులై, వేదాతీతులై విశ్వ మెల్ల నిండి వెలసినారు. ఈ నాదము మంత్రమయము, తంత్రమయమునై యొప్పుచున్నది. ఈ విధులనుపాసించి తెలిసికొనిన వారు మన్వంతరములయందు నిలిచి శాశ్వతులై యొప్పు చున్నారు. స్వరములు, లయ మొదలగు వానితో నిండి విశ్వమయమైన నాద బ్రహ్మము పాసించి తరించుమని మనస్సునకు అయ్యవారు చెప్పుకొను చున్నారు.

బేగడ రాగమునందల యీ కీర్తనము విలంబ కాలమున సరియైన సంప్రదాయ పద్ధతిని పాడుట, వినుట యనునవి మహాభాగ్యములు. ఇది అమూల్య రత్నముల వంటి అయ్యవారి కీర్తనములలో నొకటి.

బేగడ - ఆది

ప. నాదోపాసనచే శంకర నారాయణ విధులు వెలసిరి ఓ మనసా ! ॥నా॥

అ. ప. వేదోద్ధారులు వేదాతీతులు విశ్వమెల్ల నిండి యుండేవారలు ! ॥నా॥

చ. మంత్రాత్ములు యంత్ర తంత్రాత్ములు మరి ము
న్వంత్రము లెన్నో గలవారలు
తంత్రలయ స్వరగాన విలోలురు
త్యాగరాజ వంద్యులు స్వతంత్రులు ! ॥నా॥

1. - - మా - మ గ గా | గ ప మ పా | - ద పా ||
- - నా - దో - - | పా - - - | - ప న ||

2. - - మా - మ గ గా | గ ప మ పా | - ద పా - ద ||
- - నా - దో - - | పా - - - - | - ప న - - ||

3. ద స ని ద ప మా మ గ గా | గ ప మ పా | - ద పా - ద ||
- - - నా - - దో - - | పా - - - - | - ప న - - ||

4. ద స ని ద ప మ ద ప మ గ మ ప గ మ రి | గ మ ప ద ప ద ని | ద ద పా ||
- - - నా - - - - - దో - - - - - | పా - - - - - - - | - ప న ||

- - మ ప మ మ ద ప | పా - ద దా రి స ని | ద ద పా ||
- - చే - - సే - - | శం - - - - - - - | - క ర ||

- - సా స రి స ని ద ప | గ మ ద ప గ ప గ రి | సా - గ రి ప ని ధ ప ||
- - నా - - రా - - - | య - - - ణ - - - | - - వి - దు - - - ||

సా - - - - - స స | ప మ గా గ మ పా | ద ప దా రి స ని ||
లు - - - - - వెల | వి - రి టి - - | మ న సా - - - ||

5. ద ప గ మ ప ద ప మ గ మ ప గ మ రి | గ మ ప ద ప ద ని | ద ద పా ||
- - నా - - - - - దో - - - - - | పా - - - - - - - | - ప నా ||

- - మ ప మ ప ద ప | పా - ద దా రి స ని | ద ద పా ||
- - చే - - సే - - | శం - - - - - - - | - క ర ||

- - గా మ గ రి స రి స ని ద ప | గ మ ద ప గ ప గ రి |
- - నా - - - - - రా - - - | య - - - ణ - - - |

పా - గ రి స ని ధ ప ||
- - వి - దు - - - ||

సా - - - - స స | ప మ గా మ ప ద ప | ప స రి స గ మ గ రి ||
లు - - - - వె ల | సి - రి ౬ - - - | మే - న - సా - - - ||

స ని ద ప గ మ ప ద ప మ గ మ ప గ మ రి | గ మ ప ద ప ద ని | ద ద పా ||
- - - - నా - - - - - - దో - - - - - - | పా - - - - - - - | - స నా ||

అ. ప. - - మ ప మ ప ద ప | పా - ని ద ప | - గ రి సా ||
- - వే - - దో - - | ద్దా - - - - - | - రు - లు ||

- - ని స ని స రి స | సా రి స ని స | - ద పా ||
- - వే - - దా - - | తీ - - - - | - తు లు ||

2. - - మ ప మ ప ద ప | పా - ని ద ప | - గ రి సా ||
- - వే - - దో - - | ద్దా - - - - - | - రు - లు ||

- - ని స ని స రి స | సా రి స ని స | - ద పా - ద ||
- - వే - - దా - - | తీ - - - - | - తు లు - - ||

3. ద స ని ద ప మ పా మ ప ద ప | పా - ని ద ప | - గ రి సా ||
- - - వే - - - - దో - - | ద్దా - - - - | - రు - లు ||

- - ని స ని స రి స | సా రి స ని స | - ద పా - ద ||
- - వే - - దా - - | తీ - - - - | - తు లు - - ||

4. ద స ని ద ప మ పా మ ప ద ప | గ మ గ రి స ని ద ప | - గ రి సా ||
- - - వే - - - - దో - - | ద్దా - - - - - - - | - రు - లు ||

- - ప సి ని స రి సి | సా రి సి ని స | - ద పా ||
- - వే - - దా - - | తి - - - - - | - తు లు ||

- - మా మా మా గ | రి మ పా | మ ప దా ||
- - వి శ్వ మె - | - - ల్లి | నిం - - ||

పా ద ప మ ప ద ప | సా సి ప దా రి సి | ని ద పా ||
డి యు - - - - - | దే వా - - - - | - ర లు ||

ద సి ని ద ప మ ద ప మ గ మ ప గ మ రి | గ మ ప ద ప ద ని | ద ద పా ||
- - - వా - - - - - దో - - - - - | పా - - - - - - | - ప నా ||

చ. - - పా - పా - | పా ద ప మ ప | ద పా - ||
- - మం - త్రా - | తు్మ లు - - - | - యం - ||

పా ప మ ద పా మ | గ మ ప మ గ మ రి | స ని ధ ప ||
త్ర తం - - త్రా - | తు్మ - - - లు - - | మ - రి - ||

సా - - సా - గా మ గ | రి రి ప మ ప | గ రి పా ||
మ - - న్వం - త్ర - - | - ము - - - | - - లె ||

- - స గ రి గ మా | పా మ ప ద ని | - - ద పా ||
- - నో్న - - గ ల | వా - - - - - | - - ర లు ||

- - మ ప మ ప ద ప | పా - ని ద ప | - గ రి పా ||
- - తం - - త్ర - - | అ - - య - | - న్వ - ర ||

1. - - ప సి ని స రి సి | సా రి సి ని స | - ద పా ||
- - గా - - స ని - | లో - - - - | - లు యు ||

దసనీ దపమపామపదప | పా - నిదప | - గరిసా ||
- - - తం - - - - - త్ర - - | అ - - య - | - స్వ - ర ||

౩. - - పసనిసరిస | సారిసనిస | - దపా ||
- - గా - - నవి - | లో - - - - | - ఝరు ||

దసనీ దపమపామపదప | గమగరిస నిదప | - - గరిసా ||
- - - తం - - - - - త్ర - - | అ - - - య - - - | - - స్వ - ర ||

- - పసనిసరిస | సారిసనిస | - దపా ||
- - గా - - నవి - | లో - - - - | - ఝరు ||

- - మామామగ | రిమపా | మపదా || పా దపమపదప |
- - శ్యాగరా - | - - జ | వః - - || ద్యు లు - - - - - |

సాసపదారిస | నిదపా || దసనీదపమదపమగమపగమరి |
స్వతం - - - - | - | తులు || - - - నా - - - - - దో - - - - - |

గమపదపదని | దదపా ||
పా - - - - - - | - సనా ||

శ్రీః

**అవతారిక :**

నా కులధనము నీవే నిన్ను తెలియక, యీవిషయము గుర్తెరుగలేక ఆటమటించి వ్యర్థముగా యిన్నినాళ్ళు గడిపితిని. నన్ను మన్ననతో క్షమించి ఆదుకోవయ్యా. నీవు సుస్వర గానమునకు వశుడగుదువు. సర్వోన్నతుడవు. స్వప్రకాశముగల స్వతంత్రుడవు. అనుజసహితుడవైన నిన్ను భక్తజనులు అనవరతము కొలుచుచుందురు. లంకేశుడైన రావణుని చంపి విభీషణునికి పట్టమిచ్చి రక్షించినవాడవు. ఓజానకీశా! నన్ను రక్షింపుమయ్యా" అని అయ్యవారు శ్రీరామచంద్రుని ప్రార్థించుచున్నారు.

బేగడ - త్రిపుట

ప. నీవేరా కులధనము సంతతము నీవేరా జీవనము ! ॥నీ॥

అ. ప. ఈ వరకును తెలియకున్న నేరము
దేవరక్షమ చేసి దయతో నేలుకోరా ! ॥నీ॥

మాధవ సీతావర అనుజసహిత
మంగళకర పరమాద్భుత చరిత్ర
గాధియాగ సంరక్షక సతత
జగతి జాప్త నతజనావృత విధివినుత ! ॥నీ॥

2. సుజననిచయ పాప హిమ చండసూర్య
సుస్వరజిత ఘన రవ మాధుర్య
అజముఖారి సమర నిరుపమ శౌర్య
ఆనందకంద సుందర సురవర్య ॥నీ॥

3. రాఘవ సర్వోన్నత స్వప్రకాశ
రమణీయకర పాటిత లంకేశ
త్యాగరాజ వర హృదయనివేశ
తరణి శశాంక లోచన జానకీశ ! ॥నీ॥

తోడి

ప. - - గ మ | పా పా ద ప మా || దా - పా - | ప దా ప ప ద నీ ||
- - నీ - | వే రా - - - || కు - ల - | ధ - - న - - ||

దా ని ద దా | - - ద ద ప మ || పా ప మ మా | గ మ ప మ గా ప మ మ రి ||
ము - - - | - - సం - - - || త త - - | ము - - - - - - - - - ||

2. గా గ మ | పా పా ద ప మా || దా - పా - | మ పా మ ప దా ప ||
- నీ - | వే రా - - - || కు - ల - | ధ - - న - - ||

పా - | - - పా - ద నీ || దా - పా మ | గ మ ప మ గా ప మ మ రి ||
ము - | - - సం - - - || త - త - | ము - - - - - - - - ||

3. గా గ మ | పా పా ద ప మా || దా - పా - | మ పా మ ప దా ప ||
- నీ - | వే రా - - - || కు - ల - | ధ - - న - - ||

పా - | - - రి స ని ని || ద ప మ ప ద ప | పా రి స స ని ద ప ||
ము - | - - సం - - - || త - త - - - | ము - - - - - - ||

4. ప మ గ రి గ మ | పా పా ద ప మా || దా - పా - | మ పా మ ప దా ప ||
- - - - నీ - | వే రా - - - || కు - ల - | ధ - - న - - ||

ద ప స ని రి స | సా గ గ రి స ని ని || ద ప మ ప ద ప |
ము - - - - - | - - - సం - - - || త - త - - - |

పా రి స స ని ద ప ||
ము - - - - - - ||

1. ప మ గ రి గ మ | పా ద ప మ ప మ గ మ రి || గ మ ప గ రి స |
- - - - నీ - | వే - - - - రా - - - || తీ - - - - - |

సా రి స స ని ధ ధా ధ ||
వ - - - - న - - ||

సా - | - - ప సా ని || పా గ రి గా | గ మ ద ప మ గ ||
ము - | - - ఓ - - || రా - - - | మ - - - - - ||

గా ప మ మ రి గ మ | ప ద రి స ని ని ద ప || గ మ ప గ రి ప |
- - - - - వీ - | వే - - - రా - - - || శ్రీ - - - - - |

సా రి స స ని ప దా ప ||
వ - - - - న - - ||

సా - | - - ని స గ గ || రి స ని ని ద ప | మ ప దా ని ద పా ద ప మ గ ||
ము - | - - ఓ - - - || రా - - - - - | మ - - - - - - - - - ||

గా ప మ మ రి గ | మా పా || ద పా | ప ద ని దా || పా - | - - - - ||
- - - - - నీ | వే రా || కు ల | ధ - - న || ము - | - - - - ||

అ. ప. - - ప మ | ప దా ప సా || సా రి రి స ని స | ద ప రి సా ||
- - ఈ - | వ - - ర || కు - ను - - - | తె - లి య ||

- - ని స | గ రి సా || రి రి స ని సా | ప ధా ప ప ద ని ||
- - కు - | న్న - నే || - - - - - | ర - - ము - - ||

2. - - ప మ | ప దా ప సా | సా రి రి స ని స | ద ప రి సా ||
- - ఈ - | వ - - ర | కు - ను - - - | తె - లి య ||

ద ప ని స | గ రి ప మ గ రి || సా రి స ని ప రి | సా రి స ని ప ప ద ని |||
- - కు - | న్న - నే - - - || - - - - - - | ర - - - - ము - - ||

అ. ద ప ప మ | ప దా ప సా || స గ గ రి గా | మ మ గ రి సా ||
— — తీ — | వ — — — ర || కు — ను — — | తె — లి — య ||

సా ని ప | గా మ రి రి గ రి సా || రి రి స ని సా | ప దా ప ప ద రి స ||
— కు — | న్న — — — — — నే || — — — — — — | ర — — ము — — — ||

ని ని ద ప ద | పా — మ ద ప మ గ || గా మ రి గా | మ ప ద ప స ని రి స ||
— — — — దే | వ — — ర — — — || క మ — | తే — — — సి — — — ||

గ గ రి స ని స | ప దా ప పా — ద నీ || దా — పా మ |
ద — — — — — | య — — — — — — || నే — లు — |

ద ప మ గ గ మ ప ప ||
— — — — కో — రా — ||

గా ప మ మ రి గ | మా పా || ద పా | ప ద నీ దా || పా — | — — — — ||
— — — — — — ని | వే రా || కు ల | ధ — — — || ము — | — — — — ||

చ. — — గ మ | పా పా || దా — పా — | మా ప ద పా — ద ప ప మ గ ||
— — రా — | ఘ వ || స — ర్వ — | న్న — — — — — త — — — ||

గా ప మ మ రి గా | మ ప దా ప ద ని || ద ప ప మ గ రి | గా — మ పా ||
— — — — — స్వ | ప్ర — — కా — — || — — — — — — | — — — శ ||

పా గ మ | పా పా ద ప మా || ప ద రి స ని ని | ద ప మ ప గ రి సా ||
— ర మ | ణీ య — — — || శ — — — — — | — — — — — — ర ||

— — రి ప | గా ప మ మ రి గ మ || ప ద ని ద ప | ప ధ ప మ పా ||
— — పా — | టి — — — — త — || లం — — — — | కే — — — శ ||

1. - - ప మ | ప దా ప సా || సా రి రి స ని స | ద ప రి సా ||
- - త్యా - | గ - - రా || జ - - - - - | వ - - ర ||

2. - - ప మ | ప దా ప సా || స గ గ రి గా | మ మ గ రి సా ||
- - త్యా - | గ - - రా || జ - - - - - | వ - - - ర ||

- - ని స | గా మ గ రి రి గ రి సా || రి రి స ని సా |
- - హృ ద | య - - - ని - - - || - - - - - - |

ప దా ప ప ద రి స ||
వే - - శ - - - ||

3. ని ని ద ప ప మ | ప దా ప సా || స గ గ రి గా | మ మ గ రి సా ||
- - - - త్యా - | గ - - రా || జ - - - - - | వ - - - ర ||

- - ని స | గా మ గ రి రి గ రి సా || రి రి స ని సా | ప దా ప సా ||
- - హృ ద | య - - - ని - - - || - - - - - - | వే - - శ ||

గ గ రి స ని స | ప దా ప పా - ద ని || దా - పా మ |
లో - - - - - | ద - - న - - - || గా - న - |

ద ప మ గ గ మ ప మ ||
కై - - - శ - - - ||

గా ప మ మ రి గ | మా పా || ద పా | ప ద ని దా || పా - | - - - - ||
- - - - - వి | వే రా || కు ల | ధ - - న || ము - | - - - - ||

**అవతారిక :**

ఈ క్షేత్రమునందు వేల్పులలో యెవరినిగాని పోల్చుటకు అలవిగానంతటి గొప్పవాడవు నీవు. ఆడినమాట తప్పవు నిన్ను జూచెడి వారి కంటికి నీవే యింపు. నిన్నారాధించెడి వారికి దొరకని దేమికలదు ? నేను చేసి కొనినది యెట్లున్నదో, విధివ్రాత యెట్లైన నట్లే ఫలములు గలుగునుగదా ! నాహృదయమునందు మాత్రము నిన్ను నిలుపుకొన్నాను. నీవు త్యాగరాజగు పరమశివునికి సఖుడవ"ని అయ్యవారు రామస్వామిని కీర్తించుచున్నారు.

### బేగడ - రూపకం

ప. సామికి సరి జెప్ప జాల వేల్పుల రామ ! ॥సా॥

అ. ప. నామనసతనిపై నాటియుండగ నొరుల ! ॥సా॥

చ. ఏటి యోచన చాలు ఎవరికెటులో వ్రాలు
మాటలాడేదె మేలు మదికిదె పదివేలు ! ॥సా॥

2. తనకంటికెంతో ముద్దు తప్పడాడినవద్దు
చనవు చేయు నే ప్రొద్దు చల్లని చూపుకద్దు

3. అన్ని వేల్పులలోన అతనికి సరిగాన
తన్నుబ్రోచిన ఘన త్యాగరాజ సఖుడైన ! ॥సా॥

ప. - గ మ ప ద ప || ప ద ని ద పా - మ ప మ || గ రి గ మ పా ద ||
- సా మి కి స రి || జె - వ్వ రా - - ల - || - - - వే - - ల్పు ||

పా - గ మ ప మ ప మ ||
ల - రా - - - మ - ||

2. గ రి గ మ ప ద ప || దా రి స స ని ద పా - మ ప మ ||
- - సా మి కి స రి || జె - - - - వ్వ రా - - ల - ||

గ రి గ మ ప ద ప || సా - గ మ ప ప మ గ ||
- - వే - - - ల్పు || ల - రా - - మ - - ||

3. గ రి గ మ ప ద ప || దా రి స స ని ద పా - మ ప మ ||
- - సా మి కి స రి || జె - - - - వ్వ రా - - ల - ||

మ రి గ మ ప ద ప || మ మ గ రి స రి స ని ద ప మ గ ||
- - వే - - - ల్పు || ల - - - రా - - - - - ము - ||

మ రి గ మ ప దా || పా - - - - - ||
- - సా మి కి స || రి - - - - - ||

అ. ప. - గ మ ప ద ప || సా ని రి సి ||
- నా - మ న సు || నా త ని పై ||

2. - గ మ ప ద ప || సా రి స ని ద ప స ని రి సి ||
- నా - మ న సు || నా - - - త - ని - - పై ||

గా ప మ మ రి స సా రి స ని ద ప || - ప ద ని ద ప మ ద ప మ ||
నా - - - టి - యుం - - డ గ - || - నొ - - - - రు - ల - ||

గ రి గ మ ప దా || పా - - - - ||
- - స్వా మి కి న || రి - - - - ||

చ. - గ మ ప ద ప || మా ప ద ప ప గ రి సా - ||
- అ న్ని వే - ళ్ళ || అ - - - - లో - న - ||

- స ప మ ప మ గ రి || గా మ ప దా పా ||
- న త ని వ - రి - || గా - - - వ ||

1. - గ మ ప ద ప || సా - ని రి స ||
- త న్ను బ్రో - చి || న - ఘు - న ||

2. - గ మ ప ద ప || సా రి స ని స మ ప ద ప సా ||
- త న్ను బ్రో - చి || న - - - - ఘు - - - న ||

గా ప మ మ రి సా సా రి స నీ ద ప || ప ద నీ ద ప మ ద ప ప మ గ ||
త్యా - - - గ - రా - - - జ - || స - ఖు - - డై - - న - - ||

మ రి గ మ ప దా || పా - - - - ||
- - సా మి కి న || రి - - - - ||

అవతారిక :

ఈ కీర్తనమునందు "ఓ శ్రీరామచంద్రా! నీకు నిత్యపూజా కైంకర్యములను జరుపుచూ, దాసుడనై యున్న నాయందు నీకు దయలేక పోయెను. నాచిత్తమునందు చిన్ననాటినుండియు నీవే నెలకొనియున్నావు గదా! ఐనను నాకోరిక తీరదాయె! నేను కరగి కరగి నీ పాదకమలముల యందు వ్రాలియుండగా, కరుణించెదననియు, కనికరము జూపవైతివి. నీకును నాకును మధ్యగల ఋణఋణి భావము తీరిపోయినదా? లేక నీకే దయపుట్టకున్నదా? అని అయ్యవారు అత్యంత జాలికరమగు మనసుతో శ్రీరామచంద్రుని వేడుకొనుచున్నారు.

బేగడ రాగమునందలి యింపుసొంపులన్నియు నిండియున్న యిటువంటి కీర్తనలు యిప్పుడు వినవచ్చుటయేలేదు. కారణము పాఠాంతరములను గురుముఖముగా నభ్యసించి పాడెడి అలవాటు క్రమముగా తగ్గుచుండుటయేనని తోచుచున్నది.

### బేగడ - త్రిపుట

ప. నీకు దనకు ఋణ ఋణిభావము లేదనేరు ॥నీ॥

అ.ప. లేక నీకే దయలేదో శ్రీరామ! ॥నీ॥

చ. చిన్ననా డావిగా జిత్తమందు నెల
కొన్నవాడవై నా కోరిక సాగకుంటె! ॥నీ॥

2. కరగి కరగి పాదకమల మందు వ్రాల
గరుణించెదనని నాపై కన్నడ జేసితే! ॥నీ॥

3. ఈజన్మమున నాదు పూజలు గైకొని
రాజిల్లు త్యాగరాజుని మఱచితే! ॥నీ॥

చ. - - పద | నిదదప || పమద పమగ | గా పమగరిసా ||
- - నీ - | కు - తన || కు - - ఋ - - | ణ - - - - ఋ ||

పగరి | గా మప || దా రిసనిద | దపపమగరి ||
ణీ - - | ళా వము || తే - - - ద | నే - రు - - - ||

2. గమపద | నిదదప || రి గమదపా | గపగరిసా ||
- - నీ - | కు - తన || కు - - - ఋ | ణ - - - ఋ ||

నిపగా గరి | గమపాదప || సాసప | దా రిసనిదప ||
ణీ - - - - | ళా - - వము || తేద - | నే - - - రు - ||

3. దపమా పద | నిదమపదప || పరి సని | దపమప గరిసా ||
- - - నీ - | కు - త - న - || కు - ఋ - | ణ - - - ఋ - - ||

నిసగరిగా | మపదపసస || గామగరిసరి | సనిదాపా ||
ణీ - - - - | ళా - - - వము || తే - - - ద - | నే - - రు ||

దపమా పద | నిదదప || పా - | - - - - ||
- - - నీ - | కు - తన || కు - | - - - - ||

అ.ప. - - స | సనిదపసా || సగరిగా - | గా పమగరిసా ||
- - తే | క - - - నీ || కే - - - - | ద - - - - య ||

మపదపమగ | మపదపసా || సగరిగా - | గా పమగరిసా ||
- - - - తే - | క - - - నీ || కే - - - - | ద - - - - య ||

మపద | సా రిసనిరిదప || సాప | గరిగమపదని ||
తే - - - | ధో - - - (శ్రీ) - || రా - | మ - - - - - - ||

ద ప ప ధ । ని ద ద ప ॥ పా - । - - - - ॥
- - నీ - । కు - త న ॥ కు - । - - - - ॥

చ. - - మ గ । మా పా ॥ గ మ ప ధ ని । ద ప పా ॥
- - తు - । జ న్మ ॥ ము - న - - । నా - దు ॥

సా గ రి । గా మా ద ప మ ప ॥ గ రి స ని ధ ప । సా గ రి గ మ ॥
- పూ - । జ లు - - - - ॥ గై - - - - - । కొ - - నె - ॥

పా స । స ని ద ప సా ॥ స గ రి గా - । గా ప మ గ రి సా ॥
- రా । జి - - - ల్లు ॥ శ్యా - - - - । గ - - - - - ॥

దా రి సి ని సి ప ద । పా పా ॥ గ రి గా । మా ద ప గ రి సా ॥
రా - - - - - - । జు ని ॥ మ - అ । చి - - తే - - ॥

మ ప ద ప ప ద । ని ద ద ప ॥ పా - । - - - - ॥
- - - - నీ - । కు - త న ॥ కు - । - - - - ॥

అవతారిక :

ఈ కీర్తనమునందు పతిశాపముచే చాపరాయిగ పడియుండి తావమోర్వజాలక నిన్నే యనుదినము స్మరించెడి అహల్యకు శాపవిమోచనము గలిగించితివి. రాజుల గర్వము నణచుటకు మిథిలానగరమునకు మునితోచని శివధనుర్భంగమును చేసి సీతను పెండ్లాడితివి. రవిజుడగు సుగ్రీవుని భయము దీర్చ దుందుభి కంకాళమును కాలజిమ్మి చంపి కాపాడినావు కమల నేత్రుడవగు నీవు ముని జనులకు జీవాధారుడవు. ఇంద్రుని సోదరుడవగు ఓ శ్రీరామచంద్రా నీ పదపంకజము లను నేను నమ్మియున్నాను. నాయందు కృపజూపవే" అని అయ్యవారు శ్రీరామచంద్రుని లీలలను కీర్తించుచూ వేడుకొను చున్నారు.

బేగడ - ఆది

ప. నీ పద పంకజములను నేనెఱనమ్మినాను ! ॥నీ॥

అ ప. భూపాలుర గర్వంబు అణచు కొఱ
కా పరమేశ్వరు చాపము ద్రుంచిన ! ॥నీ॥

చ. కోపముతో ముని శాపని యిచ్చిన
శాపమున అహల్య అనుదినము
చాపరాయి తను తాప మోర్వలే
నాపెను గని పరితాపము దీర్చిన ! ॥నీ॥

2. వనరుహాతులిత నయన సంక్రందన
తనయుని బాధ సహింపని విరో
చన సుతుమతి గలిగిన భయమెగయగ
ఘనతమ దుందుభిపెనుతల దన్నిన ! ॥నీ॥

3. జ్యావరమత జ్యాజావర విడౌ
జావరజాశ్రిత త్యాగరాజ
జ్యా వరాజ రుద్రావనీసుర
భావనీయ ముని జీవన అనిశము ! ॥నీ॥

౧. ప ద నీ దా పా గ మ రీ | గ మ ద ప మ ప | గ రి సా ||
నీ - - - - ప - ద | పం - క - జ - | ము ల ను ||

సా - ప ప ద నీ ద ప | మ ప గ రి స | గా గ రి గ మ ||
నే - - నె - ఱ న - | మ్మి - నా - - | ను - - - - - ||

౨. ప ద నీ దా పా గ మ ప ద | ప ద నీ ద ప | గ మ రీ సా ||
నీ - - - - ప - ద - | పం - - క జ | ము - ల ను ||

సా గా మ గ రీ స స ద రి స ని | ద ప మ ప గ రి సా | గా గ రి గ మ ||
నే - - - - నె ఱ న - - - | మ్మి - నా - - - - | ను - - - - ||

౩. మ ప ద ప ప ద నీ ద ప స స | గ రి గ మ ద ప మ ప | గ మ రీ సా ||
నీ - - - - - - - - ప ద | పం - - - క - జ - | ము - ల ను ||

ని స గ రి గ మ ప ద ప స సా రి స ని స | ద ప మ ప గ రి సా |
నే - - - - - - - - నె ఱ న - - - - | మ్మి - నా - - - - |

గా గ రి గ మ ||
ను - - - - ||

౪. పా మ దా ప సా ని రీ స స ని దా | మ ప ద ప స స | గా మా ద ప గ రి సా ||
నీ - - - - - - - ప - ద | పం - - - క జ | ము - ల - ను - - ||

ని స గ రి గా మ ప ద ప సా ని స గ రి | గ స మా గ రి స ద స ని |
నే - - - - నె - - - ఱ న - - - | మ్మి - - - - - నా - - |

- ద ప మ గ రి గ మ ||
- ను - - - - - - ||

అ. ప. ప ద నీ దా ప ప ద ప మ గ | మా ప ప | ద ప సి సి ||
భూ - - పా లు ర గ - - - | ర్వం బు లు | ఉ చు లో లు ||

స గ గ రి గ రి రి ప మ గ రి స స | దా రి స ని స ద ప మ ప |
శా - వ - ర - మే - - - - శ్వరు | దా - - - - వ - ము - |

ద ప మ ప గ రి గ మ ||
ద్రుం - - - చి - న - ||

ప ద నీ దా పా గ మ రీ | గ మ ద ప మ ప | గ రి సా ||
నీ - - - - ప ద | పం - క - జ - | ము - ల ||

చ. గా రి స మ గ మ రి గ మ ప ద ప మ పా | దా ప స సా ప ద |
జ్యా వ ర ను త జ్యా - జా - - వ ర వి డౌ | జా వ ర జా శ్రి త |

ని ని ద ప గ రి సా ||
జ్యా - - గ రా - జ ||

మ గ మ ప ద ప సా గ రి ప మ గ రి స ని | ద ద ప సా స ప ద |
జ్యా - వ రా - జ రు ద్రా - - వ నీ - సు ర | భా - వ నీ య ము ని |

నీ ద ప మ గ మ ప ||
జీ వ న అ ని శ ము ||

ప ద నీ దా పా గ మ రీ | గ మ ద ప మ ప | గ రి సా ||
నీ - - - - ప - ద | పం - క - జ - | ము - ల ||

అవతారిక :

ఈ కీర్తనమునందు త్రిపురసుందరియగు అమ్మవారిని కీర్తించుచూ, "నీవు దేవతలను పాలించెడి బాలాత్రిపురసుందరివి. హంసలు సహితము సిగ్గు పడవలసిన యంతటి సౌందర్యమగు గమనము నీది. నీవు లీలామయమగు సృష్టిని చేసి ఆనందించెడిదానవు. నీయందలి భక్తికన్న జీవులకు మేలేది కలదు ! ఓ కస్తూరి తిలక శోభితఫాలే ? నిన్ను బ్రహ్మకు రాణియైన వాణి ఎల్లప్పుడును కీర్తించును. ఓ శుకపాణీ ! లలితే ! కల్యాణీ నీవు సాంబశివునికి రాణివి సముద్రునిచే నుతింపబడెడి గంభీరురాలవు. ఆదిపురవాసినీ ! ఓ నగరాజకుమారీ ! దీనజనులను పాలించెడి తల్లీ ! నందడియని నన్ను మరువకుమమ్మా! సుందరీ, నన్నిందరిలో చూచి బ్రోవవమ్మా!" అని త్యాగరాజస్వామి అత్యంత మధురముగ అమ్మవారికి మనవి చేసుకొనుచున్నారు.

బేగడ - రూపకం

ప.. సుందరి నన్నిందరిలో జూచి బ్రోవవమ్మ త్రిపుర ! ॥సుం॥

అ. ప. సందడి యని ఇందుముఖ జాలము వద్దమ్మ త్రిపుర ! ॥సుం॥

చ. బాలే పాలితసుర జాలే గమన జిత మ
రాళే స్వకృతాఖలలీలే తిలకాంకిత
ఫాలే నీభక్తియు మేలే నీదయరా
దేలే తల్లి త్రిపుర ! ॥సుం॥

2. వాణీ వినుతే శుకపాణీ వరశేష
వేణీ లలితే కల్యాణి సాంబశివుని
రాణీ మాధుర్యవాణీ నమ్మితి బూ
బోణి తల్లి త్రిపుర ! ॥సుం॥

3. వారి కసుత గభీరే యాదిపుర వి
హారి దీనజనాధారి నగరాజ కు
మారి దుష్కర్మ విదారి త్యాగరాజు
కోరియున్న త్రిపుర ! ॥సుం॥

ప సా నీ ద రీ సా || స ని సా ద ప దా పా ||
సుం ద - రి న || న్నిం - - ద - రి లో ||

- ప ద నీ ద ప మ || గా గ రి గ మ ప దా ప ||
- జూ - చి క్రో - వ || వ - - మ్మ త్రి - పు ర ||

2. స ని ద ప స ద రీ సా || రి స ని స ద ప దా పా ||
సుం - - - ద - రి న || న్నిం - - - ద - రి లో ||

- గ మ ప ద ప ద నీ ద || పా ద ప మ గ మ ప ద ప ||
- జూ - చి - క్రో - - వ || వ - - - - మ్మ త్రి పు ర ||

3. స ని ద ప స ద రీ సా || గా మ గ రీ స రి స ని ద ప ||
సుం - - - ద - రి న || న్నిం - - - ద - రి - లో - ||

- గ మ ద ప మ ప గ రి || స గ రి గ మ ప దా ప ||
- జూ చి క్రో - - - వ - || వ - - మ్మ త్రి - పు ర ||

4. స ని ద ప స ద రీ స గ || గ రి మా గ రి స రి స ని దా ||
సుం - - - ద - రి న - || న్నిం - - ద - రి - లో - - ||

మ ప ద రి స రి స ని ద ప || మ ప గ రి ప మ ప దా ప ||
జూ - చి - క్రో - - - వ - || వ - - - మ్మ త్రి - పు ర ||

5. సా రి స ని స ద ప రి స గ || గ రి ప మ గ రి స రి స ని దా ||
సుం - - - - ద - రి న - || న్నిం - ద - - - రి - లో - - ||

స ప దా రి స ని ద ద ప మ ప గ రి || స గ రి గా - మ ప దా ప ||
జూ - - - - - చి క్రో - - - వ - || వ - - మ్మ - త్రి - పు ర ||

ఠ సనిసదపదపసా ||
సుం - - - - - - త - రి ||

అ. ప. - మ ప ద ప స స || స ని సా ద ప దా పా ||
- నం - ద డి య ని || ఆం - - దు - ము ల ||

- ప ద నీ ద పా || ద ప మ గ మ ప ద ప ||
- జా - ల ము వ || ద్ద - - - మ్మ త్రి పు ర ||

2 - మ ప ద ప గ ఠ గ ఠ || రి ప మ గ ఠ స ఠ స ని ద ప ||
- నం - ద డి య - ని || ఆం - - - - దు - ము - ల - ||

- గ రి గ రి గ మ స || స మ పా ద ఠ స ని ద ప ||
- జా - ల - ము వ - || ద్ద - మ్మ - - త్రి - పు ర ||

ఠ స ని స ద ప ద ప సా || - - - - - - - ||
సుం - - - - - - త - రి || - - - - - - - ||

చ. - గ మ పా పా || ప మ దా ప మ గా గ మ రి ||
- వా - రి జ || స్తు - త గం - - ధీ - - - ||

- గ మ పా ద ప మ ప గ రి స || గ రి గా మ ప ద ప ||
- రే - - - - - - యా - ది || పు - - ర - వి - ||

మ గ మ ప ప మ ప ధ ప ద నీ || ద ప మ ప గ రి స ని ధ ప ||
హ - - - రి - - - దీ - - || న - జ - నా - - - ధా - ||

ప ని పా గ రి ప మ గ మ రి గ || ద ప మ ప గ రి - సా ||
రి - వ గ - రా - - - జ - || కు - - - మా - - రి ||

1. - ద ప సా - ని రి̇ స || సా గా మ గ రి̇ స రి̇ స ని దా ||
- దు - ష్క - - ర్మ వి || దా - - - రి శ్యా - - - గ ||

2. - ద ప సా - ని రి̇ స || సా గా మ గ రి̇ స రి̇ స ని దా ||
- దు - ష్క - - ర్మ వి || దా - - - రి శ్యా - - - గ ||

ద ప మ గ మ రి మ గ మ ప ద ప || దా రి̇ స నీ ద ప మ ప ద ప ||
రా - - - జు - కో - - - రి - || యు - - - న్న - త్రి - పు ర ||

రి̇ స ని స ద ప ద ప సా ||
సుం - - - - - ద - రి ||

అవతారిక :

ఈ కీర్తనమునందు "పేరు ప్రతిష్ఠలకై అందరును తన్ను గని యారాధించుటకునై భక్తుడైన వాడు యూరూర తిరిగి నటింపరాదు. ఆలుబిడ్డల పోషణకై యాశలేని వానివలె పలుకుచూ ధన కనక వస్తు వాహనాదులకునై యాచింపరాదు తాను జపతప నిష్ఠాగరిష్ఠుడనని చెప్పుకొనుచు గర్విష్ఠియై కపటాత్ముడై పలుకుచూ ఇతరులను వంచింపరాదు. భవము నిజమని భ్రమపడరాదు. శివమాధవులకు భేదమెంచరాదు. లోకములో తనకన్న యోగ్యులు లేరని బొంకులతో పొట్టనింపుకొనరాదు. రాజస తామస గుణములతో విడువని తనకు దేవుని దయరాలేదనరాదు. రాజయోగ మార్గమునకు చిత్తమును మరలించుకొనవలెను. పవనజాత్మజుడు కొలిచెడి సీతానాధుని మనసున నిలుపుకొని నగజావరుడు అర్చించెడి యాతనినే శరణమనుకొని బ్రతుకవలెను. ఇదియే సుమా, నిజమగు భక్తుని చారిత్రము" అని ఆనాడు అతని చుట్టూ నుండెడి కుహనా భక్తులను, వేషధారులను, వంచకులను దృష్టియందుంచుకొని అయ్యవారు తన మనస్సాక్షి చెప్పుకొనుచున్నారు.

బేగడ - ఆది

ప. భక్తుని చారిత్రము వినవే మనసా సీతారామ ! ॥భ॥

అ.ప ఆసక్తి లేక తా గోరుచు జీవన్ముక్తుడై యానందమునొందు ! ॥భ॥

చ. జపతపములు తాజేసితి ననరాదు అదిగాక మఱి
కపటాత్ముడు మనమై బల్కగరాదు
ఉపమ తనకు లేక యుండవలెనని
యూరయూర తిరుగగ రాదు
చపల చిత్తుడై యాలుసుతులపై
సారెకు భ్రమ రారాదనే హరి ! ॥భ॥

2. భవవిభవము నిజమని యెంచగరాదు అదిగాక మఱి
శివమాధవ భేదము జేయగ రాదు
భువనమందు దానే యోగ్యుడనని
బొంకి పొట్ట సాకగరాదు
పవనాత్మజ ధృతమౌ సీతాపతి
పాదములను యేమఱ రాదను హరి ! ॥భ॥

8. రాజస తామస గుణములు గారాదు అదిగాకను ఆ
వ్యాజమునను రావేసన గారాదు
రాజ యోగ మార్గము నీ చిత్తము
రా జామట విడువగ రాదు
రాజ శిఖామణియైన త్యాగ
రాజ సఖుని మరువరాదనే హరి ! ॥ర॥

ప. - - - మ గా మ పా ద ప । ప ద నీ ద ప । గ రి సా ॥
- - - భ - క్తు ని చా - । రి - - ప్రము । వి న వే ॥

సా గ రి గా - - - - । గ రి గా మ । పా ద ప మ గ ॥
మ న - సా - - - - । సీ - - తా । - రా - - - ॥

2. గ రి సా మ గా మ పా ద ప । సా - రి స ని ద ప । మ ప గ రి సా ॥
మ - - భ - క్తు ని చా - । రి - - త్ర - ము - । వి - న - వే ॥

స రి స ని ధ ఫ స ని రి స । రి గ మ ప దా ప ద । ని ద పా ॥
మ - న - సా - - - - - । సీ - - - - తా - । - - రా ॥

మ గ మ రి గ మ పా ద ప మ గ మ పా । ద ప స ని రి స ని స ।
మ - - - - - భ - - క్తు - ని చా । రి - - - త్ర - ము - ।

ద ప మ ప గ రి సా ॥
వి - న - వే - - ॥

స రి స ని ధ ఫ స ని రి స । గ రి గ మ పా మ ప । ద ప సా ప ద నీ ॥
మ - న - సా - - - - - । సీ - - - - తా - । - - - రా - - ॥

ద ప మ ప గ రి మ గా మ పా ద ప । ప ద నీ ద ప । - - - - ॥
మ - - - - - శ - క్తు ని చా - । రి - - త్ర ము । - - - - ॥

అ. ప - - - ప ద పా ప । సా ప ద నీ । ద ద పా ॥
- - - శ క్తి లే క । తా గో - - । - రు చు ॥

2. ద ప మ గ మా ప ద పా ప । సా రి స ని స ప ద నీ । ద ద పా ॥
అ - - - - శ క్తి లే క । తా - - - - గో - - । - రు చు ॥

సా - స ని ద ప సా స । ని స గ రి గ మ గ రి । స రి స ని ద ప ॥
తీ - వ - - - న్మ క్తు । దై - - - యా - - - । నం - - - ద ము ॥

ద ప మ ప గ రి మ గా మ పా ద ప । ప ద నీ ద ప । - - - - ॥
నొం - - - దు - శ - క్తు ని చా - । రి - - త్ర ము । - - - - ॥

చ. మ ప ద ప మ గ మ రి గ మ ప ద ని ని ద ప । ద ప మ ప గ మ రి గ ।
జ ప త ప ము ను తా - తే - - - సి తి న న । రా - - - దు - అ ది ।

మా ద ప గ రి సా ॥
గా - క మ - రి ॥

ధ ఫ స ని రి స గ రి గ మ ప ద నీ ద ప । పా ద ప మ ప గ రి స రి ।
క ప టా - త్ము డు మ న మై - - - బి - ల్కు । రా - - - - - - - - ।

స ని ధ ఫ సా ॥
- - - - దు ॥

ప ప మ గ మ రి గ మ ప దా ప ని ని ద ప । స ని ద ప మ గ మ ద ।
ఉ ప మ త న కు శే - క యుం డ వ లె న ని । యూ - ర యూ - ర తి రు ।

గా మ ప గ రి గ మ పా ॥
గ గ - - - రా - దు ॥

స గ రి మా గ రి స రి స ని స ద ప సా । ద ప ప స ప ద ని ద ప ।
చ ప ల చి త్తు డై - యా - లు సు తు ల పై । సా - రె కు క్ర - మ శా - ।

మ ద ప మ గా ప మ గ రి ॥
రా - - - ద - - నే - ॥

పా గ రి గా మ గా మ పా ద ప । ప ద ని ద ప । - - - - ॥
హ రి - - భ - క్తు ని చా - । రి - - త్రము । - - - - ॥

అవతారిక :

ఈ కీర్తనమునందు తలకెక్కిన మదముతో గొప్పవారమనుకొనెడి వారిని తప్పుడు పలుకుల నాడుచు తమలో తాము ఉప్పొంగుచు నుండెడివారిని, ఇంగితములనెఱుగక మెప్పుల కాసించే ప్రభువులను యాచించుటకు తిరిగెడి వారిని మంచివారైన పరిచారికులను అర్హులు కాని వారలతో సరిచేసి పరమెంచక దానము చేయువారిని, ఏనుగులు, గుఱ్ఱములు, ధనము గలిగిన వారిని పూజించెడువారిని దూరముగా నుండుమని, శైవులమని శివుని, వైష్ణవులని విష్ణుమూర్తిని భక్తిలేక డాంబికులై పూజించెడి వారిని," శివశివా వేడవద్దని గట్టిగా నీవు నా చెయ్యిబట్టి కాపాడెడిదెన్నటికో గదా ! పుట్టిననాటినుండియు బ్రతుకిట్లే వ్యర్థమగుచున్నది. కువలయదళ నయనా !" అని త్యాగరాజస్వామి శ్రీరామచంద్రుని ప్రార్థించుచున్నారు.

బేగడ - త్రిపుట

ప. గట్టిగాను నను చెయిబట్టే దెన్నటికో ! ॥గ॥

అ. ప. పుట్టిన నాటనుండి ఇట్టి విధములే గాని ! ॥గ॥

చ. గొప్పతనము మనదని మద మెప్పటికిని దలకెక్కి
తప్పుపలుకులాడుచు దా నుప్పతిల్లుచును
తెప్పున ఇంగిత మెఱుగక మెప్పుల కాసించే యా
చప్పని ప్రభువుల కడకును ద్రిప్పట లేలరాయనుచు ! ॥గ॥

2. వరమైన సజ్జనులను పరిచారకులనెల్లను
సరిచేసి దానమొసగి పరమెంచకను
కరి ధన మదములు గలిగిన నరులను బూజించేయా
తరమెఱుగని ధనికుల యనుసరణ ఏలరా యనుచును ! ॥గ॥

3. శివపూజలు మఱియును మాధవపూజల నొనరించుచు
భువి నాసరి జేసే వారెవరనుచును యెంచే
అవివేక ధనమత్తుల శివశివ వేడగ వద్దని
కువలయదళలోచన సువిభవ త్యాగరాజనుత ! ॥గ॥

ప. ధ ధ ఫ | సా సా || స గ రి | గా - - ||
గ - ట్టి | గా ను || న - - | న్నా - - ||

గ మ ద | ప మ పా || గ మ రి స | స రి స న్ధి ధ ఫ ||
చె య్యి - | బ - ట్టే || దె - - - | న్నా - టి - కో - ||

2. ధ ధ ఫ | సా సా || స గ రి | గా - - ||
గ - ట్టి | గా ను || న - - | న్నా - - ||

గ మ ప ద నీ | దా పా || గ మ ద ప మ ప | గ రి స న్ధి ధ ఫ ||
చె - య్యి - - | బ ట్టే || దె - - - - - | న్నా - టి - కో - ||

3. ధ ధ ఫ | సా సా || గ రి గ మ పా | మ ప ద ప సా ||
గ - ట్టి | గా ను || న - - - - | న్నా - - - - ||

గ మ ప ద నీ | దా పా || గ మ ద ప మ ప | గ రి స న్ధి ధ ఫ ||
చె - య్యి - - | బ ట్టే || దె - - - - - | న్నా - టి - కో - ||

4. ధ ధ ప | సా సా || గ రి గ మ పా | మ ప ద ప సా ||
గ - ట్టి | గా ను || న - - - - | న్నా - - - - ||

మ ప ద రి స ని | దా పా || రి గ మ ద ప ప | గ రి స న్ధి ధ ప ||
చె - - - య్యి - | బ ట్టే || దె - - - - - | న్నా - టి - కో - ||

ధ ఫా | సా - న్ధి రి || సా - | సా - - ||
గ ట్టి | గా - - - || ను - | - - - ||

అ ప. ప ద ప | సా పా || సా రి స ని స | ప ద పా ||
పు - - | ట్టి న || నా - - - టి | నుం - డి ||

2. మ గ మ ప ద ప | సా సా || మ ప ద రి స రి | స ని ధ ద ప ||
పు - - - - - - | ట్టి వ || వా - - - టి - | మం - - డి - ||

స గా మ గ రి | స ని దా ద ప || రి గ మ ద ప ప || గ మ రి సా ||
ఇ ట్టి - - - | వి - ధ ము - || లే - - - - - | గా - - ని ||

ధ ప | సా - ని రి || సా - | సా - - ||
గ ట్టి | గా - - - || ను - | - - - ||

చ. - - గ మ | పా గ రి || ప సా | స రి ప ని ధ ప ||
- - శి వ | పూ జ లు || మ రి | యు - - - ను - ||

సా ప ప | గ రి గా || గ మ ప ద ని | దా పా ||
మా ధ వ | పూ - జ || లొ న రిం - - | చు చు ||

- - గ రి | గా గా గ రి || రి ప మా - ప గ రి | సా సా ||
- - భు ది | వా స రి - || జే - - - - - - | సే వా ||

- - గ మ | ప ద ని దా || ద ప మ ప దా | పా పా ||
- - రె వ | ర - ను చు || ను - - - - | యెం చే ||

- - గ రి | గా మా || ప ద ప | పా రి స ని దా ||
- - అ వి | వే క | ధ న - | ము - - - త్తు ||

పా ద ప | స స స ప || మ ప దా రి స సి | ద ప మ ప గ రి సా ||
ఠ శి వ | శి వ వే - || ధ - గ - - - | వ - - - ద్ధ - ము ||

మ గ మ ప ద ప | సా స స | మ ప ద రి స రి | స ని ద ద ప ||
కు వ ల - - - | య ద ళ | లో - - - - - - | చ - - - - ||

స గా మ గ రి | సా రి స ని ద ప || రి గ మ ద ప ప | గ మ రి సా ||
న వి - - త | వ - - త్యా - గ || రా - జ - - - | ను - - త ||

ధ పా | సా - ని రి || సా - | - - - - ||
గ ట్టి | గా - - - || ను - | - - - - ||

**అవతారిక :**

ఈ కీర్తనమునందు కాలాతీతుడును, కాలస్వరూపుడును, కపాలియునగు పరమేశ్వరుని కీర్తించుచూ "నీమంత్రజప మహిమను తెలుసుకొనుటకు ఎవరికి వశమయ్యా ! భక్తులగు జనుల నుద్ధరించుటకు నీవే తెలుపరాదా ? తెలియనివారమగు మేము కాలమును వ్యర్థముగా పోగొట్టుకొనుచున్నాము. నీ మహిమలు వర్ణించుటకు నావంటివారికి వశమా ?" అని అయ్యవారు ప్రణతార్తిహరుడగు చంద్రశేఖరుని ప్రార్థించుచున్నారు.

ఇదియు ప్రక్షిప్తముగ బహుకాలమునుండి వెలికిరాక ఇప్పుడే బయలుపడిన అయ్యవారి రచనలలోనిది. సాహిత్యము అర్థవంతముగ గనబడుచున్నను మాటయమరిక కొంత అయ్యవారి శైలికి భిన్నముగా తోచుచున్నది.

### బేగడ - మిశ్రచాపు

ప. చంద్రశేఖరా హరా శరణాగత వత్సల
సమయము బ్రోవరా ప్రణతార్తిహర శ్రీ ! ॥చం॥

అ. ప. మంత్రజపములలోను మహిమ సర్వార్థముగ
యెంతకలదో తెలుపవయ్యా రాజీవనేత్ర ! ॥చం॥

చ. జాలము జేసితే సంశయము తీరునా
కాలము బోయిన కర్మము తీరునా
కాల కాలాతీత కపాలి నీవే నీ
ఇలలో త్యాగరాజునికి వర్ణింపతరమా ! ॥చం॥

ప. - - రి | సా సా || రి స ని స రి స | స ప దా పా ||
- - చం | ద్ర శే || ఖ - రా - - - | హా - - రా ||

పా గ మ | ప ద ని ద ప || ద ప మ ప ద ప | స ని రి సా ||
- శ ర | ణా - - గ త || వ - - - - - | త్స - - ల ||

- - గ మ | ప ద నీ ద ప || రి గ మ ద ప ప | గ రి సా ||
- - స మ | య - - - ము || శ్రో - - - - - - | వ - రా ||

- - ద రి | స ని ద ప || ద ప మ ప గ రి | గ మ పా ద ప ||
- - ప్ర ణ | తా - ర్తి - || హ - - - - - - | రా - - - - ||

2. సా స | సా గా మ గ రి || సా రి స ని స రి స | ని స ప ద పా ||
(శ్రీ) చం | ద్ర శే - - - || ఖ - - రా - - - | హా - రా - - ||

- - గ మ | ప ద నీ ద ప || మ ప ద ప | సా సా ||
- - శ ర | ణా - - గ త || వ - - - | త్స ల ||

ప ప గ రి | గా మా || రి గ మ ద ప ప | గ రి ప ని ధ ప ||
- - స మ | య ము || శ్రో - - - - - - | వ - - - - - ||

సా ని స | గ రి గా మ ప ద ప || రి స ని ద ప మ | గ రి సా మ ప ద ప ||
- ప్ర ణ | తా - - ర్తి - - - || హ - - - - - - | ర - - - - - - ||

సా రి | సా సా రి స ని స || ప ద ప | సా - - ||
(శ్రీ) చం | ద్ర శే - - - - || ఖ - - | రా - - ||

అ. ప. - - గ మ | పా ద ప || స సా | సా రి స నీ సా ||
- - మం - | త్ర జ ప || ము ల | లో - - - ను ||

- - ని స | గా మ గ రి సా || సా రి స ని స | ప ద పా ||
- - మ హి | మ - - - - వ || ర్వా - - - ర్ధ | కు - గ ||

- - ని స | గ రి స మ గ రి | సా - | రి స ని స ద ప దా ||
- - యెం - | త - క - ల - | దో - | తే - లు - వ - - ||

ప సా | గ రి గా మ ద ప ప || గ రి సా | గ రి గా మ ప ద ప ||
వ య్యా | రా - - తి - - - || వ - నే | త్ర - - - - - - ||

సా రి | సా సా రి స ని స || ప ద ప | సా - - ||
(శ్రీ) చం | ద్ర శే - - - - || ఖ - - | రా - - ||

చ. - - గ | మా పా || గ మ పా ద ప మ ప | గ రి సా ||
- - జా | ల ము || జే - - - - - - - | సి - తే ||

- - స | గా మ గ రి సా || పా రి స ని స | ద ప ద ప ||
- - పం | చ - - - య || ము - - - - | శి - రు - ||

సా స | గా మ గ రి ప మ గ రి || సా స ని | ధ ప సా ||
నా కా | ల - - - ము - - - || పో - - | యి - న ||

- - స | గ రి గా || మ ప ద ప ని | దా పా ||
- - క | ర్మ - ము || తి - - - - | రు వా ||

- - గ మ | పా ద ప || సా - | సా రి స ని సా ||
- - కా - | ల కా - || ల - | తీ - - - త ||

- - ని స | గా మ గ రి సా || పా రి స ని స | ప ద పా ||
- - కా - | పా - - - రి || ని - - - - | వే - సి ||

- - ని స | గ రి ప మ గ రి | సా - | రి ని ని స ద ప దా ||
- - ఇ ఈ | లో - క్య - గ - | రా - | జా - ని - కి - - ||

ప పా | గ రి గా మ ధ ప మ || గ రి స | గ రి గా మ ప ద ప ||
వ ర్ణిం | ప - - త - - - || ర - - | మా - - - - - - ||

సా రి | సా సా రి స ని ప || ప ద ప | సా - - ||
శ్రీ చం | ద్ర శే - - - - || ఖ - - | ర - - ||

అవతారిక :

ఈ కీర్తనమునందు "రామతారకమంత్రమహిమను శ్రీరామచంద్రుని తత్త్వమును తెలియక రామరామయని జపము చేసినంతలో ముక్తిగలుగునా ? భాషయందలి విచిత్రమేమనగా 'రామ' యనిన అది బ్రహ్మమునకు పేరు. కామాదులలో నుండెడి కాంతలకును అదియే పేరు రామతత్త్వమును తెలియక జపము చేసిన నేమి లాభము ? అట్లే అర్కమనగా జిల్లేడు చెట్టుకు పేరు అర్కుడనగా భాస్కరునికి పేరు. లోకబాంధవుడగు సూర్యనారాయణుని యనంతములగు మహిమలు తెలియక అర్కమని జపించిన లాభమేమి. అజమనగా మేషము. అజుడనగా సృష్టికర్త యగు బ్రహ్మ. అజనామమును జపించినచో ఫలమేమి ? అజుని తలంచి మాతలలయందు సుజ్ఞానముమ కలిగించెడి వ్రాత వ్రాయమని ప్రార్థింపవలెనుగదా. తలపులన్ని నిలిపి చంచలమగు మనస్సును అదుపునందుంచుకొని కుతర్కములుమాని తారకరూపుడగు రాముని తలచినచో నిజకోరిక లీడేరును కదా ! ఇది తెలిసి రామ చింతనతో నామము చేయవే మనసా" అని అయ్యవారు తమ కాలమునాటి వేషధారులును, బహిర్ముఖులును అగు వారిని దృష్టియందుంచుకొని పాడుకొన్నారేమోనని తోచుచున్నది.

రాగ లక్షణము :

పూర్ణచంద్రిక రక్తిరాగము. ఇందు ఇతరుల రచనలు కనబడుటలేదు.

ఆరోహణ : స రి గ మ ప ని స

అవరోహణ : స ని ప మ గ మ రి స

అయినను 'ప ద ప' అను ప్రయోగము కనబడుచున్నది. ఇది యిప్పటి వాడుక ప్రకారము 29 వ మేళమగు శంకరాభరణజన్యము. అయ్యవారి కీర్తనములుతప్ప, వారికి ప్రాచీనులగు వాగ్గేయకారుల రచనలు లభ్యములు కానందున దీనిని అయ్యవారి సృష్టియేయని భావించవచ్చును. ఇందు సుబ్బరామదీక్షితులవారు ఒక చక్కని పద వర్ణము చెప్పియున్నారు. దీని ఆరోహణమునందు 'స రి గ మ ప ద ప ని స' అనియుండినచో రక్తివంతముగనే కనబడుచున్నది కనుక కీర్తనయందు ఆ ప్రయోగములు అట్లే యుంచితిని. 'ప ని ప' అనునప్పుడు కైశికి నిషాద ప్రయోగమునూ కనబడుచున్నది. కనుక దీనిని భాషాంగరాగమని చెప్పినను చెప్పవచ్చును. అయ్యవారి సమకాలికులగు దీక్షితులవారి రచనయు యిందు కనబడుచున్నది.

## పూర్ణచంద్రిక - ఆది

ప. తెలిసి రామ చింతనతో నామము సేయవే ఓమనసా ! ॥తె॥

అ ప. తలపులన్ని నిలిపి నిమిషమైన తారకరూపుని నిజతత్త్వములను ! ॥తె॥

చ. రామాయన చపలాతులపేరు కామాదుల పోరువారు వీరు
రామాయన బ్రహ్మమునకు పేరు అమానవ జననార్తులు దీరు ! ॥తె॥

2. అర్కమనుచు జిల్లెడు తరుపేరు మర్కట బుద్ధులెట్ల దీరు
అర్కుడనుచు భాస్కరునికి పెరుకు తర్కమనెడి అంధకారము దీరు ! ॥తె॥

3. అజమనుచును మేషమునకు వేరు నిజ కోరిక తేలాగీడేరు
అజుడని వాగీశ్వరునికి పేరు విజయము గల్గును త్యాగరాజ నుతుని ! ॥తె॥

ప. రి రి రి గ మ ప ప ప మ గ మ । రి రి సా । ని స రి స రి రి ॥
తె లి సి రా - - మ చిం - - - । త న తో । నా - - - మ ము ॥

రి గ మా రి గ మ ప ద ద ప మ గ మ రి స । రి గ మా రి । సా రి స ని స ॥
సే - - య - - - వే - - - ఓ - మ న । సా - - - । - - - - - ॥

2. రి రి రి గ మ ప ద ప ద ప మ గ మ । రి రి సా । ని స రి స రి రి ॥
తె లి సి రా - - - మ - చిం - - - । త న తో । నా - - - మ ము ॥

రి గ మా రి గ మ ప ద ద ప మ గ మ రి స । రి గ మా రి । సా రి ప ని స ॥
సే - - య - - - వే - - - ఓ - మ న । సా - - - । - - - - - ॥

3. రి రి రి గ మ ప రి స ని ప మ గ మ । రి రి సా । ని స రి స రి రి ॥
తె లి సి రా - - - మ - చిం - - - । త న తో । నా - - - మ ము ॥

రి గ మా రి గ మ ప ద ద ప మ గ మ రి స । రి గ మా రి - ద ।
సే - - య - - - వే - - - ఓ - మ న । సా - - - - - ।

ప మ గ మ రి స ని స ॥
- - - - - - - - ॥

4. రిరిరిగమపరిసనిపమగమ | రిరిపా | నిసరిసరి రి ||
తెలిసిరా - - - మ - చిం - - - | తనతో | నా - - - ముము ||

రిగమా రి గమపధదపమగమరిప | రి గమా రి - రి |
చే - - య - - - వే - - - - మన | సా - - - - - |

సనిపమగమరిప ||
- - - - - - - - ||

రిరిరిగమపపమపా | - - - - | - - - - ||
తెలిసి రా - - - - మ | - - - - | - - - - ||

అప. పపపపమగమరిగమపమ | రిగమపమరి | గమపదదప ||
తలపుల - - - న్నిని - లి - | పిని - ము - ష | మై - - - - న ||

పసిసిసిస నిపాపమరి | గమపసనిపమ | రిగమధపమగమ ||
కా - రక రూ - - పు - ని | ని - జత - - - | త్వ - ము - ల - - - ||

2. పపపపమగమరి గమపమ | రిగమపమరి | గమపదదప ||
తలపుల - - - న్ని ని - లి - | పిని - ము - ష | మై - - - - న ||

సా - రిసనిపాపమరిగమపా | సనిపమరిగమప |
కా - - ర - క రూ - - పు - ని | ని - జ - త - - - |

పమగమరిసనిస ||
త్వ - ము - ల - ను - ||

8. పదపదపదపమగమరిగమపమ | రిగమపమరి | గమపదదప ||
త - ల - పు - ల - - - న్నిని - లి - | పిని - మి - ష | మై - - - - న ||

ని సగరిసనిపాప మరిగమపా | సనిపమరిగమప |
కా - - - ర - క రూ - - పు - ని | ని - జ - త - - - |

పమగమరిసనిస ||
త్వ - ము - ల - ను - ||

రిరిరిగమపాపమపా | - - - - | - - - - ||
తెలిసిరా - - - - మ | - - - - | - - - - ||

చ. - రి రీ గమపప || ప మగమరిరి | సరినస ||
- రా మా యన చ - || లా - - - తుల | పే - - రు ||

- రి సా ససరిస నిధ | ధ రిసరి | గమపమరిస ||
- కా మా దుల - పో - - | రు వా - రు | వీ - - - - రు ||

2. - రి రీ గ మ పదపద | ప మగమరిరి | సరిధస ||
- రా మా యన చ - ప - | లా - - - తుల | పే - - రు ||

- రి ప ప మ గ మ రి స స ని ధా | ధ ని సరిరి | గ మ ప మ రి స ||
- కా - మా - - - దులపో - - | రు వా - రు | వీ - - - - రు ||

1. - పాపా - ద ప మ గ మ రి | గ మ ప మ రి రి | గ మ ప ద ద ప ||
- రా మా - - య - న - బ్ర | హ్మ - ము - న కు | పే - - - - రు ||

- స సా స ని పా ప మ రి | గ మ పా స ని ప మ | రి గ మ ప ప మ గ మ ||
- అ మా న - వ జ - న | నా - - ర్తు - లు - | దీ - - - రు - - - ||

3. - ప ద పా - ద ప మ గ మ రి | గ మ ప మ రి రి | గ మ ప ద ద ప ||
- రా - మా - - య - న - బ్ర | హ్మ - ము - న కు | పే - - - - రు ||

ని స రి గ మ రి సా సి ని ప ప మ రి | గ మ ప స ని ప మ |
ఆ - - - మా - - వ - వ ఙ - వ | నా - - రు . తె - |

రి గ మ ప ప మ గ మ ||
ది - - - రు - - - ||

రి రి రి గ మ ప ప మ పా | - - - - | - - - - ||
తె లి సి రా - - - - మ | - - - - | - - - - ||

చిట్టస్వరము :

రి - రి గ మ రి గ మ ప మ గా మ రి స | రి - - - - ని ధ |
రి సా ని స రి గ మ ||

రి రి ప మ ప ద ద ప మ గ మ రి స ని స | రి గ మ పా మ గ మ |
ప ద ద ప పా - - ||

రి రి గ మ ప మ ద ప సి ని ప రి స ని ప మ | రి గ మ ప ద ప రి స |
ని స రి గ మ రి - ||

రి రి స మ గ మ ప మ గ మ రి స ని రి స ని | స ని ప ని ప రి సా |
ని ప మ గ మ రి ని స ||

**అవతారిక :**

శ్రీరామచంద్రుని మహిమాతిశయమును వర్ణించుచూ "నీవు జగదాధారుడవు. సురముని పూజితుడవు. గ్రహ తారకా ద్యఖిల గగన గోళితములగు చతుర్ద శభువనములకును ఆధారుడవు. భూతేశునకు పరమశివునికి చింతనీయుడవు. నీవు తప్ప ఆధార మేమున్నది ? నీవు తప్ప గతి యింకేమున్నది ?" అని పరంధాముడగు నా దేవుని అయ్యవారు కీర్తించుచున్నారు.

ఇది దివ్యనామ సంకీర్తనములలోని ఒక రచన.

పూర్ణచంద్రిక - ఝంపె

ప. శ్రీరామ రామ జగదాత్మ రామ
శ్రీరామ రఘురామ పాహి పరమాత్మ ! ॥శ్రీ॥

చ. జ్యోతిర్మయా ఖండ రూపరామ
భూతేశ వినుతాప హృత భక్తతాప ॥శ్రీ॥

2. సర్వ గ్రహాధారభూత రామ
గీర్వాణ మునివంద్య సుజనేష్టదాత ! ॥శ్రీ॥

3. యోగిజన హృదయాబ్జ మిత్రరామ
భోగిశాయి ఘృణాకరని పూర్ణ నేత్ర ! ॥శ్రీ॥

4. శ్రీదాంత శాంత నిర్వాణ ఫలద
వేదాంత వేద్యావనీ సురత్రాణ ! ॥శ్రీ॥

5. త్వాం వినా నాన్యత్ర జానే రామ
త్వాం వినా కోగతిర్జానకీ జానే ! ॥శ్రీ॥

6. ధీరభవ సాగరోత్తరణా రామ
సారతర శ్రీ త్యాగరాజనుత చరణ ! ॥శ్రీ॥

ప. రి గ మ | రి రి స || సా | స ని ధ ధ || ధ రి | స రీ ||

శ్రీ - - | రా - మ || రా | మ - జ గ || దా - | త్మా రా ||

గ మ ప మ | రి సా ||

మా - - - | - - ||

గ మ | పా ప || ప రీ | సా స || రీ గ మ | రీ స ని ||

శ్రీ - | రా మ || ర ఘు | రా మ || పా - - | హి వ ర ||

ప మ రి గ | మ ప ప మ రి స ||

మా - - - | - - త్మ - - - ||

చ. రి గ మా | రి రి స || సా | స ని ధా ధ ||

ధీ - - | ర శ వ || సా | గ - రో - ||

ప రి | ప రీ || గ మ ప మ | రి సా ||

త్త - | ర ణా || రా - - - | మ - ||

గ మ | ప ప ప || ప రీ | సా స ||

సా - | ర త ర || శ్రీ - | త్యా గ ||

రీ గ మా | రీ స ని || ప మ రి గ | మ ప ప మ రి స ||

రా - - | జ ను త || చ - ర - | - - ణ - - - || ||శ్రీరామ||

**అవతారిక :**

ఈ కీర్తనమునందు "నాకు తల్లి దండ్రులు భక్తి నొసగి రక్షించినను, నేను నీ వాడించిన యట్లు ఆడుచున్నను నాపైన నీకేల యలుక ? తక్కిన వారందరు నన్ను హేళన చేయుచున్నారు. నీవు యిట్లు పలుకక యూరకుండుట న్యాయమేనా ?" అని అయ్యవారు శ్రీరామచంద్రుని ప్రార్థించుచున్నారు.

మానవులు పరమాత్ముడగు జగన్నాటక సూత్రధారి యాడించినట్లు ఆడుటయే జరుగును కాని స్వతంత్రులు కారనియు, తల్లిదండ్రుల పుణ్య పరిపాకమున పుట్టిన మహాత్ములకు కూడ, వంకలు, వెక్కిరింపులు చేసెడి సామాన్య జనుల మధ్య నివసించి కష్టపడక తప్పదనియు, ఎంతో చక్కగా ఈ రచన యందు అయ్యవారు చెప్పుచున్నారు.

పూర్ణచంద్రిక - ఆది

ప. పలుకవేమి ? నా దైవమా పరులు నవ్వేది న్యాయమా ! ॥ప॥

అ. ప. అలుగ కారణ మేమిరా ? రామ ! నీ వాడించినట్లు నాడిన నాతో ! ॥ప॥

చ. తల్లి తండ్రి భక్తి నొసగి రక్షించిరి తక్కిన వారలెంతో హింసించిరి
తెలిసి యూరకుండేది యెన్నాళ్ళురా ? దేవాదిదేవ త్యాగరాజునితో ! ॥ప॥

ప. రి గ మా రి ప స స ని ధా | - ప రి స | రి రి స ని స ||
పలు క వే మి - నా - - | - దై - వ | మా రా - మ - ||

రి గ మ ప ప మ గ మ రి స స ని సా | - ప రి స | రి రి స ని స ||
ప - లు - క - వే - - మి నా - - | - దై - వ | మా రా - మ - ||

రి గ మా రి గ మా రి స రి స ని | ప ప రి స | రి స స ||
పరు ల న - - వ్వే ది - - - | - న్యా - య | మా రా ము || ||పలుక||

అ. ప. ప ప మా పా ప మ గ మ రి | గ మ ప మ రి గ మ ప | ప మ ప స ని ప పా ||
అ లు గ కా ర - ణ - మే | - - మి - ర - - - | రా - - - మ - నీ ||

ప స సా నీ ప మ రి గ మ పా | స ని ప మ రి గ మా |
వా - డిం చి న - - ట్లు - - | యా - - - డి - న |

ప మ గ మ రి స ని స ||
నా - - - తో - - - ||

చ. ప ప పా పా ప మ గ మ రి | ప మ గ మ రి రి | గ మ రి రి ||
త ల్లి దం డ్రి భ - - - క్తి | నో - న - గి ర | ఉం - చి రి ||

ప ప పా ప మ గ మ రి | గ మ ప మ రి గ మ ప | ప మ ప ద పా ||
తె లి సి యూ ర కుం - డే | దె - - - న్నా - - - | ల్లో - - - రా ||

ప స సా నీ ప మ రి గ మ పా | ప ని ప మ రి గ మా |
దే - వా ది దే - - వా - - | త్యా - గ - రా - - |

ప మ ప మ రి స ని స ||
జు - ని - తో - - - ||

రి గ మా రి స స స ని ధా | - ధ రి స | రి ప స ||
ప లు క వే - మి నా - - | - దై - వ | మా రా మ ||

**అవతారిక :**

ఈ కీర్తనమునందు "నీవు వేసిన వదివేసములలోను శ్రీరాముని వేసమే నామనసునకు నచ్చినది. కరుణాసముద్రుడవగు ఓరామభద్రా ! మేము కష్టములలో నున్నప్పుడు నీవు యిల్లాలితో ముచ్చటలాడుకొనుచు, మా మొరలను వినకున్నావా ? లేక మాకష్టములు నీకు వినోదముగా నున్నవా! ఇకనైన మమ్ము రక్షించుటకు నీమదిలో యోచన చేయకున్నావయ్యా!" అని త్యాగరాజస్వామి ప్రార్థించుచున్నారు. ఇందు పోతనగారి శ్రీమద్భాగవతము నందలి గజేంద్రమోక్షము అయ్యవారి హృదయమునందు మెదిలినదేమో ననిపించుచున్నది. ఆ ఘట్టమునందువలె అలవైకుంఠపురంబులో నగరిలో అమూల సౌధంబు దాపల, మందార వనాంతర సీమలయందు శ్రీమహాలక్ష్మితో ఏకాంతమున్నపుడుగదా గజేంద్రుని కుయ్యాలించి పరుగుపరుగున స్వామి వచ్చి రక్షించినది. అట్లే తానును కష్టములకోర్వక రామభద్రుని ప్రార్థించుచుండగా స్వామి విని విననియట్లు తన యిల్లాలితో ముచ్చటలాడుకొనుచున్నాడేమోయని అయ్యవారు భావించి యుండవచ్చును. ఈరాగమునందు "స ప మ గ రి స" అను ప్రయోగము అత్యంత మనోహరముగా సాహిత్య భావమును యినుమడింప జేయుచు వినబడుచున్నది. దీనికి కోలాహలమని పేరు పెట్టుటయు అయ్యవారు చేసిన ఒక చమత్కారమేమో.

**రాగ లక్షణము :**

కోలాహలము 29 వ మేళమగు శంకరాభరణ జన్యము.

ఆరోహణ : స ప మ గ మ ప ద ని స

అవరోహణ : స ని ద ప మ గ రి స

విచిత్రమగు యీరాగమునందు ఇతరవాగ్గేయ కారుల రచనలు కానవచ్చుటలేదు. బహుశః యిదియును అయ్యవారు సృష్టించిన శత రాగ రత్నములలో నొకటి కావచ్చును. అయ్యవారు తమకు కలుగుచున్న ఆరాటమును రామభద్రునికి చెప్పుకొనుటకు పాడుకొన్న యీకీర్తనమునకు కోలాహలమను పేరుగల రాగమును సృష్టించుకొనుట కొంత విశేషముగనే తోచుచున్నది. ఇట్లే కొన్ని రాగ నామములు రచనలయందలి భావములను వ్యక్తీకరించునవిగా నుండుటయు అయ్యవారి సంగీత సాహిత్యములను పరిశీలించినచో గమనించవచ్చును.

**కోలాహలము - ఆది**

ప. మదిలోన యోచన బుట్టలేదా
మహారాజ రాజేశ్వరా ! ॥మ॥

అ. ప. పదివేసములలో రామవేసమే
బహుబాగనుచు కోరుచున్న బ్రోవ ! ||మ||

చ. ఇట్టివేళ నీకెట్టు తోచునని ఇల్లాలితో ముచ్చట లాడెదు
రట్టు నీ మనసు కెట్టు తోచెనో రక్షించుటకు త్యాగరాజనుత ! ||మ||

ప. - - - స ప ప మ మ గ | మా - గ రి | స పా ద ||
- - - మ ది లో - - న | యో - చ - | న బు ట్ట ||

2. ప మ మ గ గ రి స ప ప మ మ గ | మా - ప ద | ని సే సే ని ద ప ||
తే - దా - - - మ ది లో - - - | యో - చ - | న - బు - - ట్ట ||

ప మ మ గ గ రి స ప ప మ మ గ | రీ - స | - సా సే ని ||
తే - దా - - - మ హ రా - - జ | రా - జే | - శ్వ ర - ||

3. ద ప ప మ గ రి స ప ప మ మ గ | మా - గ రి | స పా ద ||
- - - - - - మ ది లో - - న | యో - చ - | న బు ట్ట ||

4. ప మ మ గ గ రి స ప ప మ మ గ | మ గ గ రి సా ప ద | ని స సే ని ద ప ||
తే - దా - - - మ ది లో - - న | యో - - - - చ - | న - బు - - ట్ట ||

ప మ మ గ గ రి స ప ప మ మ గ | రీ - స | - సా సే ని ||
తే - దా - - - మ హ రా - - జ | రా - జే | - శ్వ రా - ||

ద ప ప మ గ రి స ప ప మ మ గ | రీ - రి | సా - - ||
- - - - - - - మ ది లో - - న | యో - చ | న - - ||

అ. ప. - - - సే సే సే ని ని సే | ద నీ సా - సే | ప మ మ గ గా గ రీ ||
- - - ప ది వే - - స | ము ల లో - రా | మ - వే - - స - ||

సా - ససా సనిదా సని | పదానీ - స ని | దపాప మ ||
మే - జపాలకా - - గ - | ను - చు - లో - | రు వన్ను - ||

పమ మగగరిస పపమ మగ | రి - రి | సా - - ||
|లో - వ - - - మదిలో - - న | యో - చ | న - - ||

చ. - - - పపపా దప | మగమా పద | ని ప దప ||
- - - ఇట్టి వేళ - | నీ - - కె - | ట్టులో - చు ||

పమ మగగరిసా పమగా గరి | స ని ధ ని సా స | ప పమ గమ ||
నో - - - - - - ఇ ల్లా - - లి - | లో - - - - - ము | చ్చటా - - దె ||

పా - ససససా నినిస | దనీసా - స | పమ మగ గా గరి ||
లో - రట్టునీ - - మ | న - సు - కె | ట్టు - లో - - - - చ ||

సా - సా సని దా సని | పదనీస ని | దా పా పమ ||
దా - రతుం - - పు - | మి - కళ్యా - | గ రా జ - ||

పమ మగగరిసపపమ మగ | రి - రి | సా - - ||
ను - త - - - మదిలో - - న | యో - చ | న - - ||

**అవతారిక :**

ఈ కీర్తనమునందు "సమస్త వైభవములను, భోగములును వాకక్కరను, అవి నేనొల్లను. నీనామ స్మరణము చేయుట మాత్రము నేను మరువను. కాని మానవులు, లేని యపవాదులను నాపై యాడుకొనినను నేనవి పట్టించుకొనను. నీ దయ మాత్రము నాపై యుంచిన చాలును" అని త్యాగరాజస్వామి శ్రీరామచంద్రునికి విన్నవించుకొనుచున్నారు.

**రాగ లక్షణము :**

కేదారము ప్రాచీనము. ఘనరాగ ఉత్తర పంచకము నందిది యొకటి ఇది 29వ మేళమగు శంకరాభరణ జన్యము.

ఆరోహణ : స మ గ మ ప ని స

అవరోహణ : స ని ప మ గ మ ద ప మ గ రి స

ఇందు చిట్ట తానములు గీత కీర్తనాదులు ప్రాచీను లనేకులు చెప్పియున్నారు. కొందరు యిందు ధైవత ప్రయోగము లేకుండగనే చెప్పియున్నారు. కాని అయ్యవారి రచనల యందు కనబడుచున్న ప్రాచీన రాగ స్వరూపమునే యిందు పొందు పరచుట యైనది.

**కేదారము - ఆది**

ప. మరచే వాడనా రామ నిను మదన జనక ! ॥మ॥

అ ప. మరశ తాంగ నీ యొక్క మదినెంచ వలదు ! ॥మ॥

చ. కాని మానవులు కరుణలేక నాపై
లేని నేరము లెంచిన గాని
శ్రీ నిజముగ నా చెంత జేరినగాని
రాని నీదయ త్యాగరాజనుత ! ॥మ॥

1. ప ప మ మ గా రి స రి స స | స ని నీ ధ స | సా - మ గ మ ||
మ ర - చే - - వా - - డ | నా - - - రా | మా - - ని ను ||

2. ప ప మ మ గా రి స రి గ రి స స | స ని నీ ధ స | ప మ గ మ ప మ గ రి ||
మ ర - చే - - వా - - - - డ | వా - - - రా | మా - - - ని - ను - ||

3. గ మ ప ద ప మ గ రి స రి గ రి స స | స ని నీ ధ స |
మ - ర - చే - - - వా - - - - డ | నా - - - రా |

ప మ గ మ ప మ గ రి ||
మా - - - ని - ను - ||

4. గ మ ప ని సే ని ప మ గ మ గ రి స స | స ని నీ ధ స |
మ - ర - చే - - - వా - - - - డ | నా - - - రా |

ప మ గ మ ప మ గ రి ||
మా - - - ని - ను - ||

గ మ ప ద ప మ గ రి స రి గ రి సా | మ గా రి స రి స | సా ద పా మ గ రి ||
మ - ద - న - - - జ - - - న | క - - - - - | - - - - - - - ||

5. గ మ ప ని సే ని ప మ గ మ గ రి స స | స ని నీ ధ స | ప మ గ మ ప మ గ రి ||
మ - ర - చే - - - వా - - - - డ | నా - - - రా | మ - - - ని - ను -

గ మ ప ద ప మ గ రి స రి గ రి సా | మ గా రి ప మ గ రి |
మ - ద - న - - - జ - - - న | క - - - - - - - |

ప ని సే ని ప మ గ రి ||
- - - - - - - - ||

ప ప మ మ గా రి స రి స స | స ని ని సా | సా సా ||
మ ర - చే - - వా - - డ | నా - - - | రా మ ||

అ. ప. పా మ ప మ గ గ మ గ రి సా స ని పా | స స స ని ని | సా స స ||
మ - ర - - క - - - - - శాం - - | - - గ - - | నీ యొ క్క ||

ప స స ని పా ప మ గ మ ప ని ప ని సా | ని ప ప మ గ మ ప మ |
ము - ది - - నెం - - - - - - - - | చ - వ - - - - - |

పా - మ మ గ గ రి ||
అ - - దు - - - ||

2. పా మ ప మ గ గ మ గ రి సా స ని పా | స స స ని ని | సా స స ||
మ - ర - - క - - - - - శాం - - | - - గ - - | నీ యొ క్క ||

స మ గ రి స రి స స ని ని సా | స రి స ని ప ని ప మ |
ము - ది - నెం - - - - - - - | చ - - - వ - - - |

గ మ ద ప మ గ గ రి ||
అ - - - దు - - - ||

ప ప మ మ గా రి స రి స స | స ని ని సా | సా సా ||
మ ర - చే - - వా - - డ | నా - - - | రా మ ||

చ. పా - మ మ గా రి స రి గ స రి | ప స స ని స రి స || మ గా రి స రి స ||
కా - ని మా - - న - వు - లు | క రు ణ - లే - క || నా - - పై - - ||

గ మ ప ని సా - ని ప ని ప మ గ మ గ రి | ప ని ని ధా ని పా | మ గా రి సా ||
తే - ని - చే - - ర - - - ము - - - | లెం - - - చి న | గా - - వి ||

మ గా మ ప స స ని నీ సా | స మా గ రి సా | రి స సా ||
శ్రీ - ని జ - ము - గ నా | చెం - త చే రి | న గా వి ||

సా స ని నీ ప మ గ మ ప ని సా | ని ప ప మ గ మ ద ప |
రా ని - నీ ద - య - క్యా - గ | రా - జ - మ - - - |

పా - మ మ గ గ రి ||
- - - త - - - ||

ప ప మ మ గా రి స రి ప స | ప ని ని ధా | పా సా ||
మ ర - చే - - వా - - డ | నా - - - | రా మ ||

## అవతారిక

"మనో వాక్కాయ కర్మలను నీ యందే లగ్నము చేసి నిన్నే కోరుచున్నాను. శుభా శుభములగు కర్మల యందును, భోగాది అనుభవముల యందును, నిన్నే చూచుచున్నాను. ఆప్తులగు తల్లి దండ్రులు, గురువులు మొదలగు వారి యందును నిన్నే చూచు చున్నాను. రామా, నీపై నాకు ప్రేమ పోదు." అని త్యాగరాజ స్వామి శ్రీరామచంద్రునికి విన్నవించు కొనుచున్నారు.

### కేదారం - ఆది

ప. రామా నీపై తనకు ప్రేమ బోదు సీతా! ॥రా॥

అ. ప. తామరస నయన నీదేమో మాయగాని ! ॥రా॥

చ. మనసు నీ పదములనే చేర గనుల నీ రూపమునే కోర
నిను నీ పేరులకే నోరూర తనపై ఇది నీ కరుణేర ! ॥రా॥

2. జనని జనకాప్త లన్యులు ధనకనక గురువేల్పులు
దినము నీవేయని మాటలు అనఘ ఇవి నా భూషణములు ! ॥రా॥

3. భోగాను భవములందు బాగుగా బుద్ధి నీ యందు
త్యాగరాజు హృదయమందు వాగీశానంద మందు ! ॥రా॥

ప. - స పా - ని స మ గ మ పా - మ | మ గా రి రీ - స | స స స ని నీ ||
- రా మా - - నీ - - - పై - - | - - - - - - | త న కు - - ||

2. ఫ స సా - ని ప మ గ మ ప ని ప మ | గ మ గ రి స రి స | స స స ని నీ ||
- రా మా - - నీ - - - పై - - - | - - - - - - - | త న కు - - ||

3. ఫ స పా - ని రి మ గ మ ప ని స ని | ప మ గ రి స రి | స స పా ||
- రా మా - - నీ - - - పై - - - | - - - - - - - | త న కు ||

గ మ ప ని ని పా మ మ గా రి స రి | పా - మ గ | గ రి రి స స ని ని ||
వే - - - మ - లో - - - - - | దు - సీ - | - - త - - - - ||

4. ఫ స సా - ని ప మ గ మ ప ని స ని | ప ని ప మ గ మ గ రి | స రి సా ||
- రా మ - - నీ - - - పై - - - | - - - - - - - - - | త న కు ||

గ మ ప ని సా - ని పా - మ మ గా రి | పా - - | గ రి స ని త మ గ రి ||
వే - - - మ - - లో - - - - - - | దు - - | సీ - - - త - - - ||

స ని స సా - ని స మ గ మ పా - మ | మ గా రి రీ - స | స స స ని నీ ||
- - రా మ - - నీ - - - పై - - | - - - - - - - | త న కు - - ||

సా - - సా - - | - - - - | - - - - ||
- - - - - - | - - - - | - - - - ||

అ. ప. పా - మ మ గా రి ప రి సా || - మ గ మ | పా - మ గ మ ||
తా - - మ - - ర - స || - న య - | న - - - - ||

2. పా - మ మ గా రి ప రి సా | - మ గ మ | పా - రీ స ని ప మ ||
తా - - మ - - ర - స | - - య - | న - - - - - - ||

౩. పా - మ మ గా రి పా మ గా మ | ప మ గ మ పా | పా స ని సా ||
శా - - మ - - ర స - - | న - - - య | న - - నీ ||

సా - ని పా - ని పా - మ గ మ ప ని | పా - మ గా - రి | స రి స స ని నీ ||
దే - - మో - - మా - - య - - - | గా - - - - - | - - - ని - - ||

4. పా - మ మ గా రి సా మ గా మ | ప మ గ మ పా | పా స ని సా ||
శా - - మ - - ర ష - - | న - - - య | న - - నీ ||

స మ గ రి స రి స స ని ప మ గ మ ప ని | స రి స ని ప ని ప మ |
దే - - - మో - - మా - - - య - - - | గా - - - - - - - - |

గ మ గ రి స రి స ||
ని - - - - - - ||

స ని ప పా - ని పా - మ మ గా రి | మ గా రి రీ - స | స ప స ని నీ ||
- - రామ - - నీ - - పై - - | - - - - - - - | - - - - - - ||

పా - - సా - - | - - - - | - - - - ||
- - - - - - | - - - - | - - - - ||

చిట్ట స్వరము :

స ని గ మ ప ని ప మ గ రి గ మ ప మ గ రి | స ని స మ గ గ రి రి |

- స ని స రి గ సా ||

గ మ ప ని ప గ మ ప ప మ గ మ ప ని స రి | స ని స మ గ రి స ని |

రి స ని ప మ మ గ రి || ||రా||

చ. - పా మ మ గ రి స రీ స స స | సా - - | స మ గ మ ప ని ప మ ||
- భో - గా - - ను - - భ వ | ము - - | అం - - - దు - - - ||

2. గ మ పా మ మ గ రి స రీ స స స | స ని స రి స మ గ రి | స రీ స స స ||
- - భో - గా - - ను - - భ వ | ము - - - - - - - - | అం - - - దు ||

గ మ ప ని పా - మ గా - రి స రీ స | స ని స మ గ మ గ రి | స రీ స స స ||
శా - గు - గా - - బు - - ద్ధి - | నీ - - - - - - - - | యం - - - దు ||

1. పా - మ మ గా రి సా మ గ మా | ప మ గ మ పా | పా సే ని సా ||
త్యా - - గ - - రా జు - ని | హృ - ద - య | మం - - దు ||

సా - ని సా - ని పా - మ గ మ ప ని | పా - మ గా - రి | స రీ స స ని నీ ||
వా - - గీ - - శా - - నం - - - | ద - - మం - - | - - - దు - - ||

2. పా - మ మ గా రి సా మ గా మ | ప మ గ మ పా | పా సే ని సా ||
త్యా - - గ - - రా జు - ని | హృ - ద - య | మం - - దు ||

సే మ గ రి సే రీ స సే ని ప మ గ మ ప ని | సే రి స ని ప ని ప మ |
వా - - - గీ - - శా - - - నం - - - | ద - - - మం - - - |

గ మ గ రి స రీ స ||
- - - - దు - - ||

స ని స సా - ని స మ గ మ పా - మ | మ గా రి రీ - స | స స స ని నీ ||
- - రా మ - - నీ - - - పై - - | - - - - - - - | త న కు - - ||

ఫా - - పా - - | - - - - | - - - - ||
- - - - - - | - - - - | - - - - ||

అవతారిక :

“నిన్ను మనసార నమ్మి నేను ఉపచారములు చేయుచుంటిని. అవి నీ వరకు రాక పోయెనో యేమో నా యంగలార్పులను చూచి పొంగుచున్నావా ఓ శ్రీ రంగా! నీ మది కరుగదాయెను గదా. నన్ను భవ బంధములతో త్రిప్పుచు నా చెయి బట్టక వేడుక చూచు చుంటివా. పలుకుబోటి పతియగు విధాతకు ఏనాటి క్రోధమో నాతలను చక్కని వ్రాత వ్రాయ డాయెను గదా! నిన్ను కొలిచిన భక్తులు మున్ను నావలెనే వ్యసన వారిధియందు దరిదాపు గానక యుండిరా? లేక ధీరుడవై నీవు రక్షించితివా, తెలియకున్నది. సజ్జనులకు మాన రక్షకుడ వని నిన్ను నా భవములను బాపుమని దాన మడిగితిని. నీ వంటి దైవము లేదని నేను ఒట్టు బెట్టు కొంటి నయ్యా, భక్తియోగమున నిమగ్నుడనై యున్న నావంటి వారికి నీవుగాక గతియే మున్నదని నీకుతోచదా, ఓ రమా రమణా ఓర్వజాలమురా” అని అయ్యవారు శ్రీహరిని ప్రార్థించుచున్నారు.

ఇదియు దివ్యనామ సంకీర్తనముల యందలి దగు ఒక రచన.

కేదారం - ఆది

ప. ఓ రమా రమణ రామ రామ నే
నోర్వజాల రఘు రామ! ॥ఓ॥

చ. సార సాక్ష మనసార నమ్మితిని
చేర రాని యుప చార మాయెగా! ॥ఓ॥

2. అంగలార్పు గని పొంగుగాని శ్రీ
రంగని మది కరగంగ లేదుగా! ॥ఓ॥

3. చుట్టి చుట్టి నాగుట్టు నంగడిని
బెట్టి జేసి చేయి బట్ట కుంటివి! ॥ఓ॥

4. మేటియౌ పలుకు బోటి పతికి నే
నాటి క్రోధమో తోడి వారిలో! ॥ఓ॥

5. ధీరు డనుచు నిను గోరుకొన్న నీ
వార లీవెసన వార్ధి నుండిరా! ॥ఓ॥

6\. నిన్ను నమ్మినే తన్నుదైతె యా
పన్న వరుల కే మున్నదీ తరిని । ॥ఓ॥

ANNAMACHARYA KALA MANDIRAM
TIRUPATI.
No.........
★ LIBRARY ★

7\. మానరక్షక పురాణ పజ్జవని
దాసుడంచు నిను దాన మడిగితిని । ॥ఓ॥

8\. గాన నీకు సరిగానలేల ఇక
గానరారు పెద్దాన బెట్టుదును । ॥ఓ॥

9\. యోగసిద్ధులకు నేగతోయనుచు
వేగతోచదా త్యాగరాజనుత । ॥ఓ॥

ప. సా - ని పా - మ గ రి । సా రి గ । స ని ని ధ ॥
ఓ - ర మా - - ర మ । ణా రా మ । రా మ వే - ॥

ధ సా ని స పా మ । గ రి రి స । పా - మ గ మ ప ని ॥
నో - ర్వ జా - ల । ర ఘు రా - । మా - - - - - - ॥

సా - ని పా - మ గ రి । రి స పా । - - - - ॥
ఓ - ర మా - - ర మ । ణ - - । - - - - ॥

చ. ప మ గ మ ప ని స ని । సా రి గ । గ రి సా ॥
సా ర సా క్ష మ న సా ర । న మ్మి తి । నీ - - ॥

స ని ప మ గ రి స ని । సా - రి గా । సా - మ గ మ ప ని ॥
చే ర రా వి యు వ చా ర । మా - - యే । గా - - - - - - ॥

సా - ని పా - మ గ రి । రి స పా । - - - - ॥
ఓ - ర మా - - ర మ । ణ - - । - - - - ॥

చ. ౪ ప మ గ మ ప ని స ని | సా రి గ | గ రి సా ||
యో గ సి ద్ధు ం ఋ వే గ | తో యను | చు - - ||

స ని ప మ గ రి ప స్థి | పా - రి గ ప | సా - మ గ మ ప ని ||
వే గ తో చ దా - త్యా గ | రా - - జ ను | త - - - - - - ||

సా - ని పా - మ గ రి | రి ప సా | - - - - ||
ఓ - ర మా - - ర ము | ణ - - | - - - - ||

అవతారిక :

"అవనిజాధిపుడవగు ఓ రఘునాయకా! నీ పాదరాజీవములను విడజాల నని భవసాగరమును దాటించుటకు నీ పాదధ్యానము తప్ప వేరొకమార్గములే దని మానవుల యఘములను బాపుటకు నీ స్మరణమే దిక్కనియు" అయ్యవారు యీకీర్తనమునందు శ్రీరామచంద్రుని కీర్తించుచున్నారు.

రాగ లక్షణము :

హంసధ్వని ప్రాచీనము కాదు. ముద్దుస్వామి దీక్షితులవారు దీనిని సృష్టించినారని దీక్షితులవారి పౌత్రులగు సుబ్బరామ దీక్షితులవారు తమ సంగీత సంప్రదాయ ప్రదర్శినియందు పేర్కొనియున్నారు. ఇందు దీక్షితులవారివి, వారి వంశస్థుల వారివి మాత్రము కొన్ని రచనలు కనబడుచున్నవి.

ఆరోహణ : స రి గ ప ని సే

అవరోహణ : స ని ప గ రి స

ఇది యిప్పటి వాడుకప్రకారము 29 వ మేళమగు శంకరాభరణ జన్యము. చంచల ప్రకృతిగల ఈ రాగము రక్తిరాగములలో నొకటి గనుక యిటీవలి వాగ్గేయకారులు కొన్ని మనోజ్ఞమగు రచనలు యిందు చెప్పియున్నారు. ఇందుగల అయ్యవారి రచనలు అత్యంత సుందరములు.

హంసధ్వని - ఆది

ప. రఘునాయక నీ పాదయుగ రాజీవములనే విడజాల శ్రీ ॥ర॥

అ. ప. అఘజాలముల బాఱద్రోలి నన్నాదరించ నీవేగతిగాదా శ్రీ ॥ర॥

చ. భవసాగరము దాటలేక నే బహుగాసిబడి నీ మఱుగు జేరితిని
అవనిజాధిప శ్రితరక్షక ఆనందకర శ్రీత్యాగరాజనుత ! ॥ర॥

౧. - - - గ ప గా రి | పా - ప ని | ధ ధ ప ప ని ||
- - - ర ఘు నా య | కా - నీ - | - పా - ద - ||

౨. స గ రి రీ - గ ప గా రి | స రి గ ప గ రి ప ని | ధ ని స రి స ||
యు - - గ - ర ఘు నా య | కా - - - - - నీ - | - పా - - ద ||

స గ రి రీ - గా పా ప | గ పా నీ - స | స ని పా ప ||
యు - - గ - రా జీ వ | ము ల నే - వి | డ - జా ల ||

౩. గ ప గ రి స రి గ ప గా రి | స రి గ ప గ రి ప ని | ధ ని స రి స ||
రా - శ్రీ - - - ర ఘు నా య | కా - - - - - నీ - | - పా - - ద ||

స గ రి రీ - గా పా ప | ని సా రీ - స రి | స ని పా స ని ||
యు - - గ - రా జీ వ | ము ల నే - వి - | డ - జా ల - ||

4. పా గ రి స రి గ ప గా రి | స రి గ ప గ రి స ని | ధ ని స రి స ||
రా - శ్రీ - - ర ఘు నా య | కా - - - - - - నీ - | - పా - - ద ||

ప గ రి రీ - గా పా ప | ని సా రీ - గ రి | స ని రి స ని ప స ని ||
యు - - గ - రా జీ వ | ము ల నే - వి - | డ - జా - - - ల - ||

5. ప ప గ రి స రి గ ప గా రి | స రి గ ప గ రి ప ని | ధ ని ప రి ప ||
రా - శ్రీ - - - ర ఘు నా య | కా - - - - - నీ - | - పా - - ద ||

స గ రి రి - గ ప గ ప ని ప ని స రి స | రి గా రి - గ రి |
యు - - గ - రా - - - జీ - - - వ - | ము ల నే - వి - |

స ని ప గ రి స ని ||
డ - జా - - ల - ||

ప ప గ రి స రి గ ప గా రి | పా - - | - - - - ||
రా - శ్రీ - - - రఘునాయ | కా - - | - - - - ||

అ. ప. - - - ప ని సా ప | ని సా రీ - స రి | గ స రి గ రి ||
- - - అఘజా ల | ము - ల - పా - | ర ద్రో - - లి ||

పా - గ రి గా గ రి రి స | పా - గ రి స | స ని పా ప ||
న - న్నా - ద రిం - - వ | నీ - వే - గ | తి - గా ద ||

గ ప గ రి స రి గ ప గా రి | పా - - | - - - - ||
శ్రీ - - - - - రఘు నాయ | కా - - | - - - - ||

2. - - - ప ని ప ని సా స | ని స రి స రీ ని స | రీ స రి గ ప గ రి ||
- - - అ - ఘ - జా ల | ము - ల - - పా - | ర ద్రో - - - లి - ||

సా గ రి స ని ప గ రీ సా స ని | ప ని స రి గ ప గ రి |
న - - - - న్నా - ద రిం వ - | నీ - వే - - - గ - |

స ని రి స ని ప గ రి ||
తి - గా - - - ద - ||

ప ప గ రి స రి గ ప గా రి | సా - - | - - - - ||
శ్రీ - - - - - రఘు నాయ | కా - - | - - - - ||

చ. - - - ప ప పా ప | పా గ పా - ప స | నీ పా ప ||
- - - భ వ సా గ | ర - ము - దా - | ట లే క ||

గ రి గ రి స రి గ ప గా రి | ప రి పా - ప రి | గా రి గ పా ప గ ||
నే - - - - - భవ్యగా పి | ప ధి నీ - ను రు | గు ణే - - ర్చ - ||

2. పా - పా - ప ని ప ని ప స ని | పా - గా - ప ని | ప ప గ గ రి ||
శి - ని - భ వ సా - - గ - | ర - ము - దా - | టే - - క ||

స రి గ ప గ రి స ని ధ ని ప రి రి | రి గా రి - ప గ | ని ప స ని పా గ రి ||
నే - - - - - బ - హు గా - - సి | ప డి ని - మ రు | గు - జే - - రి - ||

1. స రి గ పా - ప ని స సా స | ని సా రి - స రి | గ స రి గ రి ||
శి - - ని - ఊ వ ని జా ధి | పా - - - శ్రీ - | శ ర - - ణు ||

సా - గ రి గా గ రి రి స | పా - గ రి స | స ని పా ప ||
శా - నం - ద క - - ర | శ్రీ - - - త్యా | గ - రా జ ||

2. గ ప గ రి ప రి ప ని ప ని సా స | ని స రి స రి ని స | రి స రి గ ప గ రి ||
ను - త - - - అ వ ని - జా ధి | పా - - - - శ్రీ - | శ ర - - - ణు - ||

సా - గ రి గా గ రి రి స | పా - గ రి స | స ని పా ప ||
శా - నం - ద క - - ర | శ్రీ - - - త్యా | గ - రా జ ||

గ ప గ రి స రి ప ని ప ని సా స | ని స రి స రి ని స | రి స రి గ ప గ రి ||
ను - త - - - అ వ ని - జా ధి | పా - - - - శ్రీ - | శ ర - - - ణు - ||

సా గ రి స ని ప గ రి సా స ని | ప ని స రి గ ప గ రి |
శా - - - - నం - ద క ర - | శ్రీ - - - - - త్యా - |

స ని రి స ని ప గ రి ||
- - గ - రా - జ - ||

గ ప గ రి స రి గ ప గా రి | పా - - | - - - - ||
ను - త - - - ర ఘు నా యు | క - - | - - - - ||

**అవతారిక :**

ఈ కీర్తనమునందు సంక్షిప్తరామాయణమును అయ్యవారు చెప్పుకొనుచున్నారు. రఘుకులమునందవతరించి శ్రీరామచంద్రుడు విశ్వామిత్రుని యాగరక్షణాదులను ముగించుకొని జనకరాజపుత్రియగు సీతమ్మను పెండ్లాడెను. పదునాలుగు సంవత్సరములు అరణ్యవాసము చేసి మునులను రక్షించి వారి కోర్కెలను తీర్చెదనని సెలవిచ్చి రావణాది దుష్టరాక్షసులను సంహరించి అయోధ్యకు చనుదెంచి రత్నమయ మగు సింహాసనము నధిష్టించి భూమి సురులచేత, మంత్ర జలముల చేత అభిషేకమును చేయించుకొని పట్టభద్రుడై భక్తులను ప్రజలను పాలించుచు సుఖముగా సాకేత నగరమున నున్నాడు, అతడు త్యాగరాజ నుతుడ''ని అయ్యవారు చెప్పుకొన్నారు.

హంసధ్వని - ఆది

ప. శ్రీరఘుకులమందు బుట్టి నీవు సీతను చేకొనిన రామచంద్ర ! ॥శ్రీ॥

అ. ప. ఆ రామమందు మునుల కోరిక లీడేర జేయబూను కొన్న రామ ! ॥శ్రీ॥

చ. వరరత్న పీఠ మందు మజ్జనము పుడమిసుతులచేత గై కొన్న రామ
పరమభక్తులను పాలనము చేయు సాకేతవాస త్యాగరాజనుత ! ॥శ్రీ॥

ప. - - - ప స స ని ప ప । గ రి సా - ప ధ । ప ధ ప రి స ॥
- - - శ్రీ - ర - - - । కు - ల - మం - । దు పు - - ట్టి ॥

ప రి రి - గ ప ప స స ని । సా - ని రి । స ని పా స ని ॥
- నీ వు - సీ - తా - ను - । చే - కొ ని । న - రా మ - ॥

2. ప ప గ రి గ ప ప ని స రి గ రి స ని ప ప । గ రి సా - స ధ ।
చం - ద్ర - - - శ్రీ - - - ర - - - ఘు - । కు - ల - మం - ।

ప ధ ప రి స ॥
దు పు - - ట్టి ॥

ప రి రి - గ ప ప స స ని । ప ని స రి గ ప గ రి । స ని పా స ని ॥
- నీ వు - సీ - తా - ను - । చే - - - - - కొ ని । న - రా మ - ॥

ప ప గ రి గ ప ప గ రి స ని ప ప । గ రి సా - స ధ । పా ధ ప రి స ॥
చం - ద్ర - - - శ్రీ - - ర - - ఘు । కు - ల - మం - । దు పు - ట్టి ॥

ప రి రి - - - - । సా - - । - - - - ॥
నీ - వు - - - - । - - - । - - - - ॥

అ. ప. - - - పా ని ప ప స స ని । స రి రి - గ గ । రి స రి గ రి ॥
- - - ఆ - - రా - - మ । మ ు - దు - ము ను । ల కో - - రి ॥

2. సా - స ని పా ని స రి స । స రి గ రి - గ గ । రి స రి గ ప గ రి ॥
క - ఆ - - రా - - మ । మం - - దు - ము ను । ల కో - - - రి - ॥

సా - ప గ రి సా స ని । పా - రి - ని రి । స ని పా స ని ॥
క - యా - - ధే ర - । తే - య - వి - । లు - కొ న్న - ॥

ప ప గ రి గ ప ప గ రి పా స ని | ప ని స రి గ ప గ రి |
రా - ము - - - ఈ - - డే ర - | చే - య - - - - వి |

స ని రి స ని ప స ని ||
లు - గొ - - - న్న - ||

ప ప గ రి గ ప ప గ రి స ని ప ప | గ రి సా - స ని | పా ని ప రి స ||
రా - మ - - - శ్రీ - - ర - - ఘు | కు - ల - మం - | దు పు - - ట్టి ||

స రి రీ - - - - | సా - - | - - - - ||
నీ - వు - - - - | - - - | - - - - ||

చ. - - - గ ప పా ప | పా - పా - ప స | ని స ని పా - పా ||
- - - న వ ర త్న | పీ - ఠ - మం - | దు - - మ - ర్జ ||

గ రి రి - రి గా ప గ గ రి | స రి పా - స ని ప ని స రి స ||
న - ము - పు డ మి జ ను ల | చే - త - గై - - కొ - - న్న ||

1. రి - రి - ప ప ని ప పా స ని | స రి రీ - గ గ | రి స రి గ రి ||
రా - మ - వ ర మ - భ క్తు - | ల - ను - పా - | ల న - - మ్ము ||

స రి సా - ప గ రి పా స ని | పా - రీ - ని రి | స ని పా స ని ||
చే - యు - పా - - కే త - | వా - సా - త్యా - | గ - రా జ - ||

2. స రి సా - స ని పా ని స రి స | స రి గ రీ - గ గ | రి స రి గ ప గ రి ||
ఘ - ళ - వ ర మ భ - - క్తు | ల - - ను - పా - | ల న - - - - మ్ము ||

ప రి సా - ప గ రి సా ని ని | ప ని ప రి గ ప గ రి | ప ని రి స ని ప ప ని ||
చే - యు - సా - - - కే - త - | నా - యో - - - ధ్యా - | న - గ - - - ర - ||

ప ప గ రి గ ప ప గ రి స ని ప ప | గ రి సా - స ని | పా ధ స రి సా ||
ను - త - - - (రి) - - ర - - ఘు | కు - ల - ము - | దు పు - - ట్టి ||

స రి రి - - - - - | సా - - - | - - - - ||
వీ - వు - - - - | - - - | - - - - ||

## అవతారిక :

ఈ కీర్తనమునందు అభీష్ట వరదాయకుడును, సర్వ దేవతలకును పూజనీయుడును వేద వేదాంత వేద్యుడును సిద్ధి బుద్ధి ప్రదాతయు నగు విఘ్నరాజును కొనియాడుచూ "నిన్ను నమ్మి కొలిచెడి వారి పనులను నిర్విఘ్నముగా కొనసాగునట్లు అనుగ్రహించెడి దయామయుడవు. నీ చరణ కమలములను భక్తితో సేవించుచున్నాము." అని అయ్యవారు, శ్రీమహాగణపతిని ప్రార్థించు చున్నారు.

ఈ కీర్తనము యిటీవల బయల్పడిన రచనల యందలిది. అయ్యవారి రచనలను సంపాదించి ముద్రించిన గ్రంథములలో యిది కానవచ్చుట లేదు. చరణమునందుగల నాలుగు పంక్తుల యందును మొదటి రెండు పంక్తులకు ఒక ప్రాస. రెండవఖండమునందుగల రెండు పంక్తులకును వేరొక ప్రాస యుంచబడు చున్నవి. రెండేసి పంక్తులు ఒక్కొక్క చరణముగా భావించి పాడ వలసి యున్నదో యేమో ! కాని యిప్పుడు దీనిని పాడెడివారు పల్లవి, అను పల్లవి, నాలుగు పంక్తులుగల ఒక చరణముగానే పాడుచున్నారు. అట్లే యిందు పొంతనకుదురుట జరిగినది. అను పల్లవి యందు ప్రాస కలియుట లేదు. కొంతవరకు ప్రచారమునకు వచ్చియున్నదగుటచే దీనిని సరిచేయుటకు వలనుపడ లేదు.

హంసధ్వని - ఆది

ప. అభీష్టవరద శ్రీ మహా గణపతే
ఆగమ వేదాద్యంత రహిత పతే ! ॥అ॥

అ. ప. కవీంద్ర భవి వినుత కనక మయ దివ్య
చరణ కమలములు నమ్మితిని ! ॥అ॥

చ. ముక్తిమార్గమునకు మొదటిదైవము నీ
భక్తి సుముఖత భక్తులగు వారికి
సిద్ధి బుద్ధి వరఫలము లొసగిన
సద్గురు శ్రీత్యాగరాజు పొగడిన ! ॥అ॥

ప. సా స ని ద ప ప గ గా రి రి | గ ప గా రి | స రి సా ||
అ భీ - - ష్ట వ - ర ద శ్రీ | మ - హా గ | ణ ప తే ||

గా గ ప గ రి గ ప ని | పా - ṙ స ని పా | ప గ పా ని ప ṙ ||
అ - - గ మ వే - దా | ద్యం - - త - ర | హి - త ప - తే ||

౨. గ ṙ స ṙ స ని పా స ని పా గ ప గ రి | గ ప గా రి | స రి సా ||
అ - భీ - - - ష్ట వ - ర ద - శ్రీ - | మ - హా గ | ణ ప తే ||

రి స ని ధ ని స ṙ గ ప గ ప ని ని పా | ని స ṙ గ గ ṙ స ṙ |
అ - - - గ - మ వే - - - దా - - | ద్యం - - - త - ర - |

స ని ప గ ప ని స ṙ ||
హి - త - ప - తే - ||

౩. స ṙ గ ṙ స ని ప గ ప ని స ṙ గ ṙ స ని | ప స ని పా - గ ప | గ రి సా ||
అ - - భీ - - ష్ట - వ - ర - ద - శ్రీ - | మ - - హా - గ - | ణ ప తే ||

రి స ని ధ ని స ṙ గ రి గ ప ని స ṙ | స ṙ గ ప గ ṙ స ṙ |
అ - - - గ - మ వే - - - దా - - | ద్యం - - త - ర - |

స ని ప గ ప ని స ṙ ||
హి - త - ప - తే - ||

స ని ప గ ప ని | సా - - | - - - - ||
అ భీ ష్ట వ ర ద | శ్రీ - - | - - - - ||

అ. ప. పా స ని ప ప ప ని సా ṙ ṙ | స ṙ గ ṙ గ ṙ సా | ṙ సా స ||
క పీం - - ద్ర ర - థి ము ఖ | క - న - క - మ | య ది వ్య ||

2\. సా స ని ప ప ప ని స రి గ రి | గ ప గ రి రి గ రి స | గ రి సా స ||
క పీం - - ద్ర ర - వి - ను త | క - వ - క - మ - | య - ది వ్య ||

1\. - ని రి స నీ ప గ ప ని స రి | స ని పా గ రి | ప రి గ ప ని స రి ||
- చ ర ణ క మ ల ము - లు - | న - - మ్మి తి | ని - - - - - ||

2\. - ని రి స నీ ప గ ప ని స రి | గ రి స ని రి స ని ప | స ని ప గ ప ని స రి ||
- చ ర ణ క మ ల ము - లు - | న - - - మ్మి - తి - | ని - - - - - - - ||

స నీ ప గ ప నీ | సా - - | - - - - ||
అ భీ ష్ట వ ర ద | శ్రీ - - | - - - - ||

చ. - ప ప పా గ రి గా స ని | ప ప ని స ని ప | గ ప గా రి స ||
- ము క్తి మా ర్గ - ము న - | కు మొ - ద - టి | దై - వ ము ని ||

- గ గ గ రి గ రి సా స ని ధా | ని స రి స | రి గ ప ||
- శ క్తి సు - ము - ఖ త - - | భ క్తు ల గు | వా రి కి ||

సా స ని ప ప గ గా ప ని సా రి | స రి గ ప గ రి సా | రి స స ప ||
సి ద్ధి - - బు - - ద్ధి - వ ర | ఫ - ల - ము - అ | నొ స గి న ||

- ని రి స ని ప గ ప ని స రి | స ని పా గ రి | ప రి గ ప ని స రి ||
- స - ద్గు రు శ్రీ - త్యా - గ - | రా - - జ పా | గ - డి - న - - ||

స నీ ప గ ప నీ | సా - - | - - - - ||
అ భీ ష్ట వ ర ద | శ్రీ - - | - - - - ||

**అవతారిక :**

ఈ కీర్తనమునందు "నీ భక్తులను కాపాడి వారి బాధలను నీవిగా భావించి రక్షించెద ననియు, ఇలలోని భక్తులను భవ బాధముల నుండి కాపాడెద ననియు పలికితివే ? చిన్నవాడే నా కభయమిచ్చి నీ వానినిగా చేసికొంటివి. నా డాడిన మాట నేడు తప్పకు సుమా ! శ్రీరామ చంద్రా !" అని దీనార్తి భంజనుడగు రామభద్రుని అయ్యవారు ప్రార్థించుచున్నారు.

**రాగలక్షణము :**

జనరంజని ప్రాచీనము కాదు. ఇందు ఆధునికుల రచనలు కలవు గాని త్యాగరాజస్వామి వారికి పూర్వులగు ప్రాచీన వాగ్గేయకారుల రచనలు దొరకుట లేదు. ఇది ఇప్పటి వాడుక ప్రకారము 29వ మేళమగు శంకరాభరణ జన్యము.

ఆరోహణ : స రి గ మ ప ద ప ని స

అవరోహణ : స ద ప మ రి స

ఇది రక్తిరాగము, ఇదియును అయ్యవారిచే సృష్టింప బడిన మనోజ్ఞములగు రాగములలో నొకటియని కొనవచ్చును.

**జనరంజని - త్రిపుట**

ప. నా డాడిన మాట నేడు తప్పవలదు
నా తండ్రి శ్రీరామ ! ॥నా॥

అ. ప. ఏనాడి నాడుగ ఏడకాయని వాని
పోడిమిగ కాపాడుదునని చిన్న ! ॥నా॥

చ. తలకు వచ్చిన బాధ తలపోగకు నేను
వలచి నమ్మిన వాని వలలోన తగులుదు
ఇల భక్తి సాగరము ఈద జేతునని
తలపోసి పల్కితివే త్యాగరాజార్చిత ! ॥నా॥

ప. - గ మ | పా ద ప ప ని సా || స ద ప మ రి | గ మ ప మ రి స ని ||
- నా - | దా - - డి - న || మా - - - ట | నే - - - - డు ని ||

2. స రి గ మ | పా ద ప ప ని సా || స రి స ద ప మ | రి గ మ ప మ రి స ని ||
- - నా - | దా - - డి - న || మా - - - ట - | నే - - - - - డు - ||

3. స రి గ మ | పా ద ప ప ని సా || రి గ మ రి సా | స ద ప మ రి స ని ||
- - నా - | దా - - డి - న || మా - - - ట | నే - - - - డు - ||

స రి గ మ పా | ప మ రి సా ధ ధ || ని స రి రి | గ మ ప మ రి స ని ||
- - త - వ్వ | వ - ల దు నా - || తం - - త్రి | - - శ్రీ - - రా - ||

4. స రి గ మ ప మ | రి స రి గ మ ప ద ప || ని స రి గ మ రి |
మ - నా - - - | దా - - - డి - న - || మా - - - ట - |

స ద ప మ రి స ని ||
నే - - - - డు - ||

స రి గ మ ప ద | ప మ రి సా ధ ధ || ని స రి రి | గ మ ప మ రి స ని ||
- - త - వ్వ - | వ - ల దు నా - || తం - - త్రి | శ్రీ - - - - రా - ||

5. స రి గ మ | పా ద ప ప ని సా || సా - | ద ప ని || సా - | - - - ||
మ - నా - | దా - - డి - న || మా - | - - - || ని - | - - - ||

అ ప. - ద ప | ని సా || ద పా | ని సా ||
- ఏ - | దా ది || వా - | దు గ ||

- రి గ మా | రి సా || స ని సా రి స ని స | ద ప మా ||
- ఏ - ద | యా య || వి - - - - - - | వా - ని ||

౨. - ద ప | ని సా || స ద ప మ రి | గ మ ప ద ప ని సా ||
- ఏ - | డా ది || వా - - - - - | డు - - - గ - - ||

స రి గ మా | రి సా || స ని సా రి స ని స | ద ప మా ||
- - ఎ - ద | శా య || ని - - - - - - - | వా - ని ||

- ప ని స రి | స ద ప మ || ప ని స ద ప మ | ప ద ప మ రి గ మా ||
- పో - - - | డి - మి - || గ - - - - - - | కా - - - పా - - ||

పా - నీ - | స ద ప మ || ప ద ప మ రి | గ మ ప మ రి గ మ రి ||
డు - డు - | న - ని - || చి - - - - - | న్న - - - - - - - - ||

స రి గ మ | పా ద ప ప ని సా || సా - | ద ప నీ || సా - | - - - - ||
- - నా - | డా - - డి - న || మా - | - - - || ట - | - - - - ||

చ. - ప ప | పా - ప మ || ద ప మ రి రి | గ మ పా పా ||
- త ల | కు - వ - || చ్చి - - - న | శా - - ధ ||

- ప ని | స ద ప మ || ప ని స ద ప మ | ప ద ప మ రి స రి ||
- త ల | పా - గ కు || సే - - - - - - | తు - - - - - - ||

౨. గ మ ప ప | ప మ రి రి || గ మ ప ద ప ద | ప మ రి సా ||
- - వ ల | చి - - - న || మ్మి - - - న - | వా - - - ని ||

- - ధ ప | ని సా || స రి గ మ ప ద | ప మ రి సా ||
- - వ ల | లో న || త - గు - లు - | దు - - - ||

- ద ప | ని సా || ద పా | స ని సా || - రి గ మా | రి సా ||
- కు ల | శ క్తి || సా - | గ ర ము || - ఈ - - | ద తే ||

స ని సా ం రి స ని సి | ద ప మా || - ప ని సా | సి ద ప మ ||
తు - - - - - - - | న - ని || - త - ల | లో - పి - ||

ప ని పి ద ప మ | ప ద ప మ రి గ మా ||
ప - - - - - | ల్క - తి - వే - - ||

పా - నీ - | సి ద ప మ || ప ద ప మ రి | గ మ ప మ రి గ మ రి ||
త్యా - గ - | రా - జా - || ర్చి - - - - | త - - - - - - - ||

స రి గ మ | పా ద ప ప ని సా || సా - | ద ప నీ || సా - | - - - - ||
- - నా - | డా - - డి - న || మా - | - - - || ట - | - - - - ||

శ్రీః

**అవతారిక :**

ఈ కీర్తనమునందు "తనువే వశమగు తనివా, కనరాని విషయములు వేటిని కనినా, రామభద్రా! నీపదములను విడజాలదురా నామనసు. సంసారమునందు తగిలి అంతు దరిలేని ఆశలకు లోనై త్రిప్పటలను మానక తిరుగుచున్నాను. అది సత్యము. నిన్నే యంతటను, అన్నిటియందును దర్శించుచు కాలము గడుపుచున్నాను". అని అయ్యవారు శ్రీరామచంద్రునికి విన్నవించుకొనుచున్నారు.

జనరంజని – ఆది

ప. విడజాలదురా నా మనసు వినరా ! ॥వి॥

అ. ప. అడియాసలచే దగిలినే నార్తిపడి నీ పదంబులను ! ॥వి॥

చ. తనువే వసమగు తనివా కనరానిది కనుగొనినా
నినుగా భావించి సంతసిల్లిన శ్రీ త్యాగరాజనుత ! ॥వి॥

1. ద ప ప నీ - ని స ద | ద ప ప మ రి | - గ మ ప ||
విడజా - - లదు - | రా - నా - - | - మ న సు ||

2. ద ప ప నీ - ని స ద | ద ప ద ప మ రి | - గ మ ప ||
విడజా - - లదు - | రా - నా - - - | - మ న సు ||

3. ద ప ప సా ని సా రి గ మ | రి స ద ప మ | రి గ మ ప ||
విడజా - - - ల - దు | రా నా - - - | - మ న సు ||

ప ద ప మ రి - - స రి గ మ | ప మ రి సా - రి | ని ద ప మ రి గ మ ||
వి - న - రా - - - - - - - | - - - - - - | - - - - - - - - ||

ద ప ప ని - సా ని ద | ద ప నీ | సా - - ||
విడజా - - లదు - | రా - - | - - - ||

అ. ప. స స రి గా - - గ మ రి | సా - ద | ప మ ప ని ||
అ డి - యా - - స - ల | చే - త | గి లి నే - ||

2. స స రి గా స రి గ గ మ రి | సా - ద | ప మ ప ని ||
అ డి - యా - - - స - ల | చే - త | గి లి నే - ||

3. స స రి గా స రి గ గ మ రి | సా - స ద | ప మ రి గ మ ప ని ||
అ డి - యా - - - స - ల | చే - త - | గి - లి నే - - - ||

4. స స రి గా స రి గ గ మ రి | స రి గ మ రి స ద | ప మ రి గ మ ప ని ||
అ డి యా - - - - స - ల | చే - - - - త - | గి - లి నే - - - ||

స పా ని స ద పా | - మ ద ప మ రి | - గ మ ప ||
కా - ర్తి ప డి తి | - వ - దం - - | - బు ల ను ||

ద ప ప నీ - సా స ద | ద ప నీ | పా - - ||
వి ద ళా - - ల ము - | రా - - | - - - ||

చ. ప ప పా - - గా మ రి | గ గ మ ప ద | పా - - ||
త ను వే - - ప ము - | అ కు - చ ని | నా - - ||

2. ప ప పా స రి గ మ ప మ రి | గ గ మ ప ద | పా - - ||
త ను వే - - - - ప - ము | అ కు - చ ని | నా - - ||

3. ప ప సా ని ద ప మ రి రి | గ మ ప ద | పా - - ||
త ను వే - - - - ప ము | అ కు చ ని | నా - - ||

స స గ రి గ గా గ మ ప | ద ప ప ని సి | ద ప మ రి గ మ ||
క న - రా - - ని - ది | క ను గొ - ని | న - యీ - - - ||
(నే)

1. స రి గా - - గ మ రి | సా - సి | ద ప ని సి ||
ని ను గా - - ధా - - | విం - చి | సం - - త ||

సి పా ని సి ద పా | - మ ద ప మ రి | - గ మ ప ||
సి - ల్లి తి ని త్యా | - గ - రా - - | - జ ను త ||

2. సా స రి గా స రి గా గ మ రి | సా - సి | ద ప ని స ||
ని ను - గా - - - ధా - - | విం - చి | సం - - త ||

సి పా ని సి ద పా | - మ ద ప మ రి | - గ మ ప ||
సి - ల్లి తి ని త్యా | - గ - రా - - | - జ ను త ||

3. సా సి రి గా స రి గా గ మ రి | సా - స ద | ప మ రి గ మ ప ధ ||
ని - ను గా - - - ధా - - | విం - చి - | - - సం త - - - ||

స పా ని స ద పా | - మ ద ప మ రి | - గ మ ప ||
సి - ల్లి తి వి త్యా | - గ - రా - - | - జ ను త ||

4. సా ప రి గా ప రి గా గ మ రి | ప రి గ మ రి స ద | ప మ రి గ మ ప ని ||
వి - ను గా - - - రా - - | విం - - - - చి - | - - పం - - - - ||

స పా ని స ద పా | - మ ద ప మ రి | - గ మ ప ||
సి - ల్లి తి వి త్యా | - గ - రా - - | - జ ను త ||

ద ప ప నీ - సా ప ద | ద ప నీ | సా - - ||
వి డ జా - - ల దు - | రా - - | - - - ||

అవతారిక :

ఈ కీర్తనమునందు రామనామస్మరణమును, అందలి మహిమను, ఆనందమును కొనియాడుచూ "నరుడై పుట్టినందుకు నీ నామస్మరణము చేయుట తప్ప వేరేమికలదు. నిష్కాములైన పరమయోగులు సహితము రామనామ స్మరణముచే నీ రూపమును దర్శించి ప్రేమతో నిన్నారాధించు చున్నారు. చంచలములగు భవములను మనసు నంటక చేయునది నీ నామస్మరణమే కదా" అని అయ్యవారు తారకనాముడగు శ్రీరామచంద్రుని కొనియాడు చున్నారు.

జనరంజని - ఆది

వ. స్మరణే సుఖం శ్రీరామ నామ,
నరుడై పుట్టినందుకు రామ ! ॥స్మ॥

అ. ప. వర రాజయోగ నిష్ఠులా
వారి కానంద మందే టట్టు ! ॥స్మ॥

చ. రామనామ శ్రవణము వల్ల
నామ రూపమె హృదయము నిండి
ప్రేమ పుట్ట సేయగ లేదా ని
ష్కామ త్యాగరాజు సేయు నామ ! ॥స్మ॥

వ. - - - సరిగా మ | రీ సా | సా ప ని ||
- - - స్మర ణే సు | ఖం శ్రీ | రా ము - ||

2. స గ రి రి సా స రి గ మ ప మ | రీ సా | - సా స ని ||
వా - - ము - స్మ ర ణే - - సు | ఖం శ్రీ | - రాము - ||

3. స గ రి రి సా స రి గ మ ప ద ప మ | రీ సా | - సా స ని ||
వా - - ము - స్మ ర ణే - - - - సు - | ఖం శ్రీ | - రా ము - ||

4. స గ రి రి సా ప ద ప ని సా ద | ప ద ప మ రీ గ మ | రి సా ప ని ||
వా - - ము - స్మ ర ణే - - సు | ఖం - - - - - శ్రీ - | - రా ము - ||

5. స గ రి రి సా ప ని స రి గ మ రీ | స ద ప మ రి గ మ | రి సా స ని ||
వా - - ము - స్మ ర ణే - - - సు | ఖం - - - - - శ్రీ - | - రా ము - ||

6. స గ రి రి సా ప ద ప మ రీ స | ధ పా ని | స రి గ మ రి ||
వా - - ము - స్మ - ర - ణే సు | ఖం - శ్రీ | - రా - - ము ||

స గ రి రి సా స రి గ మ రి స | ధ పా ని | స రి గ మ ||
వా - - ము - న రు డై - - పు | ట్టి - నం | దు కు వా - ||

ప మ రి స స రి గ మ ప మ | రీ - - | సా - - ||
- - ము - స్మ ర ణే - - సు | ఖం - - | - - - ||

అ. ప. - - - ప ని సా ద | పా - ని | స రీ గ మ ||
- - - వ ర రా - | యో - గ | - - వి ఘ్న - ||

2. రి సా మ ప ద ప ని స రి స | ద పా ని | స రీ గ మ ||
- శా స్త - ర - రా - - - | యో - గ | - వి ఘ్న - ||

రి పా మ ప ద ప ని స రీ స | స ద ప మ రి గ మ | ప ని ని రీ - గ మ ||
- శా వ - ర - రా - - జ | యో - - - - గ - | - - - ని - ష్ఠు - ||

1. ప మ రి స ద ప రి పా ద | ద పా గ మ | ప ద పా మ ||
- - శా - వా - రి శా నం | ద - మం - | - - దే ట ||

2. రి రి స ద ప రి సా ద | ద పా గ మ | ప ద ప మ రి రి ||
ట్లు - - వా - రి శా నం | ద - మం - | - - దే - - ట ||

3. సా - ద ప రి స రి గ మ రి | స రి స ద పా గ మ | ప ద ప మ రి రి ||
ట్లు - వా - రి శా - - - నం | ద - - - - మం - | దే - - - - ట ||

సా - స రి గ మ ప మ | రి - - | సా - - ||
ట్లు - స్మ ర ణే - - ను | ఖం - - | - - - ||

చ. - - - ప ప పా ద | ప ని సా - స ద | ప ప మ రి స ||
- - - రా మ నా మ | శ్ర వ ణ - ము - | - వ - - ల్ల ||

1. రి - గ మ ప ప మ రి రి | పా - ధ | ధ ని స రి రి ||
నే - నా - మ రూ - - ప | మే - హ్యా | ద య - - ము ||

2. గ మ ప మ రి గ మ ప ద ప మ రి రి | సా - - ధ | ధ ని స రి రి ||
నిం - - - డి నా - మ - రూ - - ప | మే - హ్యా | ద య - - ము ||

3. గ మ ప మ రి గ మ ప ద ప ద ప మ రి |
నిం - - - డి నా - మ - రూ - - - ప |

గ మ ప మ రి స ప ధ | ధా ని స రి రి ||
మే - - - - - హ్యా - | ద య - - ము ||

1. ప రి రి - ప ని సా ద | పా - పా - ని | స రీ గ మ ||
నిం - డి - ప్రే మ పుట్ట | సే - య - గ | - లే దా - ||

2. రి̇ సా మ ప ద ప ని స రీ స | ద పా ని | స రీ గ మ ||
- - ప్రే - మ - పు - - ట్ట | సే య గ | - లే దా - ||

ప మ రి̇ స మ ప ద ప ని స రీ స | స ద ప మ రి గ మ | ప ని స రీ - గ మ ||
- - - - ప్రే - మ - పు - - ట్ట | సే - య - - గ - | - - లే - - దా - ||

ప మ రి̇ స ద ప రి̇ సా ద | ద పా గ మ | ప ద పా మ ||
- - వి - ష్కా - మ శ్యా గ | రా - జు - | - - సే యు ||

రి̇ రి̇ స ద ప రి̇ సా ద | ద పా గ మ | ప ద ప మ రి రి ||
నా - మ ష్కా - మ శ్యా గ | రా - జు - | సే - - - యు - ||

సా - సా - ద ప రి̇ స రి̇ గ మ రీ | స రి̇ స ద పా గ మ |
నా - మ - ష్కా - మ శ్యా - - - గ | రా - - - - జు - |

ప ద ప మ రి రి ||
- - సే - - యు ||

సా - సా - స రి గ మ ప మ | రి - - | పా - - ||
నా - మ - స్మ ర ణే - - సు | ఖం - - | - - - ||

ANNAMACHARYA KALA MANDIRAM
TIRUPATI.
No. 22..08..21.
2197
LIBRARY

అవతారిక :

ఈ కీర్తనమునందు "కలియుగమునందలి మానవులకు తల్లి తండ్రి గురువు మొదలగు వారియందు భక్తి, గౌరవము నశించినవి. ఇంకను యిది ప్రథమ పాదమే! జనము వీరుచేయు దుష్కృత్యములకు హద్దులు లేకున్నవి. సచ్చిత్త కాయివగు ఓ సాకేత నిలయా! నీ సత్తను ఎఱుగని వారైనారు జనులు." అని అయ్యవారు సచ్చిదానంద రూపుడగు శ్రీరామచంద్రునిపై భక్తిలేని నరులను జూచి వారు చేసెడి జ్ఞాన హీనములగు పనులను గూర్చి శ్రీరామచంద్రునికి విన్నవించుచున్నారు.

రాగ లక్షణము :

నాగానందిని 'ఉత్పత్తి' నామక ప్రకారము 30వ మేళకర్త. సంపూర్ణ సంపూర్ణము. ఇందు స, చ-రి, అం-గాం, శు-మ, ప, ష-ధ, కా-ని స్వరములు పలుకుచున్నవి. ఇది ప్రాచీనము కాదు. ఇందు సుప్రసిద్ధులగు యితర వాగ్గేయకారుల రచనలు కానవచ్చుట లేదు.

నాగానందిని - ఆది

ప. సత్తలేని దినములు వచ్చెనా ! ॥స॥

అ. ప. సత్త మాత్రమా సచ్చిత్త కాయి
సాకేత నిలయా దైవ ! ॥స॥

చ. కలిలోన ప్రథమ పాదములో
తలిదండ్రి గురుభక్తియు లేక
పలుమారు దుష్కృత్యం బొనర్ప
వలెనా త్యాగరాజనుత ! ॥స॥

ప. - - - స స గా మ రి గా । మ పా ద ప । ప మ మ గ గ రి రి ॥
- - - స త్త లే - - ని । ది న ము - । లు - న - - - చ్చె ॥

౨. మ గ రి పా - - స స గా మ రి గా । మ పా ద ని । స ని ద ని స ని ప ద ॥
నా - - - - - స త్త లే - - ని । ది న ము - । లు - వ - - - చ్చె - ॥

౩. ప ప మ గ గ రి స స గ రి గ మ పా । స ని ద ని స రి స ని ।
నా - - - - - - న త్త లే - - - ని । ది - న - - - ము - ।

ప ద ప మ మ గ గ రి ॥
లు - వ - - - చ్చె - ॥

ప మ గ రి స ధి స స గా మ రి గా । మా పా । - - - - ॥
నా - - - - - స త్త లే - - - । - ని । - - - - ॥

అ. ప. - - - ప ప ద ని సా స ని । సా - నీ - రి గ । మ గా గ రి ॥
- - - స త్త మా - - త్ర - । మా - న - చ్చి - । త్త శా - - ॥

౨. సా - గ మ పా ద ని సా స ని । సా - సా - రి గ । మ ప మ గా గ రి ॥
యి - న - త్త మా - - త్ర - । మా - న - చ్చి - । త్త - - శా - - ॥

౩. మ గ రి సా - స రి స ని ప ద ప మ గ మ । పా - ద ని సా స ।
యి - - - - స - త్త - మా - త్ర - - - । మా - న - - చ్చి ।

- ప మ గ మ గ రి ॥
- త్త - - శా - - ॥

సా - ద ని స రి స ని ద ని స ని । పా ద ప ప మ ప మ ।
యి - పా - - - కే - - - త - । ని ల - యా - - - ।

మ గ మ గ గ రి గ రి ॥
దై - - - - - - - ॥

ప మ గ రి స ని స స గా మ రి గా । మా పా । - - - - ॥
వ - - - - - ప త్త తే - - - । - ని । - - - - ॥

చ. - - - ప ప ద ని పా స ని । ప ద పా ప మ । ప మ మ గ మ గ గ రి ।
- - - క లి లో - - వ - । ప్ర - థ మ - । - - పా - - - ద - ।

గ మా స రి గా గ మ గా గ రి । స ని ధ ని పా స రి । గా గ మ పా ప మ ॥
ము వ త - ల్లి దం - - డ్రి - । గు - రు - - ళ - । - క్తి - యు లే ద ॥

పా - ప ప ద ని పా స ని । సా - సా - రి గ । మ గా గ రి ॥
క - ప లు మా - - రు - । దు - ష్కృ - త్యం - । - లో న - ॥

సా - ద ని స రి స ని ద ని స ని । పా ద ప ప మ ప మ ।
ర్వ - వ - తె - న - - - ణ్యా - । గ రా - జ - - - ।

మ గ మ గ గ రి గ రి ॥
ను - - - త - - - ॥

ప మ గ రి స ని స స గా మ రి గా । మా పా । - - - - ॥
దై - - - వ - ప త్త తే - - - । - ని । - - - - ॥

**అవతారిక :**

ఈ కీర్తనమునందు గంగాధరుడును దిగంబరుడును, అంతకాంతకుడును, దిగీశులగు దేవతలచే సన్నుతింప బడువాడును, మృగ శాబకము చేత ధరించినవాడును, నటరాజ శేఖరుడును మోద హృదయుడును, ఆనంద స్వరూపుడును, శివశంకరుడును నగు నగరాజాధిపతిని కొనియాడుచూ "నీ పద సరోజములను సదా మదిని భజించు చున్నాను. నన్ను దయతో మనుపవే శివా !" అని అయ్యవారు ప్రార్థించుచున్నారు.

**రాగ లక్షణము :**

గంభీరవాణి యిప్పటి వాడుక ప్రకారము ౩౦వ మేళకర్త యగు నాగానందిని జన్యము.

ఆరోహణ : స గ ప ద ని స

అవరోహణ : స ద ప మ గ రి స

ఇందు స, చ-రి, అం-గ, శు-మ, ష-ధ, కా-ని అను స్వరములు వలుకుచున్నవి. ఇది ప్రాచీనము కాదు ఇందు అయ్యవారికి పూర్వులైన వాగ్గేయకారుల రచనలు దొరుకుట లేదు. ఇదియు అయ్యవారు సృష్టించుకొనిన రాగములలో నొకటి కావచ్చును.

గంభీర వాణి - ఆది

ప. సదా మదిని దలతు గదరా
ముదాస్పద నగజాధిపా ! ॥స॥

అ. ప. సదా శివానంద స్వరూప
సదయ మోద హృదయ !
పద సరోజముల నే ! ॥స॥

చ. దిగంబరాంతక దైత్యహర
దిగీశ సన్నుత గంగాధర
మృగాంక శేఖర నటన చతుర
మనుప సమయ మిదిరా ! ॥స॥

ప. - - - స గా - స | మా - గ వ | ప మ గా గ రి పా ||
- - - స దా - మ | తిం - త ల | తు - గ ద - - ||

పా - స గా - వ మ | గ పా ద ని | స దా ప మ ||
రా - ము దా - స్వ - | దా - న - | గ జా ధి - ||

గ రి గ రి స ని స గా - వ | మా - - | గా పా ||
వ తే - - - - స దా - మ | దిం - - | - - ||

అ. ప. - - - వ దా - ని | సా - స | గ గ రి గ రి స ||
- - - స దా - శి | వా - నం | - ద - - - స్వ ||

౧. ద ని స దా - వ దా - ని | సా - గ | ప మ గ గా గ రి ||
రూ - - వ - స దా - శి | వా - నం | - ద - - స్వ - ||

సా - సా - స ని సా గ మ గ రి సా | స ద ని స స ద | ప మా గ ||
రూ - వ - స - దా మో - - - ద | హృ - ద య వ ద | న రో జ ||

ప మ గ రి స ని స గా - వ | మా - - | గా పా ||
ము - ల - ను - స దా - మ | దిం - - | - - ||

చ. - - - మ గ పా - ప | ద ద పా ప మ గా | ప మ మ గ గ రి రి స ||
- - - ది - గం - బ | రాం - - త - శ | దై - - - త్యా - హా - ||

సా - ని సా ప గా - వ | ద ని సా ని ప | ప మ గ రి స గ ||
రా - - - ది గి - శ | ప - - మ్నత | గం - గా - - ధ ||

పా - ప దా - ని | సా ని ని | ని గ గ రి గ రి ||
ర - మ్య గాం - గ | తే జ ర | వ టు న - చ - ||

ని పా ని ని సా గ మ గ రి సా | ని ని ద ని స | ని ద పా ||
ను ర వు - ను వ - న - ము | యమి - ది రా | త్యా గ రా ||

ప మ గ రి స ధి స గా - ప | మా - - | గా పా ||
జ - ను - త - స దా - మ | దిం - - | - - ||

అవతారిక :

ఈ కీర్తనమునందు "నీవు నిష్పక్షపాతివై ఎవరికిని యెట్టి సందేహమును కలుగకుండ భక్తులను రక్షించెదవని బుజువు చేసుకొంటివి. శత్రుపక్షము నుండి వచ్చి నిన్ను శరణు కొన్న వాడైనను రావణుని తమ్ముడగు విభీషణునికి అభయమిచ్చి రావణ సంహారమును జరిపి వెనుక అతనికి లంకా రాజ్యమును పట్టము గట్టితివి. ఎవ్వరే రామయ్య నీ సరి?" అని నిష్పాక్షిక మగు శ్రీరాముని తత్త్వమును త్యాగరాజస్వామి కొనియాడు చున్నారు.

గాంగేయ భూషణి యిప్పటి వాడుక ప్రకారము ముప్పది మూడవ మేళకర్త. సంపూర్ణ సంపూర్ణము. ఇందు స, ష-రి, అం-గ, శు మ, ప, శు-ధ, కాని అను స్వరములు పలుకుచున్నవి. ఇందు ప్రాచీన వాగ్గేయ కారుల రచనలు కానవచ్చుట లేదు. ఉత్తరాంగమునందు మాయామాళవగౌళ, పూర్వాంగమున నాట ఛాయలుగల యీ రాగము మధురమైన ఒక రసోత్పత్తిని కలిగించెడిదిగా నున్నది.

## గాంగేయ భూషణి - ఆది

ప. ఎవ్వరే రామయ్య నీ సరి ||ఎ||

అ. ప. రవ్వకు తావులేక సుజనులను
రాజిగ రక్షించే వా ||రె||

చ. పగవానికి సోదరుడని యెంచక
భక్తి నెఱిగి లంకాపట్టణ మొసగగా
నగధర సుర భూసుర పూజిత వర
నాగశయన త్యాగరాజ వినుత సరి ! ||ఎ||

ప. - - - ప ని̣ సా రి గ | మా - పా - గ మ | ప ద పా ప మ ||
- - - ఎ - వ్వ రే రా | మ - య్యా - నీ - | స రి ఎ వ్వ - ||

2. మ గ రి సా స ని̣ స రి గ | మా - పా - గ మ | ప ద ని స ని ద ప మ ||
రే - - ఎ వ్వ - రే - రా | మ - య్యా - నీ - | స రి ఎ - - - వ్వ - ||

3. మ గ రి సా స ని̣ స రి గ | మా - పా - ద ని | స రి̇ స ని దా ప ||
రే - - ఎ వ్వ - రే - రా | మ - య్యా - నీ - | స రి ఎ - - వ్వ ||

ప మ గ మ రి సా స ని̣ స రి గ | మా పా | - - - - ||
రే - - - - ఎ వ్వ - రే - రా | మ య్యా | - - - - ||

అ.ప. - - - ద ని సా ద ని | సా - ద ని | స ని స రి̇ స ||
- - - ర వ్వ కు ళా - | వీ - య - | క సు - జ ను ||

2. రి̇ స ని ద ని స ని ద ప ప మ | గ మ ప ద ని స ద ని | స ని స రి̇ స ||
ల ను - ర వ్వ కు - - - ళా - | వీ - - - - - య - | క సు - జ ను ||

రి̇ - రి̇ - రి̇ గ̇ మా̇ మ̇ గ̇ రి̇ రి̇ | సా - ద ని | స స ని దా ప మ ||
ల - మ - రా - - జి - - గ | ర - క్షిం - | చే - - - - - ||

3. పా - ద ని సా రి̇ రి̇ స ని ద ని | స ని ద ప ప మ ప మ |
వా - ర - వ్వ కు - - - ళా - | వీ - - - - - య క |

గ మ ప ద ని స రి̇ స ||
క - సు - జ - ను - ||

రి̇ - రి̇ - గ̇ మ̇ ప మ రి̇ స | స ని ద ని స రి̇ స ని | ద పా ప మ ||
ల - మ - రా - - - జి గ | ర - - - - - క్షిం - | - చే - - ||

గ మ ప మ రి స ని సా రి గ | మా పా | - - - - ||
వా - - - - రె - వ్వ రే రా | మ య్య | - - - - ||

చ. - - - ప ప పా ప మ | ద ప దా ప ద | ప పా ప మ ||
- - - ప గ వా ని - | కౌ - సో ద రు | డ ని యెం - ||

మ గ మ రి - స స స ని ధా ని | సా - సా - స ని | స రి గ మ ||
చ - - కౌ - శ త్రు నె - జే గి | లం - కా - వ గి | ట్ట మొ స గ ||

ప ప గ మా - ద ద ని సా ద | ని సా ద ని | స ని ని రి స ||
లే - - దా - న గ ధ ర సు | ర ఘూ సు - | ర పూ - - జి ||

రి - రి గ మా రి రి స | సా ని పా - ద ని | స స ని దా ప ||
కొ - నా - గ శ య న | శ్యా - గ - రా - | జ వి - - ను ||

ప మ గ మ రి సా స ని స రి గ | మా పా | - - - - ||
ళ - - - - ఎ వ - రే - రా | మ య్య | - - - - ||

అవతారిక :

ఈ కీర్తనమున "స్థావర జంగమములగు వృక్ష, నగ, మృగ, పక్షి జాతులయందును, సురలు, నరులు మొదలగు జ్ఞాన జీవులయందును; గగన, వాయు, జల, అగ్ని, భూ మొదలగు పంచభూతముల యందునూ; వెలుగొందుచున్న పరమాత్ముని చూడరే. ఈతనిని హరియని, హరుడని, ఎన్నెన్నో నామములతో పిలుచుచున్నాము. కాని యిందరిలో, యిన్నిటిలో నిండి యున్నది. పరమాత్ముడను అవాఙ్మానస గోచరమగు శక్తి స్వరూపమే. ఇది చూచి, తెలుసుకొని యానందింపుడు" అని అయ్యవారు విశ్వరూపమగు పరమాత్మశక్తిని వర్ణించుచున్నారు.

రాగ లక్షణము :

వాగధీశ్వరి యిప్పటి వాడుక ప్రకారము 34వ మేళకర్త. ఇందు ప్రాచీన వాగ్గేయకారుల రచనలు కానవచ్చుటలేదు. ఈ రాగమునందు స, ష–రి, శు–మ, ప, చ–ధ, కై–ని అను స్వరములు పలుకుచున్నవి ఇందుగల అయ్యవారి రచన విలంబకాలమునందు గాన యోగ్యమైన మనోజ్ఞమగు రచన.

వాగధీశ్వరి - ఆది

ప. పరమాత్ముడు వెలిగే ముచ్చట బాగా తెలుసుకోరే! ॥ప॥

అ. ప. హరియట హరుడట సురలట నరులట
అఖిలాండ కోటులట యిందరిలో! ॥ప॥

చ. గగనానిల తేజో జల భూ మయ మగు
మృగ ఖగ నగ తరు కోటులలో
సుగుణములలో విగుణములలో
సతతము సాధుత్యాగ రాజార్చితు డిలలో! ॥ప॥

1. - - - ప ప రి - | గా మా | పా - మ గ మ ||
- - - వ ర మా - | త్మ్మ డు | - - - వె లి ||

పా - - - - - - - | ప మ మ రి | రి సా ||
గే - - - - - - - | ము - - - | చ్చ ట ||

2 - - - ప ప రి - | గా మా | పా - మ గ మ ||
- - - వ ర మా - | త్మ్మ డు | - - - వె లి ||

పా ప ద ని ద దా ని ద నీ | ని ద ద ప | ప మ మ రి ||
గే - - - - - - - - - | ము - - - | చ్చ - ట - ||

3. రి స స స రి - - | గా మా | పా - మ గ మ ||
- - వ ర మా - - | త్మ్మ డు | - - - వె లి ||

గ మ ప ద ని స రి సా - - | స ని ని ద ద ప ప మ | రి రి స ||
గే - - - - - - - - - | ము - - - - - - - - | చ్చ ట - ||

సా సా - రి - | గ మ గ మ పా | మ ప ద ప ప మ మ గ ||
- తా - గా - | తె - లు - - | సు - - - కో - - - ||

మా - - - - పా | ప ని దా ద ప | ప మ మ రి ||
రే - - - - తె | లు - - సు - | కో - - - ||

రి స స స రి - - | గా మా | పా - మ గ మ ||
రే - వ ర మా - - | త్మ్మ డు | - - - వె లి ||

పా - - - - - - - | - - - - | - - - - ||
గే - - - - - - - | - - - - | - - - - ||

అ. ప. - - నీ - దా - ని దా | దా - స నీ - స ద ప మ | - ప పా ||
- - హా - రి - య ట | హా - - - - - - రు - - | - డ ట ||

౨. - - నీ - దా - ని దా | దా - స నీ - స ద ప మ | - ప ద ద ని స ని ||
- - హా - రి - య ట | హా - - - - - - రు - - | - డ - ట - - - ||

౩. ని ద ద ప నీ - దా - ని దా | దా - స నీ - స ద ప మ | - ప ని దా - ని ||
- - - - హా - రి - య ట | హా - - - - - - రు - - | - డ - ట - ||

సా సా ని సా - రి గా | మా రీ | రీ సా ||
- సు - ర - ల ట | న రు | ల ట ||

- - సా - సా - స స ని ద ని | పా దా | నీ సా ||
- - అ - ఖ - లాం - - - డ | కో - | ట్ల ట ||

1. - - నీ - దా - నీ - పా - | ప ని దా ద ప | ప మ మ రి ||
- - ఇం - - - ద - రి - | లో - - - - | - - - - ||

2. రి ప నీ - దా - నీ - పా - | గ మ ప ద ని స రీ | స ని ని ద ద ప ప మ ||
న - ఇం - - - ద - రి - | లో - - - - - - - | - - - - - - - - ||

మ రి రి స స స రీ - - | గా మా | పా - మ గ మ ||
న - - - వ ర మా - - | త్ముడు | - - - వె లి ||

పా - - - - - - | - - - - | - - - - ||
గే - - - - - - | - - - - | - - - - ||

చ. - - పా - పా - పా ప మ | గ మ గ మ పా | ప మ మ రి ||
- - గ - గ - నా - - | ని - ల - - | తే - - - ||

రి స సా - ధి పా స స ధి ధ ధి | ఫా ప ని ద | - ధి సా ||
లో - జ - - ల భూ - - - - | మ య - - | - మ గు ||

- - సా - ని సా - రి గా | మా రి | - రి సా ||
- - మృ - గ - ఖ గ | వ గ | - త రు ||

- - మ గ మా ప దా | నీ సా - ని | ద ని పా ||
- - కో - - - టు ల | లో - జ - | - - - ||

- - నీ - దా - ని దా | దా - సఁ ని - సఁ ద ప మ | - ప దా - ని ||
- - వ - గు - ణ ము | ల - - - - - లో - - | - వి గు - - ||

సా సా ని సా - రి గా | మా రీ | - రి సా ||
- ణ - ము - ల లో | స త | - త ము ||

1. - - సా - సా - సఁ సఁ ని ద ని | పా దా | నీ సా ||
- - సా - ధు - త్యా - - - - | గ రా | - జా ||

- - నీ - దా - నీ - పా - | ప ని దా ద ప | ప మ మ రి ||
- - - - - - రృ - తు - | డి - - ల - | లో - - - ||

2. - - సా - సా - సఁ సఁ ని ద ని | పా దా | నీ సా ||
- - సా - ధు - త్యా - - - - | గ రా | - జా ||

- - నీ - దా - నీ - పా - | గ మ ప ద ని సఁ రీ | సఁ ని ని ద ద ప ప మ ||
- - - - - - రృ - తు - | డి - - ల ల - - | లో - - - - - - - ||

మ రి రి స స స రి - - | గా మా | పా - మ గ మ ||
- - - - వ ర మా - - | త్మ డు | - - - వె లి ||

పా - - - - - - | - - - - | - - - - ||
గే - - - - - - | - - - - | - - - - ||

**అవతారిక :**

"పరి త్రాణాయ సాధూనాం వినాశాయచ దుష్కృతాం
ధర్మ సంస్థాపనార్థాయ సంభవామి యుగే యుగే"

"అని కలియుగము ప్రవేశించుటకు ముందే నీవు చెప్పియున్నావు. ఆ మాటలను నిజము చేయవలసిన సమయ మాసన్నమైనది. కలి పురుషుని నాటకము ఆరంభమైనది. ఇందు మర్మముల నేకములు పుట్టి నరులను కలి పశువులైన మేకలుగా చేయుచున్నవి. ధర్మమునకు తావు లేకుండ పోవుచున్నది. కనుక నీవు తిరిగి అవతరించి సజ్జనులను కాపాడ వలసిన సమయము యిది యేసుమా" అని అయ్యవారు దుర్మత మదోన్మత్తులై కలహించు కొనెడి మానవులను చూచి పరమాత్మునికి చెప్పుకొనుచున్నారు.

**రాగ లక్షణము :**

ఛాయానట ప్రాచీనము, ఇందు ప్రాచీనులైన తాళ్లపాక వారి రచనలు కూడ కనబడుచున్నవి. ఇది యిప్పటి వాడుక ప్రకారము 34వ మేళమగు వాగధీశ్వరి జన్యము.

ఆరోహణ : స మ గ మ ప మ ప స

అవరోహణ : స ని ద ని ప మ రి స

ఇప్పుడు యీ రాగము నందు అయ్యవారి రచన ఒక్కటి మాత్రము కానవచ్చుచున్నది. కనుక ఇదియును అయ్యవారిచే పునరుద్ధరింప బడిన రాగములలో నొకటి యనుకొనవచ్చును-అయ్యవారి రచన యందు 'స మ గ మ ప స,' 'స ని ద ని', 'ప మ గ మ రి స' అని వాడుకయందు పాఠాంతరములు స్థిరపడియున్నవి. 'స రి గ మ' అను ప్రయోగము కనబడుట లేదు. కొందరు గ్రంథకర్తలు ఆరోహణావరోహణములను 'స రి గ మ ప స । స ని ద ని ప మ రి స' అని చెప్పియున్నను, అయ్యవారి రచనయందలి ఆరోహణా వరోహణములనే యిందు చెప్పుట జరిగినది.

**ఛాయానట - ఆది**

ప. ఇది సమయమురా ఇనకులతిలక ! ॥ఇ॥

అ.ప. [illegible] కలియుగమున [illegible]
[illegible] పల్కవరా నిజముగ నేడు ! ॥ఇ॥

చ. కలిపురుషుడు నాటకమును గట్ట
దలచినాడు శ్రీత్యాగరాజనుత
ఖిలమతములనె యాగములకు మే
కలుగ నరులచేయును దయజూడ ॥ ఇ ॥

ప. - స ని ద ని పా ప మ రి స । - స మా గ మా । ప ప మ పా ॥
- ఇ ది స మ య ము - రా - । - ఇ న కు - । లి ల - కా ॥

2. - స ని ద ని పా ప మ రి స । - స మా గ మా । ప మ గ మ పా ॥
- ఇ ది స మ య ము - రా - । - ఇ న కు ల । లి - ల - కా ॥

3. - స ని ద ని ప మ గ మ రి స । - స మా గ మా । ప మ గ మ పా ॥
- ఇ ది స మ య ము - - రా - । - ఇ న కు ల । లి - ల - కా ॥

4. - ప సా స ని ద ని ప మ గ మ రి స । - స మా గ మా ।
- ఇ ది స - మ - య - ము - రా - । - ఇ న కు ల ।

ప ని ద ని ప మ గ మ ॥
లి - ల - క - - - ॥

ప స ని ద ని పా ప మ రి । సా - - । - - - - ॥
- ఇ ది స మ య ము - రా । - - - । - - - - ॥

అ. ప. - ప పా స సా స మ గ మ ప మ గ మ । ప మ రి రి స సా । స ని ద ని పా ॥
- వి ద శి త క - లి - దు - - - । - - ర్మ ద గ జా । గ - ము - న ॥

- ప మా రి రీ పా మ గ గ మ పా । - గ మా ప సా । స ని ద ని ప మ గ మ ॥
- మొ ద ట ప వి క్రి వ - ది - - । - వి ల ము గ । వే - - - ల - - - ॥

వ స నీ ద నీ పా వ మ రీ | పా - - | - - - - ||
- ఇ ది స మ య ము - రా | - - - | - - - - ||

చ. - మ మా రి రి స వ మ గ రి గ | మా గ మా వ సా | స ని ద ని పా ||
- క లి పు రు షు డు నా - - - | - ట క ము ను | క - - - ట్ట ||

- మ రి స స ని ధా ని ఫా | - వ మా గ మా | వ మ గ మ వ వ ||
- త ల చి నా - - డు (శ్రీ) | - త్యా - గ రా | జ - - - న త ||

- వ పా స సా స మ గ మ వ మ గ మ | వ మ రి రి స సా | స ని ద ని పా ||
- ఖ ల మ త ము - ల - నే - - - | - - యా - గ ము | ల - కు - మే ||

- వ మా రి రి సా మ గ గ మ పా | - గ మా వ సా | స ని ద ని వ మ గ మ ||
- క లు గ న రు ల - తే - - | - సి - ద య | లా - - - ద - - - ||

వ స నీ ద నీ పా వ మ రీ | సా - - | - - - - ||
- ఇ ది స మ య ము - రా | - - - | - - - - ||

అవతారిక :

ఈ కీర్తనమునందు "ఓ గోపాలదేవా ! నీవు చిన్నతనమునందు గోపికల యిండ్లలో వెన్నపాలు దొంగిలించి తినుచూ, నీతో ఆటలాడుకొనుచూ తిరిగెడి అదృష్టవంతులైన గోపబాలురకుగూడ తినిపించుచూ ఆనందించెడివాడవు. ముముక్షువులైన ఋషులు నీయందలి మమకారముచే గోపస్త్రీలై జన్మించగా వారికి తృప్తి, యానందము కలుగునట్లు వేణుగానమును వినిపించి తరింపజేసితివి. నాయందు కరుణయుంచి నేనునూ ఒక గోపికనని యెంచి, ప్రాణనాథా! నన్ను బిరాన పాలించవే !" అని అయ్యవారు భగవంతుడగు వాసుదేవుని లీలలను గానము చేయుచూ వేడుకొనుచున్నారు.

ఈ కీర్తనము శూలిని రాగమునందు అయ్యవారుచెప్పియున్నట్లు సంప్రదాయజ్ఞులైన గాయకులు పాడుకొనుచుందురు. కాని ఆధునికులు కొందరు ఇందలి ష - రిషభమును పట్టుటను సాధించలేక దీనిని శంకరాభరణము నందు పాడుచున్నారు. ఇందలి ష-రిషభము తప్ప తక్కిన స్వరములన్నియు శంకరాభరణమునందలివే యగుటవలన యిట్టి మార్పు సంభవించి యుండునని తోచుచున్నది.

రాగ లక్షణము :

శూలిని యిప్పటివారి ప్రకారము 35వ మేళకర్త-సంపూర్ణ సంపూర్ణము. దీనిని ప్రాచీనమనుటకు వలనుపడదు. ఇందు యితరవాగ్గేయకారుల రచనలు కానవచ్చుటలేదు.

ఇందు స, ష - రి, అం-గ, శు-మ, ప, చ-ధ, కా-ని, అను స్వరములు పలుకుచున్నవి.

శూలిని - ఆది

ప. ప్రాణనాథ బిరాన బ్రోవవే ! ॥ప్రా॥

అ. ప వేణుగానముచే పదియారు
వేల గోపికలనెల్ల పాలించి యేలే నెల్ల ! ॥ప్రా॥

చ. వెన్నమీగడల వేడ్కమీఱగను
కన్న పిన్నవాండ్ల కడుపునించి
తిన్నగా వెలయు దివ్య రూపమా
చిన్నికృష్ణ దయ జేసి త్యాగరాజ ! ॥ప్రా॥

ప. - - - పా ప మ మ గ గా రి | స రి గ | మ పా మ గ ||
- - - ప్రా ణ - నా - - థ | బి రా న | బ్రో - వ - ||

2. మ పా పా ప మ మ గ గా రి | స రి గ | మ పా స ని ||
వే - ప్రా ణ - నా - - థ | బి రా న | బ్రో - వ - ||

3. ద పా - ప మ పా ప మ మ గ గా రి | స రి గ | మ ప ద ని పా - ని ||
వే - - - - ప్రా ణ - నా - - థ | బి రా న | బ్రో - - - - వ - ||

4. ద ప మ ద ప మ ప ద ప మ గ మ గా రి | స రి గ మ | ప ద ని స రి స ని ||
వే - - - - - ప్రా - ణ - నా - - థ | బి రా న - | బ్రో - - - - వ - ||

ద ప మ ద ప మ పా ప మ మ గా గ రి | స రి గ | మ పా మ గ ||
వే - - - - - ప్రా ణ - నా - - థ | బి రా న | బ్రో - వ - ||

పా - - - - - - | - - - - | - - - - ||
వే - - - - - - | - - - - | - - - - ||

అ. ప. - - - ప ద ని సా స ని | ద ని పా - ప ద | ని పా స ని ||
- - - వే - ణు గా న - | ము - చే - వ - | ది యా రు - ||

2. సా - సా - ప ద ని సా స ని | ద ప మ గ మా ప మ | పా ప ద ని స ద ని ||
వే - ల - వే - ణు గా న - | ము - చే - - వ - | ది యా - - - రు - ||

3. సా - సా - ప ద ని స రి రి సా స ని | ద స ని పా - ప మ |
వే - ల - వే - ణు - గా - - న - | ము - - చే - వ - |

గ మ ప ద ని స ద ని ||
ధి - యా - - - రు - ||

4. సా - సా - దని సా రి గ మా రి | సని దని సని దవ | మగమ పదప ||
వే - ల - వే - ణుగా - - వ | ము - దే - - - వ - | ది - యా - - రు ||

5. పదని సా - సని సా రి గ మా రి | రి - సా నిదప | మగమ పదప ||
వే - - ల - వే - ణుగా - - న | ము - చే - వ - | ది - యా - - రు ||

1. పదని సా - సని సా సరి స | సదని సా - దని | సా సని దా పమ ||
వే - - ల - గో - పి క - ల | నె - ల్ల - - పా - | - లిం - - చి - ||

2. దపా మగ మ సని సా సరి స | నిస రి గ మా రి రి |
ఏ - లే - - గో - పి క - ల | నె - ల్ల - - పా - |

సని దని సని దప ||
- - లిం - - - చి - ||

మగమ రిగమ పా పమ మగ గా రి | పరి గ | మ పా మ గ ||
ఏ - - లే - - ప్రా - ణ నా - - ధ | విరా న | క్రో - వ - ||

పా - - - - - - | - - - - | - - - - ||
వే - - - - - - | - - - - | - - - - ||

చ. - - - గ మ పా పమ | రి - సా - సని | పా ధ ని సా స ||
- - - వె న్న మీ గ - | డ - ల - వే - | డ్క మీ - - ర ||

రి - గా - సా సని ధ ని సా పని | సరి రి పా గ రి | గమ పమ ||
గా - ను - క న్న - వి - - న్న - | వా - రి - క డు | పునిం - - ||

పా - పదని సా సని | దని పా - పద | ని సా సని ||
భి - తి - న్న గా వె - | అ - యు - ధి - | వ్యధా వ - ||

సా - సని సా సరిని | దని సా - దని | సా స నిదా పమ ||
మా - చి - న్నికృ - ష్ణ | ద యా - శే - | పి శ్యా - - గ - ||

దపా మగ మ పా పమ మగ గా రి | సరి గ | మ పా మ ||
రా - జ - - ప్రాణ - నా - - థ | వి రా న | త్రో - వ ||

పా - - - - - - | - - - - | - - - - ||
వే - - - - - - | - - - - | - - - ||

**అవతారిక :**

దేవ! ఈ వ్రతమునందు "మనోవాక్కాయ కర్మలతో గురు రూపముగ ప్రత్యక్షమై నీవుపదేశించిన కార్యములను శ్రద్ధాభక్తులతో నేను చేయుచుంటినిగదా! నాయందు దయజూపుట కిది వేళగాదా ? దాశరథీ ! మంజులాకారుడవగు నీవు గజేంద్రుని రక్షించితివిగాదా ? భవ బంధములను మత్తేభములకు సింహమువంటివాడవగు నీవు రక్షింపకున్నచో మాకు దిక్కెవరు ?" అని అయ్యవారు రామదర్శనాపేక్షతో స్వామిని ప్రార్థించుచున్నారు.

**రాగ లక్షణము :**

గానవారిధి యిప్పటి వాడుక ప్రకారము ౩౫ వ మేళమగు శూలిని జన్యము.

ఆరోహణ : స మ రి గ మ ప ద ని స

అవరోహణ : స ద ని ప మ రి స

ఇది ప్రాచీనముకాదు. ఈ రాగమునందితర వాగ్గేయకారుల రచనలు దొరకుట లేదు. ఇదియు బహుశః అయ్యవారు సృష్టించుకొనిన రాగములలోనొకటి కావచ్చును.

**గానవారిధి - ఆది**

ప. దయజూచుట కిది వేళరా దాశరథీ ! ॥ద॥

అ. ప. భవ వారణమృగేశ గజేం
ద్రభార్తి హార మంజులాకార నను ! ॥ద॥

చ. మును నీ వానతిచ్చిన పనులానగొని నే
మనసారగ విధానముగ స
ల్పినాను వర త్యాగరాజాప్త నను ! ॥ద॥

ప. ప మా మ గ గా గ రి గా | మా రి | సా - - ||
ద య జూ - - చు - - | ట కి | ది - - ||

1. పా స మ గ మ పా పా | ప ద ని ద ని ప | మా గ మ ||
వే - - - శ రా - | దా - - - - శ | ర ధీ - ||

ప ని ద ని సా స ని ద ని పా ప మ గ మ | గ రి గా మా | రి సా ||
ద - య - - జూ - - - - - చు - - - | ట - - కి | ది - ||

2. పా స మ గ మ ప ద ని ద నీ | ప ద ని స ద ని ప మ | గ రి గా మా ||
వే శ - - శ రా - - - - | దా - - - - - - శ - | ర - - ధీ ||

ప ని ద ని స రి స ని ద ని పా ని ప ప మ | మ గ గా మా | రి సా ||
ద - య - - - జూ - - - - - చు - - - | ట - - కి | ది - ||

ప మ గ మ రి గ మా గ మ పా మ ప ని | ద ని స రి స ని సా |
వే - - - - - శ రా - - - - - - | దా - - - - - - శ |

ద ని పా మ గ మా ||
ర - - ధీ - - ||

ప మా మ గ గా గ రి గా | మా రి | సా - - ||
ద య జూ - - చు - - | ట కి | ది - - ||

అ. ప. స సా స ని సా స ద ని | స స మ గ | రి గ మా రి స ||
భ వ వా - - ర - ణ | మృ గే - శ | జ - ల జో - ||

స ని స రి సా స ని స రి సా ద ని పా | స ద నీ పా ప మ | గ మ గ రి గ మ ||
దృ - వా - - ర్తి - హా - ర ము - - | జ - శ - క - | - ర న - మ - ||

ప మా మ గ గా గ రి గా | మా రి | సా - - ||
ద య జూ - - చు - - | ట కి | ది - - ||

చ. ప పా పా - ప ద ని ద | ని ప మ గ రి గ | మా రి స ||
ము ను నీ - వా - - - | - న తి - - - | - చ్చి న ||

స ధ నీ ప రీ రి స | మ గ రి గ మా | పా - - ||
ప - ను లా - న - | గో - - - ని | నే - - ||

స సా స ని సా స ద నీ | స స మ గ | రి గ మా రి స ||
మ న సా - - ర - గ | ని దా - న | ము - గ న - ||

స ని స రీ సా స ని స రి సా ద ని సా | స ద నీ పా ప మ | గ మ గ రి గ మ ||
శ్రీ - వా - - ను - వ - ర త్యా - గ | రా - - జా - - | స్తు - న - ను - ||

ప మా మ గ గా గ రి గా | మా రి | సా - - ||
ద య జూ - - చు - - | ట కి | ది - - ||

**అవతారిక :**

ఈ కీర్తనము అయ్యవారి పంచరత్నకీర్తనముల యందలిది. ఇందు జగదానంద కారకుడును జానకీరమణుడును గగనాధిపుడగు సూర్యభగవానుని కులమునందు పుట్టినవాడును, రాజరాజేశ్వరుడును నగు శ్రీరామచంద్రుని కీర్తిని కొనియాడుచు "నీవు సుగుణాకరుడవు. దేవతలచే సేవింప బడెడి వాడవు. శుభముల నిచ్చెడివాడవు. సకలజగములకు ఆనందకరుడవు. దేవతలను తారకలకు కుముదహితుడైన చంద్రునివంటివాడవు. అనఘుడవగు నీవు పరిపూర్ణుడవు. సురలకు కల్పతరువగు సురభూజమువంటి వాడవు. కృష్ణావతారమున దధి పయోధులతో నిండిన భాండములను దొంగిలుట యను చమత్కారమును చేసినవాడవు. సుందరమగు వదనముగల ఓగోవిందా! నీవు సుధామయములగు వచనములతో భక్తులను సంతోషింపజేసెడివాడవు. లక్ష్మీధవుడవు. బ్రహ్మకు తండ్రివి. శుభకరుడవై సకలజగములకు ఆనంద కారకుడ వగుచున్నావు."

"నీవు నిగమములగు వేదములను పద్మమునందు జనించిన అమృతమువంటివాడవు. అనిమిషులగు దేవతలకు శత్రువులగు రాక్షసులకు మేఘములకు గాలి వంటివాడవు. గరుడ వాహనుడవు. సత్కవుల హృదయములయందుండెడివాడవు. అనంతములగు వానరసేనలకు అధిపతి యగు సుగ్రీవునిచే వందనము గైకొనెడివాడవు. జగదానంద కారకుడవు.

"ఇంద్రనీలమణులవంటి దేహచ్ఛాయగల ఘనుడవగు ఓదేవా! సూర్యచంద్రులు నీకు నేత్రములవలె నొప్పుచున్నారు. అప్రమేయుడవగు నీవు వాగీశ్వరుడైన బ్రహ్మకు జనకుడవు. సకలదేవతలకు మూలమైన నీవు శుభ్రనాగేంద్రుడగు శేషునిపై యోగనిద్రయందుండెడివాడవు. యమునికి శత్రువగు శివునిచే నుతింపబడెడివాడవు, జగదానందకారుడవు

"విశ్వామిత్రుని యాగరక్షణార్థము చని యామునిచే వరమంత్రములను గొని, అహల్యాశాపవిమోచనముచేసి పరమ శాంత చిత్తుడవగు నీవు జనకజయగు సీతమ్మను పెండ్లాడినావు. సరోజభవుడగు బ్రహ్మాదులను పాలించినవాడవగు అఖిలజగదానంద కారకా! నీకు జయమగుగాక!

"నీవు సృష్టి స్థితిలయకారకులగు త్రిమూర్తులకు అధికుడవు. భక్తుల కోరికలను తీర్చెడి వాడవు. చూచినవారిని మోహింపజేసెడి సౌందర్యము గలవాడవు. ఇంద్రుని పుత్రుడగు వాలిని చంపితివి. సముద్రునకు గర్వభంగము చేసితివి. నీ కథ అనురాగ రాగరంజితము జగదానంద కారకా నీకు జయము.

"సజ్జనులగు వారికి మానసములను సముద్రములకు నీవు చంద్రునివంటి వాడవు. పుష్పక విమానమునందు అయోధ్యకు వచ్చినప్పుడు సురసయను రక్కసిని సంహరించిన ఆంజనేయునిచే సేవింపబడినవాడవు. చెడుగుణములు గల రాక్షసులను సంహరించినవాడవు నిన్ను బ్రహ్మ నుతించుచున్నాడు. జగదానందకుడవగు నీకు జయమగుగాక.

"నీవు ఓంకారమను పంజరమునందుండెడి చిలుకవు. నీవే పురహరుడగు శర్వుడు, సరోజభవుడగు కేశవుడునై వెలుగుచున్నవాడవు. ఇంద్రుని గెలిచినవాడగు ఇంద్రజిత్తు తండ్రియైన రావణుని చంపినవాడవు. సకలకళలకును ఆధారుడవగు నీవు చంద్రకళాధరునిచే స్తుతింపబడెడి వాడవు. నిర్వికారుడవగు నీవు శరణాగతరక్షకుడవు. మంచి వారి మనసులను ఆకర్షించెడి వాడవు. జగదానందకారకా నీకు జయమగుగాక !"

"నీవు సముద్రునిపై ఎక్కుపెట్టిన బాణముతో, అతడు తన్ను రక్షించి, తనయందు నివసించుచున్న రాక్షసులను చంపుమనగా అట్లు చేసినవాడవు. భూసురులకు దేవతలకు నీవు రక్షకుడవు. కవిశ్రేష్ఠుడగు వాల్మీకిచే వ్రాయబడిన చరిత్రయందు నుతింపబడినవాడవు. త్యాగరాజ సన్నుతుడవు. జగదానందకారకా నీకు జయమగుగాక!"

"నీవు పురాణపురుషుడవు. నిన్నాశ్రయించిన వారి యధీనమున నుండెడివాడవు ఖరుడు, విరాధుడు, రావణుడు, మొదలగు రాక్షసులను సంహరించినవాడవు అనఘుడవగు నీవు అలంకృతుడవు. పరాశరునకు ఆనందమిచ్చు వాడవు త్యాగరాజనుతుడవగు జగదానందకారకా, నీకు జయమగుగాక !

"కనకచేలుడవగు నీవు అగణితములగు గుణములను గలవాడవు. సప్తసాలములను ద్రుంచినవాడవు. తామరలవంటి చరణపద్మములను గలవాడవు. అద్భుతము, అపారములగు మహిమలు గల వాడవు. సుకవిజనహృదయములయందుండెడివాడవు. దేవతలు, ఋషులు నిన్ను కొలుచుచుందురు. క్షీరవార్ధియగు పాలసముద్రుని పుత్రికయగు లక్ష్మికి ధవుడవు. త్యాగరాజనుతుడవగు నీవు భక్తుల పాపములను ఏనుగులకు సింహమువంటివాడవు, జగదానందకారకా నీకు జయమగుగాక" అని జానకీరమణుడగు శ్రీరామచంద్రుని ధైర్యశౌర్య పరాక్రమాదులను కొనియాడుచూ త్రిమూర్తులకును అతడే మూలస్వరూపుడని చెప్పుచూ ఆయా అవతార గాథలను అతని లీలలను వర్ణించుచూ ఓంకార పంజర శుకమగు రామబ్రహ్మమును అయ్యవారు కీర్తించుచున్నారు.

## రాగ లక్షణము :

నాట ౩౬వ మేళకర్త చలనాటజన్యము ప్రాచీనము. ఘనరాగ పూర్వపంచకము నందు మొదటిది. సంపూర్ణ సంపూర్ణము గంభీర ప్రకృతిగల రాగము. 'స రి గ మ ప ద ని స'- 'స ని ద ప మ గ రి స' అనునవి ఆరోహణావరోహణములు. ఐనను 'గ మ ప మ రి స' - 'స ని ద ని పా,' 'స ని ద ని ప' వంటి దాటు స్వరప్రయోగములు, వక్రసంచారములు, సందర్భానుసారముగా నిందు ప్రయోగించుట సంప్రదాయము ఇందు గీత కీర్తనాములక్షణములు ప్రాచీనులు చెప్పియున్నారు. గానమును ప్రారంభమునాటతోను, ముగింపు సురటితోను చేయవలెనను ప్రాచీనులనానుడియే నాటరాగ ప్రశస్తిని గురించి చెప్పుచున్నది. ఇందుగల షట్శ్రుతి రిషభ ధైవతములను పలికించెడి సంప్రదాయము యింకను నిలిచియున్నది. ఈ స్వరములను వైణికులు చతుశ్శ్రుతి రిషభము, చతుశ్శ్రుతిధైవతములయందు అదిమిపట్టి సాధారణగాంధారకైశికి నిషాదములకు కొంచెము తక్కువగా నుండునట్లు పలికింతురు. అదియే నాటరాగ స్వరూపము. గాత్రమునందు అవాదుగును తెచ్చుటయే గాయకుని ప్రతిభ- ఇట్లు శ్రుతులపై ఆధారపడి యున్న దేశి అనేకరాగములు పన్నెండు స్వరముల పద్ధతిపై మేళకర్తల విభజన జరిగిన వెనుక సంప్రదాయములు నశించి ఆ రాగములయందు ఒకప్పుడు వాడుకయందుండెడి రచనలునూ నశించి నేడు అటువంటి రాగములే లుప్తములై పోయినవి. సాంకేతిక పరిజ్ఞానముతో శ్రవ్యవిద్యయగు సంగీతమును బోధించుటకు ప్రయత్నించినచో యిట్టి యనర్థములే సంభవించును. సంగీతమును వ్రాయుట యనునది, జ్ఞప్తికి తెచ్చుకొనుటకు మాత్రమే ఉపయోగించుట యనునది నిర్వివాదాంశము. సద్గురువుల కృపాకటాక్షమువలననే యిట్టి మహత్తరములగు దేవతావిద్యలు పరంపరాగతముగా యింకను మన మధ్య నిలిచియున్నవనునది మనమెన్నడూ మరువకూడదు. ఇందు స, ష-రి, అం-గ, శు-మ, ప, ష-ధ, కా-ని స్వరములు పలుకుచున్నవి.

### నాట - ఆది

ప. జగదానందకారక-జయ జానకీ ప్రాణనాయక ! ॥జగ॥

అ.ప. గగనాధిప ! సత్కులజ ! రాజరాజేశ్వర
సుగుణాకర ! సురసేవ్య ! భవ్య-దాయక సదాసకల ! ॥జ॥

చ. అమరతారక నిచయ కుముదహిత ! పరిపూర్ణానఘ ! సురసురభూజ
దధిపయోధివాసహరణ ! సుందరతరవదన ! సుధామయ-
వచో బృంద ! గోవింద ! సానంద ! మా వరాజరాప్త శుభకరా ! నేక ! ॥జగ॥

2. నిగమ నీరజామృతజ పోషకా-నిమిషవైరి వారిద సమీరణ
ఖగతురంగ సత్కవిహృదాలయ-అగణిత వానరాధిపనతాంఘ్రియుగ ! ॥జ॥

3. ఇంద్రనీలమణి సన్నిభాపఘన-చంద్రసూర్యనయనాప్రమేయ వా
గీంద్ర జనక సకలేశ శుభ్ర, నా-గేంద్రశయన శమన వైరి సన్నుత ! ॥జ॥

4. పాదవిజిత మౌని శాప సవ పరి-పాల వరమంత్రగ్రహణలోల
పరమ శాంత చిత్తజనకజాధిప- సరోజభవ వరదాఖిల ! ॥జ॥

5. సృష్టి స్థిత్యంతకారక అమిత కామిత ఫలద అసమానగాత్ర
శచీపతినుతాబ్ధి మదహర అనురాగ రాగ రాజిత కథాసారహిత ! ॥జ॥

6. సజ్జన మానసాబ్ధి సుధాకర కుసుమవిమానసురసారిపు కరాబ్జ
లాలిత చరణ అవగుణాసురగణ మదహరణ సనాతనాజనుత! ॥జ॥

7. ఓంకార పంజర కీర పుర హర సరోజభవ కేశవాది రూప
వాసవరిపు జనకాంతక కలాధర కలాధరాప్త ఘృణాకర
శరణాగత జనపాలన సుమనోరమణ నిర్వికార నిగమ సారతర ! ॥జ॥

8. కరధృత శర జాలాసుర మదాపహరణావ నీ సుర సురావన
కవీన బిలజ మౌని కృత చరిత్ర సన్నుత శ్రీత్యాగరాజనుత ! ॥జ॥

9. పురాణపురుష నృవరాత్మజా శ్రిత పరాధీన ఖరవిరాధరావణ
విరావణ అనఘపరాశరమనోహరావికృత త్యాగరాజసన్నుత ! ॥జ॥

10. అగణితగుణ కనక చేల సాలవిదళన అరుణాభసమాన చరణ
అపార మహిమాద్భుత సుకవిజన హృత్సదనసురమునిగణవిహిత
కలశనీరనిధి జారమణ పాపగజనృసింహవర త్యాగరాజాదినుత ! ॥జ॥

ANNAMACHARYA KALA MANDIRAM
TIRUPATI.
No.......Dt..........
LIBRARY

౧. ప ప ద నీ ప పా ప ని నీ | ని సా - | ని సా ని ప మ గ మ ||
జ గ దా - - - నం - - | ద కా - | - - ర కా - - ||

2. ప ప ద నీ ప ప మ గ మ ప ని నీ | ని సా - | ప సా ని ప మ గ మ ||
జ గ దా - - - - - - నం - - | ద కా - | - - ర కా - - - ||

3 ప ప స ని పా ప మ గ మ ప ని నీ | ని సా - | ప సా ని ప మ గ మ ||
జ గ దా - - - - - - నం - - | ద కా - | - - ర కా - - - ||

4 ప ప ద ప పా ద ప పా ప ని నీ | ని సా - | ప సా ని ప మ గ మ ||
జ గ దా - - - - - నం - - | ద కా - | - - ర కా - - - ||

5. ప ప పా ద ప పా పా ద ప పా ప ని నీ | ని సా - | ప సా ని ప మ గ మ ||
జ గ దా - - - - - - - నం - - | ద కా - | - - ర కా - - - ||

6. ప ప ద ప స ని ప మ గ మ ప ని నీ | ని సా - | ప ని స ని ప మ గ మ ||
జ గ దా - - - - - - - - నం - - | ద కా - | - - - ర కా - - - ||

7. ప ప స ని ప మ రి రి సా రిం రిం స ని | ని సా - | ప ని స ని ప మ గ మ ||
జ గ దా - - - - - - నం - - - | ద కా - | - - - ర కా - - - ||

8. ప ప ప నీ ప ప సా ని స రిం | - స ని ప మ రి రి | సా గ మ ప ద ప మ ||
జ గ దా - - - - - నం - | - ద - కా - - - | ర కా - - - - - ||

9. ప ప ప నీ ప ప సా ని స రిం | స ని ప మ రి ప ని | ప మ రి ప గ మ ప మ ||
జ గ దా - - - - - నం - | - - - - ద కా - | - - - ర కా - - - ||

10. ప ప ప నీ ప ప సా ని స రిం | సా గ మ ప ని | ని సా ని ప మ గ మ ||
జ గ దా - - - - - నం - | - - - - ద | కా - కా ర - - - - ||

11. ప ప ప నీ ప ప సా ని ప ని | రి స స ని ని ప ప మ | మ రి రి ప గ మ ప మ ||
జ గ దా - - - - - నం - | - - - | - - - - ద | కా - - ర కా - - - - ||

12. ప ప పా ని ప ప మ గ మ రి రి సా | స ని ని ప స | - స గ మ ప మ ||
జ గ దా - - - - - - - నం - - | - - - ద కా | - ర కా - - - ||

1. ప ప స ని ప మ రి రి సా ప ని నీ | ప సా స | గ మ ప ని ప మ గ మ ||
జ య జా - - - - - న కీ - - | - ప్రా ణ | నా - - య కా - - - ||

2. ప ప స ని ని ప ప మ మ రి రి స ప ని | ని ప సా స | గ మ ప ని ప మ గ మ |
జ య జా - - - - - న - కీ - - - | - - ప్రా ణ | నా - - య కా - - - |

ప ప ప నీ ప ప మ గ మ ప ని నీ | ని సా ని | సా - - ||
జ గ దా - - - - - - నం - - | ద కా ర | కా - - ||

అ. ప. ప ని నీ సా - ప ని సా | గ మ ప ప ని ప ప ని | సీ ని ప మ గా ||
గ - గ నా - ధి ప స | త్కు ల జ రా - - జే - | - - శ్వ - రా ||

మ గ మ ప ద ప స ని స రీ రి స ని ప మ | రి - రి స ని సా |
సు గు ణా - క ర సు ర సే - వ్య భ - - వ్య | దా - య కా - - |

- రి స ని ప మ గ మ ||
- స దా - - స క ల ||

ప ప ప నీ ప ప మ గ మ ప ని నీ | ని సా ని | సా - - ||
జ గ దా - - - - - - - నం - - | ద కా ర | కా - - ||

చ. స స ని పా - మ ప స ప రి ప స మ మ రి | స మ మా ప |
అ మ ర తా - ర క ని చ య కు ము ద హి త | ప - పూ ర్ణా |

- ప మ మ ప మ మ ||
- న ఘ సు ర సు ర ||

రీ ప మ రి స పా  ని పా ప మ మ పా । పా ని ని ని ప ని ని ।
భూ జ ద ధి ప తో ధి వా స హ ర ణా । సుం ద ర త ర వ ద ।

స ని పా రి స  ని ప ॥
న సు ధా మ య వ చో ॥

ప స  ని ప మా ని ప మ రీ  ప మ రి సా । ప సా స సా ని ప ।
- బృం - ద గో విం - ద శా నం - ద మా । ప రా జ రా త్రు క ।

మ రి సా - రి గ మ ॥
శ శ రా - నే - శ ॥ ॥జగ॥

2 స ని ప మా ని పా మ  రి స నీ రి పా । స ని ప పా ప రీ । స ని స పా మ ని ప ॥
నిగ మ నీ  ర జా మృ త జ పో ష క । ని మి ష వై రి వా । రి ద స మీ - ర ణ ॥

స ని స రీ రి సా  ప స  ని  పా మ గ మ । ప ప స సా ని పా ।
ఖ గ తు రం గ  స త్క వి హృ దా ల య అ । గ ణి త వా న రా ।

మ రి స సా  రి  గ  మ ॥
ధి ప వ జాం ఘ్రి యు గ ॥ ॥జగ॥

3. పా ని పా ని ప మ మా ప మా ప మ గ । గా మ  గా మ గ ప ।
ఇం ద్ర నీ  ల మ ణి  స న్ని భా  ప ఘ న । చం ద్ర సూ ర్య న య ।

నీ  ప గా మ పా ॥
నా ప్ర మే య వా ॥

పా ని ప స ని రి స మా రి స ని ప మా ।  గ మ ప స ని ప ప ని ।
గిం ద్ర జ న క స క  లే శ శు - భ్ర నా । గేం - ద్ర శ య న శ మ ।

ప మ రి స ప రి  గ  మ ॥
మ తై - రి ప - న్ను త ॥ ॥జగ॥

4. పా ని ప మ ప నీ ప మా ని ప మ ప ని | పా - మ మ ప మా |
పా ద పీ ఠ త పౌ ని శా ప న వ ప రి | పా - ల న త ర మం |

గ మ ప ని పా - ప ||
త్ర గ్ర హా ణ లో - ల ||

ప స రి సా స పా ప మ రి స నీ ప మ | ప సా ని ప ని సే రీ | రీ సా - ని ప మ ||
ప ర మ శాం త చి త్త జ న క జా ధి ప | స రో జ భ వ వ ర | దా - - అ ఖి ల ||
||జగ||

5. సా పా మా రీ స పా మ రి స ప మ | గా మ ప ని ప గా | మ పా మ రీ ప మ ||
సృ ష్టి స్థి త్యం త కా ర కా - మి త | కా మి త ఫ ల దా | స మా న గా త్ర శ ||

రీ ని ప మ రి సే ని ప మ రీ రి సా | ప సా సే పా రి గ | మ పా సా ని ప మ ||
చీ ప తి ను తా బ్ధి మ ద హ రా ను రా | గ రా గ రా జి త | క థా సా ర హి త ||
||జగ||

6. సా ని ఫ రీ స మ రి స ప పా మ రి స | మ మ ప మా మ ని ప |
స జ్జ న మా న సా - బ్ధి సు ధా క ర కు | సు మ వి మా న సు ర |

పా స స రీ సా స ||
సా రి పు క రా జ్ఞ ||

పా మ రి స ని పా సే ని పా రీ స ని ప | ప మ రి ప ని పా సే |
లా లి త చ ర ణా వ గు ణా సు ర గ ణ | - మ ద హా ర ణా వ |

సా ప పా మ గ మ ||
వా త న జ మ త || ||జగ||

7. సా - సా స పా రి ప నీ - సే పే ని | ప ప సే సా ని ప స | సే ని ప మ రీ ని ప ||
ఓం - కా ర పం జ ర కీ - ర పు ర | హా ర వ రో జ భ వ | కే - - శ వా ది రూ ||

ప మ రి సి ని ప మ రి సి సా ప సి ని పి | ప మ రి స సా ప ప |
- ప వా న వ రి పు జ న కాం త క క లా | - ధ ర క లా ధ రా |

ప ప ని సా రి గ మ ||
- త్ర ఘృ ణా క ర ళ ||

రి గా మ ప ని ప సా సి ని సి సి సా మ | మ రి సా రి ని స |
ర ణా గ త జ న పా ల న ను మ నో ర | మ ణ ని ర్వి కా ర |

ప ని మ పా మ గ మ ||
ని గ మ పా ర త ర || ||జగ||

8. ప మ రి స ని ప సా సా - మ రి స సా | స ప మ రి పా ని ప |
క ర ధృ త శ ర జా లా - సు ర మ దా | - వ హ ర ణా వ నీ |

ప ప మ రి సా ప మ ||
- సు ర సు రా వ న ||

ప నీ ని ప స స రి రి మ ప ని పా ప | స ని ప మ రి ని ప |
క పీ న బి ల జ మౌ ని కృ త చ రి త్ర | ప - న్న త శ్రీ త్యా - |

మ రి సా - రి గ మ ||
- గ రా - జ ను త || ||జగ||

9. ప పా ని ప మ ని ప మ మా ప మ గ మ రి | స రి స మ గ ప మ |
పు రా ణ పు రు ష న్వ వ రా త్మ జా - శ్రి త | ప రా ధి న ఖ ర - |

ని పా మ గ మ ప ని ||
ని రా ధ రా - వ ణ ||

ప పా సి రి స మ రి స రి స ని ప మ మ | గ గా మ ప ని ని ప |
వి రా వ ణా - వ ము ద శా శ ర ము వో - | హా రా వి హృ త శ్యా - |

మ రి స ప రి గ మ ||
గ రా జ స - మ్న త || ||జగ||

10. ప ప ని ప ప ని ప ప మ పా ని పా - ని | ప ప మ మా - ప మ |
అ గ ణి త గు ణ క న క చే ల పా - ల | వి ద శ వా - టు ణా |

మ ని ప మా స ని ప ||
- థ స మా న చ ర ||

మా పా మ గ మ పా మ రి స ప మ రి స | ని ప మ రి స సి ని ప |
ణా పా ర మ హి మా త్భు త సు క వి జ న | హృ - త్స ద న సు ర ము |

మ రి స ప మ ప స రి ||
ని గ ణ వి హి త క ల ||

స సా ని స రి సా మ రి స పా మ రి స | ని పా ప మ ని పా |
శ నీ ర ని ధి జా ర మ ణ పా వ గ జ | నృ సిం హ వ ర శ్యా |

రి పా సా ని ప మ ||
ద రా జా ది ను త ||

ప ప ప నీ ప ప మ గ మ ప ని సి | ని పా ని | సా - - ||
జ గ దా - - - - - - నం - - | ద శా ర | శా - - ||

అవతారిక :

ఈ కీర్తనము నందు "స్నాన ధ్యాన యోగ జపాదులు చేయువారికి నీవు ముక్తి నిచ్చుచున్నావు. సీతానాయకా, పరులను వేడను. నిన్నే భజనసేయు వాడను." అని శ్రీరామ చంద్రునికి త్యాగరాజస్వామి విన్నవించు కొనుచున్నారు.

అయ్యావారు ఇతర రచనలలో వారు వెల్లడించిన కొన్ని భావములను గుర్తునకు తెచ్చుకొనినచో, భక్తిమార్గమున తప్ప వేరొక మార్గమున ముక్తిని సాధింప జాలమనియు, స్నాన ధ్యానాదులు, జపతప యోగాది సాధనలు పరమాత్మని యందు భక్తి లేని వైనచో క్షణికములగు సిద్ధులనిచ్చిన నిచ్చునేగాని వాటివలన జన్మరాహిత్యము కలుగదనియు, జీవులు పర మాత్మని యందు లగ్నమనస్కులై నామకీర్తనమును చేసికొనుచూ నుండినచో ఆ దేవుని కృప కలుగుననియు, సంగీతమునందు భక్తి భావమున పరమాత్మని కీర్తించినచొ అది ఉత్త మోత్తమ మనియు పదే పదే చెప్పిరని మనకు బోధపడుచున్నది. ఇందు 'స్నాన జప తప యోగాదులయందు నిష్ణాతులైనవారు నీ యందు భక్తిని గలిగి యుండుట వలననే వారికి నీ కృపకలుగు చున్నదే' అని చెప్పుకున్నారని తోచుచున్నది.

నాట - ఆది

ప. నిన్నే భజన సేయువాడను ! ॥ని॥

అ. ప పన్నగ శాయి పరులను వేడను ! ॥ని॥

చ. స్నానాది జప తప యోగ త్యాగ సమాధి సుఖప్రద సీ
తా నాధా సకలలోక పాలక త్యాగరాజ సన్నుత ! ॥ని॥

ప. గా - - - - గ మ ప మ | గా మ గ | ప మ మ రి ప ప ||
ని - - - - - - - - | న్నే - - | - - - - రజ ||

రి - - పా గ మ పా | ప ని ప మ పా మ | గ మ ప మ గ మ రి స ||
వ - - - సే - - | - - - యు - - | వా - - - డ - ను - ||

2. రి స ని ధ పా గా గ మ ప మ | గా మ గ | ప మ మ రి స స ||
ని - - - - - - - - - | న్నే - - | - - - - రజ ||

రి - - పా గ మ ప ని | సా - ని పా - మ | గ మ ప మ గ మ రి స ||
వ - - - సే - - - | - - - యు - - | వా - - - డ - ను - || ||ని||

౧. ప. నీ నీ నీ ప ని సి ని | ప ని స ని ప మ గ మ | ప దా ప ప సా ని ||
వ - - న్న - - - | - - - - గ - - - | శా - - - - - ||

సా - - - - - - | - - - - | స ని ప మ గ మ ప ని ||
యి - - - - - - | - - - - | - - - - - - - - ||

నీ నీ నీ ప ని సి ని | ప ని స ని ప మ గ మ | ప దా ప ప సా ని ||
వ - - న్న - - - | - - - - గ - - - | శా - - - - - ||

సా - - - - ప ని స ని | సి రీ రి | స ని ప మ గ మ రి స
యి - - - - వ - రు - | ం వేద | శే - - - ను - - - |

చిట్ట స్వరము :

ని స గ గా మ గ మ | గ మ ప మ | - ప మ ప ||
మ ప ని పా ని ప ని | మ పా మ | గ మా గ ||

స రి స స గా గ | మా మ ప | - ప నీ ||
ని పా ని పా - మ | గ మ ప మ | గ మ రి స || ||నిన్నే||

చ. పా పా ప మ మ ప ని ప | మా మ మ ప మ గా | గ మ ప మ గా ||
స్నా నా ది - జ - ప - | - త - ప - - | యో - - - గ ||

పా - మ గ మ ప మ రి స ప మ రి స | రి స స గ | మ ప పా ||
ధ్యా - - - - - - - గ స మా - - - | ధి సు ఖ - | ప్ర ద సీ ||

నీ నీ నీ ప ని స ని | ప ని స ని ప మ గ మ | ప దా ప ప సా ని ||
శా నా ధ స క ల - | లో - - - క - - - | పా - - ల - - ||

సా - - - - ప ని ప ని | స రి రిం | స ని ప మ గ మ రి స ||
శ - - - - త్యా - గ - | రా - జ | స - - - న్ను - త - || ||నిన్నే||

శ్రీ

**అవతారిక :**

ఈ కీర్తనము అయ్యవారి పంచరత్న కీర్తనములలో నొకటి. ఇందు పరమాత్ముడగు శ్రీరామ చంద్రుని గుణ గణములను మహిమాతిశయములను వర్ణించుచూ "దిన దినమును మనసు నందు నిన్ను కనుగొనుచున్ననూ, కనకన రుచిరా కనకవసన నీ రూపము"

"పాలుగారెడి నీ మోమున సర్వమంగళములును, సౌందర్యములునూ కటాక్షములునూ ఒలుకుచుండును, అది కనకన రుచిరా"

మా తల్లి జానకి నిన్ను తన కళకళ లాడెడి ముఖముతో ఓర కన్నులను జూచుచున్నది. అయ్యా నిన్ను కనకన రుచిరా !

నీవు బాలసూర్యుని కాంతి వంటి చేలము గట్టి మణిమయములగు మాలికలను మెడ నిండ నలంకరించుకొని తామర రేకుల వంటి అందమగు కన్నులతో అద్దముల వంటి కపోలములతో నొప్పెడి ముఖమునకు సొంపు నినుమడింప జేసెడి కిరీటమును ధరించియున్నావు. అట్టి నిన్ను ఎల్లప్పుడునూ మనసారగ కనకన రుచి యగునురా !

"ఒకప్పుడు సవతితల్లి యగు సురుచిచే కర్ణ శూలముల వంటి మాటలను పడి యోర్చుకొనలేక ధ్రువ కుమారుడు నిన్ను ధ్యానించి నీ వలన సుఖపడలేదా ? అట్లే నాకును నిన్ను కనకన రుచియగు చున్నదిరా"

"మృగ మదమగు కస్తూరితో దిద్దిన తిలకము విరాజిల్లుచున్న ఫాలముతో నుండెడి నీవు జటాయువను పక్షిరాజునకు మోక్షమిచ్చితివి. రామదూతయైన పవమానసుతుడగు ఆంజనేయుడు నీ మహిమలను వర్ణించి చెప్పుకొను చున్నప్పుడు విని యానందించెడి జనకరాజ పుత్రికవలె నాకును నీపై యాస కలుగుచున్నది. నిన్ను కనకన రుచిరా."

నీవు సమస్త సుఖములనూ యిచ్చువాడవు. విముఖులగు వారికి మేఘములకు గాలి వంటి వాడవు. దేవతలకు సురభూజమగు కల్పతరువు వంటి ఆప్తుడవు సమస్త శాస్త్రములు, వేదపురాణేతి హాసములు గౌరవించుచున్న గుణగణములు గలవాడవు. చిదానంద రూపుడవగు నీవు ఖగతురంగుడవు. పరమ దయా శాలివి యగు ఓ ధృతరథాంగా ! నీవు కరుణా సాగరుడవు. దీనుల భయములను పోగొట్టెడి వాడా ! రఘువరా ! నిన్ను కనకన రుచియగు చున్నదిరా !"

నీ యందలి భక్తితో గూడిన ప్రేమతో నీ పదములను పట్టి సేవించెడి ఆంజనేయుడు సాక్షి. నిరంతరము రామనామ స్మరణమను సుధా రస రసికుడగు పరమ శివుడు సాక్షి. ఇంకనూ నారదుడు, పరాశరుడు, శుకుడు, శౌనకుడు, పురందరుడగు ఇంద్రుడు, పర్వత రాజకుమారి యగు గౌరి, భూసుత యగు సీతమ్మ మొదలగు నీ భక్తు లందరును సాక్షులు. ఆనందమను పాల సముద్రము నందు నిమగ్నులై యుండు వారందరకునూ నిన్ను చూచుటయందు బ్రహ్మా నంద సుఖము కలుగుచున్నదనుటకు సాక్షులు అట్లే నాకునూ కనకన రుచియగు చున్నదిరా."

ఎల్లప్పుడునూ నీ యందు ప్రేమ గలవాడగు త్యాగరాజనుతుడవైన వరదుడవగు నీ ముఖ సౌందర్యము కుముద హితుడగు చంద్రుని మించియున్నది. అట్టి నిన్ను కనకన రుచిరా" అని అంతర్ముఖులగు పరమ యోగులకు మాత్రము చెప్పబడుచున్న ఆత్మదర్శనమును పొందిన ద్రష్టలగు అయ్యవారు హృదయ కమలము నందు అనునిత్యము దర్శించెడి ఆ శ్రీరామ చంద్రుని మనసార యీ కీర్తనము నందు కీర్తించుకొన్నారు

రాగ లక్షణము :

వరాళి అతి ప్రాచీనము. ఇప్పటి వాడుక ప్రకారము ఇది 49వ మేళము. సంపూర్ణ సంపూర్ణము. మేళకర్తల యావిర్భావమునకు పూర్వము నుండియు వాడుక యందుండుటచే దీనిని ఝాల వరాళి యను పేరుతో మేళకర్తల యందు చేర్చుకొన్నారు. కాని వరాళి యనునది ప్రాచీన కాలమున ప్రచారములో నున్న ఒక భాషాంగ రాగముగా తోచుచున్నది. పలువుర మహానుభావులైన క్షేత్రజ్ఞులు, భక్త శిఖామణి యైన భద్రగిరి రామదాసులవారు చెప్పిన రచన లనేకములు నేటికినీ సంప్రదాయ సిద్ధముగా వాడుక యందున్నవి అందు 'స గ రి గ మ ప ద ని సీ' అనునప్పుడు చతుశ్రుతిరిషభము, సాధారణ గాంధారము పలుకుచున్నవి తిరిగి అవరోహణము నందు 'ప మ గా రి స' అనునప్పుడు శుద్ధ గాంధారముగా చతుశ్రుతి రిషభస్థానము నందు కంపితముతో సాధారణ గాంధారమును స్పృశించుచు దిగుచున్నది. ఘనరాగ పూర్వపంచకము నందలిది యగు ఈ రాగమున చిట్టతానములు మొదలగునవియు కలవు, వానియందు కూడ 'స గ రి గ మ ప' ప్రయోగము లిట్లే యున్నవి. ఇందలి గమక వరికాదులు కొంత కష్ట సాధ్యములే. దీనిని విజమునకు గురువులు శిష్యులకు పాఠము చెప్పరాదని ప్రతీతియు కలదు.

వరాళి - ఆది

ప. కనకన రుచిరా కనక వసన నిన్ను ! ||కన||

అ. ప. దిన దినమును మనసున చనువున నిన్ను ! ||కన||

చ. పాలుగారు మోమున శ్రీ యపార మహిమదనరు నిన్ను ! ॥కన॥

2. తళ తళ మను ముఖకళ గలిగిన సీత
కులుకుచు నోర కన్నులను జూచే నిన్ను ! ॥కన॥

3. బాలార్కాభ సుచేల మణిమయ మాలాకృత కంధర సర
సి జాక్ష వరకపోల సురుచిర కిరీటధర సంతతంబు మనసారగ ! ॥కన॥

4. సాపత్ని మాతయౌ సురుచిచే కర్ణశూల మైనమాట వీనుల
చురుక్కన తాళక శ్రీహరిని ధ్యానించి సుఖింపగ లేదా యటు ! ॥కన॥

5. మృగ మద లలామ శుభనిటల వర జటాయు మోక్షఫలద పవమాన
సుతుడు నీదు మహిమదెల్ప సీత దెలిసి వలచి సొక్క లేదా రీతి నిన్ను ! ॥కన॥

6. సుఖాస్పద విముఖాంబుధర పవన విదేహ మానస విహారాప్త
సుర భూజ మానిత గుణాంక చిదానంద ఖగతురంగ ధృతరథాంగ
పరమ దయాకర కరుణాలయ భయాపహార శ్రీ రఘుపతే ! ॥కన॥

7. కామించి ప్రేమ మీఱ కరముల నీదు పాదకమలముల బట్టుకొను
వాడు సాక్షి రామనామ రసికుడు కైలాస సదనుడు సాక్షి
మఱియు నారద, పరాశర, శుక, శౌనక పురందర నగజాధరజ
ముఖ్యులు సాక్షిగాద సుందరేశ సుఖ కలశాంబుధి వాసాశ్రితులకే ॥కన॥

8. సతతము ప్రేమ పూరితుడగు త్యాగరాజ
నుత ముఖజిత కుముదహిత వరద నిన్ను ! ॥కన॥

౧. - - ప ప మ ద ప మ | గా గ రి రీ | సా - - ||
- - క న - క న - | రు చి - - | రా - - ||

పా ప పా ని̣ సా గ రి | గ మ పా | - పా ద ని - ||
- క న క వ - - | స - న | - ని ను - - ||

2. ద ప మా ప పా - మ ప ద ని ద ప మ | గా గ రి రీ | సా - - ||
- - - క న - - క - - న - - | రు చి - - | రా - - ||

- - ప పా ని̣ సా గ రి | గ మ పా ద ని | ద ప పా ద ని ||
- - క న క వ - - | స - న - - | - - ని ను - ||

3. నీ పా ప మ ప మ ప ద ని ద ప మ | గ గ మ ప ద ప ప మ | గ గ రీ సా ||
- క న - - - క - - న - - | రు - - - చి - - - | రా - - - ||

- - స రి గ రి స ని̣ స గ రి రి గ రి | గ మ ప ద నీ | - ప ద ని స రీ సీ ||
- - క - - న - - క - - వ - - | స - - - న | - ని - ను - - - ||

4. ని ద ప మ ద ని సా రీ సీ ని ద ప ద ని ద ప మ | గ మ ప ద ని స రీ సీ |
- - - - క - న - - - - - క - - న - - | రు - - - చి - - - |

ని ద ప మ గ గ రి ||
రా - - - - - - ||

సా స రి గ రి స ని̣ స గ రి రి గ రి | గ మ ప ద నీ | - ప ద ని స రీ సీ ||
- క - - న - - క - - వ - - | స - - - న | - ని - ను - - - ||

ని ద ప మ ప ద ని ద ప మ దా సీ ని ద ప మా | గా గ రి రీ | సా - - ||
- - - - క - - క - - క - - న - - | రు చి - - | రా - - ||

అ. ప. - - స సా - ని ద పా - మ | ప గ మా పా | ప ద ని స సా రి స ని ద ||
- - ది న - - ది న - - | ము - - ను | - - - - - - - - - ||

౨. పి ద ని సా రి స ని ద ప ద ని ద ప మ | ప గ మా పా | ప ద ని స గా ||
- ది - న - - - - - ది - - న - - | ము - - ను | - - - - - ||

౩. రి స స ని ద ని సా రి స ని ద ప ద ని ద ప మ | ప గ మా ధా | - ని సా ||
- - - - ది - న - - - - ది - - న - - | ము - - ను | - మ న ||

- - సా ని స గా గ రి రి సా | స ని స ని సా | ద ని సా రి స ని ద ||
- - సు - న - చ - ను - | వు - - - న | ని - ను - - - - ||

పా ప మ ప ద ని ద ప మ ధా స ని ద ప మా | గ గ ప మ ద మ గా |
- - - క - - న - - క - - న - - | రు - - - - - - |

గ రి రి సా ||
చి - - రా ||

చ. పా - - - - పా | - - పా | - - మ ప ||
పా - - - - లు | - - గా | - - రు - ||

ద ప మ ప ద ప మ మ | గా - - | రి - రి ||
- - మో - - - ము - | న - - | శ్రీ - య ||

పా - - - - గ రి | - స న్రీ | సా న్రీ ||
పా - - - - ర - | - - మ | హా మ ||

సా రి గా రి రి | పా పా | - మ ద ద ||
ద న రు - - | - - | - ని - న్ను ||

ప మ ప ద ని ద ప మ దా స ని ద ప మా । గ గ ప మ ద మ గా ।
- - క - - న - - క - - న - - । రు - - - - - - - ।

గ రి రీ సా ॥
చి - - రా ॥

చ. ౨. గ గ ప మ ద ప ని ద । స ని రి రి । స ని సా ॥
త ళ త ళ మ ను ము ఖ । క ళ క ళ । గి న సి ॥

రి ని స ద ని ప ద ని । సా ని ద । ప ద ప మ ॥
త కు లు కు చు నో - ర । క న్ను ల । చు ఱూ చే - ॥

గ మ ప ద ని ద ప మ దా స ని ద ప మా । గ గ ప మ ద మ గా ।
ని న్ను క - - న - - క - - న - - । రు - - - చి - - ।

గ రి రీ సా ॥
రా - - - ॥

చ. ౩. పా మా ప ద ప మ । గా గా । రి గ మ ప ॥
జా లా ర్కా - భ సు । చే లా । మ ణి మ య ॥

దా మా గా రి రి । స రి గ రి । రీ స రి ॥
మా లా లం కృ త । కం - - ధ । ర స ర ॥

గ రీ స మ ప ద ప । - మ ప మ । ప ద ని స ॥
సి జా ఉ వ ర క పో । - ల సు రు । చి ర కి రీ ॥

- రి ని ద ప ద ని ద । - ప మ ప । మ ప ద ని ॥
- ట ధ ర సం - త తం । - బు మ న । - సా - - ॥

ద మ ప ద ని ద ప మ దా స ని ద ప మా । గ గ ప మ ద మ గా । గ రి రీ సా ॥
ర గ క - - న - - క - - న - - । రు - - - చి - - । రా - - - ॥

4. సా - పా మ ప ద | ప మా ప | మ గ గా ||
సా - ప త్ని మా - | త యౌ సు | రు చి చే ||

రి గ మ పా ద స రి | గ రి స | మా గ రి ||
క - ర్ణ శూ ల మై - | న మా ట | వీ ను ల ||

ద పా మ స నీ ద | గ రి రి | గ రి సా ||
చు రు క్క న తా ళ | క శ్రీ హ | రి ని ధ్యా ||

రి గా రి స రి గా | రి స సా | ని దా ద ||
- నిం చి సు ఖి యిం | ప గ లే | - దా య ||

ప మ ప ద ని ద ప మ దా స ని ద ప మా | గ గ ప మ ద మ గా | గ రి రి పా ||
టు - శ - - న - - శ - - న - - | రు - - - చి - - | రా - - - ||

5. రి గ మ ప ద నీ ద | ప మ గ రి | - స ని ధ ||
మృ గ మ ద ల లా మ | శు భ ని ట | - ల వ ర ||

ని సా రి గా - రి | రి స మ ప | ద పా మ ||
జ టా యు మో - క్ష | ఫ ల ద ప | వ మా న ||

రి గ మ పా ద ప ద | ని సా రి | గా గ గ ||
సు తు డు నీ దు మ హి | మ దె ల్ప | సీ త దె ||

రి స ని స రి సా ని | దా దా | పా - ద ||
లి సి వ ల చి సొ క్క | లే దా | రీ - తి ||

ప మ ప ద ని ద ప మ దా స ని ద ప మా | గ గ ప మ ద మ గా |
ని న్ను శ - - న - - శ - - న - - | రు - - - చి - - |

గ రి రి సా ||
రా - - - ||

6\. స నిద పమగ రి | - సని ధ | ని పరిరి ||
సుఖాస్పద విముఖాం | - బుధర | ప వనవి ||

గా - రి రి మప | దా మా | గా రి ||
దే - హమా నస | వి హా | రా త్ర ||

సరి గా రి రి స | దమ గా | రి స ని ||
సుర భూ జ మా ని | తగు ణాం | క చి దా ||

దపమ గ రి రి గా | రి స రి గ | రి - రి ||
నం - ద ఖ గ తు రం | గ ధృ త ర | ధాం - గ ||

స రి స రి ని దని | పదమా | పదమగ ||
ప ర మ ద యా క ర | క రు ణా | ర స వ రు ||

రి స రి గ రి స | పా సా | సా ని ద ||
ణా ల య భ యా ప | హ రా | శ్రీ ర ఘు ||

పమ పద నిద పమ దా స నిద పమా | గగ పమ దమ గా | గ రి రి సా ||
ప తే క - - న - - క - - న - - | రు - - - చి - - | రా - - - ||

7\. పా - పా మ మా | ప దా ప | ద ద ప మ ||
కా - మిం చి ప్రే | మ మీ ర | క ర ము ల ||

గా రి గా రి స రి | గ రి గ | రి స రి ని ||
నీ దు పా ద క మ | ల ము ల | బ ట్టు కొ ను ||

మా గా - రి గ మ | ప ద మ ద | పా - - ||
శై లా - ప స ద | ను డు పా - | డీ - - ||

స రి గ రి - ప మ | గ రి - | ద ప మ గ ||
మ రి యు భా - ర ద | ప రా - | శ ర శు క ||

రి ని ద ప మా స | ని ద గ రి | - రి గ రి ||
శా న క పు రం ద | ర వ గ జా | - ధ ర జ ||

రి గ రి రి సా రి గ | - రి స రి | గ రి స ||
ము - ఖ్యు లు పా [illegible] గా | - ద సుం - | ద రే శ ||

ని స రి రి సా ప ద | ని ద పా | మ ప ద ప ||
సు ఖ క ల శాం బు ధి | వా - సా | శ్రి తు ల - ||

ద మ ప ద ని ద ప మ దా సి ని ద ప మా | గ గ ప మ ద మ గా | గ రి రి సా ||
కే - శ - - న - - శ - - న - - | రు - - - చి - - | రా - - - ||

8. - - - ప ప ప ప మ | పా ద ప మ రి గా | - రి గ మ ప ద ని ||
- - - స త త ము - | ప్రే - - - - మ | - పూ - - - - - ||

ద ప మా గ ప మ ప ద ని ద ప మ | పా ద ప మ రి గా | గ రి రి సా ||
- - - రి తు - డ - - గు - - | త్యా - - - - గ | రా - - జ ||

- - స స ని గ రి గా | గ మ ప ద | మ ప ద ని ||
- - ను త - ము - ఖ | జి - త - | కు - ము - ||

సా స రి గ రి స రి గ రి స ని | సా రి స ని ద దా | - ప ద ని స రి ||
ద హి - త - వ - - ర - - | ద - - - - - | - ని న్ను - - - ||

గ రి స ని ప ద ని ద ప మ దా స ని ద ప మా | గ గ ప మ ద మ గా |
- - - - శ - - న - - శ - - న - - | రు - - - చి - - |

గ రి రి సా ||
రా - - - ||

**అవతారిక :**

సర్వ జీవులయందును అంతరాత్ముడై యుండెడి పరమాత్ముని కరుణ యిట్టిది సుమా యని చెప్పుచూ "పరమాత్ముడు నీలోనే యున్నాడు. అతడు దయతో నిన్ను ఉద్ధరించుమనే యుండును. నీవు నీలోగల పరమాత్ముని వాణి వినవలెను. తెలిసి యాతని యాజ్ఞలను పాలించవలెను. సూర్యుడు ప్రత్యక్ష దైవమనియు, అనృతములాడ కూడదనియు అల్పులగు వారిని, ప్రభువులను ప్రయోజనముల నాశించి యాచించరాదనియు, జ్ఞానవంతుడవై పర హింసలు చేయక ప్రకృతి సిద్ధమగు సాత్వికాహారమును భుజియించుమనియు, తామసగుణములను పెంపొందించెడి మత్స్య మాంసాదులను భుజియింపరాదనియు, జీవన్ముక్తుడవై తిరుగుచూ ఈషణత్రయమును వదలి సుఖ దుఃఖములను సమముగా నెంచుకొను మనియు, వంచన సేయక, పరులతో బొంకక, చంచల చిత్తుడవుగాక సాక్షి భూతుడగు పరమాత్ముడు నీలో నున్నాడని తెలిసి అంతర్వాణిని ఆరాధించి బ్రతుకుటయే ముక్తియనియు తెలిసికొనుము. ఇది పరమాత్ముని కరుణా కటాక్షము వలననే మనకు తెలియుచున్నది" అని అయ్యవారు మానవుల యందు సద్బుద్ధి కలిగి యుండుటకును, కలుగకుండుటకును గల కారణముల నెంతో హృద్యంగముగా యిందు వివరించి యున్నారు.

వరాళి - ఆది

ప. కరుణ ఏలాగంటే నీ విధమే కల్యాణ సుందర రామా ! ॥క॥

అ. ప. పరమాత్ముడు జీవాత్ముడు యొకడై
బరగు చుండు భక్త పరాధీనుని । ॥క॥

చ. అనృతంబాడడు అల్పుల వేడడు
సున్నపుల గొలువడు సూర్యుని మఱవడు ! ॥క॥

2. మాంసము ముట్టడు మధువును త్రాగడు పర
హింసల నేయడు రొయుకను మఱవడు ! ॥క॥

3. మూడీషణముల వాడడు జీవన్ము
క్తుడై తిరుగు ముదమును జూపడు ! ॥క॥

4. వంచన సేయడు పరులతో బొంకడు
చంచల చిత్తుడై సౌఖ్యము విడువడు ! ॥క॥

5. సాక్షియని తెలిసియందు లక్ష్యము విడువడు కం
జాక్షుని త్యాగరాజ రక్షకుడైన వాని ! ॥క॥

ప. రి రి స ని సా గ రి | గా ప మ | గా రి రి ||
క రు ణ - ఏ లా - | గం చే - | ఈ వి ధ ||

సా - - రీ సా ని | ద ద ప మ | గ గ రి స ||
మే - - క ల్యా ణ | సుం - ద ర | రా - మా - ||

౨. రి రి స ని సా గ రి | గా ప మ | గా రి రి ||
క రు ణ - ఏ లా - | గం చే - | ఈ వి ధ ||

సా - - ప ద ని స రీ స ని ద | ప మ ప ద మ గ గా | గ రి రీ సా ||
మే - - క - ల్యా - - - ణ - | సుం - - - - ద ర | రా - - మ ||

౩. రి రి స ని సా గ రి | గా ప మ | గా రి రి ||
క రు ణ - ఏ లా - | గం చే - | ఈ వి ధ ||

స గ రి గ మ ప ద ని స ని దా గ గ రీ | స ని ద రీ స రీ స ని |
మే - - - - - - - క - ల్యా - - ణ | సుం - - - ద - ర - |

ద ద ప మ గ గ రి స ||
రా - - - మ - - - ||

రి రి స ని సా గ రి | గా గ పా మ | పా - - ||
క రు ణ - ఏ లా - | గం - - - | చే - - ||

అ ప. ప ద పా ప మ ప ద | నీ ద ప | ద ని సా ||
ప ర మా త్ము డు శి - | వా త్ము డు | ఒ క డై ||

స రీ స సా ని ద ప | ప మ ప ద మా | గా రి స ||
ప ర గు చుం డు భ - | క్త ప రా - - | ధీ ను ని ||

రి రి స ని సా గ రి | గా గ పా మ | పా - - ||
క రు ణ - ఏ లా - | గం - - - | చే - - ||

చ. పా ప మ ప ద ప మ | ప ద ని ద | స ని సా ||
పా - డి య ని తె లి | సి - - - | యుం - డు ||

స ని స గ గ రి రి స | స ని ద ని | సా - - ||
అ - - క్క ము - వి డు | వ - డు - | కం - - ||

ద సా ని స రి స ని | ద ని స ని | ద ప ప మ ||
జా - డు ని - - - | త్యా - - గ | రా - - జ ||

గా ప మ పా ద ని ద ప మా | ప ద మా గ గ | గ రి రి సా ||
ర - - డు - - కు - - | దై - - - న | వా - - ని ||

రి రి ప ని సా గ రి | గా గ పా మ | పా - - ||
క రు ణ - ప లా - | గం - - - | చే - - ||

**అవతారిక :**

"సముద్రమును బంధించినవాడా! నీవు యెల్లప్పుడును బ్రహ్మచే నుతింపబడు చున్నావు. భక్తులను పాలించెడి వాడవగు ఓ పంకజ లోచనా! నన్ను రక్షించుటకు యింకనూ యోచనా? పతితులను పాలించెడి వాడవు నీవు. నీబలమునకు హద్దులు గలవా? ఒక కోలతో సప్త సాలములను కూల్చిన వాడవు కాదా! మా పాపములను పోగొట్టలేవా? ఇందిరారమణుడ వగు ఓ శ్రీరామచంద్రా! నీవు సత్తమాత్రుడవు. నిత్యానంద కరమగు నీదయయే మాకు నిధి వంటిది. నీ పాదారవిందములను ధ్యానించి అధనమ్మును మేము పొందుచున్నాము. నీవు సచ్చరిత్రు లగు భక్తులను పాలించెడి వాడవు. నాగశయనుడవగు శ్రీహరివినీవే. ధరను నీవంటి దైవమును గానరా శ్రీరామచంద్రా!" అని అయ్యవారు రఘువంశోద్ధారుని కొనియాడుచున్నారు. ఇదియు దివ్యనామ సంకీర్తనములలోనిదగు ఒక రచన.

వరాళి - ఆది

ప. ధరను నీసరి దైవము గానరా రఘువర ! ॥ధ॥

చ. శ్రీదాజవందన సింధు బంధన
శ్రీదశరథ నందన శ్రితహృత్స్యందనరామ ! ॥ధ॥

2. పాప విమోచన పంకజలోచన
ప్రాపగుటకు యోచన భక్తపాలన ! ॥ధ॥

3. సాలవిదారణ సర్వలోకావన
పాలయ చంద్రానన పతితపావన ! ॥ధ॥

4. ఇందిరా భాగ్యమా ఇనకులోత్తమా
చందము కనుపింపుమా సత్తా మాత్రమా ! ॥ధ॥

5. పాదారవిందము భావన కందము
నీదయ ధనబృందము నిత్యానందము ! ॥ధ॥

6. వాగీశ సన్నుత త్యాగరాజార్చిత
నాగశయన పాలిత నత సుచరిత రామ ! ॥ధ॥

ప. - ప ద ని సా - - | దా స ని ద ప | పా - మ గ మ ||
- ధ ర ను నీ - - | స రి - ద్రై - | - - - వ ము ||

ప ద మా గా గ రి రీ సా | స గ రి గ మ | ప ద ని స రి స ని ద ||
గా - - - న - - ర | ర - ఘు వ - | ర - - - - - - - ||

ప మ ప ద ని సా - - | - గా గ రి రీ | సా - - ||
- - ధ ర ను నీ - - | - స రి - - | - - - ||

చ. 1. పా - ప మ ప ద పా ప మ | గా గ రి రీ | సా - - ||
శ్రీ - ద - అ జ వం - | ద - - - | న - - ||

సా - ని ధ ధ ధ గ గా | మ ప ద ప ప మ గా | గ రి రీ సా ||
సిం - - - ధు బం - - | ధ - - - - - - | న - - - ||

పా మ పా - ప ద ప ద ని | సా - ని గ గ | గ రి రీ సా ||
శ్రీ - - - ద శ ర థ - | నం - - - - - | ద - - న ||

ప ద ని స రి స ని ద | పా - - | ప ద ని స రి స ని ద ||
శ్రిత హృ - త్స్యం - - ద | నా - - | రా - - - - - - - - ||

ప మ ప ద ని సా - - | - గా గ రి రీ | సా - - ||
మ - ధ ర ను నీ - - | - స రి - - | - - - ||

చ. 2. పా - ప మ ప ద పా ప మ | గా గ రి రీ | సా - - ||
వా - - - గీ - - శ - | ప న్ను - - | త - - ||

సా - ని ధ ధ ధ గ గా | మ ప ద ప ప మ గా | గ రి రీ సా ||
శ్యా - - - గ రా - జా | - - - - ర్చి - - | త - - - ||

పా మ పా - పద పదని | సా - ని గా | గ రి రి సా ||
వా - గ - శయ - న - | పా - - - | తి - - త ||

ప ద ని స రి స ని ద | పా - - | ప ద ని స రి స ని ద ||
న త ము చ రి - - - | త - - | రా - - - - - - - ||

ప మ ప ద ని సా - - | - గా గ రి రి | సా - - ||
మ - ధ ర ము ని - - | - న రి - - | - - - ||

**అవతారిక :**

ఈ కీర్తనము నందు "మల్లెపూవు, వెన్న, దోసపండు, చిన్న చిలుకవంటి దగు నా మనసు నీకై ఆరాట పడుచు కష్టపడు చున్నది నీకు కరుణ రాక పోయినది గదా హరి హరీ, తల్లిదండ్రులు తమ బిడ్డలను పాలించుకొనని చో వారికిక దిక్కెవరు ?" అని అయ్యవారు ఆర్తితో శ్రీరామచంద్రుని వేడుకొనుచున్నారు. లలితములగు ఉపమానములతో అయ్యవారు చెప్పిన యీ కీర్తన దివ్యనామ సంకీర్తనముల యందలి దగు ఒక రచన.

వరాళి - ఆది

ప. పాహి రమా రమణ మాంపాహి సద్గుణ గణ హరే రామ ! ॥పా॥

చ. చింతమాన నీదు అసుమంత కరుణరాదు హరే రామ ! ॥పా॥

2. ఎంతని సైరింతు నన్నెంతని వేగింతు హరే రామ ! ॥పా॥

3. అహహ చిలుక కూన బ్రహ్మాస్త్రమునకు దగునా హరే రామ ! ॥పా॥

4. చేరి మల్లెపూవు గుండ్రాతి కోర్వలేదు హరే రామ ! ॥పా॥

5. దోసపండు కెట్టు రామ తోచు నినుపకట్ట హరే రామ ! ॥పా॥

6. దేవ దేవ వెన్న కత్తిదెబ్బ కోర్చుకొన్న హరే రామ ! ॥పా॥

7. తల్లిదండ్రి బ్రోవకుంటె తనయునికే ద్రోవ హరే రామ ! ॥పా॥

8. రాజ వర్య శరణ త్యాగరాజ వినుత చరణ హరే రామ ! ॥పా॥

ప. - ప దా ని సా స ని దా పా ప మ | పా - - | ద ద ప మ గా ||
- పా - హి ర మా - - ర మ - | ణా - - | మాం - - - - ||

- స రి గ రి స రి స రి | స పా మ | ద ద ప మ గ మ ||
- పా - హి - స - ద్గు ణ | గ ణా వా | రే - - - రా మ ||

చ. 1. - ప దా ని సా స ని దా పా ప మ | పా - - | ద ద ప మ గా ||
- చిం - త - మా - వ ని - - | దు - - | ఇ - - - ను ||

- స రి గ రి స రి స ని | స పా మ | ద ద ప మ గ మ ||
- మం - త శ రు ణ రా - | దు - హా | రే - - - రా మ ||

చ. - ప దా ని సా స ని దా పా ప మ | పా - - | ద ద ప మ గా ||
- రా - జ వ ర్య - శ - ర | ణ - - | శ్యా - - - గ ||

- స రి గ రి స రి స రి | ప పా మ | ద ద ప మ గ మ ||
- రా - జ వి ను త చ ర | ణ - వా | రే - - - రా మ ||

- ప దా ని సా స ని దా ద ద | గా గ రి రి | సా - - ||
- పా - హి ర మా - - - - | ణా - - - | - - - ||

**అవతారిక :**

"మనో వాక్కాయ కర్మలతో నిన్ను నేను కొలుచుటలేదా? సంతతము తన యంతరంగమున నీ చింతలేనివారు అసురులు. నిన్ను తలచి నీ నామమును స్మరింపని జన్మ వృథా మానవులకు నీ చరణ భక్తి దొరకరాని విధి. అంతశ్శత్రులగు అరుగురిని అణచి నన్ను రక్షించునది నీవేకదా, నీవు ముని మనోభి రాముడవై భక్తులను రక్షించెడి వాడవు. అట్టినీకు నా యందు దయగలుగ దేలనయ్యా" అని శ్రీరామచంద్రుని అయ్యవారు యీ కీర్తనము నందు వేడుకొను చున్నారు. ఇదియు దివ్యనామ సంకీర్తనముల యందలి దగు ఒక రచన.

వరాళి - ఆది

ప. పాహి పరమాత్మ సతతం మాం! ॥పా॥

చ. రామ సకల రిపు భీమ ముని మనోధ్దామ త్రిజగదభి రామ! ॥పా॥

2. భాగ్యదాయకారోగ్యకర సు వైరాగ్య భక్తజన యోగ్య! ॥పా॥

3. రామచంద్ర నీ నామ మందు నిజ ప్రేమలేని బ్రతు కేమి! ॥పా॥

4. సంతతంబు తన యంతరంబున నీ చింతలేని వాడెంత! ॥పా॥

5. దొరక రాని నీ చరణ భక్తియే మఱిన మానవు డసురుడె! ॥పా॥

6. అరు శత్రులను దూరుచేసి నను గారవించు వారు లేరు! ॥పా॥

7. మనసున నొకటి వచనమున వేఱె వినయము లాడు కొని నానా! ॥పా॥

8 బాగుగాను శ్రీ త్యాగరాజ నుత నాగరిక సను వేగ! ॥పా॥

ప. సా స ని స ని దా పా ప మ | ద ని సా | స ని ద ప మ ప ద ని ||
పాహి - వ - ర మాత్మ - | స త తం | మాం - - - - - - - - ||

చ. పా ద ప ప మ గ గ | గా మ ప | ప మ గా ||
రా ము స క ల రిపు | భీ ము ము | ని మ నో ||

రి స ని స గ రి గ మ | ప ద ని స | స ని ద ప మ ప ద ని ||
ద్ధా - మ త్రి జ గ ద భి | రా - - మ | మాం - - - - - - - ||  ||పా||

చ. 8. పా ద ప ప మ గా | గా మ ప | ప మ గ గ ||
బా గు గా - మ శ్రీ | త్యా గ రా | - జ ను త ||

రి స ని స గ రి గ మ | ప ద ని స | స ని ద ప మ ప ద ని ||
వా - గ శీ - శ ము గ | వ ను వే - | గ - - - - - - - ||

సా స ని స ని దా పా ప మ | ద ని సా | - - - - ||
సా హి - వ - ర మా త్మ - | స త తం | - - - - ||

**అవతారిక :**

పరమ పురుషుడవగు నిన్ను శరణను కొన్నాను. నన్ను వేగముగా రక్షింప రాదా నీవు కరుణారస పూర్ణుడవు. నీకెందరో భక్తులున్నారు. ఓ సువర్ణ వాహనా! ధరణి తనయపై నీకు గల ప్రేమ అనంతము. నాయందు అట్టి కరుణ చూపవే. మరకత మణివర్ణా! "శ్రీరామా, నాయన్నా" అని అయ్యవారు లాలనగా శ్రీరామచంద్రుని అర్థించుచున్నారు.

ఇందు బిన్న అను పదము అయ్యవారు ప్రయోగించియున్నారు. ఈ పదము యిప్పటికిని నెల్లూరు ప్రాంతము నందు 'తొందరగా, వేగముగా,' అను అర్థమున వాడుచున్నారు. తెలుగునందు యిట్టి పదములను కొన్నిటిని అయ్యవారి కీర్తనలయందు మనము గమనించవచ్చును.

వరాళి - ఆది

ప. మరకత మణివర్ణ రామనన్ను
మరవక నాయన్న! ॥మ॥

అ ప. పరమపురుష బిన్న బ్రోవుము దే
వర శరణను కొన్న!

చ. వరభక్త సుపర్ణ వాహన
కరుణారస పూర్ణ
ధరణీ తనయకున్న ప్రేమరసము
త్యాగరాజు కీవన్న! ॥మ॥

ప. - - - ప ప ప పా | పా - మ గా | గ రి రీ ||
- - - మ ర క త | మ - - ణి | వ - - ||

సా - - - - గా | గ పా మ పా | మా పా ద ని ||
ర్ణ - - - రా | - - - మ | న న్ను - - ||

2. ద ప మా ప ప ప పా | మా పా ద ని | ద ప ప మ గ గ రీ ||
- - - మ ర క త | మ ణి - - | - - - - వ - - ||

3. సా - ద సీ ని దా పా - మ | గ మ ప ద ని సీ ని ద | ప మ గా గ రి రీ ||
ర్ణ - మ ర - క త - - | మ - - - ణి - - - | వ - - - - - ||

4. సా - ద స ని దా పా - మ | ప ద ని స రి స ని ద | ప మ గా గ రి రీ ||
ర్ణ - మ ర - క త - - | మ - - - ణి - - - | వ - - - - - ||

సా - - - - గా | గ పా మ పా | మా పా ద ని ||
ర్ణ - - - - రా | - - - మ | న న్ను - - ||

ద ప మా ప ద ప ద మ | మ ప ద ప ప ద మా | ద ని సా - ని ||
- - - మ రు - వ కు | నా - - - - - - - | య - - - - ||

సా - - - - - - | ద ని సా | స ని దా స ని ద ని || ద ప మా
న్నా - - - - - - - | రా - - | - - - మ - - - || - - - ||మ||

అ.ప. - - - ప ద ప దా | ని సా ని రి స ని ప | ద ని సా ||
- - - ప ర మ పు | రు - - ష - - - | - ధి న్న ||

- - స ని గా రి స | సా - ని ద ని | సా ద ని సా రి సి ||
- - శ్రో - - వు - | ము - - - - | - - - - - - ||

2. ని ద పా ద మ ప ద ప ద ద ప మ | గ మ ప ద ని స రి స | ని ద ని సా ||
- - - - - - ప ర మ పు - - - | రు - - - ష - - - | - - - వి న్న ||

- - గ గ ప మ గ గ రి సా | సా - ని ద ని | సా ద ని సా రి స ||
- - క్రో - - - - - పు ము | - - - - - | - - - - - - ||

ని ద పా ద మ గా రి సా | స గ రి గ మ | పా ద ని ద ప ప మ ||
- - - - - - దే వ ర | శ - - ర - | ణ - - ము - - - ||

పా - - ప ద ప ద ని | సా - - | ని స రి స స ని దా || ప ద మ
- - - - - - - - - | కొ - - | న్న - - - - - - - || - - - ||మ||

చ. - - ప పా ద ప మ | పా మ ప ద ప | మ ప ద ప దా ||
- - వ ర న - క్త | సు వ - - - | - - - - ర్ణ ||

ప మ ప మ ద ప ప మ గా గా | రి స ని | సా - - ||
- - వా - - - - - - - - | హ - - | న - - ||

- - గ గా రి సా | సా రి స ని స | సా రి స ని స ||
- - క రు ణా - | ర - - - - | స - - - - ||

గా గ మ పా ద ని ద ప ప మ | పా - - | - - - - ||
పూ - - - - - - - - - - | ర్ణ - - | - - - - ||

- - - ద ద ప దా | ని సా ని రి స ని ప | ద ని సా ||
- - - ధ ర ణి త | న - - య - - - | - కు న్న ||

- - స ని గా రి సా | సా - ని ద ని | ద ని సా రి స ని ద పా ||
- - ప్రే - - మ ర | ప - - - - | ము - - - - - - - ||

ప ద ప గా రి పా | ప గ రి గ మ | పా ద ని ద ప ద మ ||
- - - త్యా గ రా | జు - - ని - | కి - - - - - - ||

పా - - ప ద ని ద ని | సా - - | ని స రి స స ని దా ||
- - - వ - - - - | - - - | న్న - - - - - - ||

ప ద ప ప ప ప పా | పా - మ గా | గ రి రి ||
- - - మ ర క త | మ - - ణి | వ - - ||

సా - - - - - - | - - - - | - - - - ||
ర్ణ - - - - - - | - - - - | - - - - ||

**అవతారిక :**

ఈ కీర్తనము నందు "నీవువేగ రాకున్న నన్ను బ్రోచుటకు త్రోవయేమున్నదయ్యా? బాలురైన భక్తులు ధృవుడు, ప్రహ్లాదుడు మొదలగు వారిని నీవు రక్షింపలేదా? నిన్ను నేను నమ్మియుండలేదా? ధీరుడవగు నీకు యిది మరియాదా! అంతశ్శత్రువుల పోరును తీర్చెడి వారు నా కెవరున్నారయ్యా ఓ జానకీరమణా? నీ కరుణను ఒకింత నాపై చూపరాదా?" అని అయ్యవారు శ్రీరామచంద్రుని వేడుకొను చున్నారు ఇదియును దివ్యనామ సంకీర్తనములలోని ఒక రచన.

### వరాళి - ఆది

ప. రామ శ్రీరామ జయరామ గతకామ ! ॥రా॥

చ. దేవ ఏమిదోవ నన్ను బ్రోవ వేగరావ! ॥రా॥

2. బాల భక్తపాల సుగుణశీల బాలజాల ! ॥రా॥

3. ధీర సుశరీర నిర్వికార యేలుకోర ! ॥రా॥

4. ఆదరింప రాదా నమ్మలేదా మరియాదా ! ॥రా॥

5. ఆరు రిపుల పోరు దీర్చువారు ఎవరున్నారు ! ॥రా॥

6. రాయా మనసు రాయా మునిగేయా శుభదాయా ! ॥రా॥

7. వాదు కారాదు ఇక మీదు గతిలేదు ! ॥రా॥

8. చింత దీర్చుట కెంత సేవించ శ్రీకాంత ! ॥రా॥

9. నిన్న బ్రోచేనన్న బ్రోవకున్న విడనన్న ! ॥రా॥

10. వద్దు తప్పవద్దు ఏ పొద్దు మఱువ వద్దు ! ॥రా॥

11. శ్రీ జానకీ రాజ త్యాగరాజ కృత పూజ ! ॥రా॥

ప. ప ద ని ని పా స ని | దా స ని | ద ద ప మ ||
రా - మ - శ్రీ - - | రా - - | మ - - - ||

గ గ ప మ పా ద ని ద ప ప మ | గ గ గ రి రి | పా - - ||
జ య రా - మా - - - - - - | గ త గా - - | మా - - ||

చ. ప ద ని ని సా స ని | దా స ని | ద ద ప మ ||
జీ - వ - ఏ మి - | దో వ - | న - - న్న ||

గ గ ప మ పా ద ని ద ప ప మ | గా గ రి రి | సా - - ||
బ్రో - వ - వే - - గ - - - | రా - - - | వ - - ||

చ. 1. ప ద ని ని సా స ని | దా స ని | ద ద ప మ ||
శ్రీ - జా - న కి - | రా జ - | త్యా - గ - ||

గ గ ప మ పా ద ని ద ప ప మ | గా గ రి రి | స్వా - - ||
రా - జ - కృ - - త - - - | పూ - - - | జ - - ||

ప ద ని ని సా స ని | ద ప ద ని | స్వా - - ||
ధా - మ - శ్రీ - - | రా - - - | మ్మ - - ||

**అవతారిక :**

ఈ కీర్తనమునందు మధురభక్తి భావముతో శ్రీరంగనాధుని సేవించుచూ, కీర్తించుచూ, "ఓ రంగనాథా ! నిన్ను బంగారుపూలతో పూజింతును. శృంగారించి కౌగలించి చిరకాలము సేవింతును. నీ ముంగల నటియింతును. నీపై ముద్దుమాటలతో గేయములను చెప్పి సంగీతమును వినిపించుచు నీ కానందము కలుగు నట్లు చేయుదును. ఓ సత్తమాత్రమా ! నీ యందే గాని వేరెందునూ నాచిత్తము పోదు. అను తంపు మోహనాంగుడవగు అద్దంపు మోము గల రంగా ! నీవు నావద్ద యుండేదే బహుమేలు. అది చాలును. వారిజాక్షా" అని అయ్యవారు శ్రీరంగ నాధునితో విన్నవించుకొనుచున్నారు.

ఇందుగల సాహిత్యమును, దానికి అయ్యవారు కూర్చిన సంగీతమును, పదకవితా చక్రవర్తియగు క్షేత్రజ్ఞులవారి పదముల యింపు సొంపులు జ్ఞప్తికి తెచ్చుచున్నవి.

వరాళి - చాపు

ప. వద్ద యుండేదే బహుమేలు వారిజాక్ష ! ॥వ॥

అ. ప. అద్దంపు మోముగల రంగ అనుపమ మోహనాంగ ! ॥వ॥

చ. బంగారు పూల పూజింతు బాగుగా నిన్ను సేవింతు
శృంగారించి కౌగలింతు చిరకాల మారాధింతు ! ॥వ॥

2 ముంగలనే నటియింతు ముద్దుమాటల తేలింతు
సంగీతము వినిపింతు సారెకు నే సంతోషింతు ! ॥వ॥

3. సత్తమాత్రమా నీయందు చిత్తముగాని పోదెందు
తత్తరము దీర్చు కొందు త్యాగరాజ సఖుడందు ! ॥వ॥

ప. - - రి | సా - ని స గ రి || గ గ మ | పా - - ||
- - వ | ద్ద - - యుం - - || దే - - | దే - - ||

ద పా - మ | గ గ మ ప ద ప మ గ || గా - గ రి రి | సా - - ||
ఐ హి - - | మే - - - - - - - || - - - - - - | లు - - ||

సా స ని | ద ప ప మ || రి గ మ ప ద ని | సా - ని ద ప ప మ ||
వా - - | రి - జా - || - - - - - - - | - - - తు - - - ||

గ గ రి ప రి | పా - ని స గ రి || గ గ మ | పా - - ||
- - - - వ | ద్ద - - యుం - - || దే - - | దే - - ||

అ. ప. - - రి | సా సా - ని || దా - సా ని | ద ప ప ద మ ||
- - అ | ద్దం పు - - || మో - ము - | గ - ల - - ||

ద పా ద ని | సా - - || - - ప ద | ని స రి గ రి స స ని ||
రం - - - | గా - - || - - ఆను | ప - - - మ - - - ||

ద ద సా స ని | ద ప ప మ || గ గ మ ప ద మ | గ గ రి సా ||
మో - - - - | హ - వాం - || - - - - - - - | - - - గా ||

సా రి | సా - ని స గ రి || గ గ మ | పా - - ||
- వ | ద్ద - - యుం - - || దే - - | దే - - ||

చ. - - ద | పా పా || పా - | ప మ ప మ ప మ ప మ ||
- - బం | గా రు || పూ - | ల - - - పూ - - - ||

గ మ ప ద మ | గ గ రి సా || సా స ని | ప గ రి గ గ ||
జిం - - - - | తు - - మ || - శా - | గు - - గ - ||

మా - | పా ద ని ద ప మ || గ గ గ మా - | పా - - ||
ని - | న్నే - - నే - - || విం - - - - | తు - - ||

- - రి | సా సా - ని || దా - సా ని | ద ప ప ద మ ||
- - శృం | గా రిం - - || చి - - - | కా - గ - - ||

ద పా ద ని | సా - - || - - ప ద | ని స̇ రి̇ గ̇ రి̇ స̇ స̇ ని ||
తిం - - - | తు - - || - - చి ర | కా - - - - - ల - ||

దా - సా ని | ద ప ప మ || గ గ మ ప ద మ | గ గ రి పా ||
మా - - - | రా - - - || ధిం - - - - - | తు - - ను ||

సా రి | సా - ని̣ స గ రి || గ గ మ | పా - - ||
- వ | ద్ద - - - యుం - || దే - - | దే - - ||

**అవతారిక :**

భక్త పరాధీనుడవగు నీతో నేమని విన్నవింతును. నీ భక్తుడనని యనుకొను చున్న నన్ను చూచెడి వారు చులకన చేయుచున్నారు. దుర్జనుల సంగతిని తగిలి యుంటిననియను కొంటివా? అట్లయిన సజ్జనులకు మాత్రము కలిగెడి నీ భక్తి నా కెట్లు కలిగినది. నేను సన్మార్గమును అనుసరించుచున్ననూ నన్ను అడ్డగించు చున్నారు జనులు. ఈ కలి మానవులు కోప తాపములకులోనై నీ తత్వమును తెలియలేకున్నారు. తామరాకుపై నీటివలె నుండెడి ప్రపంచము రీతిని నీవు నన్ను చూడకుమీ రామా, నేను నీవే దిక్కని యెంచుకొంటిని. నీ మనసున వేరేదో తలచుకొను చున్నావేమో కదా. నా బ్రతుకు గచ్చముండ్ల పొదల యందు తగిలిన బట్టరీతి తీయ వశముగాకున్నది గదా! భవమునందు అచ్చుగా తగిలి యున్నదా నా మనసు? అట్లైన నీ యందేల తగిలియుండునురా రామా? నీకై చేయు నా పూజలు, సేవలు, అహి రాజ శయనుడవగు నీకే యహితములైనవా? భూమి జాదులైన నీ వారలవలె నన్నొకింత దయతో చూచిన నీ మహిమకు తక్కువగునా? నీ గుణములనే గానము చేసెడి నన్ను మన్నింపరాదా? నన్నాశ్రయించినవారి శత్రువులను దునిమి రక్షించెడి వాడవే శ్రీరామా!" అని అయ్యవార్లు రామచంద్రుని వేడుకొనుచున్నారు. ఇదియు దివ్యనామ సంకీర్తనములలోని రచనయే.

వరాళి - చాపు

ప. శ్రీరామ జయరామ శ్రితజన రిపు భీమ
శృంగార గుణధామ ఓ రామ! ॥శ్రీ॥

చ. చూచిన వారికి చులకనగా దోచ న
న్నేచుట కిక న్యాయమా ఓ రామ! ॥శ్రీ॥

2. దుర్జన ఘోయిష్ఠమున దగిలిన నే
సజ్జనుడెట్లాదునో ఓ రామ! ॥శ్రీ॥

3. ఏదారి బోయిన నాదారి కడ్డము
వాదాడెదరు గాని ఓ రామ! ॥శ్రీ॥

4. కలి మానవులు వెర్రి చలమున తత్త్వము
తెలియలేరు సుమ్మీ ఓ రామ! ॥శ్రీ॥

5. తామరాకు నీరు విధము ప్రపంచము
తత్త్వముగాదు సుమీ ఓ రామ ! ॥శ్రీ॥

6. నే నొకటెంచిన నీ మనసు వేఱగుట
నే నేరమో తెలియ ఓ రామ ! ॥శ్రీ॥

7. గచ్చుముండ్ల మీద దగులు కొన్నట్టు
గ్రక్కున దీయ వశమా ఓ రామ ! ॥శ్రీ॥

8. అచ్చుగ భవమున దగులుకొన్న మది
వచ్చునా నీ వద్దకు ఓ రామ ! ॥శ్రీ॥

9. అహిరాజ శయన నీ కనుచు జేసిన పను
లహితముగ దోచెనా ఓ రామ ! ॥శ్రీ॥

10. మహిజారమణ నన్ను మన్నించిన నీదు
మహిమకేమి తక్కువ ఓ రామ ! ॥శ్రీ॥

11. బాగుగ సతతము నీ గుణములు బల్కు
త్యాగరాజ వినుత ఓ రామ ! ॥శ్రీ॥

ప. - - రి | సా సా - ని || ద ప ప ద | పా పా - మ ||
- - శ్రీ | రామా - - || - - జయ | రామా - - ||

మా ప ద | ని స రి గ రి స స ని || దా ద సా ని | ద ప పా పా - మ ||
- శ్రిత | జ - - - న - - - || రి - పు - | భీ - - మా - - ||

- - గ గ | మా ప ద ప ద స ని ద ప || ప మ గా | గ రి రి సా ||
- - శృం - | గా - - - - - - - ర - || గు - ణ | ధా - - మా ||

గ గ మ ప ద ని | సా - ని ద ప మ || గ గ మ ప ద మ | గ గ రి సా ||
ఓ - - - - - | - - - - - - - || రా - - - - - - | - - - మా || ||శ్రీ||

చ. - - రిं | సా సా - ని || ద ప ప ద | పా పా - మ ||
- - చూ | చి న - - || - - వా - | రి కి - - ||

మా ప ద | ని స రిं గ రిं స స ని || దా ద సా ని | ద ప పా పా - మ ||
- చుల | క - - - న - - - || గా దో - - | చ - - దా - - ||

- - గ గ | మా ప ద ప ద స ని ద ప || ప మ గా | గ రి రీ పా ||
- - నే - | మ - - - - ట - కి - || క - న్యా | య - - మా ||

గ గ మ ప ద ని | సా - ని ద ప మా || గ గ మ ప ద మ | గ గ రీ సా ||
ఓ - - - - - | - - - - - - || రా - - - - - - | - - - మా ||

చ.11. - - రిं | సా సా - ని || ద ప ప ద | పా పా - మ ||
- - శా | గు గా - - || - - స త | త ము - - ||

మా ప ద | ని స రిं గ రిं స స ని || దా ద సా ని | ద ప పా పా - మ ||
- నీ - | గు - - - ణ - - - || ము లు - - | బ - - ల్కు - - ||

- - గ గ | మా ప ద ప ద స ని ద ప || ప మ గా | గ రి రీ సా ||
- - శ్యా - | గ - - - - రా - - - || జ - - | వి - ను త ||

గ గ మ ప ద ని | సా - ని ద ప మా || గ గ మ ప ద మ | గ గ రీ పా ||
ఓ - - - - - | - - - - - - || రా - - - - - - | - - - మ ||

- - రిं | సా సా - ని || ద ప ప ద | పా పా - మ || పా - | - - - - ||
- - శ్రీ | రా మా - - || - - జ య | రా మా - - || - - | - - - - ||

అవతారిక :

నౌకా చరిత్రమను యక్షగానము నందలిది యగు ఈ కీర్తనము గోపికా కృష్ణుల సంవాదమువలె నున్నది. మగువల మగు మాకు కృష్ణా మానము, ప్రాణముకన్న నెక్కువ గాదా? మావంటి వారిని చూచి ఎవ్వరైనా వంచన వాక్యములు వలుకుదురా? నౌక మునుగ కుండ యుండుటకు మా వలువల నిమ్మందువు. నగ్నముగా మేమున్న నలుగురిలో నీకు యశ మౌనా? మేము యేమి పావము జేసితిమో, మా వ్రాత లిట్లైనవి "అని గోపికలు వాపోవు చుండగా కృష్ణుడు "మీలో మీరు గుస గుసలాడు కొనుచూ కాలమును వోగొట్టుచున్నారు. నౌకకు రంధ్రమై నీరు నిండుచున్నది. ప్రాణముండిన తిరిగి యూరికి పోవచ్చును. మీరు హటము చేసిన మనకందరికినీ ఆత్మహత్య తప్ప మార్గము లేదు. మనము గట్టున చేరుటకు మీ వలువలతో జల మార్గమును బంధించుటయే శరణ్యము. నిజముగ మీకు వలపున్న, నా మాటలను పాటింపుడు" అనగా గోపికలు "రాజకుమారా! నీవట్లు తలచవలదు. మాకు నీ యందు ప్రేమగలదు." అని చెప్పుచూ "ఇందుకేమి సేతుమమ్మా" అని వాపోవుచూ కృష్ణస్వామిని ప్రార్థించు చున్నారని అయ్యవారు చెప్పుకున్నారు.

వరాళి - త్రిపుట

ప. ఇందుకేమి సేతుమమ్మ కృష్ణుడెంతో మాటలాడె నమ్మ! ॥ఇం॥

చ. మగువలంటే ఇంతవాడా కృష్ణామానమే ప్రాణము గాదా! ॥ఇం॥

2. గుస గుసలందేమి వచ్చు ఇప్పుడుసురంటే ఊరుబోవచ్చు! ॥ఇం॥

3. వనితలర గని యెవ్వరైనా కృష్ణా వంచనగా బల్క దగునా! ॥ఇం॥

4. హటము సేయవేళగాదు ఆత్మహత్యగాని వేరే లేదు! ॥ఇం॥

5. నగ్నముగా నిల్వ వశమా కృష్ణా నలుగురిలో నీకు యశమా! ॥ఇం॥

6. నా మాటలు విని మీరు వేగనను గట్టు జేర్చలోనీరు ॥ఇ॥

7. లలనల పాపము లేమో యీలాగు వ్రాతలుండెనేమో! ॥ఇ॥

8. వెలకు దీసిన వలపు రాదు కావ వెలదుల ఇక నమ్మరాదు! ॥ఇ॥

9. రాజన్య ఇట్లు యెంచరాదు కావ త్యాగరాజ వినుత ప్రేమ గలదు! ॥ఇ॥

ప. - - పమ | పా పా - మ || పమ గా గా | గ రి రి పా - ని ||
- - ఇం - | దు కే - - || మి - - - | సే - - తు - - ||

పా - | సా పా || పా రి స నీ | స గ రి గ మ ||
తు - | మ్మ - || కృ - - - | ష్ణ - - - - ||

పా ప ద | ని స ని ద పా || ప మ ప ద ప ద | ప మ గా గా ||
డు ఎం - | తో - - - మా || ట - - - - - | లా - - - ||

స గ రి గ మ ప | ద ని స ని ద ద ప మ || గా - | గ రి రి సా ||
డే - - - - - | వ - - - - - - - || మ్మా - | - - - - ||

గ రి గ మ ప మ | ప ద పా - మ || ప మ గా గా | గ రి రి పా ||
- - - - ఇం - | దు - కే - - || మి - - - | సే - - తు ||

చ. - - పా ద ని | ద ప ప మ గా || ప మ పా - ద | దా స ని సా ||
- - రా - - | జ - - - న్య || ఇ - టు - - | నెం - - చ ||

- - స ని | సా - గ గ రి రి || స ని సా - ని | ద ప ప మ ||
- - వ - | ల - - దు - - || ల్యా - - - - | - - గ - ||

పా ప ద | నీ స రి స రి స ని దా || పా ద ని ద ప మా | గా పా ప మ ||
- రా - | జ - - - - వి - - || ను - - - - - | త వ్రే - గ ||

పా - | గ మ ప ద ని స రి స || ని ద ప ద ప మ | గ గ రి సా ||
మ - | గ - - - ల - - - || దు - - - - - | - - - - ||

గ రి గ మ ప మ | ప ద పా - మ || ప మ గా గా | గ రి రి పా ||
- - - - ఇం - | దు - కే - - || మి - - - | సే - - తు ||

**అవతారిక :**

ఈ కీర్తనమునందు "సాటిలేని మారకోటి లావణ్యవంతుడగు శ్రీరామచంద్రుని జూచి మాటలాడనిదియు, పాలుగారెడి ముద్దుమోమును హారములతో అందముగా నలంకరింపబడిన యురమును జూడనిదియు, ఇంగితము నెఱిగిన వాడును, సంగీతలోలుడునగు శ్రీస్వామిని తనివార కౌగలించ లేనిదియు నగు యీ జన్మము యేటికి కలిగినదో! ఎందుకు కలిగినదో తెలియరాకున్నది. ఎంతని సైరింతునే ఓరామా !" అని సాగర శయనుడును, త్యాగరాజనుత శివునిచే నుతింపబడెడి వాడును, నగు రామచంద్రుని తలచుకొని మధురభక్తి భావముతో పులకిత హృదయులై అయ్యవారు చెప్పుకొనుచున్నారు.

ఇదియు దివ్యనామ సంకీర్తనముల యందలిదగు నొక రచన.

వరాళి - త్రిపుట

ప. ఏటిజన్మమిది హా ఓరామ ! ॥ఏ॥

అ ప ఏటి జన్మమిది యెందుకు గలిగెనో
యెంతని సైరింతు హా ఓ రామ ! ॥ఏ॥

చ. సాటిలేని మారకోటి లావణ్యుని
మాటి మాటికి జూచి మాటలాడని తన ! ॥ఏ॥

2. సారెకు ముత్యాలహార మురము పాలు
గారు మోమును గన్నులార జూడని తన ! ॥ఏ॥

3. ఇంగితమెఱిగిన సంగీతలోలుని
పొంగుచు తనివార కౌగలించని తన ! ॥ఏ॥

4. సాగర శయనుని త్యాగరాజనుతుని
వేగమె చూడగ వేగేని హృదయము ! ॥ఏ॥

ప. - - సి | సా సా - ని || ద స ని దా - | ద మ దా ద స ని ||
- - ఏ | టి జ - - || న్మ - - - - | మి - - ది - - ||

సా - | - - - - || స ని ద ని స ని | ద ప మ గ మ ప ద ని ||
హో - | - - - - || ఓ - - - - - | రా - - - మ - - - ||

౨. సా స | సా సా - ని || ద ని సా రి స ని ద | పా ద ప ప మ ద ని ||
- ఏ | టి జ - - || న్మ - - - - - - | మి - - - - ది - ||

సా - | - - - - || గ మ ప ద ని స | రి స ని ద ప మ ద ని ||
హో - | - - - - || ఓ - - - - - | రా - - - మ - - - ||

అ. ప. సా స | సా సా - ని || ద ని సా రి స ని ద | పా ప మ దా ||
- ఏ | టి జ - - || న్మ - - - - - - | మి - - ది ||

దా స ని | ద ని సా రి స ని ద ప మ || ద ప మ గా - | గ రి రి సా ||
- ఎం - | దు - - - - కు - - - || క - లి - - | గె - - నో ||

పా ప | పా - ని గా || గ మ పా | పా ద ప ప మ ద ని ||
- ఎం | త - - ని || సై - - | రిం - - - - తు - ||

సా - | - - - - || గ మ ప ద ని స | రి స ని ద ప మ ద ని ||
హో - | - - - - || ఓ - - - - - | రా - - - మ - - - ||

సా స | సా సా - ని || ద మ దా | నీ సా ||
- ఏ | టి జ - - || న్మ - - | మి ది ||

చ. - - ప | ప మ గా గ రి రి స || స ధి ధ ధ మ్యా | ధ ధి పా ||
- - పా | గ - - రి - - - || క - యు - - | మ - ని ||

